## తెలుగు సాహిత్యంలో

# సరస్వతీదేవి చరిత్ర



డా॥ అల్లమరాజు విజయేంద్రనాథరావు
M.A., M.Ed., Ph.D.

THIS BOOK IS PUBLISHED
WITH THE FINANCIAL ASSISTANCE OF
TIRUMALA TIRUPATI DEVASTHANAMS
UNDER THEIR SCHEME
"AID TO PUBLISH RELIGIOUS BOOKS"

# తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరీ దేవి చరిత్ర

(శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం నుండి
Ph.D., పట్టా పొందిన సిద్ధాంత వ్యాసం)

గ్రంథకర్త

**డా॥ అల్లమరాజు విజయేంద్రనాధరావు**
M.A., M.Ed., Ph.D.,

**తిరుమల తిరుపతి దేవస్థానం వారి
ఆర్థిక సహాయంతో ముద్రితం**

**TELUGU SAHITYAMLO CHOWDESWARI DEVI CHARITRA**
A Doctoral Thesis from SRI KRISHNADEVARAYA UNIVERSITY
By Dr. **A. VIJAYENDRANATHA RAO** - Kurnool - 518002

---

© All rights owned by **SRI CHOWDESWARI PUBLICATIONS, KURNOOL**

Published : Ist Edition **November, 1999**

Copies : **1000**

Published by : **SRI CHOWDESWARI PUBLICATIONS, KURNOOL**

Price : Rs. **100/-**

Copies For : Smt. **A. VENKATA SUBBAMMA**, Publisher
Sri Chowdeswari Publications
House No. : 18/61-A4,
Sri Chowdeswari Nilayam,
Madhavi Nagar,
B' Camp - Extension
KURNOOL - 518 002 A.P.
Ph : 32823

D.T.P. at : **VIJAYA GRAPHICS**
Arundelpet, VIJAYAWADA- 520 002
Ph : 431337

Printed at : **YUGANDHAR OFFSET PRINTERS**
Sundaramma Street,
Gandhi Nagar, VIJAYAWADA-3

SRI VENKATESWARA
CENTRAL LIBRARY
RESEARCH CENTRE
Acc. No. 43334
Date........................
TIRUPATI

# అంకితం

కం॥ పలికెడునది సిద్ధాంతము
పలికించెడి తల్లి నందవర వాసిని, నే
పలికిన మౌఢ్యము హారమగు
పలికెద వేరొండు చరిత పలుకగ నేలా!

నందవరం


**శ్రీ చౌడేశ్వరీదేవి పాద పద్మములకు**

- పరిశోధకుడు



చౌడేశ్వరీదేవి

గ్రంథకర్త తల్లిదండ్రులు




శ్రీ ఎ. సత్యనారాయణరావు గారు,
శ్రీమతి ఎ. సరస్వతమ్మ గార్లు



## శ్రీ బి. ఆర్. గోవిందరావు

కాలిఫోర్నియా U.S.A.

వీరు అమెరికాలో ఇంజినీరుగా పనిచేస్తున్నారు. నందవరీకి అయిన వీరు కులదేవత శ్రీ చౌడేశ్వరీదేవికి సంబంధించిన నా పరిశోధనకు హార్దికంగా ఆర్థికంగా సహకరించిన వితరణశీలి. వీరి సౌజన్య వదాన్యతకు కృతజ్ఞతాభివందనాలు.

**- డా॥ ఎ. విజయేంద్రనాథరావు**

# విషయ సూచిక


కృతజ్ఞతలు
ప్రశంస
నివేదిక
అభిప్రాయము
అభిప్రాయము
చౌడాంబా పద పీఠిక

| | | | |
|---|---|---|---|
| ౦. | ప్రవేశిక | | 1 - 5 |
| I. | చౌడేశ్వరీ దేవి ఆవిర్భావం | | 7 - 55 |
| | 1.1 | వర్గీకరణ | 9 |
| | 1.2 | పట్టికలు | 11 |
| | 1.2.1 | చౌడేశ్వరీదేవి ఆవిర్భావ గాథ .... మూలగాథ | 11 |
| | 1.2.2 | పూర్వగాథ | 11 |
| | 1.2.3 | ఏకాంగ సంబంధి | 12 |
| | 1.2.4 | దేవాంగ సంబంధి | 13 |
| | 1.2.5 | ఉత్తర గాథ | 14 |
| | 1.3 | గాథా పరిచయం | 15 |
| | 1.3.1 | మూల గాథ | 15 |
| | 1.3.2 | పూర్వగాథ | 18 |
| | 1.3.3 | ఉత్తరగాథ | 20 |
| | 1.4 | దేవీ ఆవిర్భావ సాహిత్యం | 20 |
| | 1.4.1 | శ్రీశైల ఖండం | 21 |
| | 1.4.2 | సాధారణ ఆవిర్భావం - అజ్ఞాత కర్తృక జానపద సాహిత్యం | 21 |
| | 1.4.3 | సాధారణ ఆవిర్భావం - జ్ఞాత కర్తృక జానపద గేయాలు | 24 |
| | 1.4.4 | తొగట వీర క్షత్రియ చరిత్ర | 24 |
| | 1.4.5 | చౌడేశ్వరీ కథ | 25 |
| | 1.4.6 | ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర | 26 |
| | 1.4.7 | చాముండికా విలాసము | 27 |

1.4.8 చౌడేశ్వరీ మహాత్మ్యము 28
1.4.9 చౌడేశ్వరీ మహాత్మ్యము 29
1.4.10 స్వేద జనిత ఆవిర్భావం - అజ్ఞాత కర్తృక జానపద సాహిత్యం 30
1.4.11 స్వేద జనిత ఆవిర్భావం జ్ఞాతకర్తృక జానపద సాహిత్యం 31
1.4.12 చౌడేశ్వరీ పురాణము 33
1.4.13 చాముండికా విలాసము 34
1.4.14 చౌడేశ్వరీ దేవి పురాణము 34
1.4.15 దేవాంగ పురాణము 36
1.4.16 మూల స్తంభనం 37
1.4.17 దేవల మహర్షి 39
1.4.18 దేవాంగ పురాణము 39
1.4.19 దేవాంగ పురాణము 40
1.4.20 దేవల మహర్షి చరిత్ర 40
1.4.21 దేవల మనుబ్రహ్మ 40
1.4.22 దేవాంగ పురాణము 40
1.4.23 శ్రీ చౌడేశ్వరీ విలాసము 40
1.4.24 దేవాంగ పురాణము 40
1.4.25 దేవాంగ పురాణము 41
1.4.26 సంస్కృత శ్లోకాలు 41
1.4.27 మోడీ కైఫియతు 42
1.4.28 తెలుగు కైఫీయతులు 43
1.4.29 దేవీ ఆవిర్భావ పూర్వగాథ. అజ్ఞాత కర్తృక జానపద సాహిత్యం 44
1.4.30 దేవీ ఆవిర్భావ ఉత్తరగాథ - జ్ఞాత కర్తృక జానపద సాహిత్యం 47
1.4.31 చౌడేశ్వరీ విలాసము 47
1.4.32 చౌడేశ్వరీ మహాత్మ్యము 48
1.4.33 నందవర చరిత్ర 48
1.4.34 శ్రీ చౌడేశ్వరీ దేవి చరిత్ర 48
1.4.35 శ్రీ చౌడేశ్వరీ దేవి చరిత్ర 49
1.4.36 తొగట వీర క్షత్రియ చరిత్ర 49
1.4.37 చౌడేశ్వరీ పురాణము 49
1.4.38 శ్రీ నందవర చౌడేశ్వరీ మహాత్మ్యం 50

| | | | |
|---|---|---|---|
| | | 1.4.39 ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర | 50 |
| | | 1.4.40 శ్రీ చౌడేశ్వరులు | 50 |
| | | 1.4.41 చాముండికా విలాసము | 51 |
| | | 1.4.42 శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము | 53 |
| | | 1.4.43 చౌడేశ్వరీ మహాత్మ్యము | 53 |
| | | 1.4.44 శ్రీ చౌడేశ్వరీ దేవి పురాణము | 54 |
| | 1.5 | ఫలితాంశం | 54 - 55 |
| **2.** | **చౌడేశ్వరీ నామ భాష్యం** | | **56 - 100** |
| | 2.1 | పౌరాణికాలు | 60 |
| | | 2.1.1 ప్రసిద్ధ పురాణ సంబంధితాలు | 60 |
| | | 2.1.2 ఉప పురాణ సంబంధితాలు | 69 |
| | | 2.1.3 సంకీర్ణాలు | 73 |
| | 2.2 | చారిత్రకాలు | 78 |
| | | 2.2.1 స్థల నామ వాచకాలు | 78 |
| | | 2.2.2 వ్యక్తి నామ వాచకాలు | 83 |
| | 2.3 | చౌడేశ్వరీ నామభాష్య సారాంశం | 89 |
| | 2.4 | విశేషణ పూర్వ పద చౌడేశ్వరి/చౌడమ్మ నామ నిర్వచనాలు | 98 |
| | 2.5 | ఫలితాంశం | 100 |
| **3.** | **నందన చక్రవర్తి** | | **101 - 181** |
| | 3.1 | నందరాజు స్థూల కథా చిత్రం | 104 |
| | 3.2 | చారిత్రక అస్పష్టత కారణాలు | 106 |
| | | 3.2.1 భక్త్యావేశం | 106 |
| | | 3.2.2 సంప్రదాయం పై మోజు | 107 |
| | | 3.2.3 వేరు వేరు నందరాజుల కథతో ముడివేయటం | 107 |
| | 3.3 | నందవరం | 107 |
| | | 3.3.1 సాహిత్యంలో నందవరం | 108 |
| | | 3.3.2 చరిత్రలో నందవరం | 113 |
| | | 3.3.3 ఫలితాంశం | 120 |
| | 3.4 | నందరాజు వంశావళి | 121 |
| | | 3.4.1 చౌడేశ్వరీ సాహిత్యంలో నందరాజు వంశావళి | 121 |

3.4.2 శాసనాధారంగా నందరాజు వంశావళి 129
3.4.3 కైఫీయత్తులలో నందరాజు వంశావళి 133
3.4.4 ఇతరత్రా చారిత్రక గ్రంథాలలో నందరాజు వంశావళి 33
3.4.5 నందరాజు కుటుంబం 146
**3.5 నందరాజు కాలం 151**
3.5.2 11వ శతాబ్దము వాడు 154
3.5.3 కాల నిర్ణయ చర్చ 155
**3.6 నందరాజు చక్రవర్తిత్వం 162**
**3.7 నందరాజు ఉత్తర భారత యాత్ర 164**
3.7.1 ఉత్తర భారత యాత్రకు ఉపకరణం 164
3.7.2 యాత్రా ప్రదేశం 167
3.7.3 విప్రులకు నందరాజు వాగ్దానం 168
**3.8 కాశీలో కరువు 168**
**3.9 కాశీ విప్రులు దక్షిణాపథానికి రావటం 171**
**3.10 చౌడేశ్వరీ సాక్ష్యం 172**
**3.11 నందవరం అగ్రహార దానం 172**
**3.12 ఆలయ నిర్మాణం 174**
**3.13 నంద్యాల పట్టణ నిర్మాణం 174**
**3.14 ఫలితాంశం 180**
**4. చౌడేశ్వరీదేవి ఆరాధన 182 - 218**
**4.1 ఆరాధన 184**
4.1.1 నిర్వచనం 184
4.1.2 ప్రాచుర్య ప్రాశస్త్యాలు 184
4.1.4 ఆగమ విధానాలు 185
**4.2 శాక్తేయం 187**
4.2.1 ప్రాచీనత 187
4.2.2 ప్రాశస్త్యం 187
4.2.3 వైదికం, తాంత్రికం 187
**4.3 చౌడేశ్వరీ ఆరాధకులు 188**
4.3.1 తొగటులు 189
4.3.2 దేవాంగులు 193

4.3.3 నందవరీకులు 195
4.3.4 విశ్వ బ్రాహ్మణులు 196
4.3.5 యాదవులు 196
4.3.6 ఇతరులు 197
**4.4 ఆరాధన పద్ధతులు** 197
4.4.1 వైదికాచారం 198
4.4.2 వామాచారం 198
4.4.3 ఆరాధనా పరిణామం 199
**4.5 నిత్యారాధన** 200
**4.6 విశేషోత్సవాలు** 201
4.6.1 రాయబారం 201
4.6.2 "దృష్టి" చుక్క 202
4.6.3 జ్యోతి ఉత్సవం 203
4.6.4 చైత్రమాసంలో ఇతర ఉత్సవాలు 213
**5. చౌడేశ్వరీదేవి ఆలయ సంస్కృతి** 219 - 221
**5.1 ఆలయం - ప్రశస్తి** 221
5.1.1 దేవాలయం : నిర్వచనం 221
5.1.2 మూర్తులు : రకాలు 222
5.1.3 ఆలయ నిర్మాణ పద్ధతులు 222
**5.2 దేవీ ఆలయాలు** 223
5.2.1 ప్రాచీనత - ప్రాశస్త్యాలు 223
5.2.2 స్థానిక దేవీ ఆలయాలు 224
**5.3 చౌడేశ్వరీ ఆలయాలు** 224
5.3.1 విదేశంలోని ఆలయం 224
5.3.2 రాష్ట్రేతర ఆలయాలు 226
5.3.3 ఆంధ్రప్రదేశ్‌లోని ఆలయాలు 226
5.3.4 రాయలసీమలోని ఆలయాలు 226
**5.4 నందవరం చౌడేశ్వరీ ఆలయం** 227
5.4.1 ఆలయ స్థాపన 227
5.4.2 ఆలయోద్ధారకులు 227
**5.5 ఆలయ వాస్తు** 232

| | | | |
|---|---|---|---|
| | 5.5.1 | ప్రాకారం | 233 |
| | 5.5.2 | ప్రాకార ద్వారాలు | 233 |
| | 5.5.3 | రాజ గోపురం | 234 |
| | 5.5.4 | మంటపాలు | 235 |
| | 5.5.5 | అంతరాళం | 235 |
| | 5.5.6 | గర్భాలయం | 235 |
| | 5.5.7 | సత్రాలు, గదులు | 235 |
| | 5.5.8 | ఆలయ ప్రాంగణంలో ఇతర కట్టడాలు | 235 |
| | 5.5.9 | కోనేరు | 239 |
| | 5.5.10 | ఆలయం ప్లాను | 241 |
| **5.6** | **శిల్ప విశేషాలు** | | **239** |
| | 5.6.1 | పూర్వ మూల విగ్రహం | 239 |
| | 5.62 | బచ్చెన విగ్రహం | 243 |
| | 5.6.3 | ఉత్సవ మూర్తులు | 246 |
| | 5.6.4 | సిద్ధులు | 247 |
| | 5.6.5 | కాల భైరవ | 249 |
| | 5.6.6 | నాగ శిల్పాలు | 250 |
| | 5.6.7 | పాద శిల్పం | 250 |
| **5.7** | **కాశీ దేశ ప్రభావాలు** | | **254** |
| | 5.7.1 | కాశీ ప్రభావం | 254 |
| | 5.7.2 | గయ ప్రభావం | 254 |
| **5.8** | **దాక్షిణాత్య ఔత్తరాహికుల సంస్కృతుల సమ్మేళనం** | | **255** |
| **5.9** | **సాంఘిక విశేషాలు** | | **256** |
| | 5.9.1 | అస్పృశ్యత | 256 |
| | 5.9.2 | స్త్రీ ప్రాధాన్యత | 256 |
| | 5.9.3 | తాత్త్వీక చింతన | 257 |
| | 5.9.4 | జాతీయ సమైక్యత | 258 |
| **5.10** | **సూచనలు** | | **258** |
| | 5.10.1 | భక్తులకు | 259 |
| | 5.10.2 | అర్చకులకు | 259 |
| | 5.10.3 | ఆలయ కార్య నిర్వాహకులు | 259 |

5.10.4 వివిధ సంఘాల వారికి 260
5.10.5 పురావస్తుశాఖ వారికి 261
5.10.6 దేవాదాయశాఖ వారికి 261
5.10.7 భావి పరిశోధకులకు 262

**ఉపయుక్త రచనలు** 263 – 272

ఎ. గ్రంథాలు 264 – 271
బి. పత్రికలు 271 - 272
సి. సంచికలు 272

**అనుబంధం** 273

1. చౌడేశ్వరీ ఆలయాల పట్టికలు 276
2. చౌడేశ్వరీ వాఙ్మయకారుల పట్టిక 290 - 299
3. చిత్ర పటాలు
4. ప్రాచ్య లికిత ప్రతులు
5. ముఖాముఖీ 337–344

**పరిశోధకునితో డా॥ టి.జి.ఆర్. ప్రసాద్ గారి ఇంటర్వ్యూ** 345 - 351
**నందవరీకుల గోత్ర ప్రవరాదికం** 353 - 360
**తొగట వీరుల క్షేత్రుల ఇంటి పేర్లు, గోత్రాలు** 361 - 377

# కృతజ్ఞతలు

ఈ పరిశోధనకు అనుమతించిన శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్తర కేంద్రం, కర్నూలు - నాటి ప్రత్యేక అధికారి ఆచార్య జి. సాయిబాబ గారికి; నేటి ప్రత్యేక అధికారి ఆచార్య వి. రంగయ్య గారికి,

ఈ పరిశోధనను పర్యవేక్షించి, సిద్ధాంత వ్యాసానికి రూప కల్పన చేసిన తెలుగు శాఖాధ్యక్షులు గౌరవనీయులైన డా॥ చిట్రాజు గోవిందరాజు గారికి,

ఈ నా సిద్ధాంత గ్రంథాన్ని పరిశీలించి డాక్టరేట్ పట్టాకు అర్హమైనదిగా ఆమోదించి సిఫార్సు చేసిన డా॥ కొలవెన్ను మలయవాసిని, డా॥ మేడసాని మోహన్, తడా॥ ఆర్.వి.యస్ సుందరం, డా॥ శలాక రఘునాథ శర్మ, డా॥ హెచ్.ఎస్. బ్రహ్మానంద గార్లకు

డాక్టరేట్ పట్టా ప్రదానం చేసి, సిద్ధాంత గ్రంథాన్ని ముంద్రించేందుకు కూడా అనుమతించిన శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం వారికీ,

ఈ పరిశోధనలో సహకరించిన సహృదయులు, మిత్రులు, సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల ఆంధ్రోపన్యాసకులు డా॥ టి.జి.ఆర్. ప్రసాద్ గారికి,

తన 'వైద్యం వారి అక్షరార్చన గ్రంథాలయం' లోని గ్రంథాలతో పాటు స్వీయ రచనల్ని అందజేసి, పరిశోధనలో తగు సూచనలు యిచ్చి - ప్రోత్సహించిన ఆత్మీయులు 'సాహిత్య పరిశోధక రత్న' శ్రీమాన్ వైద్యం వేంకటేశ్వరాచార్యుల వారికి,

ఈ పరిశోధనలో తమ అమూల్యమైన అభిప్రాయాలతో ఆశీర్వదించిన శ్రీశ్రీశ్రీ గోపానంద నాథుల వారికి,

నందరాజు కాల నిర్ణయంలో తోడ్పడిన అంతర్జాతీయ ప్రఖ్యాత జ్యోతిర్గణిత శాస్త్రవేత్త డా॥ కె.కె. రామన్ గారికి,

శాసన విషయికంగ సహకరించిన శ్రీ పి.వి. పరబ్రహ్మ శాస్త్రి, రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులు (రిటైర్డ్) గారికి, ఆర్కియాలజిస్ట్ శ్రీ కొమరయ్య గారికి, భారతీయ పురావస్తు శాఖ సంచాలకులు శ్రీ ఐ.కె. శర్మ గారికి,

మోడీ లిపి కైఫీయతును నాగర లిపిలోకి రాసిచ్చిన శ్రీ బోర్గాంకర్ గారికీ,

ఆలయ విశేషాలను పరిశీలించేందుకు అనుమతించి, సహకరించిన నందవరం చౌడేశ్వరీ దేవస్థానం కార్య నిర్వహణాధికారి గారికి, గ్రామ పెద్దలకు, యువతకు,

క్షేత్ర పర్యటనలో ఆయా ప్రాంతాలకు వెళ్లినపుడు వారి వారి పరిధిలో

సహకరించిన బెనారస్ హిందూ విశ్వ విద్యాలయ కన్నడ విభాగపు ఆచార్యులు డా॥ శివానంద హోస్పేటలోని విజయనగర కళాశాల తెలుగు శాఖాధ్యక్షులు శ్రీ గాజుల వీరయ్య గారికి, ఆచార్య బిరుదు రాజు రామరాజు (హైదరాబాదు), శ్రీ వేంకటేష్ దంపతులు (సికింద్రాబాద్), శ్రీ చల్లా లక్ష్మణ శాస్త్రి (వారణాసి), అఖిల భారతీయ కరివెన బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం మేనేజర్ శ్రీ శేషశర్మ దంపతులకు (వారణాసి) గార్లకు,

ఈ పరిశోధనకు ప్రోత్సహించిన నందవరీక సంఘాధ్యక్షులు స్వర్గీయ అనపూరి నాగభూషణరావు (హైదరాబాదు), నందవరీక సంఘం - నందవరం అధ్యక్షులు శ్రీ కె.వి. చలపతిరావు, కార్యదర్శి శ్రీ ఎల్. శేషగిరిరావు, సాంస్కృతిక విభాగ అధ్యక్షులు శ్రీ పుల్లగుమ్మి గోపాలయ్య గారి, సత్యనారాయణరావు గార్లకు,

మద్రాను, తిరుపతి, హైదరాబాదు ప్రాచ్యలిఖిత, విశ్వవిద్యాలయ గ్రంథాలయాధికారులకు,

మా ప్రభుత్వ ఉన్నత అధ్యయన విద్యా సంస్థ అధ్యక్షులు శ్రీ ఎన్. వరదరాజులు గారికి, ప్రస్తుత కళాధ్యక్షులు డా॥ యస్. అప్పలనాయుడు గారికి, సహోధ్యాపకులకు, మిత్రులు సి. మల్లికార్జున, వి. ద్వారకానాథ్, కె. వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు గార్లకు,

ఈ పరిశోధనలో అనుక్షణం నాకు ప్రోత్సాహమిచ్చిన నా శ్రీమతి వెంకట సుబ్బమ్మ, కుమార్తెలు జయశ్రీ, సురేఖ & కిరణ్మయి లకు,

చిత్రకారుడు ఆర్.ఆర్. కాంబ్లే, సిద్ధాంత వ్యాస శుద్ధ ప్రతిలేఖకుడు మా విద్యార్థి మిత్రుడు వి. క్రిష్ణప్పకు,

ఈ పరిశోధన సాధ్యమైనంత సమగ్రంగా రూపుదిద్దుకునేందుకు హార్దికంగా, ఆర్థికంగా, సంపూర్ణ సహకారం అందించిన సహృదయులు, వితరణశీలి, ప్రవాస భారతీయులు, ఇంజనీర్, ప్రస్తుతం కాలిఫోర్నియ (అమెరికా) వాస్తవ్యులు శ్రీ బి.ఆర్. గోవిందరావు గారికి,

గ్రంథ ముద్రణకు ఆర్థిక సహాయం అందించిన వితరణ శీలురకు (వీరి పేర్లు) ఈ గ్రంథం చివరన ఇవ్వడమైంది.)

గ్రంథాన్ని అందంగా ముద్రించి ఇచ్చిన యుగంధర్ ఆఫ్‌సెట్ ప్రింట్స్, విజయవాడ వారికీ,


ఈ పరిశోధనలో కొద్దో, గొప్పో; ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా - కృతజ్ఞతలు........

- పరిశోధకుడు

**డా॥ అల్లమరాజు విజయేంద్రనాథరావు**

**Dr. C. GOVINDA RAJU**
Asst. Professor
S.V.U. Oriental Research Institute
S.V. University
TIRUPATI - 517 502.

# ప్రశంస



కంచి కామాక్షి, మధుర మీనాక్షి, కాశీ విశాలాక్షి, కన్యాకుమారి, కర్ణాటకలో వెలసిన చాముండేశ్వరి, మూకాంబిక, ఆంధ్రుల ఆరాధ్య దేవతలు శ్రీశైల భ్రమరాంబిక, విజయవాడ కనకదుర్గ సుప్రసిద్ధ దేవతామూర్తులు. అలాగే కర్నూలు జిల్లా, బనగానపల్లె నందవరంలో కాశి నుంచి జ్యోతి రూపంలో వచ్చి నెలకొన్ని దేవతామూర్తి చౌడేశ్వరీ దేవి. ఈ దేవతామూర్తిపై వెలువడిన వెలువడుతున్న సాహిత్యం అపారం. అలా వెలువడుతున్న సాహిత్యంలో భాగంగా వెలువడిన కమనీయ రచనే ఇప్పుడు మీ చేతిలో వున్న ఈ పుస్తకం రచయిత : ఎ. విజయేంద్రనాథరావు.

క్రమశిక్షణకు మారు పేరు డా॥ ఎ. విజయేంద్రనాథరావు. చౌడేశ్వరీదేవికి సంబంధించిన చరిత్ర చెల్లా, చెదురుగా, అసమగ్రంగా, పరస్పర విరుద్ధంగా వుండటం చూసి, తన కుల దేవత ఔన్నత్యాన్ని వీలైనంత సమగ్రంగా, సముచితంగా పాఠకుల దృష్టికి తేవాలనే తపనతో ఈయన 'తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరీదేవి చరిత్ర' ను పరిశోధనాంశంగా ఎన్నుకున్నారు. పరిశోధనలో భాగంగా విషయ సేకరణకు కర్నూలు నుండి కాశీ దాకా పర్యటించారు. ఆ పర్యటనలో తనకు కలిగిన సందేహాలను ఆయా రంగాలలోని ప్రముఖులతో చర్చించి నిగ్గు తేల్చుకున్నాడు. తన సిద్ధాంత వ్యాసాన్ని నా పర్యవేక్షణలో శ్రీ కృష్ణదేవరాయ విశ్వ విద్యాలయానికి సమర్పించి డాక్టరేట్ డిగ్రీ పొందాడు. చారిత్రక, సామాజిక దృక్పథంతో పరిశీలించిన గ్రంథమిది. చౌడేశ్వరీదేవి చరిత్ర గ్రంథం భక్తులకే కాక సాహిత్య జిజ్ఞాసువులకు, భాషా

శాస్త్రజ్ఞులకు, సామాజిక శాస్త్రజ్ఞులకు చరిత్రకారులకు భావి పరిశోధకులకు ఉపయోగపడుతుంది.

డా॥ ఎ. విజయేంద్రనాథరావు ఈ గ్రంథంలో పాటించిన రచనా ప్రణాళిక, ఆయా సందర్భాలలో పొందుపరచిన రంగు రంగుల చిత్ర పటాల, గ్రంథం చివర్లో ఇచ్చిన చౌడేశ్వరీదేవి ఆలయాల పట్టిక, వాఙ్మయవాదుల పట్టిక, ప్రముఖులతో జరిపిన ముఖాముఖి చర్చలు మొదలైనవి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. దేశంలోని ఏ భాషకు చెందిన స్త్రీ దేవతామూర్తుల మీదగాని పరిశోధన చేయాలనే వారికి ఇది ఒక నమూనాగా తోడ్పడుతుంది. డా॥ ఎ. విజయేంద్రనాథరావు కృషిని మనసారా అభినందిస్తున్నాను. సహృదయ పండితులు, పరిశోధకులు, పాఠకులు ఈ గ్రంథాన్ని ఆదరించి, ఆశీర్వదించి, ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాను.

సి. గోవిందరాజు

ది. 7-11-1999

**ఆచార్య. కోలవెన్ను మలయవాసిని**
తెలుగుశాఖ
ఆంధ్ర విశ్వకళా పరిషత్
విశాఖపట్నం

విశాఖపట్నం
తేది : 16-01-1998

# నివేదిక

శ్రీ అల్లమరాజు విజయేంద్రనాథరావుగారు "తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరీదేవి చరిత్ర" అనే తమ సిద్ధాంత వ్యాసాన్ని 1. చౌడేశ్వరీదేవి ఆవిర్భావం 2. చౌడేశ్వరీ దేవి నామభాష్యం 3. నందన చక్రవర్తి 4. చౌడేశ్వరీదేవి ఆరాధన 5. చౌడేశ్వరీదేవి ఆలయ సంస్కృతి అనే అయిదు ప్రధాన విభాగాలుగా చేసి రచించారు.

ప్రవేశికలో పరిశోధకుడు పేర్కొన్నట్లు - ఇది "గతానుగతికమైన సంప్రదాయవరణానికి భిన్నంగా.............. ఈ సిద్ధాంతవృత్తంలో కేవల సాహిత్య విశేషాలు కేంద్రంగా కాకుండా స్పర్శరేఖలుగా మిగిలాయి. దేవి చరిత్రకు ఉపబలకంగా దేవీ ఆరాధన, సంస్కృతీ విశేషాలను కూడా పరామర్శించడమైంది".

మార్గదేశి సాహిత్యాలలో చోటు చేసుకుని భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో పూజలందుతూ, తన మాహాత్మ్యానికి సంబంధించిన వివిధ గాథలు మౌఖికంగా కూడా వ్యాప్తిలో గల నందవరవాసిని శ్రీ చౌడేశ్వరీదేవికి సంబంధించిన వివిధాంశాలను తమ శక్తి మేరకే కాదు శక్తికి మించి భక్తితో సేకరించి రక్తితో రచించిన సిద్ధాంత వ్యాసకర్త శ్రీ విజయేంద్రనాథరావుగారు ధన్యులు.

అమూల్యమైన వారసత్వానికి నెలవైన భారతదేశంలో ఈ రకమయిన ఆరాధనా విశేషాలు అంతరించిపోతున్న తరుణంలో పరిశోధకుడు ఈ విషయాన్ని పరిశోధనాంశంగా స్వీకరించి పరిశోధించడం ఎంతో ముదావహమయినది.

పరిశోధన కేవలం డిగ్రీకోసం కాక ఒక జీవిత ధ్యేయం పెట్టుకుని మనస్సుతో చేసే పరిశోధకులు కరువైన కాలంలో అప్పడప్పడు ఇలాంటి పరిశోధకులు కనిపించి పరిశోధనా రంగం బాగానే ఉంది అనే ధైర్యాన్ని కలుగజేసూ్త ఉంటారు.

విషయసేకరణలో ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఎందరినో సంప్రదించి చౌడేశ్వరికి సంబంధించిన ముద్రిత, అముద్రిత రచనలు, శిలాశాసనాలు, కైఫీయత్తులు, ఆలయాల చరిత్రలు, నందీవరీకుల, తొగటుల, దేవాంగుల కుల చరిత్రలు సేకరించడం, ఎన్నో ఆలయాలలో పెద్దలను సంప్రదించి వివరాలు సేకరించడం, తెలుగుతోపాటు సంస్కృతం, కన్నడం, మరాటీ ఆంగ్లభాషలలోని - ముద్రితా ముద్రిత గ్రంథాలను కూడా పరిశీలించి ఆధారాలుగా సేకరించడం పరిశోధకుని పరిశీలనా వ్యగ్రతను చాటుతోంది.

కేవలం పడకకుర్చీ పరిశోధన కాకుండా పరిశోధకులు వివిధ ప్రాంతాలకు శ్రమకోర్చి ప్రయాణించి (కర్నూలు నుండి కాశీ వరకు) ఆయా విశేషాలను ఏయే సందర్భాలలో సంగ్రహించుకోవాలో ఆయా వేళల సంగ్రహించుకుని కూర్చిన సిద్ధాంత గ్రంథం ఇది.

ప్రతిపాదించిన అంశాలన్నీ సోదాహరణమే కాక సోపపత్తికంగా కూడా ఉండడం ఈ సిద్ధాంతవ్యాసంలోని విశేషం. ఎన్నుకున్న అంశాన్ని ఉదా : 'దేవీ ఆవిర్భావ సాహిత్యం' ఒక క్రమపద్ధతిలో వివిధ ఆకరాల నుండి ఉదహరిస్తూ ముఖ్యంగా అనుబంధంలో ఇచ్చిన ఆలయాల పట్టికలు చౌడేశ్వరీ వాఙ్మయకారుల పట్టిక, చిత్రపటాలు, ప్రాచ్య లిఖిత ప్రతులు, ముఖాముఖి అత్యంత అమూల్యమైన సంపదలు. భావి పరిశోధకులకు అత్యంతో పయోగకరమై ఉంటాయనడంలో అతిశయోక్తి లేదు.

చౌడమ్మకు సంబంధించిన ఎన్నో విశేషాలు, నమ్మకాలు జనబాహుళ్యం నుండి సేకరించి - ఈ సిద్ధాంత వ్యాసంలో పొందుపరచి చౌడేశ్వరీదేవి విజ్ఞాన సర్వస్వంగా రూపొందించిన శ్రీ విజయేంద్ర నాథరావుగారు ప్రత్యేకాభినందనీయులు.

ఈ సిద్ధాంత వ్యాస పరీక్షకులయిన డాక్టర్ ఆర్.వి.యస్. సుందరంగారు, డాక్టర్ మేడసాని మోహన్‌గారు కూడా ఈ సిద్ధాంతవ్యాసం ఉత్తమంగా ఉన్నదనీ, తప్పక ముద్రించవలసిన గ్రంథమనీ సిఫారసు చేశారు.

మొత్తం మీద సాహిత్య, చారిత్రక, సంస్కృతీ, వారసత్వపు విలువలను సాధికారికంగా విశ్లేషిస్తూ చేసిన ఈ సిద్ధాంత వ్యాసకర్తను అభినందిస్తున్నాను.

"తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరీదేవి చరిత్ర" అనే ఈ సిద్ధాంతవ్యాసం పి.హెచ్.డి.కి అన్ని విధముల తగి ఉన్నది. పరిశోధకులకు పర్యవేక్షకులకు అభినందనలు.

- ఆచార్య కోలవెన్ను మలయవాసిని

**Dr. MEDASANI MOHAN,**
Director
Annamacharya Project
Tirumala Tirupathi Devastanam

# అభిప్రాయము

శ్రీ విజయేంద్రనాథరావు గారు పి.హెచ్.డి. పట్టభద్రులగుటకై శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయమునకు సమర్పించిన "తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరీదేవి చరిత్ర" అన్న సిద్ధాంతవ్యాసమును సముచితముగా అధ్యయనము చేసితిని.

అసంఖ్యాక భక్తుల అచంచల భక్తి విశ్వాసములకు నిత్యాలంబనముగా వెలుగొందు చౌడేశ్వరీదేవి వృత్తాంతము సవిస్తరముగా తెలుసుకొనవలసిన ఆవశ్యకత యున్నది. ఈ యంశమును దృష్టిలో నుంచుకొని శ్రీ విజయేంద్రనాథరావుగారు గణనీయమైన కృషి సల్పి ఈ సిద్ధాంత వ్యాసమును రచించినారు. ఆస్తిక్య సంపన్నమైన మన సమాజమునకు ఇది ఎంతయు మహోపకారము. చౌడేశ్వరీదేవి ఆవిర్భావమునకు సంబంధించి ఈ సిద్ధాంత వ్యాసములోని విశ్లేషణ ప్రశంసనీయముగా నున్నది. ఇందులకనుబంధమైన కథావిశేషములను, పౌరాణిక చారిత్రకములైన వివిధాంశములను వివరించినారు. చౌడేశ్వరీ శబ్ద విషయమై వీరు గావించిన చర్చ భాషా శాస్త్రవిషయికములైన అంశములను గూడ చక్కగా స్పృశించి పరిశోధనకు వన్నె తెచ్చినది. నందవరము, నందరాజు, మొ॥ అంశములకు సంబంధించిన చారిత్రక విషయములు సత్యదృష్టితో ప్రతిపాదింపబడియున్నవి. ఆలయ సంస్కృతి, శిల్పవిశేషములు చక్కగా విశదీకరింపబడియున్నవి.

దేవాదాయ శాఖ అధికారులకు, భావిపరిశోధకులకు గూడ సముచితములైన సూచనలు చేసియున్నారు. "కులార్ణవతంత్రము మొ॥ ఆగమశాస్త్రముల నుండి సేకరించి ప్రతిపాదించిన అంశము. వామాచారమునకు సంబంధించిన కొన్ని అపోహలు తొలగించునట్లుగా నున్నవి. అనేక జానపదగాథలు, శాసనములు, కైఫీయతులు, కూడా పరిశీలించి అందలి అంశములు పొందు పరచుట బాగుగా నున్నది.

సముచిత పర్యవేక్షణమునందును, పరిశోధనమునందును అవిరళ కృషికి ఆలవాలముగా రూపొందిన ఈ సిద్ధాంత వ్యాసమును పఠించుట నాకానందము కలిగించినది. ఈ సిద్ధాంత వ్యాసకర్త పి.హెచ్.డి. పట్టభద్రుడగుటకు నేను సిఫారసు చేయుచున్నాను.

- డా॥ మేడసాని మోహన్

**Dr. R.V.S. SUNDARAM**, Ph.D., D.Litt
Professor of Telugu
University of Mysore, Manasagangotri
MYSORE - 570 006

# అభిప్రాయము

"తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరీదేవి చరిత్ర" అనే శీర్షికతో అల్లమరాజు విజయేంద్రనాథరావు సమర్పించిన Ph.D., సిద్ధాంత వ్యాసాన్ని పరిశీలించాను.

చౌడేశ్వరీదేవిని గురించిన సమాచారాన్ని సాహిత్యాకరాల ద్వారా సేకరించడమే కాకుండా వివిధ ప్రదేశాలకు వెళ్ళి అనేక విషయాల్ని సేకరించి, వర్గీకరించి పరిశీలించిన పరిశోధకుని కృషి ప్రశంసనీయంగా ఉంది. చౌడేశ్వరీదేవి ఆవిర్భావ గాథల్ని వివిధ మూలాలనుండి పరిగ్రహించి విశ్లేషించడం జరిగింది. దేవాంగపురాణం, సంస్కృత శ్లోకాలు, కైఫీయత్తులు, జానపద సాహిత్య మూలాలు మొదలైన వాటిని శోధించడం జరిగింది.

చౌడేశ్వరీ నామ భాష్యానికి ఒక అధ్యాయాన్ని కేటాయించడం జరిగింది. చౌడేశ్వరీదేవి ఆరాధనను గురించి సవివరంగా తెలిపి నిత్యారాధనలు, విశేషోత్సవాలు మొదలైన వాటిని పరిశోధించడం ప్రశంసార్హం. ఆలయ సంస్కృతిని కూడా సవివరంగా తెలపడం జరిగింది. ఈ విషయంలో కొన్ని సూచనలు కూడా చేయడం గమనించదగిన విషయం.

సిద్ధాంత వ్యాసంలో పరిశోధకుని పరిశ్రమ అడుగడుగునా గోచరిస్తుంది. కర్నూలు నుండి కాశీ వరకు పర్యటించి సమాచారాన్ని సేకరించినందుకు పరిశోధకుని అభినందిస్తున్నాను. "తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరీదేవి చరిత్ర" అనే సిద్ధాంత గ్రంథానికి పి.హెచ్.డి. పట్టం ఇవ్వవచ్చునని సిఫారసు చేస్తున్నాను.

ఆర్వీయస్. సుందరం

ది. 19-12-1997

*Sri K.V. CHALAPATHI RAO*
*Advocate*
*PRESIDENT*
*Nandavarika Sangham*
*NANDAVARAM*
*503, Prithvi Apartment*
*Opp. Hotel Swaraj,*
*Chikkadapally,*
*HYDERABAD - 500 020.*

# APPRECIATION

*The Nandavarika Sangham, Nandavaram, is Registered in the year 1982 with Registration No. 52/82. The Sangham after registration has completed the construction of Community Hall at Nandavaram, as early as in the year 1985. The Rajagopuram which gave way in the year 1991 was reconstructed by the Sangham by obtaining matching grant from A.P. Endowments Department and also by way of collection of donations from the devotees.*

*The Sangham has also published Literature regarding the history of the temple and deity Chowdeswari Devi based upon the books published in this regard. The Sangham was looking forward a person who can conduct research based upon the inscriptions and Kafiyaths and palm leaves available at Oriental Manuscript Library and Research Centres at Madras, Tanjavur, Hyderabad, Tirupati etc., and published a Thesis upon the History of the Diety Chowdeswari Devi, for the benefit of the devotees of the Diety.*

*With the blessings of the Diety Chowdeswari Devi the Sangaham could find Sri A. Vijayendranatha Rao, a Nandavarik and who was working as Lecturer in Institution of Advanced Studies in Education, B-Camp, Kurnool, who came forward with all enthusiasm to undertake the Project and gathered lot of information by going far of places like Banaras, Gaya,*

*Madras, Hyderabad etc., and published the History of the Diety. Due to his enthusiasam he registered as a Research Scholar in Sri Krishna Devaraya University, Anantapur and took up the Research Project of History of Diety Chowdeswari Devi in Telugu Literature with the due approval of the University Authority.*

*Sri A. Vijayendranatha Rao, conducted the Research work over a period of 5 years and published a thesis on the History of Diety Chowdeswari Devi Telugu Literature in the September, 1998 and Sri Krishna Devaraya University after the approval of the competent and reputed examiners, have awarded Ph.D., Degree in the year 1998.*

*The Nandavarika Sangham is highly grateful to Dr. A. Vijayendranatha Rao, for the formulation of the thesis and thoroughly examined the name of Goddess Chowdeswari Devi and the Aradhana of Goddess Chowdeswari Devi, the Avirbhavam of Goddess Chowdeswari in different versions referring in different types of ancient books and the History of Nandana Chakravarthy is also discussed in detail, so the History behind the Deity Chowdeswari Devi, was clearly explained by the Researcher in this book.*

*The Sangham also requested him to get the Thesis translate into English and Kanada Languages and he has undertaken to get translated by competent and the Learned persons in English and Kannada Languages.*

*The Sangham prays Godess Chowdeswari to bless him and his family members a long prosperous and successful life.*

*Sd/-* ***K.V. CHALAPATHI RAO***

SAHITYA PARISODHAKA RATHNA

**VAIDYAM VENKATESWARACHARYULU**

*Chairman :* **Vaidyamvari Akshararchana Oriental Library** - KNL
*Secretory :* **Sri Ramanuja Seva Samithi** - KNL
*Secretory :* **Kurnool Dist. writers Association** - KNL
*Joint Secretary :* **KNL Dt. Telugu writers Association** - KNL
*Excutive Member :* **KNL Dt. History Reaserch Association** - KNL
*Honble Advisor :* **Kurnool Dist. Archaka Sangham**, KNL

*Residence :*
18-4-7 upstairs
Sri Lakshmi Nagar - KURNOOL - 2

*Office :*
Govt. Degree College
NANDYAL, KNL Dt.



# చౌడాంబా పద పీఠిక

శుక్లాం బర ధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోప శాంతయే ॥

'ఇది గణపతి ప్రార్థన కాదు; శ్వేతద్వీప విష్ణుస్తుతి' అని కొందరన్నారు. మరికొందరు పరిశోధక పండితులు 'ఇది శ్వేతాంబర జైనులు చేసిన ప్రార్ధన' అన్నారు.

నిరీశ్వరమైన భౌతికవాదప్రబోధక ఆదిసాంఖ్యాన్ని కపిలుడు చెప్పాడు. ఆది సాంఖ్యం నుంచి జైనం పుట్టిందంటారు. జైనంలో ఆదిబుుషభనాధుడు ప్రముఖుడు. ఆదిబుుషభనాధుడు, కపిలుడు కాలగమనంలో విష్ణువు ఏకవింశతి అవతారాలలో చేర్చబడి భాగవతంలో కీర్తించబడ్డారు.

పూర్వం జైనస్థావరాల్లో ఎంతోమంది సిద్ధులుండేవారు. ఒక్కొక్కరికి వారి పుట్టిన రోజుల్ని మొదలుకొని నిర్యాణం దాకా ప్రతి సంవత్సరం ఆయా కర్మలని 'కల్యాణ వేడుకలు' గా జరిపేవారు. అందువల్ల జైనస్ధావరాలు 'నిత్య కల్యాణం పచ్చతోరణం' గా వుండేవి. జైన సంస్కృతి నుంచి పుట్టిన ఈ నానుడిని ఏడు కొండలవాని పరంగా వింటున్నాం. పద్మావతి అనే యక్షిణి జైనానికి సంబంధించింది. దీనిని బట్టి ఏడుకొండలవాని ప్రాచీన సంస్కృతి ఏమిటో ఊహించవచ్చు.

అక్షరాభ్యాసం చేయించేముందు 'సిద్ధంనమః' అని చెప్పించే ఆచారం (నాకు అక్షరాభ్యాసం జరిగిన కాలాన కూడా) వుండింది. జైన సిద్ధులకి నమస్కరించి అక్షరాభ్యాసాన్ని చేయించే ప్రాచీన సంస్కృతి తాలూకు అవశేషమిది.

వీధిబళ్ళలో పూర్వం ఎక్కాలు వల్లించేవారు. 'ఎక్కాలు' అనే పదం కూడా జైన సంస్కృతి నుంచి వచ్చిందే.

'కోమటి' అనే పదం 'గోమతీయ' పదం నుంచి వచ్చిందని విజ్ఞులు చెప్పారు. గోమతీయులంతా పూర్వం జైనులే. తొలి తెలుగు లక్షణగ్రంధం కవిజనాశ్రయస్వీకర్త కోమటి భీమన జైనుడే.

ఇలా చెప్పూపోతే మరెన్నో విషయాలు వుంటాయి.

ప్రాచీనమైన జైన సంస్కృతీ లక్షణాలు కాలగమనంలో మారు రూపాన్ని సంతరించుకున్నాయి. చౌడమ్మ విషయంలో కూడా సరిగ్గా ఇలాగే జరిగింది. అయితే సహస్రాబ్దాల గతచరిత్రవలెనే ప్రస్తుత పరిస్థితి వుండాలను కోవడం పొరపాటు. మార్పును కాలమే అంగీకరించింది. కాలానికి అందరం తలవొగ్గాల్సిందే. చౌడమ్మ పదంలో ఎంతో ప్రాచీన సంస్కృతి, చరిత్ర దాగి వుంది. దానిని వెలుగులోకి తేవాలని చేసిన ప్రయత్నమే ఈ సిద్ధాంత గ్రంధం.

ఎవరైనా తన గ్రంధానికి ఇతరుల అభిప్రాయాన్ని కోరడానికి కారణాలు చాలా వుంటాయి. వ్యక్తిగత ప్రయోజనాల్ని ఆశించి కొందరిచేత, గ్రంధస్థ విషయ గుణాలు బహిర్గతం కావాలని భావించి కొందరిచేత అభిప్రాయాల్ని ప్రధానంగా రాయిస్తుంటారు.

డా॥ ఏ.వీ. రావుగారు నందవరీకి. నందవరీకులుకు 'చౌడాంబ' కులదేవత. కులదేవత పై ఉండే భక్తి వల్ల తానీ పరిశోధన చేసినట్లు స్వయంగా తెలుపుకున్నారు. ఈ కారణంగా పరిశోధన పక్షపాతవైఖరిగా సాగే అవకాశం వుంది. పరిశోధనలో 'ఆశించిన ఫలితాలే' రావాలని లేదు. 'వెలువడే ఫలితాలే వుంటాయి'. వుండాలి కూడా. ఇది వెలువడిన ఫలితాలని అందించిన పరిశోధనే.

ఈ గ్రంధమంతటా పరిశోధకుని పరిశ్రమ కళ్ళకు కట్టినట్లు కన్పిస్తుంది. ఇటు చెన్నపట్నం నుంచి అటు కాశీపట్నం దాకా క్షేత్రపర్యటన కై చేసిన శారీరక పరిశ్రమకూ - , సేకరించిన సమాచారాన్ని క్రమపద్ధతిలో విశ్లేషించి వెలువడిన వినూత్న ఫలితాల్ని సిద్ధాంతీకరించేందుకు చేసిన మానసిక పరిశ్రమకూ - , జానపదగేయ, శిలాశాసన, తాళపత్ర గ్రంధ, ఛాయా చిత్రాది విషయసేకరాణాదుల కోసం పెద్దమొత్తంలో చేసిన ఆర్థిక వ్యయానికి - ఈగ్రంధంలోని ప్రతిపుటా అద్దం పడుతోంది. ఎంతో తపనతో, నిరంతరం - నిరంతరాయ కృషి చేస్తేకానీ తెలుగు సాహిత్యంలో ఇలాంటి పరిశోధన 'ఈకాలంలో' వెలువడేది కష్టం.

చౌడమ్మని గురించి వెలువడిన సాహిత్యాన్ని పరిశీలిస్తే పాఠకుణ్ణి అయోమయ పరిస్థితుల్లో పడవేసే ప్రధాన మౌలిక సమస్యలు రెండు. అవి (1) చౌడ(మాంబ) పదానికి వ్యుత్పత్తి (2) నందరాజు వృత్తాంతం. చౌడ(మాంబ) పద వ్యుత్పత్తితో/భాష్యంతో ఆమె మౌలిక ఆవిర్భావ వృత్తాంతం ముడి పడి వుంటుంది.

ఈ సిద్ధాంత గ్రంథంలోని ఐదు అధ్యాయాల్లో మొదటి మూడు అధ్యాయాలు ఈ గ్రంధానికి అనుబంధప్రాయాలే. చౌడమ్మని గురించి పరిశోధించే వారికి గ్రంథం చివరన ఇచ్చిన అనుబంధం విలువైన కరదీపిక.

చౌడ(మాంబ) పదానికి అసలు వ్యుత్పత్తి అర్థం ఏమిటో తెలియని పరిస్థితి పండితుల్లో కూడా నెలకొని వుంది. ఆ దేవతని తరతరాలుగా ఆరాధించేవారు కూడా. చౌడ(మాంబ) పదానికి వ్యుత్పత్తి అర్థాల్ని విభిన్నధోరణుల్లో చెప్పారు. అలా ఎందుకు చెప్పారో పరిశోధకుడు సవివరంగా తెల్పటం ముదావహం. చౌడ(మాంబ) పదానికి వుండే తొమ్మిది రకాల వ్యుత్పత్తుల్ని పరిశీలించి పదో అర్థాన్ని నేత వృత్తిపరంగా సిద్ధాంతీకరించిన వైనం ప్రశంసనీయం.

చౌడ(మాంబ)పదానికి మరో పదిహేడు వ్యుత్పత్తులు కూడా స్ఫురించాయి. భవిష్యత్పరిశోధకులకు ఉపయుక్తంగా వుంటాయని వాటిని దిగువ యివ్వడమైంది-

1. దేవీ ఆవిర్భావ సంబంధమైన పౌరాణికగాధలో చౌడమ్మ చండాసురుని కూతురుగా పేర్కొబడింది. చండుని కూతురు కాబట్టి చౌండ → చౌడ. ఇది సునాయాసంగా వచ్చిన పౌరాణిక సంబంధమైన వ్యుత్పత్తి పరిణామం.
2. చౌడమ్మ శక్తి అవతారంగా చెప్పబడింది. ఆమెది. కాళీ అంశ. కాళికి సంబంధించింది. కాబట్టి 'కౌళి'. ద్రావిడ భాషల్లో కకారం చకారంగా మారుతుంది. కాబట్టి కౌళి → చౌళి → చౌతి (ళడయోరభేదాః - కనుక).
3. తొగటులకు, దేవాంగులకు, నందవరీకులకు చౌడమ్మ కులదేవత. కులార్ణవతంత్రం ప్రకారం ఆరాధించబడే దేవత 'కులదేవత'. చౌడమ్మను కొందరు కౌళాచారపద్ధతిగా కూడా ఆరాధిస్తారు. ఆపద్ధతి ఆరాధన అవశేషాలు వర్తమాన కాలంలోనూ కన్పిస్తాయి. 'కులదేవతా' సంబంధి కనుక ఆమె కౌళ. కౌళ → చౌళ → చౌడ.
4. 'నందవరీకప్రశంస' అనే పుస్తకంలో చౌడమ్మ 'చౌషష్టివిద్యల చముడాంబ' అని ప్రశంసించబడింది. ఆమె కాశీలో చేషష్టీఘాట్‌లో వుండిందని చెప్పారు. కనుక చౌషష్ట్యాంబ → చౌషట్టాంబ → చౌటాంబ → చౌడాంబ.
5. చౌడేశ్వరీ సాహిత్యంలో ఆమె 'చిచ్ఛక్తిర్జ్ఞాతా చూడాంబ' అని కీర్తించబడింది. చిచ్ఛక్తి అంటే జ్ఞానశక్తి. జ్ఞానం చూడంలో వుంటుంది. కనుక ఆ జ్ఞానశక్తి చూడా సంబంధి చూడాసంబంధి చౌడ.

6. చిత్తూరు జిల్లాలోని కొన్నిగ్రామాల్లో 'చెవుడమ్మ' అనే గ్రామదేవత నెలకొంది. 'చెవుడమ్మకు' 'చవుడమ్మకు' ఏమైనా బాదరాయణ సంబంధం వుందేమో పరిశీలించాలి.
7. గ్రామాలలో చావడులు వుండేవి. వాటిని గ్రామ చావడులు అనే వారు. ఒకానొక చావడిలో నెలకొనడం వల్ల 'చావడమ్మ' రూపం సిద్ధించి వుంటుందేమో! చావడమ్మ → చౌడమ్మ.
8. మశమ్మ, పోశమ్మ లాంటి గ్రామదేవతలు ఆగ్రహిస్తే కలరా, మశూచి లాంటి వ్యాధులు వ్యాపించి జననష్టం వాటిల్లుతుందని గ్రామీణుల నమ్మకం. చౌడమ్మ చూపు మహాతీక్షణంగా వుండేదట. ఆమె చూపుకు గ్రామాలకు గ్రామాలే దగ్ధమయ్యేవట. ఈవిషయం జనశ్రుతిలో వుంది. ఇదే విషయాన్ని ఈ గ్రంథంలోని 14వ అధ్యాయంలో 'దృష్టిముక్క' శీర్షికన కూడా పరిశోధకుడు చెప్పాడు. గ్రామాలు దగ్ధం కావడం వల్ల జననష్టం, పశునష్టం జరిగేదట. అంటే 'చావు' సంభవించేదన్నమాట. ఆకారణాన ఆమె చావుడమ్మ, చావుడమ్మ → చౌడమ్మ.

తొగట, జాంధ్ర సాలె మొదలయిన నేతపనివారికి సంబంధించిన 'జవుళి' పదం నుంచి 'చౌడి' ఏర్పడిందని రావుగారి సిద్ధాంతం. దీనికి ఉపబలకంగా కింది పదాల రూపాంతరాలున్నాయి.

9. 'శాట' అంటే వస్త్రం అని అర్థం. వస్త్రసంబంధిని 'శౌట' అనవచ్చు. శాట → శౌట → సౌట → సౌడ → చౌడ.
10. తొగట వారికి చౌడమ్మ కులదేవత. వారి వృత్తాంతం శ్రీశైల ఖండంలో వుంది. అది ఒక తాళపత్రగ్రంథంలో జీవిస్తోంది. తొగటవారి అగ్రజన్ముడు తోటక మహర్షి. అతడి సోదరుడు 'చూడాలుడు'. తొగటవారు యజ్ఞసముద్భవులని వాళ్ళ కులపురాణం తెలుపుతోంది. కనుక వాళ్ళ గోత్రకర్తల పేర్లలో కొన్నింటికి ముందు 'యజ్ఞ' అని వుంటుంది. 'యజ్ఞచూడుడు' తొగటులలో కొందరకు గోత్రకర్త. ఆయన గోత్రకర్తగా వున్న శాఖలో 'చౌడంవారు' అనే ఇంటి పేరు వుండే వారున్నారు. చూడుని గోత్రీయులు కనుక వారు చౌడంవారు అయ్యారు. చూడ సంబంధి 'చౌడ'. ఈ పదం నేతవృత్తిని చేపట్టిన తొగటవారి గోత్రకర్తలతో ముడిపడివుండటం గమనార్హం.
11. దేవాంగులకు కూడా చౌడమ్మ కులదేవతే. వారిని జాంధ్రవారు అని కూడా అంటారు. జాంధ్ర → జాండ → జౌండ → జౌడ → చౌడ..
12. నేతపనివారలలో సాలె వారు కూడా ఒకరు. వీరికి ఆరాధ్యుడు 'మృకండ' (మార్కండేయకు మూలకం మృకండ) మృకండ (కకారం చకారంగా మారుతుంది, మృకండలోని మృలోపిస్తే) మృకండ → కండ → చండ → చౌండ → చౌద. ఈ పరిణామం పరిశీలనార్హం.

13. శ్రీశైల ఖండంలో నేతపనివారికి 'కువింద' శబ్దం కూడా వుంది. కువింద → చువింద → చువిండ → చౌండ → చౌడ. ఈ రూపాలు గమనార్హాలు.

14. చోళి అంటే శరీరచ్ఛానంచేసే వస్త్రం, కంచుకం అని అర్ధం. 'కంచుక భేదమల రారు చోలా చొకాయ చొక్కాయ చొక్కా చొగా నాగ' అని ఆంధ్రభాషార్ణవము చెప్తోంది. చోళి సంబంధి చౌళి → చౌళి → చౌడి.

15. కొన్ని తాళపత్ర గ్రంధాలలో 'బణద చౌడేశ్వరి' అని ఉంది. వానద → బణద → బ౯ణద. వాన అంటే 'నేత'. 'వానం స్యాద్వేమానావానదండకం' అని వైజయంతీ నిఘంటువు చెప్తోంది. 'ద' అంటే ఇచ్చేది అని అర్ధం.

16. జైనుల్లో దిగంబరులు 'కూష్మాండిని' అనే శాసనదేవతని ఆరాధిస్తారు. శ్వేతాంబరులు ఆ దేవిని 'అంబిక' అని పిలుస్తారు. (కాకతీయ సంచిక → మారేమండ రామారావుగారి 'ప్రాముఖ్యత' వ్యాసం → పుట ౬ - ౭ - 1935). కాకతీయులు పూర్వం జైనులు. వారి దేవత కాకతమ్మ. ఆదేవత వల్లనే వారికి 'కాకతీయులు' అనే పేరు వచ్చింది. జైనులు పూజించే 'కుష్మాండినీ' దేవతే కాకతమ్మ. కూష్మాండి (కకారం చకారంగా మారుతుంది. కనుక) → చూష్మాండి (షకారంలోపిస్తే) → చూమాండి → చౌమండి → చౌండి → చౌడి.

17. నందవరీకులు పూజించే దేవత 'శ్వేతాంబ' (విష్ణుభొట్ల సూర్యనారాయణగారి శ్రీకృష్ణదేవరాయ చరిత్రము - 264 పుట - ముద్రణ 1960). శ్వేతాంబ → సేవితాంబ → సవితాంబ → సౌతాంబ → సౌటాంబ → సౌడాంబ → చౌడాంబ

పై పదిహేడు భాష్యాల్లో ఏడు నేత కళకి సంబంధించినవే. ఈ సిద్ధాంత గ్రంధంలో కూడా చౌడపదం నేతకళకి సంబంధించిందని నిరూపించబడింది.

వస్త్రకళకి సంబంధించిన చరిత్రను పరిభాషను అధ్యయనం చేస్తే మరికొన్ని నూతనాంశాలతో ఈ సిద్ధాంతం మరింత బలపడుతుంది. వల్కలాలు (నార), అజినాలు (తోళ్ళు), ఉన్ని (జంతువు బొచ్చు), ప్రత్తి, పట్టు (పురుగుకు సంబంధించింది) ఇలాంటి వాటిని బట్టి వస్త్రాల్లో చాలా భేదాలున్నాయి. వీటిలో ప్రత్తికి సంబంధించిన నేతకళకు మాత్రమే చౌడ శబ్దం ముడిపడివుండటం గమనార్హం.

పత్తి వస్త్రం (అంబరం) తెల్లగా (శ్వేత) వుంటుంది. పత్తి నుంచి వస్త్రాల్ని తయారు చేయటంలో అజినాల, ఉన్ని, పట్టు వస్త్రాల్లా జీవహింస వుండదు. జైనులు అహింసను పరమధర్మంగా పాటిస్తారు. శ్వేతాంబర జైనం ప్రాచీనమైన మతం. శ్వేతాంబరిచి కన్నా దిగంబర జైనం ఇంకా ప్రాచీనమైంది. వర్దమాన మహావీరుడు జైన తీర్థంకరుల్లో ముఖ్యుడు. జైనులు తమ పేరు చివరన 'వీర' అని పెట్టుకోవడానికి వర్ధమాన మహావీరుడు ప్రధమ తార్కాణం. నేత వృత్తి చేపట్టిన తొగటవారు కూడా 'తొగట వీరులు' అని వ్యవహరించబడుతున్నారు. వీరిలో కొందరు తమ పేరు చివరన 'వీరుడు' అని కూడా పెట్టుకుంటున్నారు. 'పామిశెట్టి వెంకటేశం వీరుడు' మొదలైన పేర్లు ఈ సిద్ధాంత

గ్రంథంలోనూ ఉదహరించబడ్డాయి. దీనిని బట్టి కూడా తొగటవారు ప్రాచీన కాలాన జైనులని భావించవచ్చు. శ్వేతాంబరాలను నేసే వీరు మొదట్లో దిగంబర జైనానికి చెందిన వారైనా తరువాత తరువాత శ్వేతాంబరులయ్యారు. దేశంలో అక్కడక్కడ మల్లినాద జినాలయాలున్నాయి. జైనులైన తొగట వీరులు శ్రీశైల ప్రాంతంలో ఉండేవారు కృష్ణాజినధారి అయిన 'చూడుడు' అనే సిద్దుడు శ్రీశైలవాసి. నేడు నందవరం ఆలయంలో ఉండే దిగంబర విగ్రహం ఈ సిద్దునిదే. తొగట వీరులు శ్వేతాంబరులైన పిదప శ్రీశైలంలోని మల్లినాధునికి శ్వేతాంబరాన్ని సమర్పించే ఆచారం ఆనవాయితిగా వచ్చి వుండవచ్చు. ఆ తర్వాత తొగట వారు శైవ/శాక్తేయ మతాలు స్వీకరించారు. నందవరంలోని తొగటులకు సంబంధించిన ఒక శిలాశాసనంలో ముక్తిశాంత భిక్షావృత్తి రాయుని ప్రశంసవుంది. మతాలు మారినా కూడా ప్రాచీన కాలంలో వలె తొగటులు నేడు కూడా శివరాత్రి సందర్భాన శ్రీశైలంలో మల్లికార్జున ఆలయ శిఖరానికి శ్వేతాంబరాన్ని దిగంబరులై అర్ధరాత్రి సమయాన ఆచ్ఛాదనం చేస్తారు.

చౌడమ్మ ఆలయాలు నేతపనివారి కుటుంబాలు వున్నచోట తప్పక వుంటాయి. వివిధ ప్రాంతాలలోని చౌడమ్మఆలయ శిల్పాల్ని జైన శాసన దేవతల శిల్పాల్ని తులనత్మకంగా పరిశీలించవలసి వుంది. పూర్వ జైనం వుండే ప్రాంతాలన్నింటిలో చౌడమ్మ విగ్రహాలుండేవని చెప్పలేం. కానీ చౌడమ్మ విగ్రహాలున్న ప్రాచీప చారిత్రక స్థలాల్లో మాత్రం జైనం వుండిందనేందుకు కొన్ని ఆదారాలైనా లభిస్తున్నాయి.

కర్ణాటక, వరంగల్,రాయలసీమల్లో చౌడమ్మ ప్రాచీన విగ్రహాలున్నాయి. ఆ ప్రాంతాల్లో పూర్వం జైనమతంమహోచ్ఛదశలో వుండింది. .

వరంగల్ కోటలో నిలుచున్న భంగిమలో ఒక 'దిగంబద' పురుష విగ్రహం వుంది. చౌడమ్మ మాదిరిగానే ఆ దిగంబర పురుష విగ్రహం నాలు చేతుల్లో త్రిశూలం, కత్తి, డమరుకం, పాత్ర వున్నాయి; శిరస్సుపై నాగ శిరస్సుల శిల్పం వుంది. ఈ విగ్రహానికీ చౌడమ్మ విగ్రహానికి వుండే తేడా ఇది 'నిలుచున్న 'దిగంబర పురుష విగ్రహం' కావడమొక్కటే. వరంగల్ విగ్రహాన్ని గురించిన వాకబు చేస్తే అది జైనవిగ్రహమని మాత్రమే చెప్పారు. కాకతీయులు పూర్వం జైనులు కావడం ఇక్కడ గమనించదగ్గ అంశం. ఈ నేపధ్యంలో వెనుకటి పుటల్లో చెప్పిన 'కూష్మాండినీ' పద పరిణామం కూడా గమనించదగ్గది. వరంగల్ ప్రాంతాన పూర్వం చౌండసేనాని అనే సుప్రసిద్ధ చారిత్రక వ్యక్తి వున్నాడు. ఇవన్నీ పరిశీలిస్తే నందవరంలోని చౌడమ్మ విగ్రహం కూడా అత్యంత ప్రాచీన కాలాన జైనానికి సంబంధించిందనిపిస్తుంది. నందవరం ఆలయం లోని 'దిగంబరసిద్ధుల' విగ్రహాలు, వారిని పూజించే తొగట 'వీరులు' మొదలైన అంశాలు కూడా ఈవాదనకి బలమిస్తాయి. 'దేవీప్రతిష్ఠలు తీర్థంకరుల శాసన దేవతలుగా జైన స్థావరాల్లో కొలువుతీరి కాలగమనంలో గ్రామదేవతలుగా ఆరాధించబడ్డాయి. అని ప్రఖ్యాత. పురావస్తు శాస్త్రవేత్త డా॥ ఇంగువ కార్తికేయ శర్మగారి (నెల్లూరి మండలంలోజైనాలయములు - భారతి, ఏప్రిల్ 1985) వాక్యాలు ఇక్కడ స్మరణీయం. దీనిని

బట్టి నందవరం చౌడమ్మ ఆలయం పూర్వం జైన నిలయంగా వుంటుందనిపిస్తుంది.

కాకతీయ గణపతిదేవుని (క్రీ.శ 1199 - 1261) సైన్యాధ్యక్షుని పేరు చౌండసేనాని. ఆయన కొండిపర్తి దేవాలయంలో చౌండేశ్వరుని ప్రతిష్ఠించాడు. 'చౌండపురం' అనే అగ్రహారాన్ని, చౌండతటాకాన్ని నిర్మించాడు. (కాకతీయసంచక 51పుట - 1935 ముద్రణ). దీనిని బట్టి పన్నెండో శతాబ్దానికి పూర్వమే వరంగల్ ప్రాంతంలో చౌండ అనే పదం (పురుష) దేవతా సంబంధిగా వ్యాప్తిలోకి వచ్చిందని తెలుస్తోంది.

వరంగల్‌లో 'చమడేశ్వరి' ఆలయం కూడా వుండిందని 'క్రీడాభిరామం' వల్ల తెలుస్తోంది. ఆ చముడేశ్వరిని 'ఏకవీరకు సైదోడు' అని కూడా క్రీడభిరామంవ తెలుపుతోంది. చముడేశ్వరిని ఆరాధించే తొగటవారిని 'ఏకాంగవీరులు' అని కూడా కూడా అంటారు. ఏకాంగవీర - ఏకవీర' కు ఏమైనా సంబంధంవుందేమో! వరంగల్ కోటలోని చౌడేశ్వరి (పురుష విగ్రహం కనుక) విగ్రహం దిగంబరం కాగా వివిధ ప్రాంతాల్లోనిచౌడేశ్వరి (స్త్రీ విగ్రహం) (శ్వేత) అంబర అచ్చాదిత. దీనిని బట్టి తొగట వారిలో పూర్వం దిగంబర, శ్వేతాంబరులు వుండేవారని భావించవచ్చు. నందవరంలోని చౌడమ్మ ఆలయంలో రెండు దిగంబరుల సిద్ధవిగ్రహాలున్నాయి. (ఈ గ్రంథంలో వాటి ఛాయాచిత్రాలు పొందుపరచడమైంది.) అవి జైనుల విగ్రహాలని కొందరు, తొగటుల మూలపురుషులని మరికొందరు చెప్తారు. కానీ నిజానికి ఇవి భిన్నవ్యాఖ్యలు కావు. పరిపూరక వ్యాఖ్యలు. ఎందుకంటే తొగటుల మూలపురుషులు జైనులే.

విష్ణుభొట్ల సూర్యనారాయణగారు 'శ్రీకృష్ణదేవరాయ చరిత్రము' అనే గ్రంథంలో అల్లసాని పెద్దనని గురించి రాస్తూ (పుట 264 - ముద్రణ 1960) నందవరీకులు పూజించే దేవతని 'శ్వేతాంబ' అని పేర్కొన్నారు. ఇది శ్వేతంబర పైనానికి సంబంధించిన పేరు కావచ్చు. పూర్వం బ్రాహ్మణుల్లో కూడా జైనులున్నారు. కన్నడంలో తొలికావ్యాన్ని రచించిన పంపకవి జైనుడే, పొన్నకవి జైనుడే. వీరంతా తెలుగు వారే, బ్రాహ్మణులే, బ్రాహ్మణ, (తొగట వీర) క్షత్రియ, వైశ్య (గోమఠ → కోమటి) కులాల వారు ప్రాచీన కాలాన జైనమతాన్ని ఆదరించి స్వీకరించారు. కాలగమనంలో మార్పును. అంగీకరించారు.

వరంగల్ ప్రాంతంలో వలె కర్నూలు జిల్లాలో కూడా పూర్వం జైనం బాగా వ్యాప్తిలో వుండేది గ్రామనామాల్లోని పదబంధాల్లో ఉత్తరార్థాన 'పాడు' అని వుంటే అవి పూర్వం జైనస్థావరాలు అనడంలో అభిప్రాయ భేదాలు లేవు. ఉత్తరార్థంలో 'పాడు' అని వుండే గ్రామనామాలు కర్నూలు జిల్లాలో 50కి పైగానే వున్నాయి. కర్నూల్లో చౌడమ్మ గుడి వుండేది. జైన తీర్థంకరుల విగ్రహాలుండేవి. చౌడమ్మ గుడికాలగర్భంలో కలిసిపోయింది. తీర్థంకరుల విగ్రహాలు మద్రాసు మ్యూజియానికి తరలించబడ్డాయి. కర్నూలు సమీపాన వుండే 'జగన్నాథంగుట్ట' జైనస్థావరమే. అక్కడికి సమీపాన ఒక జైన బసతి వుండేది. అదే నేటి (బసతి పాడు →) 'బస్తిపాడు'. మండల కేంద్రమైన నందవరంలో నేత పనివారుండేవారు. అక్కడ చౌడమ్మ గుడి వుంది. అది పూర్వం జైన బసతి. చంటియబ్బె అనే అమె ఆ జైన

బసతికి దానాలు చేసినట్లు శాసనాధారాలున్నాయి. నాయకల్లు, చిప్పగిరి, చిన్నతుంబళం, పెద్దతుంబళం పూర్వం జైన విహార భూములు. జిల్లాకు సమీపాననే కుందకుందాచార్యులు జన్మించాడు. ఆయనకు జైన మతంలో అగ్రపీఠం వుంది.. కాలగమనంలో జైన బసతులు శైవ శాక్తేయ ఆలయాలుగా మఠాలుగా రూపు దిద్దుకున్నాయని ఎందరో పరిశోధకులు వెల్లడించారు.

జైకుల పేర్ల చివర కొందరకు 'నంది' శబ్దం కన్పిస్తుంది. ఉదాహరణకు సింహనంది, అజ్జనంది మొదలైనవారు. సింహనంది 'కర్నాడు' నుంచి తీరాంధ్రానికి దిగంబర జైనాన్ని వ్యాప్తి చేశాడు. నందవరాన్ని పాలించిన నందరాజు పూర్వీకుల పేర్ల చివరన కూడా 'నంది' అని వుందటం గమనార్హం. ఉదా : శిశునంది, యశోనంది, మహానంది మొదలైనవి. నందరాజు చాళుక్య వంశానికి చెందినవాడు. చాళుక్యుల్లో పూర్వులు జైనులే అనేందుకు అనేక ఆధారాలు ఉన్నాయి. జైనులు ఆరాధించే 'అంబిక' తదనంతర కాలాన వైదిక దేవతగా మారడం, జైనాన్ని వదలి వైదిక మతాన్ని ఆదరించిన చాళుక్య వంశీయుడైన నందరాజు ఆ అంబికనే గ్రామ/వైదిక దేవతగా ఆరాదించడం గమనించదగ్గ అంశం.

తెనుగునాడు నాగభూమి. నాగజాతివారు ఇక్కడివారే. శిరస్సు మనుష్య రూపంలో వుండి, రెండు చేతులు వుండి, మిగతాభాగం పామువలె తోక మొదలైన భాగాలు వుండే శిల్పాలు ఆంధ్రదేశంలో అక్కడక్కడా కన్పిస్తాయి. వీటిని నేడు స్థానికులు కూడా 'నాగులు' అంటారు. నాగజాతి మనుష్యులు ఈ ప్రాంతం వారే అనేందుకు ఈ శిల్పాలు ప్రబల నిదర్శనమని పరిశోధకులు చెప్తున్నారు. ఈలాంటి నాగశిల్పాలు నందవరంలో అధికంగా కన్పిస్తాయి. నాగజాతి వారు తదనంతరం కాలానా జైనాన్ని స్వీకరించారు. అందుకే జైన దేవత అయిన చౌడమ్మ శిరస్సున, హస్తాల్లో నాగశిల్పం వుంది. చౌడమ్మ ఆలయంలో ఎక్కడ చూచినా నాగశిల్పం వుండేందుకు కారణం ఇదే.

పరిశోధకుడు చౌడేశ్వరీ ఆవిర్భావాన్ని మొదటి అధ్యాయంలో పూర్వగాథ, ఉత్తర గాథగా విభజించాడు. చౌడమ్మను చారిత్రక దృష్టితో పదకొండవ శతాబ్దం నుంచి దర్శించటంవల్ల ఆవిభజన సరైనదే. పదకొండవ శతాబ్దం నాటికి చౌడమ్మ గ్రామ / వైదిక దేవతగా రూపుదిద్దుకుంది. పదకొండవ శతాబ్దానికి పూర్వం చౌడమ్మ ఎలా వుండేదో చారిత్రకంగా దర్శించ వలసి వుంది. అప్పుడు ఆమె చరిత్ర పూర్వ చరిత్ర ఉత్తర చరిత్ర అని విభజించవచ్చు. ఈ సిద్ధాంత గ్రంథంలో ఉత్తర చరిత్ర మాత్రమే చెప్పబడింది. పూర్వం చరిత్రని నిశితంగా పరిశీలిస్తే చౌడమ్మ జైన సంస్కృతికి సంబంధించినదిగా దర్శనమౌతుంది, సందర్భానుసారంగా సంక్షిప్తంగా చౌడమాంబ పూర్వ చరిత్రను ఈ పీఠికలో పొందుపరచడమైంది. చౌడ(మాంబ) పద వ్యుత్పత్తిని గురించి పరిశోధకుడు చేసిన సిద్ధాంతాన్ని ఈ పూర్వ చారిత్ర బలపరచేదిగా వుంది కానీ విభేదించటం లేదు.

సాహిత్యారాధకుడు
వైద్యం వెంకటేశ్వరాచార్యులు

# ప్రవేశిక

ఈ ప్రవేశికలో పరిశోధనాంశం - పరిధి, ఎన్నికకు హేతువులు, విషయ సేకరణ సమస్యలు, పరిశోధన - ఆకరాలు, పరిశోధన లక్ష్యం-ప్రణాళిక ఇవ్వబడ్డాయి.

## పరిశోధనాంశం - పరిధి

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పి హెచ్.డి కోసం నిర్ణయించుకొన్న అంశం "తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరీదేవి చరిత్ర" . సాధారణంగా ఇలాంటి అంశాల్ని పరిశోధనకు ఎన్నుకొనేటప్పుడు పరిశోధకులు "తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరి" అని శీర్షకను నిర్ణయించుకొంటారు. ప్రధానంగా సాహిత్య విశేషాల్ని పరామర్శిస్తారు. అయితే గతానుగతికమైన ఈ సంప్రదాయ వరణానికి భిన్నంగా ఈ పరిశోధనలో తెలుగు సాహిత్యంలో "చౌడేశ్వరీదేవి చరిత్ర" పరిశీలించడం ముఖ్యోద్దేశ్యంగా గ్రహించడం వల్ల ఈ సిద్ధాంత వృత్తంలో కేవల సాహిత్య విశేషాలు కేంద్రంగా కాకుండ స్పర్శ రేఖలుగా మిగిలాయి. దేవీ చరిత్రకు ఉపబలకంగా దేవీ ఆరాధన, సంస్కృతీ విశేషాలను కూడ పరామర్శించడమైంది.

చౌడేశ్వరీ సాహిత్యం విస్తృతంగా వుంది. అయితే పరిశోధన ప్రధానంగా చారిత్రక దృక్పథంతో సాగింది కాబట్టి స్తోత్రాది చారిత్రకేతర రచనలకు ప్రాధాన్యం యివ్వబడలేదు.

## పరిశోధనాంశపు ఎన్నిక - హేతువులు

జానపదుల మౌఖిక ప్రసారంలో ఉండే చౌడమ్మ పాటలు, భజనలు, జానపద నృత్యాలు మొదలైన వాటిలో పాల్గొన్న ప్రత్యక్ష అనుభవం -

చౌడేశ్వరీ దేవి మీద వెలసిన సాహిత్యంపై ఉండే అభిరుచి, అభినివేశం -

చౌడేశ్వరీ దేవి భక్త సంఘాలతో పరిశోధకుడికి వుండే సాన్నిహిత్యం; నందవరం

గ్రామంతో, గ్రామ పెద్దలతో వుండే పరిచయాలు -

పరిశోధనా విషయంలో లభించే సంబంధిత విషయ పరిజ్ఞానం కలిగిన మిత్రుల ప్రోత్సాహం -

ఈ పరిశోధనకు ప్రేరేపించిన ప్రధాన హేతువులు.

## విషయ సేకరణ - సమస్యలు

చౌడేశ్వరీ దేవి సాహిత్య సేకరణ సంస్థాగత స్థాయిలో జరుగవలసి వుంది. వైయక్తికంగా కృషి జరిగేటప్పుడు వ్యయ ప్రయాసలు అనివార్యం. సేకరించవలసిన విషయ సామాగ్రి మరికొంత కూడా మిగిలి వుంటుంది. పరిమితులు అనివార్యం.

పూర్వ కవులు చౌడేశ్వరికి సంబంధించి రచించిన మాచవరం పాపనామాత్య కృత "నందవర చరిత్ర" వంటి కొన్ని కావ్యాలు ముద్రణకు నోచుకోలేదు. రంగయామాత్యుని రామకృష్ణకవి కృత "చాముండికా విలాసము" వంటి ప్రచురితమైన కొన్ని ప్రాచీనుల రచనలు అందరికీ అందుబాటులో లేవు. "చౌడేశ్వరీ కథ" (ద్విపద) వంటి కొన్ని తాళపత్ర గ్రంథాలు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారాల్లో వెలుగు చూడవలసి వున్నాయి.

వీటిని సేకరించటం అంత తేలికైన పనికాదు.

జాన పదుల జీవితంలో ఒక భాగంగా వున్న దేవి చరిత్రను, మాహాత్మ్యాన్నీ జానపద గేయ సంవేదకుల నుండి గ్రహించడమైంది. ఆయా కథల్లోని అమ్మ వారి రూపాలను, దేవీ ఆలయాలను దర్శించడమైంది. ఆలయ నిర్మాణం, విశేషాలను స్థానికుల నుండి విషయజ్ఞుల నుండి రాబట్టడమైంది. శిలా శాసనాల ఛాయా చిత్రాలు తీయడమైంది.

కొన్ని నిర్ణీత సమయాల్లో నిర్దేశిత ప్రదేశాలకు వెళితేనే వాంఛనీయమైన వివరాలు ప్రామాణిక స్థాయిలో లభిస్తాయి. మామూలు వేళల్లో ఆయా ప్రదేశాలకు వెళితే అన్ని వివరాలు ఒకేసారి లభించడం కష్టం. ఉదాహరణకు నందవరం చౌడేశ్వరీ దేవికి ప్రతి ఏటా చైత్ర శుద్ధ చవితి నాడు వైభవంగా జ్యోతి వుత్సవం జరుగుతుంది. ఆ వుత్సవానికి బెంగుళూరు, మైసూరు, షోలాపూరు మొదలైన ప్రాంతాల నుంచి వేలాది మంది తరలి వస్తారు. ఉత్సవ వివరాలను ఈ సమయంలోనే అక్కడికి వెళ్ళి సేకరించవలసి వుంది.

చౌడేశ్వరీ దేవి కాశీ/గయ నుంచి వచ్చిందని స్థల పురాణాలు కైఫీయతులు చెప్తున్నాయి. నిజ నిర్ధారణకు తగిన ఆధారాలను సేకరించటం కోసం ఆ సుదూర

ప్రాంతాలకు కూడ పరిశోధకుడు వెళ్ళి రావడమైంది. మోడీ కైఫీయతును, తాళ పత్ర ప్రతులను, శాసనాల అధ్యయనం చేయడానికి బోర్గాంకర్, శ్రీవైద్యం వేంకటేశ్వరా చార్యుల వంటి నిపుణుల సహకారాన్ని అపేక్షించ వలసి వచ్చింది.

## పరిశోధన - ఆకారాలు

చౌడేశ్వరీ దేవిని గురించి విడివిడిగా కొన్ని వ్యాసాలు, చిన్న చిన్న గ్రంథాలు ఎన్నో వచ్చాయి. ఆదేవతకు సంబంధించిన సాహిత్యం కూడ ఎంతో విస్తృతంగా వుంది.

ఆ సాహిత్యాన్నంతా పరిశీలించి చౌడేశ్వరీదేవి చరిత్రను సమగ్రంగా వివరించే ప్రామాణికమైన పరిశోధన విశ్వ విద్యాలయ స్థాయిలో ఇంతవరకు వెలువడలేదు.

మౌఖిక ప్రవరణంలో వున్న జానపద సాహిత్యం, ముద్రిత జానపద సాహిత్యం -

చౌడేశ్వరికి సంబంధించిన ముద్రిత సాహిత్యం -

చౌడేశ్వరికి సంబంధించిన శిలా శాసనాలు, మెకంజీకైఫీయతులు; నంద వరీకులు, తొగటలు, దేవాంగుల కుల చరిత్రలు -

కాశీ నుండి మైసూరు వరకు ఎన్నో ఆలయాలు, ఆయా ఆలయాలకు సంబంధించిన చరిత్రలు, సంప్రదాయాలు -

సంబంధిత విషయ పరిజ్ఞానం ఉండే వ్యక్తులతో జరిపిన సంప్రదింపులు -

తెలుగుతో పాటు సంస్కృతం. కన్నడం, మరాటి, ఆంగ్లంలోని ముద్రితా ముద్రిత సంబంధిత రచనలు - పరిశోధన ఆకారాలుగా గ్రహించడమైంది.

## పరిశోధన లక్ష్యం - ప్రణాళిక

సంస్కృతాంధ్ర సాహిత్యాల్లో చౌడేశ్వరీ ప్రస్తావన వుంది. కర్నూలు జిల్లా బనగానిపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి స్థల పురాణాదులను ప్రత్యేక ప్రాధాన్యతతో; మౌఖిక ప్రసారంలో, శాసనాలలో, తెలుగు, మరాటీ కైఫీయతుల్లో, శిష్ట సాహిత్య సంబంధిత వివిధ ప్రక్రియల్లోని శ్రీ చౌడేశ్వరీ దేవి సాహిత్యాన్ని చారిత్రక దృక్పథంతో అనుశీలించడం సిద్ధాంత గ్రంథ ప్రధానోద్దేశ్యం.

ఈ లక్ష్య సాధన కోసం సిద్ధాంత వ్యాసాన్ని ఐదు అధ్యాయాలుగ వింగడించి పరిశీలించడమైంది.

ప్రథమాధ్యాయంలో దేవీ ఆవిర్భావ మూల పూర్వోత్తర గాథలను వర్గీకరించి

పరిచయం చేయడమైంది.


ద్వితీయాధ్యాయంలో "చౌడేశ్వరి" నామప్రాగ్రూపాలను, రూపాంతరాలను, వాటి సమర్ధనీయ ప్రయోగాలను పౌరాణికంగా - చారిత్రకంగా - భాషా పరంగా విభిన్న దృక్కోణాలతో విశ్లేషించడమైంది.

తృతీయాధ్యాయంలో సాహిత్యంలోనూ, చరిత్రలోనూ కానవచ్చే నందవరం; దాని ఏలిక నందరాజు; ఆయన వంశావళి, కాలం, ఉత్తర దేశ యాత్ర, నందవరాగ్రహార దానం; నందవర చౌడేశ్వరీ ఆలయం, నంద్యాల పట్టణ నిర్మాణాలు పరామర్శించడమైంది.

చతుర్థాధ్యాయంలో ఆరాధనా ప్రశస్తి, శాక్తేయం, ఆరాధకులు, ఆరాధనా పద్ధతులు, నిత్యోత్సవాలు, ప్రత్యేకార్చన విశేషాలు అనుశీలించడమైంది.

పంచమాధ్యాయంలో ఆలయ ప్రశస్తి, దేవీ ఆలయాలు, చౌడేశ్వరీ ఆలయాలు; నందవర చౌడేశ్వరీ ఆలయ వాస్తు శిల్ప విశేషాలు వివరించడమైంది.

చివరలో ఉపయుక్త రచనలు, అనుబంధం యివ్వబడ్డాయి.





# 1. చౌడేశ్వరీదేవి ఆవిర్భావం

ఆత్మ శక్తి సముద్భూతే
హ్యాధిష్ఠానఖ మండలే
ఆద్యే శబ్ద గుణే భూతే
చౌడే శక్తిమయే వఘే

- శ్రీ చౌడేశ్వరీ స్తోత్ర కదంబమ్

భారతీయ సనాతన ఆధ్యాత్మికత ప్రకారం సృష్టికి మూలం శక్తి. అత్యంత ప్రాచీనమైన వేదాలు, ఉపనిషత్తులు కూడ శక్తిని పేర్కొన్నాయి. "ఋగ్వేదములో శక్తి సర్వ మహాశక్తుల సమాహార మూర్తిగా నభివర్ణితమైనది. అనంతరము కేనోపనిషత్తులో దేదీప్యమాన విగ్రహ యగు ఉమారూపమున ఆమె మనకు దర్శనమిచ్చును ............. శక్తిని నెవ్వరే విధముగ నారాధించిన ............. నెప్పుడును స్త్రీ మూర్తిగానే యారాధింతురు[1]" ఆమె మాతృమూర్తిగా గౌరవించబడింది. దేవతగా ఆరాధించబడింది. దాదాపు 5000 ఏళ్ళనాటి సింధు నాగరికతలో మాతృ దేవత ఆరాధన వున్నట్లు అక్కడ లభించిన మృణ్మయ విగ్రహాలను బట్టి చెప్పవచ్చు.[2] ఈ స్త్రీశక్తి ఆర్యుల చేత పృథ్వీ దేవతగానూ క్రమేపి ఆదిశక్తి గానూ, పురాణ గాథల దృష్ట్యా, స్వరూప రీత్యా ఎన్నో పేర్లతో పిలువబడింది. శక్తి సంబంధమైన ఈ మత వాదనను శాక్తేయమని పేర్కొన్నారు.

శాక్తేయం హైందవంలోనే గాక వివిధ మతాల్లో విభిన్న దేశాల్లో ఏదో ఒక రూపంలో వ్యాప్తి చెందుతూనే వచ్చింది.[3] జగదంబగా పేర్కొన బడ్డ ఆది పరాశక్తి శిష్ట

---

1. శాక్తేయము (వ్యాసం) : శ్రీమతి సరస్వతీ చెన్నకేశవన్, విజ్ఞాన సర్వస్వము - (దర్శనములు-మతములు) 7వ సంపుటం, పుట-75, తెలుగు భాషా సమితి-1962.

2. 'మహిష మర్దిని' డా॥ వి.కె. మిశ్రా; పుట-11; రాజేష్ పబ్లికేషన్స్, న్యూఢిల్లి - 1984

3. వైష్ణవులు లక్ష్మిని (సీతను), రాధను; శైవులు పార్వతిని; కార్తికేయులు వల్లీ దేవసేవలను; బౌద్ధులు తారా రూపాన్ని, క్రైస్తవులు మేరీ మాతను, మహమ్మదీయులు బీబీ ఫాతిమాను; శక్తి ఈజిప్టులో ఐసిస్ (ISIS) గా, బాబిలోనియాలో అస్తార్ (ISTHAR) గా, ఫ్రిజియాలో సైబిల్ (CYBLE) గా, గ్రీస్‌లో అఫ్రొడైట్ (APHRODITE) గా, సైప్రస్‌లో ఎస్టారిస్ట్ (ASTARIST) గా, మెక్సికోలో ఐష్గా (ISH) గా, ఆఫ్రికాలో సలంబో (SALAMBO) గా, రోంలో జూనో (JUNO) గా, అస్సీరియాలో మథర్ (MOTHER) గా, చైనాలో టై (TIE) గా అర్చించబడుతోంది. శాక్త సిద్ధాంత వ్యాప్తి ( వ్యాసం) : అనుభవానందస్వామి 'ఆరాధన' మాసపత్రిక - అక్టోబర్ 1987.

రక్షణ, దుష్ట శిక్షణ, ధర్మ సంరక్షణలకు అనేక రూపాల్లో చాలా పేర్లతో వివిధ కాలాల్లో ఎన్నో ప్రాంతాల్లో ఆవిర్భవించినట్లు పురాణాలు కూడా పేర్కొంటున్నాయి. దాదాపు శక్తికి సంబంధించిన కథలన్నీ కూడా స్థూలంగా ఒకే గాథా వృత్తానికి చెందినవిగా భావించవచ్చు. అందులోని అంతశ్శాఖల్లో చౌడమ్మ కథా చక్రం విశిష్టమైంది. తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరీ ఆవిర్భావ కథా సాహిత్యం బహు ముఖాలుగా విస్తరిల్లింది.

## 1.1 వర్గీకరణ

చౌడేశ్వరి దేవి ఆవిర్భావ గాథ 38 గ్రంథాల ఆధారంగా పరిశీలించబడింది. కేవలం ప్రస్తా... మాత్రమే చేసిన స్తోత్ర శతకాది సాహిత్యాన్ని ఈ వర్గీకరణ పరిగణనలోకి తీసు కోలేదు.

"చట్టు చౌడమ్మ కథ" అనే జానపద గేయ గాథలో నందవరం చౌడేశ్వరీ ఆవిర్భావ గాథ కనిపిస్తోంది. తదనంతర కాలాన వెలసిన చౌడేశ్వరీ ఆవిర్భావ సాహిత్యాని కంతటికీ ఈ గాథ మూలమైంది. ఈ మూల గాథ తదనంతర కాలాన అనేక మార్పులకు చేర్పులకు కూర్పులకు నెలవైంది.

మారిన ఈ ఆవిర్భావ గాథ వస్తువును బట్టి పూర్వోత్తరాలుగా ఉంది. పూర్వగాథ 21 గ్రంథాల్లోనూ, ఉత్తర గాథ 17 గ్రంథాల్లోనూ కనబడుతోంది.

పూర్వ గాథ వస్తువును బట్టి ఏకాంగ సంబంధి, దేవాంగ సంబంధిగా విభజించబడింది. ఏకాంగ సంబంధి గాథ 13 గ్రంథాల్లోనూ, దేవాంగ సంబంధి గాథ 8 గ్రంథాల్లోనూ చోటు చేసుకుంది.

ఏకాంగ సంబంధి గాథ తెలుగులోనే గాక సంస్కృతంలోనూ వుంది.

తెలుగులోని ఏకాంగ సంబంధి గాథ వస్తు ప్రాతిపదికగా సాధారణ ఆవిర్భావం, స్వేద జనిత ఆవిర్భావం అనే రెండు శీర్షికలుగా విభజించబడింది.

సాధారణ ఆవిర్భావం 8 గ్రంథాల్లోనూ, స్వేద జనిత ఆవిర్భావం 5 గ్రంథాల్లోను కనిపిస్తోంది.

సాధారణ ఆవిర్భావం ఇటు జానపద సాహిత్యంలోనూ, అటు శిష్ట సాహిత్యంలోనూ చోటు చేసుకుంది.

---

తెలుగు వీర గాథా కవిత్వము ( రెండవ సంపుటం) డా॥ తంగిరాల వేంకట సుబ్బారావు పుట-8, 1983.

జానపద సాహిత్యం కొంత అజ్ఞాత కర్తృకం కాగా మరికొంత జ్ఞాత కర్తృకం.

స్వరూపం ఆధారంగా శిష్ట ఏకాంగ సంబంధ సాధారణ ఆవిర్భావ గాథను వచనం, ఛందోబద్ధం అని రెండు విధాలుగా వర్గీకరించవచ్చు.

ఛందోబద్ధ రచనల్లో ద్విపదలు, చంపువులు వున్నాయి.

చంపువుల్లో కొన్ని ప్రాచీనాలు కాగా మరి కొన్ని అర్వాచీనాలు.

ప్రాచీనాల్లో కొన్ని పురాణ ఫక్కికి మరికొన్ని ప్రబంధ ఫక్కికి చెందినాయి.

ప్రబంధ ఫక్కిలో పౌరాణిక ప్రబంధ ధోరణి, కేవల ప్రబంధ ధోరణి కనిపిస్తుంది.

స్వేద జనిత ఆవిర్భావ ఏకాంగ సంబంధ పూర్వ గాథ కూడా ప్రసరణను బట్టి జానపద, శిష్ట గాథలుగా విభజించవచ్చు.

కర్తృత్వాన్ని బట్టి జానపదం తిరిగి అజ్ఞాత, జ్ఞాత కర్తృకాలు అవుతున్నది.

శిష్టంలో వచన కావ్యాలున్నాయి. పద్య కావ్యాలున్నాయి.

పద్య కావ్యాలు కొన్ని ప్రాచీనాలు, మరికొన్ని అర్వాచీనాలు.

దేవాంగ సంబంధ పూర్వగాథ సంస్కృతం, తెలుగు రచనల్లో కానవస్తోంది.

సంస్కృత రచనలు పురాణ, మూల స్తంభనాలుగా చెప్పబడ్డాయి.

తెలుగు రచనల్లో కొన్ని దృశ్య కావ్యాలు కాగా మరికొన్ని శ్రవ్య కావ్యాలు.

శ్రవ్య కావ్యాలు కొన్ని వచనంలోను కొన్ని ఛందోబద్ధంగానూ రచించబడ్డాయి.

ఛందోబద్ధ కావ్యాల్లో కొన్ని ద్విపదలు మరికొన్ని పద్య కావ్యాలు.

పద్య కావ్యాలు కొన్ని నిర్వచనాలు కాగా మరి కొన్ని చంపువులు.

లభించిన రెండు చంపువుల్లో ఒకటి అముద్రితం, మరొకటి ముద్రితం.

ఉత్తర గాథ తెలుగులోనూ, సంస్కృతంలోనూ చోటు చేసుకుంది.

తెలుగులోని ఉత్తర గాథ స్థానిక చరిత్రల్లోనూ, సాహిత్య గ్రంథాల్లోనూ చోటు చేసుకుంది.

లభించిన కైఫీయతులు కొన్ని మోడీ లిపిలోనూ, మరికొన్ని తెలుగు లిపిలోనూ వున్నాయి.

ప్రసరణను బట్టి సాహిత్య గ్రంథాల్ని జానపద, శిష్ట భాగాలుగా వర్గీకరించడమైంది.

జానపదాల్లో అజ్ఞాత, జ్ఞాత కర్తృకాలున్నాయి.

శిష్ట కావ్యాలు కొన్ని లభ్యాలు కాగా కొన్ని అలభ్యాలు.

అలభ్యాల్లో ద్విపద, పద్య కావ్యాలున్నాయి.

లభ్యాల్లో అముద్రితాలు కొన్ని కాగా ముద్రితాలు కొన్ని.

ముద్రితమైన వాటిలో కొన్ని వచన కావ్యాలు, కొన్ని పద్య కావ్యాలు.

వచన కావ్యాల్లో కొన్ని నందవరీక ప్రాధాన్యతను, మరికొన్ని తొగటవీర ప్రాధాన్యతను కలిగి వున్నాయి.

నందవరీక ప్రాధాన్యత రచనల్లో దుగ్గన అప్పయ్య కథను ఒప్పుకొన్న రచన కనిపిస్తోంది.

తొగట వీర ప్రాధాన్య కావ్యాల్లో కొన్నింటిలో పౌరాణిక దృష్టి మరికొన్నింటిలో చారిత్రక దృష్టి కన్పిస్తుంది.

పద్య కావ్యాలను కూడ కుల ప్రాధాన్యతను బట్టి రెండుగ విభజించవచ్చు. కొన్నింటిలో నందవరీక ప్రాధాన్యత మరి కొన్నింటిలో తొగట వీర ప్రాధాన్యత కనిపిస్తోంది.

నందవరీక ప్రాధాన్య కావ్యాల్లో కొన్ని నిర్వచనాలు, కొన్ని చంపువులు. చంపువుల్లో కొన్ని ప్రాచీనాలు మరి కొన్ని సమకాలీనాలు.

ప్రాచీన కావ్యాలను ప్రౌఢ, సరళ కావ్యాలుగా విభజించవచ్చు.

ప్రౌఢ కావ్యాల్లో పురాణ, ప్రబంధ ఫక్కి కనిపిస్తుంది.

పైన చెప్పబడిన చౌడేశ్వరీదేవి ఆవిర్భావ గాథా వర్గీకరణను పట్టికలుగా చూపవచ్చు -

## 1.2. పట్టికలు

చౌడేశ్వరీదేవి ఆవిర్భావ గాథా వర్గీకరణ పట్టిక, సౌలభ్యం కోసం ఐదు భాగాలుగా చేయబడింది.

1. 2. 1. **చౌడేశ్వరీదేవి ఆవిర్భావ గాథ**


మూలగాథ

పూర్వగాథ — ఉత్తరగాథ

1. 2. 2 **పూర్వగాథ**

ఏకాంగ సంబంధి — దేవాంగ సంబంధి

1. 2. 3 **ఏకాంగ సంబంధి**


తెలుగు
సంస్కృతం
A. సాధారణ ఆవిర్భావం
B. స్వేద జనిత ఆవిర్భావం
జానపదం
శిష్టం
అజ్ఞాత కర్తృకాలు
జ్ఞాత కర్తృకాలు
ఛందోబద్ధం
వచనం
చంపువులు
ద్విపద
ప్రాచీనాలు
అర్వాచీనాలు
పురాణ ఫక్కి
ప్రబంధ ఫక్కి
పౌరాణిక ప్రబంధం
కేవలప్రబంధం


B. స్వేద జనిత ఆవిర్భావం


- జానపదం
  - అజ్ఞాతకర్తృకం
  - జ్ఞాతకర్తృకం
- శిష్టం
  - పద్యం
    - ప్రాచీనం
    - అర్వాచీనం
  - వచనం

1. 2. 4. **దేవాంగ సంబంధి**

- సంస్కృతం
  - పురాణం
  - మూలస్తంభం
- తెలుగు
  - శ్రవ్యం
    - ఛందోబద్ధం
      - పద్యం
        - చంపువు
          - అముద్రితం
          - ముద్రితం
        - నిర్వచనం
      - ద్విపద
    - వచనం
  - దృశ్యం

1. 2. 5. **ఉత్తర గాథ**


తెలుగు
సంస్కృతం
సాహిత్యం
కైఫీయతులు
జానపదం
శిష్టం
మోడి
తెలుగు
అజ్ఞాతకర్తృరం
జ్ఞాతకర్తృకం
అలభ్యాలు
లభ్యాలు
ద్విపద
పద్యం
అముద్రితాలు
ముద్రితాలు
వచనకావ్యం
పద్యకావ్యం
నందవరీక ప్రాధాన్యం
తొగటవీర ప్రాధాన్యం
దుగ్గన అప్పయ్య కథను అంగీకరించింది
దుగ్గన అప్పయ్య కథను అంగీకరించనిది
పౌరాణిక దృష్టి
చారిత్రక దృష్టి
PTO




## 1.3. గాథా పరిచయం

ఈ శీర్షికను మూలగాథ, పూర్వగాథ, ఉత్తర గాథ అని వర్గీకరించి పరిశీలించడమైంది.

### 1.3.1. మూలగాథ

చౌడేశ్వరీ ఆవిర్భావానికి సంబంధించిన గాథలు రకరకాలుగా వ్యాప్తి చెందాయి. వీటన్నింటికీ మొట్టమొదట మూలమైన గాథ ఒకటి వుంటుంది. కాల క్రమేణా ఆ

మూలగాథ అనేక మార్పులు చేర్పులు కూర్పులు పొంది వ్యాప్తి చెందినట్లు నిశితమైన పరిశీలన వల్ల తెలుస్తోంది.

చౌడమ్మను గురించిన జానపద గేయాలు రాయలసీమలో బహుళ వ్యాప్తిని పొందాయి. అయితే ఆ జానపద గేయాల్లో అధిక శాతం శిష్ట సంస్కారాన్ని పొందాయి. అలాంటి జానపద గేయాల్లోని భాషను, వాటి రచనా విధానాన్ని పరిశీలిస్తే వాటికి శిష్ట సంస్కారం జరిగిందని అర్థమౌతోంది. శిష్ట సంస్కారం పొందిన జానపద గేయాల్లోని గాథను కాలక్రమేణ పౌరాణీకరించటం జరిగింది.

పౌరాణీకరణకు, శిష్ట సంస్కరణకు గురికాని జానపదగేయ కథలు కూడ చౌడమ్మకు సంబంధించినవి వున్నాయి. కనుక వాటిని చౌడమ్మ మూలగాథను తెలిపే జానపద గేయాలని భావించవచ్చు. అలాంటి జానపద గేయ గాథల్లో "చట్టు చౌడమ్మ కథ" [1] ఒకటి. దీనిలో శిష్టుల మార్పులకు చేర్పులకు కూర్పులకు గురికాని అసలు సిసలైన "నందవరం చౌడమ్మ ఆవిర్భావ మూలగాథ" కనిపిస్తోంది. చట్టు చౌడమ్మ కథగా ప్రాచీన కాలం నుంచి పరంపరగా జానపదులు చెప్పుకునే గేయాల్లోని మూలగాథా సారాంశం ఇలా వుంటుంది -

"గజ్జల కొండ కొడిద కాపుల పసుల బాలురకు చౌడమ్మ రాతి విగ్రహం నీళ్ళలో తేలుతూ ఏటిలో కన్పిస్తుంది. ఆపిల్లలు నాలుగు రాళ్ళు పేర్చి ఆ విగ్రహాన్ని అందులో వుంచి రోజూ అన్నం వండి నైవేద్యంగా పెడుతూ ఉంటారు. ఆ నైవేద్యం గ్రహించి ఆ శిల ప్రతిదినం పెరుగుతూవుంటుంది. ఒకరోజు ఆ పిల్లల్లో ఒకడికి శివం నిండుతుంది. ఆవూరి ప్రజలు అందరూ భయపడి మొక్కుతారు.

తనకు ఏడాదికి ఒక నరబలి కావాలని అమ్మవారు కోరుతుంది. వారు చుక్క దున్న పోతులను మాత్రమే బలి యివ్వ గలమని, అందుకు అంగీకరించమని ప్రార్థిస్తారు. ఆమెకు తృప్తి కలుగక అదృశ్యమౌతుంది. శివుని సలహా ప్రకారం తిరిగి బనగానిపల్లె

---

1. ఒక రాత్రి కథ, సంపేదకురాలు ఇత్తలూరి లక్ష్మీదేవి; బనగానపల్లి, కర్నూలు మండల జానపదగేయ గాథల అనుశీలన - డా॥ టి.జి.ఆర్. ప్రసాద్, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయానికి పి.హెచ్.డి., పట్టా కోసం సమర్పించిన సిద్ధాంత గ్రంథం; అముద్రితం - సంవత్సరం 1982.

(ప్రాంతం) లోని 'సవుడుదిన్నె'కు వచ్చి నిలుస్తుంది. ప్రజలు ఆ పేరు అచ్చుబాటు గాక నందవరంగా ఆ పేరును మారుస్తారు. నందవరం కోనేటిలో వెలసి, చౌడమ్మ ఆ గ్రామస్థులకు శుభాలను కలిగిస్తుంది. పాణ్యాం నుండి ఒక విశ్వ బ్రాహ్మణుడు వచ్చి ఆమె సత్య ప్రభావాన్ని ప్రజలకు తెలియ చేస్తాడు. వారు ఆమెకు అక్కడ ఒక దేవాలయాన్ని నిర్మిస్తారు."

పై గాథలో కొన్ని చారిత్రక విస్మృత విశేషాలు దాగి వున్నాయి. ఈ మూలగాథను ఆధారం చేసికొని తర్వాత కొంత సాహిత్యం వెలువడింది. ఈ సాహిత్యాన్ని పరిశీలించడం వల్ల మూల గాథలోని చారిత్రక విస్మృత విశేషాలు తెలుస్తాయి. చౌడమ్మ వెలసిన ఈ గ్రామానికి నందరాజు కారణంగా నందవరం అనే పేరు వచ్చింది. ఆ పేరు రావడానికి ముందే చౌడమ్మ ఆ వూరి కోనేటిలో నెలకొనింది. ఆ తర్వత నందరాజు ప్రజల సహకారంతో ఆమెకు ఆలయం నిర్మించి వుంటారు. అదే ఈనాడు భూగర్భాలయంగా చెప్పబడుతున్న ఆనాటి కోనేరు.

శివుని సలహా ప్రకారం ఆమె వెలసినట్లు జానపద గేయంలో చెప్పబడింది. దానిని ఆధారంగా తీసుకొని త్రిపురాంతక సంహారాది పౌరాణిక గాథలతో చౌడమ్మను ఆదివరాశక్తిగా పౌరాణీకరించటం జరిగి వుంటుంది. స్థానిక జానపద గాథల్ని పౌరాణీకరించి స్థల పురాణాలు నిర్మించటం మన వారికి కొత్తకాదు.[1]

పై గాథ జరిగిన తదనంతర కాలాన చౌడమ్మ స్థల పురాణాలు వెలిశాయి. అందులో ఆమె ఆవిర్భావ వివరాలు బహు విధాలుగా రచించబడ్డాయి. వాటిని ఈ క్రింద పొందు పరచడమైంది.

కృత యుగంలో శిష్ట రక్షణకు, దుష్ట శిక్షణకు ఆవిర్భవించిన దేవి, అవతార కార్యం ముగిసిన తర్వాత కాశీలో విగ్రహంగా నెలకొనేంత వరకు వుండే కథ పూర్వ గాథ; కాశీలో నెలకొన్న దేవి, కలియుగంలో నందవరానికి తరలి వచ్చే వరకు వుండే కథ ఉత్తర గాథ. కాల, వస్తు, విషయ వైవిధ్యాన్ని బట్టి చౌడేశ్వరీదేవి ఆవిర్భావ గాథను స్థూలంగా పూర్వోత్తర గాథలుగా విభజించవచ్చు.

---

1. శ్రీశైలం మల్లన్న, ఓబులం ఓబులేశు, తిరుపతి ఎంకన్న జానపద గాథలు ఇలాంటివే.

### 1. 3. 2. పూర్వగాథ

కృతయుగములో 'ఆదిపరాశక్తి' ప్రత్యేకతను సంతరించుకున్న విశిష్ట రూపంలో ఆవిర్భవించి మహిష, శుంభ, నిశుంభ, చండ, ముండ / భండ / త్రిపురాసురులు అనే రాక్షసులను సంహరించినట్లు సుప్రసిద్ధమైన వామన, పద్మ, వరాహ, మార్కండేయ, శివ, దేవీ భాగవత పురాణాలు చెప్తున్నాయి, వజ్ర ముష్టి ధూమ్ర వక్త్ర, ధూమ్రాస్య, చిత్రసేన, పంచసేన అనే రాక్షసుల్ని దేవి సంహరించినట్లు బ్రహ్మాండ పురాణాంతర్గతంగా వున్నట్లు ఒక పురాణం సంస్కృతంలో ఉంది. అంశు మద్భేదా గమము, శిల్ప రత్నము, రూప మండనము అనే గ్రంథాలలో కూడా మహిషాసుర సంహారం కోసం ఆవిర్భవించిన దేవి విషయం వుంది. [1]

అయితే శివ, దేవీ భాగవత, బ్రహ్మాండ పురాణాల నుంచి మాత్రమే మార్పులతో చేర్పులతో తెలుగు కవులు ఈ పూర్వగాథను స్వీకరించినట్లు తెలుస్తోంది. [2]

---

1. "మహిష మర్దిని - కాకతీయుల కళా శిథిలాలు" (వ్యాసం ఈమని శివనాగిరెడ్డి, చి. సుబ్రహ్మణ్యం (ఆం.ప్ర. పురావస్తు పరిశోధన శాఖ); ఆరాధన మాసపత్రిక, ఆం.ప్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ, సెప్టెంబరు '87.

2. ఈ విషయాన్ని ఆయా గ్రంథకర్తలు తమ గ్రంథాలకు రాసుకున్న "ముందుమాట"ల్లో తెలిపారు. అలాంటివి మచ్చుకు -

   i) శ్రీ చౌడేశ్వరీ జన్మ వృత్తాంతము దేవీ భాగవత శివ పురాణములకనుసరణముగ గను పట్టుచున్నది".

   - ఉపోద్ఘాతము, చౌడేశ్వరీ మహాత్మ్యము, గోపాలుని సుబ్బరామకవి 1931.

   ii) "ముఖ్య కథా భాగము గైకొని సందర్భోచితములగు మార్పులతోనే గ్రంథమును రచించినాడను. చతుర్థా శ్వాస మందలి మహిషాసుర సంహార కథ దేవీ భాగవతమునుసరించి వ్రాయబడినది ............ నాబుద్ధికి సందర్భోచితమని తోచినట్లు కథా భాగము వ్రాయబడియె".

   - పీఠిక, శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము, గుమ్మరాజు రామకవి 1935.

   iii) "పురాణ కథలో గూడ కొన్ని చోట్ల విషయ భేదముండుట చేత వాటినెల్ల సమయోచితముగ సవరింపవలసి వచ్చెను."

   - పీఠిక, శ్రీ చౌడేశ్వరీ పురాణము, వేంకటేశం పీరుడు 1937.

   iv) " వ్యాసప్రోక్త బ్రహ్మాండ పురాణాంతర్గత దేవాంగ పురాణమందలి ప్రథమ , ద్వితీయాధ్యాయముల యితి వృత్త మాధారముగ గ్రహించి శ్రీ చౌడేశ్వరీ విలాపమను పేరనా యొనర్చిన స్వేచ్ఛానువాదమిది".

   - నివేదన, పింజల సోమశేఖర రావు, శ్రీ చౌడేశ్వరీ విలాసము 1969.

ఈ ఆవిర్భావ పూర్వ గాథ శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ అనే వాటితో పాటు మాన సంరక్షకమైన వస్త్రోత్పత్తితో కూడా ముడిపడివుంది. దేవీ భాగవతాది ప్రసిద్ధ పురాణాల్లో రాక్షస సంహారం చేసేందుకు దేవికి కొందరు వీరులు సహకరించినట్లుంది. అయితే ఆ వీరులు ఫలానా వారని నిర్ధారణగా ఆయా పురాణాల్లో చెప్పబడలేదు. కాగా పురాణాల్లోని ఆ దేవిని సంబంధిత సాహిత్యంలో చౌడేశ్వరి అనే పేరుతో వ్యవహరించడం కనిపిస్తుంది. సంస్కృత ప్రసిద్ధ పురాణాల్లో చౌడేశ్వరీ నామంకనిపించదు. దేవీ ఆవిర్భావ పూర్వ కథ మాత్రం ప్రసిద్ధ పురాణాలను అనుసరించి రాయబడింది. అలాగే మూల పురాణాల్లో దేవికి యుద్ధంలో సహకరించిన వారు కేవలం వీరులు అని పేర్కొనబడగా, తెలుగు సాహిత్యంలో మాత్రం వారు ఏకాంగ వీరులు/ తొగట వీరులు అని నిర్ధారణగా పేర్కొనడమైంది.

ఏకాంగ సంబంధిగా వుండే దేవీ ఆవిర్భావ పూర్వ గాథ సారాంశం ఇలా వుంటుంది సూర్య వంశీయుడైన ఇక్ష్వాకుడు సంతానం కోసం బ్రహ్మను గురించి తపస్సు చేస్తాడు. బ్రహ్మ ఆతనికి అమృత కలశాన్ని ప్రసాదిస్తాడు. దానిలోని అమృతం ఒక 'తొగ' పువ్వుపై పడుతుంది. దాంతో పుష్పం నుండి బాలుడొకడు జన్మిస్తాడు. అతడు పుష్పాండజ మహర్షిగ ప్రఖ్యాతుడౌతాడు. పుష్పాండజునికి దేవి ప్రత్యక్షమై అసుర సంహారం కోసం తాను చేయబోయే యుద్ధంలో తనకు సహాయంగ వుండేందుకు వీరులు అవసరమనీ, ఆ వీరులు యజ్ఞం చేస్తే వుద్భవిస్తారనీ, అలాంటి యజ్ఞాన్ని చేయమనీ చెప్తుంది. అతడలాగే యజ్ఞం చేస్తాడు. ఆ యజ్ఞ కుండం నుంచి 360 మంది వీరులు వుద్భవిస్తారు. వీరే ఏకాంగ వీరులు / తొగట వీరులు. మహిషాసుర, శుంభ - నిశుంభ - చండ - ముండ - భండ, త్రిపురాసురులను సంహరించేందుకు ఆవిర్భవించి ఆ రాక్షసులతో చేసిన యుద్ధంలో దేవి ఏకాంగ వీరుల సహాయాన్ని పొందుతుంది. అసుర సంహారంలో సహకరించినందుకు దేవి ఈ ఏకాంగ వీరులకు వస్త్రోత్పత్తి విధానాన్ని తెలిపి, కాశీలో విగ్రహ రూపంగ నెలకొంటుంది. ఈ విధంగా దేవీ ఆవిర్భావ పూర్వ గాథ ఏకాంగ సంబంధిగా తెలుగు జానపద శిష్ట సాహిత్యాలలో చోటు చేసుకుంది.

దేవీ ఆవిర్భావ విధానాన్ని బట్టి ఏకాంగ సంబంధి పూర్వగాథ అటు జానపద సాహిత్యంలోనూ, ఇటు శిష్ట సాహిత్యంలోనూ సాధారణ, స్వేద జనిత ఆవిర్భావాలుగా ద్యోతకమౌతోంది.

దేవీ ఆవిర్భావ పూర్వ గాథ దేవాంగ సంబంధిగా కూడ లభిస్తోంది. ఈ గాథ సంక్షిప్తంగా ఇలా వుంటుంది -

ఒకనాడు నారదుడు బ్రహ్మ దగ్గరకు వచ్చి సూత్ర వస్త్రదాత అయిన దేవల బ్రహ్మ ప్రభావాన్నీ, చౌడేశ్వరీ దేవీ ఆవిర్భావాన్నీ గురించిన కథను చెప్పమంటాడు. బ్రహ్మ ఇలా చెప్తాడు - 'ఆది దేవుడు' పరమ శివుడికి సృజనేచ్ఛ కలిగినపుడు ఆదిశక్తి జన్మిస్తుంది. ఆమె నుండి త్రిమూర్తులు జన్మిస్తారు. వారు శివుడి ఆజ్ఞచే సృష్టి స్థితిలయ క్రియల్లో నిమగ్నులవుతారు. బ్రహ్మసృష్టికి వస్త్ర హీనత్వం ఏర్పడుతుంది. విధాత కోరికపై పరమ శివుడు దేవలుని సృజిస్తాడు.. దేవలుడు వస్త్ర నిర్మాణం కోసం విష్ణువు దగ్గర తంతు సముదాయాన్ని తెచ్చే సందర్భాన దారిలో వజ్రముష్టి మొదలైన ఐదు మంది రాక్షసులు ఆయనను అడ్డగిస్తారు. దేవలునికి వజ్రముష్ట్యాది రాక్షసులకు యుద్ధం జరుగుతుంది. రాక్షసమాయాబలం వల్ల దేవలుడు అలసిపోయి ఆదిశక్తిని ప్రార్థిస్తాడు. ఆమె దివ్య కిరీటంతో చౌడేశ్వరిగా అవతరించి, రాక్షస నిర్మూలనం చేసి, వస్త్ర నిర్మాణంలో దేవలుడికి సహకరించి, ఆయనకు ఇలవేల్పు అవుతుంది. తదనంతరం దేవలుడు వస్త్రోత్పత్తి చేసి లోకానికి వస్త్రాలను అందిస్తాడు. దేవలుడి సంతతే దేవాంగులు.

### 1.3.3. ఉత్తర గాథ

కాశీలో శిలా విగ్రహంగా నెలకొన్న చౌడేశ్వరి నందవరానికి విచ్చేసిన గాథ "ఉత్తరగాథ" - ఈ గాథ తొగటవీర / ఏకాంగ సంబంధి గాథల్లోనూ, నందవరీక సంబంధిత సాహిత్యంలోనూ కనిపిస్తుంది. దేవాంగ సంబంధిత చౌడేశ్వరీ సాహిత్యంలో ఈ ఉత్తర గాథ కనిపించదు.

చౌడేశ్వరీ దేవి కాశీ నుంచి జ్యోతి రూపంలో / స్వర్ణ విగ్రహరూపంలో / నిజ స్వరూపంతో నందవరానికి తరలివచ్చిందని భిన్నాభిప్రాయాలు ఈ సాహిత్యంలో చోటు చేసుకున్నాయి.

## 1.4. దేవీ ఆవిర్భావ సాహిత్యం

ఇది వరకు ' 1.1 వర్గీకరణ' లోనూ, '1.2 పట్టిక' ల్లోనూ చూపినట్లు శాఖోప శాఖలుగా విస్తరిల్లిన దేవీ ఆవిర్భావ సాహిత్యంలోని ఇతి వృత్తాన్ని ఈ ఉప శీర్షికలో వరుసగా పరిశీలించడమైంది.

## 1.4.1. శ్రీశైల ఖండం

4734

వివిధ రచనలుండే ఒక తాళపత్ర ప్రతిలో స్కాంద పురాణాంతర్గత శ్రీశైల ఖండం అనే పేర కొన్ని పత్రాలున్నాయి.

నేడు ముద్రితమై ప్రచారంలో వున్న స్కాంద పురాణంలో ఈ భాగం కనిపించదు. శ్రీశైల దేవస్థానం వారు వచనంగా ప్రచురించిన శ్రీశైల ఖండాన్ని పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రి గారు మద్రాసు కాకినాడ ప్రాచ్య లిఖిత గ్రంథాలయాల్లోని అముద్రిత తాళపత్ర ప్రతుల ఆధారంగా రచించారు. అందులో కూడా ఈ భాగం లేదు. ఈ తాళపత్ర ప్రతి దాదాపు రెండు వందల సంవత్సరాల నాటిది.

ఇందులో చౌడేశ్వరీ దేవిని గురించిన కథ, తొగటుల వృత్తాంతం. దేవాంగ, పద్మసాలీల ప్రస్తావన వుంది. శ్రీశైలంలోని సిద్ధాశ్రమంలోని సిద్ధుడు, పుష్పాండజుడు, తోటక మహర్షి, నందరాజు మొదలైన వారి వృత్తాంతాలతో సంస్కృత శ్లోకాల్లో రచించబడిందీ కృతి. అసమగ్రంగా వుండటం వల్ల పూర్తి చరిత్ర లభించటం లేదు. అయితే చౌడేశ్వరీ స్థల పురాణానికి సంబంధించిన అనేక సందేహాలను ఈ రచన నివారిస్తుంది.[1] అలభ్య పత్రాల్లో చౌడేశ్వరీదేవి ఆవిర్భావ గాథ కూడా ఇందులో వుంటుందని కచ్చితంగా భావించటానికి వీలుంది. సంస్కృత శ్లోకాల్లో వుండే ఈ కృతి చౌడేశ్వరికి తొగట వారికి వుండే అవినాభావ సంబంధాన్ని వ్యక్తం చేస్తుంది. ప్రత్యంతరం లభిస్తే చౌడేశ్వరీ స్థల పురాణాన్ని ప్రామాణికంగా, సందేహాలకు ఆస్కారం లేకుండా తెలుసుకొనే అవకాశం వుంది.

## 1.4.2. సాధారణ ఆవిర్భావం - అజ్ఞాత కర్తృక జానపద సాహిత్యం

దేవీ ఆవిర్భావ పూర్వోత్తర గాథలు ఏకాంగ సంబంధిగా జానపద సాహిత్యంలో చోటు చేసుకున్నాయి. అందులోనూ చౌడేశ్వరీ ఆవిర్భావం సాధారణ, స్వేద జనిత ఆవిర్భావాలుగా కనిపిస్తోంది. అందులో సాధారణ ఆవిర్భావాన్ని గురించి చెప్పిన అజ్ఞాత కర్తృకాలైన జానపద గేయాలు ఈ ఉప శీర్షికలో పరిశీలించడమైంది.

జానపదులు చౌడేశ్వరిని మహిషాసుర సంహారం కోసం ఆవిర్భవించినట్లుగ పాడుకునే పాటల్లో దేవీ ఆవిర్భావ గాథా సారాంశం ఇలా వుంటుంది -

---

1. తాళపత్ర ప్రతి - వైద్యం వారి అక్షరార్చన గ్రంథాలయం - కర్నూలు

పునరావృత్తి
ఆదికాలము సూతుడీకథ అవనిపై వినిపించెను
సాధు జనసుత శౌనకాది మహా మునీశ్వరులడుగగా
ప్రారంభం
శ్రీకరంబుగ ఆది శక్తిని శివుడు ఏమిటి కొరకు దల్చెను
తలచినప్పుడె ఆదిశక్తి తాను కార్యము ఏమి చేసెను
మునులలో పుష్పాండజయముని ఘనుని తపమే రీతి పండెను
మునికి సుతులై తొగట వీరులు మున్నూటరు వది వీర్లు గలిగిరి
క్రమము మాకిది తెల్పుమాని - శవనకుడు [1] సంతోషమొందెను'

మహిషాసురుడనేవాడు శివుడిని గురించి కఠోర తపస్సు చేస్తాడు. శివుడిచే అనేక వరాలను పొంది తనను ఎదిరించేవారు లేరనే గర్వంతో ముల్లోకాల్ని జయించి ఇంద్రాది దేవతలను బాధించి పారద్రోలుతాడు. ఆ తర్వాత సంతానార్థియై శివుడిని గురించి మళ్ళీ తపస్సు చేస్తాడు. శివుడు స్త్రీ సంతానం కలిగేటట్లు వరమిస్తాడు. మహిషాసురుడు స్వస్థానానికి వస్తాడు.

' సతీపతి న్యాయంబు తోడను సంభ్రమంబుగ ప్రీతి నుండగ
భవుని కృప నవమాసపూరిత భరితమై పిండాండమప్పుడు
దనుజసతి గర్భంబునందున జగతి రక్షణ 'చౌడు' పుట్టెను
పుత్రి నక్షత్రంబు విప్రుల పొందుగా బిలిపించి యడిగిన
పిత్రు [2] గండము చాల గలదని ప్రేమతో భూసురులు పలికిరి
పలికినప్పుడె గుండె ఝల్లని తల్ల డిల్లిరి అసురు లందరు
నెలత నెట్లు వధింపవచ్చును నేర్పు మాకిక చెప్పుమన్నను
నీతి కోవిదు లెల్ల బలికిరి భూతలంబున బిలము దోగి [3]
బాలనొక మందహాసమూన [4] ప్రీతితో వేయించెనూ ॥ఆది॥
నాతినొక పర్వతము దోచిన వైరులకు శక్యంబుగాదిది
అనిన మహిషుండట్లు చేసెను అసురులను పాలింపు చుడెను'

1. 'శౌనకుడు' శిష్టరూపం.
2. "పెత్రు" శిష్ట రూపం
3. త్రవ్వి శిష్ట రూపానికి రూపాంతరం
4. మందసము = పెట్టె.

దేవీ ఆవిర్భావంతో ధైర్యం వచ్చిన దేవతలు దానవులతో భీకర యుద్ధం చేస్తారు -

'పోరి నిల్వగ లేక అసురులు పారి శంభుని తోడ చెప్పిరి
వారి నందరి వెంట బెట్టుక శంభుడు బిలిచె శక్తిని
పట పటాయని పృథివి పగిలెను పర్వతాకారమున చౌడమ
చట చటాయని వైరి గుండెలు చెదిరి దిక్కులు పిక్కటిల్లెను'

చౌడమ్మ తనను గురించి తపస్సు చేస్తున్న పుష్పాండజమునికి దర్శనమిస్తుంది. అతడితో యజ్ఞం చేయించి 360 మంది ఏకాంగవీరులను ప్రసాదిస్తుంది -

'శక్తిమాయను గలిగి రద్భుత శౌర్య ధర్యులు తొగటవీరులు
వారితో తాదండు గూర్చుక వైరులను ఖండింప బూనెను
........ .........
ధరణి మహిషాసురుని చౌడమ
తరిమిపట్టుక తుర తురానె కర కరాయని కొరికి కంఠము
........ ......... ............
రక్త మాంసము చౌడమాహుతి రణముతో తానారగించెను
నిరుల వర్షము గురిసె ధరపై సురులు శరణని సన్ను తించిరి'

అసుర సంహారం తర్వాత చౌడేశ్వరీదేవి ఏకాంగ వీరులకు / తొగట వీరులకు ఇలా చెప్తుంది -

'నరుల మానము గాచుటకు తెరవనచు నిర్మించితినిమిము వరము
ఆస్తిని మీకు వస్త్రెలు వస్త్రములు నిర్మించు శక్తిని'

ఆ తర్వాత దేవి -

' గరిమతో వచ్చోటు బాసి కాశికాపురి చేరెనూ'

మార్కండేయ, దేవీ భాగవత పురాణానుసారి అయిన పై కథను జానపదులు వివిధ గేయాల్లో కొద్దిపాటి పాఠ భేదాల్తో పాడుకుంటున్నారు. 1

---

1. 'మౌఖిక ప్రచరణమున మున్న ఈ పాటలను మిడిమిడి జ్ఞానము గలవారు సంస్కరింప ప్రయత్నించుటచే వీనిలోని జానపద తత్త్వము (Folk element) సన్నగిల్లినదిద. ఇవి నేడు జానపద కవిత్వముగా గాక జాతి దేశికవిత్వముగు గాన్పించుట కీదుపష్ట సంస్కరణమే కారణము. తాళబద్ధత మాత్ర మీ పాటలలో నెచ్చటను లోపింపకుండుట ముదావహము. చౌడమ్మ పాటలు శక్తి కథా చక్రమున నొక ప్రత్యేక శాఖయమటలో సందియము లేదు' - తెలుగు వీర గాథా కవిత్వము ( రెండవ సంపుట) తంగిరాల వెంకటసుబ్బారావు, పుట 92-1983:

### 1.4.3. సాధారణ ఆవిర్భావం - జ్ఞాత కర్తృక జాన పద గేయాలు

జానపద గేయాల్లో చౌడేశ్వరీ ఆవిర్భావం మహిషాసుర సంహారం కోసం కాక త్రిపురాసుర సంహారం కోసం జరిగినట్లుంది.

" పుట్టనే చౌడమ్మ భూతేశు పంపునా
పుట్టనే డాకాలి పెండె మమరా
పట్టనే శూలంబు కొట్టనే దానవుల
ధట్టించి త్రిపురాల డాకాల దన్నే" [1]

వివిధ ప్రాంతాలలో వుండే చౌడేశ్వరీదేవి ఆలయాల్లో ఉగాది సందర్భాన జరిగే "జ్యోతి వుత్సవం"లో పై కథను తొగటవీరులు ఆనందోత్సాహాలతో, భక్త్యావేశంతో వర్తమాన కాలంలోనూ పాడుకోవడం వుంది.

"భీకార మైనట్టి డాకాల నందె
హోంకారామణ చేటి హోం కార మూర్తి
మిడి గుడ్ల కోరాలు మిట్ట నోమాలు
చట్టూ బండా పగిలె రట్టాడి దేవతా
పుట్టనే చౌడమ్మ భూమండలాన" [2]

చట్టు బండ పగిలి చౌడమ్మ పుట్టిందనీ, ఆమె శివుడి కారణాన జన్మించి., త్రిపురాసురుల్ని సంహారం చేస్తుందనీ ఈ జానపద గేయాలు తెల్పుతున్నాయి.

పై జానపద గేయాల్ని తొగట వీర క్షత్రియుడైన గుర్రము సరువయ్య రచించినట్లు జానపద గేయం చివరలో వుండే నామ ముద్ర వల్ల తెలుస్తోంది.

### 1. 4. 4. తొగట వీరక్షత్రియ చరిత్ర [3]

ఈ రచనలోని మూడవ అధ్యాయంలో దేవీ ఆవిర్భావ పూర్వ గాథ వుంది. ఆ గాథా సారాంశం -

"శుంభ నిశుంభులు, చండముండాసురులు, మహిషాసురుడు మొదలైన రాక్షసులు దేవతలను హింసిస్తూ త్రిలోకాలను బాధ పెడుతుంటారు. భయ భ్రాంతులైన

1, 2 "శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము" పుటలు 14-18

3. బొమ్మిశెట్టి పుల్లయ్య, అఖిల భారత తొగట వీర క్షత్రియ మహా సమ్మేళనము - స్మరణ సంచిక - 1986. కె.పి.వి. ప్రెస్ కడప - 1

దేవతలు పార్వతి దగ్గరకు వెళ్ళి ప్రార్థిస్తారు. ఆమె వారి ప్రార్థనల్ని ఆలకించి తన శరీరం నుంచి ప్రకాశవంతమైన మహాకాళి అనే ఆకృతి నొక దాన్ని సృష్టిస్తుంది. ఆ తేజోమూర్తి రాక్షసులను సమూలంగా సంహరించటానికి సింహారూఢ అయి పుష్పాండజముని ఆశ్రమానికి వస్తుంది. పుష్పాండజుడు దేవి ఆజ్ఞ ప్రకారం యజ్ఞం చేస్తాడు. యజ్ఞకుండంలో ఏకాంగ / తొగట వీరులు వుద్భవిస్తారు. దేవి ఆ వీరుల్ని తోడ్కొని వెళ్ళి యుద్ధం చేసి రాక్షస సంహారం చేస్తుంది.

దేవి పత్తి చెట్టును సృష్టించి తొగట వీరుల్ని పత్తినుంచి నూలు తీసి వస్త్ర నిర్మాణం చేసి మానవ మాన సంరక్షణం చేయటానికి నియోగిస్తుంది. వారిని దేవి తనను చౌడేశ్వరీనామ శక్తి రూపాన సేవించమని తొగటులతో చెప్పి కాశికాపురాన్ని చేరుతుంది. గంగా తీరంలోని ఆ స్థలమే ఇప్పుడు "చౌడాంబా [1] ఘాట్" అనీ, "చౌడాంబా భవనం' ' అనీ ప్రసిద్ధి చెందింది."

## 1. 4. 5. చౌడేశ్వరీ కథ [2]

తాళపత్ర ప్రతి అయిన ఈ ద్విపద కృతిలోని ద్వితీయ, తృతీయ ఆశ్వాసాల్లో వుండే చౌడేశ్వరీ పూర్వ గాథ సారాంశం -

మహిషాసురుడు దేవతలను అనేక విధాలుగా బాధిస్తూ ఇంద్రుడితో యుద్ధం చేసి అతడిని ఓడిస్తాడు. చింతిస్తున్న ఇంద్రుడితో బ్రహ్మను ఆశ్రయించమంటాడు బృహస్పతి. ఇంద్రుడు బ్రహ్మను ప్రార్థిస్తాడు. ఆది పరాశక్తిని అర్థించమని బ్రహ్మ సలహా ఇస్తాడు. ఇంద్రుడు ఆది పరాశక్తిని ప్రార్థిస్తాడు. ఆది పరాశక్తి భయంకర రూపాన ఆవిర్భవించి తొగమౌని పుత్రులయిన తొగట / ఏకాంగ వీరుల దండును తోడుగ తీసుకొని మహిషాసుర చండముండాసురాదులను సంహరిస్తుంది. చండ ముండాసురులను సంహరించటం వల్ల దేవి 'చాముండాంబ'గా ప్రసిద్ధి కెక్కుతుంది. తొగమౌని తన 360 మంది పుత్రులకు వారి సంతతికి ( తొగట వీరులకు) ఇలువేల్పుగా వుండమని దేవిని ప్రార్థిస్తాడు. ఆమె కరుణిస్తుంది.

---

1. పరిశోధకునికి కాశీ క్షేత్ర పర్యటనలో ఈ పేరుతో ఏ ఘాట్‌గాని ఏభవనం గాని కనిపించలేదు.
2. కర్త ఎవరో తెలియని ఈ ద్విపద తాళపత్ర ప్రతి శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య పరిశోధనా సంస్థ - తిరుపతిలో వుంది. ఆర్. నెం. 994.

అష్టాదశ శక్తి పీఠాలలోనూ, కాశీ, గయ మొదలైన వివిధ క్షేత్రాలలోనూ వేరు వేరు పేర్లతో నెలకుంటున్నట్లు, ఎక్కడ చౌడేశ్వరి అనే పేరుతో పూజించ బడుతుందో అక్కడ తొగటులు తనను అర్చించనున్నట్లు దేవి ఏకాంగ వీరులతో చెప్తుంది. దేవి పత్తి చెట్టును సృష్టిస్తుంది. దాని వలన వస్త్రోత్పత్తి చేయవలసిందిగా తొగట వీరులకు తెలిపి గంగా తీరాన కాశీలో నెలకొంటుంది.

## 1.4.6. ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర [1]

నందవరీకి అయిన కగ్గల్లు సుబ్బరత్నం రచించిన ఈ పద్య గద్యాత్మక మైన రచనలో దేవీ ఆవిర్భావ పూర్వ గాథను నంద మహారాజుకు పెద్దిభట్లు చెప్పినట్లు పేర్కొన బడింది [2] ఆ గాథా సారాంశం -

" రంభ కరంభులనే దానవ సోదరులుంటారు. వారిలో రంభుడు బ్రహ్మను గూర్చి తపస్సు చేసి ముల్లోకాలు జయించగల మహావీరుడైన పుత్రుడిని ప్రసాదించమని వేడుతాడు. ఆ బ్రహ్మ వరప్రసాదం వల్ల రంభుడికి మహిషాసురుడు జన్మిస్తాడు. మహిషాసురుడు కూడా బ్రహ్మను గూర్చి తపస్సు చేసి తనకు స్త్రీలచేత తప్ప ఏ ప్రాణి చేత కూడా మరణం లేకుండేటట్లు వరాన్ని పొందుతాడు. అతడు బిడాల, అసిలోమ, బాహ్యాల, తామ్ర, చిక్షురాది రాక్షస సేనాపతులతో అంధకాసురుడనే సర్వ సేనానితో ముల్లోకాలను గడ గడ లాడిస్తుంటాడు. స్వర్గాది లోకాలన్నీ దానవుల దాడికి గురవుతాయి. దేవతలు మహిషాసురుని బాధలు భరించలేక త్రిమూర్తులను ఆశ్రయిస్తారు. వారు మహిషాసురునికి స్త్రీ చేతిలో మరణం కలుగుతుందని తెలిపి ఆకార్యాన్ని పరాశక్తి చేస్తుందని నిర్ణయిస్తారు.

పరాశక్తికి విష్ణువు శంఖచక్రాలను, ఈశ్వరుడు శూలాన్ని, బ్రహ్మేంద్రాదులు సర్వ శక్తుల్ని, యముడు పాశాన్ని, నాగరాజా అన్ని వేళల్లో ప్రకాశించే నాగాభరణాలను, అర్పిస్తారు. త్రిమూర్తుల సర్వ శక్తులను గ్రహించి దేవి విజృంభిస్తుంది.

బదరీ వనంలో పుష్పాండజముని లోక కల్యాణం కోసం యజ్ఞం చేస్తుంటే ఆకుండం నుచి ఏకాంగ / తొగట వీరులు పుద్భవిస్తారు. విజృంభించిన దేవి ఏకాంగ వీరులు తోడురాగా మహిషాసురునిపైకి యుద్ధానికి వెళుతుంది. రాక్షస సంహారం జరుగుతుంది. దేవి భయంకర విశ్వరూపాన్ని చూసి ముల్లోకాలు భయకంపితమౌతాయి. ఏకాంగ వీరులు ఆమెను ప్రార్థించి శాంతింపచేస్తారు.

---

1. లేపాక్షి ఆర్ట్ ప్రింటర్స్ - హిందూపురం 1993
2. పై గ్రంథంలో పుటలు 18 నుంచి 27 వరకు

భక్తుల కోరికమేరకు దేవి విగ్రహ రూపాన కాశికా పురిలో చాముండికాంబగా వెలుస్తుంది. చాముండేశ్వరి చౌడేశ్వరియై భక్తుల పాలిట పెన్నిధియై ప్రసన్న చౌడేశ్వరిగా అర్చించబడుతోంది."

## 1.4.7. చాముండికా విలాసము[1]

ఈ కావ్యాన్ని పద్దెనిమిదవ శతాబ్దానికి చెందిన రంగయామాత్యుని రామకృష్ణకవి అనే నందవరీకి రచించాడు. ఇది ఐదు ఆశ్వాసాల చంపువు. మొదటి మూడు ఆశ్వాసాల్లో దేవి ఆవిర్భావ పూర్వ గాథ వుంది. నైమిశంలో శౌనకాదులకు సూతుడు ఆగాథను చెప్తాడు. పూర్వగాథా సారాంశం -

"ఆది పరాశక్తి అయిన అంబిక 'భువనముల్ పుట్టింప బుద్ధిదలచి' తన శక్తితో మూడు అండాలను పుట్టిస్తుంది. వాటి నుండి జన్మించిన బ్రహ్మ - వాణిని, విష్ణువు - లక్ష్మిని, శివుడు - పార్వతిని పెళ్ళి చేసుకుంటారు. దేవి ఆ త్రిమూర్తులను వరుసగా సృష్టి స్థితి లయ కారకులుగా నియమిస్తుంది.

బ్రహ్మ సృష్టిలో దానవ కులాన మధుకైటభులనే సోదరులు జన్మిస్తారు. మధుడనే రాక్షసుడికి మహిషాసురుడు, భండాసురుడు, శుంభుడు, రక్తబీజాడు, వ్యాఘ్ర ముఖుడు, నిశుంభుడు అనే వారూ; కైటభుడనే వాడికి చండ ముండాసురులు, దండుడు, బిడాలుడు ధేనుకుడు అనేవారు జన్మిస్తారు. మధుకైటభులు విష్ణువుతో యుద్ధం చేసి హతులవుతారు. దాంతో వారి పుత్రులయిన మహిషాసురాదులు శివుని గురించి ఘోర తపస్సు చేసి అనేక వరాలను పొందుతాడు.

మహిషాసురాదులు వరబల గర్వంతో సకల భువనాలను జయించి సుర, ముని, సాధు జనులను బాధిస్తుంటారు. దాంతో వారు ఆ బాధలను నివారించమని త్రిమూర్తులను శరణు వేడుతారు. అపుడు త్రిమూర్తుల నుంచి, దేవతల నుంచి తేజస్సు వెలువడి ఆ తేజో పుంజము దేవీ రూపంగా ఆవిర్భవిస్తుంది.

ఇలా ఆవిర్భవించిన దేవిని దేవతలు మహిషాసుర చండ ముండాసురాదులను సంహారం చేయమని ప్రార్థిస్తారు. దేవి అంగీకరించి తనను గురించి తపస్సు చేస్తున్న పుష్పాండజమునికిక ప్రసన్నమౌతుంది. అతడికి మంత్రాక్షతలను యిచ్చి అక్కడ వుండే సరస్సులో చల్లమని ఆదేశిస్తుంది; ముని అలాగే చేస్తాడు. అప్పుడు సరస్సులోని

1. చంద్రమౌళీశ్వర ప్రెస్సు - కర్నూలు - 1914

తొగల పూల నుంచి ఏకాంగ / తొగట వీరులు సకల దివ్యాయుధాలతో జన్మిస్తారు. ఆ వీరులు దండుతో దేవి మహిషాసురునిపైకి యుద్ధానికి వెళుతుంది. ఆ సమయాన బ్రహ్మాణి మొదలైన సప్త మాతృకలు దేవీ హృదయంలో అంతర్భూత మౌతారు.[1] దేవి మహిషాసుర చండ ముండాసురులను సంహరిస్తుంది".

## 1.4.8. చౌడేశ్వరీ మహాత్మ్యము [2]

నందవరీకి అయిన గుమ్మరాజు రామకవి విరచితమైన ఈ గ్రంథం - చతుర్థాశ్వాసంలో దేవీ ఆవిర్భావ పూర్వ కథ వుంది. సూతుడు శౌనకాది మునులకు చెప్పినట్లుగా నందవరీకుడైన పెద్దిభట్లు[3] నందరాజుతో దేవీ ఆవిర్భావ పూర్వ గాథ చెప్తాడు. ఆ కథ -

రంభుని కుమారుడైన మహిషాసురుడు బ్రహ్మను గూర్చి తపస్సు చేసి అనేక వరాలను పొందుతాడు. అతడు సకలలోక కంటకుడౌతాడు. నాగలోకంపై దండయాత్ర సాగిస్తాడు. దేవతలందరూ మహిషాసురిని సంహరించమని పార్వతీ పరమేశ్వరులను శరణువేడుతారు. శివుడు దేవతలతో - "మహిషాసురునికి అంగనతో ఓటమి కలుగుతుంది" అని చెప్తాడు. అపుడు దేవతలు శివుని పత్ని పార్వతిని ప్రార్థించి తమ తమ నారీ తేజస్సులను ఆమె వశం చేస్తారు.

ఆ తేజస్సులన్నీ ఒక్కుమ్మడిగ దేవిలో ప్రవేశించగా ఆమె ద్వాదశ బాహువులతో దేదీప్యమానంగా వెలుగుతుంది. శివుడు, నారాయణుడు తమ తేజస్సులతో పాటు తమ అనురూపమైన వేరు వేరు ఆయుధాలను సృజించి దేవిని అలంకరిస్తారు. అపుడు దేవి తనను గురించి బదరీవనంలో తపస్సు చేస్తున్న పుష్పాండజమునికి ప్రసన్నమౌతుంది. దేవి పుష్పాండజునితో యజ్ఞం చేయించి 360 మంది ఏకాంగ / తొగట వీరులను ఆవిర్భవింప చేస్తుంది. అలా ఆవిర్భవించిన వీరుల దండు వెంటరాగా దేవి మహిషాసురాది రాక్షస సంహారం చేస్తుంది. దేవి తన కోపాగ్ని చల్లారేందుకు హిమశైలం చేరుతుంది. ఆమె మహిమలు మనుజాలకు తెలిసేందుకై కాశీలో విగ్రహ రూపంగా వెలకోవలసిందిగా శివుడామెను కోరుతాడు. దేవి చాముండాంబిక అనే పేరుతో కాశీలో వెలకొంటుంది. ఆమెను తొగటులు చౌడేశ్వరి అని పిలుస్తారు."

---

1. కొన్ని చౌడేశ్వరీ ఆలయాలలో సప్త మాతృకల విగ్రహాలు కూడా వుండటానికి ఈ గాథ ఆధారం కావచ్చు.
2. బ్రిటానియా ముద్రాక్షరశాల - మదనపల్లె 1935
3. ఉత్తర గాథలో పెద్దిభట్టు, నందరాజు ముఖ్య వ్యక్తులు - వారి సంభాషణా రూపంగా ఈ కావ్యంలో పూర్వగాథ చెప్పబడింది. ( పుటలు 94 - 143 )

## 1. 4. 9. చౌడేశ్వరీ మహాత్మ్యము [1]

ఈ గ్రంథములోని దేవీ పూర్వ గాథా సారాంశం - నైమిశంలో సూతుడు శౌనకాదులకు ఈ కథను విన్పిస్తాడు -

అయోధ్యా నగరాన్ని మనువు పాలిస్తుంటాడు. ఆయనకు ఇక్ష్వాకుడు జన్మిస్తాడు. ఇక్ష్వాకుని భార్య కళావతి, ఆ దంపతులు నిస్సంతువులుగా వుంటారు. అందువల్ల ఇక్ష్వాకుడు బ్రహ్మను గూర్చి తపస్సు చేస్తాడు. బ్రహ్మ ఇక్ష్వాకునికి ప్రత్యక్షమై సుధా కలశం ఇస్తాడు. కలశంలోని సుధను పానం చేస్తే సంతానం కలుగుతుందని బ్రహ్మ చెప్తాడు. ఇక్ష్వాకుడు సుధాకలశాన్ని ఇంటికి తీసుకవచ్చి విషయాన్నంతా భార్యకు వివరిస్తాడు. వారి దాసి అశ్రద్ధ వల్ల కలశంలోని సుధారసం ఒక సరస్సులో చల్లి పోతుంది - సరస్సులోని పుష్పం నుంచి ఒక బాలుడు జన్మిస్తాడు. అతడికి పుష్పాండజుడు అనే పేరు కలుగుతుంది. ఇక్ష్వాకుడు ఆ బాలుని పెంచుతాడు. కొంతకాలానికి ఆ బాలుడు తన తల్లి, తండ్రి ( కళావతి, ఇక్ష్వాకుల) దగ్గర సెలవు తీసుకుని పరాశక్తిని గూర్చి తపస్సు చేసేందుకు వెళతాడు. పుష్పాండజుని తపస్సుకు మెచ్చి పరాశక్తి ప్రత్యక్షమౌతుంది. వరాలు కోరుకోమంటుంది. పుష్పాండజుడు తనకు ఏమీ కోరికలు లేనట్లు చెప్తాడు. అపుడు పరాశక్తి పుష్పాండజుని కారణ జన్మునిగా కీర్తిస్తుంది. అతనివల్ల సంభవించే వీరుల తోడ్పాటుతో తాను భవిష్యత్తులో దుష్ట రాక్షస సంహారాన్ని చేయనున్నట్లు దేవి చెప్తుంది. వారిచే తాను కులదేవతగా ఆరాధించబడనున్నట్లు కూడా దేవి చెప్పి అంతర్ధానమౌతుంది. ఆ తర్వాత కొంతకాలం జరుగుతుంది.

దనువు అనే అసురునికి రంభుడు, కరంభుడు అనే పుత్రులు జన్మిస్తారు. రంభుడు యవ్వనంలో కామోద్రేకంతో ఒక మహిషిని సంగమిస్తాడు. ఆ మహిషికి మహిషాసురు జన్మిస్తాడు. మహిషాసురుడు ఘోరమైన తపస్సు చేసి పురుషుల వల్ల చావులేని వరాన్ని పొందుతాడు. ఆదిశక్తి సకల దేవతా తేజాన రూపు దాల్చి, కాత్యాయన మునీంద్రుని తేజస్సు చేత పుష్టి చెంది, కాత్యాయినిగా ఆవిర్భవించి, మహిషాసురుని సంహరిస్తుంది.

కొంత కాలానికి శుంభ, నిశుంభ, చండ, ముండ, ధూమ్రాక్ష రక్తబీజాది రాక్షసులు

---

1. ఈ గ్రంథాన్ని తొగట వీరుల కోరిక మేరకు గోపాలుని సుబ్బరామకవి ఈ శతాబ్దం (20వ శతాబ్దం) పూర్వార్థంలో రచించాడు. గ్రంథావతారిక ఈ విషయాన్ని తెల్పుతోంది. తాడిపత్రి దేశబంధు ముద్రణాలయము - 1937.

శివుని గూర్చి తపస్సు చేసి అనేక వరాలను పొందుతారు వారు బల గర్వంతో లోకాలను హింసిస్తారు. అపుడు దేవతలు, మునులు రాక్షస బాధను నివారించమని ఆది పరాశక్తిని ప్రార్థిస్తారు. అపుడు ఆదిపరాశక్తి ఉద్భవించి పుష్పాండజునిచే యజ్ఞాన్ని చేయించి యజ్ఞ సంభవుడైన తొగట వీరుల దండు వెంటరాగా రాక్షస సంహారం చేస్తుంది.

ఆ తర్వాత ఆదిపరాశక్తి తొగట వీరులకు 'ప్రచండులగు చండ ముండాదుల వధించుటం జేసి చాముండికయు (జముడేశ్వరియు (జౌడీయునను పేర్లం బరగుచు నవ్వారణాశి యందు నెలకొని యుందు' 1 నని చెప్తుంది. "దేవి..... కాశీపురంబున .......... గంగా తీరంబున నాక రమ్యస్థలంబున నివసించె నది చౌడా ఘట్టం బన ప్రసిద్ధంబై యుండు నవ్వీరులచట తద్దేవీ సేవా సమాచరణులై వర్థిల్లుచుండిరి'.' 2

## 1. 4. 10. స్వేద జనిత ఆవిర్భావం - అజ్ఞాత కర్తృక జానపద సాహిత్యం.

ముందు చెప్పిన ఉప శీర్షికలో దేవీ ఆవిర్భావం సాధారణంగా జరిగినట్లుంది. అయితే కొన్ని జానపద గేయాల్లోనూ, శిష్ట గ్రంథాల్లోనూ దేవీ ఆవిర్భవం శివుని చమట కారణంగా జరిగినట్లు చెప్పబడింది. మిగతా కథా భాగమంతా దాదాపు అన్నింటిలోనూ సమానంగానే వుంది.

స్వేద జనితమైన దేవీ గాథా సారాంశం. అజ్ఞాత కర్తృక జానపద సాహిత్యంలో ఇలా వుంది -

దేవిచే సంహరించబడ్డ రాక్షసుల పేర్లు ఒక్కో జానపద గేయంలో ఒక్కో రీతిగా కనిపిస్తున్నాయి. త్రిపురాసురులు, అంధకాసురుడు, మహిషాసురుడు అనే పేర్లు వివిధ గేయాల్లో వినిపిస్తాయి. ఈ రాక్షసులలో ఒకరికి దేవి వికృతాకారంగా జన్మిస్తుంది. ఆ వికారపుత్రికను అసురుడు శిలాపేటికలో / గృహంలో బంధించి భూస్థాపితం చేస్తాడు. శివుడు అసురునితో యుద్ధానికి వెళ్లినపుడు అలసిపోయి తన చెమటను తీసి ఆ శిలాపేటికపై (చట్టుబండపై)[3] వేస్తాడు. అపుడు స్వేద జనితగా దేవి ఆవిర్భవించి రాక్షస సంహారం చేస్తుంది.

ఆది తాళంలో సాగిన జానపదగేయం :

---

1, 2. చౌడేశ్వరీ మహాత్మ్యము 2 ఆ - 191 వచనం

3. చట్టు చౌడమ్మ అనే పేరు కలగటానికి పౌరాణికంగా కన్పించే హేతువుఇది

అంథకాసురుని పెండ్లామే గర్భిణియాయెను

తొమ్మిది ఘడియాల లోపల స్వయం జ్యోతై చౌడు బుట్టెను చోద్య చోద్యములాయెనూ..........

బాల గండము చెప్పుమానీ బాపనయ్యను అడిగితేనూ

శిశువు బుట్టిన ముహూర్తాన చిందులూ త్రిపురాలు కూలును

చట్టు రాతి బండ కింద చౌడునే సమ్మతన వంచి

ముకుటముగ రాక్షసులప్పుడు మహాబల్గమె గూడు కోనీ

కమ్ముకొనీ శివుని మీదా కారు బాణము తీయసాగిరి

ఒకని జంపిన కోటి బుట్టెను వశము గాదే వీర జగడం

హరుడు త్రిపురము విడిచి పోయి అంతలో ఒక గుండుఎక్కి

అలసి చెమట దీసివేసితె శత్రు సంహారి చౌడు బుట్టెను." 1

## 1.4.11. స్వేద జనిత ఆవిర్భావం - జ్ఞాత కర్తృక జానపద సాహిత్యం

దేవీ ఆవిర్భావ పూర్వ గాథలో స్వేద జనిత ఆవిర్భావానికి సంబంధించిన గాథను గు(్రము అప్పయ్య అనే వ్యక్తి జానపదగేయాల్లో చెప్తాడు. (ఇతి వృత్తం అన్నింటిలోను సమానమే. స్వేద జనితగా దేవిని చెప్పటమే ఈ గేయాల్లోని విశేషం)

ఉదా: ఆది తాళం - పాట ॥

హరుడు త్రిపురాల మీద కలసి జగడములూ జేసి
చమట దీసి బండ మీద వేసినంతలో నయా
పట పటాన బండా పగలి పేర్చి ఆర్భటించు కుంటా
దుష్ట దైత్యుడు వచ్చెనానీ అట్టె సురులు బెదరగా
ఆదిమూర్తిని కొలువండన్న లోకమాతా చౌడమ్మా
చాముండి చౌడమ్మాని శాస్త్రమూలు చదువంగా' 2

---

1. సుదీర్ఘమైన ఈ జానపద గేయాన్ని జ్యోతిపుత్సవ సమయాన తొగట వీరులు నందవరంలో పాడుతుంటారు.
2. శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము - పుట 50 - పాట 41 ప్రచురణ : ముప్పూరు నాగము + నెయ్యవీరుడు సుబ్బిరెడ్డి. కొట్టాల, ప్రొద్దుటూరు కడపజిల్లా ( ముద్రితవత్సరం లేదు)

తిరువెంగళప్ప అనే తొగట వీరుడు చెప్పిన "శక్తికావిజయం" అనే పాటలోని పాదాలు

'శక్తికా విజయంబు చెప్పెదను వినరయ్య
రక్త బీజుల కొరకు శక్తి వుద్వవమాయా [2]
హరిని చెమటన బుట్టె ఆది శక్తి చౌడు
సురుల రక్షించిన పరమ కల్యాణి
ధరలోన ఆనంద వరము చౌడమ్మా
శరణు శరణు చౌడు శంకరుని బాలా '

శివుని చెమట కారణంగా చౌడమ్మ పుట్టుటం వల్ల ఆదేవతను కొందు శంకరుని పుత్రికగా కూడా జానపదగేఆయల్లో కీర్తంచారు. మచ్చుకు వెంకటపతి అనే తొగట వీరుని గేయం నుంచి కొన్ని వాక్యాలు [3] -

'శంకారునికి పుత్రీ వాయీ
చాతా శూలమే బట్టి
పొంకామూగా పొన్నంగ
భూషణములే బెట్టే
అంకియించి రాక్షసూల
హతగానే తొక్కీపట్టే
శంకా లేక యుందినట్టే
చాముండేశ్వరీ
" దండాము దండాము నీకు
దనుజ సంహారీ ॥

పోళ్ళూరి చిన్న వరదుడు [4] అనే తొగట వీరుడు చెప్పిన మరో జానపద పదం -

'వీరజడలూ అల్లుకోనీ, విందులారగించెనూ
వెరవు దెలిపి భక్తులా వెలుకొనూన్న చౌడమ్మా "
చూడరారో యమ్మలారా చూడ మంచి చౌడునూ
శివుని కూతురు వీర చౌడూ వెలసె నందావరమున"

---

1. శ్రీ చౌడేశ్వరీ పూజా విధానాలు - పుటలు 69-79
2. "ఉద్భవమయ్యె" అనే శిష్ట రూపానికిక జానపద వ్యవహారిక రూపం
3. శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము - పుట 44-45
4. శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము - పుట -45 , పాట 36.

## 1.4.12. చౌడేశ్వరీ పురాణము [1]

తొగట వీరుడయిన పామిశెట్టి వెంకటేశం వీరుని రచన యిది. దేవీ ఆవిర్భావ పూర్వ గాథను తెలిపే ఏకాంగ సంబంధిత సాహిత్యంలో, స్వేదజనిత ఆవిర్భావాన్ని గురించి, జానపద సాహిత్యంలోనే గాక శిష్ట సాహిత్యంలో కూడ వుంది. ఈ గ్రంథం శిష్ట సాహిత్యంలో వచన రచన. ఇందులోని మొదటి మూడు ప్రకరణాలలో దేవీ ఆవిర్భావ గాథ వుంది. ఆ సారాంశం -

సూతుడు శౌనకాదులకు నైమిశాన ఈ గాథను చెప్తాడు. ఆదిపరాశక్తి త్రిమూర్తులు మొదలైన వారిని సృష్టిస్తుంది. వారిలో బ్రహ్మదేవుడు దేవదానవాది సకల చరాచరాలను సృష్టిస్తాడు. దానవులలో త్రిపుర నివాసులైన అంధకాసురుడు, కుక్కుటాసురుడు, గజాసురుడు, వ్యాఘ్రాసురుడు, మల్లాసురుడు అనే ఐదు మంది సకల లోకాల్ని జయిస్తారు. సాధు జనాలను బాధిస్తారు. వారికి సంతానం లేకపోవటం వల్ల విష్ణువును [2] గూర్చి అశ్వత్థ వృక్ష మూలాన ఘోర తపస్సును చేస్తారు. వారిలో ఒకరికి స్త్రీ సంతానం కలుగుతుందని విష్ణువు చెప్తాడు. కొంత కాలానికి వారిలో మల్లాసురునికి విచిత్రమైన ఒక స్త్రీ శిశువు జన్మిస్తుంది. ఆ శిశువు భీకరమైన కోరలు, నాలుగు ముఖాలు, నాలుగు చేతులు, విశాలమైన వుదరం, అరుణ రోమాలు, ఉన్నతమైన జాను జంఘలు కలిగివుంటుంది. భయంకరమైన ఆ బాలికను త్రిపురులు రాతి పెట్టెను చేయించి అందులో ఆరునెలలకు సరిపడే పాలు వెన్నతో పాటు ఆ పెట్టెలో పెట్టి, పుర ప్రాంగణాన ఒక చోట పడవేస్తారు.

సాధు జనులను బాధించే త్రిపురాసులపై శివుడు యుద్ధానికి వెళ్తాడు. మేరువును ధనస్సుగా, ఆదిశేషుడిని అల్లె త్రాడుగా, విష్ణువును బాణంగా, ధరాతలాన్ని రథంగా, వేదాలను గుర్రాలుగా, బ్రహ్మను సారథిగా చేసుకొని భృంగి మొదలైన ప్రథమ గణాలు కొలువగా, సురలు పరివేష్టింపగా శివుడు త్రిపురులపై దాడి చేస్తాడు.

దాడిలో శివుడు యుద్ధాయాసం వల్ల తన నుదుట క్రమ్మిన చెమటను తీసి పురప్రాంగణాన వుండే శిలపై (రాతి పెట్టెపై) వేస్తాడు. అపుడు స్వేద కణాహతిచే చట్టుబండ బ్రద్దలవుతూ ఉగ్రనేత్రాలతో కరాళ దంష్ట్రలతో అగణిత బాహు వీర్య

---

1. ఆనంద ప్రెస్, మద్రాసు 1937

2. సాధారణంగా పురాణాల్లో దానవులు విష్ణు ద్వేషులుగా కనిపిస్తారు. వారు ఇక్కడ విష్ణువును గురించి తపస్సు చేయటం గమనార్హం.

సంయుతంగా గదా ఖడ్గ ఢమరుకాదుల్ని ధరించి సింహవాహనారూఢయై ప్రళయాకృతి అన్నట్లు మహాశక్తి ఆవిర్భవిస్తుంది. శివుడు ఆ మహాశక్తికి వీర చాముండి, త్రిపుర శంకరి, అసుర సంహారిణి, చవుడేశ్వరి, లోకమాత అనే అయిదు పేర్లు పెట్టి దుష్ట శిక్షణ చేయమని ఆశీర్వదించి అక్షతలిస్తాడు. మహాశక్తి తనను గూర్చి తపస్సు చేస్తున్న పుష్పాండజముని దగ్గరకు వెళ్ళి అతడిని యజ్ఞం చేయమని చెప్తుంది. ఆయజ్ఞంలో ఏకాంగ/ తొగట వీరులు ఉద్భవిస్తారు. వారిని తోడుగా తీసుకొని మహాశక్తి అసుర సంహారం చేస్తుంది. ఆమె తొగట / ఏకాంగ వీరులకు వస్త్ర నిర్మాణ పద్ధతిని తెల్పి వారణాసిలో గంగాతీరాన నెలకొంటుంది. తర్వాత కాలంలో ఆస్థలం చౌడాఘట్టంగా ప్రసిద్ధమౌతుంది.

## 1.4.13. చాముండికా విలాసము [1]

నైమిశాన శౌనకాదులకు సూతుడు దేవీ ఆవిర్భావం విన్పించినట్లు ఈ గ్రంథంలో చెప్పబడింది; ఈ ఆవిర్భావ గాథను అనుసరించే పామిశెట్టి వెంకటేశం వీరుడు తన చౌడేశ్వరీ పురాణంలోని మొదటి మూడు ప్రకరణాల్లో దేవీ ఆవిర్భావ గాథను రచించాడు. ఈ గాథ సారాంశం 1.4.12 ఉప శీర్షికలో తెల్పడమైంది. అక్కడ తెల్పని అంశాలు మాత్రం ఇక్కడ పొందుపరచడమైంది -

దేవి త్రిపురాసురుల్ని సంహరించిన తర్వాత వారి గుండెలు, పేగులు, రక్తం, మాంసం, మెదడు ఈ అయిదింటిలో భూత పంచకం వల్ల అనేక తంతువులు సిక్తం చేసి పంచవర్ణాల తంతువుల్ని సృష్టిస్తుంది. వాటితో వస్త్రోత్పత్తి చేయమని తనకు యుద్ధంలో సహకరించిన ఏకాంగ వీరులకు తెలిపి, వారిని తన పూజారులుగ నియమించుకుని, కాశికి వెళ్లి నెలకొంటుంది.

## 1.4.14. చౌడేశ్వరీదేవి పురాణము [2]

గుర్రం జాషువా శిష్యుడు, తొగట వీరుడైన తిరుపతి కవి రచించిన ఈ చంపూ కావ్యంలోని దేవీ ఆవిర్భావ పూర్వ గాథా సారాంశం -

---

1. ఈ గ్రంథం "చౌడేశ్వరీ విలాసం" అనే పేరుతో చంద్ర మౌళీశ్వర ప్రెస్ కర్నూలులో ముద్రితమైనట్లు వీరేశలింగం పంతులుగారు కవుల చరిత్రలో నన్నయను గురించి రాసిన సందర్భాన చెప్పాడు. మాకు లభించిన ప్రతి రాతప్రతి. వీరేశలింగం పంతులుగారు ఈ రచన నన్నయది కాదనీ, 18వ శతాబ్దపు రాయలసీమ కవి ఎవరో రచించి నన్నయ పేర ప్రచారం చేశాడని కవుల చరిత్రలో తెలిపారు.
2. జ్యోతి ప్రింటింగ్ ప్రెస్ - జమ్మలమడుగు - కడప జిల్లా

నైమిశాన సూతుడు శౌనకాదులకు 'ఆది పురాణ' మైన చౌడేశ్వరీ పురాణాన్ని విన్పిస్తాడు.

త్రిపురాసులు దితికుమారులు అయిన చండ ముండ మల్లాసురులు అనే సోదరులు సాధు జనులకు దేవతలకు బాధల్ని కల్గిస్తారు. దేవేంద్రుడు యుద్ధం చేసి వారిని ఓడిస్తాడు. వారు ఓటమికి చింతించి ఎదురు లేని వారుగా వరం పొందటానికి శివుని గూర్చి తపస్సు చేస్తారు.

చండాసురుని భార్య బిండికాదేవి, ముండాసురుని భార్య చండికాసురి, మల్లాసురుని భార్య భల్లుకాసురి. ఈ ముగ్గురు కూడ నిస్సంతువులు. వారు సంతానలేమికి చింతిస్తుంటారు. విష్ణువు ఇచ్చిన ఒక మామిడి పండువల్ల చండాసురుని భార్య బిండికా దేవి గర్భవతి అవుతుంది. ఆమెకు స్త్రీ శిశువు జన్మిస్తుంది.

"బాలిక జనించె దంష్ట్రా కరాళ భయద
వదన బహుళంబుగా బహుబాహు యుగ్మ
చక్షురన్వితముగ మేఘ సన్నిభంబు
నైలి మంబున దుర్దర్శనంబుగాను" - 3-155

ఆ బాలిక స్వరూపాదులను, పుట్టినప్పటి దుశ్శకునాలను పరిశీలించి చండాసురుడు ఆ శిశువు వంశ నాశనం కోసం జన్మించిందని తలపోస్తాడు. అందువల్ల -

" బాలిక దుగ్ధము వెన్నయు
జాలగ లోనుండ మందసమునకు భూమీ
పాలుడు బిగించి మూతం
దాళము వేయించి దాని తన్న గరముకున్" - 3-162

"చాల దాపుగ నుండిన చట్టు క్రింద
పాతివేయించి జనియె నివాసమునకు
చట్టులో నున్న తన్మహాశక్తి దినదినాభి
వృద్ధిని నొప్పారు హాయిగాను" - 3 - 163

ఆ తర్వాత దానవులు దేవతలపై దాడికి వెళతారు. శివుడు త్రిపురాసురులను వధించటానికి యుద్ధం చేస్తాడు. యుద్ధంలో శివుడు అలసి పోతాడు. అపుడు శివుడు

"ఒక చట్టురాత బదంబూని ఫాల భాగంబున్రమ్మ
జెమ్మటల హస్తంబు వ్రేలం దుడిచి నధః కరణంబు జేసిన" - 4 - 68

"కష్టము ఫలించె నాస్వేద కణము సోకి
బండ రెండయి పూర్వ మందుండునట్టి
శక్తి చౌడేశ్వరీదేవి జననమయ్యె
వేయి చేతులతో ప్రభావిభవమొప్ప" - 4 - 69

శివుని చెమట వల్ల జనించిన దేవి ఆయనతో ఇలా అంటుంది.
"నీ జెమ్మట [1] నుదయించితి
జేజేలను గాచు బుద్ధి జేకొని తండ్రీ
వేజంపి [2] దైత్య కోటుల
భోజన మొనరింతుమమ బుభుక్ష నశింపన్" - 4 - 74

తర్వాత ఆమె రాక్షస సంహారం చేసింది. ధర్మ సంరక్షణ కోసం పుష్పాండజుడు చేసే యజ్ఞం వల్ల వీర వంశీయులను ( ఏకాంగ/తొగట వీరులను) ఆవిర్భవింపజేస్తుంది.

## 1. 4. 15 దేవాంగ పురాణం

దేవీ ఆవిర్భావ పూర్వ గాథను తెలిపే దేవాంగ సంబంధిత సాహిత్యం సంస్కృతంలోనూ, తెలుగులోనూ చెప్పబడింది.

వ్యాసప్రోక్తమైన బ్రహ్మాండ పురాణంలో దేవాంగ పురాణం అంతర్భాగమని తెలుస్తుంది. . అయితే ప్రస్తుతం ముద్రితమై ప్రచారంలో వుండే బ్రహ్మాండ పురాణంలో ఈ దేవాంగ పురాణం కన్పించటం లేదు. [3]

---

1, 2 ఇక్కడ ద్రుతం లేకుండ సరళం ఆదేశం కావడం వల్ల ఇవి అసాధువులు. - "నీ చెమ్మట, వే చంపి' - అనేవి సరైన ప్రయోగాలు అలా దిద్దితే ప్రాస భంగమవుతుంది.

3. ఈ విషయాన్ని సంస్కృత దేవాంగ పురాణాన్ని అనువదించిన పింజల సోమశేఖర రావు గారు ఇలా చెప్పారు -

వ్యాస ప్రోక్త మహాపురాణమగు బ్రహ్మాండాఖ్యమందుంథి యౌ
దాసీన్యం బదియేము ? దేవల చరిత్రగ్రంథ భాగం బిటే
దో సంక్షిప్త మొనర్చి యుందురనుకొందున్ లేనిచో ముద్రిత
వ్యాసీయంబున గాను పింపదదియేలా ? కారణాభావమై

- దేవాంగ పురాణము - అవతారిక - 10 పుట

వ్యాసకృత బ్రహ్మాండ పురాణాంతర్గతంగా పేర్కొబడ్డ దేవాంగపురాణం కన్నడ లిపిలో మైసూరులో ముద్రితమైంది.[1] ఈ సంస్కృత దేవాంగ పురాణంలో చౌడేశ్వరీదేవి ఆవిర్భావ గాథ వుంది. ఆ గాథ సారాంశం -

సత్య లోకంలో బ్రహ్మ నారదునికి ఈ కథను చెప్తాడు. ఆదిశంకరుడు అద్వితీయుడు. ఆయనకు సృజనేచ్ఛ కలుగుతుంది. ఆయన సంకల్ప మాత్రాననే ఆదిశక్తి జన్మిస్తుంది. ఆమె నుండి త్రిమూర్తులు వుద్భవిస్తారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు సృష్టి స్థితి లయ కారకులుగా నియమితులవుతారు. బ్రహ్మ సృష్టికి వస్త్ర హీనత్వం ఏర్పడుతుంది. అపుడు బ్రహ్మ కోరిక మేరకు శివుడు దేవాంగుని సృజిస్తాడు. దేవాంగుడు విష్ణువు దగ్గర వుండే తంతువుల్ని తీసుకొని వస్తుంటాడు. దారిలో వజ్రముష్టి, ధూమ, వక్ర, ధూమ్రాస్య, చిత్రసేన, పంచసేన అనే రాక్షసులు అతడిని అడ్డగిస్తారు. దేవాంగునికి వారితో పోరు జరుగుతుంది. రాక్షస మాయాబలం వల్ల దేవలుడు అలసిపోతాడు. అపుడు అతడు ఆదిశక్తిని ప్రార్థిస్తాడు. ఆమె దివ్యకిరీటంతో చౌడేశ్వరిగా అవతరించి రాక్షస నిర్మూలనం చేస్తుంది.

దేవలుడిని రక్షించేందుకు చౌడేశ్వరీ ఆవిర్భావం ఆషాడ మాసం అమావాస్య రోజున జరుగుతుంది. అందువల్ల ఆ దినాన్ని దేవాంగులు అమ్మవారి ఆవిర్భావ పర్వదినంగా భావిస్తారు.

దేవలుడు చౌడేశ్వరిని ఇలవేలుపుగా స్తుతిస్తాడు. తర్వాత చనిపోయిన రాక్షసుల రక్తంలో తాను తెచ్చిన తంతువుల్ని అద్ది వన్నెలు దిద్ది వస్త్రోత్పత్తి చేస్తాడు. లోకానికి వస్త్రాలు పంచుతాడు.

సంస్కృత దేవాంగ పురాణంలోని ఈ కథ సారాంశం తెలుగులోని దేవాంగ పురాణ సంబంధిత రచన లన్నింటిలోనూ ఒకే విధంగా ఉండటం వలన 1.4.17 నుంచి 1.4.25 దాకా చర్విత చర్వణం అవుతుంది అనే ఉద్దేశ్యంతో కథా సారాంశం యివ్వబడలేదు.

## 1.4.16. మూలస్తంభనం [2]

ముండకోపనిషత్తు, వివేక సింధువు బ్రహ్మాండ పురాణం మొదలైన సంస్కృత

1. ఈ ప్రతి పింజల సోమశేఖర రావు (రావులపాలెం) గారి వద్ద వుంది.
2. సంక్షిప్త తాత్పర్య కర్త : పింజల సోమశేఖరరావు
 లిబర్టి ప్రింటర్స్ - చీరాల - 1987

రచనలలోని కొన్ని అంశాలు 'మూలస్తంభనం' పేరుతో సంకలించినట్లు చెప్పబడింది కాని ఈ మూల పురాణాలను పరిశీలిస్తే ఆ అంశాలేవి వాటిలో వున్నట్లు కనిపించవు.

ఈ గ్రంథంలో చౌడేశ్వరీదేవి ఆవిర్భావాన్ని గురించి వుంది -

ముండకోపనిషద్వాక్య ప్రమాణము. [1] :

॥శ్రుతి॥ దేవల ఏవ స్వమాయయావచ్ఛిన్నస్సన్, బ్రహ్మాద్యనేక
రూపతయా భాసత్, తద్బ్రహ్మణి మాయావశాత్ చౌడేశ్వరీ నామ
చిచ్ఛక్తి ర్జాతా సాతు తత్కులాధి దేవతా భూత్ తస్య పుత్రి
కీతిచ వ్యవహ్రియతే తేచ తదు పాసకా బభూవుః"

దేవల బ్రహ్మయే తనమాయా ప్రభావంతో బ్రహ్మ విష్ణు మహేశ్వరాది అనేక రూపాలతో విలసిల్లుతున్నాడు. ఆ దేవల బ్రహ్మ యందు మాయావశాన చౌడేశ్వరీ నామకొపఛాశక్తి ఉద్భవిస్తుంది. ఆ చౌడేశ్వరియే దేవాంగ కులానికి అధిష్ఠాన దేవత అవుతుంది. ఆమె దేవల బ్రహ్మ పుత్రిక అని కూడ వ్యవహరించ బడుతుంటుంది. దేవాంగ కుల సంభవులందరూ చౌడేశ్వరిని ఆరాధిస్తుంటారు.

## వివేక సింధువు [2]

శ్లో ॥ దేవల బ్రహ్మ చిఛ్ఛక్తి ర్జాతా చూడాంబికా భిదా
సా దేవాంగ బ్రహ్మణానం బభూవ కుల దేవతా "

దేవల బ్రహ్మ యందలి జ్ఞాన శక్తి చౌడేశ్వరీ నామంతో అవతరిస్తుంది. ఆమె దేవాంగ బ్రాహ్మణులకు కులదేవతగ విలసిల్లుతుంది.

బ్రహ్మాండ పురాణాంతర్గత శ్రీ చౌడేశ్వరీ సంభవము:[3] దేవాంగ బ్రహ్మ సూత్ర వస్త్ర నిర్మాణానికై విష్ణువు చెంతకు వెళ్లి తంతువుల్ని తీసుకొని వస్తూ వుంటాడు. అపుడు రాక్షసులు అడ్డగించి దేవాంగుని బాధిస్తారు. దేవాంగుడు జగదీశ్వరిని ప్రార్థిస్తాడు. ఆమహాదేవి తన కిరీట కాంతులు రాక్షసులకు మిరుమిట్లు కొలిపేటట్లు చౌడేశ్వరియై ఆవిర్భవించి రాక్షస నిర్మూలనం చేస్తుంది. దేవలునికి విజయప్రదాత్రియై చౌడేశ్వరి

1. వేదోక్త మూల స్తంభనంపుటలు 24 - 25
2. వేదోక్త మూలస్తంభనము - పుట 25 లిబర్టి ప్రింటర్స్ - చీరాల - 1987
3. పైది - పుట 78 - 79.

శ్లో॥ ఆషాఢ మార్ధ రాత్రాంతే దైత్యే స్సంపీథితోభృశం
పునర్జాత వదా సీస్త్వం యస్మాన్మాం స్మృత వానపి
మమ జన్మ దినం మత్వా నిమమే పరమే స్థితః
మత్పూజాం కృతవాన్ భూయాః కృత కృత్యో భవిష్యసి
రిపుక్షయో భవేద్వత్స వంశవృద్ధిః ప్రజాయతే
త్వద్వంశ సంభవాయేచ తే తి భక్తి సమన్వితాః
మత్కథా శ్రవణం కృత్వా స్తుత్వా నత్వార్చ నాధిభిః
తోషయిత్వా భజే యుశ్చేతుషాం వృద్ధిం దదామ్యహం
ప్రమాదాద్యది లుప్యేత తేషాం దుఃఖం పదేపదే
ఇత్యుక్త్వా సా మహాదేవీ తత్రైవాంతరధీయత"

"ఆషాఢ మాసాన అర్థరాత్రి వేళ రాక్షసుల చేత చిక్కుపడి రక్షణ కోసం నన్ను ప్రార్థించావు. నీకు పునర్జన్మ కలిగినట్లయింది. నిన్ను రక్షించటానికి ఆవిర్భవించాను. ఇది మొదలుగ నా జన్మదినమైన ఆషాఢ మాస పర్వదినాన మరువక నియమంతో నన్ను పూజిస్తే, శత్రు జయం, వంశాభివృద్ధితో కృతార్థుడవౌతావు. ఇలాగే నీ వంశీయులు "నేత" మొదలైన లౌకిక వృత్తుల్ని మానుకుని ఆ మహాపర్వదినాన నియమనిష్ఠలతో నా కథల్ని వింటూ నన్ను స్తుతిస్తూ నాకు సంతోషాన్ని కలిగిస్తే వారికి అన్ని విధాల అభివృద్ధి కల్గిస్తాను. పొరపాటున నన్ను మరచిపోయి పూజించకుంటే వారు మాటి మాటికీ దుఃఖాల్ని పొందుతారు." అని చెప్పి దేవి అక్కడనే అంతర్ధానమౌతుంది.

## 1. 4. 17. దేవల మహర్షి

దేవీ ఆవిర్భావ గాథను తెలిపే దేవాంగ సంబంధిత సాహిత్యం సంస్కృతంలోనే గాక తెలుగులోనూ వెలువడింది. తెలుగులో వెలువడ్డ రచనలు శ్రవ్య, దృశ్య కావ్యాలుగా వున్నాయి. అందులో దృశ్య కావ్యమైన "దేవల మహర్షి" అనే రచన ఏడు అంకాల నాటకం.[1]

ఈ నాటకంలో దేవీ ఆవిర్భావ గాథ వుంది.

## 1. 4. 18. దేవాంగ పురాణం

ఈ దేవాంగ పురాణం సంస్కృత రచనకు తాత్పర్యం. గోమేధికం శంకరస్వామి తాత్పర్యకర్త.

1. పింజల సోమశేఖరరావు, మాతృశ్రీ ప్రింటర్స్ - బాపట్ల - 1983.

### 1.4.19 దేవాంగ పురాణము [1]

వచనంగా ఆంధ్రీకరించబడ్డ ఈ కృతికి పురాణం సూర్య నారాయణ తీర్థులు కర్త.

### 1.4.20. దేవల మహర్షి చరిత్ర [2]

ఈ కృతికి వచన దేవాంగ పురాణం అని కూడా నామాంతరం.

### 1.4.21. దేవల మనుబ్రహ్మ [3]

ఇది వచన రచన

### 1.4.22 దేవాంగ పురాణము [4]

ఇది ద్విపద కావ్యం. కర్త భద్రకవి అంగకవి. సంస్కృతంలోని బ్రహ్మాండ పురాణాంతర్గతంగా చెప్పబడ్డ దేవాంగ పురాణానికి ఇది తెనుగు సేత. ఇందులోని మొదటి రెండు అధ్యాయాలలో దేవీ ఆవిర్భావ గాథ వుంది.

### 1.4.23. శ్రీ చౌడేశ్వరీ విలాసము [5]

ఇది రెండు ఆశ్వాసాల నిర్వచన పద్య కావ్యం.

### 1.4.24. దేవాంగ పురాణము [6]

ఇది పద్య కావ్యం, కర్త ఎవరో తెలియదు. బ్రహ్మాండ పురాణాంతర్గత దేవాంగ పురాణానికి ఇది తెలుగు సేత, ఇందులోని మొదటి రెండు అధ్యాయాల్లో చౌడేశ్వరీ ఆవిర్భావ గాథ వుంది.

1. 1919 ముద్రితం
2. కడెము వెంకట సుబ్బారావు - 1984 ముద్రితం
3. పింజల సోమశేఖర రావు - లిబర్టి ప్రింటర్స్ - చీరాల - 1986
4. ఆరాధ్యుల వీరేశలింగం పంతులు గారిచే ఈ రచన ముద్రితమైందని తెలుస్తోంది. కానీ ఆ రచన లభించలేదు. దీని తాళపత్ర ప్రతి మద్రాసు ప్రాచ్య లిఖిత గ్రంథాలయంలో వుంది.
5. పింజల సోమశేఖర రావు - మాతృశ్రీ ప్రింటర్స్ - బాపట్ల - 1969
6. దీని లిఖిత ప్రతి ఆంధ్ర సాహిత్య పరిషత్తు - కాకినాడలో వుంది.

## 1.4.25. దేవాంగ పురాణము

ఇది బ్రహ్మాండ పురాణాంతర్గత దేవాంగ పురాణానికి తెనుగు సేత, చంపూకావ్యం, పింజల సోమశేఖర రావు కర్త.

## 1.4.26. సంస్కృత శ్లోకాలు [1]

దేవీ ఆవిర్భావ ఉత్తర గాథ కొన్ని సంస్కృత శ్లోకాల్లో రేఖా మాత్రంగా చెప్పబడింది

"శ్లో॥ ...... ........ ఉత్తుంగ భుజనామకః ।
పుత్రోభూత్తస్య చక్రేశో నందో రాజా సుతోభవత్ ॥।
ప్రత్యహం యోగ వాగాభ్యాం కాశీం గత్వా పునర్గతః ।
నందస్త ద్భార్య యాసాకం కాశీం గత్వా తయాసహ ॥
స్నానం కృత్వాచ గంగాయాం విశ్వేశమభి పూజ్యచ ।
పునర్గంతుం నిజపురం నందోరాజా మనోదధే ॥
తత్కాలే రజసా క్రాంతా నంద భార్యా బభూవహా ।
నశక్తో యోగ వాగాభ్యాం గంతుం నిజపురం ప్రతి ॥
చింతా క్రాంతో భవన్నందో విప్రా ద్వేదవిదో బ్రవీత్ ॥
భోవిప్రాః కేన విధినా మత్పత్నీ శుద్ధతా మియాత్ ॥
తద్విధిం కురుతాద్యైవ యోగవాహప్రవృత్తయే ।
త్వత్ర్ప భావాదహం యానో విప్రానిజపురం ప్రతి ॥
అహం దాస్యామి యుష్మాక మగ్రహారం నిజాశ్రయం ।
ఇత్యుక్త్వా నంద రాజేన విప్రా హర్ష సమన్వితా ॥
సద్యశ్శుద్ధాంతు తాంకుర్యు ద్వేదోక్త విధినా తతః ।
సాక్షీ భూతాంతు చాముండాంశ్చత్వాతత్పన్ని ధౌముదా ॥
శత పంచకవి ప్రేభ్యో నందోనంద పురందదౌ ॥"

---

1. ఈ శ్లోకాల్లో కొన్ని "వైద్యం వారి అక్షరార్చన గ్రంథాలయం - కర్నూలు" లోని ఒక తాళపత్ర ప్రతిలో వున్నాయి. ఇందులోని శ్లోకాలు కొన్ని రాయన మంత్రి భాస్కరుని చరిత్రలో ముద్రితమైనవి.

కొన్ని తాళపత్ర గ్రంథాల్లో నందరాజు వంశావళి, నందవరీక మూలపురుషులు, గోత్ర ప్రవరలు మొదలైనవి తెలియ జేసే శ్లోకాలతోపాటు పై శ్లోకాలు కూడ వున్నాయి. మరి కొన్ని శ్లోకాలు తాళ పత్రాలలో శిథిలావశేషంగా మిగిలాయి. పై శ్లోకాలన్నీ నిశితంగా పరిశీలిస్తే తెలియ వచ్చే దేవీ ఆవిర్భావ ఉత్తర గాథా సారాంశం ఇలా వుంటుంది -

నందరాజు ప్రతి రోజూ యోగ వాగాల మహిమ వల్ల కాశీయాత్ర చేసి వస్తుంటాడు. పట్టు పట్టడం వల్ల ఒక తూరి భార్యను కూడ తనతో పాటు కాశీ యాత్రకు తీసుకుని వెళ్తాడు. అక్కడ ఆమె బహిష్టు అవుతుంది. అందువల్ల యోగ వాగాలు మహిమను కోల్పోతాయి. రాజు తిరుగు ప్రయాణం చేయలేక పోతాడు. ఆ సందర్భంలో కాశీలో కొందరు విప్రులు ఆయనను దర్శిస్తారు. వారు రాజుగారి భార్యను పరిశుద్ధను కావించి తమ మహిమతో రాజుగారి తిరుగు ప్రయాణానికి కల్గిన ఆటంకాన్ని తొలగిస్తారు. అందుకు రాజుగారు మెచ్చుకొని ఆ విప్రులకు నందవరాన్ని అగ్రహారంగా దానమిస్తాడు. కొంతకాలానికి విప్రులు కాశీ వదలి అగ్రహారం స్వీకరించేందుకు నందవరానికి వస్తారు. రాజుగారు తాను అగ్రహారం దానమిచ్చినట్లు సాక్ష్యం తెమ్మని విప్రుల్ని కోరతాడు. ... కాశీనుంచి చాముండాంబను తోడ్కొని వచ్చి సాక్ష్యమిప్పిస్తారు. రాజు అగ్రహారం ...స్తాడు. కాశీ నుంచి వచ్చిన చాముండాంబ నందవరంలో నెలకొంటుంది.

## మోడీకైఫీయతు [1]

...వీ ఆవిర్భావ ఉత్తర గాథ సాహిత్యంలోనేగాక కైఫీయతుల్లోనూ వుంది. ...లు తెలుగు భాషలోనివే గాక మరాఠీ భాషలో కూడా లభిస్తున్నాయి. అయితే ...ఫీయతుల్లో లభిస్తున్న సమాచారాని కన్నా మోడీ కైఫీయతులో విశేష సమాచారం ...ి. ఈ కైఫీయతులలోని సారాంశం ఇలా వుంటుంది -

అగస్త్యుడు ఉత్తర భారతం నుండి వింధ్యాద్రి దాటి దక్షిణాపథానికి విచ్చేస్తాడు. ...ంలో పంచద్రావిడ బ్రాహ్మలు ఆయనను ఆశ్రయిస్తారు. కొంతకాలానికి ...ందరు గయ ప్రాంతానికి వెళతారు. నందరాజు ఉత్తర భారత యాత్రకు

103 ప్రాచ్య లిఖిత గ్రంథాలయం - మద్రాసు. ఈ కైఫీయతు పాత కాలపు గుజలీ కాగితాలలో ...రాఠీ లిపిలో రాయబడింది. కర్నూలు ప్రాంతంపై ఒకప్పుడు మరాటా రాజుల అధికారం ఉండింది. ...్ధిన ఈ విషయాలు ఈ కైఫీయతులో రికార్డు చేయబడి వుంటాయి. మోడీ లిపిలోని ఈ ... ఎస్.ఎల్. బోర్గాంకర్ పురావస్తు శాస్త్రవేత్త (హైదరాబాదు) గారు నాగర లిపిలోకి మార్చి ఇచ్చారు. ...ాఠీ వేత్తల చేత నాగర లిపి చదివించి విషయ సేకరణ చేయడమైంది.

వెళ్లినపుడు, మంగళ గౌరీ గయలో వీరిని దర్శిస్తాడు. ఆ సమయాన రాజు గారికి కలిగిన ఇబ్బందిని వీరు తొలగిస్తారు. అందుకు రాజుగారు నందవరాన్ని వారికి అగ్రహారంగా దానం చేస్తాడు. కొంతకాలానికి మంగళ గౌరీ గయ నుంచి బ్రాహ్మణులు నందవరానికి వచ్చి తమకు దానం చేసిన అగ్రహారం ఇవ్వ వలసిందిగా రాజును కోరతారు. రాజు సాక్ష్యం తెమ్మంటాడు. అప్పుడు విప్రులు మంగళ గౌరీ గయకు వెళ్ళి అక్కడ వుండే అమ్మవారిని, జనార్దనస్వామిని వెంట బెట్టుకుని నందవరానికి వస్తారు. రాజు వారికి నందవరాన్ని అగ్రహారంగా ఇస్తాడు. చాముండ, జనార్దన స్వామి నందవరంలో నెలకొంటారు."

ఈ కైఫీయతులో నందవరానికి చాముండ, జనార్దన స్వామి యిద్దరూ మంగళ గౌరీ గయ నుంచి వచ్చినట్లు చెప్పబడింది. నందవరంలో జనార్దన స్వామి ఆలయం వుంది. అయితే నేడీ ఆలయం కేశవాలయంగా వ్యవహరించబడుతోంది. నందవరంలో నేడు జరిగే వుత్సవాల్లో చౌడేశ్వరితో పాటు జనార్దనస్వామికి కూడ ప్రాతినిధ్యం వుండటం పూర్వం నుంచీ వుంది. నందవరీకులు రచించిన కొన్ని పద్యకావ్యాల్లో నందవరీకులు ద్రావిడ బ్రాహ్మణులుగా పేర్కొబడింది. వీటన్నింటినీ పరిశీలిస్తే మోడీ కైఫీయతులోని విషయాలు చరిత్రకు ప్రామాణికతకు సమీపంగా వున్నాయని తెలుస్తోంది.

## 1. 4. 28. తెలుగు కైఫీయతులు

" నందవర అగ్రహార వృత్తాంతము " [1] "నందవర బ్రాహ్మణుల వృత్తాంతము'[2], "అహోబిలం కైఫీయతు"[3], మండగిరి కైఫీయతు"[4] మొదలైన వాటిలో చౌడేశ్వరీ ఆవిర్భావ ఉత్తరగాథ వుంది. అంటే చౌడేశ్వరి కాశీ నుంచి నందవరానికి వచ్చి నెలకొనటం చెప్పబడింది. వాటిలోని సారాంశం, ఈ శీర్షికలో వెనుకటి పుటల్లో "1.4.26 సంస్కృత శ్లోకాలు" అనే ఉప శీర్షికలో చెప్పిన ఉత్తర గాథా సారాంశం ఒకటే.

---

1. The Makenzis collections vol. 149. page 3 to 99, state Archives Research Institute Taranaka, Hyderabad.
2. మైక్రోఫిల్మ్ రోల్ నెం : 13 State Archives and Research Institute Taranaka, Hyderabad.
3. Sri Ahobila Swamy Temple (P-12) by P. Sitapati Published by: The Director, Archaeology & museums Govt of A.P. 1982
4. కర్నూలు మండల చరిత్రము - పుట 8 "మూడవ ప్రకరణము" సరస్వతీ ముద్రాలయము - పత్తికొండ 1935

## 1. 4. 29 దేవి ఆవిర్భవ పూర్వగాథ - అజ్ఞాత కర్తృక జానపద సాహిత్యం

దేవీ ఆవిర్భావ ఉత్తర గాథ శిష్ట సాహిత్యంలోనేగాక జానపద సాహిత్యంలో కూడా వుంది. ఆ సాహిత్యంలో అజ్ఞాత కర్తృకంగా కొంత ప్రచారంలో వుంది. అందులోని దేవీ ఆవిర్భావ పూర్వ గాథను తెలిపే ఆది తాళంలో నడిచే జానపద గేయంలో మచ్చుకు కొన్ని చరణాలు -

రాజు వంశము రాజు అనగా రాజు నందన చక్రవర్తి
నిజముగా సిరి రాజు కైవథి రాజ్య భోగములందుచు
వందిజన కవిభట్లు సేవలు సందడై కొలువంగనూ
నందవర సింహాసనంబున నాడు కొలువై వేడ్కతో
అడుగ వచ్చిన శివధురీణుల ఆదరంబుగ బ్రోవుచు
ఘనుడు శ్రీ కైలాసపతియును కలిగి యక్కడ వుండును
తెలియ పలుకుమటన్న విప్రులు దేవుడే యిల కాశిలో
కలడు కలడని తెలియ బలికిన ఘనుడు తనమని నిలిపెను ॥
ధర్మనందన చక్రవర్తై దాన మిచ్చిన మార్గము
కాశి నుంచి సాక్షి కొరకై కదలివచ్చిన చందమూ
కోటి గంగా స్నాన ఫలమే కోరి యున్న వారికీ
చంద్ర శేఖరుడెరిగి భూపతి చందమెల్ల మనసులో
కరుణతో మునివేషధరుడై రాజుకడ కేతెంచెను
అట్లే మునిగని లేచి భూపతి అమిత పూజలు సేయగా
అంతటను సంతోష పరుడై ఆ మునీంద్రుడు కరుణతో
మంత్రముపదేశించి పావలు మహిమ తోడుతనిచ్చియు
ఒక్క జాముని లేచి పురిలో యెవరికైనను చెప్పక
సంచరించిన మంచి కోర్కెలు సఫలమౌనని పలుకుచు
కరుణతో దీవించి యాముని కాశికాపురి జేరెను ॥
నాడు మొదలుగ దినము రాత్రి మూడు ఝాములు గానను
పావు కోళ్ళ మహిమ పెంపున పరగ చేరెను కాశీకి
అచట జలకము లాడి శంభుని అమిత పూజలు చేయుచు
యీా విధంబున పండ్రెండేండ్లూ ఈశ్వరుని కరుణ నడువగా

పణతిగనుగొని ఒక దినంబున పరగ తనపతి కనియెను
నిజముగ నీ వ్రతము దెలిసెను నేడు నెమ్మదిగా గను
కాశికా పురి జేరి శంభుని కనుట కగు పడెవుదిక నీ
సతుల బాసిన వ్రతము కలదే సతుల వేదములందును

అయిన కులపతి మాటలన్ని ఆత్మలో వెరగందియు
నీతి మాటకు సాటిలేదని నాటి పైనము గమ్మనే ॥
నిక్కముగ తన యోగ వాగము నెక్కిరే కడువేడ్కతో
కన్ను మూసి తెరచినంతలో కాశికాపురి జేరిరీ
చేరి జలకము లాడి జలములు చెలనమింతయు లేకను
పార్వతీ పతి పూజ చేసిరి పాయకిద్దరు ప్రేమతో
యపటి విధమున యోగ వాగము లెక్కి మంత్రము చదువగా
కదలకుండిన భీతుడై తన గరిత వినగా బలికెనూ
నడువ జాలము దూర దేశము నాతి కొరకై జిక్కితే
సతుల మాటలు విన్న పురుషులు వ్యధలు జెందక పోదురే ॥

ఎవరు మాపురి మమ్ము జేర్చిన ఈశ్వరాదులు ఎరుగగా
వారు కోరిన పదవి కలదని వసుమతీపతి చాటగా
చాటు చుండెటి రాజు మాటలు "చౌడు" ముందర నిత్యమూ
సంధ్య జప హోమంబులాదిగ సలుపు చుండెటి విప్రులు
వాంఛ మీరగ వేద బ్రహ్మలు వచ్చి యిట్లని పలికిరి
సంశయింపక తెలుపవయ్యా వంశ భూముల పేరులు".

పదియ మూడు గోత్రాల బ్రాహ్మలు పదుగు రొకపై తెలుసుకా
ధర్మ దేవత సాక్షి గాను ధర్మపురి మా కొసగితే
యోగ వాగము యపటి విధమున వేగనడిపెదమంటిమీ ॥
అనిన భూపతి తూర్పు ముఖమై అక్షతలతో చెంబుతో
దేవి చౌడమ నీవె సాక్షని తేజ మలరగా దారబోసెను
ధరణి దానము లంది బ్రాహ్మలు తల్లి నీవే సాక్షిమాకని

సతిని ముమ్మడి పుణ్య జలముల స్నానములు చేయించిరి
మంత్రములు మరి ఫలితమాయెను మర్లు× మాయని అనినమా

వేద బ్రహ్మల శలవు గైకొని వేడ్కనా పురి చేరిరి.

అంతలో సంవత్సరముపై ఆరునెలలు పోగనూ
ఖర్మవశమున సంభవించెను కాశీ దేశము ప్రజలకు
వానలేకను పైరు పండక వచ్చె కరువటు చూడగా
కరువుచే భయ మంది విప్రులు కదలిరందరు దీనులై
యెంచి యేనూరిండ్ల బ్రహ్మలు యేకమయితా వెడనూరి
నందవరము జేరి విప్రులు నాడుగని రా రాజునూ

అచట మీ భువి దాన మిచ్చి యిచట మరచిన పుణ్యమే !

ఈ విధంబున విప్రులాడిరి యీశ్వరాయని మనసులో

చోద్య పడి యా మానవేంద్రుడు చూచి యిట్టని పలికెను
మాయలకు పనిలేదు సాక్షుల మరలి తెమ్మని పలికెను

గాశి నొందుచు నడచి బ్రాహ్మలు కాశికా పురి చేరిరీ
చౌరి చౌడమ సన్నిధాన చేతులెత్తి మొక్కిరీ ॥
జగన్మాతాపరం జ్యోతీ శాంభవీ నీ సాక్షిగా
దానమిచ్చిన రాజా బొంకెను తరలి రమ్మని పిలువగా
భక్త వత్సలి గనుక తీవ్రమై పయనమైతా వెడలెను
భూన భోంత్రము నిండి ఘోర్మిల భోరు కొలుపుచు మహిమతో
పరంజ్యోతీ వచ్చి నందపట్నమందే నిలువగా
వచ్చి నిలిచిన దేవికిని పతి హెచ్చుగా పూజించియు

.................. .................. ..................

× మరలు మాయని (తిరిగి నందవరానికి మళ్ళీ పోండి అని)

పట్ను మీదియు బ్రహ్మణులకు పంచి పెట్టవెపావనీ
అనచు శెలవటు తీసుకుని తానపుడు నా పురి వెడలెను
భరితముగ నంద్యాల గట్టుక భాసురంబుగ నుండెను"+

ఆది తాళంలో సాగే మరో జానపద గేయంలోని ఒక చరణం మచ్చుకు -

"కాశికా పురిలోన వెలసిన ఈశ్వరీ పరమేశ్వరీ
సాక్షికాయి నందవరమున **చముడ మాంబా నిలిచెనూ**"

మరో జానపద గేయంలో కొంత భాగం మచ్చుకు -

"ఇదుగో నందవరం అదుగో చముడమ్మ
చక్కని నందవరం చముడమ్మ రావో"
కాశికాపురి నుంచి కదలి బ్రాహ్మోనులకు
సాచ్చి పలికిన తల్లి చౌడమ్మ వమ్మ ॥ "

ఇలా, ఎన్నో జానపద గేయాల్లో కాశీ నుంచి నందవరానికి చౌడేశ్వరి వచ్చి నెలకొనటం చెప్పబడింది.

## 1. 4. 30. దేవీ ఆవిర్భావ ఉత్తర గాథ - జ్ఞాత కర్తృక జానపద సాహిత్యం

గుర్రము గురువయ్య అనే తొగట వీరుడు, చౌడేశ్వరి [1] కాశీ నుంచి నందవరానికి వచ్చినట్లు జానపద గేయాలు కవి గట్టినాడు దాదాపు ఇందులోని ఇతివృత్తం ఇదివరకు చెప్పిన "ఉత్తర గాథ"లో వుండే ఇతివృత్తమే.

## 1. 4. 31. చౌడేశ్వరీ విలాసము

దేవీ ఆవిర్భావ ఉత్తర గాథ జానపద సాహిత్యంలోనే గాక శిష్ట సాహిత్యంలోనూ చోటు చేసుకుంది. ఆ శిష్ట సాహిత్యం కొంత అలభ్యం కాగా మరికొంత లభ్యం. అలభ్య శిష్ట సాహిత్యంలో కోటి నారాయణ కవి రచించిన "చౌడేశ్వరీ విలాసం" ద్విపద కావ్యం ఒకటి. ఈ కావ్యం **1891లో కమలాపురి** వేంకట శర్మ అనే నందవరీకిచే ప్రచురించబడిందని తెలుస్తోంది. [2] **అయితే** దీని ప్రతులు నేడు లభించటం లేదు.

---

\+ ఈ గేయం సుదీర్ఘంగా ఉండటం చేత కథా భాగానికి భంగం వాటిల్లకుండా మధ్య మధ్యన కొంత గేయాన్ని వదలి పెట్టి ఉదాహరించబడింది. ఈ గేయాన్ని నందవరం జ్యోతి వుత్సవ సందర్భాన తొగట వీరులు పాడుతుంటారు.

1. "రాయభూపతి పదము - II "అనే శీర్షికన ఈ జానపదగేయం" శ్రీ చౌడేశ్వరీ ఆనంద పాటలు" అనే పుస్తకంలో (పుట 41-43) ముద్రితం విక్టరీ ప్రెస్ - విజయవాడ 1984 ప్రకాశకులు : తొగట వీరుల భక్త మండలి. ముదిరెడ్డిపల్లి P.o హిందూ పురం తా॥, అనంతపురం జిల్లా

2. A Treatisc on Nandavariks; R. Viswanatha Rao, Nandavarikasangham, Nandavaram.

## 1.4.32. చౌడేశ్వరీ మహాత్మ్యము

ఈ కావ్యాన్ని అప్పరాజు నరసకవి రచించాడు ఇదికూడా నేడు లభించటం లేదు. అయితే ఈ శతాబ్దం పూర్వార్థంలో ఈ కావ్యాన్ని తాను చూసినట్లు గుమ్మరాజు రామకవి తన "చౌడేశ్వరీ మహాత్మ్యము" [1] పీఠికలో తెలిపాడు. రామకవి రచించిన కావ్యానికి ఆధార గ్రంథాల్లో ఇది కూడా ఒకటని చెప్పుకున్నాడు. కనుక ఇందులోని దేవీ ఆవిర్భావ ఉత్తర గాథ గుమ్మరాజు కావ్యంలోని ఉత్తరగాథ ఒకే రీతిగా వుంటుందని భావించవచ్చు.

## 1.4.33. నందవర చరిత్ర

శిష్ట సాహిత్యంలో లభిస్తున్న గ్రంథాల్లో కూడా కొన్ని అముద్రితంగా వున్నాయి. వాటిలో మాచవరం పాపనామాత్యుడు అనే నందవరీకి రచించిన రెండాశ్వాసాల చంపూ కావ్యం ఒకటి [2, 3] ఇందులో దేవీ ఆవిర్భావ ఉత్తర గాథ చెప్పబడింది. "1. 4. 26 సంస్కృత శ్లోకాలు" అనే ఉపశీర్షికలో ఇచ్చిన ఉత్తర గాథా సారాంశం, ఇదీ దాదాపు ఒక్కటే.

## 1.4.34. శ్రీ చౌడేశ్వరీ దేవి చరిత్ర [3]

దేవీ ఆవిర్భావ ఉత్తర గాథను తెలిపే ముద్రిత రచనల్లో వచన, పద్య కావ్యాలున్నాయి. వచన రచనల్లో కొన్ని తొగట వీర ప్రాధాన్యత మరికొన్ని నందవరీక ప్రధాన్యత వుండే రచనలు కన్పిస్తున్నాయి. నందవరీక ప్రాధాన్యత కలిగిన వచన రచనల్లో దుగ్గన అప్పయ్య కథను ఒప్పుకొన్నవి, ఒప్పు కోనివి వున్నాయి. అందులో దుగ్గన అప్పయ్య కథను ఒప్పుకున్న రచన యిది. ఈ రచన రంగయామాత్యుని రామకృష్ణకవి చాముండికా విలాసము, గుమ్మరాజు రామకవి చౌడేశ్వరీ మహాత్మ్యము అనే రెండు కావ్యాల్లోని కథను ఆధారంగా చేసుకుని సమన్వయ దృష్టితో రచించబడింది.

---

1. బ్రిటానియా ముద్రక్షరశాల - మదనపల్లె - 1935
2. దీని లిఖిత ప్రతులు మద్రాసు, హైదరాబాదు ప్రాచ్య లిఖిత గ్రంథాలయాల్లో వున్నాయి. మద్రాసు ప్రతి కాగిత ప్రతి - డి. నెం. 538 హైదరాబాదుప్రతి తాళపత్ర ప్రతి -5608
3. పుల్లగుమ్మి గోపాలయ్యగారి సత్యనారయణరావు - నందవరీక సంఘః, నందవరం ; ప్రథమ ముద్రణ : 1984 ( ద్వితీయ ముద్రణ 1991 )

ప్రధాన ఉత్తర గాథా సారాంశం ఇది వరకటి పుటల్లో చెప్పిన దాని వలెనే వుంటుంది.

## 1.4.35. శ్రీ చౌడేశ్వరీ దేవి చరిత్ర [1]

వచన రచనలో చౌడేశ్వరీదేవి కాశీ నుంచి నందవరానికి విచ్చేసిన గాథ వుంది. పూర్వోక్త గ్రంథాల్లో కాశీ నుంచి వచ్చిన ఋక్ శాఖీయులైన విప్రులతో పాటు (వీరే తదనంతరం నందవరీకులని వ్యవహరించబడ్డారు), యజుశ్శాఖీయుడూ, ఆరువేల నియోగీ అయిన దుగ్గన అప్పయ్య అనేబ్రాహ్మణుడు కూడా వచ్చినట్లు చెప్పబడింది. అయితే ఈ గ్రంథంలో శ్రీ గోపానందులవారు ఈ దుగ్గన అప్పయ్య కథను ఎవరో గిట్టనివారు ప్రచారం చేసిన కట్టు కథ అని చెప్పారు.[2]

## 1.4.36 తొగట వీరక్షత్రియ చరిత్ర [3]

ఇందులో దేవి కాశీ నుంచి నందవరం వచ్చి నెలకొనటం పూర్వోక్త రచనల్లో వున్నట్లే వుంది. అయితే దేవి అదృశ్య రూపంలో వచ్చి శిలా రూపంలో నందవరంలో నెలకొన్నట్లు చెప్పబడింది. ఇక్కడ నెలకొన్న దేవి ఆనాడు భక్తులతో "నేను నందవరమున స్థిర నివాసము జేసి, భక్త శిఖామణులైన తొగట వీర క్షత్రియుల కులదేవతనై వారి జ్యోతి హోమగుండారాధనలు గైకొని వారిని రక్షించెదను" అని అంటుంది.

## 1.4.37. చౌడేశ్వరి పురాణము [4]

చారిత్రక దృష్టితో పరిశ్రమించి ఈ రచన చేసినట్లు తొగట వీరుడైన పామిశెట్టి వెంకటేశం వీరుడు చెప్పుకున్నాడు.

---

1. శ్రీ గోపానందనాథులు పుట - 2 నుండి 13 వరకు - విజయభారతి ప్రింటర్స్ - మదనపల్లె - 1996
2. నందవరీకి అయిన రంగయామాత్యుని రామకృష్ణ కవి రచించిన చాముండికా విలాసాది పూర్వ కవుల రచనల్లో కూడా దుగ్గన అప్పయ్య కథ వుంది. ఆరువేల నియోగి అయిన దుగ్గన అప్పయ్య కథవల్ల అగ్రహార దానకాల నిర్ణయానికి భంగం వాటిల్లుతుంది. కనుక ఇది కట్టు కథ అని శ్రీ గోపానందనాథులు వారి వాదన.
3. బొమ్మిశెట్టి పుల్లయ్య - అఖిల భారత తొగట వీరుల మహా సమ్మేలనము స్మరణ సంచిక, కె.సి.వి. ప్రెస్ కడప; 1986.
4. ఆనంద ప్రెస్ - మద్రాసు - 1937

వచనంగా రచించబడ్డ ఈ గ్రంథంలో "చాముండ" కాశీ నుంచి నందవరానికి వచ్చి నెలకొన్న వృత్తాంతం చతుర్థ ప్రకరణంలో వుంది. ఈ అధ్యాయంలోని వెనుకటి పుటల్లో ఇచ్చిన ఉత్తర గాథా సారాంశానికీ, ఈ రచనలోని దేవీ ఆవిర్భావ ఉత్తర గాథకు తేడా లేదు. అయితే ఉత్తర గాథా సంఘటన క్రీ.శ. 1057 ప్రాంతాన జరిగినట్లు ఈ గ్రంథంలో చెప్పబడింది. 1

## 1.4.38 శ్రీ నందవర చౌడేశ్వరీ మహాత్మ్యము [2]

నందవరీకుల ఆశ్రయాన ఈ రచన జరిగింది. ఈ లఘుకృతి 65 పద్యాల్లో రచించబడింది. అమ్మవారు కాశీ నుంచి వచ్చి నందవరంలో నెలకొనటం ఇందలి ప్రధాన ఇతివృత్తం. అయితే కాశీలోని అన్నపూర్ణయే నందవరంలో "చౌడేశ్వరి" అనే పేర నెలకొన్నట్లు చెప్పబడింది.

## 1. 4. 39 ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర [3]

గద్య పద్యాత్మకమైన ఈ రచనలో కాశీ నుంచి నందవరానికి వచ్చి చౌడేశ్వరి నెలకొనటం చెప్పబడింది. ప్రధాన యితివృత్తం మిగతా రచనల్లో వున్నట్లే వుంది. కవి నందవరీకి అయిన కగ్గల్లు సుబ్బరత్నం.

## 1. 4. 40 శ్రీ చౌడేశ్వరులు [4]

ఇది నందవరీకి అయిన చెన్నే కొత్తపల్లి వెంకట కృష్ణకవి కృతి. మూడాశ్వాసాల చంపూ కావ్యం. రచనలోని ప్రధాన ఇతి వృత్తం చౌడేవ్వరీ దేవి కాశీ నుంచి నందవరం వచ్చి నెలకొనటం.

కాశీ నుంచి చౌడేశ్వరి నందవరానికి వచ్చే సందర్భాన అక్కడి తొగట వీరులు కూడా అమ్మవారి వెంట వచ్చినట్లు ఇందులో చెప్పబడింది. కాశీ నుంచి వస్తున్న దేవిని విప్రులు వెనుదిరిగి చూడటం వల్ల వెనుదిరిగి చూచిన చోటనే అమ్మవారు నిలిచిందని స్థల పురాణాలన్నీ చెప్తున్నాయి.

---

1. చౌడేశ్వరీ పురాణం - పుట 46
2. విద్వాన్ శ్రీలంకా వెంకప్ప శాస్త్రి, నందవరీక సంఘము, నందవరము 1984
3. లేపాక్షి ఆర్ట్ ప్రింటర్స్ - హిందూపురం - 1993.
4. నందవరీక సంఘము, - నందవరం 1987.

ఈ రచన కూడా అలాగే చెప్పింది. అయితే అమ్మవారు నిలిచిన స్థలం "మణిమయ మంటప సరోవర సహితంగా" వుండిన చోటని ఇందులో వుంది. [1]

### 1.4.41 చాముండికా విలాసము [2]

పద్దెనిమిదవ శతాబ్దాన నందవరీకి రంగయామాత్యుని రామకృష్ణకవి రచించిన ఈ చంపూ కావ్యంలోని చతుర్థా శ్వాసంలో చౌడేశ్వరి కాశీ నుంచి నందవరానికి వచ్చి నెలకొన్న గాథ చెప్పబడింది. ఈ అధ్యాయం వెనుకటి పుటల్లో చెప్పిన దేవీ ఆవిర్భావ ఉత్తర గాథా సారాంశానికి ఈ కావ్యంలోని ఉత్తర గాథకు ప్రధాన ఇతి వృత్తంలో భేదం లేదు.

కాశీ నుంచి వచ్చిన విప్రులను అగ్రహారం దానమిచ్చినట్లు సాక్ష్యం తెమ్మన్న నందరాజుతో విప్రులు పలికిన వాక్యాలు -

కం. సాక్షులు దెమ్మంటివి నీ
కక్షయమని నమ్మి చౌడమాంబ నిటకు మే
మీ క్షణమున రప్పించిన
వీ క్షోణి యొసంగ గలవె యిందుకులేశా 4-69

కం. కాశీ నిలయుని పూజలు
జేసిన ఫలముండె నేని శీఘ్రతరముగా
నీ సముఖమునకు వచ్చు కు
శేశయముఖ మమ్ము కరుణ శీఘ్రత బ్రోవన్ 4-77

కాశీ నుంచి నందవరానికి వచ్చి నందరాజుతో చౌడేశ్వరి చెప్పిన పలుకులు -

కం. నీవీ భూసురవరులకు
నే విధమగు బాసయిచ్చి తిపుడది వేగ
న్గావింపుము నీ మదిలో
గేవల మూర్ఖంబు వలదు కీర్తి సమేతా 4-107

నందరాజు అగ్రహారం దానమిచ్చాక అతడితో చౌడేశ్వరి పలికిన వాక్యాలు -

---

1. జానపదులు చెప్పుకొనే చట్టు చౌడమ్మ కథలో చౌడమ్మ రాతి విగ్రహం కోనేటిలో ప్రతిష్ఠింపబడినట్లు వుండటం ఈ సందర్భాన గమనార్హం

2. చంద్ర మౌళీశ్వర ప్రెస్సు - కర్నూలు 1914

SRI VENKATESWARA CENTRAL RESEARCH CENTRE
TIRUPATI.
43334

గీ. ఉండిరంతట నా దేవి యొనర నంద
రాజు గన్గొని యనియె ధరాతలేంద్ర
నే బ్రసన్న స్వరూపనై నిరతమిచట
నిలుతు నీగతి నుండిన నిఖిల జనులు
నెటి భయ భ్రాంతులగుదురు నిక్కముగను 4 - 112

గీ. చౌడ మాంబాఖ్య వెలసి చంచద్విభూతి
భక్తులను బ్రోచు చందుండ భ్రాంతి గలిగె
గాననిచ్చట భర్మ నికాయ్య మమర
నిర్మిత మొనర్చి నారూపు నిల్పు మనిన 4 - 113

కాశీ నుండి వచ్చిన చౌడేశ్వరికి నందరాజు ఆలయాన్ని నిర్మిస్తాడు.

ఉ. అప్పుడు నంద భూపతి మహావిభవంబలరంగదేవికి
న్నెప్పుగ దివ్య మందిరము మేలగు కాంచన రత్న రాజిచే
నొప్పుగ నిర్మల స్ఫటిక యూధము చే వర మౌక్తి కాళిచే
విప్పుగ శీఘ్ర కాలమున బ్రీతి నొనర్పగ జేసి యందొగిన్ 4 - 114

సీ. మణుల సింహాసనమును వొందగా దీర్చి
దానిపై నాదేవి దగ బ్రతిష్ఠ
గావించి తగ నిరుగడల సిద్ధుల నిద్ద
రను నిల్పి తాను బ్రాహ్మణు లనార
తంబును భక్తి తాత్పర్యంబునను పూజ
లొనరింపు చెపుడు నిత్యోత్సవముల
వారోత్సవంబుల బక్షోత్సవంబుల
నబ్దోత్సవంబుల నాచరించు

గీ. చండికా దివ్య కరుణామృతంబు నందు
మగ్నుడై భోగ భాగ్య సంపదలు గలిగి
నెగడె దొల్లింటి రాజుల పగిది నంద
ధారుణీ భర్త ప్రజలు సంతసము నొంద" 4 - 115

## 1. 4. 42 శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము [1]

దేవీ ఆవిర్భావ ఉత్తర గాథ ఈ రచనలో కూడ ఉంది. పూర్వోక్త రచనల్లోని ఉత్తర గాథకు ఈ రచనలోని ఉత్తర గాథకు ప్రధాన ఇతి వృత్తంలో తేడా లేదు.

సాక్షి చెప్పేందుకు రమ్మని అమ్మవారిని కాశీలో విప్రులు ఈ విధంగా ప్రార్థిస్తారు.

కం. సాక్షి నిజమనుచు బలికిన
నాక్షేపము సేయకిత్తు ననియె బురంబున్
దాక్షాయణి రమ్మామము
రక్షింపగ నందవరపురంబుం జేరన్

ఉ. ఎక్కడి వారణాసి పుర - మెక్కడి నందవరంబు చూడగా
మిక్కిలి దూర దేశము స - మీపముగాదని యెంచకమ్మ మా
దిక్కు కటాక్షముంచి వెను - దీయక వే బయనంబు సల్పు మా
యక్కఱ గల్గు చుట్టముల కామడలైనను దవ్వుదోచునే

కాశీనుంచి నందవరానికి వచ్చిన అమ్మవారు చివరగా ఇలా చెప్తుంది.

తే. విగ్రహాకారమున నింక వెలయు చుందు
నీ స్థలంబున నను భజియింపు చుండు
డనుచు నానతి యొసగి యయ్యాదిశక్తి
యాక్షణంబ యంతర్హిత మయ్యెనంత

## 1. 4. 43. చౌడేశ్వరీ మహాత్మ్యము [2]

తొగటవీరుల కోరిక మేరకు గోపాలుని సుబ్బరామకవి ప్రౌఢమైన ఈ చంపూకావ్యాన్ని రచించాడు. ఇందులో దేవి ఉత్తర గాథ చతుర్థా శ్వాసంలో వుంది. ఈ గాథలో కాశీ నుంచి దేవివెంట తొగటవీరులు కూడా వస్తారు.

---

1. గుమ్మరాజు రామకవి. బ్రిటానియా ముద్రాక్షరశాల - మదనపల్లి - 1935
2. తాడిపత్రి దేశబంధు ముద్రణాలయం - 1931.

బ్రాహ్మణుల కోరిక మేరకు చౌడేశ్వరి కాశీ నుంచి బయలు దేరి వస్తుంటుంది-

వ॥ ఇట్లరిగి యరిగి నందవరపురంబు దఱియం జొచ్చునెడ
తన్నగర పరిఖాతీర పులిన తటంబున నడచు చౌడేశ్వరీదేవి
పాదనూపుర మనోహర ధ్యానంబు లీనంబగుటయు ముందటం
జను ధరణీసురులు పరమేశ్వరి రాక తక్కనో ! యని
సంభ్రమించి యద్దేవి శాసనంబు మఱచి మరలి చూచునంత - 172

తే. పుట్టు శిలయయి యద్దేవి యట్టె నిలిచె
తోడ నరుదెంచు మద్ది మారేడు లెచటి
వచట నిలిచె నానాజనులచట నిలిచి
పొగడి రద్దేవి నులివులు బోరు కొనగ - 173 "

## 1.4.44. శ్రీ చౌడేశ్వరీ దేవి పురాణము [1]

ఇది తొగట వీరుడు తిరుపతి కవి రచించిన కృతి. ఇందులో కాశీలో నెలకొన్న చౌడేశ్వరి నందవరానికి వచ్చి నెలకొన్న గాథ లేదు అయితే తొగట వీరులు దక్షిణాపథంలోని కర్నూలు మొదలైన చోట్ల చౌడేశ్వరికి జ్యోతి వుత్సవం నిర్వహించినట్లు ఈ రచనలో వుంది. నందవరంలో నెలకొన్న దేవికి తదనంతర కాలాన రాయలసీమ మొదలైన ప్రాంతాలలో కూడా ఆలయాలు వెలసినవని ఈ గాథ వల్ల తెలియవస్తోంది.

## 1.5. ఫలితాంశం

పూర్వోక్త ఉపశీర్షికలో 7 మినహా [2] ఆవిర్భావ గాథ ఇతి వృత్తం వుండే 37 రచనలు పరిశీలించడం వల్ల క్రింది అంశాలు తెలియ వస్తున్నాయి -

దేవీ ఆవిర్భావాన్ని గురించి జానపద, శిష్ట సాహిత్యాలలో వుంది.

జానపద సాహిత్యం కర్తృత్వం తెలిసింది కొంత కర్తృత్వం తెలియంది కొంత లభిస్తోంది.

దేవీ ఆవిర్భావ జానపద సాహిత్య మంతా కూడా తొగట వీరులు రచించిందే అని సూక్ష్మ పరిశీలన వల్ల తెలుస్తోంది.

---

1. జ్యోతి ప్రింటింగ్ ప్రెస్ / జమ్మలమడుగు (ముద్రిత సం॥ లేదు)

2. 1.30, 1. 4. 2, 1. 4. 3, 1.4.10, 1. 4. 11, 1. 4. 29, 1. 4. 30 ( 7 ఉప శీర్షికలు)

ఈ జానపద సాహిత్యం కూడా కొంత శిష్ట సంస్కారాన్ని పొందింది.

చౌడమ్మ సాహిత్యం అధిక శాతం తొగట వీరులు, దేవాంగులు, నందవరీకులు రచించింది కాగా స్వల్పశాతం వీరి ప్రాపున ఇతరులు రచించింది కావటం గమనార్హం. దీనివల్ల తొగట, దేవాంగ, నందవరీక బ్రాహ్మణ కులాల వల్లనే వారి కులదేవత సాహిత్యం విస్తరించిందని స్పష్టమౌతోంది.

చౌడేశ్వరీ దేవి ఆవిర్భావ పూర్వ గాథలో నందవరీక బ్రాహ్మణ ప్రసక్తి ఎక్కడా కనిపించదు. తొగటుల ప్రసక్తి వుంది.

దేవాంగుల రచనల్లోని దేవీ ఆవిర్భావ గాథల్లో పూర్వోత్తర గాథలు లేవు. ఒకే గాథ వుంది.

చౌడేశ్వరీ దేవి ఆవిర్భావ ఉత్తర గాథలో మాత్రమే నందవరీకుల ప్రసక్తి వుంది.

ఏకాంగుల ప్రసక్తి పూర్వోత్తర గాథలు రెండింటిలోనూ వుంది. దీనిని బట్టి చౌడమ్మమొట్ట మొదట ఏకాంగ, దేవాంగ కులదైవంగాను తర్వాత నందవరీకుల కులదైవంగాను వెలిసిందని అర్థమౌతుంది. కాలక్రమంలో ఇతర కులాల వారికిన్నీ చౌడమ్మ ఆరాధ్య దేవత అయిందని అర్థమౌతోంది.


చౌడేశ్వరికి సంబంధించిన దేవాంగుల సాహిత్యంలోని కథలో వైవిధ్యం కన్పించదు.

దీనికి కారణాలు -

ఎ. ఈ సాహిత్యం కేవలం లిఖిత సాహిత్యం కావడం వల్ల మార్పులకు చేర్పులకు అవకాశం లేదు.

బి. తెలుగులోని దేవాంగ పురాణ సంబంధిత రచనలు అన్నీ సంస్కృత దేవాంగ పురాణాన్ని అనుసరించాయి.

మౌఖిక ప్రసరణలో ఉండటం వల్ల ఏకాంగ సంబంధ సాహిత్యం**లో** వైవిధ్యం గోచరిస్తుంది. అది లిఖిత సాహిత్యంలో కొంతవరకు ప్రతి ఫలించింది.



# 2. చౌడేశ్వరీ నామ భాష్యం

శ్లో॥ చౌడేశ్వరీతి చవుడీతి శివశంకరీతి
చూడాంబికేతి శుభదేతి సుధాంబుధీతి ।
చాముండికేతి శరణాగతవత్స లేతి
శర్వాణి దేహి ధిషణాం మమ కీర్తనే తే ॥

శ్లో॥ చాముండే చండి చౌడాంబే
సర్వనామ ధరే పరే ।
నిరాకారే పి సాకారే
వందేహం వరదే శివే ॥

- శ్రీ చౌడేశ్వరీ స్తోత్ర కదంబమ్

చౌడేశ్వరి ఆలయాలు ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, తెలంగాణా, సర్కారు ప్రాంతాలలో అక్కడక్కడ; కర్నాటకలోని బెంగుళూరు - మైసూరు - గుల్బర్గ పరిసర ప్రాంతాలలోనూ వెలిశాయి.[1] ఈ ఆలయాల్లో కొన్ని ఎంతో ప్రాచీనతను కూడ కలిగి వున్నాయి. జానపదులు, నాగరికులు, పామరులు, పండితులు మొదలైన అన్ని వర్గాల ప్రజలలోనూ కొందరికి కులదేవతగా, మరి కొందరికిక ఉపాస్య దేవతగా, మరెందరికో ఆరాధ్య దేవతగా విరాజిల్లిన/విరాజిల్లుతోన్న దేవత చౌడేశ్వరి. ఇంతటి ప్రాచుర్యం, ప్రాశస్త్యం సంతరించుకున్న 'చౌడేశ్వరి' పేరు చాలా పూర్వకాలం నుంచి జానపద, శాసన, కావ్య వాఙ్మయాలలో వివిధ రూపాంతరాలతో కనిపిస్తోంది. నామ వైవిధ్యం ఎంతో వున్నప్పటికీ చౌడేశ్వరి నామానికి నిర్వచనం ఆ దేవతకు

1. ఈ గ్రంథంలోని "ఆలయ సంస్కృతి", అధ్యాయంలోనూ, అనుబంధంలోని చౌడేశ్వరీదేవి ఆలయాల పట్టికలోనూ ఈ ఆలయాల వివరాలున్నాయి.

సంబంధించిన సాహిత్యంలో లేశ మాత్రంగానే కనిపిస్తోంది.[1] ఒకరిద్దరు మాత్రం చౌడేశ్వరి నామాన్ని పాక్షికంగా నిర్వచించారు.[2] అయితే వివిధ దృక్కోణాలతో చౌడేశ్వరి అనే పేరును విశ్లేషించి సైద్ధాంతిక స్థాయిలో నిలువ దగ్గ నిర్వచనాలను ఇంత వరకూ ఎవరూ చర్చించలేదు. "చౌడేశ్వరి" అనే పేరుకు పామరులు, పండితులు, పాక్షికంగా భిన్నాభిప్రాయాలను, నిర్వచనాలను వ్యక్తం చేశారు. వాటి ప్రామాణికత ఇంత వరకు అపరిశీలితంగా వుంది. అందువల్ల "చౌడేశ్వరి" నామప్రాగ్రూపాలను, రూపాంతరాలనూ, వాటి సమర్థనీయ పద ప్రయోగాలను; పౌరాణికంగా, చారిత్రకంగా, భాషాపరంగా

ద ంది.

"చౌడేశ్వరి" అనే పేరుకు సంబంధించి లభిస్తున్న భాష్యాలను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు - అవి 1. పౌరాణికాలు 2. చారిత్రకాలు.

పౌరాణికాలు తిరిగి మూడు విధాలుగ వింగడించబడతాయి, అవి : ఏకాంగ పురాణ సంబంధితాలు, దేవాంగ పురాణ సంబంధితాలు, సంకీర్ణాలు.

చారిత్రకాలు కూడ రెండు విధాలుగ విశ్లేషించబడుతాయి. అవి స్థల వాచకాలు, వ్యక్తి నామవాచకాలు.

చౌడేశ్వరీనామ భాష్యాలకు సంబంధించిన పూర్వోక్త విషయ విశ్లేషణ పట్టిక ఇలా వుంటుంది

---

1. ఆయా రచనలలోని నిర్వచనాలను ఈ గ్రంథంలో సందర్భాను సారంగా ఉదహరించడమైంది.
2. "అ) అఖిల భారత తొగట వీరుల మహా సమ్మేళనము స్మరణ సంచిక" - 1986, ఈ సంచికలో బొమ్మిశెట్టి పుల్లయ్య గారి "నందవరం చౌడేశ్వరీ మహాత్మ్యము" అనే వ్యాసంలోని ఒక పేరాలో చౌడేశ్వరీ నామ నిర్వచనం పాక్షికంగా చెప్పబడింది.

   ఆ) నందవరీక సంఘంవారు 1988లో ప్రచురించిన వైద్యం వేంకటేశ్వరాచార్యులు గారు రచించిన "వ్యాసత్రయి" లో పుట 1-4 వరకు "శ్రీ చౌడేశ్వరీ నామ భాష్యం" అనే వ్యాసంలో కొన్ని నిర్వచనాలు సోదాహరణంగా వివరించబడ్డాయి.

## చౌడేశ్వరీ నామ భాష్యాలు

- పౌరాణికాలు
  - ప్రసిద్ధ పురాణ సంబంధితాలు
  - ఉపపురాణ సంబంధితాలు
    - ఏకాంగపురాణ సంబంధితాలు
    - దేవాంగ పురాణ సంబంధితాలు.
  - సంకీర్ణాలు
- చారిత్రకాలు
  - స్థలనామ వాచకాలు
  - వ్యక్తినామ వాచకాలు

పై పట్టికలోని నామ నిర్వచనాలు దిగువ పరిశీలించబడ్డాయి.

**2.1. పౌరాణికాలు** వీటికి సంబంధించిన భాష్యాలు ప్రసిద్ధ పురాణ సంబంధితాలు, ఉప పురాణ సంబంధితాలు, సంకీర్ణాలుగా వున్నాయి.

**2. 1. 1. ప్రసిద్ధ పురాణ సంబంధితాలు** వరాహ, మార్కండేయ, దేవీ భాగవత పురాణాలలో చాముండ/ చాముండి / చండి అనే శక్తి రాక్షస సంహారం చేసిన కథ చెప్పబడింది. ఈ కథను జానపదులు కూడా పాటలుగా పాడుకుంటున్నారు.

రూపాంతరం చెందిన "చౌడేశ్వరి" నామానికి మూలంగా పౌరాణిక దృక్పథంతో చాముండ / చాముండి అనే పేర్లు కనిపిస్తున్నాయి. వరుసగా ఈ పేర్ల రూపాంతర పరిణామాలు, నిర్వచనాలు కింద పరిశీలించడమైంది.

చాముండ / చాముండి పేర్లకు వరాహ, మార్కండేయ, దేవీ భాగవత పురాణాలలోని నిర్వచనాలు ఈ విధంగా ఉన్నాయి -

(ఎ) వరాహ పురాణం " త్రికళ యొక్క ఈశ్వర శక్తి రురుద్రను దానవుని చర్మమును ముండమును రెండుగ జేసెను గావున నామెకు చాముండ (చాముండి) అనే పేరు వచ్చినది." [1]

---

1. పూర్వ గాథాలహరి (పుట - 156)
   వేమూరి శ్రీనివాసరావు; వేంకట్రామఅండ్‌కో - విజయవాడ 1986

(బి) మార్కండేయ పురాణం

"శ్లో. తావా నీతా తతోదృష్ట్వా చండముండౌ మహాసురౌ ।
ఉవాచకాలీం కల్యాణీ లలితాం చండికా వచః ॥
యస్మాచ్చండ ముండంచ గృహీత్వాత్వ ముపాగతా ।
చాముండేతి తతోలోకే ఖ్యాతా దేవి భవిష్యసి ॥ [1] "

(మహాసురులైన చండముండుల శిరస్సులను తన వద్దకు తీసుకుని రాగా కల్యాణ రూపి చండిక కాళిని వుద్దేశించి ఇలా అంటుంది - " ఓ దేవీ! నీవు చండ ముండుల శిరస్సులను తీసుకుని వచ్చావు కాబట్టి నీవు లోకంలో చాముండా అనే ప్రఖ్యాతిని పొందుతావు.)

(సి) దేవీ భాగవత పురాణం [2] :-

" కం కరమున కరవాలము గొని
యిరువురి శిరములను నఱికి యీశ్వరి మోదో
ద్ధురత రుధిరమును ద్రావి య
మర వరులన్ మోద వార్ధి మగ్నుల జేసెన్
( పంచమస్కందము - 662 )

వ. ఇట్లతి ఘోరంబుగ జండముండుల వధియించిన
కతమున నాయంబికకు జాముండయను బిరుద
నామంబు పరాంబ వలన గలిగె"
( పంచమస్కందము - 663 )

పైన చెప్పిన పురాణాలలోని నిర్వచనాన్ని 18వ శతాబ్దానికి చెందిన నందవరీకి అయిన రంగయామాత్యుని రామకృష్ణకవి -

---

1. మార్కండేయ మహా పురాణాంతర్గత సావర్ణిక మన్వంతర కథాంతర్గత దేవీ మాహాత్మ్యాంతర్గతః చండముండ వధోనామ పంచమోధ్యాయః
2. సంస్కృత దేవీ భాగవత పురాణానికి తిరుపతి వేంకటకవుల తెనుగు సేత, వేంకటేశ్వర పబ్లికేషన్స్; కడియం - తూ.గో. జిల్లా.

"కం. మఱియా చండుని ముండుని
శిరములు మౌళమున దాల్చ శివుడు మొదలుగా
సురలందరనిరి దేవిని
సరగున చాముండి యనుచు .................. "
- (చాముండికా విలాసము 2ఆ - 114 ప.) అని పేర్కొన్నాడు

పురాణ చాముండ నామానికి శ్రీ గోపానందుల వారు మరోవిధంగా కూడ నిర్వచనం చెప్పారు - శక్తి స్వరూపిణి అయిన దేవి సర్వమంగళ, నిత్య సుమంగళి, కాబట్టి ఆమె చ + అముండ = "చాముండ" అని పిలువబడింది.

పౌరాణిక దృక్పథంలో చాముండ / చాముండి నామం రూపాంతరం చెంది చౌడ / చౌడి గా మారింది. ఈ రూప పరిణామం ఇలా వుంటుంది.

చాముండ → చముండ → చముడ → చౌడ

చాముండి → చముండి → చముడి → చౌడి

చాముండ - చముండ - చముడ [1] - చౌడ అనే పదాలకు ఈశ్వరి అంబ, అంబిక, అమ్మ మొదలైన విశేష్య పదాలు పరమైనపుడు ఈ కింది రూపాలు సిద్ధిస్తున్నాయి.

| | | | | |
|---|---|---|---|---|
| చాముండ | + | ఈశ్వరి | = | చాముండేశ్వరి |
| చాముండ | + | అంబ | = | చాముండాంబ |
| చాముండ | + | అంబిక | = | చాముండాంబిక |
| చాముండ | + | అమ్మ | = | చాముండమ్మ |
| చముండ | + | ఈశ్వరి | = | చముండేశ్వరి |
| చముండ | + | అంబ | = | చముండాంబ |
| చముండ | + | అంబిక | = | చముండాంబిక |
| చముండ | + | అమ్మ | = | చముండమ్మ |

1. "చముడ" అనే పదం "చమడ" అని కూడా ప్రయోగంలో వుంది. ఆ ప్రయోగాన్ని గురించి తరువాతి పుటల్లో వివరించబడుతుంది.

| | | | | |
|---|---|---|---|---|
| చముడ | + | ఈశ్వరి | = | చముడెశ్వరి |
| చముడ | + | అంబ | = | చముడాంబ |
| చముడ | + | అంబిక | = | చముడాంబిక |
| చముడ | + | అమ్మ | = | చముడమ్మ |
| చౌడ | + | ఈశ్వరి | = | చౌడేశ్వరి |
| చౌడ | + | అంబ | = | చౌడాంబ |
| చౌడ | + | అంబిక | = | చౌడాంబిక |
| చౌడ | + | అమ్మ | = | చౌడమ్మ |

చాముండ, చముండ, చముడ, చౌడ పదాలకు పై విధంగా అయ్య, అప్ప, అన్న మొదలైన ఎన్నో విశేష్య పదాలు పరమైనపుడు ఆయా రూపాలు సిద్ధిస్తాయి. [1]

పురాణ దృక్పథంతో చూస్తే చాముండ, చముండ, చముడ, చౌడ అనే పదాలలో భాషా శాస్త్రానుగుణంగా మూలపదమైన "చాముండ"కు పరంపర వ్యవహారంలో స్థిరపడిన "చౌడ" పదానికి మధ్యన క్రమపరిణామ దశలో కనిపించే పదాలు "చముండ", "చముడ" అనేవి.

ఆయా పదాలకు జానపద, శాసన, కావ్యాది వాఙ్మయాలలో ప్రయోగాలు కనిపిస్తున్నాయి. విస్తర భీతివల్ల ఒక్కొక్క పదానికి ఒక్కొక్క ఉదాహరణ మాత్రమే యివ్వబడింది.

(ఎ) జానపద వాఙ్మయం : మూలపదమైన "చాముండ" కు ఉదాహరణ -

"శ్రీమదఖిలాండ కోటి బ్రహ్మాండ భాండోదరీ -
ఆదిశక్తి - పరంజ్యోతి - త్రిపుర సుందరీ -
మాయీ - మహామ్మాయీ - **చాముండేశ్వరీ** "[2]

---

1. చాముండయ్య, చాముండప్ప, చాముండన్న
చముండయ్య, చముండప్ప, చముండన్న
చముడయ్య, చముడప్ప, చముడన్న
చౌడయ్య, చౌడప్ప, చౌడన్న
2. ఈ జానపదగేయాలుపుస్తకంగా ప్రచురితం - శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము, ద్వితీయ ప్రకరణం - కడ్గం - 9, పుట 193

పరిణామ దశలో వుండే "చముండ" పదానికి ఉదాహరణ
"ఇదిగో నందవరం - అదిగో చముడమ్మ
చక్కని నందవరం - చముడమ్మరావో"
( - శ్రీ చౌడేశ్వరీ పుజా జవిధానము 13వ పాట - పుట 70)

పరంపర వ్యవహారంలో స్థిర పడిన "చౌడ" పదానికి ఉదాహరణలు **కొల్లలు.**
'.......... స్వయం జ్యోతి ఓ **చౌడమ్మా** రావో **చౌడమ్మా**"
( - శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము పాట 3 - పుట 3 )

**(బి) శాసన వాఙ్మయం :**

మూలపదమైన "చాముండ"కు ఉదాహరణ - నందవరం - చౌడేశ్వరీదేవి ఆలయ ప్రవేశం ద్వారం కుడివైపున పరచిన బండపై వుండే శాసనంలో 6-7 పంక్తులలో వుంది[1].

' నందవరం చాముండేశ్వరి' (**శాసనకాలం** శా.శ. 1727) శాసన కాలాన్ని బట్టి మూల పదాన్ని ప్రాచీన కాలంలోనే గాక **తదనంతర కాలంలోనూ వా**డినట్లు తెలుస్తోంది.

పరిణామ దశలో వుండే "చముండ" **పదానికి ఉదాహరణ** -

నందవరం ఆలయంలోని స్తంభంపై వేయబడ్డ శాసనంలో 7, 8 పంక్తులు

(శాసన కాలం శా.శ. 1475 )

'చముండేశ్వరమ్మ'

పరిణామ దశలో వుండే 'చముడ' పదానికి ఉదాహరణ - నందవరం - ఆలయం ప్రక్కన పరచిన బండపై వుండే శాసనంలో ఇలావుంది. (శాసన కాలం శా.శ. 1214) -

'చముడేశ్వరంమ' - (9వ పంక్తి)

**పై శాసనం 5.6** పంక్తులలో చముడేశ్వరికి అపభ్రంశ రూపంగా **"చముడేశ్వరమ్మ"** అని **కనిపిస్తోంది.**

పరంపర జనవ్యవహారంలో స్థిరపడిన చౌడ శబ్దానికిక ఉదాహరణ -

సోం పల్లెలో కోటమ్మ దేవళం తావున ఉండే శిలాశాసనం నకలు :

(శాసన కాలం 1480)

---

1. నందవరం శాసనాల ఛాయా చిత్రాలు 112A, 112B, 112C పుటల్లో ఇవ్వడమైంది.

"శ్రీ మహాశివదేవి శ్రీ చౌడేశ్వరి ..........

.......... .......... ..........

.......... .......... ..........

శ్రీ చౌడేశ్వరీ దేవతార్పణమస్తు"

- ( కడప జిల్లా శాసనములు వగయిరా [1] - పుట 606)

**(సి) కావ్యాది వాఙ్మయం**

మూలపదమైన "చాముండ" కు ఉదాహరణ :-

"కం. చాముండేశ్వరి యను శుభ

నామము ................ ......... "

- ( శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము [2] - చతుర్థాశ్వాసం - 142 పుట)

పరిణామ దశలో వుండే "చముండ" పదానికి ఉదాహరణ కావ్య వాఙ్మయంలో మృగ్యం. అయితే ఈ పదానికి శాసనాలలో ప్రయోగాలు కనిపిస్తున్నాయి. వాటిని ఇది వరలో ఉదాహరించడమైంది.

పరిణామ దశలో వుండే "చముండ" పదానికి ఉదాహరణ -

'చం. అల్లన (జముడేశ్వరీ నిజ శిలా ప్రతి మానము నుండి స్పష్టమై'

- ( శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము [3] 4ఆ - 187 ప )

పరం పర జన వ్యవహారంలో నేడు స్థిరపడిన చౌడ శబ్దానికి ఉదాహరణలు కొల్లలు, మచ్చు కొకటి -

" చౌడేశ్వరీ మహాత్మ్యము" (కావ్య నామం) [4]

పై ఉదాహరణల వల్ల "చాముండ" అనేపదం "చౌడ"గా మారినట్లు తెలుస్తోంది - ఇదే అభిప్రాయాన్ని గుమ్మరాజు రామకవిగారు "చౌడేశ్వరీ మహాత్మ్యము" [5] లో ఛందోబద్ధంగా ఇలా చెప్పారు -

---

1. Tamilnadu Govt Oriental Series No : CLIX published by Govt of Tamil Nadu - 1972.
2. గుమ్మరాజు రామకవి విరచితము. బ్రిటానియ ముద్రాక్షరశాల; మదనపల్లె - 1935.
3. గోపాలుని సుబ్బరామకవి విరచితం తాడిపత్రి దేశబంధు ముద్రణాలయము - 1937
4. గోపాలుని సుబ్బరామకవి విరచితం తాడిపత్రి దేశబంధు ముద్రణాలయం - 1935
5. బ్రిటానియా ముద్రాక్షరశాల - మదనపల్లె - 1935.

"కం. చాముండేశ్వరి యను శుభ
నామము వికృతత్వ మొందినం దొగటులచే (
బ్రేమం జౌడేశ్వరియను
నామంబు ప్రసిద్ధమయ్యె నరనాథమణీ !"
( -4 వ ఆశ్వాసం - పుట 143 )

గుమ్మరాజు రామకవిగారి పై అభిప్రాయాన్ని సమర్థిస్తూ పై గ్రంథానికి రాసిన అభిప్రాయంలో కళాప్రపూర్ణ జనమంచి శేషాద్రి శర్మగారు 'చాముండేశ్వరియను దానికి వికృతియే చౌడేశ్వరి యనునది' అని తెలిపారు.[1]

ఇదే అభిప్రాయాన్ని కగ్గల్లు సుబ్బరత్నంగారు "ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర"[2] లో 'చాముండేశ్వరియే చౌడేశ్వరిగా రూపొందెను.' అని పేర్కొన్నారు.

శా. కామారాతి పురంధ్రి బాల శశిరేఖా మౌళినందాపురీ
చాముండేశ్వరి పేరి వాఁడు ధరలో చౌడప్ప మంత్రేశ్వరుం
డా మంత్రేశ్వరు కీర్తి చంద్రికలు లోకాలోక పర్యంత ది
క్సీమా సంధి విజృంభి తాంధ తమస శ్రేణీ మదద్రోహిణుల్
- రాయన మంత్రి భాస్కర చరిత్రము.[3]

పై పద్యంలోని రెండోపాదం చాముండ శబ్దం చౌడ అయినట్లు తెలుస్తోంది.

"స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శక వర్షంబులు ౧౪౩౬ అగునేటి చాంద్రమాన జయనామ సంవత్సర వైశాఖ శుద్ధ ౧౫ లు. శ్రీమన్మహా రాజాధిరాజ రాజశ్రీ మండలేశ్వరవులైన సకలధర్మ ప్రతిపాలకులైన శ్రీ మద్య జన యాజన అధ్యయన దాన ప్రతిగ్రహ షట్కర్మ నిరతులైన చౌడూరి తిరుమల సోమయాజుల వారికి చిక్క ఒడయలు శ్రీ విరూపాక్షేశ్వరుని దేవాలయంలో ఆవనూరి అనంత శాస్త్రులతో ప్రసంగం జేసి జయించిరి గనుక యిందుకు బహుమానం యిచ్చిన గ్రామాదుల వివరము -

1. చౌడేశ్వరీ మహాత్మ్యము - పుట VIII (1935)
2. పుట - 27. ముద్రణ - 1993
3. గుంటుపల్లి సోమయ్యగారు సంపాదకులుగా వెలువడిన ఒక పత్రికలో ఈ చరిత్ర వుంది. పత్రిక పేరు - సంచిక - సంపుటం - వివరాలు గల పుటలు లభించలేదు. ఈ పత్రిక జిరాక్సు ప్రతి ఈ గ్రంథకర్త దగ్గర ఉంది.

౧ అక్కమాంబా పురము, ౧ పలుగు పాడు, ౧ చాముండేశ్వరీపురము వెరసి గ్రామములు 3. అంతు మూడు గ్రామములున్ను యేక భోగంగా యిస్తిమి గనుక మీ పుత్ర పౌత్ర పారంపర్యంతం ఆచంద్రార్క స్థాయిగా అనుభవించవలసినది. చాముండేశ్వరీపురానికి ప్రతి నామధేయమైనటు వంటి చౌడూరికి ఖ ౯ _ భూమికి 3 తట్లు పొలిమేరలు యేర్పరచినారు"

( పెదదండ్లూరు ..... వెంకటపతిగాని దగ్గిర వున్న తామ్ర శాసనము నకలు )[1]

పై శాసనంలోని (కింద గీత గీసిన) పంక్తులను బట్టి 'చాముండ' శబ్దానికి "చౌడ" ' శబ్దం ప్రతినామ ధేయంగా తెలుస్తోంది.

BUCHES (బుచెస్) దొరగారు రచించిన **Cannada - English** నిఘంటువుల్లో[2] -

'చాముండి - (తత్సమ) = చౌడ (తద్భవ), అని పేర్కొన్నారు.

"చాముండ → చముండ → చముడ → **చౌడ**" రూపాలకే గాక

"చాముండి → చముండి → చముడి →చౌడి" రూపాలకు కూడ జానపద, శాసన, కావ్యాది వాఙ్మయాలలో ప్రయోగాలు కనిపిస్తాయి.

**(ఎ) జానపద వాఙ్మయం**

చాము**ండికి** - 'మేలుకో ఓ శక్తి చాముండి'

- శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము పాట 110 - పుట 148

"చముండి" పదానికి ఉదాహరణలు మృగ్యం. చముండ శబ్దానికి ఉదాహరణలు ఇది వరలో **ఇవ్వబడ్డాయి.**

**చముడి పదానికి కూడ** ఉదాహరణలు మృగ్యం కాగా చముడ పదానికి ఇదివరలో ఉదాహరణలు ఇవ్వబడ్డాయి.

చౌడి పదానికి జానపదుల వ్యవహారంలో ప్రయోగాలు నేడు కూడా వినబడుతున్నాయి. అయితే పాటల్లో మాత్రం ప్రయోగం మృగ్యం. కాగా కావ్యాది వాఙ్మయంలో ఈ ప్రయోగం కనిపిస్తోంది.

---

1. Meckenzie Volumes No. 254 Fol. 796 to 810. Local records 37P. 355. వివరాలకు చూడు : కడప జిల్లా శాసనాలు వగయిరా - (పుట 160) Tamil Nadu Govt. Oriental series No : CLIX. Published by TamilNadi Govt
2. 1983 ముద్రితం - పుట 197

## (బి) శాసన వాఙ్మయం

చాముండ, చముండ, చముడ, చౌడ పదాలకు శాసనాలలోని ప్రయోగాలు ఇదివరలో ఉదహరించబడ్డాయి. అయితే చాముండి, చముండి, చముడి, చౌడి పదాలలో చాముండి పదానికి శాసనాలలో ప్రయోగం కనిపిస్తుంది. [1] కానీ మిగతా రూపాలకు ప్రయోగాలు మృగ్యం.

## (సి) కావ్య వాఙ్మయం

"చాముండి" పదప్రయోగానికి ఉదాహరణ - 'చాముండికావిలాసము' కావ్యనామం [2] ఈ కావ్య నామంలో "చాముండి" పదానికి "క" ప్రత్యయం చేర్చబడింది.

చముండి → చముడి రూపాలకు కావ్య వాఙ్మయంలో ప్రయోగాలు మృగ్యం. అయితే **చముండ** → చముడ రూపాలకు ప్రయోగాలు అగుపిస్తాయి. ఆప్రయోగాలు ఇది వరలో ఇవ్వబడ్డాయి.

చౌడి పదానికి ఉదా -

'ఉ. కాశిక వీడి **చౌడి** యొడి కారమునం జనుచుండె భూవరం'

( - చౌడేశ్వరీ మహాత్మ్యము [3] 4-157)

'తే.గీ. **చౌడిరో** మేటి వజ్రాంగి జోడు మాకు'

( చౌడేశ్వరీ మహాత్మ్యము [4] 4-159)

చాముండ - చముండ - చముడ - చౌడ

చాముండి - చముండి - చముడి - చౌడి

పై పదాల రూపాలకు కనిపించే ప్రయోగాలు, వాటికి సంబంధించి వ్యక్తమైన అభిప్రాయాలూ, నిఘంటువు లిచ్చిన అర్థాలూ మొదలైన వాటి పరిశీలన వల్ల ప్రసిద్ధ పురాణాలలోని "చాముండ" పదం "చౌడ"గా మారినట్లు చాలాకాలం నుంచీ అనేకులు అభిప్రాయ పడినట్లు స్పష్టమౌతోంది.

---

1. చౌసు. కడప జిల్లా శాసనాలు వగయిరా - పుట 160
2. ఈ పేరుతో నన్నయ భట్టు రచించినట్లు ప్రచారం పొందిన కావ్యం ఉంది. అది చంద్ర మౌళీశ్వర ప్రెస్. కర్నూలులో ముద్రితం. ఇదే పేరుతో రంగయామాత్యుని రామకృష్ణకవి కూడా ఒక కావ్యాన్ని రచించాడు. అది కూడ చంద్రమౌళీశ్వర ప్రెస్ - కర్నూలులో (1914) ముద్రితం.
3. గోపాలుని సుబ్బరామకవి. తాడిపత్రి దేశబంధు ముద్రణాలయం, 1937.
4. గోపాలుని సుబ్బరామకవి తాడిపత్రి దేశబంధు ముద్రణాలయం, 1937.

### 2. 1. 2. ఉప పురాణ సంబంధితాలు

తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరికి సంబంధించిన ఉప పురాణాలు ఏకాంగులకు (తొగటులకు), దేవాంగులకు సంబంధించినవి కనిపిస్తున్నాయి.

**(ఎ) ఏకాంగ సంబంధితాలు**

తొగటులకు సంబంధించిన వివిధ రచనలలో "చౌడేశ్వరి" శబ్దానికి మూలమైన పదాన్ని గురించి రెండు విధాల అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. అవి i) చమటకు సంబంధించినది ii) చూడా సంబంధి.

**i) చమటకు సంబంధించిన అభిప్రాయం :** తొగటులకు సంబంధించిన జానపద సాహిత్యంలోనూ, శిష్ట సాహిత్యంలోనూ వుండే ఉపపురాణ కథల్లో దేవీ ఆవిర్భావం ఈశ్వరుని చమట కారణంగా జరిగినట్లు చెప్పబడింది.[1]

ఈ విషయాన్ని గురించి చర్చిస్తూ తొగటలకు సంబంధించిన ఒక పుస్తకంలో పురాణగాథ ఇలా చెప్పబడింది -

"ఆదిశక్తి ..... ....... మహిషాసురుని కుమార్తెగా పితృ గండమున నుద్భవించుటచే నామెనొక శిలా మందసమున బంధించి భూస్థాపితము చేసిరి. శివుడు త్రిపురాసుర సంహారము చేయగా రాక్షసులు విజృంభించి శివుని జీకాకు పఱచిరి. ఆ యుద్ధమున మిక్కిలి అలసిపోయిన శివుడు ఆదిశక్తి భూస్థాపితము చేయబడిన ప్రదేశమునకు వచ్చి, తన నుదుటి చమటను వ్రేలితో నూడ్చి యచట విదిసెను. అపుడా చమట బిందువులచే శిలామందసము బ్రద్దలై యందుండి ఘోర భీకర స్వరూపమున శ్రీవీరచౌడేశ్వరి యుద్భవించెను. చమట రూపములో దేవి యుద్భవించి మార్పు చెంది చమడ, చముండ, చాముండ మరియు ఈశ్వరుని నుండి ఉద్భవించినందున ఈశ్వర శబ్దముతో కలిసి చమండేశ్వరి చాముండేశ్వరి అయి చౌడేశ్వరిగా మార్పు చెంది వుండవచ్చునని తెలియుచున్నది." [2]

---

1. ఈ వివరాలు దేవీ ఆవిర్భావ అధ్యాయంలో ఇదివరకే సోదాహరణంగా ఇవ్వబడ్డాయి.
2. బొమ్మిశెట్టి పుల్లయ్య
   అఖిల భారత తొగట వీరుల మహాసమ్మేళనము స్మరణ సంచిక - 1986

పై అభిప్రాయానుసారం 'చౌడ' శబ్దానికి మూలపదం 'చమట' అని తెలుస్తోంది. అయితే "చమటేశ్వరి" అనే రూపం జానపద, శాసన, కావ్యాది వాఙ్మయంలో ఎక్కడా కనిపించటం లేదు. పైన ఉదాహరించిన అభిప్రాయం ప్రకారం "చౌడ" శబ్దం ఇలా సిద్ధించిందని తెలుస్తోంది.

"చమట → చమడ → చముండ → చాముండ → చౌడ"

ఈ పరిణామ క్రమంలో "చమట" అనే పదం "చమడ"గా మారేందుకు వీలుంది. తర్వాతి పదాల పరిణామక్రమం అసహజంగా, అశాస్త్రీయంగా, భాషా శాస్త్ర విరుద్ధంగా వుంది.

"చమట" పదం "చమడ"గా మారేందుకు వీలుంది. భాషా శాస్త్రపరంగా ఆ మార్పు సమర్థనీయమే.

"చమడ" పదానికి ప్రయోగాలు చాలా కనిపిస్తున్నాయి. వాటిలో మచ్చుకొక ప్రాచీన ప్రయోగం[1] -

"సీ. అదె భైరవ స్థాన మట జనికాంచితే
**చముడేశ్వరీ** మహాశక్తి నగరు"

- క్రీడాభిరామము[2]

"చమడేశ్వరి" ప్రయోగం చాలా చోట్ల కనిపిస్తున్నా కూడా దానికిపై అభిప్రాయంలో మూల పదంగా చెప్పబడ్డ చమటేశ్వరి ప్రయోగం మాత్రం ఎక్కడా కనిపించదు. కనుక "చమట" "చమడ" గా మారేందుకు వీలున్నా కూడా చమడ రూపం, పై అభిప్రాయానుసారం సిద్ధించినది మాత్రం కాదు.

పై చర్చ వల్ల "చౌడ"కు మూలపదం "చమట" కాదని స్పష్టమౌతోంది.

**(ii) చూడా సంబంధి** తొగటులకు సంబంధించినసాహిత్యంలో బహుగ్రంథ పరిశీలన చేసినా కూడా కేవలం ఒకే ఒక గ్రంథంలో మాత్రమే చౌడేశ్వరి పేరు చూడా సంబంధిగా కనిపిస్తోంది.

ఆ గ్రంథం ఈ శతాబ్ది పూర్వార్థంలో వుండిన తిరుపతి కవిగారి "శ్రీ చౌడేశ్వరీ పురాణము". ఇందులోని ప్రధాన ఇతి వృత్తం "దేవీ ఆవిర్భావం-తొగటుల వృత్తాంతం" ఈ గ్రంథంలోని కింది పద్యాలు చౌడేశ్వరీ నామాన్ని యిలా నిర్వచిస్తున్నాయి -

కం. కరమేల ! చూడమనగా
శిరోవిభూషా మణీ విశేషము గాదే !
ధర చౌడేశ్వరి యనినం
సరిగానని దైవ మనియు స్పష్టంబయ్యెన్

- (ప్రథమాశ్వాసం - 37 పద్యం)

---

1. ఈ ప్రయోగాన్ని వైద్యం వేంకటేశ్వరాచార్యులు గారు "వ్యాసత్రయి" (చౌడేశ్వరీ నామ భాష్యం)లో గుర్తించారు 1988
2. వావిళ్ళ ప్రెస్ - మద్రాసు 1960

కం. చూడామణి యనగాదగు
చౌడేశ్వరి గొలువకుండి చాలని వేల్పున్
వేడుకొనుచు నాకష్టపు
కూడేలా దినుట మౌనికుంజరములు నౌ
- ( ప్రథమాశ్వాసం - 42 పద్యం )

పై పద్యాలు "చౌడేశ్వరి"ని తలమానికమైన దేవత, సాటిలేని దేవత అని నిర్వచిస్తున్నాయి. చూడామణి అనే శ్రేష్ఠవాచిగా దేవత పేరు "చౌడేశ్వరి" అని పిలువ బడినట్లు పై పద్యాలు తెలుపుతున్నాయి.

వ్యాకరణ రీత్యా "చూడా" శబ్దం "చౌడ" గా మారేందుకు వీలుంది. [1] ఈ ప్రతిపాదన భాషా శాస్త్రపరంగా శాబ్దికంగా వ్యాకరణ శాస్త్ర సమ్మతమైందే. అయితే ఈ నామభాష్యం తిరుపతికవి గారి పాండిత్యాన్ని వెల్లడించేందుకు ఉదాహరణగా నిలుస్తుంది కానీ జనజీవనంలో నుంచి పుట్టుకొచ్చిన నిర్వచనంగా మాత్రం నిలువదు.

**(బి) దేవాంగ పురాణ సంబంధితాలు :** దేవాంగులు చౌడేశ్వరిని కులదేవతగా ఆరాధిస్తారు. తెలుగులో దేవాంగ సాహిత్యంలో **చౌడేశ్వరీ** నామానికి భాష్యం ఇలా చెప్పబడింది.

"కం. చూడా రత్న ద్యుతులను
గూడన్ దిగ్భ్రమము రిపులు కొయ్యలు వాఱం
గోడువఱచి చంపుటచే
జౌడేశ్వరి యౌచుదేవి సార్థకయయ్యెన్"
- (శ్రీ చౌడేశ్వరీ విలాసము [2] ఆ2 - 98 పద్యం)

కం. చూడాంతర్మణి కాంతుల
తోడం దిగ్భ్రమము గొలిపి దుష్టాసురులన్
వీడక చంపుట చేతను
**జౌడేశ్వరి** యౌచు దేవి సార్థక మయ్యెన్"
( దేవాంగ పురాణము [3] ఆ2. 16 పద్యం )

"వ. దేవలా ! ధగద్ధగాయ మానమగునా చూడారత్న కాంతులచే రాక్షసులు స్తంభీ భూతులైనారు. నాచూడా ప్రభావమట్టిది. కనుక నేను చౌడేశ్వరి అను పేర వ్యవహరింపబడదును'
- దేవల మహర్షి నాటకము [4] (ద్వితీయాంకము)
( దేవలునితో పార్వతి అనిన మాటలు)

---

1. ఇందుకు సంబంధించిన వ్యాకరణ నిఘంటు ప్రమాణాలు తరువాతి పుటల్లోని దేవాంగ సంబంధితాలు శీర్షికన ఇవ్వబడ్డాయి.
2. పింజల సోమశేఖర రావు - 1969 ప్రథమ ముద్రణ
3. పింజల సోమశేఖర రావు - ప్రథమ ముద్రణ 1983
4. పింజల సోమశేఖర రావు - ప్రథమ ముద్రణ - 1983

" చూడామణి దీప్తులతో రాక్షసులను స్తంభింప జేసితినిన గాన నేను చౌడేశ్వరీ నామమున వ్యవహరింపబడుచు నీకు, నీ తరువాత నీ వంశము వారికి ఆరాధ్య దైవతమును"

- ( దేవల మనుబ్రహ్మ [1] వచన కావ్యం - పుట - 11)

ఇతర దేవాంగ పురాణాలలో [2] కూడ చౌడేశ్వరీ నామానికి ఇదే నిర్వచనం చెప్పబడింది.

"శ్రీ చౌడేశ్వరీ సహస్ర నామములు " [3] లో 91, 103 క్రమ సంఖ్య వుందే "చూడారత్న ప్రభామాత్ర స్తంభి తాఖిల రాక్షస" "చూడామణి ఘృణి శ్రేణీ కిమ్మీరిత దిగంతరః" అనే పేర్లు కూడా పై నిర్వచనాన్నే జ్ఞప్తికి తెస్తాయి.

దేవి ధరించిన చూడామణి [4] వల్ల లేదా చూడమున దేవి ధరించిన మణివల్ల ఆమెకు చౌడేశ్వరి అనే పేరు కలిగిందని పై నిర్వచనాలు తెలియ చేస్తున్నాయి. కనుక ఇక్కడ "చౌడ" రూపానికి మూలమైన శబ్దం "చూడ" అని తెలుస్తోంది.

ఆంధ్ర శబ్ద రత్నాకరములో [5] "చూడ" శబ్దానికి అర్థ వివరణ ఇలా వుంది.

"చూడా - సంస్కృత విశేషణము, చూడా సంబంధమైనది.

చూడా + ణః త.ప్ర ( చూడాయాః ఇదమ్ = చూడా + అణ్) "

వ్యాకరణ రీత్యా "చూడా" పద సంబంధితాన్ని "చౌడ" శబ్దంగా సాధించేందుకు వీలుంది. అయితే ఈ నామ నిర్వచనం మాత్రం దేవాంగ సాహిత్యానికి మాత్రమే పరిమితమైంది.

తొగటులకు సంబంధించిన పురాణాలలో తిరుపతికవి "చూడా" పదాన్ని దేవీ శ్రేష్ఠత్వ వాచిగా ప్రయోగించగా, దేవాంగులకు సంబంధిచిన పురాణాలలో చూడా పదాన్ని దేవికంటే దేవీ ఆభరణానికి ప్రాధాన్యమిస్తూ ప్రయోగించబడింది.

దేవాంగ సాహిత్యంలో కనిపించే చౌడ శబ్ద నిర్వచనం కూడా ఆయా కవుల భావుకతకు నిదర్శనంగా నిలుస్తుందే గాని అసలైన సాంఘిక సంబంధమైన మౌలిక భాష్యంగా నిలువదు.

---

1. పింజల సోమశేఖర రావు - 1986 ముద్రితం.
2. **కడెము** వేంకట సుబ్బారావు మొదలగు వారు రచించినవి
3. పింజల సోమశేఖరరావు 1984 ముద్రితం
4. చూడామణి - శ్రేష్ఠమైన మణి
5. చెలమ చెర్ల రంగాచార్యులు - ప్రథమ సంపుటము
   వెంకట్రామ అండ్ కో 1966 విజయవాడ

## 2. 1. 3. సంకీర్ణాలు

పురాణ గాథలతో సంబంధాన్ని సంతరించుకున్న చౌడ శబ్ద భాష్యాలు మరో మూడు కనిపిస్తున్నాయి. అవి ఈ "సంకీర్ణాలు" శీర్షికలో పరిశీలించబడతాయి.

### (i) జ్యోతి సంబంధితం

చౌడేశ్వరీ దేవి కాశీ నుంచి నందవరానికి జ్యోతి రూపంలో వచ్చినట్లు పరంపర జనశ్రుతిలో, జానపదగేయాలలో వినపడడమే గాక శిష్ట సాహిత్యంలోనూ అక్కడక్కడ రేఖా మాత్రంగా కనిపిస్తుంది. చౌడేశ్వరికి జ్యోతి వుత్సవం జరుపు కోవటం కూడా ఆ దేవత జ్యోతి రూపంలో విచ్చేయటం వల్ల అనేది ఒక కారణం కావచ్చు. సంస్కృతంలో "కాశ" అంటే ప్రకాశం అని అర్థం. "కాశతే ఇతి కాశీ" ప్రకాశించేది కాశి అని అర్థం. అంటే కాశీ (క్షేత్రాని) కి ప్రకాశించేది అనే అర్థం వుంది. కనుక కాశీ నుంచి విచ్చేసిన చౌడేశ్వరి ప్రకాశించే జ్యోతి రూపంలో విచ్చేసినట్లు చౌడేశ్వరీ సాహిత్యంలో చెప్పబడి వుంటుంది. సిద్ధాంతీకరించేందుకు వీలు కాకపోయినా పైన చెప్పిన అంశాన్ని చౌడ శబ్దంతో సమన్వయించి ఇలా చెప్పవచ్చు -

ద్రవిడ భాషా కుటుంబంలో ఒకానొక భాషలో "చుట్టు" అంటే జ్యోతి అని అర్థం. Dravidian Etymological Dictionary లో "చుట్టు" పదానికి Torch అనే అర్థం ఇవ్వబడింది. చుట్టు అనే పదం వ్యవహారంలో "చూడ" అయ్యేందుకు వీలుంది. చూడా సంబంధి చౌడ. చౌడ (ప్రకాశించే జ్యోతి రూప) ఈశ్వరి చౌడేశ్వరి. ఈ నిర్వచనం దేవి వెలసిన నందవర స్థల పురాణాన్ని బట్టీ, ద్రవిడ భాషా పదాను శీలనాన్ని బట్టీ చెప్పుకోవచ్చు. అయితే ఈ వాదం సిద్ధాంతానికి నిలుస్తుందని చెప్పలేము.

### (ii) గంగా సంబంధితం

చౌడేశ్వరీ ఆవిర్భావం "ఉత్తర గాథను" గురించి ప్రథమాధ్యాయంలో చెప్పబడింది. ఆ ఉత్తర గాథలోని విషయాన్ని స్వీకరించి "చౌడేశ్వరీ దేవి చరిత్ర" లో "చూడ" శబ్దం ద్వారా చౌడేశ్వరీ నామ భాష్యం గంగా సంబంధితంగా చెప్పబడింది.[1] దాని సారాంశం-

---

1. ఈ నిర్వచనాన్ని "చౌడేశ్వరీ దేవి చరిత్ర"లో పుల్లగుమ్మి గోపాలయ్య గారి సత్యనారాయణ రావుగారు చెప్పారు. ఆ గ్రంథం 1984లో నందవరీక సంఘం - కర్నూలు వారిచే ప్రచురితం.

పూర్వం నందరాజు గంగాస్నానాన్ని అభిలషిస్తాడు. గంగ దగ్గరకు వెళుతాడు ఆరాజుకు గంగ వద్దనే దోషం సంక్రమిస్తుంది. గంగ వద్దనే విప్ర సందర్శనం జరిగి దోష పరిహారం అవుతుంది. గంగ కడనే నందరాజు కాశీ విప్రులకు నందవరాగ్రహారాన్ని దానం చేస్తున్నట్లు వాగ్దానం చేస్తాడు. అందువల్ల గంగాదేవి జ్ఞాపకార్థంగా గంగాదేవి పేరుతో (చౌడేశ్వరి అనే పేరుతో) కాశీవిశాలాక్షి నందవరంలో విలసిల్లుతుంది. గంగ శివుని చూడమున (శిరమున) వెలసి వుండటం చేత, ఆమె ఈశ్వరుని పత్ని కావటం చేత ఆమెకు చౌడేశ్వరి అనే పేరు కలిగింది.'[1]

పై నిర్వచనాన్ని పుల్లగుమ్మి గోపాలయ్యగారి సత్యనారాయణరావు గారు తప్ప చౌడేశ్వరికి సంబంధించిన సాహిత్యంలో ఎవ్వరూ ఎక్కడా చెప్పలేదు. ఎవ్వరూ ఎక్కడా చెప్పకున్నా కూడా ప్రామాణికంగా, సహేతుకుంగా, సత్యానికి చేరువుగా వుంటే స్వీకరించవలసిందే. కానీ, పై నిర్వచనంలో కేవలం చూడా శబ్దం గంగా శబ్దం వల్ల అర్థ సమన్వయాన్ని బలవంతంగా చేసి చౌడేశ్వరీ నామ నిర్వచనం చేయబడిందనీ, ఈ నిర్వచనం కృతకంగా వుందనీ నిష్పాక్షిక దృక్పథంతో పరిశీలిస్తే స్పష్టమౌతోంది. పైగా గంగకు - పార్వతికి పరస్పరం సరిపడదని కూడా కొన్ని ఉప పురాణాది ఐతిహ్యాలున్నాయి. కనుక విశాలాక్షి రూపంలో వున్న పార్వతి గంగా పేరుతో చౌడేశ్వరిగా పిలువబడిందని చెప్పటం సహేతుకంగా లేదు. వివిధ ప్రాంతాలలో వెలసిన చౌడేశ్వరీ విగ్రహాలను పరిశీలిస్తే గంగా సంబంధిత చిహ్నాలు కూడ కనిపించటం లేదు. పై కారణాల వల్ల ఈ భాష్యం సైద్ధాంతికం కాదు, కేవలం పరికల్పనగా మిగిలిపోతుంది.

### (iii) సుబ్రహ్మణ్యేశ్వర సంబంధితం

సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన ముఖ్యంగ దక్షిణా పథంలోని తమిళనాడు ప్రాంతంలో ప్రాచుర్యాన్ని పొందింది.[2]

---

1. పుల్ల గుమ్మి గోపాలయ్య గారి సత్యనారాయణరావు గారి చౌడేశ్వరి చరిత్రలోని నిర్వచనాన్ని సంక్షిప్త సారాంశంగా వైద్యం వారు ఈ వాక్యాలను "వ్యాసత్రయి"లో పొందుపరిచారు.
2. తమిళనాడులోని 'పళని'లో వెలసిన సుబ్రహ్మణ్యస్వామి సుప్రసిద్ధుడు. తమిళనాడుకు చేరువగా ఆం.ప్ర. లో వుండే తిరుమలలో వెలసిన వేంకటేశ్వరస్వామివారు కూడ మొదట్లో ఒకప్పుడు సుబ్రహ్మణ్యస్వామి వారే అని జనశ్రుతి.

కర్నూలు జిల్లా ప్రాంతంలో కూడ పూర్వం సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన ప్రాచుర్యంగా వుండేదని చారిత్రకులు చెప్తున్నారు. [1] తమిళ భాషలో "చూట్టు" "చూట్టి" పదాలకు పాముతల (Snakes head) అనే అర్థం వుంది. [2] సుబ్రహ్మణ్య స్వామిని కుమార స్వామిగాను నాగసర్పముగాను పూజిస్తున్నారు. [3] నందవరాన్ని రాజధానిగా చేసుకుని జనమేజయుని సంతతిలోని వాడైన నందన చక్రవర్తి రాజ్యాన్ని ఏలినట్లు నందవరం చౌడేశ్వరీ స్థల పురాణాలు తెలియ జేస్తున్నాయి. జనమే జయుడు సర్పయాగం చేసినట్లు భారతం తెలియ జేస్తుంది. పామును చంపిన దోషం ఎనిమిది తరాల వరకూ వుంటుందని మనవారి నమ్మకం. జనమేజయునికి నందన చక్రవర్తి ఎనిమిదో తరం వాడని కొన్ని గ్రంథాల్లో వుంది. జనశ్రుతిలోనూ వుంది. సర్పదోషాన్ని నివారించుకునేందుకు సుబ్రహ్మణ్య స్వామి వారిని ఆరాధించాలని మనవారి విశ్వాసం. కనుక సర్పయాగం చేసి సర్పదోషాన్ని పొందిన జనమేజయునికి ఎనిమిదోతరం వాడైన నందరాజు నందవరంలో సుబ్రహ్మణ్యస్వామిని ప్రతిష్ఠించాడనీ ఆ ఆలయం ప్రస్తుతం చౌడేశ్వరీ ఆలయానికి కింద భూగర్భంలో వుందనీ, ప్రస్తుత చౌడేశ్వరీ ఆలయంలో కూడ సుబ్రహ్మణ్యస్వామి వారి చిహ్నంగా ఆలయ స్తంభాలకు ప్రాకార కుడ్యాలకు సర్ప శిల్పాలు వుండటమే గాక విడిగా కూడ నాగ శిల్పాలు వున్నాయనీ చెప్తారు. అంతేగాక ప్రస్తుతం చౌడేశ్వరీ దేవత పేర వుండే "ఇనాము భూమి" బ్రిటిష్ వారి కాలాన Revenue Land Settlement జరిగేందుకు ముందు సుబ్రహ్మణ్యస్వామి పేర వుండేదని తెలుస్తోంది. [4] పై కారణాల వల్ల చౌడేశ్వరీ ఆలయం కింద (నందవరంలో) భూగర్భాలయాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి మూర్తి వుందనీ ఆ మూర్తి చూడాన (శిరోభాగాన - అంటే భూమి ఉపరితలాన) ఆ స్వామి వారి అంబ (తల్లి) అయిన ఈశ్వరి వెలసిందనీ అందువల్లే ఆ దేవత పేరు "చౌడేశ్వరి" అని పిలువబడుతోందని కొంత జనశ్రుతి వుంది.

---

1. నేటి కర్నూలు పేరు కూడా పూర్వం స్కందన ప్రోలు అనీ దానిని స్కందనాగుడు నిర్మించాడనీ (స్కందన = ( సుబ్రహ్మణ్య ) కందన, కందనవోలు → కర్నూలు ) " కర్నూలు జిల్లా ప్రాచీన పాలనా విభాగాలు" అనే వ్యాసంలో (ఉజ్వల పత్రిక 29.1.1986) వైద్యం వేంకటేశ్వరాచార్యులు గారు పేర్కొన్నారు. నందవరం గ్రామానికి సమీపాన గల కొత్తూరు గ్రామంలో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వరాలయం స్థానికంగా సుప్రసిద్ధమైంది.
2. Dravidian Etimological dictionary (page 237) Oxford University Press 1984.
3. పరిశోధకుడు గాజుల వీరయ్య గారితో జరిపిన సంప్రదింపులు
4. ఈ వివరాలు నందవరం మాజీ V.M. శ్రీ చెన్నారెడ్డిగారు తెలిపారు.

నందవరంలో వెలసిన చౌడమ్మే మొట్ట మొదటి మూల విరాట్ రూపమనీ, తదనంతరం ఆ దేవత భక్తులు ఆమె విగ్రహాలను తమ తమ ప్రాంతాలలో కూడా ప్రతిష్ఠించుకున్నారనీ జనశ్రుతి. చౌడేశ్వరిని కులదేవతగా ఆరాధిస్తూన్న నందవరీకులూ తొగట వారూ మొదలైన కులాలకు సంబంధించిన వ్యక్తులలో చౌడేశ్వరి పేరు కన్నా [1] సుబ్రహ్మణ్యా స్వామి పేరే [2] అధిక శాతం వినిపిస్తుండటం కూడా పై నిర్వచనానికి అనుకూలంగా వుంది.

ఈ నామభాష్యానికి పైన చెప్పిన కారణాలు వినేందుకు సహేతుకంగా కనిపిస్తాయి కానీ నిశితంగా పరిశీలిస్తే సైద్ధాంతికంగా నిలువవు. కేవలం పరికల్పనగానే మిగిలిపోతాయి. పై నిర్వచన కారణాలను ఈ కింది కారణాలచేత **ఖండి**ంచవచ్చు.

దక్షిణాపథంలోని తమిళనాడు ప్రాంతంలోనూ, నందవరంలోనూ, నందవరానికి సమీపంగా వుడే కొత్తూరులోనూ సుబ్రహ్మణ్య స్వామి సంస్కృతి వుంది. కేవలం పైన చెప్పిన ప్రాంతాలలోనే కాక యావద్భారత దేశమంతటా దాదాపు ప్రతి ఊరిలోనూ వుంది. శ్రావణ మాసాన నాగ పంచమి**కీ, కార్తీ**క మాసాన నాగుల చవితికి ఆయా ప్రాంతాలలో / గ్రామాలలో పాలు **పోసి నాగులను** ఆరాధించే సంప్రదాయం సర్వత్రా కనిపిస్తోంది. కనుక ఈ కారణం కేవలం నందవరానికి మాత్రమే వర్తించదు.

జనమేజయుడు సర్పయాగం చేసినట్లు భారతం చెబు**తోంది. అ**యితే నందరాజు జనమేజయునికి ఎనిమిదో తరం వాడనటం కేవలం ప్రమాద జనిత భ్రమ అనక తప్పదు. జనమేజయునికి నందరాజుకు ఎన్నోతరాల అంతరం వుంది. కనుక నందరాజు సుబ్రహ్మణ్య స్వామిని ప్రతిష్ఠించాడనటం కేవలం కట్టు కథే. అందుకు సంబంధించిన **పౌరాణిక** చారిత్రక ఆధారాలు ఇంతవరకూ ఎక్క**డగానీ ఏ** రూపంలో గానీ లభించ**డం లేదు.**

నందవరంలో ప్రస్తుత చౌడేశ్వరీ ఆలయానికి కింద భూగర్భాలయంలో సుబ్రహ్మణ్యస్వామి వారి మూర్తి ఉందనటానికి ఆధారాలు మృగ్యం.

---

1. చౌడయ్య, చౌడప్ప, చౌడన్న, చౌడేశ్వరరావు, చౌడమ్మ మొదలైనవి.
2. సుబ్బరాయుడు, సుబ్బారావు, సుబ్బశాస్త్రి, సుబ్బన్న, సుబ్బయ్య, సుబ్బమ్మ మొదలైనవి.

సుబ్రహ్మణ్యా స్వామి వారి మూర్తిని భూగర్భాలయంలో చూసినవారు కానీ లేదా చూసి చెప్పగా విన్న వారు కానీ, లేదా అలా విన్నవారు చెప్పగా పరంపర జనవ్యవహారంలో కాని ఆవార్త ప్రాచుర్యాన్ని పొందలేదు. భూగర్భాలయ ద్వారం పూర్తిగా గోడకట్టి మూసి వేయబడి ఎన్నో ఏండ్లు గడిచాయి. మూసివేసిన ఆ ద్వారాన్ని ఛేదించి భూగర్భాలయంలోకి వెళ్ళి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించినపుడు మాత్రమే ఈ వాదన నిలుస్తుంది.[1]

రేణుకా దేవిని (యల్లమ్మను) కులదేవతగా ఆరాధించేవారు ఉన్నారు. వారిలో రేణుక / యల్లమ్మ పేరు పెట్టుకున్న వారి సంఖ్య వేళ్ళపై లెక్కించవచ్చు. వారి పేర్లలో రేణుకేతర సంబంధితమైనవే ఎక్కువగా వుంటాయి. అంత మాత్రాన వారి కులదేవత రేణుక కాకపోతుందా ! వర్తకులలో సుబ్బిశెట్టి, సుబ్బయ్య, సుబ్బరాయుడు, సుబ్బరామయ్య అనే పేర్లు అధికంగా కనిపిస్తున్నాయి. అంత మాత్రాన వారి కులదేవత కన్యకాపరమేశ్వరి కాక సుబ్రహ్మణ్యా స్వామి అని అంటామా!? వ్యక్తుల పేర్లు అనేక కారణాలవల్ల పెట్ట బడతాయి. ఆ పేర్లు కొన్ని వంశపారంపర్యంగా కూడా (తాత పేరు మనవడికి పెట్టడం లాంటివి) వస్తుంటాయి. కనుక, కేవలం నందవరీక, తొగట కులాలకు చెందిన వ్యక్తుల పేర్ల శాతాన్ని బట్టి చౌడేశ్వరి నామ నిర్వచన మూర్తి స్వరూపాలను సుబ్రహ్మణ్యా స్వామి వారికి అంటగట్టడం సమంజసంగా లేదు.

ఇక రెవిన్యూ రికార్డులలో పూర్వం ఇప్పటి చౌడేశ్వరీ ఇనాంభూమి సుబ్రహ్మణ్యస్వామి పేరిట వుందనే వాదాన్ని ఖండించాల్సి వుంది. ఎన్నో ఆలయాలు కాలవాహినీ గర్భంలో కలిసి పోవటాన్ని గురించి చరిత్ర చెప్తుంది. అలాగే నందవరంలోనూ సుబ్రహ్మణ్యా స్వామి ఆలయం ఉండిందనుకోవటానికి ఆస్కారం వుంది. కాలగర్భంలో కలిసిపోయిన ఆ సుబ్రహ్మణ్యస్వామి వారి పేర వుండే ఇనాము భూమిని తదనంతర కాలాన చౌడేశ్వరీ పేరిట మార్చి వుండవచ్చు. అంత మాత్రాన సుబ్రహ్మణ్యా స్వామి వారి మూలంగానే అమ్మవారికి చౌడేశ్వరి అనే పేరు కలిగిందనటం సబబుగా లేదు.

---

1. ఇది బృహత్కార్యం. ఇందుకు చట్టపరమైన అనుమతులు అవసరం. కేంద్ర మరియు రాష్ట్ర పురావస్తు శాఖవారు, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖవారు, ప్రజలు, భక్తులు, పీఠాధిపతులు, పరిశోధకులు మొదలైన అందరి సహకారంతో చేయవలసిన కష్ట సాధ్యమైన పని. ఈ పరిశోధకుని పరిధికి మించిన పని కావటం చేత దానికి పూనుకోలేదు. ఎవరైనా అందుకు పూనుకున్నా కూడా ఎన్నో సమస్యలు పుట్టుకొస్తాయి. కనుక అందుకు పూనుకోకుండుటమే సర్వదా మేలు.

నందవరంలోగాక ఇతర ప్రాంతాలలో వెలసిన చౌడేశ్వరి ఆలయాల విషయంలో సుబ్రహ్మణ్య సంస్కృతి వుందా ? అనే ప్రశ్న కూడా ఉదయిస్తుంది. దేశంలో వివిధ ప్రాంతాలలో వెలసిన చౌడేశ్వరీ ఆలయాలన్నింటా సుబ్రహ్మణ్య సంస్కృతి కనిపించటం లేదు.

పై కారణాల వల్ల చౌడేశ్వరీనామభాష్యం సుబ్రహ్మణ్య సంబంధిగా సిద్ధాంతీకరించటానికి వీలు లేదు. కనుక ఈ నిర్వచనం కేవలం పరికల్పనగా మిగిలి పోతుంది.

## 2. 2. చారిత్రకాలు

వీటికి సంబంధించిన భాష్యాలు, స్థల, వ్యక్తి నామ వాచకాలుగా కనిపిస్తున్నాయి.

### 2. 2. 1. స్థల నామవాచకాలు

కాశీ క్షేత్రంలోని "చౌడాఘాట్" లో వెలసిన మహాశక్తి నందవరానికి విచ్చేయటం వల్ల ఆ దేవతకు చౌడేశ్వరి అనే పేరు కలిగిందేమో అనే సందేహం కూడా కలుగుతోంది. నందవరం చౌడేశ్వరీ స్థల పురాణాలలో "చౌడా ఘాట్" ప్రస్తావన వుంది. ఆది పరాశక్తి చండ ముండ మహిషాసురాది రాక్షస సంహారం చేసిన తర్వాత కాశీ క్షేత్రంలో చౌడాఘాట్‌లో నెలకొంటుంది. ఈ విషయం నందవరం చౌడేశ్వరీ స్థల పురాణాలలో కూడ పేర్కొనబడింది. అలా పేర్కొన్న వాటికి కొన్ని ఉదాహరణలు -

"వ...... అమ్మహామాయ కాశీ పురంబున కవ్వీరుల తోడం [1]
గదలివచ్చి గంగా తీరంబున నొక రమ్య స్థలంబున నివసించె
నది చౌడా ఘట్టంబన ప్రసిద్ధంబై యుండు "

( - చౌడేశ్వరీ మహాత్మ్యము [2] 2-191 )

"కం. చౌడా ఘాటున కుంజని
బాడబులద్దేవి పాద పద్మమ్ములపై
వీడవి తమిప్రాలిసుతుల్
బాడిరి సద్భక్తి పారవశ్యము గొలుపన్"

( - చౌడేశ్వరీ మహాత్మ్యము [3] 4-150)

---

1. = ఏకాంగవీరులతో

2, 3 : గోపాలుని సుబ్బరామకవి, తాడిపత్రి దేశబంధు ముద్రణాలయము - 1931.

"వ.......... ఆ మహాశక్తి కాశికాపురంబును జేరి గంగా తీరంబున నొక రమ్య ప్రదేశంబున నిల్చి యచ్చోట నివసించు బ్రాహ్మణోత్తములగు నేనూరు గృహంబుల వారలచే నెల్ల వేళల ( బూజలం గొనుచు నుండె. అనంతర మాస్థలంబు "చౌడాఘట్టం" బని ప్రసిద్ధంబై వెలసె"

- ( చౌడేశ్వరీ పురాణము [1] )

"........... ఆ మహాశక్తి కాశికాపురము చేరి గంగాతీరమున నొక రమ్యప్రదేశమున నిల్చి యక్కడ నివసించు బ్రాహ్మణోత్తములగు నేనూరు గృహంబుల వారిచే నెల్లవేళల పూజలు గొనుచుండెను. ఆస్థలమే ఇపుడు చౌడాఘాట్ అని చౌడాంబా భవన మని ప్రసిద్ధి చెందినది"

( అఖిల భారత తొగట వీరుల సమ్మేళన స్మరణ సంచిక - 5 ) [2]

'కాశీలోని గంగాతీరాన 64 స్నానఘట్టాలున్నాయి. [3] వాటికి వుండిన పూర్వపు పేర్లు కొన్ని అలాగే వ్యవహారంలో ఉన్నాయి. అయితే మరి కొన్నింటి పేర్లు మాత్రం కాలగతిలో మార్పు చెందాయి. కొన్ని ఘట్టాలకు నూతనంగా నామకరణం చేశారు. [4] కనుక కాశీ క్షేత్రంలో గంగా తీరాన ప్రస్తుతం "చౌడాఘాట్" ఎక్కడుండేది నిర్ధారించటం సాధ్యం కాదు. అయితే స్థానికులను కొందరిని విచారించగా "చౌషష్ఠీఘాట్" అనే చోట 64 మంది యోగీశ్వరీమణులు వుండేవారనీ, ఆ "చౌషష్ఠీ ఘాట్" అనే పేరు కూడ వారి వారి విశ్వాసాలను బట్టి పిలువబడి వుంటుందని తెలిసింది. [5]

---

1. దీనికి 'ఆంధ్ర తొగటు వీరుల ఉచరిత్రము' అని కూడ పేరు (వచనం) తృతీయ ప్రకరణం - పుట 28, ధర్మవరం పామిశెట్టి వేంకటేశం వీరుడు. 1937.
2. తొగటు వీర క్షత్రియుల చరిత్ర - 3వ అధ్యాయం : బొమ్మిశెట్టి పుల్లయ్య. ముద్రణ 1986.
3. ______________ఈ క్రీగీతలు గీచిన వాటికి సంబంధించిన ఛాయాచిత్రాలు గమనించండి.
4. ఉదాహరణకు రాజేంద్రప్రసాద్ ఘాట్
5. గ్రంథకర్తకు కాశీక్షేత్రంలో స్థానికులు చెప్పిన వివరాలు.



శ్రీ చౌడేశ్వరీదేవి - నందవరం.


కాశీ క్షేత్రాన గంగానదిలో పడవపై ప్రయాణిస్తూ నది పొడవునా వుండే ఘాట్లను

పరిశీలిస్తున్న పరిశోధకుడు మరియు 'సాహిత్య పరిశోధక రత్న'

శ్రీమాన్ వైద్యం వెంకటేశ్వరాచార్యులు (కర్నూలు)



కాశీక్షేత్రంలో గంగాతీరానవుండే ఘాట్లను పరిశీలిస్తున్న పరిశోధకుడు.



మణికర్ణికా ఘాట్

కాశీక్షేత్ర పర్యటనలో పరిశోధకుడు.




వారణాసి - చౌషష్టీ ఘాట్ తీరాన

చౌసట్టీదేవి మందిరం ముందు భాగాన పరిశోధకుడు.

చౌడేశ్వరీ స్థల పురాణాలలో చెప్పిన పై ఉదాహరణల వల్ల, కాశీక్షేత్ర స్థానికుల కథనం వల్ల, "చౌడా ఘాట్" పేరు వల్ల "చౌడేశ్వరి" అనే పేరు కలిగిందని సిద్ధాంతీకరించేందుకు కుదరదు. స్థల పురాణాల కథనం ప్రకారం చౌడేశ్వరి నెలకొన్న ఘాట్‌కు చౌడా ఘాట్ అనే పేరు వచ్చినట్లు అర్థమౌతోంది. అంతేకానీ చౌడాఘాట్‌లో నెలకోవటం వల్ల ఈశ్వరికి చౌడేశ్వరి అనే పేరు కలిగిందనే భావం పై ఉదాహరణలలో స్ఫురించదు. కనుక "చౌడాఘాట్" అనే స్థలవాచి సంబంధంగా దేవీ నామం ఏర్పడిందని చెప్పేందుకు వీలు లేదు.

హిందీ భాషలో "చౌడ" అంటే విశాలమైన, వెడల్పయిన అనే అర్థం ఉంది. మచ్చుకు రెండు నిఘంటువుల నుండి ఈ కింది ఉదాహరణలు ఇవ్వడమైంది -

"चौडा = लंबायी से बिपरीत दिसा में " [1]

" चौडा = (adj) = wide, broad" [2]

కాశీ క్షేత్రంలోని చౌషష్ఠి ఘాట్ విశాలంగా, వెడల్పుగా ఉండటం వల్ల దానిని పూర్వం చౌడా ఘాట్ అని ఔత్తరాహుల వ్యవహరించి వుంటారేమో! కాశీ క్షేత్రంలో స్థానిక చరిత్రను, వ్యక్తులను సంప్రదించినా ఈ విషయాన్ని ప్రామాణికంగా చెప్పే వ్యక్తులు మృగ్యమయ్యారు[3].

రాయలసీమ కర్నాటక ప్రాంతాలలో కొన్ని ఊర్ల పేర్లలో "చౌడ" శబ్దం కనిపిస్తోంది. ఉదాహరణకు రాయలసీమలో 'చౌడూరు'. అనే గ్రామం ఉంది[4]. కర్నాటకలో గుల్బర్గాకు దాదాపు ఇరవై కిలోమీటర్ల దూరంలో "చౌడాపూర్" వుంది. అలాగే చౌడర హెబ్బళ్ళి అనే గ్రామం కర్నాటకలో వున్నట్లు తెలుస్తోంది [5].

---

1. నలందా హిందీ శబ్దకోశ్ (హింది - హింది) పుట 236
New imperial book depot. Delhi - 1948
2. 'Bhargava's consize dictionary of Hindi language Hindi to English compiled and Edited by Prof. RC. Pathak 5th Edition (పుట 300) - 1965
3. పరిశోధనలో భాగంగా చేసిన కాశీ పర్యటనలో తెలిపిన వివరాలివి.
4. కడప జిల్లా శాసనాలు వగయిరా Tamil Nadu Govt. Oriental Series No. : CLIX. Published by Govt. of Tamil Nadu - 1972
5. ఈ గ్రామాన్ని గురించి బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో కన్నడ ప్రొఫెసర్ డా॥ వి. శివానందగారు తెలిపారు.

ఈ గ్రామ నామాలలో "చౌడ" శబ్దం వుండటం వల్ల ఆ గ్రామాలలో నెలకొన్న దేవత పేరు చౌడేశ్వరి అని పిలువబడినట్లు ఆధారాలు లేవు. కాగా ఆ గ్రామాల పేర్లు చౌడేశ్వరి పేరిట వెలసినట్లు శాసనాధారాల వల్ల[1], స్థల చారిత్రజ్ఞుల వల్ల తెలుస్తోంది[2]. కనుక పైన పేర్కొన్న స్థల (ఊర్ల) వాచక సంబంధంగా చౌడేశ్వరీ పేరు ఏర్పడలేదని స్పష్టమౌతోంది.

రాయలసీమ, కర్ణాటక ప్రాంతాలలోనేగాక నైజాం ప్రాంతంలోనూ "చౌడ" శబ్దం వుండే స్థల నామాలు వున్నాయి. పూర్వపు నైజాం రాష్ట్రంలో వుండిన కొండపర్తి గ్రామానికి చెందిన ఒక శాసనంలో చౌండ సముద్రము, చౌండపురము, చౌండేశ్వరాలయము అనే పేర్లు కనిపిస్తున్నాయి[3]. ఈ స్థల వాచకాల వల్ల చౌండేశ్వరి ----> చౌడేశ్వరి అనే పేరు వచ్చిందనేందుకు వీలు లేదు. వీటిని కాకతీయ గణపతి దేవుని (క్రీ॥శ॥ 1199-1261) కాలాన సైన్యాధ్యక్షుడుగా వుండిన మల్యాలవంశీయుడైన చౌండ సేనాని నిర్మించాడు. అందువల్ల పైన పేర్కొన్న స్థలాలు అతని పేరిట వ్యవహరించబడ్డాయి[4].

పై పరిశీలన వల్ల చౌడేశ్వరి పేరు స్థల వాచక సంబంధంగా ఏర్పడలేదని స్ప

## 2.2.2. వ్యక్తి నామవాచకాలు

తెలుగు సాహిత్యంలో వ్యక్తినామ వాచిగా గ్రంథస్థంగా ప్రయోగించబడ్డ మొట్టమొదటి రచనలు పాల్కురికి సోమనాథుడు రచించిన "బసవ పురాణము", "పండితారాధ్య చరిత్రము". ఈ రచనలలో ముసిడి/ముస్డి చౌడయ్య, సురియ/ సురగి చౌడయ్య అనే ఇద్దరు వ్యక్తుల పేర్లు కనిపిస్తున్నాయి.

---

1. కడపజిల్లా శాసనాలు వగయిరా
2. కర్నాటక ప్రాంతీయులు తెలియజేసిన విషయాలను బట్టి.
3. కాకతీయ సంచిక (పుటలు ౫౧, ౧౭౩, ౧౩౪, ౧౩౮) ఆంధ్రేతిహాస పరిశోధకమండలి, రాజమహేంద్రవరము - 1935.
4. కాకతీయ సంచిక (పుట ౫౧)
   ఆంధ్రేతిహాస పరిశోధక మండలి, రాజమహేంద్రవరకు - 1935.

వీరు శైవ సంప్రదాయంలో సంస్కరణోద్యమ నాయకుడైన బసవునికి సమకాలికులు. 'బసవన్న క్రీ.శ. 1125వ సంవత్సరంలో జన్మించారు'[1]. కనుక ముసిడి చౌడయ్యా, సురిగి/సురియ చౌడయ్య అనే శివ శరణులు/శివ భక్తులు కూడా 12వ శతాబ్దానికి చెందినవారే అవుతారు. వీరి పేర్లను ప్రయోగించబడ్డ పాల్కురికి సోమనాథుని బసవ పురాణము, పండితారాధ్య చరిత్రము నుండి ఉదాహరణకు కొన్ని ద్విపద పంక్తులు ఈ కింద ఇవ్వడమైంది.

బసవ పురాణము[2]లోని ప్రయోగాలకు ఉదాహరణలు -

| | |
|---|---|
| 'ముసిడి చౌడయ్య నా ముక్కంటి గణము' | - పుట 185 |
| 'సవిశేష భక్తియై చౌడయ్య యుండ' | - పుట 185 |
| 'బసవన్న చౌడయ్య భావంబు గాంచి' | - పుట 186 |
| 'అచలాత్మ ముసిడి చౌడయ్య నే ప్రొద్దు' | - పుట 186 |
| 'ముసిడి చౌడయ మహోల్లసన ప్రయుక్తి' | - పుట 187 |
| 'ధరడిగ్గి ముసడి చౌడరసు నందంద' | - పుట 187 |
| 'సత్య స్వరూపుండు చౌడరాయండు' | - పుట 187 |
| 'అగ్ర గణ్యుండు చౌడయ్య యాలించి' | - పుట 188 |
| 'చవుడయ్య జూచుచు సంతసిల్లుచును దవులంబు సేయుచు' | - పుట 190 |
| 'సంతోషమున ముస్లి చౌడ రాయండు' | - పుట 190 |
| 'అయ్యేఱు ముసిడి చౌడయ్యకు వెఱచి' | - పుట 191 |
| 'ముసిడి చౌడయ గారు ముందర నడువ' | - పుట 191 |
| 'అరిగె ( జౌడయ్య దానద్దరి నిలిచి' | - పుట 192 |
| 'అనుచు నమ్ముసిడి చౌడయ్య సద్భక్త' | - పుట 192 |

1. విజ్ఞాన సర్వస్వము (7వ సంపుటము - దర్శనములు : మతములు) పుట 550 తెలుగు భాషా సమితి - 1962.
2. ద్విపద 'బసవ పురాణము' (సంక్షిప్తము) పంచమాశ్వాసము; ముసిడి చౌడయ్య కథ. పుటలు 185-197. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి - 1969.

'భావించి చౌడయ్య పాదముల్నొసలు' - పుట 192

'కనుగొని చౌడయ్య గారికి మ్రొక్కి' - పుట 192

'ముసిడి చౌడాచార్య యసమాన శౌర్య' - పుట 193

'జానొందగ ముసిడి చౌడయ్య ప్రాణ' - పుట 193

'సహజైకలింగి యా చౌడయ్య నడవ' - పుట 193

'చవుడయ్య గారల చందంబు సూత, మవుగాక' - పుట 194

'జగదభినుతుడగు చౌడయ్య గారి' - పుట 194

'పొడగని చౌడయ్య కడుదూరముండ' - పుట 195

'ముసిడి చౌడయ కంటె ముందర నిలిచి' - పుట 195

'చః ఠయ్య గారి శ్రీ చరణాబ్జములకు
దవిలి సాష్టాంగుడై తాఁమ్రొక్కి నిలిచి' - పుట 195

'అసమాన ముసిడి చౌడాచార్య వర్య' - పుట 196

'సజ్జన శ్రేష్ఠుండు సౌడరాయండు' - పుట 196

'అసదృశలీల నమ్ముసిడి చౌడయ్య' - పుట 196

'ముసిడి చౌడయ గారి యసదృశ చరిత' - పుట 196

పైన ఉదహరించిన ద్విపద పంక్తులలో చౌడయ్య, సౌడయ్య, చౌడరసు, సౌండరాయుడు, చవుడయ్య, చౌండరాయండు, చౌడాచార్య, చౌడయ అనే ప్రయోగాలు కనిపిస్తున్నాయి. పై ప్రయోగాలలోని "చౌడ" శబ్ద రూపాంతరాల క్రమం ఇలా వుంటుంది-

III) చవుడ ----> చౌడ

II) సౌండ ----> సౌడ

I) చౌండ ----> చౌడ

"పండితారాధ్య చరిత్రము[1]"లోని ప్రయోగాలకు ఉదాహరణలు

'మృడుడు సౌడన చేత గుడిచిన భంగి' - పుట ౧౬౨

'ముసిడి చౌఁడయ గారి ముద్దు మన్మండా' - పుట ౪౫౮

1. చిలుకూరి నారాయణరావు గారి ఉపోద్ఘాత సహితం - 1939లో ప్రచురితం

'సురగి చౌఁడయ గారి జొక్కు వెట్టితివా' - పుట ౯౧౫

'ధైర్యాధికుడు జగద్వర్యుఁడవార్య
చర్యుఁడార్యుఁడు సుర్గి చౌండయ్య గారు'

'దండిత పాషండ పండితవాది
ఖండితా ఘుండు ముసుండి చౌండయ్య' - పుట ౯౩౦

'ముసిఁడి చౌండయ్యకు ముసిఁడి ఫలంబు
లసలార నమృత ఫలావళుల్ గావె' - పుట ౪౦౮

'ఆసక్తి సురగి చౌడయ్య చే కళ్ళు
సే సాచి యారగించిన చందమునను' - పుట ౧౩౯

'ముసిడి చౌఁడయ్య కు మ్రొక్కిన కన్య' - పుట ౪౪౦

'చటి ముటి ముసిఁడి చౌఁడయ్య గజ్జెను' - పుట ౧౦

'మోళిగ మారయ్య ముసుఁడి చౌడయ్య' - పుట ౮౦

'శూలద బ్రహ్మయ్య సురియ చౌఁడయ్య' - పుట ౮౦

పైన ఉదాహరించిన ప్రయోగాలలో "చౌడ" శబ్దం చౌండ, చౌడ, చౌడ, సౌడ రూపాలలో కనిపిస్తోంది. పై ప్రయోగాలలోని "చౌడ" శబ్ద రూపాంతర పరిణామం ఇలా వుంటుంది.

చౌండ
- చౌఁడ ----> చౌడ
- సౌఁడ ----> సౌడ

శాసన వాఙ్మయంలో కాకతీయ గణపతి దేవుని సేనాధిపతి అయిన మల్యాల వంశీయుడగు చౌండ సేనాపతి పేరు 12వ శతాబ్దానికి చెందిన కొండపర్తి శాసనంలో కనిపిస్తోంది.

1. కాకతీయ సంచిక - పుట ౫౧
ఆంధ్రేతిహాస పరిశోధక మండలి - రాజమండ్రి - 1935.

ప్రాచీన పాలనా భూ విభాగాలలో 'సిందవాడి[1]'కి, మల్లరస అనే అధికారి క్రీ.శ. 1106 నుంచీ క్రీ.శ. 1108 వరకు వుండేవాడు. నేటి కర్నూలు జిల్లాలోని 'హాల్వి' గ్రామంలో లభించిన క్రీ.శ. 1108 నాటి శాసనాన్ని బట్టి మల్లరస దగ్గర చవుండయ్య అనే సహాయాధికారి వున్నట్లు తెలుస్తోంది. హాల్వి శాసనంలో పేర్కొబడ్డ చవుండయ్య పన్నెండో శతాబ్దం ప్రారంభంలో వున్నాడు[2].

బసవ పురాణం, పండితారాధ్య చరిత్ర మొదలైన కావ్య వాఙ్మయంలోనూ; కొండపర్తి, హాల్వి మొదలైన శాసన వాఙ్మయంలోనూ కనిపించే "చౌడ" సంబంధమైన వ్యక్తుల పేర్ల వల్ల చౌడేశ్వరి అనే పేరు కలిగిందా? అనే ప్రశ్నకు సమాధానం ఇలా వుంటుంది.

పై కావ్యాలలోనూ, శాసనాలలోనూ పేర్కొబడ్డ వ్యక్తులు క్రీ.శ. పన్నెండో శతాబ్దానికి చెందినవారు. కన్నడదేశంలో క్రీ.శ. 10వ శతాబ్దం నాటికే చావుండరాయ/చాముండరాయ అనే పేరుతో ఒక సుప్రసిద్ధ వ్యక్తి వున్నాడు. అతడు గంగరాజుల దగ్గర మంత్రిగా పని చేశాడు. చావుండరాయలు జైన మతానికి చెందినవాడు - ఈ వివరాలను కర్నాటక చరిత్ర తెలియజేస్తోందని పరిశోధకులు చెబుతున్నారు[3] కనుక 10వ శతాబ్దం నాటికే "చౌడ" శబ్ద రూపాంతరమైన చావుండ శబ్దంతో వ్యక్తినామం వుండటం వల్ల 12వ శతాబ్దంలోని పైన పేర్కొన్న వ్యక్తుల పేర్ల వల్ల "చౌడ" (చౌడేశ్వరి) అనే పేరు ఏర్పడిందని చెప్పటం పొసగదు[4].

---

1. నేటి కర్నూలు జిల్లాలోని ఆలూరు ఆదోని యమ్మిగనూరు తాలూకాలకు చెందిన భూభాగాన్ని పూర్వం సిందవాడి అని పిలిచేవారు. సిందవాడి భూభాగానికి ఆనాడు "తుంబళం" ((గ్రామం) రాజధానిగా వుండేది. సిందకుల రాజులు పాలించిన ప్రాంతం కనుక ఆ భూభాగానికి సిందవాడి అనే పేరు వచ్చింది. వివరాలకు "కర్నూలు జిల్లా ప్రాచీన పాలనా విభాగాలు"; రచన : వైద్యం వేంకటేశ్వరాచార్యులు. ఉజ్వల పత్రిక 29-1-1986.

2. Annual report No. : 505 of 1915; South Indian Inscriptions Vol IX - Part I Page - 172

3. Dr. V. Sivananda, Professor and Head of Kannada Chair and Department of Indian Languages, Banaras Hindu University, Varanasi.

4. కన్నడంలో దశకుమార చరిత్రను రచించిన కవి పేరు చౌండరస. ఇలాంటి పేర్లు 12వ శతాబ్దం తరువాతి కాలంలో కనిపిస్తున్నాయి. ప్రస్తుతం వాటితో అనవసరమని పేర్కోలేదు.

"చావుండ" రూపాంతరంగా కనిపించే "చవుడ" శబ్దంతో చవుడేశ్వరి ----> చౌడేశ్వరి, చవుడాంబ ----> చౌడాంబ మొదలయిన పదాల ప్రయోగాలు జానపద, శాసన, కావ్య వాఙ్మయాలలో కనిపిస్తున్నాయి. "చాముండ" రూపాంతరమే "చావుండ" అని కన్నడ నిఘంటువులు పేర్కొంటున్నాయి[1]. అయితే చావుండ రాయలు అనే సుప్రసిద్ధ వ్యక్తి పేరిటనే చవుడేశ్వరి/ చౌడేశ్వరి పేరు కలిగిందని చెప్పటానికి ఆధారాలు మృగ్యం.

దక్షిణా పథాన్ని చోడ రాజులు పాలించారు. చోడ రాజులకు సంబంధించినదాన్ని "చౌడ" అనవచ్చు. చోడ సంబంధిని "చౌడ" అనటం వ్యాకరణ సమ్మతం కూడ, శాబ్దికంగా ఆ రూపం వ్యాకరణానికి లొంగుతుంది. అయితే ప్రస్తుతం మనకు కావలసింది చౌడ శబ్ద వ్యుత్పత్తి, నిర్వచనం, చోడరాజులు ప్రతిష్ఠించిన లేదా ఆరాధించిన లేదా వారి వంశం పేరిట పిలువబడ్డ ఈశ్వరి (దేవత) చౌడేశ్వరిగా పిలువబడినట్లు చోడుల చరిత్రలో ఇంతవరకూ ఎక్కడా కన్పించలేదు. అలా కన్పించినట్లు చారిత్రకులు ఎవ్వరూ ఎక్కడా పేర్కొలేదు కూడా. కనుక చౌడేశ్వరీ నామం చోడరాజ సంబంధితంగా ఏర్పడిందని చెప్పేందుకు ఆధారాలు మృగ్యం.

"శ్రీ చక్ర సంబంధంగా శ్రీ విద్యాగురు మండలార్చనలో గురు పరంపర కనిపిస్తుంది. ఆ గురు పరంపరలో బ్రహ్మ మానస పుత్రులైన సనక, సనంద, సనాతన, సనత్కుమార, సనత్సుజాత, రైవత, దత్తాత్రేయ, వ్యాస, శుక మొదలైన పౌరాణిక పురుషుల తర్వాత నృసింహానంద నాథుల వారు కనిపిస్తారు. ఆ తర్వాతి గురుపరంపరలో చౌండికేశానందనాథుల వారున్నారు. చండికను ఉపాసించే వారిని "చౌండికులు అంటారు[2]". "చౌండికులు" ఉపాసించే ఈశ్వరి చౌండికేశ్వరి అనబడుతుంది.

---

1. ఈ విషయాలు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో కన్నడ రీడర్ డా॥ శేషశాస్త్రి గారు తెలిపారు.
2. ఈ అంశాన్ని శ్రీ చండీనవశతీ మంత్రమాలా ప్రచారకులూ, శ్రీశ్రీ జగన్మోహనానంద నాథులవారి శిష్యులు జ్ఞాన, వయోవృద్ధులు అయిన శ్రీ గోపానందులవారు తెలిపారు. వారి చిరునామా : 18-1-33, కపిల తీర్థం రోడ్, తిరుపతి - 517 001. వీరితో జరిపిన ముఖాముఖి సంప్రదింపులు ఈ గ్రంథం అనుబంధంలో పొందుపరచడమైంది.

## 2.3 చౌడేశ్వరీ నామ భాష్య సారాంశం

ఇంతవరకు చౌడేశ్వరీ నామ భాష్యాలు తొమ్మిది విధాలుగా పేర్కొనబడ్డాయి . వాటి సారాంశం.

1. ప్రసిద్ధ పురాణ సంబంధి : చాముండ ---> చముండ ---> చముడ ---> చౌడ
2. ఉప పురాణ ఏకాంగ సంబంధి : చమట ---> చమడ ---> చౌడ
3. ఉప పురాణ ఏకాంగ సంబంధి (దేవీ శ్రేష్ఠత్వ వాచిగా) : చూడ ---> చౌడ
4. ఉప పురాణ దేవాంగ సంబంధి (దేవీ శిరోభూషా సంబంధంగా) : చూడ ---> చౌడ
5. సంకీర్ణాలు జ్యోతి (చూట్టు) సంబంధంగా : చూట్టు ---> చూటు ---> చూడు --> చూడ --> చౌడ
6. సంకీర్ణాలు (శివుని చూడమున వెలసిన గంగా సంబంధంగా : చూట్టు --> చూటు --> చూడు --> చూడ --> చౌడ
7. సంకీర్ణాలు (భూగర్భంలో వెలసిన సుబ్రహ్మణ్యని చూడముపై భూమి ఉపరితలాన వెలసిన అంబగా : చూడ --> చౌడ
8. చారిత్రకాలు : స్థలవాచక సంబంధిగా
   - I. చౌడాఘాట్
   - II. చౌడాపూర్
   - III. చౌడూరు
   - IV. చౌడేపల్లి
   - V. చౌడరహెబ్బెల్లి
   - VI. చౌండ సముద్రం
   - VII. చౌండపురం
   - VIII. చౌండేశ్వరాలయం

   } చౌడ
9. చారిత్రకాలు : వ్యక్తినామ వాచక సంబంధిగా
   - I. ముసిడి చౌడయ్య
   - II. సురగి చౌడయ్య
   - III. చౌండ సేనాపతి

   } చౌడ

| | | | |
|---|---|---|---|
| IV. | చవుండయ్య | | |
| V. | చావుండరాయ | | |
| VI. | చోడరాజ సంబంధి | } | చౌడ |
| VII. | చౌండికేశ్వర సంబంధి | | |
| | (చౌండిక --> చౌండ) | | |

ఈ పరిశోధన ఫలితంగా 'వృత్తి సంబంధిత' నూతన నామ భాష్యం కింద సిద్ధాంతీకరించబడుతోంది.

## 10. వృత్తి వాచి నామ భాష్యం

చౌడమ్మ తొగటులకు దేవాంగులకు కుల దేవత. ఆ తర్వాత శాక్తేయులైన నందవరీకులకు కూడ కులదేవతగా విరాజిల్లింది. చౌడ శబ్దానికి యదార్థమైన హేతుబద్ధమైన వ్యుత్పత్త్యర్థం వేరుగా కనిపిస్తోంది. ఆ వ్యుత్పత్తి ద్రవిడ భాషా సంబంధితమైంది. తొగటులకు దేవాంగులకు ప్రధాన వృత్తి నేత. నేత వల్లనే వస్త్రాలు తయారవుతాయి. చౌడ శబ్దం వస్త్రాలకు సంబంధించిన ద్రవిడ భాషా పదం నుంచి వచ్చింది. తొగటుల, దేవాంగుల సాంఘిక జీవన విధానంతో ముడిపడిన చౌడ శబ్దానికి మనవారు కాలగతిలో అనేక భాష్యాలు, కట్టు కథలు అల్లినారు. పైన పేర్కొన్న మొదటి, చివరి భాష్యాలతో చౌడ శబ్దాన్ని పౌరాణీకరించారు. ఆ మూల పదాన్ని చాముండ శబ్దంతో ముడివేసి సంస్కృతీకరించి పౌరాణీకరించారు.

ద్రవిడ పదాలను సంస్కృతీకరించటం మనవారికి క్రొత్తేమీ కాదు[1]. "వడ్డమాను' ' అనే ఊరు పేరును "వర్ధమానపురం" అనీ, "గాలి ఓబులయ్య" అనే పేరును "ఝుంఝూమారుతం అహోబలు"డనీ సంస్కృతీకరించటం మనవారి పాండిత్య ప్రకర్షకు దర్పణం పడుతుంది. ఇలా సంస్కృతీకరించటం వల్ల అసలైన వ్యుత్పత్తి ఏమిటో తెలుసుకోవటానికి వీలుగాదు. దానివల్ల ఎన్నో చారిత్రక సత్యాలు మరుగున పడిపోతాయి. చారిత్రకమైన సత్యాలను పౌరాణీకరించటం కూడా మన వారికి బాగా తెలుసు.

---

1. "మరుగునపడ్డ వారసత్వం". ఎస్. కాశీపాండ్యన్ I.A.S. తెలుగు అకాడమి

కపిల వస్తు నగరానికి చెందిన గౌతముడు సిద్ధిపొందిన తర్వాత అతడి ప్రాశస్త్యాన్ని గుర్తించి ఆతని కథ పౌరాణిక సంబంధం చేయబడింది. ఉదాహరణకు భగవద్గీత పదవ ప్రకరణంలో 26వ శ్లోకంలో భగవానుడు "సిద్ధులందు నేనే కపిల మౌనిని" అన్నట్లు రాశారు. ఈ సిద్ధుడు లేదా ఆ తరువాతి కాలంలో అదే పేరు కలిగిన మరో సిద్ధుడు సాంఖ్య సిద్ధాంతాన్ని క్రోడీకరించాడు. ఈ చారిత్రక సత్యాన్ని మనవారు పౌరాణీకరించారు[1].

జైనతీర్థంకరులలో మొదటివాడైన ఋషభనాథుణ్ణి మనవారు భాగవతంలో విష్ణువు ఏకవింశత్యవ తారాలలో వృషభావతారంగా చిత్రీకరించారు. "జాతీయ సాహిత్యం-నెమ్మది నెమ్మదిగా మార్పులకు లోనైంది. ఎలాగంటే దాని కథలు గాథలు పరివర్తితమయ్యాయి. దాని నాయకులు ఔత్తరాహిక నాయక మూర్తులతో కలగాపులగం కావటం కానీ కలిసిపోవటంకానీ జరిగింది. దాని దేవతలు నామాంతరాలతో ఆర్యదేవతాగణంలో ఇంకిపోయారు. ఈ క్రమ పరివర్తనం క్రీ.పూ. ఐదవ శతాబ్దానికి ముందే 'గతకర్మ' (Faint accompli) అయింది"[2].

చారిత్రక సత్యాలను పౌరాణీకరించటం, సంస్కృతీకరించటం, ఆర్యీకరించటం జరిగిందనే విషయం మన సాహిత్యాన్నీ సంస్కృతినీ నిశితంగా పరిశీలిస్తే తెలుస్తుంది. పౌరాణీకరణ, సంస్కృతీకణ, ఆర్యీకరణ అనేవి వివిధ వర్గాల వారు వారి వారి అభిప్రాయాలకు అనుకూలంగా చేశారు. అందువల్ల అలా పరివర్తనం చెందిన అంశాలు పరస్పర వైరుధ్యాలుగా బహువిధ భాష్యాలుగా కనిపిస్తాయి. ద్రావిడులలో తేజోవంతులైన వారిని ఆర్యులుగా చిత్రీకరించటం కూడా జరిగింది. అలాగే ప్రకృతిలోని చెట్టు పుట్టా మొదలైన వాటిని ఆరాధించే విధానాలలో క్రమేపీ మార్పు జరిగింది. ఎంత మార్పు జరిగినా కూడా కొన్ని విషయాలు మాత్రం నిశితంగా పరిశీలిస్తే మూలమైన పూర్వ సంస్కృతి స్వరూపం కొంతలో కొంతైనా తెలుస్తుంది.

చౌడమ్మ కథలోనూ నామభాష్యంలోనూ చాలా పూర్వకాలం నుంచీ పరివర్తన జరుగుతూ వచ్చింది.

---

2. ఎస్. కాశీపాండ్యన్ గారు "మరుగున పడ్డ వారసత్వం" అనే రచనలో "Tamil India" అనే గ్రంథం నుండి ఈ వాక్యాలు ఉదాహరించారు.

ఆ పరివర్తన పౌరాణీకరించటం, సంస్కృతీకరించటం, ఆర్యీకరించటం ద్వారా జరిగింది. వీటినీ, చౌడమ్మను కులదేవతగా ఆరాధించే కులాల పూర్వ చరిత్రల్నీ, సంస్కృతుల్నీ పరిశీలిస్తే చౌడ శబ్దానికి సత్యమైన నిర్వచనం తెలుస్తుంది. కనుక చౌడనామ భాష్యానికి అవసరమైనంతవరకు చౌడమ్మను కులదేవతగా ఆరాధించే కులాలను గురించి చర్చించవలసి వుంటుంది.

## తొగటవారు

వీరి ప్రధాన వృత్తి నేతపని. వస్త్ర నిర్మాణమే వీరికి పూర్వం జీవనోపాధి వృత్తిగా ఉండేది. నేడు కూడా వీరిలో చాలామంది నేతపని ప్రధాన వృత్తిగా కలిగి వున్నారు. వీరి 360 ఇంటి పేర్లలో దాదాపు 300 పైగా రాయలసీమ, కర్ణాటక గ్రామ నామాలకు సంబంధించినవే కావటం గమనించదగిన విషయం. అయితే వీరు కూడా కాశీ నుంచి వచ్చినట్లు తొగట వీరుల చరిత్ర తెలియజేస్తోంది. దానినిబట్టి వీరు పూర్వం దక్షిణాది నుంచి ఉత్తరాదిలో కాశీ ప్రదేశానికి వెళ్ళి ఆ తర్వాత మళ్ళీ దక్షిణాదికి వచ్చి వుంటారనీ వీరి ఇంటి పేర్లు గోత్రనామాలు సంస్కృతి మొదలైన వాటిని నిశితంగా పరిశీలించటం వల్ల తెలుస్తుంది. బనారస్ (కాశి) పట్టు చీరలకు ప్రసిద్ధి. తొగట వారిలో కొందరు పట్టు చీరలు నేయటంలో ప్రావీణ్యం కలిగివున్నారు. అయితే నేడు బెనారస్‌లో పట్టు చీరలను నేసే వాళ్ళు అధిక శాతం మహమ్మదీయులుగా మార్చబడ్డారని బనారస్ క్షేత్ర పర్యటనలో స్థానికులు తెలియజేశారు.

పత్తి చెట్టును సృష్టించి దానివల్ల వస్త్ర నిర్మాణాన్ని చేసుకుని జీవించండని చౌడమ్మ తొగటులకు తెలిపినట్లు వారి కుల చరిత్ర తెలియజేస్తోంది[1].

"తొగట" అంటే ఎఱ్ఱనూలు, ఒక జాతి నేతకాడు, తంతు వాయభేదము అని నిఘంటువులు అర్థం ఇస్తున్నాయి[2].

తొగటవారు జవిళి పరిశ్రమలో నిష్ణాతులు, వీరు దక్షిణాది వారు, చౌడమ్మను కులదేవతగా ఆరాధించేవారు. ఈ అంశాలు "చౌడ" శబ్ద భాష్యానికి భూమికగా ఉపకరిస్తాయి.

---

1. ఆంధ్ర తొగట వీరుల చరిత్ర : ధర్మవరం సామిశెట్టి వేంకటేశం వీరుడు
2. సూర్య రాయాంధ్ర నిఘంటువు. 4వ సంపుటం - 70వ పుట.
   ఆం.ప్ర. సాహిత్య అకాడమి ప్రచురణ 1979.

దేవాంగులు : వీరు దక్షిణాపథంలో మాత్రమే వున్నారు. వీరి ప్రధాన వృత్తి నేత. దేవాంగులకు మూల పురుషుడుగా చెప్పబడుతున్న దేవల మహర్షి వస్త్ర నిర్మాణంకోసం తంతువుల సేకరించే ప్రయత్నంలో ఆయనకు కలిగిన ఆటంకాన్ని చౌడమ్మ తొలగిస్తుందని దేవాంగ పురాణం తెలియజేస్తోంది. దేవాంగ పదానికి శ్రేష్ఠమైన బట్ట, నేత కళను ప్రచారానికి తెచ్చినవాడు అనే అర్థాలు కూడ ఉన్నాయి[2]. దేవాంగి అంటే జేంద్రవాడు. బట్టలు నేసి జీవించు వొక జాతివాడు అనే అర్థం కూడ నిఘంటువులలో వుంది[3].

దేవాంగులు జవళి పరిశ్రమలో నిష్ణాతులు. వీరు దక్షిణ భారతదేశీయులు. చౌడమ్మను కులదేవతగా ఆరాధించేవారు. ఈ అంశాలు చౌడ శబ్ద భాష్యానికి ఉపకరిస్తాయి. వీరు ఆంధ్రప్రదేశ్, కర్నాటక ప్రాంతంలో అధిక సంఖ్యలో వున్నారు.

తర్వాత పుటల్లో చెప్పబోయే నూతన భాష్యానికి భూమికగా తొగటుల, దేవాంగుల వివరాలు యివ్వబడ్డాయి.

తొగటులు, దేవాంగులు ద్రవిడ భాషలు ప్రాచుర్యంలో వుండే దక్షిణాపథం వారు, వారి ప్రధాన వృత్తి జవళి పరిశ్రమ. తమకు జీవనోపాధిని కల్పించిన వృత్తిని గౌరవించి పూజ్యభావం కలిగి వుండటం సర్వత్రా మనకు కనిపిస్తోంది[4]. ఈ కులాలకు జీవనోపాధిని కల్పించిన "జవళి" పదానికి ద్రవిడ భాషలలో ఈ అర్థాలున్నాయి.

---

1. పింజల సోమశేఖరరావు. ప్రధమ ముద్రణ 1983.

   దేవాంగ పురాణానికి మూలం సంస్కృత బ్రహ్మాండ పురాణాంతర్గత భాగమని చెప్తారు.

   వివరాలకు పింజలగారి దేవాంగ పురాణము అవతారికలోని (పుటలు 10-12) "పూర్వ ప్రచురిత దేవాంగ పురాణ విషయము."

2. కన్నడ - కన్నడ నిఘంటువులలో ఈ అర్థాలున్నట్లు S.K. యూనివర్సిటీలో కన్నడ రీడర్ డా॥ శేషశాస్త్రి గారు తెలిపారు.

3. సూర్య రాయాంధ్ర నిఘంటువు 4వ సంపుటం. పుట 338 : ఆం.ప్ర. సాహిత్య అకాడమి - 1979.

4. హాలికులు వ్యవసాయ పరికరాలను, వడ్రంగులు వారి కొరముట్లను శ్రామిక వర్గం యంత్రాలను ఇలా ఆయా వృత్తులవారు వాటికి సంబంధించిన వాటిని ఆరాధించటం నేడు కూడా చూస్తున్నాం.

| | | | |
|---|---|---|---|
| (Tamil) | CAVALI | = | Cloth |
| (Malayalam) | CAVALI | = | any cloth |
| (Kannada) | JAVALI | = | Cloth of any kind |
| (Tulu) | JAVALI | = | Cloth |
| (Telugu) | JAVALI | = | Cloth"[1] |

"చవలి" శబ్దంలోని "లి" కు - "డ"కు అభేదం కాబట్టి "డి"గా మారేందుకు అవకాశం వుంది. కనుక చవలి --> చవడిగా మారింది. తాము నమ్ముకుని దానివల్ల జీవనోపాధిని పొందుతున్న "చవడి"ని ఈశ్వరిగా తొగటులు దేవాంగులు ఒక రూపం కల్పించి ఆరాధించారు, అలావారు ఆరాధించిన వృత్తిపరమైన దేవతే చవడేశ్వరి --> "చౌడేశ్వరి"గా స్థిరపడిపోయింది.

వస్త్ర నిర్మాణానికి కావలసిన ముడి పదార్థం వృక్షాల నుంచి లభిస్తుంది. ప్రకృతి ఆరాధన, వృక్షారాధన, (Tree Worship) మనకు అత్యంత ప్రాచీన కాలం నుంచి కూడా వున్నట్లు చరిత్ర చెబుతూండటం ఈ సందర్భాన గుర్తుకు తెచ్చుకోవటం అవసరం.

ఋగ్వేదంలో శక్తికి సంబంధించిన ఆరాధన కనిపిస్తోంది. నందవరీకులు ఋక్ శాఖీయులు. వీరు కూడా ద్రవిడ దేశీయులే. మద్రాసు ప్రాచ్య లిఖిత గ్రంథాలయంలోని (D.No. : 103) మోడీ లిపిలో వుండే నందవరీకుల వృత్తాంతంలో నందవరీకులు ద్రావిడ బ్రాహ్మణులని పేర్కొనబడింది. నందవరీకీ, 18వ శతాబ్దానికి చెందిన రంగయామాత్యుని రామకృష్ణ కవి తాను రచించిన "చాముండికా విలాసము"లో నందవరీకులను ద్రావిడ బ్రాహ్మణులని పేర్కొనాడు. అయితే ఈ బ్రాహ్మలు పూర్వం కాశీ ప్రదేశానికి వెళ్ళి అక్కడ స్థిర నివాసం ఏర్పరచుకున్నారు.

---

1. A Dravidian Etymological Dictionary (P. 210)
by : T. Burrow And M.B. Emeneau
Oxford University Press - 1984 Second Edition.

ఆ తర్వాత మళ్ళీ దక్షిణా పథానికి వచ్చి నందవరం అగ్రహారంగా పొంది నందవరీకులని పిలువబడ్డారు[1]. నందవరీకులు కూడా వృక్షారాధకులే వీరి పదమూడు గోత్రాలలో వివాహాది శుభ కార్యాలలో ఆయా వృక్షాలను పూజించే సంప్రదాయం వుంది. శ్రీవత్స గోత్రం వారు - దుసర. వశిష్ఠ గోత్రం వారు - వావిలి జిల్లెడు, ఆత్రేయ గోత్రవారు- జిల్లెడు, అగస్త్య గోత్రం వారు - జువ్వి, కాశ్యప గోత్రం వారు - కానుగ ఇప్ప, కుత్స గోత్రం వారు - జిల్లెడు, భార్గవ గోత్రం వారు - కానుగ, మౌద్గల్య గోత్రం వారు - వేప, వీత హవ్య గోత్రం వారు - మేడి, విశ్వామిత్ర గోత్రం వారు - కానుగ మొగలి, భారద్వాజ గోత్రం వారు - ?, హరిత గోత్రం వారు - మర్రి వృక్షాలను ఆరాధించే సంప్రదాయం చాలా పూర్వం నుంచీ వుంది[2]. నందవరానికి వీరు కాశీ నుండి మద్ది మారెడు కలిమి వృక్షాలను కూడా తెచ్చినట్లు నందవరం చౌడేశ్వరీ స్థల పురాణాలు తెలియజేస్తున్నాయి. ప్రస్తుతం ఆ వృక్షాలు కూడా చౌడేశ్వరీ ఆలయు ప్రాంగణంలో భక్తుల పూజలందుకుంటున్నాయి.

తొగటులు దేవాంగులు తమ వృత్తిపరమైన దేవతను (చవలి) చవడిని ఈశ్వరినిగా ఆరాధించారు. ఋక్ శాఖీయులగు బ్రాహ్మలు శక్తి స్వరూపిణి అయిన ఈశ్వరిని ఆరాధించారు. తొగటులు, దేవాంగులు, ఋక్ శాఖీయ బ్రాహ్మణులు వృక్షారాధకులు[3]. తొగటులు, దేవాంగులు నందవరీకులను గురు భావంతో చూస్తారు. శక్త్యారాధకులయిన నందవరీకులు, తొగటులు, దేవాంగులు ఆరాధించే "చౌడేశ్వరి" ని పౌరాణీకరించారు.

---

1. వీరి మూల పురుషులలో పెద్దిభట్టు అనే పేరు, వీరి వెంట నందవరానికి వచ్చిన ఆరువేల నియోగి దుగ్గన అప్పయ్య అనే పేరు వీరు మొదట్లో దక్షిణా పథం వారని సూచిస్తున్నాయి. ఆ పేర్లు ద్రవిడ భాషా కుటుంబానికి చెందిన పేర్లు. ఔత్తరాహులకు పేర్లు వుండవు.

2. నందవరీక ప్రశంస (తాళపత్ర గ్రంథముల నుండి గ్రథితము) వైద్యం వేంకటేశ్వరాచార్యులు, నందవరీక సంఘం - 1995.

3. వీరే కాదు హైందవులందరు కూడా వృక్షారాధకులే ఉదా :- తులసి, శమీ, అశ్వత్థ వృక్షాలను హైందవులు పూజిస్తారు. వృక్షారాధన (Tree Worship) అతి ప్రాచీన కాలం నుంచీ వస్తూంది.

పై అధ్యాయంలో చెప్పిన చౌడేశ్వరి భాష్యాలు తొమ్మిదింటిలో మొదటి, చివరి భాష్యాలను తొగటుల, దేవాంగులు ఆరాధించే చౌడేశ్వరికి జోడించారు. దాంతో తొగట, దేవాంగ జన జీవనంలోంచి పుట్టుకొచ్చిన చౌడమ్మ సంస్కృతీకరించబడి పౌరాణీకరించబడి "చాముండ" శబ్ద భవంగా రూపొందింది. వృక్షారాధనకు చిహ్నంగానేమో నందవరంలో "అత్తి చెట్టు" కర్రతో చేసిన బచ్చన విగ్రహమే నేడు కూడా పూజలందుకుంటోంది. ఇదివరలో అంటే ప్రస్తుత విగ్రహానికి ముందు వుండిన విగ్రహం దేనితో తయారు చేయబడిందో చెప్పేందుకు ఆధారాలు మృగ్యం[1].

పై చర్చ వల్ల చవళి --> చవడి --> చౌడి రూపం సిద్ధించిందనీ, దీనికి సంబంధించిన పూర్వోక్త వ్యాఖ్య సాంఘిక జీవన సంబంధిగా ఉండటం వల్ల ఇందులో సహజత్వం వుందనీ, తర్వాతి కాలంలో చౌడ శబ్దాన్ని పౌరాణీకరించి, సంస్కృతీకరించి చాముండ శబ్ద భవంగా వచ్చినట్లు చెప్పబడి; కాశీ నుంచి అమ్మవారు వచ్చారనే స్థల పురాణ గాథతో ఆర్యీకరణం కూడా జరిగిందని చెప్పటం సైద్ధాంతికంగా నిలుస్తుంది. ప్రస్తుతం పరిశీలించిన భాష్యాల వల్ల, లభించిన ఆధారాల వల్ల ఈ సిద్ధాంతం చేయబడింది[2].

తొగటులు, దేవాంగులు మొదలైన వారు పూర్వం విద్యా సాంస్కృతిక రంగాలలో వెనుకబడినవారని తెలుస్తోంది. అందుకని వారు వారి కులదేవతను సహజమైన రూపంలో "చౌడమ్మ" అని పిలిచారు. విద్యా సాంస్కృతిక రంగాలలో బాగా ఎదిగిన నందవరీకులు మొదలైనవారు అధిక శాతం "చాముండేశ్వరి" అని వ్యవహరించటం సర్వత్ర విన్పిస్తోంది[3]. జానపదులు "చౌడమ్మ" అనీ, విద్యాధికులు 'చాముండేశ్వరి' అనీ వ్యవహరించటం నేడు కూడా వుంది. దీనివల్ల జానపదులు సహజమైన ధోరణిలో వ్యవహరిస్తున్నారనీ, విద్యాధికుల సంస్కృతీకరణ రూపంలో వ్యవహరిస్తున్నారనీ తెలుస్తోంది.

---

1. The presiding Deity now worshipped at Nandavaram is made up of 'Bachina' - light wood of 'Atti' (Fig or Angoor) and pasted over with Well-ground compound consisting of tamarind seed flour, chunam and saw - dust to shape out the features and striped with cloth, coloured and recoloured, bedecked, installed and consecreated' A Treatise on Nandavariks by r. Viswanatha Rao, published by Nandavarika Sangham - 1986 (p. 28)
2. భావి పరిశోధనలో ఇంతకన్నా మంచి ఆధారాలు వేరుగా లభించి ఇందుకు భిన్నంగా ప్రామాణికమైన సహేతుకమైన భాష్యం సైద్ధాంతికంగా నిలువదగ్గది వెలువడితే చౌడేశ్వరీ భక్తులు సాహితీ వేత్తలు, సత్పరిశోధకులు సహృదయంతో స్వీకరించాలి, సంతోషించాలి.
3. ఈ అంశాన్ని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలోని కన్నడ ప్రొఫెసర్. డా॥ వి. శివానందగారు గుర్తించి చెప్పారు.

నందవరాన్ని పూర్వం "సౌడు దిన్నె" అని పిలిచేవారని పరంపరాగత జానపద గేయ గాథల వల్ల తెలుస్తోంది[1]. పూర్వం ఆ గ్రామంలో చవళి (జవళి) పరిశ్రమను కుటీర పరిశ్రమగా నిర్వహిస్తూ జీవనం సాగించే తొగటులకు, దేవాంగులకు నెలవుగా వుండేదని జనశ్రుతి. ఆ కారణం వల్లనే ఆ గ్రామానికి చౌడు దిన్నె/ సౌడు దిన్నె (చవళి --> చవళి --> చౌడి) అనే పేరు కలిగి వుంటుందనటం సత్యానికి సమీపంగా వుంది. ఆ గ్రామం నందరాజు కాలంలో నందవరంగా వ్యవహరించబడిన తర్వాత కాశీ నుంచి నందరాజుకు బ్రాహ్మల తరపున సాక్ష్యం చెప్పేందుకు మహిమోపేత శక్తి స్వరూప అయిన ఒక బ్రాహ్మణ స్త్రీ చాముండేశ్వరి నందవరానికి వచ్చినట్లు చారిత్రకులు గుర్తించారు[2]. ఆమెను తొగటులు చౌడేశ్వరిగా ఆరాధించారు[3]. తమకు సాక్ష్యం పలికి వృత్తులు అగ్రహారాలు ప్రసాదింపజేసిన స్వకుల సంజాత మహిమోపేత శక్తి స్వరూప అయిన ఆ స్త్రీ శక్తిని నందవరీకులు కులదేవతగా ఆరాధించారు. చౌడేశ్వరీ నామ వ్యుత్పత్తిలో పై చారిత్రక సత్యాలు నిగూఢమై వున్నాయి. అయితే కాల గమనంలో సంస్కృతీకరణ, ఆర్యీకరణల వల్ల పై చారిత్రక సత్యాలు ఎంతగానో మరుగున పడ్డాయి. పూర్వోక్త సిద్ధాంతాన్ని, మరుగున పడ్డ ఈ చరిత్రక కూడా ధ్రువీకరిస్తుంది.

---

1. "కర్నూలు మండల జానపద గేయ గాథల అనుశీలన" - (శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సమర్పించిన అముద్రిత సిద్ధాంత గ్రంథం) - డా॥ తాటిచెర్ల గురు రామ్ ప్రసాద్, జూలై, 1982

2. "Nandana Chakravarthi is said to have invited five hundred families of Brahmins from the north and given them the village of Nandavaram ..... Nandavaram lies in Banaganipalli territory, on the confines of Nandyal Tuluk about six miles from the high road to cumbum and it is still regarded by Nandavarika Brahmins ho take their name from it, as their original settlement where the pedigree of each family is kept, and where the BRAHMIN LADY named Chaudeswari. Through whose influence the original grant was procured is still worshipped as their family deity." - A manual of the Kurnool District in the presidency of Madras (p.26) by Narahari Gopala Krishnama Chetty, Reprint 1992 Published by The State Editor District Gazetteers Hyderabad A.P.

3. "చాముండేశ్వరి యను శుభ

   నామము వికృతత్వ మొందినం దొగటులచే (

   బ్రేమం జౌడేశ్వరి యను

   నామంబు ప్రసిద్ధమయ్యె"

   -గుమ్మరాజు రామకవికృత చౌడేశ్వరి మహాత్మ్యము 4 అశ్వాసం - పుట 143 బ్రిటానియా ముద్రాక్షరశాల, మదనపల్లె 1935.

## 2.4 విశేషణ పూర్వపద చౌడేశ్వరి/చౌడమ్మ నామ నిర్వచనాలు

చౌడేశ్వరి/చౌడమ్మ నామాలకు పూర్వమందు విశేషణాలు చేర్చి పిలవటం కూడా వ్యవహారంలో వుంది. అలాంటి నామాలలో ముఖ్యంగా బాల చౌడేశ్వరి, వీర చౌడేశ్వరి, ప్రసన్న చౌడేశ్వరి, చట్టు చౌడమ్మ, చండ్ల చౌడమ్మ మొదలైనవి వ్యవహారంలో వున్నాయి. ఆయా పేర్లు కలగడానికి కారణాలు ఇవి -

### (i) బాల చౌడేశ్వరి

చౌడేశ్వరి తొగటవాళ్ళు మగ్గం నేసేటప్పుడు బాలిక రూపంలో వచ్చి చిలిపి చేష్టలు చేసి అదృశ్యమౌతుందని ఆ కులం వారి విశ్వాసం. నందవరీకులకు కూడా బాలిక రూపంలో అమ్మవారు అగుపించినట్లే వుండి అదృశ్యమౌతుందని వారి నమ్మకం. ఈవిధంగా బాల లీలలు చేసేది కాబట్టి ఆ చౌడేశ్వరిని భక్తాదులు "**బాల చౌడేశ్వరి**" అని వ్యవహరించారు. లలితా సహస్ర నామాలలో 965 నామం "బాలా" అని వుండటం ఈ సందర్భాన స్మరించదగింది1.

### (ii) వీర చౌడేశ్వరి

వీరత్వంతో రాక్షస సంహారం చేసింది కాబట్టి "వీర చౌడేశ్వరి" అని పౌరాణికంగా భక్తాదులు వ్యవహరించారు. ఈ దేవతను కులదేవతగా ఆరాధించే తొగట వారిని కూడా "వీరులు" (తొగట వీరులు) అనే బిరుద నామంతో పిలుస్తారు. తొగట వారి పేర్ల చివరన "వీరుడు" అని పెట్టుకోవటం కనిపిస్తోంది. ఉదా : ధర్మవరం పామిశెట్టి వెంకటేశం వీరుడు, ఉదయగిరి ముసలన్న వీరుడు మొదలైనవి. వీరులచే పూజించబడిన లేదా వీరులకు కులదేవత కనుక ఆ దేవతకు "వీర చౌడేశ్వరి" అనే పేరు కలిగి వుంటుంది.

---

1. బాలా : మహావిష్ణువు బాలకృష్ణుని రూపమును దాల్చినట్లు మహా త్రిపుర సుందరి బాలా త్రిపుర సుందరి రూపమును దాల్చెను. "శుద్ధ చైతన్య స్వామి వారి వ్యాఖ్య :
(రహస్య నామ సాహస్రము) శ్రీ లలితా సహస్ర నామ స్తోత్రము (పుట 260-61)
ఆధ్యాత్మ యోగాలయ బ్రహ్మ విద్యా ప్రచార ట్రస్టు. గుంటూరు - 1983.

లలితా సహస్ర నామాలలో 899వ నామం 'వీరా' అని వుండటం ఈ సందర్భాన స్మరించదగింది[1].

### iii) ప్రసన్న చౌడేశ్వరి

ప్రసన్నము అంటే నిర్మలమైన, సంతుష్టమైన, దయగల అనుగ్రహం గల అని అర్థం. అలాంటి రూపంలో దర్శనమిచ్చే దేవి ప్రసన్న చౌడేశ్వరి అని వ్యవహరించబడుతుంది. ఈ దేవత "భక్తుల పాలిట పెన్నిధియై ప్రసన్న చౌడేశ్వరిగా వెలసెను"[2] (Whose nature is prasanna being merciful or as she has realised all Her desires.) She is ever satisfied. దయతో భక్తుల కోర్కెలను నెరవేర్చే దేవి "ప్రసన్న చౌడేశ్వరి"

### iv) చట్టు చౌడమ్మ

"చట్టు" అంటే భూమగ్న శిల లేదా రాయి అని అర్థం[3]. శివుడు చమట వేయగా చట్టు రాతి నుండి చౌడమ్మ పుట్టిందని దేవీ ఆవిర్భావం - మొదటి అధ్యాయంలో చెప్పబడింది. అందువల్ల కొన్ని ప్రాంతాల్లో చౌడమ్మ చట్టు రాతి రూపంలో దర్శనమిస్తుంది. ఆ దేవత చట్టు చౌడమ్మ అని వ్యవహరించబడుతోంది.

### v) చండ్ల చౌడమ్మ

'మహబూబ్ నగర్ జిల్లాలోని అమరాబాదులో ఊరి వెలుపల ఒక గుడి వున్న అవశేషం బయలు పడింది. అక్కడి మూర్తి మాత్రం భిన్నం కాలేదు.

---

1. 'భర్తయు బిడ్డలును గల స్త్రీ. వీరురాలు, శూరురాలు, ఉత్తమురాలు, తద్రూపిణి'

   -శుద్ధ చైతన్య స్వామివారి వ్యాఖ్య (పుట 249) పైది.

2. "శ్రీ ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర" (పుట - 27); కగ్గల్లు సుబ్బరత్నం 1993

3. (i) సూర్యరాయాంధ్ర నిఘంటువు 3వ సంపుటం (పుట - 25)

   పునర్ముద్రణ : ఆం.ప్ర. సాహిత్య అకాడమి - 1979

   ii) Cattu = Rock (Telugu) No : 2308 Page 204

   - A Dravidian Etymological Dictionary - Oxford University Press - Newyork - Second Edition - 1984.

దాన్ని చూచిన వృద్ధులు పూర్వం యిక్కడ చౌడమ్మ గుడి వుండేది అని విన్నామన్నారట. ఆ ప్రతిమ ఆసీనమై ఒక చేత కత్తి మరొకచేత పాత్రతో ఉంది. చన్నులు బాగా ఎత్తుగా స్పష్టంగా ఉన్నవి. పూర్వం ఏలేశ్వరంలో గూడ ఒక చౌడమ్మ ఉండేదట. ఆమెను సామాన్య జనం చండ్ల చౌడమ్మ అనేవారు. రొమ్ము కట్టు బాగా ఎత్తుగా ఉండెనట. స్తన సౌభాగ్యం లేనివారా దేవిని గట్టిగా ఆలింగనం చేసికుంటే వారికి రొమ్ములు బాగా మొలుస్తవి లేదా పెరుగుతవి అనే నమ్మకం జానపదుల్లో ఉండేది'[1]


చౌడేశ్వరీ నామ భాష్యం, వివిధ విశేషణ పూర్వపద **చౌడేశ్వరి**/చౌడమ్మ నామ నిర్వచనాలు ఈ అధ్యాయంలో నిరూపించడమైంది.

## 2.5 ఫలితాంశం :

చౌడేశ్వరి నామోద్భవ వికాస పరిశోధన ప్రాంతీయ సమాజ భాషా చారిత్రక సాంస్కృతిక విశేషాలను తెలియజేస్తుంది. దక్షిణ భారతంలోని కొన్ని కులాల ప్రాచీన భాషనూ చరిత్రను సంస్కృతినీ నిక్షిప్తం చేసుకున్నది చౌడేశ్వరి నామం. ఆ నామ పరిశీలన వల్ల ఆయా కుల వృత్తులకు హేతువులను, సహజ చరిత్రల్ని పౌరాణీకరించటం, ద్రావిడ భాషల్ని సంస్కృతీకరించటం, ద్రవిడ సంస్కృతిని ఆర్యీకరించటం మొదలైన అంశాలు తెలుస్తాయి. ఒక సమాజపు మత విశ్వాసాలూ మూఢ నమ్మకాలూ ఐతిహ్యాలూ తెలుసుకోవటానికి కూడా నామ పరిశోధన ఉపయోగిస్తుంది. మూర్త్యారాధనకు ముందు కాలంలో ప్రాచుర్యంలో వున్న వృక్షారాధనను తెలుపుతోంది. వృత్తిని ఆరాధించే మానవనైజ ప్రవృత్తిని తెలియజేస్తోంది. జైన, శైవ, శాక్తేయ, వైష్ణవ మతావలంబులు కూడా చౌడేశ్వరి పేరునో లేదా దాని రూపాంతరాన్నో వారి పేర్లుగా పెట్టుకున్నారంటే కులాతీత మతాతీత మహత్తర శక్తిగా చౌడేశ్వరి కనిపిస్తుంది. శక్తి లేకుంటే ఏ పనీ చేయలేము. సర్వం శక్తిమయం జగత్.

---

1. సుప్రసిద్ధ పరిశోధక పండితులూ విశ్రాంత ఆంధ్రోపన్యాసకులూ అయిన కపిలవాయి లింగమూర్తి గారు తే. 2-12-95 నాడు వైద్యం వేంకటేశ్వరాచార్యులకు వ్రాసిన లేఖ నుండి ఈ విషయాలు యథాతథంగా స్వీకరించబడ్డాయి.



# 3. నందన చక్రవర్తి

శ్లో. సందరాజ శాన్తి దాత్రి సద్విజ ప్ర పూజితే
సంద రాజ్య సన్నివాస భక్తబృంద వందితే!
మారిలోక సౌఖ్యదాత్రి సాధుగోష్ఠి సంస్తుతే
షణ్ముఖాంబ శ్యామలాంబ చౌడమాంబ పాహిమామ్!!

- చౌడేశ్వరీ స్తోత్ర కదంబమ్

సమకాలీన సాహిత్యం, శాసనాలూ మొదలైన ప్రామాణిక ఆధారాలు లభించక పోవటం వల్ల సుప్రసిద్ధుల చరిత్రలు కూడా కొందరివి కాలచక్ర గమనంలో మార్పు చెందుతూ ప్రచారమౌతాయి. ఈవిధంగా కాలగతిలో రకరకాలుగా మార్పు చెందుతూ ప్రచారమైన వ్యక్తుల కథల్ని తదనంతర కాలంలోని కవులు కావ్యాలలో చేర్చటం వల్ల ఆ కథలకి శాశ్వతత్వం కలుగుతోంది. శతాబ్దాలు గడిచాక ఆ కావ్యాల్లోని చారిత్రక సత్యాల్ని వెలికి తీయటమనేది పరిశోధకుడికి బహువిధ శ్రమైక్య సాధ్యమౌతుంది. కొన్ని సందర్భాలలో అసాధ్యం కూడా. బహుముఖీన శ్రమైక ఫలితంగా కొన్ని చారిత్రక సత్యాల్ని వెల్లడించినా కూడా వాటిని తరతరాలుగా ప్రచారంలో వున్న కథల్ని నమ్మినంతగా జనసామాన్యం నమ్మరు.

చౌడేశ్వరీ దేవి స్థల పురాణాన్ని తెలియచేసే అనేక కావ్యాల్లో నందన చక్రవర్తి కీలకమైనవ్యక్తి. ఆ కావ్యాల్లో నందన చక్రవర్తి కారణంగానే చౌడేశ్వరీ దేవి కాశీ నుంచి నందవరానికి వచ్చి నెలకొన్నట్లు చెప్పబడింది. లభిస్తోన్న ఈ స్థల పురాణ శిష్ట సాహిత్యం 17వ శతాబ్దానికి తరువాతది మాత్రమే. వేయ్యేళ్లనాటి నందన చక్రవర్తి గాథల్ని ప్రజలు ముఖ్యంగా చౌడేశ్వరీ భక్తులు కథలుగా చెప్పుకున్నారు. జానపద కవులు ఆ కథల్ని గేయాలుగా మౌఖికంగా అందించారు. శిష్టులు అక్షర బద్ధం చేశారు. వేయి సంవత్సరాలనాటి నందన చక్రవర్తి చరిత్ర చౌడేశ్వరీ దేవి "భక్తి" సాహిత్యంలో ఎవరికి తోచినట్లు వారు పరస్పర విరుద్ధాభిప్రాయాలతో వెలిబుచ్చారు. అందువల్ల సుప్రసిద్ధ చారిత్రకులు సైతం 'నందన చక్రవర్తి చారిత్రక పురుషుడా? కాదా?[1]' అనే సందేహాన్ని వ్యక్తం చేశారు. నందరాజును గురించి ప్రజలు చెప్పుకునే కథల్ని కట్టుకథలుగా

1. మల్లంపల్లి సోమశేఖర శర్మ, విజ్ఞాన సర్వస్వం - సంపుట. 4 తెలుగు భాషా సమితి 1968.

కొట్టిపారేశారు. నిజం చెప్పాలంటే స్థల పురాణ గాథలన్నీ అకారణంగా పుట్టవు, పుట్టినా వ్యాప్తి చెందవు. నందవరం చౌడేశ్వరీ దేవి స్థల పురాణాన్ని తెలిపే రచనల్లోని నందన చక్రవర్తిని గురించిన కథలు రకరకాలుగా పుట్టి బాగా వ్యాప్తి చెందాయంటే అవన్నీ అకారణంగా పుట్టలేదనే చెప్పాలి. ఒక్కోసారి ఇలాంటి కథలు సత్యలేశాన్ని ఆత్మగా చేసుకుని అసత్య శరీరంతో పరిపుష్టంగా కన్పిస్తుంటాయి. చౌడేశ్వరీ సాహిత్యంలోని నందన చక్రవర్తి చరిత్ర కూడా సరిగా ఇలాంటిదే అని నిశిత పరిశీలన వల్ల తెలుస్తుంది. భక్తి కథా సాహిత్యంలోని కొన్ని గాథలు చారిత్రక దృక్పథంతో పరిశీలించగా వెల్లడి అయ్యే ఫలితాలు "కేవల ప్రగాఢ భక్తులకు" బాధ కలిగిస్తాయి.

## 3.1 నందరాజు స్థూల కథా చిత్రం

నన్నయ భట్టు రచనగా ప్రచారం పొందిందని కందుకూరి వీరేశలింగం పంతులు నిర్ధారణ చేసిన చాముండికా విలాసం/చౌడేశ్వరీ విలాసం[1]లో నందరాజును గురించి వుంది. మాచవరం పాపనామాత్యుని నందవర చరిత్ర[2], రంగయామాత్యుని రామకృష్ణ కవి చాముండికా విలాసం, గోపాలుని సుబ్బరామకవి చౌడేశ్వరీ మహాత్మ్యం, గుమ్మరాజు రామకవి చౌడేశ్వరీ మహాత్మ్యం, చెన్నే కొత్తపల్లి వేంకట కృష్ణకవి చౌడేశ్వరులు, పామిశెట్టి వెంకటేశం వీరుడు చౌడేశ్వరి పురాణం, పుల్లగుమ్మి గోపాలయ్యగారి సత్య నారాయణరావు చౌడేశ్వరీ దేవి చరిత్ర, కగ్గల్లు సుబ్బరత్నం ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర, గోపానందులుగారి నందవరం చౌడేశ్వరీదేవిచరిత్ర మొదలైన రచనల్లో నందరాజు వృత్తాంతం చెప్పబడింది. ఆ వృత్తాంతం స్థూలంగా సంక్షిప్త రూపంలో ఈవిధంగా వుంటుంది.

"నందన చక్రవర్తి రాజధాని నందవరం (నేటి బనగానిపల్లె మండలం, కర్నూలు జిల్లా). అతడు చంద్రవంశ క్షత్రియుడు. పాండవ వంశీయుల్లో జనమేజయ సంతాన పరంపరలో ఎనిమిదో/తొమ్మిదో/ పదకొండవ శతాబ్దానికి చెందినవాడు. అతని తండ్రిపేరు ఉత్తుంగ భుజుడు. ఉత్తుంగ భుజుడికి ఇద్దరు భార్యలు. వారిలో మొదటి భార్య సంతానం నందరాజు. నందరాజు తల్లి పేరు చతురమతి/నందాదేవి. నందన చక్రవర్తి భార్య పేరు సునంద/శశిరేఖ/భానుమతి. నందరాజు భార్య పాంచాల రాజ పుత్రిక.

1. దీని రాత ప్రతి ఈ వ్యాసకర్త దగ్గర వుంది. ఇది చంద్రమౌళీశ్వర ప్రెస్, కర్నూలులో ముద్రితమైనట్లు వీరేశలింగం పంతులుగారు కవుల చరిత్రలో తెలిపారు.
2. దీని తాళపత్ర ప్రతి హైదరాబాదు ప్రాచ్య లిఖిత గ్రంథాలయంలో వుంది. Acc No. 5608 దీని వ్రాత ప్రతి మద్రాసు ప్రాచ్య లిఖిత గ్రాంథాయంలో వుంది. డి. నెం. 538

ఒకప్పుడు నందన చక్రవర్తి అహోబిలంలో/శ్రీశైలంలో/తన కొలువు కూటంలో ఒక సిద్ధుని వల్ల/ సిద్ధుని రూపంలో వచ్చిన శివుని వల్ల /దత్తాత్రేయ స్వామి వల్ల పాదుకల్ని /మంత్రోపదేశాన్ని/ పాదుకల్నీ / మంత్రోపదేశాన్ని / పసరును పొందుతాడు. వాటి/దాని ప్రభావం వల్ల ప్రతిదినం రాజు వేకువజామునే రహస్యంగా నందవరం నుంచి కాశీకి వెళ్ళి గంగాస్నానం చేసి విశ్వేశ్వరుని, విశాలాక్షిని సేవించి సూర్యోదయాత్పూర్వమే నందవరానికి మరలి వచ్చి తల్పగతుడవుతుంటాడు.

ఒకనాడు రాజు భార్య తన భర్త వేకువ జామున అంతఃపురాన్ని విడిచివెళ్లటం కనుగొంటుంది. భర్తను నిర్బంధించి విషయాన్ని తెలుసుకుంటుంది. తనను కూడా కాశీకి తోడ్కొని వెళ్లమని పట్టు పడుతుంది. రాజు ఆమెను కూడా కాశీకి తీసుకొని వెళతాడు.

రాజు భార్య కాశీలో యాత్ర ముగించుకున్న తర్వాత బహిష్టు అవుతుంది. అందువల్ల పాదుకలు/మంత్రం/పాదుకలు మంత్రం/పసరు పని చేయవు. రాజు అతడి భార్య ఇద్దరున్నూ వారి రాజ్యానికి చేరుకునే వుపాయం తెలియక చింతిస్తుంటారు. గంగాతీరాన సుస్నాతులై మంత్ర జప పరాయణులైన కొందరు బ్రాహ్మణుల్ని రాజదంపతులు దర్శిస్తారు. రాజుగారు తమకు కలిగిన ఆపదను ఆ విప్రులకు విన్నవించి వెంటనే తమను నందవరం చేర్చే వుపాయాన్ని తెలుపవలసిందని అభ్యర్థిస్తారు. బ్రాహ్మణులు మంత్రోదకంతో రాజుగారి భార్యను పరిశుద్ధను చేస్తారు. అపుడు రాజదంపతులకు మునుపటి వలె ప్రయాణించే ప్రభావం చేకూరుతుంది. అందువల్ల రాజు పరమానందంతో బ్రాహ్మలకు నందవరాగ్రహారాన్ని దానమిచ్చినట్లు ప్రకటిస్తాడు. అగ్రహారాన్ని దానం చేసిన కాలం కలిశకం/యుధిష్ఠిర శకం 980 విళంబి సూర్యగ్రహణం మాఘమాసం/కార్తీక మాసం సోమవారం అమావాస్య/క్రీ.శ. 11వ శతాబ్దం.

కొంతకాలం జరిగాక కాశీలో కరువు వస్తుంది. అప్పుడు 500 మంది బ్రాహ్మణులు 13 గోత్రాల వారు కాశీని వదలి నందవరానికి విచ్చేసి నందరాజును మునుపు చేసిన వాగ్దానం మేరకు అగ్రహార దానం చేయమని కోరుతారు. నందరాజు వారిని అగ్రహారం తాను దానం చేసినట్లు సాక్ష్యమేమని అడుగుతాడు. విప్రులు చాముండేశ్వరి సాక్ష్యమని చెప్తారు. అయితే ఆ దేవిని కాశీ నుంచి తోడ్కొని వచ్చి సాక్ష్యమిప్పించండని రాజు విప్రులను కోరుతాడు. విప్రులు కొందరు తిరిగి కాశికి వెళ్ళి చాముండేశ్వరిని ప్రార్థించి జరిగిన విషయాన్ని విన్నవించి సాక్ష్యం పలుకుటకు నందవరానికి రావలసిందిగా ప్రార్థిస్తారు. అప్పుడు దేవి బిల్వాది వృక్ష సహితంగా నిజ

రూపంలో / జ్యోతిరూపంలో/స్వర్ణ విగ్రహ రూపంలో/రథంలో/కలశ రూపంలో కాశీ నుంచి నందవరానికి విచ్చేస్తుంది. రాజుగారు దేవిని దర్శిస్తారు. దేవి సాక్ష్యం పలుకుతుంది. రాజు నందవరాన్ని బ్రాహ్మణులకు అగ్రహారంగా దానం చేస్తాడు. అప్పటి నుంచీ ఆ బ్రాహ్మణులకు నందవరీకులు అనే వ్యవహారం రూఢమౌతుంది. రాజు నందవరంలో దేవికి ఆలయాన్ని కట్టిస్తాడు. రాజుగారు నందాలయం (నంద్యాల) అనే పట్టణాన్ని నిర్మించుకుని రాజ్యపాలన చేస్తాడు.

స్థూల దృష్టితో చూస్తే పై వృత్తాంతంలో రాజగారి నిత్య కాశీయాత్ర మొదలైనవి తప్ప మిగితావన్నీ యథార్థాలుగానే కన్పిస్తాయి. అయితే చారిత్రక దృక్పథంతో సూక్ష్మ పరిశీలన చేస్తే ఎన్నో సందేహాలు కల్గుతాయి.

చౌడేశ్వరీ సాహిత్యంలోని నందరాజు వృత్తాంతాన్ని పరిశీలించి ఆయన యథార్థ చారిత్రక గాథను వెల్లడించడమే ఈ అధ్యాయ ముఖ్యోద్దేశ్యం.

## 3.2 చారిత్రక అస్పష్టత కారణాలు

కవుల, పఠితల భక్త్యావేశం, వారికి సంప్రదాయంపై వుండే మోజు, నందరాజు పేరుతో వేరు వేరు వ్యక్తులు ఉండటం - ఇవన్నీ నందరాజు చరిత్రను అర్థం చేసుకొనే క్రమంలో అవరోధాలవుతున్నాయి.

### 3.2.1 భక్త్యావేశం

నందవరీక బ్రాహ్మణులకు, తొగట వీర క్షత్రియులకు చౌడేశ్వరీ దేవి కుల దేవత. చౌడేశ్వరీ దేవి సాహిత్యాన్ని రచించిన వారిలో 98 శాతం నందవరీకులు, తొగటులు కావటం గమనార్హం. మిగతా 2 శాతం సాహిత్యం కూడా వీరి ప్రోత్సాహం వల్లనే రచించబడి వుంటుంది. కనుక చౌడేశ్వరీ సాహిత్యాన్ని రచించిన కవులందరకూ ఆ దేవతపై అత్యంత భక్తి వుండటం సహజం. కవి ఆవేశం అక్షర రూపంలో అభివ్యక్తమౌతుంది. ఆవేశానికి ప్రగాఢమైన భక్తి తోడైతే చారిత్రక దృక్పథం కొంతైనా లోపిస్తుంది. కవి అందించిన సాహిత్యాన్ని అందుకోవలసిన వాడే పాఠకుడు. ఆ పాఠకుడు కూడా ప్రగాఢ భక్తి ప్రవాహంలో కొట్టుకుపోతే అతడు చారిత్రకాంశాల్ని దర్శించలేడు. కవి చెప్పిన ప్రత్యక్షరం చారిత్రక సత్యమనే భావిస్తాడు. చౌడేశ్వరిపై వెలసిన సాహిత్యం అధిక శాతం భక్తి తత్పరతతో రచించబడిందే. ఆ సాహిత్య పాఠకులు కూడా అధికశాతం భక్తి భావ బంధురులే. కనుక చౌడేశ్వరీ సాహిత్యంలో నందరాజుకు సంబంధించి ప్రామాణికమైన చారిత్రక గాథ చాలా తక్కువగా దొరికేందుకు మాత్రమే వీలవుతుంది.

### 3.2.2. సంప్రదాయంపై మోజు

కాశీ నుంచి నందవరానికి చౌడేశ్వరి ఎప్పుడు వచ్చింది? అనే ప్రశ్నకు నందరాజు కాల నిర్ణయం సమాధానం చెప్తుంది. ఒక దేవత/దేవుడు ఒక ప్రదేశంలో ఎంత ప్రాచీన కాలంలో వెలసి వుంటే అంత ప్రాశస్త్యాన్నీ ప్రఖ్యాతినీ సంతరించుకుంటుందనే భావన చాలామందిలో వుంటుంది. నందవరంలో చౌడేశ్వరి వెలసిన కాలం నందరాజు కాలంతో ముడిపడి వుంది. కనుక ప్రాశస్త్యం, ప్రఖ్యాతి మొదలైనవాటికోసం నందరాజు కాలాన్ని సంప్రదాయంపై మోజు వుండే చాలామంది ఎంతో వెనుకకు తీసుకుపోవటం జరిగింది.

### 3.2.3 వేరు వేరు నందరాజుల కథతో ముడివేయటం

నందరాజును అత్యంత ప్రాచీన వ్యక్తిని చేయటానికి విభిన్న వ్యక్తులైన వేరు వేరు నందరాజు నామధేయులతో నందవరాన్ని ఏలిన నందరాజు గాథను ముడివేయటం జరిగింది. దానితో సామాన్యులకు నందరాజు కాల నిర్ణయం అంతు చిక్కని సమస్యగా తయారైంది. ఈ విధంగా శతాబ్దాల నుంచి జరగటం చేత ఎవరైనా చారిత్రక పరిశోధకులు సహేతుక నిర్ణయాన్ని చేసినా కూడా చౌడమ్మ భక్తాదులు నిర్ణయాలను అపహాస్యం చేయటం జరుగుతోంది. అయినప్పటికీ నందవరీకుల్లో రాయసం విశ్వనాథరావు, తొగట వారిలో పామిశెట్టి వెంకటేశం వీరుడు చారిత్రక దృక్పథంతో నందరాజు కాల నిర్ణయాన్ని చేశారు. అంతమాత్రాన వారికి దేవిపై వుండే భక్తి తక్కువ అనటం సరికాదు. ఎందుకంటే వారు తమ జీవితాలనే చౌడేశ్వరీ దేవి సేవకు అంకితం చేశారు.

## 3.3 నందవరం

నేటి కర్నూలు జిల్లాలో "నందవరం" అనే పేరుండే గ్రామాలు రెండున్నాయి.[1]

వాటిలో ఒకటి ఎమ్మిగనూరుకు 9 కి.మీ. దూరంలో వుంది[2]. మరొకటి బనగానిపల్లె - పాణ్యం రోడ్డు మీద బనగానిపల్లెకు సమీపాన వుంది[3]. కర్నూలు జిల్లా గజెటీరులో ఈ గ్రామం వునికిని గురించి "Nandavaram is situated at a distance of ten Kilometres north - east of Banaganipalli and eighteen Kilometres from

1. కర్నూలు జిల్లా గెజెటు ఎక్స్ట్రార్డినరి : ప్రభుత్వ అధికారము వల్ల ప్రచురణము చేయబడినది (కర్నూలు 1984 జులై 30వ తేది) (పుటలు 16, 43) Regd. No M 1977.
2. Census of India 1981 Series - 2 Andhra Pradesh, District Census Hand Book Kurnool District (page 23) published by the Govt. of A.P. 1986.
3. District Census Hand book - Kurnool Dt. 1961 published by A.P. Govt. 1964.

Panem which is its nearest rail head" అని వుంది[1]. అదే గ్రంథంలో ఈ నందవరం అక్షాంశ వివరాలు" Lat. 15' 22'N : Long. 78' 16' E అని వున్నాయి[2].

ఇప్పుడు ఈ ఉప శీర్షికలో చర్చిస్తున్న గ్రామం మొదటిది కాదు. బనగానిపల్లె సమీపంలో వుండే గ్రామం.

### 3.3.1 సాహిత్యంలో నందవరం

జానపద శిష్ట సాహిత్యాల్లో నందవరం గ్రామ ప్రస్తావన కనిపిస్తోంది. శిష్ట సాహిత్యంలో నందవర వర్ణనలు కూడ చోటు చేసికొన్నాయి. అష్టపురాల ఆనందపురంగా నందవరం ప్రశంసించబడింది. ఈ ఉప శీర్షికలో దిగువన మూడు అంశాలు స్థూలంగా పరామర్శించబడ్డాయి.

#### ఎ) నందవరం

చౌడేశ్వరీ సంబంధిత సాహిత్యంలో చౌడు + దిన్నె, నందవరం - దాని శాబ్దిక రూపాంతరాలు, నందివర్ధనపురం, ఆనందపురం/అష్టపురాల ఆనందవరం అనే గ్రామ నామ ప్రస్తావనలు వున్నాయి. వాటిని కింద సంక్షిప్తంగా పరిశీలించడమైంది.

**(i) చౌడు దిన్నె**

జానపదుల జనశ్రుతుల్లో చౌడమ్మ శివుని సలహా ప్రకారం బనగానపల్లె సమీపంలోని "సవుడు దిన్నె"కు వచ్చి నిలుస్తుంది. ప్రజలకు ఆ పేరు అచ్చుబాటుగాక నందవరంగా ఆ వూరి పేరును మారుస్తారు[3].

దీన్నిబట్టి నందవరం మొదటి పేరు 'సవుడు దిన్నె' అని తెలుస్తుంది. చవుడు/ చౌడు అనే దేవత వెలసిన ప్రాంతం కాబట్టి ఆ వూరికి మొదట చవుడు దిన్నె అనే పేరు వుండిందనడం సత్యానికి చేరువుగా వుంది. ఆ తరువాతి కాలాన పాలకుని పేరుతో నందవరంగా మారి వుంటుంది.

**(ii) నందవరం - శాబ్దిక రూపాంతరాలు**

నందవరానికి వ్యవహారంలోనూ, సాహిత్యంలోనూ నందవరం/నందారం/ నందవరపురం/ నందపురం/నందవర అగ్రహారం/నందాపురాగ్రహారం/నంద పట్టణం యిత్యాది శాబ్దిక రూపాంతరాలు కానవస్తున్నాయి.

---

1. Andhra Pradesh District Gazetters - Kurnoor (page 243) revised Edition printed by the Govt of AP 1974.
2. పుట - 243.
3. 'కర్నూలు మండల జానపద గేయ గాథల అనుశీలన' శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయానికి పి.హెచ్.డి. పట్టాకోసం డా॥ టి.జి.ఆర్. ప్రసాద్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం (పుట : 20-21)

జానపద సాహిత్యంలో నందవర వర్ణనలు లేక పోయినప్పటికీ గ్రామ నామ ప్రస్తావనలు విరివిగా వినిపిస్తున్నాయి.

సాటించారో నందావరమూ - చౌడు జాతారంటాను[1]

అందమగు ఆనందవరమున చౌడాంబ పేరుతో నిలిచెనూ[2]

శరణు నందావరము చౌడుకు[3]

నందవరము చముడు మేలుకో[4]

అందముగ నందవరమమ్మ చౌడమ్మ[5] - లాంటి పాటలు కోకొల్లలు

నన్నయ్యభట్టు విరచితంగా ప్రచారంలో వున్న చాముండికా విలాసము/ చౌడేశ్వరీ విలాసములో నందవరం ప్రస్తావన ఒక వచనంలో ఇలా వుంది -

"నందవరంబున నుండు చాముండికామాహాత్మ్యంబు లద్భుతంబులు ... సోమ
వంశ సంభూతుండైన నందన చక్రవర్తియను మహారాజ శ్రేష్ఠుండు
నంద వరపురం బున .... యొక్కనాడు వివిధ కవి గాయక పాఠక మాగధ
వంది బృంద సమేతంబుగా నుండిన సమయంబున"

నందవరీక ప్రశంస[6] అనే గ్రంథంలో 'నందపురము' అనే ప్రయోగం కానవస్తుంది

సీ॥ భువిలోన యేనూరు భూసురోత్తములకు
నవనిధాన పురమ్ము నందపురము
ఘన జనార్ధన మూర్తి కరుణా కటాక్షమై
నగధరార్చితపురము నందపురము
చౌషష్టి విద్యల చముడాంబ కిరవైన
నటననైమిష పురము నందపురము
గురుతైన పదమూడు గోత్ర పావనులకు
నమిత సంపత్కరము నందపురము

1. శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము (జ్యోతి ఆరాధన పదములు) ఉదయగిరి చిన్న ముసలన్న వీరుడు సింధురాజు లక్ష్మీనాథరాజు, ద్వితీయ ముద్రణ : పుట - 19 - పాట 22.
2. పైది పుట 116 పాట 74
3. పైది పుట 144 పాట 104
4. పైది పుట 149 పాట 100
5. పైది పుట 165 పాట 9
6. వైద్యం వారు సంకలించిన తాళపత్ర గ్రంధ గ్రథిత పద్యాలు

అజ్ఞాత కర్తృకాలైన సంస్కృత శ్లోకాలలో చౌడేశ్వరి బహువిధాలుగా ప్రస్తుతించబడింది. వాటిలో నందవర 'గ్రామం' 'నందవరాగ్రహారంగా' స్మరించబడింది.

"శ్లో. భక్తేష్టదే రమణి! నందవరాగ్రహార
చాముండికాంబ జగదంబ మదంబ పాహి

శ్లో. అంబాం నందవరాగ్రహార నిలయాం చాముండి కాం త్వేంభజే"[1].

ఇదే గ్రంథంలోని ఒక చూర్ణికలో ...."శ్రీ మత్కాశికాపురాగ్రహార ధరాసుర సహాయ సమారాధనార్థ సమాగత నందవర పురాగ్రహార మహోద్యానవన మధ్యస్థల మణినికర విలాసాలయ స్వర్ణ సింహాసనా సీనే! నిఖిల లోక సంవిధానే!!...". అని నందవరం ప్రస్తావన వుంది.

'రసికులు నందపట్టణ ధరా మర వర్యులు సన్నుతింపగన్' అని కూడా నందవరీక ప్రశంసలో ఈ గ్రామ నామం వ్యవహరించబడి వుంది.

**(iii) నందివర్ధనపురం :**

నందరాజు పితామహుని పేరు నందివర్ధనుడనీ, ఆయన కాలాన్నే 'నందివర్ధనపురం'గా నందవరం వ్యవహరించబడినట్లు కొన్ని గ్రంథాలు పేర్కొన్నాయి.

గోపాలుని సుబ్బరామ కవి రచించిన శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యం రసవత్ప్రబంధం. అందులో మూడో ఆశ్వాసం నాలుగో సీస పద్యం ఎత్తు గీతిలో -

"నందివర్ధన భూజాని నయకలా వి
రాజమాన ప్రవర్ధన రాజధాని
క్రాలు విభవంబులకు నలకాపురంబు
ధన నిధానంబు నందివర్ధన పురంబు" అని ప్రస్తావనతోపాటు ఈ పురం వర్ణించబడింది.

ధర్మవరం పామిశెట్టి వేంకటేశం వీరుడు ఈ శతాబ్దం పూర్వార్థంలో రచించిన శ్రీ చౌడేశ్వరీ పురాణం అనే వచన గ్రంథంలోనూ ఇదే ప్రస్తావన వుంది....... పశ్చిమాంధ్ర మండలమున నహోబిలమునకును, మహానంది క్షేత్రమునకును సమీపమున నేర్పడి యిప్పుడు నందవరమను పేర బఱగుచున్న నంది వర్ధన పురంబను నొక పట్టణము..... (చతుర్థ ప్రకరణం .... పుట 29)

---

1. శ్రీ చౌడేశ్వరీ స్తోత్ర కదంబం - పరిష్కారం, సంపాదకీయం, శ్రీ వైద్యం వేంకటేశ్వరాచార్యులు; నందవరీక సంఘం - కర్నూలు 1995

**బి) నందవర వర్ణనలు**

చౌడేశ్వరీ సంబంధిత జానపద సాహిత్యంలో నందవర వర్ణనలు లేవు. శిష్ట సాహిత్యంలో చాముండికా విలాసము, నందవరీక ప్రశంస, చౌడేశ్వరీ స్తోత్ర కదంబం చాముండికా విలాసం (రంగయామాత్యుని రామకృష్ణ కవి) నందవర చరిత్ర, చౌడేశ్వరీ మహాత్య్యం, చౌడేశ్వరీ మహాత్య్యం (గుమ్మరాజు రామకవి) చౌడేశ్వరీ పురాణం, శ్రీ ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర వంటి మొదలైన కావ్యాల్లో నందవర వర్ణనలు చోటు చేసుకొన్నాయి. వీటిలో కొన్ని ప్రబంధ ధోరణిలో సాగాయి మరికొన్ని నందవరీక ప్రశంస చేస్తూ పరోక్షంగా నందవరాన్ని స్మరించాయి.

## ప్రబంధ ధోరణి

నందవర వర్ణన శిష్ట సాహిత్యంలో 10 గ్రంథాల్లో చేయబడింది. ఇవన్నీ 18వ శతాబ్దానికి చెందినవే. 18వ శతాబ్ది నుంచి వెలువడిన పద్య కావ్యాల్లో కూడా ప్రబంధ యుగ కవుల వర్ణనా పద్ధతి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రబంధాలలో పుర వర్ణన విధిగా వుంటుంది. కాబట్టి చౌడేశ్వరీ స్థల పురాణంతో సంబంధం వుండే కావ్యాలలో నందవరం వర్ణన ప్రబంధ వర్ణనా నిబంధనల ప్రకారం రచించబడింది.

గుమ్మరాజు రామకవి రచించిన చౌడేశ్వరీ మహాత్య్యంలో ప్రథమాశ్వాసం 7వ పుట నుండి 9వ పుట వరకు 12 పద్యాలలో విపులంగా కోట అగడ్త, నగర వీధులు, మేడలు, చాతుర్వర్ణాలు, చతురంగ బలగాలు, వేశ్యలు, ఉద్యాన వనాలు మొదలైనవి వర్ణించబడ్డాయి.

రంగయామాత్యుని రామకృష్ణకవి చాముండికా విలాసం మూడో ఆశ్వాసంలో నందవరం -

సీ॥ దేవ విమాన ప్రదీప్త కూబర చక్ర
  రమణీయ మణిగణ రథయుతంబు
నీలగిరి ప్రభా శ్రీ లాలితాకార
  శుండా ప్రచండ వేదండ గణము
రయజిత హరిహయ హయ పంచధారా వి
  భాసితార్య ప్రభా బంధురంబు (
బటు నిశితాయుధ ప్రకటత రార్భాట
  ఘటనా చమత్కార భట చయంబు

గీ. సుందరోద్యాన వనలతా శోభితంబు
రమ్య కమలా కరామిత రాజితంబు
నిత్య దేవోత్సవ క్రియా నిర్మలంబు
నాగరానంద కరము శ్రీ నందవరము - (118) అని వర్ణించబడి వుంది.

పై వర్ణనల వంటివి అన్నీ కేవలం కల్పితాలని చెప్పేందుకు వీలు లేదు. పూర్వం నందవరంలో కోట వున్నట్లు నేడు కూడ నందవరంలో శిధిలావశేషాలు కనిపిస్తున్నాయి. నందవరంలోని శిథిలమైన కోట అవశేషాలు, కోట దాటిన తర్వాత నేడు పొలాలుగా వున్న ప్రాంతాల్లో కూడ గ్రామం వుండినట్లు జనశ్రుతులేగాక నిశితంగా పరిశీలిస్తే అవశేషాలు కనిపిస్తాయి. దీనినిబట్టి నందవరం ఆనాడు పై వర్ణనా లక్షణాలలో కొన్నిటినైనా కలిగి వుంటుందనటానికి సందేహం లేదు. అయితే ఆనాటి నందవరపురం కాల వాహినీ గమనంలో ఎన్నో మార్పులు చేర్పులు చెందుతూ వచ్చిందనటం సత్యం దూరం కాదు. కనుక నందన చక్రవర్తి రాజధానిగా వుండిన నందవరానికి ఆనాడు రాజధానికి వుండదగిన వైభవం వుండి వుంటుంది. అయితే ఈ అంశాన్ని చారిత్రకంగా సిద్ధాంతీకరించేందుకు ఆధారాలు మృగ్యం.

## iii పుర వర్ణన మిషతో నందవరీక ప్రశంస

వేద పారంగతులు, మంత్ర శాస్త్ర నిష్ణాతులు, రాజనీతిజ్ఞులు, కవితా విశారదులు అయిన నందవరీకులు వుండటం వల్ల నందవరానికి ప్రశస్తి వచ్చినట్లు కొందరు కవులు వర్ణించారు.

నందవరీక ప్రశంసలో కొందరు సత్కవీశ్వరులుగా కొందరు నీతి కళా విశారదులుగాను కొందరు రాజ పూజితులుగా కొందరు వేద రహస్య పారగులుగా, కొందరు భోగ వాసవులుగా, కొందరు దానకళా ప్రవీణులుగా గుర్తించబడ్డారు. అసదృశ దాన వైఖరి నహర్పతి పుత్రులుగా బుద్ధి సంపదలో బిసరుహ సంభవులుగా, ఘన గభీర గుణంబుల దుగ్ధ వారిధులుగా, విలాసంలో ప్రసవశరులుగా, భాగ్యములో సురలోక నాయకులుగా నందవరీకులు ప్రశంసించబడ్డారు.

నందవరం వలన నందవరీకులకే కాక వారి వలన నందవరానికే ప్రశస్తి వచ్చినట్లు పై వర్ణనలో స్పష్టమౌతుంది.

### సి) అష్టపురాల ఆనందపురము

కం. శ్రీ నందన సమరూపుం
డానంద మయాం తరంగుఁడఖిల జనహితుం
డైనందు ( డనెడు నరవరు (
డా నంద వరంబు నేలు - నతి విభవమునన్[1]

నందవరానికి ఆనందవరం, ఆనందవరపురం అనే పేర్లు వున్నాయి. పైన పుటంకించిన పద్యంలో సూచన ప్రాయంగా ఈ పేరు కనిపిస్తుంది.

ఆనందవరాన్నీ, అష్టపురాల ఆనందవరం అని కూడా పిలిచేవారు. ఆనందపురం, అప్పలాపురం, తిమ్మాపురం, వెంకటాపురం, పండ్లాపురం, విఠలాపురం, తటాకపురం, (నేటి చెరువుపల్లి గ్రామం) అమ్మనాగాపురం, ఈ ఎనిమిది గ్రామాలకు నామ బంధాల్లో ద్వితీయావయికం 'పురం' అని వుంది. కాబట్టి ఈ అష్టపురాలను చారిత్రక ప్రాధాన్యం వుండే ఆనందపురంతో కలిపి" అష్టపురాల ఆనందపురం" అని పిలిచేవారు[2].

## 3.3.2 చరిత్రలో నందవరం

నందవరం ప్రస్తావన శాసనాల్లో, కైఫీయతుల్లో, చారిత్రక గ్రంథాల్లో కనిపిస్తోంది.

### ఎ) శాసనాల్లో నందవరం

నందవరంలో మొత్తం 11 శిలా శాసనాలున్నాయి. వాటిలో ప్రాచీనమైన శాసనం శా.శ 1214/క్రీ.శ. 1292 నాటిది. ఈ శాసనం చౌడేశ్వరీ ఆలయంలో పరచిన బండ పరపుపై వేయబడింది. చౌడేశ్వరీ భక్తులైన తొగట వారికి సంబంధించిన ఈ ధర్మ శాసనాన్ని అగశా (సా)లి వారు వేయించారు. శాసనస్థ విషయం ప్రస్తుతాంశానికి సంబంధించింది కాకపోయినా కూడా శాసన కాలాన్ని బట్టి క్రీ.శ. 1292 నాటికే నందవరం గ్రామంలో చౌడేశ్వరీ ఆలయం వుండిందనీ స్పష్టపరుస్తోంది. స్థల పురాణాల ప్రకారంగా చారిత్రక దృక్పథంతో చూస్తే 13వ శతాబ్ది నాటికే నందవరం గ్రామం వుందని తెలిపే శాసనం ఇదొక్కటే. అయితే దురదృష్టవశాత్తు భక్తాదులు ఈ శాసనం వేయబడిన

---

1. చౌడేశ్వరీ మహాత్మ్యము - గుమ్మరాజా రామకవి ప్రథమా శ్వాసం - పుట 9
2. ఆంధ్ర జ్యోతి 18-6-1994 శనివారం అష్టపురాల ఆనందవర పురం, నందవరం' స్పాట్ న్యూస్, బనగానపల్లి.

బండపై నూతనంగా పాలిష్ బండలు పరచి తమ ప్రగాఢ భక్తిని ప్రకటించటం వల్ల నందవరం ప్రాచీనతను చారిత్రకంగా తెలియజేసే ఈ శాసనం మరుగున పడిపోయింది.

నందవరంలో వున్న 11 శిలా శాసనాలలోనేగాక ఇతరత్ర గ్రామాలలో వేయబడిన శిలాశాసనాలలో కూడా కొన్నింటిలో నందవర గ్రామ ప్రస్తావన కనిపిస్తోంది. అయితే అవి అంత ప్రాచీనమైన శాసనాలు కావు. అలాంటి వాటిలో మచ్చుకొకటి -

చెన్నూరు పరగణె తాలూకు మ॥ కొప్పర్తి చెరువు తూము రాళ్ళ మీదనున్న శాసనం[1]లో నందవరాగ్రహారం పేరు కనిపిస్తోంది. ఆ శాసన కాలం శా.శ 1588 (క్రీ.శ. 1666)

## బి) కైఫీయతుల్లో నందవరం

నందవరం, అహోబిలం, మండగిరి, మోడీ లిపి, కైఫీయతులో, నందవరం ప్రస్తావన కనిపిస్తోంది.

### i) "నందవర అగ్రహార వృత్తాంతము[2]"

నందవరం కైఫీయత్‌లో నందవర గ్రామాన్ని గురించి వుంది. అయితే ఇందులో అధిక భాగం నందరాజును గురించి నందవరీకులను గురించి జనశ్రుతిలో వుండిన విషయాలు-శ్లోకాలుగా, పద్యాలుగా 'రికార్డు' చేయబడ్డాయి. దీనిలో నందవరాన్ని గురించిన చారిత్రక విశేషాలు దాదాపు లేవనే చెప్పవచ్చు.


### ii) అహోబిలం కైఫీయతు

ఈ కైఫీయతులో నందన చక్రవర్తి ప్రసక్తి కనిపిస్తోంది. అయితే దీనిలో నందవరాన్ని గురించిన చరిత్ర లేదు[3].

### iii) మండగిరి కైఫీయతు


దీంట్లో నందనుడను రాజా నందవరమను గ్రామమును కట్టించినట్లు వుంది[4]. ఈ ప్రస్తావన తప్ప గ్రామానికి సంబంధించిన వివరాలు ఇంతకన్న ఎక్కువ కనిపించవు. అయితే నందరాజా చరిత్ర కొంత కనిపిస్తోంది.

1. Tamil Nadu Govt. Oriental Series No. CLIX Published by Govt. of Tamil Nadu 1972.
2. "The Makenzis collections Vol : 149 Page 3 to 9" State Archives and Research Institute, Taranaka, Hyderabad
3. Sri Ahobila Swamy Temple (page 13) by P. Sitapati published by : The Director, Archaeology & Museums Govt. of A.P. 1982.
4. కర్నూలు మండల చరిత్రము (పుట) 8 "మూడవ ప్రకరణము" ధరణి రామచంద్రరావు




శిథిలమైన కోటభాగంలోని బురుజు - నందవరం.


(చౌడేశ్వరి శిలా విగ్రహం బురుజులో అమర్చబడింది)




శిథిలావశేషమైన రథం - నందవరం.




ఆలయం మంటపం వెలుపల ఉత్తర దిశ ప్రాకారం
వైపు బండపై వుండే శాసనం - నందవరం.




ఆలయ మండపంలోని బండ పరుపులో
కుడివైపు బండపై వుండే శాసనం - నందవరం.



చౌడేశ్వరీ ఆలయంలో పరచిన బండ పరుపులో
ఒక బండపై ఈ శాసనం వుంది - నందవరం.



చౌడేశ్వరీదేవి ఆలయ మండపంలో ఎడమవైపు
శిలా స్తంభంపై వుండే శాసనం నందవరం.



చౌడేశ్వరీదేవి ఆలయ మండపంలో స్తంభంపై
ఈ శాసనం ఉంది. నందవరం.



ఆలయ మండపంలో కుడివైపు శిలా స్తంభంపై
వుండే శాసనం - నందవరం.



ఆలయ మండపంలో కుడివైపు శిలా స్థంభంపై
మరోవైపు వుండే శాసనం - నందవరం.

**iv) మోడీ కైఫీయతు**[1]

ఇందులో నందన చక్రవర్తి, నందవరీక బ్రాహ్మణులను గురించి వుంది. కాని నందవర గ్రామ చరిత్ర లేదు. నందరాజు రాజధానిగా ఈ గ్రామం పేర్కొనబడింది.

**సి) చారిత్రక గ్రంథాల్లో నందవరం**

"ఆంధ్ర సారస్వత జిజ్ఞాసువులకు విజయనగర చరిత్ర పరిశోధకులకు అమూల్యమైన ఆధార గ్రంథం రామరాజీయము, రామరాజీయము చారిత్రక కావ్యము. దీనికి మరొక పేరు నరపతి విజయము. దీనిని రచించిన కవి..... అందుగుల వెంకట కవి లేక వెంక(గ)య్య .... రామ రాజీయం పదిహేడో శతాబ్దం ఉత్తరార్థంలో .... రచించినట్లు చెప్పవచ్చు[2]".

నందరాజు నందవర నిర్మాత అనీ, నందవరం రాజధాని అనీ, దాని కేంద్రంగా విస్తరించిన రాజ్యా భాగాన్ని గురించి రామ రాజీయం కింది విధంగా పేర్కొంది.

"నందక్ష్మా పాల వర్యుండు దనపేర నందపురంబను పురంబుఁ గావించి యది దనకు రాజధానిగా నసదృశ పరాక్రమంబున సేతు గోదావరీ పర్యంత మహీ మండలంబు నకంట కంబు ( గావించి యది దనకు నేలుబడిగా ( బ్రతిదిన విరచిత షోడశ మహాదాన తంత్రుండై ప్రతావ **నిర్జితాశేష** భూపాలుండై ప్రవర్ధమాన యశః కర్పూర పూరితా జాండ కరండుండై సకల విద్యా విశారదుండై పరగుచుండి'[3]

**3.3.3. ఫలితాంశం**

చౌడేశ్వరీ దేవికి సంబంధించిన పై గ్రంథాలలోని నందవరం వర్ణన, శాసనాలు, కైఫీయతులు, చారిత్రక గ్రంథాలు వీటిని దృష్టిలో వుంచుకుని నేటి నందవర గ్రామాన్ని, పరిసర ప్రాంతాలను నిశితంగా పరిశీలిస్తే అప్పట్లో - ప్రస్తుతం వున్న నందవరం గ్రామం, చుట్టూ ఆమడ దూరం వుండేదనీ, కాలక్రమేణా శిధిలమై పోతూ వచ్చిందనీ, గ్రామం వెలుపల చిన్న చిన్న బావులు అప్పట్లో గృహాల్లోనివనీ, గ్రామం వెలుపల వున్న శిధిలమైన కట్టడాలు కూడ వీటిని సూచిస్తాయనీ, ప్రస్తుతం గ్రామంలో వున్న కోట గోడలు బురుజు, పూడిపోయిన అగడ్తలు, నందన చక్రవర్తి పాలనను సూచిస్తాయని తెలుస్తోంది.

---

1. మద్రాసు ప్రాచ్య లిఖిత గ్రంథాలయం డి.నెం. 103.
2. ఉపోద్ఘాతము (పుట i.iv), డా॥ సి.వి. రామచంద్రరావు. రామరాజీయము. మానస పబ్లికేషన్స్ నెల్లూరు - 1995
3. రామరాజీయము (పుట 19, 20) వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ - మద్రాసు - 1923.

## 3.4 నందరాజు వంశావళి

నందవరాన్ని రాజధానిగా చేసుకుని పాలించిన నందరాజు వంశావళి - శాసనాలు, కైఫీయతులు, ఇతరత్ర చారిత్రక గ్రంథాల్లోనూ ఇవ్వబడింది. ఆయా గ్రంథాల్లోని శ్లోకాలు, పద్యాలు మొదలైన వాటిలో ఇవ్వబడ్డ వంశావళిని వరుసగా పొందుపరచడమైంది.

### 3.4.1. చౌడేశ్వరీ సాహిత్యంలో నందరాజు వంశావళి

కొన్ని సంస్కృత శ్లోకాల్లోనూ, చాముండికా విలాసం, చౌడేశ్వరీ మహాత్మ్యం (గోపాలుని సుబ్బరామ కవి), నందవరీక ప్రశంస, చౌడేశ్వరీ మహాత్మ్యం (గుమ్మ రాజు రామ కవి), చౌడేశ్వరులు, శ్రీ చౌడేశ్వరీ పురాణం (వచనం), శ్రీ ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర, నందవరీకుల ఇలువరుసజాబితా మొదలైన గ్రంథాలలో ఈ నందరాజు వంశావళి వుంది.

**i) సంస్కృత శ్లోకాలలో నందరాజు వంశావళి**

'పాండు రాజ కిరీటిశ్చ అభిమన్యుస్త తోచ్యతే
పరీక్షిత మహారాజ జనమే జయ భూపతి:
శతానీక ఇతిజ్ఞేయో తత్సుతో హరిమేధదత్
మహాక్షేమేంద్ర సోమేంద్రో ఉత్తుంగ భుజ వీవచ
తత్సుతో ధర్మ నిపుణో నంద భూపతి రుచ్యతే'

- నందవరీక ప్రశంస [1]

'పాండు రాజ సుత: పార్థోహ్యాభిమన్యుశ్చతత్సుత:
పరిక్షిస్తత్సుతో రాజా తత్సుతో జనమే జయ:
తత్సుతశ్చ శతానీక శక్రస్తై భావ సంయుత:
తత్సుత శ్చాశ్వ మేధశ్చ క్షేమేంద్రస్తత్సుతో బభౌ
సోమేంద్ర స్తత్సుత స్తస్య చోత్తుంగ భుజ నామక:
పుత్రో భూత్త స్య చక్రే శో నందో రాజా సుతో భవేత్'

- ప్రబంధ కల్పవల్లి [2]

---

1. సంపాదకుడు : వైద్యం వేంకటేశ్వరాచార్యులు. ప్రచురణ : నందవరీక సంఘం. నందవరం 1991. ఈ పుస్తకంలోని సంపాదకీయం వల్ల నందవరంలో లభించిన తాళపత్ర గ్రంథం ఈ శ్లోకాలకు మాతృక అని తెలుస్తుంది.
2. గుంటుపల్లి సోమయ్యగారి సంపాదకత్వాన వెలువడిన పత్రిక. లభించిన పత్రికలో ముద్రిత సంవత్సర పుట సంఖ్య లేవు.

పైన పేర్కొన్న శ్లోకాలను బట్టి నందరాజు వంశావళి ఈ విధంగా వుంటుంది.

1. పాండు రాజు
2. అర్జునుడు
3. అభిమన్యుడు
4. పరీక్షిత్తు
5. జనమే జయుడు
6. శతానీకుడు
7. హరిమేధుడు (అశ్వమేధుడు)*
8. మహా క్షేమేంద్రుడు
9. సోమేంద్రుడు
10. ఉత్తుంగ భుజుడు
11. నందరాజు

**ii) చాముండికా విలాసంలో నందరాజు వంశావళి**

18వ శతాబ్దాన రంగయామాత్యుని రామకృష్ణ కవి అనే నందవరీకి రచించిన ఈ కృతిలోని మూడవ ఆశ్వాసంలో 120 నుండి 129 వరకు వుండే గద్య పద్యాల్లో నందరాజు వంశావళి వర్ణించబడింది -

చంద్రుడు
|
బుధుడు
|
పూరూరవుడు
|
ఈ వంశంలో అనేకులు పుట్టారు.
అందులో
పాండురాజు
|
అర్జునుడు

---

* హరి = అశ్వం

అభిమన్యుడు
|
పరీక్షిత్తు
|
జనమేజయుడు
|
శతానీకుడు
|
అశ్వమేధ దత్తు
|
మహాక్షేముడు
|
సోమేందుడు
|
ఉత్తుంగ భుజుడు
|
భార్యలు : 1. చతురమతి + చారుమతి
|
నందరాజు

పూర్వోక్త సంస్కృత శ్లోకాలలో చెప్పబడ్డ వంశావళికి, చాముండికా విలాసంలోని వంశావళికి దాదాపు భేదం లేదనే చెప్పొచ్చు. అయితే చాముండికా విలాసంలో చంద్రుడు, బుధుడు, పురూరవుడు కూడా అధికంగా చెప్పబడ్డారు. అశ్వమేధ దత్తును కొందరు హరి దత్తు అని కూడా పేర్కొన్నారు. అలాగే క్షేమేంద్రుని కొందరు మహాక్షేమేంద్రుడని పేర్కొన్నారు. సోమేందుడు అనే పేరును సోమేంద్రుడు అని కూడా పేర్కోవటం జరిగింది. చాముండికా విలాసంలో ఉత్తుంగ భుజునికి ఇద్దరు భార్యలని పేర్కోబడింది. అందులో మొదటి భార్య చతురమతి సంతానమే నందరాజు.

### iii) చౌడేశ్వరీ మహాత్యం

ఈ గ్రంథంలో (తృతీయాశ్వాసం 9.19) నందరాజు వంశావళి చెప్పబడింది.

పరీక్షిన్మహారాజు సంతతిలో

|

నందివర్ధనుడు

|

ఉత్తుంగ భుజుడు

|

భార్యలు : 1. నందాదేవి 2. వసుమతి

|

నందరాజు

|

భార్య - సునంద (పాంచాల రాజపుత్రిక)

పై వంశవృక్షంలో పరీక్షిత్తు నుండి ఉత్తుంగభుజుని వరకు వుండే వంశపరంపర ఇవ్వలేదు. కాగా ఉత్తుంగ భుజుని తండ్రి పేరు పూర్వోక్త గ్రంథాల్లో సోమేంద్రుడు/సోమేందుడు అని వుండగా ఇందులో నందివర్ధనుడు అని పేర్కోబడింది. ఉత్తుంగ భుజుడికి ఇద్దరు భార్యలు ఉన్నట్లు చాముండికా విలాసంలోనూ వుంది. అయితే ఇందులోని వారి పేర్లు చాముండికా విలాసంలో ఇచ్చిన పేర్లు ఒకటిగా లేవు.

### iv) నందవరీక ప్రశంస'లోని సంస్కృత శ్లోకాల్లో

చెప్పబడ్డ వంశావళి తెలుగులో కూడ అనువాదం చేయబడింది.

సీ. అలపాండునకు క్రీడి యతనికి యభిమన్యు
డవల పరీక్షితు డతని సుతుడు
జనమే జయుడు వాని జని శతానీకుండు
మెరయ నతనికి నశ్వమేధ దత్తు
డతనికి క్షేమేంద్రు డతనికి సోమేంద్రు
డతనికి 'నుత్తుంగు' డతని వలన

సార్వభౌముడు నంద చక్రేశుడాతత
వైరి వీరుడు జనావన మురారి

..... ..... .......

- నందవరీక ప్రశంస

పూర్వోక్త సంస్కృత శ్లోకాల్లో పేర్కొబడ్డ పాండురాజు నుండి నందరాజు వరకు కనిపించే 11 మంది వ్యక్తులు అదే క్రమంలో పై పద్యంలో చెప్పబడ్డారు.

**v) చౌడేశ్వరీ మహాత్యం :**

ఈ శతాబ్ది పూర్వార్థంలో గుమ్మరాజు రామకవి రచించిన ఈ గ్రంథంలోని ప్రథమాశ్వాసంలో నందరాజు 'ఇందుకులోత్తంసు'[1] డనీ, ఉత్తుంగ భుజుడు నందాదేవి దంపతులకు పుత్రు[2]డనీ పేర్కొబడింది. ఇంతకు మినహా నందరాజు వంశావళి ఈ గ్రంథంలో పేర్కొలేదు.

**vi) చౌడేశ్వరులు**

ఈ పద్య కావ్యం ప్రథమా శ్వాసం 24-29 పద్యాల్లో నందరాజు వంశాన్ని గురించి వుంది.

చంద్రవంశం
|
పాండురాజు
|
అర్జునుడు
|
పరీక్షిత్తు
|
జనమే జయుడు
|
శతానీకుడు

1. బ్రిటానియా ముద్రాక్షరశాల, మదనపల్లి 1935. పుట - 10
2. బ్రిటానియా ముద్రాక్షరశాల, మదనపల్లి 1935. పుట - 11

అశ్వమేధ దత్తు

ఈతని వంశపరంపరలో

|

ఉత్తుంగ భుజుడు

|

నందరాజు

**vii) శ్రీ చౌడేశ్వరీ పురాణం (వచనం) :**

ఈ శతాబ్దం పూర్వార్థంలో వుండిన ప్రముఖ న్యాయవాది పామిశెట్టి వేంకటేశం వీరుడు ఈ గ్రంథాన్ని రచించాడు. ఇతడు చారిత్రకాంశాలను చెప్పేందుకు కొంత పరిశోధన చేసినట్లు గ్రంథ పీఠికలో తెలిపాడు. చౌడేశ్వరీ పురాణ కథను నన్నయభట్టు విరచితంగా ప్రచారం పొందిన శ్రీ చౌడేశ్వరీ విలాసం నుండి రంగయామాత్యుని రామకృష్ణ కవి విరచిత చాముండికా విలాసం నుండి స్వీకరించినట్లు కూడా పీఠికలో తెలిపాడు. కాగా చారిత్రకాంశాలను గురించి అతడు పరిశోధించింది నందరాజు చరిత్రను గురించి అని అవగతమౌతుంది. అందుకు ఆయన తనకు పూర్వపు తాళపత్ర గ్రంథాలు, శాసనాలు, చౌడేశ్వరీ పద్యాలు మొదలైనవి మిక్కిలి సాయమొనర్చినవి అని పీఠికలో తెలిపాడు.

నందరాజును గురించి చతుర్థ ప్రకరణంలో[1] రాశాడు.

చంద్రవంశం

జనమే జయుడి అనంతరం అతడి వంశ పరంపరలో

క్రీ.శ. 11వ శతాబ్దం ప్రారంభంలో

నందివర్ధనుడు

|

ఉత్తుంగ భుజుడు

భార్యలు : 1. నందాదేవి, 2. వసుమతి

1. పుటలు 29-47

నంద భూపాలుడు

భార్య : సునంద (పాంచాలరాజు చంద్రకేతు మహారాజ పుత్రిక)

**viii) శ్రీ చౌడేశ్వరీ దేవి చరిత్ర (వచనం) :**

ఈ గ్రంథంలో చెప్పిన నందరాజు వంశావళి రంగయామాత్యుని రామకృష్ణకవి కృత చాముండికావిలాసం ఆధారంగా రాయబడింది[1]. చాముండికా విలాసంలోని నందరాజు వంశావళి వెనుకటి పుటల్లో ఇవ్వబడింది.

**ix) శ్రీ ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర (గద్య పద్యాత్మకం)**

ఈ గ్రంథంలో ఇచ్చిన నందరాజు వంశావళి సారాంశం ఇలా వుంది -

చంద్రవంశంలో

పాండురాజు సంతతి

|

ఉత్తుంగ భుజాడు

నందరాజు

ఖ

**x) వందవరీకుల ఇలు వరుస జాబితా[2] :**

ఈ పుస్తకంలో చంద్రవంశపు రాజుల పట్టిక ఈవిధంగా ఇవ్వబడింది.

| వ.సం. | సంవత్సరములు | రాజుగారల పేర్లు | నివాసము |
|---|---|---|---|
| 1. | 36 | ధర్మరాజు గారు | హస్తినాపురము |
| 2. | 60 | పరీక్షిన్మహారాజు | హస్తినాపురము |
| 3. | 30 | జనమేజయుడు | హస్తినాపురము |
| 4. | 10 | శంఖ శతానీకుడు | హస్తినాపురము |


1. ఈ విషయం గ్రంథకర్త గారే పరిశోధకునికి తెలిపారు.
2. సేకరణ దంతముంజా సుబ్రహ్మణ్యా శర్మ, రాజంపేట, కడపజిల్లా. నందవరీక సంఘం - నందవరం 1985.

| | | | |
|---|---|---|---|
| 5. | 184 | భల్లాణ రాజా | -హస్తినాపురము |
| 6. | 182 | శూద్రక మహారాజా | హస్తినాపురము |
| 7. | 25. | క్షేమాంకుడు | హస్తినాపురము |
| 8. | 40 | విజయార్క్కుడు | హస్తినాపురము |
| 9. | 43 | విష్ణువర్ధనుడు రాజరాజనరేంద్రుడు | రాజమహేంద్రవరం |
| 10. | 32 | సోమేంద్రుడు | రాజమహేంద్రవరం |
| 11. | 63 | చంద్రగుప్త మహారాజా | శ్రీశైలము |
| 12. | 40 | ఉత్తుంగభుజ మహారాజా | శ్రీశైలము |
| 13. | 59 | నంద మహారాజా | నందవరము |

పై రాజుల పరంపరలో రాజ్యాభిషిక్తులైన వారి పేర్లు మాత్రమే వున్నాయి. ధర్మరాజా తర్వాత రాజ్యాభికషిక్తుడైనవాడు పరీక్షిత్తు. అతని తండ్రి అర్జునుడు రాజ్యాభిషిక్తుడు కాడు. అందువల్ల అతడి పేరు పేర్కోలేదని అర్థమౌతోంది[1].

వివిధ రచనల్లోని పైన పేర్కొన్న నందరాజు వంశావళిలో కొందరి వ్యక్తుల పేర్లు కొన్నింటిలో అధికంగా వున్నాయి. కాగా కొందరి పేర్లు పరస్పర విరుద్ధంగా వున్నాయి. మచ్చుకు ధర్మరాజా నుండి నందరాజా వరకు కొన్నింటిలో పదకొండు మంది వుండగా మరి కొన్నింటిలో పదమూడు మంది వున్నారు. నందరాజా తాత పేరును కొందరు సోమేంద్రుడు సోమేందుడని పేర్కొనగా మరి కొందరు నందివర్ధనుడని చెప్పారు.

1. గుంటుపల్లి సోమయ్యగారి సంపాదకత్వాన వెలువడిన "ప్రబంధ కల్పవల్లి" అనే పత్రికలో (లభించిన పత్రికలో ముద్రితాది వివరాలు వుండే కాగితాలు పోయినవి) "రాయన మంత్రి భాస్కర చరిత్రము" ప్రచురితమైంది. అదులో పాలకుల పరంపరను వారి పాలనా కాలాన్ని వారి రాజధానుల పేర్లను పేర్కొనడమైంది. అందులో నందరాజు తర్వాతి వివరాలు ఈవిధంగా ఉన్నాయి.



పాలకుల పరంపరను కొందరు సంతాన పరంపరను కొందరు చెప్పినట్లు అవగతమౌతోంది. అయితే నందరాజు తండ్రి పేరు ఉత్తుంగభుజుడు అనీ అతడు పాండవుల పరంపరలోని వాడనీ చంద్ర వంశీయుడనీ చెప్పటంలో మాత్రం అందరూ ఏకాభిప్రాయాన్నే వ్యక్తం చేశారు.

### 3.4.2 శాసనాధారంగా నందరాజు వంశావళి

నందవరాన్ని రాజధానిగా చేసుకుని రాజ్య పాలనం చేసిన నందరాజు వేయించిన శాసనాలు కానీ లేదా అతని సమకాలీన శాసనాలు కానీ ఇంతవరకూ ఏవీ దొరకలేదు. సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు మల్లంపల్లి సోమశేఖర శర్మగారు నందన చక్రవర్తిని గురించి "ఆంధ్రదేశ చరిత్రలో చారిత్రక వ్యక్తి అగునా? కాదా? యని అనుమానింపదగిన వారిలో ఇతడొకడు. ఇతనిని గురించి పరంపరాగతముగవచ్చు గాథలు కట్టు కథలేగాని ఇతని శాసనము లేవియు దొరకలేదు. గాథలననుసరించి ఈతడు చంద్రవంశ క్షత్రియుడు అభిమన్యు, పరీక్షితుల సంతతిలోని ఉత్తుంగభుజుని కుమారుడు కందనోలు సీమలోని నందవరమితని రాజధాని" అని రాశారు[1].

నందన చక్రవర్తి వేయించిన శాసనాలూ గానీ లేదా **ఆతడి** ప్రస్తావన వుండే సమకాలీన శాసనాలు కానీ ఏవీ లభించకున్నా ఆరవీటి **రాజుల** దాన శాసనాలలో నందరాజు పేరు కనిపిస్తోంది. ఆరవీటి రాజుల పూర్వీకుడుగా **నం**దరాజు ఆ దాన శాసనాలలో కనిపిస్తాడు. నందరాజు చంద్రవంశీయుడని పూర్వోక్త ఉప శీర్షికలోసాహిత్యాధారంగా పేర్కొనబడింది. ఆరవీటి రాజులు "సోమవంశీయు"లని వివిధ శాసనాలవల్ల, చారిత్రక గ్రంథాల వల్ల వారి పోషణలోని కవుల రచనలవల్ల నిర్ధారితమైంది. "సోమ" అనే శబ్దానికి "చంద్ర" అనే అర్థం కూడా వుంది. ఈ శబ్దార్థాల వల్లనేగాక కొన్ని శాసనాలలోని ఆరవీటి రాజుల వంశావళిలో చంద్రుడు - పాండురాజు - అర్జునుడు - అభిమన్యుడు - పరీక్షిత్తు - ఆ సంతతి పరంపరలో నందరాజు - చాళుక్యుడు - ఆరవీటి రాజులు పేర్కొనబడ్డారు. చంద్రుడి తండ్రి పేరు "అత్రి" ఆరవీటి వారు చంద్ర వంశీయులు. కనుక వీరు తమ గోత్రాన్ని ఆత్రేయ గోత్రంగా కూడా శాసనాదుల్లో పేర్కొన్నారు.

నందరాజు పేరును తమ పూర్వ వంశావళిలో పేర్కొన్న ఆరవీటి రాజుల దాన శాసనాలు కొన్ని కనిపిస్తాయి. ఆ శాసనాలలోని ఆరవీటి వారి పూర్వులను గురించిన

1. విజ్ఞాన సర్వస్వము 4వ సంపుటం - పుట 860 తెలుగు భాకషా సమితి - 1961

శ్లోకాలు ఎన్నో శాసనాలలో కొద్ది పాఠ భేదాలతో యథాతథంగానే కనిపిస్తున్నాయి. అలాంటి శాసనాలలో మచ్చుకు ఒకటి -

"జయతి క్షీర జలధేర్జాతం సంధ్యేక్షణం హరేః ।
ఆలంబనం చకోరాణామ యరాయుష్కరం మహః ॥ ౪

పౌత్రస్తస్య పురూరవా బుధసుత స్త స్యాయు రస్యాత్మజ
స్సంజజ్ఞే నహూషోయయాతి రభవత్తస్మాచ్చ పూరుస్తతః
తద్వంశౌ భరతో బభూవ నృపతి స్తత్సంతతా శంతను
స్తత్పుర్యో విజయో ౭ భిరన్యు రుద భూస్తస్మాత్పరీక్షిత్తతః ౫

నంద స్తస్యాష్టమో భూత్సమజని నవమస్తస్య రాజ్ఞ చ్ఛళుక్య
క్ష్మాపస్తత్సప్తమ శ్రీపతి రుచి రభవ ద్రాజ పూర్వో నరేంద్రః
తస్మా సీద్బిజ్జనేంద్రో దశమ ఇహన్నపో వీర హెమ్మాళిరాయ
స్తార్తీయీకో మురారిః కృతనతి రుదభూత్తస్య మాయాపురీశః ౬

తత్తుర్యోజని తాత పిన్నమ మహీపాలో నిజాలోకన
త్రస్తా మిత్ర గణస్తతో జని హరన్ దుర్గాశి సప్తాహితేత్
అప్తా కేన స సోమదేవ నృపతిః తస్మ్యైవజజ్ఞోసుతో
వీరో రాఘవ దేవరా డితి తతః శ్రీపెన్నమో భూభృతః ౭

ఆరవీటి నగరీ విభూర భూద
త్తస్య బుక్క ధరణీ పతి స్సుతః
యేన సాళువ నృసింహ రాజ్యమ
ప్యేధ మాన మహసా స్వకీ ( స్థిరీ ( కృతం "[1] ౮

పై శాసనంలోని ౪౪వ శ్లోకంలో 'రామగ్రహాపయోధీందు గణితేశకవత్సరే'

1. శతాధిక శ్లోకాలున్న ఈ తామ్ర శాసనం ఐదు రాగి రేకుల్లో పెనగలూరి అగ్రహారీకుల వద్ద వుండింది. శాసనం నాగర లిపిలో వేయబడింది. ఈ శాసనం ముద్రితం - కడప జిల్లా శాసనములు వగయిరా (పుట 741 - 758) Tamil Nadu Govt. Oriental Series CLIV - 1972 ప్రస్తుతానికి ఉపయోగపడే ౪ నుండి ౮ శ్లోకాలు మాత్రం పైన ఉదాహరించబడ్డాయి.

అని వుంది. దీనిని బట్టి ఈ శాసన కాలం శా.శ. 1491 (క్రీ.శ. 1569) అని స్పష్టమౌతోంది[1].

పై శాసనాన్ని బట్టి నందరాజు వంశావళి ఈవిధంగా వుంటుంది -

చంద్రుడు
|
బుధుడు
|
పురూరవుడు
|
ఆయువు
|
నహూషుడు

యయాతి
|
పూరుడు
|
ఈ వంశంలో
భరతుడు
|
ఈ సంతతిలో
|
శంతనుడు
|
ఈ పరంపరలో
అర్జునుడు

1. పల్లెపాడు కరణం ప్రథమశాఖ శివరాముడు దగ్గర వున్న నాగర లిపి తామ్ర శాసనంలోను ఆరవీటి వారి వంశావళి పేర్కొబడింది. ఆ శాసనంలోనూ పై శ్లోకాలు కనిపిస్తాయి. అయితే ఆ శాసన కాలం శా.శ. 1511 (క్రీ.శ. 1589) ఆ శాసనం కూడ "కడప జిల్లా శాసనములు వగయిరా"లో (పుటలు 577-586) ముద్రితం.

అభిమన్యుడు
|
పరీక్షితు
ఇతనికి ఎనిమిదవ
తరమువాడుగా
జన్మించాడు
నందరాజు
నందుని నుండి తొమ్మిదో
తరంలో
|
చళుక్యుడు
ఇతని సంతతిలో
|
బిజ్జలుడు
ఇతని పరంపరలో
|
వీరహెమ్మాళియరాయలు
|
తాత పిన్నమ
|
సోమదేవరాజు
|
రాఘవ దేవరాజు
|
పిన్నమ
|
బుక్కరాజు

అనేక శాసనాల్లో పై వంశావళి పేర్కొనబడింది. ఈ వంశావళిని రామరాజీయం అనే సుప్రసిద్ధ చారిత్రక గ్రంథం కూడా పేర్కొనింది.

### 3.4.3 కైఫీయతుల్లో నందరాజు వంశావళి

మెకంజీ సమకూర్చిన నందవరం, అహోబిలం, మండగిరి కైఫీయతుల్లో నందరాజు వంశావళి ఇవ్వబడింది. వాటిలో కూడ ఈ శీర్షిక మొదట్లో **ఉటంకించిన** సంస్కృత శ్లోకాలలోని వంశావళినే ఇవ్వడమైంది.

### 3.4.4 ఇతరత్ర చారిత్రక గ్రంథాలలో నందరాజు వంశావళి

A Treatise on Nandavariks, రామరాజీయం అనే చారిత్రక గ్రంథాల్లో ఈ వంశావళి ఉటంకించ బడింది.

**౧) A Treatise on Nandavariks :**

ఈ గ్రంథంలో కూడా దాదాపు పైన పేర్కొన్న వం**శావళి ఇ**వ్వబడింది. అయితే అశ్వమేధదత్తు తండ్రి పేరు ఇందులో 'ధన్వ' అని పేర్కొ**బడింది.**

Pandu
|
Kiriti
|
Abhimanya
|
Parikshit
|
Janame Jaya
|
Satanika
|
Dhanua
|
Aswamedhadatha
|
Kshemendra

Somendra
|
Uttunga Bhuja
|
Nanda (na)

పై వంశావళిని పేర్కొన్న తర్వాత గ్రంథకర్త 'The genealogy as given above therefore seems to be only of important Kings in the line' అని పేర్కోవటం ముఖ్యంగా గమనించదగ్గ అంశం.

## బి) రామ రాజీయము (నరపతి విజయము)

విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన సంగమ, సాళువ, తుళువ, ఆరవీటి అనే నాల్గు వంశాల్లో చివరిదైన ఆరవీటి వంశం శాఖోపశాఖలుగా విస్తరిల్లింది. ఆరవీటి రాజుల వంశంలోని పూర్వుల పరంపరను శతాధికమైన తరాల నుంచి చెప్పిన ఏకైక చారిత్రాత్మక గ్రంథం "రామ రాజీయం" ఈ చారిత్రక కావ్యానికి మరో పేరు "నరపతి విజయము" దీనిని రచించిన కవి అందుగుల వెంకయ్య. రామ రాజీయ రచనకు ప్రేరకుడు ఆరవీటి వంశీయుడైన కోదండ రామరాజు. ఇతడు 17వ శతాబ్దం వుత్తరార్ధంలో కూడా వున్నాడు. రామ రాజీయాన్ని అందుగుల వెంకయ్య 17వ శతాబ్దం వుత్తరార్థంలో రచించి వుంటాడని పరిశోధక పండితులు నిర్ణయించారు[1]. ఈ గ్రంథంలో చెప్పిన ఆరవీటి రాజుల పూర్వీకుల పరంపరలో ప్రస్తుత శీర్షికలో చర్చించబడుతున్న నందరాజును గురించి ఈవిధంగా వుంది - "

"వ ....... నందక్ష్మాపాల వర్యుండు దనపేర నందవరంబను పురంబుగావించి యది దనకు రాజధానిగా నసదృశ పరాక్రమంబున సేతు గోదావరీ పర్యంత మహీ మండలంబు నకంటకంబు గావించిఆ యది దనకు నేలుబడిగా బ్రతిదిన విరచిత షోడశ మహాదాన పరతంత్రుడై ప్రతాప నిర్జితా శేష భూపాలుండై ప్రవర్ధమాన యశః కర్పూర పూరితా జాండ కరండుండై సకల విద్యా విశారదుండై పరుగు చుండి - 158

1. "రామరాజీయము" ఉపోద్ఘాతము (పుట VI) డా॥ సి.వి. రామచంద్రరావు 1995 మానస పబ్లికేషన్స్, నెల్లూరు

తే. అహరహము యోగ పాదుకా మహిమచే సు
రాపగను స్నానమొనరించి యరుగుదెంచు
చున్నచో వేడుకొని సతి యొక్క నాడు
వెంట నంటిన నంద భూవిభుడు ననియె - 159

కం. సతితో నిటువలె నంద
క్షితిపాలుడు గాశికేగి చేసెను స్నానం
బతివ రజస్వల యైనను
గతి మునుపటి వలెను బాదుకలు లేకున్నన్ - 160

కం. చింతించి నందు డట దన
చెంతను గల పంచశతముక్షితి సురులకునే
కాంతమున దెలిపె దన వృ
త్తాంతము వారందు కాత్మ నలరుచు బతితోన్ - 161

కం. మంచిదిగా **కవవీశ్వర**
పంచాస్యా **భూమి సు**రుల ప్రార్థన వృథగా
వించునె నీ వేలెడు పుర
మంచిత గతి మా కొపంగుమన నిత్తుననెన్ - 162

కం. వారందుకు నొడబడియా
భూరమణుని నారితోన పురిదొంటి గతిన్
జేర గమహిమం జేసిరి
యా రాజీవోద్భవాన్వయావళి యంతన్ - 163

కం. చనుదెంచి నంద మహిపతి
తనపురమా ద్విజుల కొసగి తానొండు పురం
బున నిలిచి యేలె ధారుణి
జన సన్నుతు లెసగ సకల సౌఖ్యోన్నతుడై - 164

న. ఆ నంద మహీమండలేశ్వరునకు దొమ్మిదవ వాడై
చళుక్య భూపాలుండు దయించె .............. - 165

యోగ వాగాల వల్ల కాశీకి వెళ్ళటం, తిరుగు ప్రయాణంలో యోగవాగాలు పనిచేయపోవటం, కాశీలోని విప్రుల సహకారం వల్ల నందవరానికి తిరిగి రావటం మొదలైన జనశ్రుతుల్లోని విషయాలతో సంబంధం కలిగిన నందరాజే పై పద్య గద్యాల్లో వర్ణింపబడినట్లు స్పష్టంగా తెలుస్తోంది.

నందరాజుకు తొమ్మిదో తరం వాడుగా చాళుక్య భూపాలుని పేరు పూర్వోక్త ఉదాహరణలో వుంది. నందరాజు చంద్రవంశీయుడు. చాళుక్య రాజులు కూడా చంద్రవంశీయులే. చాళుక్య రాజులలో ఒకడైన రాజరాజ నరేంద్రుడు నన్నయభట్టు చేత తెలుగులో భారతాన్ని రచింపజేశాడు. అందుకు ప్రధాన కారణంగా రాజరాజనరేంద్రుని మాటలుగా భారతంలో ఈవిధంగా చెప్పబడింది -

"చ. హిమకరు దొట్టి పూరు భరతేశ కురు ప్రభు పాండు భూపతుల్
క్రమమున వంశకర్తలనగా మహి నొప్పిన యస్మదీయ వం
శమున బ్రసిద్ధులై విమల సద్గుణ శోభితులైన పాండవో
త్తముల చరిత్ర నాకు సతతంబు వినంగ నభీష్ట మెమ్మెయిన్"

ఆది పర్వము - 1 - 14

అదే విధంగా రాజరాజ నరేంద్రుని వంశపరంపరలో కోదండ రామరాజు అనే పాలకుడు అందుగుల వెంకయ్య అనే కవి వర్యునితో తన వంశీయులైన రాజులను గురించి సంక్షేపంగా ఒక కృతి రచించమంటాడు.

క. కన్నంత బుధుల చేతను
విన్నంతయు నంధ్రభాష వివరింపబడెన్
జెన్నల రగ భారతమా
నన్నయ భట్టాది కవి జనంబుల చేతన్ - 24

క. ఆవిద్వత్కవులాదిగ
భూవలయంబందు గలుగు పూర్వ కవీంద్రుల్
మా వంశజులగు రాజుల
నే విధమున జెప్పినారొ యితర కృతులలోన్ - 25

క. నీవును సంక్షేపముగా
నా విధమును దెలసి పేరు లాఘన చర్యల్
గావింపుము కృతి రూపము
గా వినవలెననెడు వాంఛ గలిగెను మాకున్ - 26

- రామ రాజీయము.

రామ రాజీయములో వర్ణించబడిన చంద్రవంశపు రాజుల వంశవృక్షము నారాయణునితో ప్రారంభమై, కోదండ రామరాజు వరకు వుంది. ఈ వంశవృక్షాన్ని ప్రస్తుత పరిశోధనకుపయోగించుకొనటానికి మూడు భాగాలుగా చేయవచ్చు.
i) నారాయణుని నుండి పాండవుల వరకు ii) పాండవుల నుండి నందరాజు వరకు iii) నందరాజు నుండి నేటి వరకు. ఈ మూడు భాగాలలో మొదటి భాగము అనగా నారాయణుని నుండి పాండవుల వరకు వుండే వంశ వృక్షం ప్రస్తుత పరిశోధనకు ఉపయోగించదు. కనుక ఆ భాగం పేర్కోలేదు. ఇక నందరాజు కాల నిర్ణయానికి, మరికొన్ని సందేహాల సమాధానాలకు పాండవుల నుండి నేటి వరకు లభిస్తున్న వంశ వృక్షాన్ని ప్రస్తుతం పేర్కోవటం జరిగింది. ఆ వంశ వృక్షాన్ని నందరాజు పూర్వుల వంశ వృక్షం నందరాజు తదనంతర వంశవృక్షం[1]. అని రెండు భాగాలుగా పేర్కోవచ్చు.

**i) నందరాజు పూర్వుల వంశవృక్షం***

1. పరీక్షిత్తు - భార్య మాద్రి (ఉత్తరుని పుత్రి) 122-125
|
2. జనమే జయుడు - భార్య వపుష్ట 125-129
|
3. శంఖుడు    శతానీకుడు - భార్య విదేహ పుత్రి 129-132
|
4. సహస్రానీకుడు 132-135
|
5. అశ్వ మేధజుడు 135

1. నందరాజు తదనంతర వంశవృక్షంలో ఔకు తిమ్మరాజు వరకు వుండే వంశావళి రామరాజీయంలోనిదే. అక్కడి నుండి నేటి వరకు పేర్కొన్న వంశావళి ఇతరాత్రా ఆధారాల వల్ల రూపొందించబడింది.

* ఈ వంశ వృక్షంలోని వ్యక్తుల పేర్ల ప్రక్కన ఇవ్వబడిన అంకెలు ఆ వ్యక్తులను గురించి రామ రాజీయంలో చెప్పిన పద్య/గద్య క్రమ సంఖ్యను సూచిస్తుంది.

6. అవిశన కృష్ణుడు 135 - 137

|

7. చక్రుడు 137 - 141

|

8. చిత్ర రథుడు 142 - 143

|

9. బహురథుడు 143

|

10. వృష్టి మథుడు 143

|

11. సుషేణుడు 144 - 146

|

12. సునిభుడు 146

|

13. నృచక్షుడు 146 - 147

|

14. నలుడు 147 - 149

|

15. పరిప్లవుడు 149 - 151

|

16. మేధావి 151 - 152

|

17. సునయుడు 152

|

18. నృపంజయుడు 153

|

19. దూర్వుడు 153

|

20. విమి 153 - 154

21. బృహద్రధుడు 154

22. సుదాసు 154 - 155

23. శతానీకుడు 155

24. దుర్దముడు 155

25. విహీన కరుడు 155

26. దండపాణి 155

27. నిమి 155

28. క్షేముడు 155

29. బృహత్ క్షత్రుడు

బృహద్రధుడు 155

30. పురంజయుడు 155

31. శిశునాగవర్ధనుడు 155

32. శృంగుడు 156

33. కాకవర్ణుడు 156

34. క్షేమవర్మ 156

35. సుక్షేత్రుడు 157

36. విధిసారుడు 157

37. బర్భకుడు 157

38. వాజనేయుడు 157

39. నందివర్ధనుడు 157

40. మహానంది 157

41. శిశునాగుడు 157

42. సుజ్యాడు 157

43. వసువు 157

44. భద్రకుడు 157

|

45. పుళిందుడు 157

|

46. ఘోషుడు 157

|

47. ద్విపి మిత్రుడు 158

|

48. భగవంతుడు 158

49. దేవభూమి 158

|

50. భూమిత్రుడు 158

51. నారాయణుడు 158

52. సుశర్మ కృష్ణుడు

53. శ్రీశాంతతనుడు 158

54. పౌర్ణమాసుడు 158

55. లంబోదరుడు 158

56. బలిశుడు 158

57. మేఘుడు 158

58. స్వాతి 158

59. దండమానుడు 158

60. అరిష్ట కర్ముడు 158

61. హాతీయుడు 158

62. తిలకుడు 158

63. పుషి తోరుడు 158

64. సునందుడు 158

65. వృకుడు 158

66. జటకుడు 158

67. వినపాతి 158

68. అరిదమనుడు 158

69. గోమతి 158

70. పురిముడు 158

71. శ్వేతుడు 158

72. వేతాసితుడు 158

73. స్కందుడు 158

74. యజ్ఞశాంతుడు 158

75. విజయుడు 158

76. చంద్రబీజుడు 158

77. మనువు 158

78. మనువు 158

79. భూతనంది 158

80. నంది 158

81. శిశునంది యశోనంది 158

వీరి ఇద్దరికి 14 మంది సంతానం. వారిలో 7 మంది కోసలా ధీశులైనారు, మిగతా 7 మంది ఆంధ్రదేశాధీశులైనారు. ఆంధ్ర దేశాధీశులైన 7 మందిలో ఒకడు నందపురాన్ని నిర్మించుకున్నాడు. అతడే నందుడు (నందన చక్రవర్తి) 158 - 165

**ii) నందరాజు తదనంతర వంశావళి**

నందరాజు 158 - 165

ఇతనికి తొమ్మిదవ తరంలో

|

చళుక్య భూపాలుడు

ఇతని వంశీయులు కొందరు పాలించారు

వారిలో

బిజ్జలుడు (కల్యాణపుర ప్రభువు (12వ శతాబ్దం)) 166 - 169

|

పేరు తెలియదు 169

|

వీర హొమ్మాళియ రాయలు (బిజ్జలుని మనువడు) 169

|

తాత పిన్నమరాజు 172-177

సోమదేవరాజు 178 - 186

|

రాఘవేంద్రుడు 187 - 192

|

పిన్నశౌరి 193 - 198

|

(క్రీ.శ. 1509) బుక్కరాజు 199 - 206

భార్యలు : 1. అబ్బళదేవి + 2. బళ్ళాదేవి

(నందేల) సింగవిభుడు — రామరాజు (కందనవోలు)

1. (ఔకు) తిమ్మరాజు
2. (ఆదవాని) కొండ్రాజు
ప్రస్తుతం అనవసరం కనుక ఈ శాఖ పరంపరను గుర్తించలేదు.
3. (కర్ణాటక) శ్రీరంగరాజు

కోనరాజు — తిమ్మరాజు — రామరాజు (1541-1565) ( శ్రీకృష్ణదేవరాయల అల్లుడితడు అళియ రామరాయలుగా ప్రసిద్ధుడు) — తిరుమలరాయలు (వసు చరిత్ర కృతి భర్త) — వేంకటాద్రి (కందనవోలు పాలకుడు)

రామరాజు — శ్రీరంగరాజు

వేంకటరాజు — గోపాలరాజు

నల్లతిమ్మరాజు (1459 పట్టాభిషేకం 1477 వరకు పాలన) — ఎఱ్రతిమ్మరాజు — ఆనాథరాజు — అప్పలరాజు — ఓబుళపతిరాజు

నల్లతిమ్మరాజు తర్వాత అతని సోదరుడు ఎఱ్ర తిమ్మరాజు ఏలిక అయ్యాడు అతని తర్వాత

రఘునాధ రాజు

పెదకృష్ణమ రాజు

చినకృష్ణమ రాజు

ఇతని తర్వాత ఓబుళపతి రాజు పాలించాడు అతని తర్వాత

|

నరసింహరాజు

|

రఘునాధ రాజు

|

రాఘవ రాజు

|

(1690 - 1693) వేంకట నారసింహరాజు

|

(1707 వరకు) నంద్యాల నారాయణ రాజు (దత్త పుత్రుడు)

|

(1707 - 1740) వేంకట నారసింహరాజు

|

(1780 - 1815) నారాయణ రాజు

|

ఓబులపతి రాజు

|

(1840 వరకు) నారాయణ రాజు (ఇతడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సమకాలికుడు, అతనికి సహాయకుడు)

|

తిమ్మరాజు - కిచ్చమ్మ

|

(1959 - 60) వీరరాఘవరాజు

|

(1980 ప్రాంతాన తిమ్మరాజు మరణించాడు)

### 3.4.5 నందరాజు కుటుంబం

ఈ శీర్షికలో నందరాజు తాత తల్లిదండ్రులు, భార్య/లు గురించి ఇవ్వడమైంది.

#### ఎ) నందరాజుగారి తాతగారు

సందేహానికి తావులేకుండా స్పష్టంగా నందరాజుగారి పితామహుడి పేరును పేర్కొన్న రచనలు (1) గోపాలుని సుబ్బరామకవిగారి చౌడేశ్వరీ మహాత్మ్యం.

పామిశెట్టి వేంకటేశం వీరుడిగారి శ్రీ చౌడేశ్వరీ పురాణం, సుప్రసిద్ధ చారిత్రక గ్రంథమైన అందుగుల వెంకయ్యగారి రామ రాజీయం ఈ మూడింటిలో మొదటి రెండు రచనలు నందరాజు తాతగారి పేరు నందివర్ధన రాజు అని పేర్కొగా, మూడవ రచన 'నంది' అని సంక్షిప్త రూపంలో నందరాజు తాతగారి పేరు పేర్కొంది.

శ్రీ చౌడేశ్వరీ పురాణం, రామరాజీయం రచనలలో వున్న పేరే గోపాలుని సుబ్బరామకవి గారు చౌడేశ్వరీ మహాత్మ్యంలో పేర్కొన్నారు. పై పరిశీలన వల్ల నందరాజు తాతగారి పేరు "నందివర్ధనుడు" అని తెలుస్తోంది.

కొన్ని వంశావళి పట్టికలో ఉత్తుంగభుజుని కన్న ముందు సోమేంద్రుడు/ సోమేందుడు అనే పేరు కన్పిస్తుంది. అది ఆ వంశంలో సుప్రసిద్ధ పాలకుడి పేరుగా స్వీకరించాలి. కనుక నందరాజు తాతగారి పేరు "నందివర్ధన రాజు" అని స్పష్టమౌతోంది.

#### బి) నందరాజు తల్లిదండ్రులు

నందరాజు తల్లిదండ్రుల పేర్లను గురించి కూడా భిన్నాభిప్రాయాలున్నాయి. ఆ వివరాలు కింద పరిశీలించబడ్డాయి.

#### i) నందరాజు తల్లి

ఇదివరకు ఇచ్చిన పద్నాలుగు రచనల్లోని నందరాజు వంశావళిలో కేవలం మూడు రచనల్లో మాత్రమే నందరాజు తల్లి పేరు ప్రస్తావించబడింది. ఆ వివరాలు -

| | I<br>గోపాలుని సుబ్బరాయు కవి చౌడేశ్వరీ మహాత్యము | IIa<br>గుమ్మరాజు రామకవి చౌడేశ్వరీ మహాత్యం | IIb<br>పామిశెట్టి వేంకటేశం వీరుడు / శ్రీ చౌడేశ్వరీ పురాణం |
|---|---|---|---|
| నందరాజు తల్లి పేరు | చతురమతి | నందాదేవి | నందాదేవి |
| సవతి తల్లి పేరు | చారుమతి | - | వసుమతి |

i) గోపాలుని సుబ్బరామకవి నందరాజు (తల్లి/సవతి తల్లి) తల్లులను అనామకులుగా పేర్కోవటం కన్నా వారికి ఏదో ఒక పేరు పెడితే బాగుంటుందని చతురమతి, చారుమతి అనే నామకరణాలు పరికల్పన చేసినట్లు కనిపిస్తోంది.

ii) పామిశెట్టి వెంకటేశం వీరుడు నందరాజు తల్లుల పేర్లు (తల్లి/సవతి తల్లి) నందాదేవి, వసుమతి అని పేర్కొన్నాడు. గుమ్మరాజు రామకవిగారు కూడ నందరాజు తల్లి పేరు 'నందాదేవి' అని పేర్కొన్నాడు.

పై రెండు నామకరణాలను పరిశీలించినపుడు రెండవ పేరే సముచితమనిపిస్తోంది.

వెనుకటి పుటల్లో ఇచ్చిన 14 రచనల్లోని నందరాజు వంశావళిలో పదమూడింటిలో నందరాజు తండ్రిపేరు ఉత్తుంగభుజుడు అని పేర్కోబడింది. కాగా 14వది అయిన రామ రాజీయం (నరపతి విజయం) ప్రకారం నందరాజు తండ్రి ఉత్తుంగ భుజుడు కాడు. అందులో 'నందరాజు పితామహుని పేరు నంది. నందికి శిశునంది యశోనంది అని ఇద్దరు కుమారులు. వీరి ఇద్దరికి 14 మంది సంతానం. ఆ 14 మందిలో 7 మంది కోసలాధీశులైనారు. మిగతా 7 మంది ఆంధ్రదేశాధీశులైనారు. ఆంధ్రదేశాధీశులైన 7 మందిలో ఒకడు నందపురాన్ని నిర్మించుకున్నాడు. అతడే నందరాజు'. దీనిని బట్టి నందరాజు తండ్రి శిశునంది లేదా యశోనంది అని తెలుస్తోంది. వీరిద్దరిలో నందరాజు తండ్రి ఎవరు అని నిర్ధారించేందుకు ఆధారాలు మృగ్యం.

జానపద గేయాల్లోనూ, తదితర పూర్వోక్త రచనల్లోను నందరాజు తండ్రి ఉత్తుంగ భుజుడు అని వుండగా రామరాజీయంలో మాత్రం, నందరాజు తండ్రి శిశునంది/ యశోనంది అని పేర్కోబడింది.

పరంపరగా వస్తున్న జన(శుతిలోనూ రచనల్లోను నందరాజు తం(డి ఉత్తుంగభుజాడు అనే చెప్పబడుతోంది. కనుక నందరాజా తం(డిగారి పేరు ఉత్తుంగ భుజాడనే భావించవలసి వుంది. అయితే ఈ రంగంలో పరి(శమించిన వైద్యం వేంకటేశ్వరాచార్యులు గారు మా(తం నందరాజా తం(డి పేరు ఉత్తుంగభుజాడు కాదని చెప్తున్నారు. అందుకు వారు చూపుతున్న హేతువులు, వారి వాదన సారాంశం -

"నందవరాన్ని రాజధానిగా చేసుకుని పాలించిన నందరాజా గాథలో అనేక కల్పనలు చోటు చేసుకున్నాయి. అందువల్లనే గొప్ప గొప్ప పరిశోధకులు సైతం 'నందరాజా చారి(తక పురుషుడా కాదా' అనే సందేహం వెలిబుచ్చ వలసి వచ్చింది. ఈ పరికల్పనలు నందరాజుగాథలో చోటు చేసుకోవటానికి (ప్రధాన కారణం నందవరం చౌడేశ్వరి దేవికి (ప్రాచీనతను కల్పించాలనే ఉద్దేశ్యమే. ఎంత (ప్రాచీన కాలం నుంచి దేవత అక్కడ వెలసిందంటే అంత (ప్రఖ్యాతి కలుగుతుందనే తత్వం కల్పకుల భావం కావచ్చు. ఆ భావంతో పరికల్పకులు చం(ద్రగుప్త మౌర్యుని కాలంలోని నందుని కథను నందవరాన్ని పాలించిన నందరాజుకు అంటగట్టారు. ఈ అంటగట్టే పరికల్పన దాదాపు 15-16 శతాబ్దాల్లో (గ్రంథస్థం చేయబడి (ప్రచారంలోకి వచ్చి వుంటుంది. తదాదిగా వెలువడిన రచనల్లోను, జన(శుతుల్లోను నందరాజు తం(డి ఉత్తుంగ భుజాడని బాగా (ప్రచారమై ఉంటుంది. చం(ద్రగుప్త మౌర్యుని కాలంలోని నందరాజుకు సంబంధించిన శ్లోకం ఒకటి నందవరం నందరాజుకు ముడివేయబడింది. ఆ శ్లోకం ఇది -

"ఉత్తుంగ భుజనాశాయ
దేశకాల గతోపివా
వాణిజ్య కృషినాశాయ
నందోరాజా భవిష్యతి"

- భవిష్య పురాణం

మగధ సింహాసనాధిష్ఠితుడు మహానంది. అతడి సేనాని ఉత్తుంగభుజాడు. మహానంది (స్త్రీ లోలుడు. రాజ్యంలోని సర్వాధికారాలు కూడా ఉత్తుంగ భుజాని చేతుల్లో ఉంటాయి. ఈ మహానందికి చాలమంది భార్యలు. అతడు ఒక శూ(ద్ర వనితను కూడా పెళ్లాడాడు. ఆమెకు నందుడు జన్మిస్తాడు. ఆనందరాజా తల్లి (మహానందుడు (స్త్రీ లోలుడు కనుక) నిరాదరణకు గురౌతుంటుంది[1]. ఉపేక్షకు గురైన నందుని తల్లి దగ్గరకు ఒక వర్తకుడు ముత్యాలహారాన్ని తీసుకుని వస్తాడు.

---

1. "నందోరాజా భవిష్యతి" నవల విశ్వనాథ సత్యనారాయణ. ద్వితీయ ము(ద్రణ 1980

ఆమెకు ఆ హారాన్ని తీసుకోవాలనే కోరిక వుంటుంది. కాని ధనం లేకపోవటం వల్ల విచారిస్తుంది. అప్పుడు ఆమె దాసి "ముందుగ హారాన్ని తీసుకో. తరువాత వర్తకుడికి ధనమీయవలసిన సంగతి ఆలోచించవచ్చు. ఇంతలో ఉత్తుంగభుజుడు నాశనమౌతాడో! వర్తకుడు నాశనమౌతాడో! నందుడే రాజవుతాడో" అని చెప్తుంది.

పై శ్లోకానికి అర్థం ఇది. ఈ కథ మగధ రాజగు మహానంది కాలాన జరిగింది. నందవరం నందరాజును కూడా ఆ కాలానికి నెట్టడానికి ఈ శ్లోకాన్ని నందవరం రాజుకు అంటగట్టారు. దాంతో నందవరం రాజుగారి తండ్రిపేరు ఉత్తుంగభుజుడుగా ప్రచారం అయింది. ఈ శ్లోకం నందవరం నందరాజు తల్లిని గురించి చెప్పింది కాదు. మహానంది భార్యనుద్దేశించి చెప్పింది. ఉత్తుంగభుజుడు సర్వాధికారాలు చెలాయిస్తున్న సైన్యాధ్యక్షుడు. ఉత్తుంగభుజుడు నాశనమైతే మహానంది కుమారుడైన నందుడు రాజయ్యే అవకాశం వుంది. కనుక దాసి ఈ ధర్మ సూక్ష్మాన్ని తెలిసి పై శ్లోకాన్ని అంటుంది.

పై పరిశీలన వల్ల ఈ శ్లోకం నందవరం రాజుకు సంబంధించింది కాదనీ, ఉత్తుంగభుజుడు నందవరం నందరాజు తండ్రి అనటం పరికల్పన అనీ స్పష్టమౌతోంది. అయితే నందరాజు తండ్రి ఎవరు? అని తేల్చవలసి వుంది. రామరాజీయం ఆరవీటి రాజుల చరిత్రను తెలిపే ప్రామాణిక గ్రంథం. నందవరం నందరాజు కూడా ఆరవీటి వారి పూర్వీకుడే. రామరాజీయంలోని శిశునంది లేదా యశోనంది అనే ఇద్దరిలో, ఒకరు నందవరం పాలించిన నందరాజు తండ్రి అని స్పష్టమౌతోంది.[1]

నందరాజు తండ్రి ఉత్తుంగభుజుడు అని బహుళ ప్రచారంలో వున్నప్పటికీ వైద్యం వారి వాదన సహేతుకంగా కన్పిస్తుంది. అందువల్ల ప్రామాణికమైన ఆధారాలు లభించేదాకా నందరాజు తండ్రి శిశునంది లేదా యశోనంది అని భావించడం సమంజసం.

## సి) నందరాజు భార్య(లు)

వెనుకటి పుటల్లో ఇవ్వబడ్డ నందరాజు వంశావళిని తెలిపే 14 రచనల్లో నందరాజు భార్య పేరును ప్రస్తావించింది కేవలం 5 రచనలు మాత్రమే. అవి రంగయామాత్యుని రామకృష్ణ కవి చాముండికా విలాసం, గోపాలుని సుబ్బరామకవి చౌడేశ్వరీ మహాత్యం, పామిశెట్టి వేంకటేశం వీరుని శ్రీ చౌడేశ్వరీ పురాణం, పుల్లగుమ్మి గోపాలయ్య గారి సత్యనారాయణరావుగారి శ్రీ చౌడేశ్వరీ దేవి చరిత్ర, కగ్గల్లు సుబ్బరత్నం గారి ప్రసన్న చౌడేశ్వరీ కథ. పై రచనల్లో సత్యనారాయణరావుగారు చాముండికా విలాసాన్ని అనుసరించి తమ రచన సాగించారు. కాబట్టి వారు చాముండికా విలాసంలోని పేరే తమ రచనలోను

---

1. నందరాజు (అముద్రిత వ్యాసం) వైద్యం వేంకటేశ్వరాచార్యులు, కర్నూలు

నందరాజు భార్య పేరుగా చెప్పారు. కాగా మిగతా నాలుగు రచనల్లో నందరాజు భార్య వివరాలు ఇలా వున్నాయి.

| చాముండికా విలాసం | చౌడేశ్వరీ మహాత్యం | చౌడేశ్వరీ పురాణం | ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర |
|---|---|---|---|
| నందరాజు భార్య శశిరేఖ. ఆమె పాంచాల రాజు చంద్రహాసుని పుత్రిక తల్లి చంద్రమతి, సోదరుడు కోటీరుడు | నందరాజు భార్య పేరు సునంద. ఈమె పాంచాల రాజపుత్రి | నందరాజు భార్య పేరు సునంద. ఈమె పాంచాల రాజయిన చంద్రకేతుని కూతురు | నందరాజు భార్య పేరు శశిరేఖ |

పై వివరాల వల్ల నందరాజు భార్య పాంచాల రాజపుత్రిక అని తెలుస్తుంది. నందరాజు పాండవ వంశీయుడు. పాండవులు కూడా పాంచాల రాజపుత్రిని పెళ్లాడారు. కనుక ఆ వంశీయుడైన నందరాజు కూడా పాంచాల రాజపుత్రికను వివాహం ఆడటంలో ఔచిత్యం వుంది. అయితే నందరాజు వివాహమాడిన పాంచాల రాజపుత్రిక పేరు 'శశిరేఖనా? సునంద 'నా? అనే ప్రశ్నలున్నాయి. పామిశెట్టి వేంకటేశం వీరుడు చౌడేశ్వరీ పురాణాన్ని రచించే ముందు చారిత్రక దృక్పథంతో పరిశ్రమించి విషయ సేకరణ చేశారు. వారికి రంగయామాత్యుని రామకృష్ణ కవిగారి చాముండికా విలాసం కూడా ఆధార గ్రంథమే. అయినా కూడా చాముండికా విలాసంలో నందరాజు భార్య పేరు శశిరేఖ అని వుండగా వేంకటేశం వీరుడు చౌడేశ్వరీ పురాణంలో 'సునంద' అనే పేరునే స్వీకరించాడు. వారికి ఇందుకు ఇతరత్ర చారిత్రక ఆధారాలేమైనా లభించి వుంటాయేమో! కాకపోతే చాముండికా విలాసంలోని పేరుగాక వేరే పేరును వారు వ్రాయవలసిన అగత్యం వుండదు. కనుక చారిత్రక పరిశోధకులు చెప్పిన అంశానికి విలువనిస్తే నందరాజు భార్య పేరు సునంద అని భావించవచ్చు. ఈ విషయమై ఇంతకన్నా ప్రామాణికమైన ఆధారాలు మృగ్యం.

శశిరేఖ/సునంద పేర్లు నందరాజు భార్య పేర్లుగా కనిపిస్తున్నాయి. నాటిరాజులు బహుపత్నీకులు కదా! ఈ రాజుకు ఆయా పేర్లతో యిద్దరు భార్యలున్నారా? అనే ప్రశ్న కూడా వుదయిస్తుంది. కానీ నందరాజుతో కాశీ యాత్ర చేసిన భార్య ఒక్కతే కదా! మరి ఆ ఒక్క భార్యకే ఈ రెండు పేర్లు కనిపిస్తున్నాయి.

ఆడవారిలో కొందరిని పుట్టినింటిలో ఒక పేరుతో, మెట్టినింటిలో ఒక పేరుతో వ్యవహారించడం ఈ నాటికీ చూస్తున్నాం. శశిరేఖ, సునంద ఒకే స్త్రీకి వుండే రెండు పేర్లు అనుకుంటే అందులో శశిరేఖ పేరు పుట్టినింటిది. అయి ఉండాలనీ, సు 'నంద' పేరు మెట్టినింటిదై వుండాలనీ అనిపిస్తుంది.

కాగా వైద్యం వేంకటేశ్వరాచార్యుల వారికి లభించిన ఒక తాళపత్ర గ్రంథంలో నందరాజు భార్య పేరు 'భానుమతి' అని వుంది. దీనితో ఈ వివాదం మళ్ళీ మొదటికొస్తోంది.

## 3.5 నందరాజు కాలం

నందరాజు కాల నిర్ణయాన్ని గురించి ప్రధానంగా రెండు వాదాలు విన్పిస్తున్నాయి. 1) నాలుగు వేల ఏండ్లనాటివాడు 2) 11వ శతాబ్దం వాడు. ఈ వాదనల్లోని గుణావగుణాల్ని కింద తర్కించడమైంది.

నందవరం ఏలిక అయిన నందరాజు కాశీకి వెళ్ళినప్పుడు అక్కడ తన తిరుగు ప్రయాణంలో కలిగిన ఇబ్బందిని నివారించిన విప్రులకు ప్రతిఫలంగా నందవరాన్ని దానం చేసినట్లు ప్రకటిస్తాడు. చౌడేశ్వరీ సాహిత్యంలో నందవరాగ్రహారాన్ని నందరాజు విప్రులకు దానంగా ప్రకటించిన కాలం పేర్కొనబడింది. ఆ వివరాలు కింద పొందుపరచడమైంది.

### 3.5.1 నాలుగు వేల ఏండ్ల నాటి వాడు

సంస్కృత శ్లోకాలు[1]

వ్యోమేభ రంధ్ర సంఖ్యాబ్దౌ వ్యతీ తేస్మిన్ కలౌయుగే
కాశికావాస విప్రేభ్యో నందో నందపురం దదౌ॥

1. ఈ సంస్కృత శ్లోకాలు తాళపత్ర గ్రంథాలలో వున్నాయి. అవి ఈ క్రింది గ్రంథాల్లో ప్రచురితాలు కూడ.
   i) వ్యాసత్రయి : వైద్యం వేంకటేశ్వరాచార్యులు, ప్రచురణ నందవరీక సంఘం 1986.
   ii) నందవరీక ప్రశంస (తాళపత్ర గ్రంథ విషయాల సంకలనం) సంపాదకుడు: వైద్యం వేంకటేశ్వరాచార్యులు ప్రచురణ : నందవరీక సంఘం. నందవరం 1991
   ii) శ్రీనందవర చౌడేశ్వరీ చరిత్ర. శ్రీ గోపానందనాథులు; విజయభారతి ప్రింటర్స్, మదనపల్లె 1996

యుధిష్ఠిర శకే భూ మౌ వ్యోమేభ నవ వత్సరే
వర్తమానేతు విప్రేభ్యోనందో నందపురం దదౌ ॥
విళంబి నామాంకిత వత్సరే మధే సూర్యో పరాగే మణి కార్ణికాయాం
మహీ సురేభ్య శ్శుభమగ్రహారం నందోదదౌ నందపురం మహీశః ॥

## ii) తెలుగు సాహిత్యం

సీ. ఈ రీతి ధర్మజ ధారుణీశ్వర శకం
బునను దొమ్మిది నూరు లెనుబదేడు
లరిగినప్పటి యావిళంబి సుకార్తి
కాసితామా సోమవాసరమున
సూర్యోపరాగ నిస్తుల కాలమున మణి
కర్ణికా స్థలమున ఘనతననిన
సరణి చాముండికా సాన్నిధ్యమున భక్తి
యుక్తుడై వృత్తుల నొసగి పంచ
శతనికేతన భూసుర సమితి నంద
వర పురంబున నిలిపె సుస్థిరముగాగ
దనయశః కాండమఖిల దిక్తరణులకును
వేడ్క వెలిపట్టు పుట్టముల్వేలయ నొసగ

- చాముండికా విలాసము[1] 4-110

గీ. కలియుగము నందు నవ శతమ్ములకు మీద
నెనుబదవదౌ విళంబ్యబ్దమునను గార్తి
కమున నమవస దినకర గ్రహణ వేళ
నందవర మిడె బ్రహ్మార్పణమ్ము గాగ

- చౌడేశ్వరీ మహాత్మ్యము[2] 4 - 98

---

1. రంగయామాత్యుని రామకృష్ణ కవి. చంద్రమౌళీశ్వర ప్రెస్సు, కర్నూలు 1914
2. గోపాలుని సుబ్బరామ కవి, దేశబంధు ముద్రణాలయము. తాడిపత్రి 1931

సీ. కలియుగంబున కాదిగా నట తొమ్మనూ
టెను బది యేండ్లును జనిన పిదప
వరుస విళంబి సంవత్సర చైత్రమా
సమున సూర్యోపరాగమున పుణ్య
కాలంబు నందు గంగా గర్భమున విశ్వ
నాథుని సన్నిధి నంద నృపతి
తన రాజధానియు ధార బోసిన వార
లను భవింపుచునుండ నంత మీద

- నందవరీక ప్రశంస[1] - పుట 8.

వ. కాశీక్షేత్రము నుండి శ్రీ చౌడమాంబను పదమూడు గోత్రముల
బ్రాహ్మణ శ్రేష్ఠులు సాక్షిగా బలుక నందుని యా స్థానమునకు
ధర్మరాజు శక వర్షంబులు 980 సంవత్సరము విళంబి నామ సంవ
త్సర కార్తీక అమావాస్య సోమవారము సూర్య గ్రహణం తెల్లవారు
జామున నందవరమునకు పిలుచుకొని వచ్చినట్లు చరిత్రలు చెప్పుచున్నవి.

- ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర[2] - పుట 32

పై శ్లోకాలు, పద్యాలు పేర్కొన్న కాలం : యుధిష్ఠిర శకం/కలి శకం 980, విళంబి నామ సంవత్సరం, కార్తీక మాసం/చైత్ర మాసం, అమావాస్య, సూర్యగ్రహణం, సోమవారం.

పైన ఇచ్చిన కాలం ప్రకారం నందవరం గ్రామాన్ని కాశీ విప్రులకు దానమిచ్చి నేటికి (1996 నాటికి) నాలుగువేల నూటా పదహారు సంవత్సరాలవుతుంది. అంటే నందరాజు నందవరంలో చౌడేశ్వరికి ఆలయం కట్టించిన కాలం కూడా స్థూలంగా దాదాపూ ఇదే కాలమౌతుంది. నాలుగువేల ఏండ్లనాడు చౌడేశ్వరీ ఆలయం నిర్మించబడిందా. నందరాజు అంత ప్రాచీన కాలానికి చెందినవాడా? పూర్వోక్త ప్రాచీన శ్లోకాలు పద్యాల్లో ఏదో పొరపాటు జరిగిందని చరిత్ర పరిశోధకులు ఈ కాలాన్ని ఒప్పుకోవటం లేదు.

---

1. సంపాదకులు : వైద్యం వేంకటేశ్వరాచార్యులు ప్రచురణ నందవరీక సంఘం - నందవరం 1991
2. కగ్గల్లు సుబ్బరత్నం, లేపాక్షి ఆర్ట్ ప్రింటర్స్, హిందూపురం. 1993 ఈ గ్రంథంలోని కాలం కాశీలో వాగ్దానం చేసిన కాలంగా గాక. అగ్రహారం విప్రులకు ఇచ్చిన (Handed over చేసిన) కాలంగా చెప్పబడింది.

### 3.5.2. 11వ శతాబ్దం వాదు

చౌడేశ్వరీ సాహిత్యంలోని శ్లోకాలు పద్యాలు నందరాజు కాలం యుధిష్ఠిర శకం/ కలి శకం 980 అని చెప్పగా చారిత్రకులు మాత్రం నందరాజు కాలాన్ని 10/11వ శతాబ్దంగా నిర్ణయిస్తున్నారు. కొందరు చారిత్రకులు చెప్పిన అంశాలు ఈ క్రింద పొందుపరచడమైంది.

**i) పామిశెట్టి వేంకటేశం వీరుడు బి.ఏ.ఎల్.ఎల్.,బి[1]**

'చంద్ర వంశమున జనమే జయానంతరము క్రీ.శ. దాదాపు పదునొకండవ శతాబ్ద ప్రారంభమున నందివర్ధనుడను రాజోత్తమునకు వుత్తుంగ భుజుడను పుత్రుండొకడు జన్మించి పశ్చిమాంధ్ర మండలమున నహోబిలమునకు మహానంది క్షేత్రమునకును సమీపమున నేర్పడి యిప్పుడు నందవరమను పేర బరగుచున్న నందివర్ధన పురంబను నొక పట్టణమును బరిపాలించుచుండెను. అతనికి నందాదేవియు, వసుమతినను నిద్దఱు భార్యలుండిరి. అందు జ్యేష్ఠ భార్యయగు నందాదేవికి నందుడను కుమారుండు బుట్టె.'
- శ్రీ చౌడేశ్వరీ పురాణము[2] (చతుర్ధ ప్రకరణం - నందభూపాలుడు) - పుట 29

**ii) ధరణి రామచంద్రరావు బి.ఏ[3]. :**

'ఇతడు (నందరాజు) శాలివాహన శకము 856 సంవత్సరమున నుండి నటుల కొందరభిప్రాయపడిన నెంతయు విశ్వసనీయము కాదు. నందనుడింతకు ముందెన్నియో సంవత్సరములకు పూర్వముండెననుట పొరబాటుండదు'

- కర్నూలు మండల చరిత్రము 3వ ప్రకరణము - పుట 7.8

---

1. ఇతడు తొగటవీరుడు న్యాయవాది, చౌడేశ్వరి వీరికి కులదేవత. నందవరంలో దేవీ ఆలయ రాజగోపుర నిర్మాణానికి విశేష కృషి చేసిన పరమ భక్తుడు కూడ.
2. ఆనంద ప్రెస్. మద్రాసు 1937
3. ఇతడు నందవరీకి చౌడేశ్వరీదేవి వీరికి కులదేవత. అనేకచారిత్రక వ్యాసాలు రచించి పరిశోధకుడు.

iii) రాయప్రం విశ్వనాథరావు బి.ఏ.[1]

'It would probably be not incorrect to state that Nandana Chakravarthi survived between the 11th and 14th centuries (i.e. between 1000 to 1399 A.D.) A deeper study with this views would probably enable us to throw more light on the period of reigno of Nandana Chakravarthi'

- A Treatise on Nandavariks[2] (P - 34 - 35)

### 3.5.3 కాల నిర్ణయ చర్చ

నందరాజు కాల నిర్ణయాన్ని గురించి చర్చించిన వారిలో ప్రధానంగా స్థూలంగా రెండు వర్గాలు కనిపిస్తున్నాయి. అవి (1) నందరాజు దాదాపు 4 వేల ఏండ్ల నాటి వాడు అనే వర్గం (2) నందరాజు దాదాపు 11వ శతాబ్దం వాడు అనే వర్గం.

ఈ రెండు వర్గాలకు చెందిన వాదనలలో ఒక్కొక్క వర్గానికి చెందిన వాదనకు ఒక్కొక్క ఉదాహరణ కింద పొందుపరచడమైంది[3].

**మొదటి వాదానికి ఉదాహరణ -**

'అందుకు రాజు (నందరాజు) అంగీకరించి యుధిష్ఠిర శకము 980కి సమమైన విళంబి నామ సంవత్సర చైత్ర బహుళ అమావాస్య సూర్యోపరాగ మహాపుణ్య కాలంలో కాశీ పుణ్యక్షేత్రంలోని మణికర్ణికా ఘట్టములో నందవరాగ్రహారాన్ని శ్రీమద్విశ్వేశ్వర మహాదేవ స్వామికి అర్పితముగా శ్రీ చాముండా మహాశక్తి సాక్షిగా ఆ విప్రులకు ధార పోసినట్లు చరిత్ర[4] తెలుపుచున్నది. .......

జ్యోతి శ్శాస్త్రరీత్యా సప్త మహర్షుల గోళములు సంచరించు నక్షత్రములబట్టి కలియుగ సంవత్సరముల పరిమితి 4,32,000 సంవత్సరములని సిద్ధాంత వచనము[5]. అందు శకముల కాలము ఇట్లు నిర్ధారించారు.

---

1. Asst. Director of Archieves A.P.
2. Published by Nandavarika Sangham, Nandavaram 1986.
3. నందవరీకులకు చౌడేశ్వరి కులదేవత. ఈ కాల నిర్ణయం చౌడేశ్వరి ప్రాచీనత్వ నిర్ధారణకు ఉపకరిస్తుంది. కనుక ఆ దేవతను ఆరాధించే వారి వాదనలే ఇక్కడ పొందుపరచడమైంది.
4. వీరి దృష్టిలో 'చరిత్ర' అంటే ఈ శీర్షికలో పూర్వోక్తమైన శ్లోకాలు, పద్యాలు మొదలైనవి ఆ చరిత్ర ఏమిటో వీరు పేర్కోవలసి వుంది. కానీ పేర్కోలేదు.
5. ఇది ఎవ్వరూ కాదనరు. అయితే దీనికి నందరాజు కాలనిర్ణయానికీ వారి వాదనలో పొంతన లేదు.

శ్లో. యుధిష్ఠిరో విక్రమా శాలివాహనా । తతోనృపస్స్యా ద్విజయాభినందనః ।
తతశ్చ నాగార్జున ఇత్యతః కలి । కతౌ యుగే షట్చక కాల వత్సరా : ॥

| | |
|---|---|
| యుధిష్ఠిర శకము | 3044 వత్సరాలు |
| విక్రమార్క శకము | 135 వత్సరాలు |
| శాలివాహన శకము | 18000 వత్సరాలు |
| విజయాభినందన శకము | 100000 వత్సరాలు |
| నాగార్జున శకము | 400000 వత్సరాలు |
| కలి శకము | 821 వత్సరాలు |
| మొత్తం | 432000 వత్సరాలు |

శ్లో. వ్యోమేభనవ (980) సంఖ్యాబ్దౌవ్యతీ తేస్మిన్ కలౌయుగే
కాశికావాస విప్రేభ్యో నందోనందపురం దదౌ ॥

శ్లో. యుధిష్ఠర శకే భూమౌ వ్యోమేభనవ వత్సరే
వరవ్తమానేతు విప్రేభ్యో నందోనందపురం దదౌ ॥

పాశ్చాత్య సంస్కృతీ వైభవపు మత్తులో జోగుతున్న ఈనాటి చరిత్రకారులకు పై శక నిర్ధారణ అంతుపట్టని సత్యం.

ఇపుడు క్రీ.శ. 1995-96 సరియగు శాలివాహన శకము 1917 - కలియుగ వత్సరము 5096 కాబట్టి నందవరాగ్రహారం దానమిచ్చి ఇప్పటికి 4116 సంవత్సరములు గడిచినవి.'

- శ్రీ నందవర చౌడేశ్వరీ చరిత్ర[1] (పుట 2,3)

**రెండో వాదానికి ఉదాహరణ -**

'The precise year in christian Era of the Grant of the capital city of Nandavaram to the Nandavariks by Nandana Chakravarthi has been eluding the attempts made so far. This could not be determined with certainty. The particulars mentioned in the legend are that it was granted 980 years after the advent of 'Kaliyuga' in the Hindu cyclic year of 'vilambi' on a Monday - 'Thi thi' 'Amavasya', Solar edipso The efforts made in this direction, however, have led to some tentative conclusions of years and dates, Extensive references

1. శ్రీ గోపానంద నాథులు, విజయభారతి ప్రింటర్స్, మదనపల్లి - 1996.

were made to the 'Indian Ephimaries', a monumental work of great ephemarist Dewan Bahadur Swami Kanna Pillai and other sources of broader study of Indian 'Chronology' and the monumental volumes on 'History and Culture of the Indian People' written by a team of distinguished Historians haded and edited by prof. R.C. Majuimdar (Bharatiya Vidya Bhavan Series - Published in 1951) Studies relating to the determinaiton of the years of the Maha Bharata War, the advent of Kaliyuga, the rock origins of the 'Salivahana Saka' the 'Yudisthira Saka' and the Christian era etc., were also made in some measure in this connection. 'The Mahabharatha' by J.A.B. Van Buitenen of the University of Chicago and the several Epigraphicae such as India, Andhrica and Karnatica and other books and reference media were also referred to extensively. With all this back-ground of study, the details of the year of the grant made available in the legend in Sanskrit slokas in old palm leaf mss., the nearestregular date of the grant appears to be 1059 A.D. February 15, Monday. When the Saka Year was 980 Cyclic Year - Vilambi - month - Magha - Amavasya - Monday and the Nakshatra - Satabhisha. This is arrived at on the assumption that 'VYOMA - EBHA - RANDHRA' i.e. 980. the cyclic year Vilambi is of Saka Era. This date of grant is by no means ciamed to be accurate, nor is it shought to be commended for categorical acceptance. To confirm or pin-point the accurate date and year of Grant it would need further strenuous efforts and mental exercises. The basic year how you may be reackoned as 1059 A.D. and the date as 15-2-1059 AD. Which appears to be fairly acceptable from all considerations and studies made so for. It is left open for acceptance of any other year and date more compatible and consistent, if and when advanced int eh future, with adequate reasoning and deliberaiton. How ever the determination of the date is a challenging task and by no means easy.'[1]

పై రెండు వాదనలు పరిశీలించిన తర్వాత ఏ వాదానికి బలం వుందో ఏ వాదన సహేతుకమైందో సులభంగా గ్రహించవచ్చు.

పూర్వోక్త శ్లోకాలు పద్యాలలో నందరాజు నందవరాన్ని విప్రులకు దానం చేసిన సంవత్సరం కొన్నింటిలో కలిశక 980 అనీ మరి కొన్నింటిలో యుధిష్ఠిర శకం 980 అనీ పేర్కొబడింది.

1 Treatise on Nandavariks - (P. 44, 45) R. Viswanatha Rao Published by : Nandavarika Sangham - Nandavaram 1986.

రాయసం విశ్వనాథరావుగారు కూడ నందరాజు విప్రులకు నందవరాన్ని దానం చేసిన కాలం క్రీ.శ. 1058 అనే నిర్ధారించారు. పామిశెట్టి వేంకటేశం వీరుని ప్రకారంగా కూడా నందరాజు 11వ శతాబ్దికి చెందుతాడు. శా.శ. 980 అని పేర్కొనేందుకు బదులుగా యుదిష్ఠిర శకం 980 అని కొందరు కలిశకం 980 అని కొందరు పేర్కోవటం జరిగింది. ఇందుకు కారణం చౌడేశ్వరి నందవరంలో వెలసిన కాలానికి ఎంత ప్రాచీనతను కల్పిస్తే అంత ప్రసిద్ధి కలుగుతుందనే భావన చేతనే కావచ్చు.

ఈ క్రింది పరిశీలన వల్ల యుధిష్ఠిర శకం 980 మరియు కలిశకం 980 అనే వాదనలో పొరపాటు వుందని నిర్ధారణ అవుతోంది -

**యుధిష్ఠిర శకం అనే వాదన పొరపాటు**

శ్రీకృష్ణ నిర్యాణం రోజు నుంచి కలి శకం ప్రారంభమౌతోందని అందరూ ఒప్పుకున్న నిజమే. విష్ణు పురాణం, హరివంశ పురాణం, భాగవత పురాణం మొదలైన గ్రంథాలు పరిశీలించి శ్రీ కృష్ణ జన్మ దినాన్ని, నిర్యాణ దినాన్ని సూర్య సిద్ధాంతరీత్యా పరిశోధకులు నిర్ణయించారు[1]. అప్పురుషోత్తముండు లీలామానుష విగ్రహంబు వదలి మరల వైకుంఠంబు ప్రవేశించిన కాలంబు కలియుగాదిమ సంవత్సరంబగు ప్రమాది సంవత్సర చైత్ర శుద్ధ ప్రతి పద్భృగువాసరమగుచున్నది[2].

పై ఆధారంగా కలియుగాది వత్సరం ప్రమాది సంవత్సరం. కలియుగం ప్రారంభానికి ముందే యుధిష్ఠిరుడు (ధర్మరాజు) పట్టాభిషిక్తుడయ్యాడు. అతడు పట్టాభిషిక్తుడైన సంవత్సరం నుంచీ యుధిష్ఠిర శకం ప్రారంభమౌతుంది. ప్రస్తుతం (క్రీ.శ. 1997 నాటికి) యుధిష్ఠిర శకం 5134 కాగా కలిశకం 5098 అంటే కలి శకాని కన్నా 36 సంవత్సరాలు ముందుగా యుధిష్ఠిర శకం ప్రారంభమైందని తెలుస్తోంది. కలిశకం ప్రమాది సంవత్సరంతో ప్రారంభమైంది కదా! దీనిని బట్టి కలి శకాని కన్న 36 సంవత్సరాలు వెనక్కుపోతే యుధిష్ఠిర శకం శోభకృతునామ సంవత్సరంతో ప్రారంభమౌతోంది. చౌడేశ్వరీ సాహిత్యంలోని శ్లోకాలు/కొన్ని పద్యాలు యుదిష్ఠిర శకం 980 విళంబినాడు నందరాజు విప్రులకు అగ్రహారం దానం చేశాడనీ వుంది కదా। విళంబి సంవత్సరం నుంచి 980 సంవత్సరలు వెనక్కు లెక్కిస్తూ పోతే వుండే సంవత్సరం బహుధాన్య సంవత్సరం.

1. వివరాలకు చూడు : 'శ్రీ కృష్ణావతార కాల నిర్ణాయక ప్రమాణ వచనార్థ విచారము' పుటల iv - viii శ్రీమదాంధ్ర భాగవతము (లో పై వ్యాసం వుంది) ప్రచురణ : వావిళ్ల రామస్వామి శాస్త్రులు & సన్సు, మద్రాసు - 1925.
2. పైది.

వంశావళిని బట్టి తెలుస్తోంది. భారత యుద్ధానికి నందరాజుకు మధ్యన (ధర్మజ, పరిక్షిత్తులతో కలుపుకొని (2 + 83) ఉన్న తరాలు 85. దాదాపు సగటున రాజ్యపాలనా కాలం తరానికి 29 సంవత్సరాలు లెక్కిస్తే 85 తరాలకు 85×29 = 2465 సంవత్సరాలు. భారత యుద్ధకాలం క్రీ.పూ. 1424 అని శాస్త్రవేత్తల నిర్ణయం కదా! కనుక నందరాజు కాలం 2465 - 1424 = క్రీ.శ. 1041. క్రీ.శ. 1041లో వుండిన నందరాజు దాన శ్లోకం ప్రకారం పైన నిర్ధారించబడ్డ క్రీ. 1058లో అగ్రహారం విప్రులకు దానం చేయటం సహేతుకమే. కనుక నందరాజు కాలం వంశావళిని బట్టి కూడ 11వ శతాబ్దమని స్పష్టమౌతోంది.

## దుగ్గన అప్పయ్య కథనుబట్టి కాల నిర్ణయం :

కాశీ నుంచి ఋక్ శాఖకు చెందిన 13 గోత్రాల విప్రులతోపాటు (వీరే తదంతరం నందవరీకులుగా వ్యవహరించబడ్డారు) దుగ్గన అప్పయ్య అనే యజుర్వేదీయుడు అయిన ఆరువేల నియోగి బ్రాహ్మణుడు కూడ నందవరానికి విచ్చేసినట్లు, అతడు తనకు కూడ వృత్తినిచ్చి తనతో బాంధవ్యం చేయమని నందవరీకులను కోరినట్లు అందుకు నందవరీకులు అయిష్టత వ్యక్తం చేసినట్లు దాంతో ఆయన నందవరీకులకు మతిమరుపు కలిగిన వారౌతారని శాపాలు ఇచ్చినట్లు నందవరీకుల చరిత్రోల్లనూ చౌడేశ్వరీ సాహిత్యంలోను పూర్వం నుంచీ చోటు చేసుకున్నాయి. నేడు కూడా ఏదైనా జ్ఞప్తికి రానప్పుడు కొందరు నందవరీకులు దుగ్గన అప్పయ్యను స్మరించటం వుంది. ప్రాచీన గ్రంథాల్లో ఆధునిక గ్రంథాల్లో వర్తమాన నందవరీకుల్లో దుగ్గన అప్పయ్య కథల ప్రస్తావన వుంది. ఆయన ఆరువేల నియోగి అనికూడా స్పష్టంగా గ్రంథాల్లో వుంది, పరంపరగా నందవరీక జనశ్రుతిలోనూ వుంది. బ్రాహ్మణుల్లో ఆరువేల నియోగి, వైదిక భేదాలు దాదాపు 11వ శతాబ్దానికి పూర్వం లేవని పండిత పరిశోధక బ్రాహ్మణులందరూ ఒప్పుకున్న విషయమే. కలిశకం 980లోగానీ యుధిష్ఠిర శకం 980లోకానీ బ్రాహ్మణుల్లో వైదిక, ఆరువేల నియోగి భేదాలు వున్నట్లు ఎక్కడా దాఖలాలు లేవు. దేశం నలు చెరగులా వుండే నందవరీకుల్లోనూ, లభించిన ప్రాచీన గ్రంథాల్లోనూ దుగ్గన అప్పయ్య కథ వుండటం వల్ల కలిశకం/యుధిష్ఠిర శకం 980 అనే కాలం పొరపాటనీ అది శా.శ. 980 కావచ్చని స్పష్టంగా అర్థమౌతోంది. నందరాజు ప్రాచీనతకు తన్మూలంగా నందవరానికి చౌడేశ్వరి విచ్చేసిన ప్రాచీనతకు భంగం వాటిల్లుతుందని పరంపరగా వస్తున్న దుగ్గన అప్పయ్య

వృత్తాంతాన్ని శ్రీ గోపానందనాథుల వారు కట్టుకథగా కొట్టివేయటం[1] చిత్రంగా వుంది.

## జ్యోతిర్గణిత శాస్త్రవేత్తల నిర్ణయం

జ్యోతిర్గణిత శాస్త్రంలో విశేషమైన పరిశ్రమ చేసి దేశాంతర ఖ్యాతి నార్జించి విదేశీయులచే డాక్టరేటును పొందిన వ్యక్తి క్రిష్టిపాటి కోదండరామన్. వారితో ఈ వ్యాసకర్త నందరాజు కాల నిర్ణయ విషయమై పూర్వోక్త సంస్కృత శ్లోకాలు చూపించి కాల నిర్ణయం చేయమని కోరడమైంది. వారు కూడా విశేష శ్రమకోర్చి జ్యోతిర్గణిత శాస్త్రరీత్యా సంవత్సర, తిధి, వార గ్రహణాదుల ప్రకారం ఆ శ్లోకాలలోని కాలం శాలివాహన శకానికి 10వశతాబ్దానికి అంటే క్రీ.శ. 11వ శతాబ్దానికి సరిపోతుందని తెలిపారు[2].

పూర్వోక్తమైన యుధిష్ఠిర కలి శకాల పరిశీలనవల్ల, నందరాజు వంశావళి పరిశీలన వల్ల, దుగ్గన అప్పయ్య కథ వల్ల, రాయసం విశ్వనాథరావు, పామిశెట్టి వేంకటేశం వీరుడు లాంటి చౌడేశ్వరీ భక్తులైన ప్రసిద్ధ పరిశోధకుల ప్రామాణిక రచనల వల్ల, జ్యోతిర్గణిత శాస్త్రవేత్తల అభిప్రాయం వల్ల నందన చక్రవర్తి కాలం క్రీ.శం. 11వ శతాబ్దమని సుస్పష్టమౌతోంది. ఈ సిద్ధాంత గ్రంథం ద్వితీయాధ్యాయం చౌడేశ్వరీ నామభాష్యంలోని అంశాలతో 11వ శతాబ్దమనే నిర్ణయాన్ని పోల్చి చూస్తే కూడా ఈ కాల నిర్ణయం సహేతుకమైందనీ ప్రామాణికమైందని భావించవచ్చు.

## 3.6 నందరాజు చక్రవర్తిత్వం

చక్రవర్తి అంటే రాజులకు రాజు, రారాజు అని అర్థం. నందవరాన్ని రాజధానిగా చేసుకున్న నందరాజు విస్తృత సార్వభౌమాధికారం వుండి చాలామంది రాజులకు చక్రవర్తిగా వ్యవహరించాడనేందుకు ఆధారాలు మృగ్యం. అయితే ఈయనను నందన చక్రవర్తి అని ఎందుకు వ్యవహరించినట్లు అనే ప్రశ్న ఉదయిస్తుంది. 'పాటలీ పుత్రాన్ని రాజధానిగా చేసుకొని విస్తృత సార్వభౌమాధికారం కలిగినవారు నవనందులలోని నందుడు. ఆయనకు చక్రవర్తిత్వం వుందని చారిత్రకులందరూ ఒప్పుకొంటున్నారు. ఆయన క్రీస్తుపూర్వంవాడు. నందవరంలో చౌడేశ్వరీదేవి అత్యంత ప్రాచీనకాలం నాడే వెలసిందనే వాదనకు ఉప బలకంగా ఉంటుందనీ, ఆ దేవత అక్కడ వెలసిన కాలంతో

---

1. వివరాలకు చూడు : శ్రీ నందవరం చౌడేశ్వరీ చరిత్ర (పుటలు 24, 25) విజయభారతి ప్రింటర్స్ - మదనపల్లె - 1996
2. వివరాలకు చూడు : ఈ సిద్ధాంత గ్రంథం చివరన ఇచ్చిన అనుబంధంలోని కె.కె. రామన్‌గారితో ముఖాముఖి

ముడిపడిన నందరాజా కథకు నవనందుల కథల్ని కొందరు జోడించి వుంటారు. ఆ కథల్తోపాటు నవనందులలోని నందుడికి వుండే "చక్రవర్తి"త్వాన్ని కూడా-ఈ నందరాజాకు అంటగట్టి వుంటారు' అని వైద్యం వేంకటేశ్వరాచార్యులు గారు భావిస్తున్నారు.[1]

ఈ సందర్భాన రాయసం విశ్వనాథరావు గారు 'Nandana Chakravarthy does not, however appear to have been a "Chakravarthi" in the broad sense of the term. He was not a Chakravarthi of the calibre of the epic Sibi Chakravarthi, Bali Chakravarthi, Nala Chakravarthi because now where in history or in the epics mention has been made about a Nandana Chakravarthi. It is inconceqable that a Chakravarthi of the epic or histroric calibre had survived in the remote Interior of the Deccan with his capital in a tiny. Obscure place like Nandavaram and exercised his sway through out the country. It must have just been a apppellation as we find such appllations associated with the Hoyasala Kings for example : the King 'Someswara' earned the appellation 'Sarranga Chakravarthi' and his son 'Jagade Ka Malla' the appellation "Pratapa Chakravarti' and so on. The appellation of NandanaChakravarthi was perhaps earned by King Nanda for the fascinating Qualities he possessed and the grat affection his subjects had for him. The appellation of Chakravarthi appears to have been associated with the Hindu Kings during the 11th and 14th centuries. It would probably be not incorrect to state that Nanda Chakravarthi survived between the 11th end 14th Centuries. (i.e. between 1000 to 1399). A deeper study with this view would probably enable usto throw more light on the period of reign of Nandana Chakravarthi. In modern days we have 'Chakravarthis' in almost every field of fine-arts and faculties such as 'Kavi Chakravarthi' 'Sangeetha Chakravarthi' 'Abhinaya Chakravarthi' 'Nadaswara Chakravarthi' and so on. 'Nandana Chakravarthi' seems to indicate the charming Qualities of the King nanda of Nandavaram. Even as recent as the advant of the Indian Independence we have known that appellations such as 'Rajadhi Raja' 'Raja Marthanda' Raja Gambheera were commonly in vogue in the Courts and places of the Hindu Kings and chieftains[2], అని పేర్కొన్నారు.

జానపద మరియు శిష్ట సాహిత్యంలో నందవరాన్ని పాలించిన రాజును 'నందన చక్రవర్తి' అని పేర్కొన్న సందర్భాలు అనేకం. జనశ్రుతిలో కూడా ఈ రాజుకు 'నందన చక్రవర్తి' అనే పేరు బాగా ప్రచురితమైంది. 'నందన చక్రవర్తి' అనే పేరులోని 'చక్రవర్తి'

---

1. నందరాజా (అముద్రిత వ్యాసం) వైద్యం వెంకటేశ్వరాచార్యులు, కర్నూలు.
2. A Treatise on Nandavariks (Page 34 - 35)

పదం వంశానుగతంగానో, లేదా స్థానిక గ్రామాధికారులపై అధికారం చలాయించిన వ్యక్తికి గౌరవప్రదంగానో, ఏర్పరచిన బిరుదం లాంటిది. నందరాజు నందవరాన్ని, నంద్యాలను రాజధానిగా చేసుకుని విస్తృత సార్వభౌమాధికారం వుండి (ఆంధ్ర) దేశాన్నంతటినీ పాలించినందుకు చక్రవర్తిగా పిలువబడ్డాడనటం సహేతుకం కాదు. నందవరాన్ని పాలించిన ఈ రాజు విస్తృత సార్వభౌమాధికారం వుండే చక్రవర్తి అని నిరూపించే ఆధారాలు లేవు. కనుక నందన 'చక్రవర్తి' అనేది నందవరాన్ని రాజధానిగా చేసుకొని స్థానిక పరిసర ప్రాంతాలపై అధికారం కలిగి వుండిన ఒక పాలకునికి కేవల నామధేయం అని స్పష్టమౌతోంది.

## 3.7. నందరాజు ఉత్తర భారత యాత్ర

నందరాజు కాశీ, గయ, మొదలైన ఉత్తర భారత క్షేత్రాలను సందర్శించేందుకు ఒక మహనీయుడు కారకుడు. ఆ మహనీయుడు యిచ్చిన పాదుకలు మొదలైన వాటి ప్రభావం వల్ల నందరాజు కాశీ ప్రదేశాన్ని సందర్శిస్తాడు. అక్కడ రాజుకు తిరుగు ప్రయాణానికి అవరోధం కలుగుతుంది. రాజుకు కలిగిన ఆ ఇబ్బందిని కొందరు విప్రులు నివారిస్తారు. అందుకు ప్రతిఫలంగా నందరాజు ఆ విప్రులకు నందవరాన్ని అగ్రహారంగా దానం చేస్తున్నట్లు ప్రకటిస్తాడు. ఈ అంశాలు జానపద శిష్ట సాహిత్యంలో చోటు చేసుకున్నాయి. వాటిని ఈ ఉపశీర్షికలో పరిశీలించడమైంది.

### 3.7.1. ఉత్తర భారత యాత్రకు ఉపకరణం

నందరాజుకు కాశీ విశ్వనాథుడే ముని రూపంలో సభకు విచ్చేసి "మంత్రము ఉపదేశించిన పావలు" ఇస్తాడనీ వాటిని ధరించి నందరాజు నిత్యం కాశీయాత్ర చేస్తాడని చౌడేశ్వరీ జానపద సాహిత్యంలో వుంది. ఆ సాహిత్యంలో రాయభూపతి పదంగా వ్యవహరించబడే జానపద గేయంలో ఈ కింది వాక్యాలు పై అంశాన్ని తెల్పుతున్నాయి-

"చంద్రశేఖరుడెరిగి భూపతి - చందమెల్లా మనసులో
రమణితో మునివేషధరుడై - రాజుకడ కేతెంచెను
అట్టి ముని గనివచ్చి భూపతి - అమిత పూజలు చేయుచు
అంతటను సంతోషపరుడై - ఆ మునీంద్రుని కరుణతో
మంత్రముపదేశించి పావలు - మహిమతోడుత నిచ్చెను
ఒక్కజామున లేచి పురిలో - నొకరికైనను చెప్పకుండ
సంచరించిన మంచి కోరిక - సఫలమౌనని పలికెను

కరుణతో దీవించి యాముని - కాశికాపురి చేరెను"[1]

పై అంశాన్ని స్వీకరించి చెన్నే కొత్తపల్లి వేంకటకృష్ణకవిగారు "చౌడేశ్వరులు"[2] అనే పద్య కావ్యంలో "విశ్వనాథుడే మునివలె నందరాజా హజారమునకు" (1ఆ - 34) వస్తాడనీ, రాజుగారు "దినదినమును కాశీ గంగను తానముజేసి కామదు విశ్వేశుని గాంచి మగుడ నాపురమున నెప్పటిరీతి నుండ మునివరదలతున్' (1ఆ - 45) అని కోరగా అప్పుడాముని నందరాజుకు "మన మారన్ జనిరాగలట్టి ఘనమౌ మంత్రంబు' ' (1ఆ - 46) నేర్పిస్తాడు" అని పేర్కొబడింది.

జానపద సాహిత్యంలో "మంత్రించిన పాదుకలు" నందరాజుకు ఇచ్చినట్లుంది. కాగా "చౌడేశ్వరులు" గ్రంథంలో కేవలం మంత్రం మాత్రమే రాజుగారికి బోధించినట్లుంది.

నన్నయభట్టు రచించినట్లు ప్రచారం పొందిన "చాముండికా విలాసం/ చౌడేశ్వరీ విలాసం" (పుట 14-15) లోనూ, మాచవరం పాపనామాత్యుడు రచించిన "నందవరం చరిత్ర" (ప్రథమాశ్వాసం)లోనూ, గోపాలుని సుబ్బరామ కవి రచించిన 'చౌడేశ్వరీ మహాత్యం[3] (4ఆ - 4 - 19)లోనూ ఒక సిద్ధయోగి నందరాజు కొలువు కూటానికి వచ్చి అభిమంత్రిత పాదుకల్ని ఇచ్చినట్లు చెప్పబడింది. ఆ పాదుకల ప్రభావంతో రాజు కాశీ యాత్ర చేస్తాడు.

గుమ్మరాజు రామకవి రచించిన "చౌడేశ్వరీ మహాత్మ్యం[4]" (ద్వితీయాశ్వాసం పుట 40-62)లో "నందరాజు శ్రీశైలం వెళ్లినప్పుడు అక్కడ ఒక యోగివర్యుని దర్శించగా ఆయన దివ్య మంత్రోపదేశం చేస్తా"డని చెప్పబడింది. ఆ ప్రభావంతో రాజుగారు కాశీ యాత్ర చేస్తాడు.

రంగయామాత్యుని రామకృష్ణకవి రచించిన చాముండికా విలాసంలో[5] (4ఆ-132 నుండి 156ప) "నందరాజు అహోబిలం వెళ్లగా అక్కడ స్వప్నంలో ఆయనకు నృసింహస్వామి దర్శనమిచ్చి మంత్రోపదేశం చేశాడనీ, రాజుగారు ఆ మంత్రాన్ని జపించగా దత్తాత్రేయుడు ప్రత్యక్ష మౌతాడనీ, దత్తాత్రేయ యోగి రాజుకు యోగవాగలిచ్చి మంత్రోపదేశం చేసి వెళతాడనీ" వాటి మహిమ వల్లే రాజు ఉత్తరదేశ యాత్ర చేస్తాడనీ పేర్కొబడింది.


---

1. శ్రీ చౌడేశ్వరీ ఆనంద పాటలు - పుట 35 ప్రకాశకులు : తొగట వీరుల భక్త మండలి ముదిరెడ్డిపల్లి P.O. హిందూపురం తా॥ అనంతపురం జిల్లా 1984.
2. ప్రచురణ : నందవరీక సంఘం - నందవరం 1987.
3. దేశబంధు ముద్రణాలయం - తాడిపత్రి 1931
4. బ్రిటానియా ముద్రాక్షరశాల - మదనపల్లి 1935
5. చంద్రమౌళీశ్వర ప్రెస్సు, కర్నూలు 1914



శ్రీ మణికర్ణికా - చక్రపుష్కరిణి

కాశీక్షేత్ర పర్యటనలో పరిశోధకుడు



చక్రపుష్కరిణి సోపానాలపై పరిశోధకుడు

పై అంశాల్లో నందరాజుకు కాశీయాత్రలో ఉపకరించింది అభిమంత్రిత పాదుకలనీ, కేవలం మంత్రం మాత్రమే అని రెండు విధాలుగా ఉంది. ఈ భిన్నాంశాలకు కారణం ఇలా వుంటుందని భావించవచ్చు. నందరాజు పాదుకల వల్లనే కాశీ ప్రదేశానికి వెళితే తదుపరి కాలంలో ఆయన భార్యతో కూడ వెళ్ళవలసి వున్నందున, పాదుకలు ఒకరికే పనికి వస్తాయి కాబట్టి కేవలం మంత్రమే ఉపకరణం అని కొందరు అభిప్రాయపడి ఉండవచ్చు.

కాగా మంత్రం లేదా పాదుకలు నందరాజుకు అందించిన వ్యక్తి కాశీ విశ్వనాథుడే ముని రూపంలో వచ్చి ఇచ్చాడని కొందరూ, మరికొందరు సిద్ధయోగి అనీ, ఇంకా కొందరు దత్తాత్రేయ యోగి అని పేర్కొన్నారు. కాశీ విశ్వనాథుడు మునిరూపంలో వచ్చాడనటం హేతువాదులు ఒప్పుకోరు. దత్తాత్రేయవాదం కూడా అంతే. ధరణి సీతారామ యోగీంద్రులవారు దత్తాత్రేయోపాసకుడు కనుక ఆయన శిష్యుడు రచించిన చాముండికా విలాసంలో మాత్రమే ఈ దత్తాత్రేయ ప్రసక్తి చేయబడింది. ఆ తదుపరి కాలాన ఆ కృతిని అనుసరించి రచించిన వాటిలో కూడ కొన్నింటిలో దత్తాత్రేయుడే నందరాజుకు పాదుకలు ఇచ్చినట్లు చెప్పబడింది.

"నందరాజుకు ఒక సిద్ధుడు దివ్య మంత్రోపదేశం చేయటం, కాశీయాత్రకు ప్రేరణ అయిందనీ, మంత్రానుసంధానం వల్ల కలిగిన మనోధైర్యమే ఆయన కాశీయాత్రకు ఉపకరణమయిందనీ భావించవచ్చు.

### 3.7.2. యాత్రాప్రదేశం

నందరాజు సిద్ధుడిచ్చిన ప్రేరణతో కాశీక్షేత్రానికి వెళ్ళినట్లు చౌడేశ్వరీదేవికి సంబంధించిన జానపద శిష్ట సాహిత్యంలో పేర్కొనబడి వుంది. మోడీలిపిలోని ఒక కైఫీయతు[1]లో నందరాజు గయకు వెళ్ళినట్లు చెప్పబడింది. ఆ కైఫీయతులో విప్రుల వెంట చౌడేశ్వరీతో పాటు గయలోని జనార్దనస్వామి కూడా గయ నుంచి నందవరం వచ్చినట్లు పేర్కొబడింది. అందుకు ఉపబలకంగా నందవరీకులు పూర్వం నందవరంలో చౌడేశ్వరీతోపాటు జనార్దన స్వామివారి వుత్సవాదులు కూడా అత్యంత వైభవంగా జరిపించినట్లు సాహిత్య, శాసనాధారాల వల్ల తెలుస్తోంది. కనుక నందరాజు కేవలం కాశీక్షేత్రానికి మాత్రమే గాక గయాదిక్షేత్రాలను కూడా సందర్శించి వుంటాడనటం యదార్థం.

1. ప్రాచ్య లిఖిత గ్రంథాలయం. మద్రాసు డి. నెం. 103

చాముండికా విలాసంలోని కింది పద్యాలు కూడా ఈ విషయాన్ని బలపరుస్తాయి.

"కం. ఒకనాడు కాశికిన్ జని
వికచాంబుజ సంగ భృంగ విమల తరంగన్
ప్రకట భవభంగ గంగన్
సకలేశుడు తానమడి సదనము చేరున్ - 4-158

వ. వరియును

సీ. ఒకనాడు గయకేగి యొనర స్నానము జేయు
నొకదినమా ప్రయాగకును బోవు........ -4-160"

నందరాజు ఉత్తరదేశ యాత్రకు వెళ్ళినపుడు కాశీ, గయ, ప్రయాగ మొదలైన క్షేత్రాలన్నీ కూడా దర్శించి వుంటాడు.

### 3.7.3. విప్రులకు నందరాజు వాగ్దానం

కాశీకి వెళ్ళిన నందరాజుకు తిరుగు ప్రయాణంలో పాదుకలు మంత్రం, ఆయన భార్య బహిష్టు కావటంచే అశుచి వల్ల అవి పని చేయవు. ఆ సందర్భాన కాశీలో వున్న విప్రులు రాజుగారి భార్యను శుచిర్భూతను కావిస్తారు. దానితో రాజుగారు తిరిగి భార్యాసమేతంగా నందవరం రాగలుగుతారు. విప్రులు చేసిన ఈ సహాయానికి రాజుగారు కాశీలో గంగానదీ సమీపాన మణికర్ణికాఘట్టం వద్ద వారికి నందవరాన్ని అగ్రహారంగా ఇస్తున్నట్లు వాగ్దానం చేస్తాడు.

నందవరం అగ్రహారం విప్రులకు దానం చేస్తున్నట్లు ప్రకటించడంలో చౌడేశ్వరీ సాహిత్యంలో భిన్నాభిప్రాయాలు లేవు.

### 3.8. కాశీలో కరువు

కాశీలో వుండే విప్రులు అక్కడ కరువు రావటం వల్ల ఇదివరలో తమకు అగ్రహారం ఇస్తానని వాగ్దానం చేసిన నందరాజు దగ్గరకు వస్తారని చౌడేశ్వరికి సంబంధించిన జానపద, శిష్ట సాహిత్యంలో వుంది.

జానపద సాహిత్యంలోని కాశీ కరువుకు ఉదాహరణ -

'అంతలో సంవత్సరముపై ఆరునెలలటు పోగనూ
కర్మవశమున సంభవించెను కాశిదేశపు ప్రజలకు
వాన కురువక పైరు పండక వచ్చె కరువటు చూడగా

కరువుచే భయమంది విప్రులు కదలిరందరు దీనులై
ఎంచ ఏ నూరిండ్ల బ్రాహ్మలు ఏకమయి తామెళ్ళిరీ
నందవరమును చేరి వేడ్కతో - నాడు గనిరా రాజునూ'[1]

శిష్ట సాహిత్యంలో కాశీ కరువుకు ఒక ఉదాహరణ :

"వ.... కాశీ దేశంబునం దనావృష్టి దోషంబునంజేసి
ఘోర పీడలు ప్రబలజొచ్చె నత్తరి. 102

తే.గీ.. జనులు నెఱి బీదలై యన్నమునకు, బసులు
గసవునకు, వానలకు జాతకములు, బండు
కాయలకు బక్షిజాతి, మృగమ్ములుదక
మునకు వాపోవ క్షామంబు ముసరు కొనియె. 103

ఉ. చోరులు వీరులై. పడుపు జోటిక లొప్పిన వీరమాతలై
క్రూరులు రాజులై, చిలిపి కూళలు కోవిద వర్యులై, దురా
చారులు పూజ్యులై, కడు భుజామల మత్తులు ధర్మవేత్తలై
ఘోరముగా బ్రవలిరి క్రొవ్వల క్షామ మహత్త్వ మెట్టిదో! 104

వ. అంత కాశీపుర వాసులు పెద్ది భట్టాదు లైదు నూర్ల గృహపతులు గలిసికొని.....105"[2] నీరే ప్రాణాధారం' అంటారు. నీళ్ళు సమృద్ధిగా వుంటే కరువు ఉండదు. కాశీక్షేత్రం సమృద్ధ జలోపేతమైన గంగానదీ తీరంలో వుంది. అన్నపూర్ణకు నిలయమైన కాశీలో కరువనేదే ఇంతవరకు రాలేదని కాశీనివాసులైన పరిశోధక పండితులు, జ్ఞానవయోవృద్ధులు చెప్తున్నారు. [3]కాశీలో కరువు వచ్చినట్లు చరిత్రలో కూడా ఎక్కడా కనిపించదు. కనుక కాశీలో కరువు రాలేదు. అయితే జనశ్రుతిలోనూ చౌడేశ్వరీ సాహిత్యంలోనూ ఈ కరువు ప్రస్తావన చేయటం సరికాదా అనే ప్రశ్న ఉదయిస్తుంది. పూర్వోక్త ఉదాహృత గద్య పద్యాల్లోని ఒక గద్యలో (వచనంలో) "కాశీ దేశంబునం దనావృష్టి" అని చెప్పబడింది.

---

1. శ్రీ చౌడేశ్వరీ ఆనందపాటలు - పుట 38
తొగట వీర భక్త మండలి. ముదిరెడ్డి పల్లి. అనంతపురం జిల్లా. ప్ర.ము. 1984
2. చౌడేశ్వరీ మహాత్మ్యము గోపాలుని సుబ్బరామకవి. దేశబంధు ముద్రణాలయం తాడిపత్రి 1931
3. ఈ వ్యాసకర్త కాశీలో వివిధ వ్యక్తుల్ని సంప్రదిస్తే చెప్పిన విషయమిది.

మరో పద్యంలో

శా. కాశీదేశము క్షామదేవతకు భోగ్య స్థానమై నేడు ధా
త్రీ శోత్తం సమ! వేగుచున్న యది యయ్యిక్కట్టులన్ సైపలే
కాశం బుత్ర కళత్ర బాంధవులతో నాయత్తమై యుష్మద
భ్యాశం జేరితి మన్ని కష్టములపై యాయాసమిట్లోర్చుచున్
- శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము 4-129

ఈ భరత ఖండంలో ఆనాడు ఎన్నో దేశాలు వుండేవి. మచ్చుకు కుంతలదేశం, కోసలదేశం, పాంచాలదేశం మొదలైనవి. అలాగే కాశీదేశం కూడా వుంది. కాశీదేశంలో ఓ ప్రాంతాన కరువు వచ్చి వుంటుంది. కానీ కాశీలో మాత్రం కాదు.

నందవరీక విప్రులందరూ పూర్వం కేవలం కాశీలో మాత్రమే నివాసంగా లేరని ఈ కింది శ్లోకం, పద్యం తెలియచేస్తున్నాయి. ఇవి ఒక తాళపత్ర గ్రంథంలోనివి.[1]

'శ్లో. కాశీక్షేత్రే గయాక్షేత్రే కటకాది నివాసినః
అశ్వలాయన సూత్రంచ ఋగ్వేదా ద్విజ పుంగవాః॥

గీ. కాశికాక్షేత్ర కల్యాణ కటక నగర
విప్ర పంచశతి వృత్తి విస్తృతంబు
గుణ పవిత్ర త్రయోదశ గోత్రయుతము
నందభూవర దత్తంబు నందపురము'

పై శ్లోకం, పద్యం వల్ల అశ్వలాయన సూత్రీయులు ఋుక్ శాఖీయులు 13 గోత్రాలకు చెందిన 500 మంది విప్రులు కాశి, గయ, కటకం మొదలైన ప్రదేశాల్లో వుండేవారని తెలుస్తోంది. అదంతా ఆనాడు కాశీ దేశంగా వుండిందేమో! కనుక కాశీ దేశంలోని అనావృష్టి చౌడేశ్వరీ సాహిత్యంలో చోటు చేసుకుని వుంటుంది. కాశీలోను, కాశీదేశంలోను ఉండే విప్రులు దేశంలోని కరువును గురించి చర్చించుకుని నందరాజు వాగ్దానం మేరకు దక్షిణాపథానికి వచ్చి వుంటారు. నందరాజు కాశీకి వెళ్ళినప్పుడు కాశీలోని కాశీదేశం నుంచి కాశీకి వెళ్ళిన విప్రులు ఆ రాజుగారి ఆపదను నివారించి వుంటారు. మోడీ లిపిలోని ఒక కైఫీయతు కూడా గయనుంచి విప్రులు నందవరానికి విచ్చేశారనీ,

1. తాళపత్రప్రతి వైద్యం వేంకటేశ్వరాచార్యులుగారి అక్షరార్చన గ్రంథాలయంలో వుంది.

అందువల్ల గయలో వెలసిన జనార్థనస్వామి వారు కూడ నందవరానికి విచ్చేశాడనీ తెలుపుతోంది[1]. నందవరంలోని నేటి కేశవాలయం ఆనాడు జనార్దనస్వామి ఆలయం.[2]

పై అంశాల్ని పరిశీలించటం వల్ల కరువు కేవలం కాశీలో గాక కాశీ దేశంలో వచ్చి వుంటుందని అర్థమౌతుంది.

## 3.9. కాశీవిప్రులు దక్షిణా పథానికి రావటం

కాశీదేశంలో కరువు రావటం వల్ల అక్కడి అశ్వలాయన సూత్రీయులు ఋక్ శాఖీయులు అయిన 500 మంది విప్రులు సమాలోచనలు జరిపి నందవరానికి రావాలని నిర్ణయించుకుంటారు.

కాశీకి వెళ్ళిన నందరాజుకు తిరుగు ప్రయాణంలో కలిగిన ఇబ్బందిని నివారించినందువల్ల ఆ రాజు విప్రులకు నందవరాన్ని అగ్రహారంగా ఇవ్వనున్నట్లు వాగ్దానం చేసివుంటాడు. ఆ విప్రులు రాజుగారి వాగ్దానం జ్ఞప్తికి తెచ్చుకుని కరువు సందర్భాన నందవరానికి విచ్చేస్తారు.

ఈ విషయంలో చౌడేశ్వరీ సాహిత్యంలో అభిప్రాయ భేదాలు లేవు. అయితే ఈ సందర్భాన మరుగునపడిన మరొక చారిత్రక సత్యాన్ని కూడా ప్రస్తావించాల్సి వుంది.

అత్యంత పూర్వం దక్షిణాపథం నుంచి ఆ బ్రాహ్మణులు ఉత్తరాపథానికి వలస వెళ్ళి వుంటారు. ఈ విషయాన్ని మోడీ లిపిలో వుండే ఒక కైఫీయతు కూడా బలపరుస్తోంది[3] రంగయామాత్యుని రామకృష్ణకవి అనే నందవరీక కవి 18వ శతాబ్దంలో రచించిన చాముండికా విలాసంలో[4] కాశీలో నందరాజుకు సహకరించిన బ్రాహ్మణులను "ద్రావిడ భూసురోత్తము[5]" లని పేర్కోవటం గమనించదగ్గ అంశం.

నందరాజు అగ్రహారం దానం చేసి వుండటం, కాశీదేశంలో కరువు రావటంతో పాటు ద్రావిడ భూసురోత్తములు దక్షిణాపథంలోని నందవరానికి కాశీ దేశం నుంచి రావటానికి ఆసక్తి చూపటం దక్షిణాపథం వారి జన్మభూమి కావటమే.

---

1. ప్రాచ్య లిఖిత గ్రంథాలయం - మద్రాసు. డి.నెం. 103
2. ఈ గ్రంథం చతుర్థాధ్యాయంలో జనార్దనస్వామివారి పాల్గుణోత్సవం అనే శీర్షికలో ఈ వివరాలు ఇవ్వడమైంది.
3. ప్రాచ్య లిఖిత గ్రంథాలయం - మద్రాసు. డి.నెం. 103
4. చంద్రమౌళీశ్వర ప్రెస్సు - కర్నూలు 1914
5. చాముండికావిలాసం 3వ ఆశ్వాసం - 111, 112

## 3.10. చౌడేశ్వరి సాక్ష్యం

విప్రులు నందరాజు వాగ్దానం చేసిన అగ్రహారాన్ని పొందేందుకు నందవరానికి వచ్చి రాజుకు ఆయన వాగ్దానాన్ని గుర్తు చేస్తారు. అందుకు సాక్ష్యం తెమ్మని విప్రులను కోరుతాడు. అపుడు కొందరు విప్రులు మళ్లీ కాశీకి వెళ్ళి చాముండేశ్వరిని నందవరానికి సాక్ష్యం చెప్పటానికి తరలించుక వస్తారు. ఆమె జ్యోతి రూపంలో వచ్చిందని కొందరు, స్వర్ణవిగ్రహ రూపంలో వచ్చిందని మరికొందరు, కలశ రూపంలో వచ్చిందని ఇంకా కొందరు, దేవతారూపంలోనే వచ్చిందని మరింకా కొందరు చౌడేశ్వరీ సాహిత్యంలో చెప్పటం జరిగింది. భక్తకవులు రచించిన చౌడేశ్వరీ సాహిత్యంలో ఈ విధంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం కాగా చారిత్రకులు ఇలా చెప్తున్నారు - 'Nandana Chakravarthi is said to have invited five hundred families of Brahmins from North and given them the village of Nandavaram.... Nandavaram lies in Banaganipally Territory, on the confines of Nandayal Taluk. about six miles from the high road to cumbum and is still regarded by the Nandavarika Brahmins, who take their name from it, as their original settlement, where the pedigree of each family is kept, and where the BRAHMIN LADY named Chaudeswari worshipped as their family deity'[1]

## 3.11. నందవరాగ్రహార దానం

అగ్రహారం అంటే '(బ్రాహ్మణులు గాని, వైశ్యులు గాని నివసించుటకై నిర్మింపబడిన గ్రామభేదం. వారికి సర్వకర పరిహారముగ పోషణార్థ మిచ్చెడు వసతి, బ్రాహ్మణాగ్రహారము" అని అర్థం.[2]

నందవరాగ్రహారానికి చెందిన గ్రామాలు నందవరంతో కలిపి 16 గ్రామాలు. ఈ గ్రామాల పేర్లు ప్రాచీన తాళపత్ర ప్రతిలో లభించాయి. ఆ వివరాలుండే తాళపత్ర ప్రతిలోని శ్లోకాలు, వాటి టీక -

1. A Manual of the Kurnool District in the presidency of Madras - (P. 26) Narahari Gopala Krishnamah Chetty. Reprint : 1992 The State Editor District Gazetters Hyderabad A.P.
2. Inscriptional Glossary of A.P. (P-6) Kunduri Eswara datt, A.P. Sahitya Akademy. 1967 పై వ్యాసంలోని కొటేషన్‌లో "సర్వకర పరిహారము" అనే పదానికి 'సర్వమైన పన్నుల విడుపు' Exemption from all taxes అని అర్థం చూడు. Inscriptions Glosary (P-305)

శ్లో. రామతీర్థం గోనవరం మధుర శాలాపురం తథీప
నందివర్గం............ పురం గార్గాఖ్య స్మృతి సమ్మతం॥

శ్లో. శ్రీ కేసరపురం రూఢ మిష్ట కామాపురం తథా
భట్టేంద్రపురం........... (నా) మకం॥

శ్లో॥ ఏతైః పంచదశ గ్రామ.........ర్గాం కామవామివా
సర్వసస్య ప్రదోబాభ్యాం సర్వదారామ సంకులమ్॥

టీ॥ నందవరంలోకి జమ అయిన గ్రామాలు - రామతీర్థం, గోపవరం, మత్స్యశాల (?), నందవర్గం, జిల్లెళ్ళు, గగ్గటూరు, తంగటూరు, అనుపూరు, వల్లంపాడు, చినకొప్పెర, పెద్ద కొప్పెర్ల, వెన్నకండ్ల (యనగండ్ల) పలుకూరు (వచనాపురం) వీరవోలు (బీరవోలు), కైప - ఈ పదిహేను గ్రామాలతో గూడ నందన చక్రవర్తి నందవరము విప్రమహాజనాలకు ధారాదత్తం చేసెను'[1]

కాశీ నుంచి వచ్చిన విప్రులకు నందరాజు తన వాగ్దానం మేరకు నందవరాన్ని అగ్రహారంగా వారికి ఇచ్చారు. "నందవరాగ్రహారం" అంటే నందరంతోపాటు ఈ 15 గ్రామాలు కూడా.

బ్రాహ్మణులకు ఇంటికొక వృత్తి (గ్రామకరణం వృత్తి కాబోలు) కూడా ఇచ్చాడు నందరాజు. ఈ గ్రామాలతోపాటు చాకరాజు వేముల ఆ గ్రామానికి చెందిన పల్లెలు కూడా విప్రులకు అగ్రహారంగా ఇచ్చారు నందరాజు. ఈ విషయాన్ని నందవరీక పూర్వకవులు రచించిన అనేక పద్యాలు వెల్లడిస్తున్నాయి. మచ్చుకు -

గీ. ఇంటికొక వృత్తిగా నన్ని యిండ్ల
వరుల కొసగుడు మఱికొన్ని భవనములకు
చాలకుండిన వేడుక 'చాకరాజు
వేముల' నొసంగె భూసురుల్వినుతి సలుప

- చాముండికా విలాసము[2] 4-109

1. "నందవరీక ప్రశంస" (తాళపత్ర ప్రతుల నుండి గ్రథితము పుట-17. సంపాదకుడు : వైద్యం వేంకటేశ్వరా చార్యులు, నందవరీక సంఘం - నందవరం - 1991.
2. చంద్రమౌళీశ్వర ప్రెస్ - కర్నూలు. 1914 - పుట - 185, 186

## 3.12. ఆలయ నిర్మాణం

తెలుగులో చౌడేశ్వరిని గురించి వెలువడిన గ్రంథాలలో కొన్ని నందవరంలోని చౌడేశ్వరీ ఆలయాన్ని నందరాజా/నందన చక్రవర్తి నిర్మించినట్లు చెప్పబడింది. నందవరం చౌడేశ్వరీ స్థలపురాణం, జనశ్రుతులు వీటిని బట్టి చౌడేశ్వరీ ఆలయాల్లో నందవరంలోని ఆలయం ప్రాచీనమైంది. ప్రప్రథమంగా నిర్మించబడింది. ఆ ఆలయ నిర్మాణం తర్వాత ఆ దేవతను ఆరాధించేవారు తమ తమ ప్రాంతాల్లో కూడా చౌడేశ్వరీ ఆలయాలు నిర్మించుకున్నారు.

11వ శతాబ్దానికి పూర్వమే "చౌడేశ్వరీ దేవత" ఏదో ఒక రూపంలో ఆరాధించబడుతూ వున్నా కూడా, ఆ దేవతకు వెలసిన ఆలయాలు మాత్రం 11వ శతాబ్దానికి పూర్వం నిర్మించబడినవి కనబడటం లేదు. కనుక చౌడేశ్వరీ ఆలయాలు 11వ శతాబ్దం నుంచీ వివిధ కాలాలలో నిర్మించబడినట్లు తెలుస్తోంది.

## 3.13 నంద్యాల పట్టణ నిర్మాణం

నంద్యాలకు శతాబ్దాల చరిత్ర వుంది. పౌరాణిక కాలానికి నంద్యాలను తీసుకపోయి, ఏ కలియుగాది నుంచో ఇది ఉందని ఊహించి చెప్పటం అతిశయోక్తిగా కనిపించినా కూడా నంద్యాల పట్టణానికి శతాబ్దాల విస్తారమైన చరిత్ర వుంది'[1] బసవేశ్వరుని అనుయాయులు దక్షిణ భారతం నలుమూలలా వీరశైవ మత ప్రచారానికి బయలుదేరినప్పుడు ఒక గుంపు శ్రీశైలం, నంద్యాల మీదుగా వెళుతూ నంద్యాల సమీపాన ఉన్న దీబగుంట్లలో వీరభద్రస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారనీ అప్పుడే ప్రథమ నందిని పునఃప్రతిష్ఠించారనీ జనం చెప్పుకుంటుంటారు.[2] ఈ గాథను రణవీర ఘంటా నృసింహకవి ద్విపద కావ్యంగా రచించాడు.[3] ఆ కావ్యాన్ని క్రిష్టిపాటి వేంకట సుబ్బకవి దీబగుంట వీరభద్ర చరిత్ర"[4] అనే పేర పద్యకావ్యంగా రచించాడు. 'బసవడు క్రీ.శ.

---

1. ఈనాడు ప్రత్యేక అనుబంధం (186 వసంతాల కర్నూలు) తే 15-9-1993 ప్రచురితమైన ఈ సంచికలోని (న్యూస్‌టుడే నంద్యాల "శతాబ్దాల చరిత్ర గల నంద్యాల' వ్యాసం (పుట18)
2. పైది
3. గీ. అందమౌ శ్రీ మహానంది సద్విభవంబు, కళ్యాణ రాజుల ఘన చరిత్ర
   పరమ పావనుడైన బసవేశు సన్నుతి భద్రుడౌ శ్రీ వీరభద్రు మహిమ
   గీ. చెలగి రణవీర ఘంటా నృసింహసుకవి, తొల్లి చెప్పిన ద్విపద
   - దీబగుంట వీరభద్ర చరిత్ర పీఠిక - 23
4. పరిష్కర్త : మద్దుల పల్లి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, చంద్రికాప్రెస్ మద్రాసు - 1946

1125లో జన్మించాడు.'[1] 'క్రీ.శ. 1168లో మరణించాడు'[2] దీన్ని బట్టి 12వ శతాబ్దానికి పూర్వమే నంద్యాల పట్టణం వున్నట్లు తెలుస్తోంది. పాల్కురికి సోమనాథుడు రచించిన పండితారాధ్య చరిత్రము'లో ప్రత్యేకంగా నంద్యాల ప్రస్తావన లేకపోయినా కూడా నంద్యాలలోనూ పరిసర ప్రాంతాలలోనూ వెలసిన నందుల (నందీశ్వరుల)ను ప్రస్తావించడమైంది.

'దాని పశ్చిమమున దానొప్పు ఁబ్రథమ
నందియు నాకాశనందియు ఁగృష్ణ
నందియు నా బ్రహ్మనంది యు సోమ
నందియు భగవతీ నందియు భీమ
నందియునుఁ బినాకనందియు నాగ
నందియు నాశివనందియు శ్వేత
నందియు భైరవనందియు గ్రామ
నందియు మఱియేకనందియు గౌరి
నందియు మఱి ముక్తనందియు నింద్ర
నందియు నా భువనత్రయంబునను
సన్నుతాభీష్టార్థ సౌఖ్య కారణము
లన్నంది మండలం బదె దానిఁ జూడు'[3]

పై ద్విపద పాదాల్లో - ప్రథమనంది, ఆకాశనంది, కృష్ణనంది, బ్రహ్మనంది, సోమనంది, భగవతీనంది, భీమనంది, పినాకనంది, నాగనంది, శివనంది, శ్వేతనంది, భైరవనంది, గ్రామనంది, ఏకనంది, గౌరినంది, ముక్తినంది, శివనంది, శ్వేతనంది, భైరవనంది, గ్రామనంది, ఏకనంది, గౌరినంది, ముక్తినంది, ఇద్రనంది అనే 17 నందుల ప్రస్తావన, 'నందిమండల' ప్రస్తావన కనిపిస్తోంది. ఈ నందులన్నీ నంద్యాల .., దాని పరిసర ప్రాంతాల్లో వెలసినవే. వీటిలోని నవ నందీశ్వరాలయాలలో నేడు కూడా ఉత్సవాదులు నిర్వహించబడుతూ వున్నాయి. వీటిని బట్టి 12వ శతాబ్దానికి పూర్వమే

1. విజ్ఞాన సర్వస్వం (7వ సంపుటం - పుట 550) ప్రచురణ : తెలుగు భాషాసమితి 1962
2. శ్రీశైల స్థలపురాణము : పరిచయము (పుట 46) రచయిత : పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రచురణ : శ్రీశైలదేవస్థానము, శ్రీశైలము 1987.
3. "పండితారాధ్య చరిత్రము" పర్వతప్రకరణము (పుట ౫౩౫-౫౩౬) డా॥ చిలుకూరి నారాయణరావుగారి ఉపోద్ఘాత సహితము. ప్రచురణ : ఆంధ్ర పత్రికా కార్యాలయము 1939

నంది మండలం ప్రసిద్ధమైందని తెలుస్తోంది. ఇంకా అంతకు ముందుకు వెళితే 11వ శతాబ్దాన జరిగిన పల్నాటి యుద్ధంలో 'నందేలవారు' బహుపరాక్రమవంతులై నలగాముని తరపున యుద్ధంలో పాల్గొన్నారనే సుద్దుల పాటల్లోని విషయాన్ని శ్రీనాథుడు తన పలనాటి వీర చరిత్రలో ఉటంకించాడు. వీటన్నిటినీ బట్టి శాసనస్థంగా లభింపకున్నా జనశ్రుతులు ఆధారంగా రచించిన గ్రంథస్థ సాక్ష్యాల వల్ల క్రీ.శ. 11వ శతాబ్దం నాటికి నంద్యాల పట్టణం వుందని తెలుస్తోంది. "నందన చక్రవర్తి నంద్యాల పునర్నిర్మాత యనియు, ఆ ప్రభువే ఇప్పుడు మహానంది అని ప్రసిద్ధమైన చోట మహానందీశ్వరుని ప్రతిష్ఠించెననియు లోకప్రతీతి"[1] అని సుప్రసిద్ధ చారిత్రక పరిశోధకులొకరు చెప్పారు. కాగా' 'ఈ నందన చక్రవర్తి నందియాల (ప్రాంతములో నుండి సద్దలూరు/గిద్దలూరు) మొదలగు గ్రామములను వృద్ధిజేసెను. మహానంది క్షేత్రమునకు అన్ని దిశల కట్టించిన నవనందులలో ప్రథమనందిని నందన చక్రవర్తియే నిర్మించినటుల నందియాల స్థానిక చరిత్రము తెలుపుచున్నది'[2]

లోకప్రతీతిని స్థానిక చరిత్రల్ని బట్టి, తెలుగులో వెలువడిన చౌడేశ్వరీ సాహిత్యంలో, నంద్యాలను నందరాజు నిర్మించినట్లు గ్రంథస్థం చేశారు. వాటికి ఉదాహరణ

(a) జానపద సాహిత్యం

'కృపకు పాత్రుని చేయవే యని కూలవేశ్వరుడంతలో - పట్న మదియు బ్రాహ్మణులకూ, పంచిపెట్టవె పావనీ - అనుచు శెలవటు తీసుకొని తానపుడు నాపురి వెడలెనూ-భరితముగ నందేల గట్టుక భాసురంబుగ నుండెను'

- శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము - పుట 65 48వ పాట"

(b) శిష్ట సాహిత్యం

(i) నందవర చరిత్రము[3]

నందవరపురాన్ని "ఆవ్విప్రోత్తముల కాధీనంబు జేసి తాను (నందన చక్రవర్తియు) భార్యాసమేతముగా పురంబు వెలువడి సుందరంబగు నందేలయందు

1. తెలుగు భాషా సమితి వారి విజ్ఞాన సర్వస్వము 4వ సంపుటము 1961లోని మల్లంపల్లి సోమశేఖర శర్మగారి "నందనచక్రవర్తి" వ్యాసం (పుటలు 860-61)
2. కర్నూలు మండల చరిత్రము - (పుట.7) ధరణి రామచంద్రరావు సరస్వతీ ముద్రణాలయము-పత్తికొండ 1936.
3. 18వ శతాబ్దిలో వుండిన మాచవరం పాపనామాత్య కృతం. ఇది అముద్రిత గ్రంథం. దీని తాళపత్ర ప్రతి హైదరాబాద్ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం లో ఉంది. డి.వెం.538.

వసియించి" అని ఈ గ్రంథములో నందరాజు నందేలకు చేరినట్లు చెప్పబడింది. కానీ నందేల నిర్మాత అని మాత్రం ఇందులో పేర్కొనక పోవటం కూడ గమనింపదగిన అంశమే.

ii) చాముండికావిలాసము[1]

ఈ చంపూ కావ్యంలో నందరాజ నంద్యాలపుర నిర్మాత అని ఈ కింది వచనంలో చెప్పబడింది -

"వ. ఇవ్విధంబున నందరాజు మందానందంబున శ్రీ చాముండికా పాదభక్తి పారవశ్యంబు వలన దినదిన ప్రవర్ధమాన శాశ్వతైశ్వర్య ధైర్యస్థైర్య చాతుర్య గాంభీర్యౌదార్యాది సద్గుణ గణంబుల కాధార భూతుండై నిజకాంతయగు శశిరేఖచే సుఖోపవిష్టుండై జననీ జనకుల బోషింపుచు దనకు రాజధానిగా నంద్యాల నామనగరంబు నతి సౌందర్యంబుగా బ్రాకార తోరణ స్తంభ సౌధ మందిరాంగణ శృంగాటకోద్యానవన ఖేయామేయంబుగా నిర్మితంబు జేయించి యందు సులగ్నంబున బ్రవేశించి సుఖంబున నుండి సకల దేశాధిపతులు గొలువ బూజ్యంబగు రాజ్యంబు జేయుచుండె"-

- (చతుర్థాశ్వాసం -118 (పుట 188)

ఈ గ్రంథంలోనిపై వచనంలో నందరాజు నంద్యాల నగర నిర్మాణం చేసినట్లు స్పష్టంగా చెప్పబడింది.

iii) శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము[2]

ఇది చంపూ కావ్యం, దీనిలోని

"వ. నందరాజేంద్రుండంత శాశ్వతైశ్వర్యంబు
లనుభవింపుచుండి యచటికి (నందవరానికి) పంచక్రోశ
మాత్ర దూరంబున నిర్మల ప్రదేశంబున నంద్యాల నామ
నగరం బొకటి గట్టించి తనకు నిజరాజధానిగా జేసికొనియె -(4-203)

సీ. ఈ నగరంబె భాగ్యేందిరా దేవి పే
రొడి తూగుటుయ్యెల నూగుచున్న
దీ పుటభేదనం బే! నవ సౌందర్య
వీచులలో విఱ్ఱ వీగుచున్న,

1. రంగయామాత్యుని రామకృష్ణకవి కృతం (18వ శతాబ్దివారు)
2. గోపాలుని సుబ్బరామకవి (ఈ శతాబ్ది పూర్వార్థంలోని రచన) తాడిపత్రి దేశబంధు ముద్రణాలయం : 1931

దీ పట్టణంబె మహాపూర్వ సంభోగ
భద్ర సామ్రాజ్యమై ప్రబలుచున్న
దీ పురవరమె ధర్మాపార కనదలం
కార స్వరూపమై కేరుచున్న

తే. దనర బహు సౌధ గోపురోద్యాన వరణ
మంట పాంగణ ఖేయ నిర్మల జలాశ
యముల నేత్రోత్సవంబుగ యలరుచుండె
భోగ నిలయంబు నంద్యాల పురవరంబు 4-204 4-205

వ. అప్పట్టణంబు నందు

కం. జననీ జనకుల తోడను
వనితామణి తోడ సకలవైభవములతో
దను చౌడేశ్వరి సేవా
ధనుడై నందుండు రాజ్యతంత్రము నడిపెన్ 4-206"

అనే గద్యాపద్యాల్లో కూడ నందరాజా నంద్యాల పట్టణాన్ని నిర్మించినట్లు చెప్పబడింది.

iv) చౌడేశ్వరీ పురాణము

ఈ వచనగ్రంథం పేరుకు పురాణం అని వున్నా కొంత చారిత్రక దృక్పథంతో కూడా రచించబడింది. ఈ గ్రంథంలో 'అంత నందరాజా నందవరపురంబును గాశికా పట్టణవానులకు నగ్రహారంబుగ దానమిచ్చి దానిని వారి కన్ని విధంబుల నివాసయోగ్యంబుగఁజేసి, తాను క్రీ.శ. 1057 సంవత్సరమునకు సరియగు విళంబినామ సంవత్సరమున గ్రొత్తగ నంద్యాల యనుపేర నొక పట్టణంబును నిర్మింపజేసి యదియె తనకు రాజధానిగ నేర్పడ, సమస్త రాజ్యభారంబును నిర్వర్తింపుచు నుండె. అట్లు రాజ్యభారము వహించియున్నను నతడు నిమిత్త మాత్రంబునకు నధికారియై నిత్యంబును జగదీశ్వరిని సందర్శించి పూజలు సల్పుచుఁ గృతకృత్యుండై విలసిల్లు చుండె" - (చతుర్థ ప్రకరణం - పుటలు 46-47) అని వుండటం నంద్యాల పట్టణ నిర్మాత నందరాజని తెలియజేస్తోంది.

v) శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము [1]

ఈ కావ్యంలో నందరాజు నందవరాన్ని విడిచిన తర్వాత నంద్యాల పట్టణ నిర్మాణం చేసినట్లు ఈ క్రింది గద్యపద్యాలలో చెప్పబడింది-

వ. ఇవ్విధంబున నప్పుడమితేఁ డవ్వీడు[2] విడిచికొంత దవ్వు నడచి యందొక్క చోట మనోహర స్థానంబుంగని పట కుటీరంబు లమర్చి నిలిచి తృణకాష్ఠ జల సమన్వితంబగు నా ప్రదేశంబు మనంబునకుం ఘనంబగు నా నందంబుఁ గూర్ప నదియ రాజధానిగ నిర్మింపందగిన ప్రదేశంబని నిశ్చయించి సుందరంబగు మందిరంబు నిర్మించి క్రమంబునఁ గోట పేటలు కట్టి జనభరితం బొనర్చిన దైవజ్ఞులప్పురంబునకు నందాలయంబను నామంబిడిన-(పంచమాశ్వాసం. పుట 178)

కం. నందాల యాఖ్య నగరము
నందా నందావనీంద్రుఁ డయ్యెడ నధికా
నందమున నేలుచుండెన్
నందాలయ మనుట తుదకు నంద్యాలయ్యెన్

- (పంచమా -పుట 178)

శా. నందక్ష్మావరుఁడయ్యెడన్ బ్రకృతి సౌందర్యాలవాలంబునై
యందంబొందు పవిత్ర దేశమున నీహారాద్రి కన్యావిభున్
నందీ శాఖ్య ప్రతిష్ఠ సల్పి కడు ధన్యత్వంబు నొందెన్ మహా
నంది క్షేత్రమనంగ నన్నెలవు గణ్యంబయ్యె నీ నాటికిన్

- (పంచమా-పుట 178)

vi) ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర

ఈ గద్య పద్యాత్మక రచనలలో నందరాజు నంద్యాల పురనిర్మాత అని ఈ క్రింది విధంగా చెప్పబడింది.

"అంత నందమహారాజు నందవర పురమును ధారవోసిన తదుపరి చక్కగా యోచించి సమీపమున గల చక్కటి భూప్రదేశమున.

---

1. గుమ్మరాజు రామకవి. ఈ శతాబ్ది పూర్వార్థంలో రచన జరిగింది. ముద్రితం : బ్రిటానియా ముద్రాక్షరశాల. మదనపల్లె 1935.

2. నందవరాన్ని విడిచి

సీ. ధరణీశ్వరుండును ధర్మ మార్గ మరసి
విజ్ఞాన వంతుడై వెడలనాడు
పైరు పచ్చలతోడ బహుళ జలాశయ
ములతోడ కడురమ్యములుగ నుండు
చక్కని స్థలమందు మక్కువ నిర్మించె
నందాలయుంబను నగరు నొకటి
పంటలు పండించి వర్థిల్ల జనులెల్ల
గట్టించె చెఱువులు కట్టడాలు
పాటించె నందుడు నాటించె మొక్కలు
మమతతో నిర్మించె మందిరాలు
గీ. ధన్యుడై వెల్గె నారాజు ధరణిలోన
తా ప్రతిష్ఠించె నందీశు తగిన రీతి
నిత్య పూజలు గావించె సత్యనిరతి
దేవి దర్శన భాగ్యంబు దీర్ఘముగను.

ప్రకృతి సంపదలతో తులతూగి మిగుల సస్యశ్యామలమైన భూప్రదేశమున నందీశ్వర స్వామిని ప్రథమ నంది, నాగనంది, వినాయకనంది, గరుడనంది, విష్ణునంది, కృష్ణనంది, సూర్యనంది, సోమనంది యను నవనందులను నందమహారాజు నలువైపుల ప్రతిష్ఠింప జేసెను. అదిగాక శక్తివంచన లేకుండునట్లు శక్తి స్వరూపుడు, ప్రభా సమన్వితుడు, విజ్ఞాన తేజస్సు గల్గిన పరమశివుని క్షీరాభిషేక నిమిత్తమొక చక్కటి కపిల గోవును సంరక్షించుచుండెను. పూజలర్పింప విజ్ఞాన సముద్రుడైన అర్చకు నొకనిని నియమించి పరమానంద భరితుడయ్యెను. ప్రతిదినము సమీపమున గల నందవర శ్రీ చౌడేశ్వరీ మాతకు నిత్యపూజలు జరిపించుచుండెను. కాలక్రమమున రాజు నందీశ్వరుని ప్రతిష్ఠించిన ప్రదేశమే నంద్యాల పట్టణముగా మారెను. నేడు ఆ నంద్యాల పట్టణమే మహాపట్టణముగ వెలసెను" - (పుటలు 36,37)

లోక ప్రతీతిని బట్టి, పై గ్రంథాల్లోని ఉదాహరణలను బట్టి నంద్యాల నిర్మాత నందరాజు అని తెలుస్తోంది.

## 3.14. ఫలితాంశం


నందరాజు చరిత్ర చౌడేశ్వరీ సాహిత్యంలో సత్యలేశాన్ని ఆత్మగా చేసుకుని అసత్య శరీరంతో పరిపుష్టంగా కన్పిస్తోంది. నందరాజుకూ - తద్వారా - చౌడేశ్వరి నందవరంలో వెలసిన కాలానికీ ప్రాచీనత్వాన్ని కల్పించేందుకు కొన్ని శతాబ్దాల నుంచీ కూడా సాహిత్యపరంగా ప్రయత్నం జరిగింది. ఎన్నో పరికల్పనలు, అన్య సంబంధిత గాథల్ని అంటగట్టడాలు, నందరాజు విషయంలో చాలానే జరిగాయి. ఇవన్నీ క్షుణ్ణంగా

పరిశీలించే అవకాశం కలుగక పోవటం వల్ల మల్లంపల్లి సోమశేఖర శర్మలాంటి గొప్ప పరిశోధకులు సైతం 'నందచక్రవర్తి చారిత్రక పురుషుడా' అనే సందేహం వ్యక్తం చేశారు.

నందన చక్రవర్తి చరిత్రలో ప్రసిద్ధ గాంచినవాడు కాకపోయినా ఆయన నందవరాన్ని నంద్యాలనూ రాజధానిగా చేసుకుని 11వ శతాబ్దంలో (నేటి కర్నూలు జిల్లాలోని కొంత భూభాగాన్ని) పాలించాడని ఈ అధ్యాయంలో పరిశీలించిన అంశాల వల్ల అర్థమౌతోంది.

ఆయన సమకాలీన శాసనాలు లభించపోయినా కూడ, విజయనగర ఆరవీటి రాజుల కాలంనాటి శాసనాలలో ఆయన ప్రస్తావన కనిపిస్తోంది. ఆరవీటి వంశీయుల పూర్వీకుల్లో నందరాజు ఒకడని రామరాజీయం స్పష్టంగా పేర్కొనింది. నందరాజు వంశపరంపరలోని వారైన ఆరవీటివారు నంద్యాల, ఆదవాని, ఔకు, కందనవోలు సీమలకు పాలకులుగా వుండటం ఈ సందర్భాన గమనించదగ్గ అంశం. ఈ పాలకులు శాసనాల్లో నందరాజును తమ పూర్వీకుడిగా చెప్పుకున్నారు. ఆరవీటి వారు సోమవంశీయులు, అంటే చంద్రవంశీయులని అర్థం. నందరాజు కూడా చంద్రవంశీయుడని చౌడేశ్వరికి సంబంధించిన జానపద శిష్ట సాహిత్యంలో చెప్పబడింది. చంద్రుడు అత్రి తనయుడు. కనుక ఆరవీటి వారు తమది ఆత్రేయ గోత్రమని శాసనాల్లో చెప్పుకున్నారు. నందరాజు కాశీయాత్ర చేయటం వాస్తవం. అయితే ప్రతినిత్యం యోగవాగల ద్వారా వెళ్లి వచ్చే వాడనటం హేతువాదులు ఒప్పుకోని అంశం. కాశీలో ఆయన తిరుగు ప్రయాణానికి కలిగిన ఇబ్బందిని తొలగించిన విప్రులకు ఆయన సగౌరవంగా నందవరాన్ని దానం చేశాడు. ఆ విప్రులు కూడా పూర్వం ద్రావిడ బ్రాహ్మలే. అంటే దక్షిణాపథం వారే కనుక నందవరానికి వచ్చి నందవరీకులయ్యారు. నందరాజు నందవరంలో చౌడేశ్వరికి ఆలయాన్ని నిర్మించాడు. మేధావులైన నందవరీకులకు ప్రీతి పాత్రుడయ్యాడు. చౌడేశ్వరీ భక్తులైన తొగటవారికి గౌరవనీయుడయ్యాడు. రాజుగారు మేధావి వర్గమైన నందవరీకులను పరిపాలనా యంత్రాంగంలో మంత్రులుగా, గ్రామ కరణాలుగా వుపయోగించుకుని వుంటారు. వీరులైన తొగట వారిని రాజ్యసంరక్షణార్థం సైనికులుగా చేర్చుకొని వుంటాడు. తొగట వీరులు పూర్వం సైన్యంలో వుండేవారనీ ఎన్నో యుద్ధాలు చేశారని అనేక ఆధారాలు లభిస్తున్నాయి.

జానపద, శిష్ట సాహిత్యం, శాసనాలు, కైఫీయతులు, జనశ్రుతులు మొదలైన వాటి ద్వారా నందరాజు కథ మనకు లభిస్తోంది. అయితే కాలగమనంలో ఆగాథ రకరకాలుగా మార్పు చెందినట్లు నిశిత పరిశీలన వల్ల సుస్పష్టమౌతోంది. తరతరాలుగా ప్రచారంలో వున్న పరికల్పనలతో కూడిన కథల్ని నమ్మినంతగా బహుముఖీన శ్రమైక ఫలితంగా వెల్లడించిన చారిత్రక సత్యాల్ని నమ్మాలంటే చారిత్రక దృక్పథం వుండాలి. ఆ దృక్పథంతో చూస్తే నందరాజు చరిత్ర యదార్థమని సుస్పష్టమౌతుంది.



# 4. చౌడేశ్వరీదేవి ఆరాధన

శ్లో. అగమావేక పంస్తుత్యా మాగమార్థ ప్రబోధినీం
అగమావంత జవవీ మాశ్రయే చ్చౌడ మాతరమ్ ॥

శ్లో. రమావాణి పమారాధ్యాం రాకేందు పదృశావ వాం
రక్షితా శేష భువవాం రాజీవాక్షీం భజామ్యహమ్ ॥

- శ్రీ చౌడేశ్వరీ స్తోత్ర కదంబమ్

కర్మకలాపాలు లేదా మంత్రాది గానం మొదలైన వాటి చేత వ్యక్తిగతంగా కానీ, సామూహికంగా గానీ, భగవంతుని కృపను / భగవచ్ఛక్తిని తమకు సంక్రమించేందుకు అత్యంత ప్రాచీనకాలం నుంచి కూడ ఆరాధన జరుగుతోంది. ఆదిమ మానవులు కూడ ఒక విధమైన ఆరాధనను చేసేవారని చరిత్ర చెప్తుంది. పితృదేవతల్ని, స్థానిక క్షేత్ర పాలక దేవతల్ని, వృక్షాది దేవతల్నీ ఆరాధించే ఆచారం మనకు అత్యంత ప్రాచీన కాలంలో కూడ వున్నట్లు తెలుస్తోంది.

## 4.1. ఆరాధన

ఆరాధన నిర్వచనం, ప్రాచుర్య - ప్రాశస్త్యాలు, రకాలు, ఆగమవిధానాలు అనే అంశాలుగా విభజించి ఈ ఉపశీర్షికలో పరిశీలించడమైంది.

### 4.1.1. నిర్వచనం

ఆరాధన అంటే సేవ, కొలువు, పరిచర్య, సంతోషపెట్టటం అని నిఘంటువులు చెప్తున్నాయి [1] "స్వయంభువు, సోపాధికము (లేదా సావధికము) అను రెండు ప్రతి యోగులగు వస్తువులున్నవను భావము ఆరాధనకు ప్రధానమైనది. సావధిక వస్తువు స్వయంభువ వస్తువునకు ఏ విధముగనైన ఉపచారము చేయునపుడు ఆ ఉపచారము ఆరాధన యగును"[2] "ధ్యానముచేగాని, సంకల్పముచేగాని స్వయంభువుతో తాదాత్మ్యమును సాధించుట యనునది సమగ్రారాధనకు దాని ఫలమగు సంపూర్ణతకు మార్గముగా పరిగణింపబడును"[3]

### 4.1.2. ప్రాచుర్య ప్రాశస్త్యాలు

నాగరిక సమూహాల రాజ్యాలు వృద్ధి చెందిన తర్వాత మానవుడు ఆరాధించే ప్రకృతి అతీత దేవతల భావన మార్పు చెందుతూ వచ్చింది. ఒకప్పుడు సూర్యుడు, చంద్రుడు, ఆకాశం, వర్షం, వాయువు మొదలైన ప్రకృతిశక్తుల్లో వారికి ఇష్టం వచ్చిన

1. సూర్య రాయాంధ్ర నిఘంటువు పుట 413 (ప్రథమ సంపుటం). ఆం.ప్ర.సా. అకాడమి 1979.
2. విజ్ఞాన సర్వస్వము 7వ సంపుటం దర్శనములు - మతములు. పుట -288. తెలుగు భాషా సమితి 1962
3. పైది. పుట - 290

దానికి రూపకల్పన చేసి ఆరాధిస్తుండేవారు. కొన్ని సందర్భాల్లో ఆ కాలపు జాతీయ నాయకుని దైవశక్త్యవతారంగా భావించి ఆరాధించటం కూడా కనిపిస్తోంది. ఇందుకు ఉదాహరణ శ్రీకాకుళాంధ్ర దేవుడు, కంటికి కనిపించని దైవాన్ని ఆరాధించేందుకు ఆ దైవానికి సంకేతంగా కొన్ని మూర్తులను తయారుచేసి వాటిని ఆరాధించటం సర్వత్ర కనిపిస్తోంది. కొన్ని సందర్భాల్లో ఏ రూపంలేని చెక్కల్ని, రాళ్లనూ కూడా భక్తులు సాంకేతికంగా ఏర్పరచుకొని పూజించటం వుంది.

### 4.1.3. రకాలు

ఆరాధన స్థూలంగా వైయక్తికం, సామూహికం అని వాటి తారతమ్యాల్ని బట్టి రెండుగా విభజించవచ్చు. సామూహిక ఆరాధన ప్రత్యేక సమయాల్లో మాత్రమే కాలానుసారంగా జరుగుతుంది. భిన్నవృత్తులు, భిన్న ప్రవృత్తులు, భిన్న విశ్రాంతి కాలాలు వుండేవారు అందరకూ అనువైన కాలాన్ని ఎంపిక చేసుకుని ఆ నిర్ణీత సమయాల్లోనే సామూహిక ఆరాధనలు జరుపుతుంటారు. ఒక మహోవ్యక్తిచే స్థాపించబడ్డ భగవన్మూర్తులకు చారిత్రక సంఘటనలతో ముడిపడిన దేవతా స్థానాల్లో, తత్సంబంధిత నిర్ణీత సమయాల్లో సామూహిక ఆరాధనలు జరుగుతాయి. వైయక్తిక ఆరాధన కానీ, సామూహిక ఆరాధన కానీ ఒక నియమబద్ధంగా జరుగుతుంది. ఆ నియమాలు ఆయా ఆగమాలను అనుసరించి వుంటాయి.

### 4.1.4. ఆగమవిధావాలు

"సృష్టి, ప్రళయము, దేవతల అర్చన, మంత్రసాధనము, మంత్ర పునశ్చరణము, షట్కర్మ సాధనము, నాలుగు విధములైన ధ్యాన యోగ సాధనము - ఈయేడు అంశములతో కూడుకొనిన శాస్త్రమును పెద్ద లాగమమందురు"[1]

'కృతే శ్రుత్యుక్త మార్గస్స్యాత్ త్రేతాయాం స్మృతి సంభవ:
ద్వాపరేతు పురాణోక్త: కలౌ ఆగమసమ్మత:'[2]

అంటే కృతయుగంలో వేదం చెప్పిన విధంగా, త్రేతాయుగంలో స్మృతులు చెప్పిన విధంగా, ద్వాపర యుగంలో పురాణాలు చెప్పినట్లూ, కలియుగంలో ఆగమాలు చెప్పిన విధంగా ఆరాధన జరగాలి అని అర్థం.

'ద్వాపర స్య యుగస్యాంతే ఆదౌ కలియుగ స్యచ
ఆగమోక్త విధానేన కలౌ దేవాన్ యజేత్సుధీ
సహదేవా: ప్రసీదంతి కలౌ చాన్య విధానత:
తేషా మాగమ మార్గేణ సిద్ధిర్న శ్రేతవర్త్మనా'[3]

1. శబ్ద కల్ప ద్రుమములోని ఈ అర్థము విజ్ఞాన సర్వస్వము 7 సం. పుట 279.80లో ఇవ్వబడింది.
2. ఆరాధన సంపుటం 29. సంచిక-12 పుట 2 దేవాదాయ ధర్మాదాయ శాఖ, హైదరాబాదు - 1984 డిశంబరు.
3. పైది.

ద్వాపరయుగాంతంలోను, కలియుగారంభం నుండీ ఆగమోక్తంగానే దేవతల్ని పూజించాలి. కలియుగంలో శ్రౌతస్మార్త పురాణాది మార్గ పూజ నిర్వహించినా కూడా దేవతలు ప్రసన్నులు కారు. ఆగమ విధాన పూజ వల్లనే ప్రసన్నులవుతారు.

జ్ఞాన, యోగ, క్రియా, చర్యా అని ఆగమం ప్రధానంగా నాలుగు పాదాలుగా విభజించబడుతుంది.

జ్ఞానపాదంలో పరమాత్మ జీవాత్మ గుణాలు, పరమాత్మ చేసే సృష్టి విధానం, చతుర్దశ లోకాలు, సప్తసముద్రాలు, సూర్యచంద్రులు, నక్షత్రగ్రహాలు, భోగ్యపదార్థాలు వివరించబడతాయి.

యోగపాదం శారీరక క్రియల్ని చర్చిస్తుంది. సంసారబద్ధుడైన జీవుడు దాన్ని తరించాలంటే అనుష్ఠించ తగిన వేదశాస్త్ర, ప్రాణాయామ ప్రత్యాహారాదుల అభ్యాసం యోగపాదంలో నిరూపించబడుతుంది.

క్రియాపాదంలో ఉపాసనా పద్ధతుల కాఠిన్య నివారణ, అర్చనా పద్ధతి సారళ్యం, విగ్రహారాధన, దేవాలయ నిర్మాణం, విగ్రహారాధన, దేవాలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠాపనం, ఉత్సవాలు, పునశ్చరణ, ప్రాయశ్చిత్తాలు, పూజాపద్ధతి వివేచించబడుతుంది.

చర్యాపాదంలో ప్రయోగపద్ధతి వివరించబడి వుంటుంది.

అనాదికాలం నుంచి కూడా వేద విరుద్ధ ప్రస్థాన నిష్ఠులయిన సాగతులు, అర్హతులు మొదలైన వారిచే ఆగమ సంప్రదాయం ఆశ్రయించబడింది. అందువల్ల నిగమ సంప్రదాయ నిష్ఠులగు వారిచే కూడా నిగమాలకు అనుకూలంగా వుండేటట్లు సకలజన శ్రేయస్సు దృష్ట్యా ఆగమ సంప్రదాయం ప్రవర్తితమైంది. అందువల్ల ఆగమాలు అవైదికం, వైదికం అని రెండు తరగతులుగా కన్పిస్తున్నాయి. అయినప్పటికీ కొందరు పండితులు నిగమాలను సంరక్షించేందుకు ఆగమ ప్రమాణాన్ని సాధించేందుకు పూనుకున్నారు. దాని ఫలితంగా నిగమానుకూలంగా వున్నవే ఆగమాలనీ వేదప్రామాణ్యాం అంగీకరించు వారిచేత సిద్ధాంతీకరించబడింది.[1]

ఆగమాలను గురించి పూర్వం నుంచీ భిన్న భిన్న అభిప్రాయాలు వ్యక్తమైనవి. ప్రస్తుత కాలంలో మంత్ర తంత్రాలపై ఆధారపడి విశిష్ట దేవతల్ని ఉపాసించే సాధనా మార్గాలు ఆగమాలుగా ఎంచబడుతున్నాయి.[2]

---

1. విజ్ఞాన సర్వసం - 7 సం. పుట -280 తెలుగు భాషా సమితి 1962
2. పైది.

మత దృష్ట్యా ఆరాధించే దేవత దృష్ట్యా ఆగమాలు శాక్త, శైవ, వైష్ణవాది భేదాలుగా కూడా రూపొందాయి.

## 4.2. శాక్తేయం

శక్తికి సంబంధించింది శాక్తేయం. శక్తిని ఆరాధించే వారిని శాక్తేయులు అంటారు.

శాక్త దర్శనం మంత్రాలకు అధిక ప్రాధాన్యాన్ని ఇస్తుంది. ఇవి శబ్ద బ్రహ్మోత్పవాలు. సృష్టిక్రమంలో శక్తి యొక్క మొట్టమొదటి రూపం నాదం. అందువల్లనే ధ్యానసాధనాలుగా మంత్రాలకు ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది.

### 4.2.1. ప్రాచీనత

శక్త్యా రాధనకు అంకురార్పణం వేదాల్లో కన్పిస్తుంది. ఋగ్వేదంలో 'శక్తి' సర్వ మహాశక్తుల సమహారమూర్తిగా అభివర్ణించబడింది.

### 4.2.2. ప్రాశస్త్యం

"శాక్తము ఇప్పటికంటె గూడ పూర్వము అధిక ప్రచారములో నున్నట్లు అగుపడును. శక్తి శివుని భార్య గాన శాక్తమునకు శైవముతో ఘనిష్ఠ సంబంధము కలదు...... దార్శనిక దృష్టితో చూచినచో శాక్తదర్శనము ఒక విధముగ అద్వైత దర్శనమని చెప్పవచ్చును. ఈ దర్శనము ప్రకారము సర్వలోకాధారమగు ఒక తత్త్వమున్నది. అదియే శక్తి. అది అద్వితీయము, సచ్చిదానంద స్వరూపము; నిర్గుణము. దీనికంటె భిన్నముగ గన్పట్టు వస్తువులన్నియు వాస్తవమున శక్తితత్త్వా భిన్నములు"[1]

శాక్తేయులు జగదుత్పత్త్యాది హేతుభూతమగు పరతత్త్వాన్ని స్త్రీమూర్తిగా జగజ్జననిగా భావిస్తారు. అందువల్ల శాక్తేయంలో స్త్రీలకు మాతృరూపిణులుగా అత్యంత పూజనీయమైన ఉత్తమస్థానం ఇవ్వబడింది.

### 4.2.3. వైదికం ; తాంత్రికం

వేదోక్తంగా ఆరాధనా విధానాన్ని సాగించటం వైదికారాధనం; తాంత్రిక పద్ధతిలో ఆరాధనా విధానాన్ని సాగించటం తాంత్రికారాధనం.

వైదిక ఆరాధనా విధానంలో మధుమాంసాది నివేదనం దేవతాదులకు సమర్పించటం వుండదు.

---

1. సంగ్రహ ఆంధ్ర విజ్ఞాన కోశము పుట 481

తంత్రం అంటే "జ్ఞానమును విస్తరింపచేయునది" అని అర్థం. తత్త్వ మంత్రాల అర్థాన్ని స్పష్టీకరించి, భవబంధాల నుంచి మానవుణ్ణి రక్షించి మానవుడికి విముక్తిని కల్గించేది కనుక దానికి తంత్రమని వుత్పత్త్యర్థం వున్నట్లు కామికాగమంలో చెప్పబడింది.

"తనోతి విపులానర్థాం స్తత్త్వ మంత్ర సమన్వితాన్
త్రాణంచ కురుతే యస్మాత్ తంత్ర మిత్యభిధీయతే"[1]

పై వ్యుత్పత్త్యర్థాన్ని బట్టి వైదికారాధనకు తాంత్రికారాధనకు పరమలక్ష్యం ఒక్కటే అని సూచించబడుతోంది. "తంత్రములకు ఆగమములని నామాంతరము. భారతీయ సంప్రదాయము ననుసరించి తంత్రములకు వేదములే మూలము."[2]

హిందూమతంలో తంత్రాల ప్రభావం అడుగడుగున గోచరిస్తుంది. ఎన్నో పూజలు, వ్రతాలు, వుత్సవాలు ప్రత్యక్షంగానో పరోక్షంగానో తంత్రసంబద్ధాలై వుండటం కనిపిస్తోంది.

వైదిక విధానంలో వలె కాక తాంత్రిక విధానంలో స్త్రీ పురుష భేదం లేక అన్ని వర్గాల వారు కూడా తాంత్రిక విధానాల్ని ఆచరించేందుకు అధికారులే. "సర్వవర్ణాధికారశ్చ నారీణాం యోగ్య ఏవచ" అని గౌతమీ తంత్రం చెప్తుంది.[3]

వామాచార తాంత్రిక ఆరాధనా విధానానికి పంచతత్వ విధానమని పేరు. ఇందులో మద్యం, మాంసం, మత్స్యం, ముద్ర (ధ్యానం) మైధునం అనేవి దేవికి అర్పించబడుతాయి. దీనికి పంచమకార పూజ అని పేరు.[4]

## 4.3. చౌడేశ్వరీ ఆరాధకులు

'శ్రీ చౌడేశ్వరీదేవి ఎందరో భక్తులకు ఆరాధ్యదేవత, కాగా కొందరికి ఉపాస్య దేవత' ఈ దేవతను ఆరాధించే వారిలో ప్రముఖంగా పేర్కోదగ్గవారు తొగటులు, దేవాంగులు, నందవరీకులు, యాదవులు, ఇతర భక్తాదులు.

ఈ ఉపశీర్షికలో ఆయా ఆరాధకులను గురించీ దేవీభక్త సంఘాల-సేవలను గురించీ పరిశీలించబడుతుంది.

---

1. సంగ్రహ ఆంధ్ర విజ్ఞానకోశము - పుటం 480. శాక్తతంత్రము.
2. పైది
3. పైది
4. పైది

### 4.3.1. తొగటులు

తొగటులకూ చౌడేశ్వరికీ పౌరాణిక, చారిత్రక సంబంధాలు వుండటం వల్ల వీరు చౌడేశ్వరీ ఆరాధకుల్లో ప్రముఖంగా పేర్కొదగిన వారయ్యారు.

చౌడేశ్వరీదేవి ఆవిర్భవించి దుష్టశిక్షణ కోసం ఆ దేవి చేసిన యుద్ధాల్లో తొగట వీరులు పాల్గొనటం పౌరాణిక రచనల్లో కనిపిస్తోంది. ఈ వివరాలు "దేవీ ఆవిర్భావం" ప్రథమాధ్యాయంలో పేర్కొనడమైంది.

చారిత్రకంగా చూస్తే వీరి ప్రధానవృత్తి అయిన నేతపనికి "చౌడ" శబ్దానికి వుండే సన్నిహిత సంబంధాన్ని గురించి ద్వితీయాధ్యాయం "చౌడేశ్వరీ నామభాష్యం"లో నిరూపితమైంది.

నందరాజాకు రాజ్య సుస్థిరత్వం, విస్తరణల కోసం సైనికదళం కావలసి వచ్చింది. ఆ సైనికులుగా నందరాజా తొగట వీరుల్ని ఎంపిక చేసుకున్నాడు. నందరాజా నందవరంలో చౌడేశ్వరిని ప్రతిష్ఠించి అటు దేవికీ ఇటు తొగట వీరక్షత్రియ సైన్యానికీ ప్రీతిపాత్రుడయ్యాడు. ఈ విషయం "నందన చక్రవర్తి" అనే శీర్షికన తృతీయాధ్యాయంలో చెప్పబడింది.

పై అంశాల వల్ల తొగటులు చౌడేశ్వరీ ఆరాధకుల్లో ప్రముఖులని స్పష్టమౌతుంది.

దక్షిణ భారతదేశపు కులాలు - జాతులను గురించి విశేష పరిశ్రమ చేసిన ఈడ్గార్ థర్స్టన్ (Edgar Thurston) తొగటులను గురించి కూడా రాశారు. అందులోని కొన్ని వాక్యాలు కింద ఉటంకించడమైంది -

"The Togatas are Telugu Weavers, most numerous in the Cuddapah district, who manufacture the coarsest kind of cotten clothes such as are worn by the poorer classes..... As regards their origin, some Togats claim to be sons of Choudeswari, Who threw some rice on to the fire, from which sprung a host of warriors, whose descendants they are other give puspandaja Rishi as the name of their ancestor concerning Choudeswari, Mr. Francis writes as follows - 'connected with the margosa tree (melia Azadirachta) is the worship of Chaudeswari, the goddess of Togata Caste of Weavers. She is supposed to reside in margosa trees and either the tree itself or a stone representing the goddess and placed as its foot, is worshipped by the Togatas at certain reasons, such as the Telugu New Year day. Apparently the other Weaver Castes take

no share in the ceremonies. The consists largely of animal sacrifices. Never the less, a particular class of Brahmins, called Nandavarikula Brahmins take a prominent part in the festival' (Gazetteer of the Anantapur District)..... Choudeswari is the patron god of the Togatas, They also worship poleramma, Kotamma and other minor deities"[1]

చౌడేశ్వరీదేవి వెలసిన ప్రధాన ఆలయాల్లో నందవరంలోని ఆలయం ప్రప్రథమమైంది. అక్కడ దేవికి మొదట్లో నందవరీక బ్రాహ్మణులే నిత్యపూజాది కైంకర్యాలు జరిపేవారనీ, కాలక్రమేణా నందవరీకులు దేవీపూజకు తొగట వారిని నియమించారనీ 18వ శతాబ్దంలో వుండిన నందవరీక కవి అయిన రంగయామాత్యుని రామకృష్ణకవి రచించిన 'చాముండికావిలాసం'[2] పంచామాశ్వాసంలోని ఈ క్రింది పద్యాలు తెలియచేస్తున్నాయి.....

"సీ.... ...

వారాణశీ విప్రవర్యులు పూజింపు

చుండగా గలియుగ మ్మర్వి బరగె

నాసమయంబున నంబిక యొకనాటి

రాత్రి నందరకును ప్రకటముగను

గీ. దోచి ప్రావృడబ్దతులి తోక్తులను బల్కె

కలియుగంబు గాన ఘనతరమగు

భక్తి నిష్ఠ మీరు బాగుగా బూజించి

నను నిజంబు దృష్టి సనదు మనము 49

కం. భావము మధుమాంసాదుల

పై వేడుక పడెను గాన బ్రాహ్మణులరు మీ

కావిధి యసహ్యమగునటు

శ్రీ వెలయగ జేయువారి జెప్పెద వినుడీ 50

---

1. "CASTES AND TRIBES OF SOUTHERN INDIA" (P 170-171) Vol. VIII (r to 2) Edgar Thurston. Cosmo Publication - Delhi - 1975.
2. శ్రీ చంద్రమౌళీశ్వర ప్రెస్సు - కర్నూలు - 1914

తే.గీ. మున్ను పుష్పాండ నామ సన్ముని తపోవ
నమున నాదివ్య కరుణచే కుముదములను
తొగటు లన బుట్టి దేవతా నగము చెంత
నున్న వారలు గడక నత్యుత్సవముల 51

కం. వారికి కలియుగమున నను
మీరలు పూజింపు డనుచు మీరిన కృప నెం
తే రహి బలికితి మును నా
కారణమున వారినిటకు కడు వడి మీరల్ 52

కం. పిలిపించి నేను బల్కిన
పలుకులు వారలకు దెల్పి వారని కడిమిన్
కలియుగ యుక్తాహారం
బుల నాకిడునట్లు మీరు బోధింపదగున్ - 53

శా. ఆ పుష్పాండ తనూజ వర్గముల యందస్మత్పదధ్యానయు
క్తాపార ప్రతిభుండహోబిల వరాఖ్యన్మీరు వాడాతని
న్నా పాదార్చక పాళికిన్ విభుని విన్నాణంబుగా జేసియు
న్గా పాడందగునంచు బల్కి మతియున్గల్యాణి వల్కె న్రహిన్ 54

కం. వారలు దగురీతి గనను
గారవమున పూజసేయగా నాదరణ
న్మీరలు పరిరక్షకులై
యారయగా వలయు నెప్పుడతి జాగ్రతతోన్ 55

కం. అని పల్కి యదృశ్యంబై
చనినన్మరునాడు విప్రసంఘము గుములై
ఘనముదమున చాముండిక
వినిపించిన సంగతులను విశదము గాగన్ 56

తే.గీ. ఒకరి కొకరు దెల్పి సకలేశ్వరి మనంబు
సెలఁగె నిట్లు గాన దలదుఁ గూడ
దింక నొండు విధము నెల్ల వారమును బు
ష్పాండజాలను బిల్వ నంపవలయు. 57

తే.గీ. అట్లు బిలిపింప కుండిన నంబిక మన
కేమి యొగ్గొనరించునో హృదయ మందు
గినిసి యని భయమొంది నెమ్మనములందు
నిశ్చయించిరి దేవి మన్నింప గడగ 58

సీ. నిశ్చయించి సురాద్రి నిలయుడహోబిలు
సపరివారంబుగా నపుడ బిల్వ
నంపిన నాతడత్యంత మోదంబున
దమ వారి నెల్లగాంతా తనూజ
పుత్రికా జామాతృ మిత్ర వర్గ సమేత
ముగ నందవరపురంబునకు దోడు
కొని రాగనుంగొని కుంభినీదివిజాలా
తనిదగ మన్నించి యనఘునేటి

తే.గీ. నుండి చాముండి కార్చనా ఖండదీప
మహిత తద్వార గేహ సమ్మార్జనోత్స
వాదులన జాది జీవద్రవ్య సునివేద
నముల చాముండికా మానసము సెలంగ 59

కం. వారక పూజాలు మీ మీ
వారలు గావింపు డనుచు వారికి నంతన్
బేరిమి వృత్తులు గృహములు
గారవమున నొసగుటయును ఘనతర భక్తిన్ 60

ఉ. వంతుల నేర్పరించుకొని వారలహోబిలునాజ్ఞ నంబికా
కాంత ననారతంబు జనకాండము బ్రస్తుతి సేయ బూజల
త్యంతముదావహోత్కలయి యామిష దివ్యసురా నివేదనా
క్రాంతముగా నొనర్చుటయు రంజిలె దేవి మనంబునందొగిన్ 61"

గోపాలుని సుబ్బరామకవి కూడా చౌడేశ్వరీ మహాత్మ్యము[1] (5.6)లో ఈ విషయాన్ని ఈ క్రింది పద్యంలో సూక్ష్మంగా చెప్పాడు.

1. తాడిపత్రి దేశబంధు ముద్రణాలయము 1931

శా. ఆర్యుండైన యహోబిలాహ్వాయు ననుజ్ఞాలాపనానర్హ వై
దూర్యంబుల్ దలదాల్చి యత్తొగట బంటుల్ వంతులన్ భక్తిదూతా
త్పర్యం బేర్పడ బూజ సల్పుచు శుభ ప్రాచుర్య భోగాయురై
శ్వర్యా చార్య ధురీణతం గనిరి తచ్చౌడేశ్వరీ సత్కృపన్

పామిశెట్టి వేంకటేశం వీరుడు "చౌడేశ్వరీ పురాణము అను ఆంధ్ర తొగటు వీరుల చరిత్రము (వచనము)"[2] లో కూడా ఈ విషయాన్ని స్పష్టంగా ఇలా తెల్పాడు - "........ అంబిక యొకనాటి రాత్రి బ్రాహ్మణుల కందరకును స్వప్నంబునం దోచి వారితో విస్పష్టంబుగ నిట్లని వక్కాణించె. ఇది కలియుగంబు గనుక మీరు నన్నింక నెప్పటివలె సదాచార రీతుల బూజించితిరేని నాకేమియు దృప్తి జనింపదు. నా మనసు మధుమాంసములనె యెప్పుడు నపేక్షించు చుండు, బ్రాహ్మణులగుటం జేసి మీకవి యస్పర్శనీయంబులు కావున మీరు బుష్పాండజముని వంశస్థులగు తొగట వారలనిటకు రప్పింపుడు. కలియుగంబున నన్ను సాదర భావంబుతో బూజించునట్లు వారలకిదివరకె నేను యాజ్ఞ నొసంగి యుంటిని. వారినిటకు బిలిపించి నా పలుకుల నెల్ల వినిపించి కలియుగంబున నాకు యుక్తాహారంబుల నిడునట్లు చేసి వారిలో ముఖ్యుండగు నహో బలాఖ్యుని ప్రభువుగా నియమించి యుచితరీతుల వారి నారయు చుండుడని సెలవిచ్చుచు నాదేవి యదృశ్యమయ్యె".

పిదప నందవర విప్ర సమూహం పై విధంగానే ఏర్పాటు చేసినట్లు పేర్కొబడింది.

క్రీ.శ. 1424 ప్రాంతాన హరిహర దేవరాయలవారు విజయనగర సామ్రాజ్యాన్ని ఏలుతున్నప్పుడు ఏరువ రాయలవారు పానుగల్లు పట్టణాన్ని పాలించేవాడు. ఏరువరాయల వారికి అహోబిలుడు సమకాలికుడు. ఈ విషయాన్ని తొగట వీరుల చరిత్రను తెలిపే గ్రంథాలన్నీ స్పష్టపరుస్తున్నాయి. కనుక దీనివల్ల క్రీ.శ. 15వ శతాబ్దం నుంచి తొగట వారు నందవరం చౌడమ్మకు పూజారులుగా వున్నారని తెలుస్తోంది.

## 4.3.2. దేవాంగులు

చౌడేశ్వరీదేవి ఆవిర్భావం దేవాంగ పురాణం ప్రకారం దేవాంగుల మూలపురుషుడైన దేవల మహర్షిని రక్షించేందుకు జరుగుతుంది. ఈ విషయం ప్రథమాధ్యాయం చౌడేశ్వరీదేవి ఆవిర్భావంలో "దేవాంగ సంబంధి" ఉపశీర్షికలో వివరించడమైంది.

2. పుట 75 - Ananda Press, Madras - 1937

దేవాంగుల ప్రధాన వృత్తి అయిన నేతపనికి "చౌడ" శబ్దానికి వుండే సన్నిహిత సంబంధం ద్వితీయాధ్యాయం "చౌడేశ్వరీ నామభాష్యం"లో నిరూపితమైంది.

పౌరాణికంగా చారిత్రకంగా సంబంధాలు కలిగి వుండటం చేత దేవాంగులు చౌడేశ్వరిని తమ కులదేవతగా ఆరాధిస్తున్నారు.

దక్షిణ భారతదేశపు కులాలు - జాతులను గురించి విశేష పరిశ్రమ చేసిన ఈడ్గార్ థర్‌స్టన్ (Edgar Thurston) దేవాంగులను గురించి కూడా రాశారు. అందులోని కొన్ని వాక్యాలు క్రింద ఉటంకించడమైంది -

"The Devangas are a caste of Weavers, speaking Telugu or Canarese who are found all over the Madras presidency.......... They were employed in Weaving Women's saris in pure cotton or with a silk border, which were sold to rich merchants in the local bazaar, some of whom belong to the Devanga Caste.

The Devangas are also called Jandra or Jada (great men), Dendra, Devara, Dera, Seniyam and Sedare. At Coimbatore, in the Tamil Country, they are called Settukkaram (economical people)

When Brahma the creator created the charm and acharam, or the animate and inanimate creation, the Devatas or gods, Rakshasas or evil demons, and the human race, were with out a covering for their bodies, which displeasing the god Narada or reason, he waited upon parameshwara or the great Lord at his place on the Kailasa parvata or mountry paradise, and represented the indecent state of the inhabitants of the Universe and prayed that he would be pleased to devise a covering for their nakedness. Parameswara saw the propriety of Narada's request, and thought it was proper to grant it. While he was so thinking, a male sprang into existence from his body, whom he named Devaangam or the body of the God, in allusion to the manner of his birth. Devaangam instantly asked his progenitor why he had created him. The God answered Repair the pala Samudram or sea of milk. Where you will find Srimahavishnu or the august mighty god vishnu, and he will tell thee what to do. Devangam repaired to the pres-

ence of Sri Mahavishu, and represented that parameshwara had sent him, and begged to be favoured with vishnu's commands. Vishnu replied 'Do you weave cloth to serve as a covering to the inhabitants of the Universe' Vishnu then gave him some of the fibres of the lotus flowers that grew from his navel and taught him how to make it into cloth. Devaangam wove a piece of cloth, and presented it to vishnu. Who accepted it, and orderded to depart and to take the fibres of trees and make raiment for the inhabitants of the vishnu loka or gods. Devangam created ten thousands weavers. Who used to go to the forest and collect the fibre of trees, and make it into cloth for the Davatas or gods and the human race. One day, Devaangam and his tribe went to a forest in the Bhuloka or earthly world in order to collect the fibre of trees. When he was waxed wroth, and unbending his Jata or long plaited hair, garee it a twist, and struck it once on the ground. In that moments a shakti, or female goddess having eight hands, each grasping a war like weapon sprang from the earth, attacked the Rakshasas, and defeated them. Deva angam named her Chudeswari or goddess of the hair. and, as She delivered his tribe out of the hands of the Raskshasas, he made her his tute lary divinity"

The tribal goddess of the Devangas is Chaudeswari a from of Kali or Durga who is worshipped annually at a festival, in which the entire community takes part either at the temple, or at a house grove specially prepared for the ocasion."[1]
పై అంశాల్ని బట్టి దేవాంగ కులం వారి మూల పురుషుడైన దేవలుని కాలం నుంచీ కూడా వీరు చౌడేశ్వరిని కులదేవతగా ఆరాధిస్తున్నారని తెలుస్తోంది.

### 4.3.3 నందవరీకులు

నందవరీకులు ఋుక్ శాఖీయ బ్రాహ్మణులు. ఋుగ్వేదంలో శక్తి ప్రశంస వుంది. కనుక వీరు శక్త్యారాధకులు, నందరాజు వీరికి అగ్రహారం దానంగా ఇచ్చాడని

1. Casts and tribes of Southren India
Edgar Thurston published by Madras Govt.

చాముండేశ్వరి కాశీ నుంచి వచ్చి రాజా గారికి సాక్ష్యం చెపుతుంది. పై కారణాల వల్ల అనాదికాలం నుంచి శక్త్యారాధకులుగా వుండిన వీరు చౌడేశ్వరిని తమ కులదేవతగా చేసుకున్నారు.

పూర్వం వీరు నందవరంలో వుండే చౌడేశ్వరీ దేవ స్థానంలో భూగర్భాలయంలోని చౌడేశ్వరిని వైదికాచార పద్ధతిలో ఆరాధించేవారని జనశ్రుతి.

వీరు చౌడేశ్వరిని ఆరాధించే తొగటులు, దేవాంగులు మొదలగువారికి గురుతుల్యులు.

Castes and tribes of Southern India లో Edgar Thurston గారు బ్రాహ్మణులను గురించి వ్రాస్తూ వీరిని గురించి కూడా ఈ విధంగా చూశారు -

"The Nandavarikulu are all Rig Vedis and regard chaudeswari the goddess of the Devangas as their tutelary deity when a Nandavariki Brahman goes to a Devanga temple, he is treated with much respect and the Devanga priest gives up his place to the Nandavariki for the time being. The Nandavariki Brahmans are in fact, gurus or priests to the Devangas."[1]

### 4.3.4. విశ్వబ్రాహ్మణులు

ఒకానొక జానపద గేయగాథ ప్రకారం సొడుదిన్నెకు వచ్చి నిలిచిన చౌడమ్మ శక్తిని గురించి, ఆమె సత్య ప్రభావాన్ని గురించి పాణ్యం నుండి వచ్చిన ఒక విశ్వబ్రాహ్మణుడు ప్రజలకు తెలియచేస్తాడు. అప్పుడు వారు ఆమెకు అక్కడ ఆలయాన్ని నిర్మిస్తారు.

శక్తి రూపిణి అయిన కాళి విశ్వబ్రాహ్మణుల కులదేవత, కాళి ప్రతిరూపమైన చౌడేశ్వరిని వీరు ఆరాధించటంలో విప్రతిపత్తి లేదు.

నందవరం చౌడేశ్వరి ఆలయంలోని ఒక ప్రాచీన శిలాశాసనంలో వీరి సేవను గురించిన ప్రస్తావన వుండటంపై జనశ్రుతి గాథకు ఉపబలకంగా నిలుస్తోంది. ప్రతి ఏట జరిగే జ్యోతి వుత్సవ సందర్భంలో అమ్మవారికి పాణ్యం విశ్వ బ్రాహ్మణులే దృష్టి చుక్క పెట్టడం ఆనవాయితిగా వస్తోంది.[2]

### 4.3.5. యాదవులు

1. Vol. 1 Page No. 366
2. వివరాలకు చూడండి 4.5.2. 'దృష్టిచుక్క'

శ్రీ మద్భాగవత పురాణ కథానుగుణంగా దేవకీ వసుదేవులకు శ్రీకృష్ణుడు అష్టమ గర్భాన జన్మిస్తాడు. అదే సమయాన యాదవ రాజయిన నందగోపుడు యశోదలకు శక్తి స్వరూప అయిన మాయ జనిస్తుంది. కంసుని బారి నుంచి శిశువుగా వున్న కృష్ణుడిని తప్పించేందుకు వసుదేవుడు ఆ శిశువును నందగోపుడి భార్య అయిన దేవకి దగ్గర చేర్చి ఆమెకు జన్మించిన శక్తి స్వరూపను చెరసాలలోకి తనతోపాటు చేరవేస్తాడు. కృష్ణుడు నందకుమారుడిగా పెరుగుతాడు. ఆ కారణాన శక్తి స్వరూప అయిన మాయ శ్రీకృష్ణునికి చెల్లెలి వరుస అవుతుంది. యాదవరాజు అయిన నందగోపునికి జన్మించిన కారణాన మరియు తమ కులంలో అభివృద్ధి చెంది పెరిగిన శ్రీకృష్ణునిపై వుండే భక్తి ప్రపత్తుల కారణాన, శక్తి స్వరూప అయిన మాయపై కూడ యాదవులు భక్తి కలిగి వుండటం సహజం. కనుక శక్తిస్వరూపంగా విరాజిల్లుతున్న చౌడేశ్వరిని యాదవులు ఎన్నో తరాల నుంచి ఆయా ప్రాంతాల్లో వుండే ప్రాదేశిక ఆలయాల్లో ఆరాధిస్తున్నారు.

నందవరం చౌడేశ్వరీదేవి స్థలపురాణం రీత్యా చూస్తే నందవరాన్ని నందరాజు పాలించాడు. ఆ నందరాజుకు మహానందీశ్వరుని ప్రతిష్ఠించిన నందరాజుకు అభేదం కల్పించబడింది. మహానందీశ్వరునికి ప్రతినిత్యం క్షీరాభిషేక నైవేద్యాలకు గాను నందరాజు కొన్ని ఆవులను కేటాయించి యాదవులను వాటి పోషణకు నియమిస్తాడు.

నందరాజు ఆరాధ్యదైవం చౌడేశ్వరి. ఆమెకు నందవరంలో నందరాజు ఆలయం కట్టించాడు. తమ ఏలిక ఆరాధించే చౌడేశ్వరిని ఆ ప్రాంతాన వుండే యాదవులు కూడా ఆరాధిస్తూ వచ్చారని తెలుస్తోంది.

### 4.3.6. ఇతరులు

ప్రతి కులం వారికీ కులదేవతలు ఉన్నారు. అయితే ప్రఖ్యాతి వహించిన కులదేవతలు కొందరు కాలక్రమేణా ఆ కులం వారికే పరిమితం కాక ఆ ఊరిలోని వారందరకూ గ్రామదేవతలుగా మారి ఆ ప్రభావం వల్ల ప్రాదేశిక ఆరాధ్య దేవతలుగా మారడం జరిగింది. అఖిలాండేశ్వరి అయిన చాముండేశ్వరి ఆది పరాశక్తి. శక్తిస్వరూప అయిన చౌడేశ్వరీ దేవిని తొగటులు, దేవాంగులు, యాదవులు, నందవరీకులకు మాత్రమే గాక ఎందరికో ఆ దేవత ఆరాధ్యదేవత, మరెందరికో ఉపాస్యదేవత.

## 4.4. ఆరాధనా పద్ధతులు

చౌడేశ్వరీదేవి ఆలయాల్లో ముఖ్యంగా వైదికాచారం, వామాచారం అనే రెండు పద్ధతుల్లోనూ ఆరాధన జరుగుతూ వుంది.

### 4.4.1. వైదికాచారం

చౌడేశ్వరీదేవి వెలసిన ఆలయాల్లో ప్రథమ గణ్యమైంది నందవరంలోని ఆలయం. అక్కడ చౌడేశ్వరికి పూర్వం నందవరీక బ్రాహ్మణులే నిత్య పూజాది కైంకర్యాలు జరిపేవారు. వారు జరిపే నిత్య పూజాదికాలు వేదోక్త విధానంగా వైదికా చార యుక్తంగా జరిగేవని వేరుగా చెప్పనక్కరలేదు.

చాముండికా విలాసాది గ్రంథాం వల్ల పూర్వం నందవరంలో నందవరీకులే చౌడేశ్వరీ దేవి పూజలు నిర్వహించే వారని తెలుస్తోంది.[1]

### 4.4.2. వామాచారం

తాంత్రిక పూజల్లో వామాచార పద్ధతి ఒకటి.

శ్లో. మద్యం మాంసంచ మీనంచ ముద్రా మైథున మేవచ
మకార పంచకం ప్రాహుర్యోగినాం ముక్తి దాయకం"[2]

మద్యం, మాంసం, మత్స్యం, ముద్ర (ధ్యానం), మైథునం అనే పంచమకార పూజ వామాచారంలో కన్పిస్తుంది.

పంచమకారాలను యథాతథంగా సమర్పించటం వామాచారంలో మొదటి విధానం. పంచమకారాలకు ప్రతినిధులుగా పాలు మొదలైనవి సమర్పించటం రెండో విధానం. కేవలం మానసికమైన పంచతత్త్వాలను సమర్పించటం మూడో విధానం. మూడో విధానం అత్యుత్తమమైంది.

మానసిక భూమికలో పంచమకార తత్త్వాల అర్థం వేరు. మద్యం అంటే సహస్రార చక్రం నుంచి స్రవించే అమృతం. దానిని ఆస్వాదించటం మద్యపానం.

"వ్యోమ పంకజ నిష్యంద సుధాపాన రతోనరః
మధుపాయీ సమః ప్రోక్త స్త్వితరే మద్యపాయినః"
(-కులార్ణవ తంత్రం)

పుణ్యా పుణ్యాలనే పశువుల్ని జ్ఞానఖడ్గంతో ఖండించి పరతత్త్వమందు మనోలయాన్ని చేయటం మాంసాశనం.

"పుణ్యాపుణ్య పశుం హత్వా జ్ఞాన ఖడ్గేన యోగవిత్
పరేలయం నయే చిత్తం మాంసాశీ సనిగద్యతే"
(-కులార్ణవ తంత్రం)

---

1. చాముండికా విలాసం 5 ఆ - 49 పద్యం.
2. శాక్తతంత్రము - పుల్లెల శ్రీరామచంద్రుడు, సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశం, పుట 482.

ఇడా పింగళానాడులలో సంచరించే శ్వాసను కుంభకం ద్వారా నిరోధించి సుషుమ్నా నాడియందు ప్రవేశించేటట్లు చేయటం మాత్స్యసాధన. కింది శ్లోకంలో గంగా యమునలంటే ఇడా పింగళనాడులు వాటియందు ప్రసరించే శ్వాసప్రశ్వాసాలే మత్స్యములు

"గంగా యమున యో ర్మధ్యే ద్వౌమత్స్యౌ చరత: సదా
తౌ మత్స్యౌ భక్షయే ద్యస్తు సభవేన్మత్స్య సాధక:"
- (ఆగమసారం)

సత్సంగంచే అసత్సంగాన్ని ముద్రించటం ముద్ర.

"సత్సంగేన భవేన్ముక్తి రసత్సంగే షు బంధనం
అసత్సంగ ముద్రణం యత్తు తన్ముద్రా: పరికీర్తితా:"
-(విజయతంత్రం)

కుండలిని సహస్రార మందలి పరమ శివునితో కలిసేటట్లు చేయటం లేదా సుషుమ్నకు ప్రాణంతో సంబంధం కలిగేటట్లు చేయటం మైథునం.

ఈ విధంగా పంచమకార తత్త్వం అతి గహనమైంది. దీనిని బట్టి పంచమకారాలను యథాతథంగా సమర్పించటం అథమమని తేలుతుంది. ఇందులోని ముఖ్యోద్దేశ్యం ఆత్మనిగ్రహం. సామాన్యదృష్టికి అపవిత్రాలుగాను అకార్యాలుగాను కనపడే ద్రవ్య క్రియాదుల్లో కూడా దివ్యశక్తిని చూడగల్గుటను అభ్యసించడమే ఇందులోని ప్రధానోద్దేశ్యం.

తొగటులు మధుమాంసాలను దేవికి నివేదించి ఆరాధిస్తున్నారు.

### 4.4.3. ఆరాధనా పరిణామం

భూగర్భంలోని నందవరం చౌడమ్మ ఆలయంలో నందవైదికులు వైదికాచారంతో ఆరాధన సాగించగా భూమి ఉపరితలాన వుండే అక్కడి చౌడమ్మను తొగటులు వామాచార పద్ధతిలో అంటే మధుమాంసాదులు నివేదనం చేసి ఆరాధన సాగించే వారని జనశ్రుతి. కాలగమనంలో భూగర్భాలయ ద్వారం పూర్తిగా మూసివేయబడింది.

భూమి ఉపరితలాన వెలసిన నందవరం చౌడేశ్వరీ ఆలయంలో నేటికి కూడా నందవరీకులు వైదికాచార పద్ధతిలోనూ, వామాచార ఆకర్షితులు, శూద్రాదులు మధుమాంసాది నివేదనల ద్వార ఆరాధనలు సాగిస్తున్నారు. అయితే బలి మొదలైనవి ప్రభుత్వం నిషేధించటం వల్ల, ఆలయ ప్రాంగణంలో ఈ రకమైన ఆరాధనా విధానాలు సాగకున్నా కూడా ఆలయం వెలుపల నుంచే దేవికి వీటిని సమర్పిస్తున్నారు.

తొగటులకు దేవాంగులకు కులదేవత అయిన చౌడమ్మ మొదట్లో అవైదికాచార పద్ధతిలో పూజించబడేది. అయితే 11వ శతాబ్దం నుంచి నందవరీకుల ప్రమేయం వల్ల వైదికాచార పూజలు కూడా సమాంతరముగా మొదలైనాయి. క్రీ.శ. 14వ శతాబ్ది కాలంలో వీరి ప్రాబల్యం కొంత తగ్గి తొగటులకు అర్చన విధులు అప్పగించినట్లు తెలుస్తోంది. నేటికీ రెండు విధానాల్లో అమ్మవారికి అర్చనలు సాగుతున్నాయి.

## 4.5. నిత్యారాధన

సంవత్సరం పొడుగునా సాగే భగవదారాధనా విధానాన్ని స్థూలంగా రెండు విధాలుగా వర్గీకరించవచ్చు (i) నిత్యారాధన (ii) విశేషోత్సవాల సందర్భంగా జరిగే ఆరాధన.

నందవరంలో 18వ శతాబ్దం నాటికే నిత్యారాధనలు, విశేషోత్సవారాధనలు తొగటవారు చేస్తున్నట్లు ఈ క్రింది పద్యం తెలియచేస్తోంది -

"తొగటు లతిభక్తి తోడుత భగవతి, కుచి
తంపురీతుల దవిలి నిత్యంబు పూజ
లాచరింపుచు నుండి రత్యా దరమున"

చాముండికా విలాసము 5 అ - 69 ప[1]

నిత్యారాధనలో ఆలయకవాటోద్ఘాటనం, ఆలయ సమ్మార్జనం, ప్రభాతసేవ, నైర్మాల్య విసర్జనం, అభిషేకం, వస్త్రపుష్ప భూషణాది అలంకరణం, అష్టోత్తర సహస్రనామాదులతో కుంకుమాది అర్చనలు, ధూప దీప నైవేద్య మంగళ నీరాజనాది షోడశోపచార పూజాదికాలు జరిగిన తర్వాత రాత్రి కవాట బంధనం చేయటం జరుగుతుంది.

నందవరంలో చౌడేశ్వరిగా ప్రస్తుతం బచ్చన విగ్రహమే పూజలందు కుంటున్న కారణంగా, ఆ విగ్రహానికి అభిషేకాదులు నిర్వహించటం లేదు. దానికి బదులు విగ్రహానికి ముందు భాగాన వుండే అంతరాళంలోని శిలపై గల అమ్మవారి పాదాలకు అభిషేకం చేయబడుతుంది.

అష్టోత్తర శతనామావళితోనూ, సహస్ర నామావళితోనూ జరిపే కుంకుమార్చనాదులు, లలితా అష్టోత్తర శతనామావళి, లలితాసహస్రనామావళి, ఈ

---

1. చంద్రమౌళీశ్వరప్రెస్సు - కర్నూలు - 1914

శతాబ్దంలో వేరు వేరు వ్యక్తులు రచించిన అష్టోత్తర శతనామావళులు, సహస్ర నామావళులతోనూ అర్చనలు సాగిస్తున్నారు.

నందరాజా తర్వాత ఈ అర్చనలు కాలగమనంలో ఔకురాజులు, నందవరాగ్రహారీకులు, నవాబులు మొదలైన వారి అధికార పర్యవేక్షణలో జరిగేవి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయశాఖ వారి అధికార పర్యవేక్షణలో నిర్వహించబడుతున్నాయి.

## 4.6. విశేషోత్సవాలు

ఉత్ + సవః = ఉత్సవ = దుఃఖాన్ని నివారించేందుకు చేసే కార్యం అని అర్థం.

'సవ ఇత్యుచ్చతే దుఃఖ ముధృతస్స సవో శివే
యస్మాత్తస్మా దుత్సవో నై షడ్వి ధస్స మహోత్సవః'

ఉత్సవ శబ్దం ఉత్ప్రేరణతో కూడుకొన్న జనసమ్మేళనం అనే అర్థంలో కూడా ఋగ్వేదంలో ప్రయోగించబడింది. జనులను సంతోషింప చేసేది. జనుల చేత పూజించబడేది అని కూడ అమర కోశాదినిఘంటువులు ఉత్సవ శబ్దానికి అర్థం చెప్తున్నాయి.

'సవ స్సాసారికం దుఃఖముత్తరన్తి తదంబుధిం
యష్టార ఇతి విద్వాంసోనిర్బ్రు వన్త్యుత్సవాహ్వాయం'

- పాంచరాత్రాగమ పాద్మ సంహిత చర్యాపాదం - 10.6

ఈ విధంగా ఉత్సవ శబ్దానికి భక్తజనాలను సర్వ దుఃఖాలను పోగొట్టేది అనే అర్థాన్ని వేరు వేరు గ్రంథాలు చెప్తున్నాయి.

నందవరం చౌడేశ్వరీదేవి ఆలయంలో జరిగే విశేషోత్సవాలలో ముఖ్యంగా పేర్కోదగినవి చైత్రమాసం ఉగాది నుంచి జరిగే రాయబారం, దృష్టి చుక్క, జ్యోతిపుత్సవ, రథోత్సవ, వసంతోత్సవ, పారువేటోత్సవాలు; ఆశ్వీయుజ మాసంలో జరిగే నవరాత్రి ఉత్సవాలు.

### 4.6.1. రాయబారం

నందవరంలో శ్రీ కేశవస్వామి వివాహ మహోత్సవం చైత్రశుద్ధ విదియనాడు జరుగుతుంది[1]. ఈ వివాహానికి స్వామివారి అక్క అయిన చౌడేశ్వరీ దేవిని

---

1. ఇక్కడి కేశవస్వామిని పూర్వం జనార్దనస్వామి అని వ్యవహరించేవారు. జనార్దన స్వామి వారిని గురించి ఈ అధ్యాయంలో 208-12 పుటల్లో చెప్పబడుతుంది.

ఆహ్వానించనందున ఆమె అలుకతో నందవరం పొలిమేర సరిహద్దులో (దాదాపు 2 కి.మీ. దూరంలో) జిల్లెళ్ళ దారిలో వుండే వేపచెట్టు దగ్గరకు వెళ్ళి అక్కడ కూర్చొని వుంటుందట. ఈ విషయాన్ని గమనించిన కేశవస్వామి తన అక్కగారైన చౌడేశ్వరి దగ్గరకు రాయబారం పంపించి ఆమెను శాంతింపచేస్తాడు. ఈ విషయంగా జరిగే కార్యక్రమానికే "రాయబారం" అని పేరు.

నందవరం పరిసరాలలో వుండే ఎనిమిది గ్రామాలకు పూర్వం నుంచీ అష్టపురాలని వ్యవహారం. రాయబారం నిర్వహించేందుకు అష్టపురాల నుంచి ముత్తైదువలు, గ్రామపెద్దలు నందవరానికి వచ్చి అక్కడి నుంచి 2 కి.మీ. దూరంలో తిమ్మారెడ్డి కుంట దగ్గర జిల్లెళ్ళ దారిలో వుండిన వేపచెట్టు దగ్గరకు వెళతారు. అక్కడ అరుగు మీద చౌడమ్మకు పూజలు చేసి ఒడి బియ్యం పెట్టి మంగళ వాద్యాలతో అమ్మవారిని నందవరానికి తోడ్కొని వచ్చి (చౌడేశ్వరీదేవి) ఆలయంలోకి 'వేంచేపు' చేస్తారు. దీనినే 'రాయబారం' అని అంటారు. జానపదులు జరిపే ఈ కార్యక్రమం వెనుక గత వైభవ సంస్కృతి దాగి వుండటం గమనార్హం.[1]

## 4.6.2. 'దృష్టి' చుక్క

చౌడేశ్వరికి దృష్టి తిలకం / చుక్క / బొట్టు పెట్టడం జ్యోతి వుత్సవానికి ముందు జరుగుతుంది. జ్యోతి వుత్సవ ప్రారంభం రాత్రి 1-2 గంటల ప్రాంతంలో జరుగుతుంది. అంతకుముందు 11-12 గంటల ప్రాంతంలో అమ్మవారికి దృష్టి తిలకం పెట్టడం తరతరాల నుంచీ వస్తూన్న ఆచారం. కొన్ని శాక్తేయ ఆలయాలలో ఈ ఆచారం వుంది.

నందవరంలో చౌడేశ్వరికి దృష్టి బొట్టును ప్రాచీనకాలం నుంచీ కూడ విశ్వబ్రాహ్మణులు పెడుతున్నారు.

దృష్టి బొట్టు పెట్టే కార్యాన్ని నిర్వహించే విశ్వబ్రాహ్మణులకు సంతానం కలుగదని ప్రతీతి. ఒకవేళ కలిగినా ఆ సంతానం 40 రోజుల్లో నష్టమైపోతుందని కూడా ప్రతీతి. తరతరాలుగా ఈ కార్యక్రమాన్ని విశ్వబ్రాహ్మణులు దత్తు సంతతి ద్వారా నిర్వహిస్తున్నారు.

జ్యోతి వుత్సవానికి ముందు దాదాపు రాత్రి పన్నెండు గంటల లోపుగా పురుష సూక్త, శ్రీసూక్త, దేవీ శత సహస్రనామావళులతో కుంకుమాది అర్చనలు జరిపి, 40

1. ఈ అధ్యాయంలో 208-12 పుటల్లోని జనార్దన స్వామి ఉత్సవాలు శీర్షికలో ఈ వివరాలు చెప్పబడతాయి.

టెంకాయలు 2 గుమ్మడికాయలు కొట్టి పూజలు చేస్తారు. ఆ తర్వాత 12 గంటల ప్రాంతంలో విశ్వబ్రాహ్మణుడు ఒంటరిగా నిర్జనంగా వుండే ఆలయంలో ప్రవేశించి అమ్మవారికి దృష్టిబొట్టు పెట్టి వెనుదిరిగి చూడకుండా బయటకు పరుగు పరుగున వస్తాడు. దృష్టి బొట్టు పెట్టి విశ్వబ్రాహ్మణుడు బయటకు వచ్చిన తర్వాత అమ్మవారి మొదటి చూపు ప్రసరించిన ప్రథమ క్షణంలో ఎదుట ఏది వుంటే అది భస్మమై పోతుందని ప్రతీతి. అందువల్ల నేడు ఆలయం వెలుపల అమ్మవారికి ఎదురుగ బొప్పను ఉంచి, ప్రక్కన వుండి దానిని కాల్చివేయటం జరుగుతుంది. దృష్టితిలకం దిద్దడం అంటే అమ్మవారికి మూడవ కన్ను (త్రినేత్రం) దిద్దడమనే భావన కలుగుతుంది. మూడవ కన్ను చిచ్చుకన్ను. కనుక ఆ మొదటి చూపు పడకుండా జాగ్రత్త వహించటం జరుగుతుంది.

దృష్టిబొట్టు పెట్టే విశ్వబ్రాహ్మణులకు ఇందుకుగాను పూర్వం నుంచి మాన్యాలు కూడా వున్నట్లు తెలుస్తోంది.[1]

అమ్మవారికి దృష్టితిలక ధారణ అయిన వార్త తెలియగానే గ్రామంలో వేరే ప్రదేశాన తయారుచేసిన జ్యోతులను వెలిగించటం జరుగుతుంది.

### 4.6.3. జ్యోతిఉత్సవం

ఈ శీర్షికలో జ్యోతి వుత్సవం జరపటానికి కారణాలు, జరిగే మాసం, జ్యోతిని తయారుచేసే పద్ధతి, రతి, జ్యోతికి యిచ్చే బలి, సమయం, ఊరేగింపు, సాహిత్యంలో జ్యోతి వుత్సవాలు పరిశీలించబడ్డాయి.

(ఎ) జ్యోతి ఉత్సవం జరపడానికి కారణాలు

జ్యోతి వుత్సవం జరపడానికి ప్రధానంగా రెండు కారణాలు చెప్పుకోవచ్చు. 1) చౌడేశ్వరి కాశీ నుంచి "జ్యోతి" రూపంలో నందవరానికి విచ్చేయడం. (2) "జ్యోతి' ' స్వరూప అయిన ఆదిపరాశక్తి రూప విశేషంగా చౌడేశ్వరిని భావించటం.

బి) జ్యోతి వుత్సవ మాసం

సాధారణంగా చౌడేశ్వరికి జ్యోతి వుత్సవం చైత్రశుద్ధ విదియ/తదియ నుంచి పంచమిలోగా అనుకూలాన్ని బట్టి నిర్వహిస్తుంటారు. నందవరంలో ఈ సమయంలోనే జ్యోతి వుత్సవం జరుగుతుంది. వసంతారంభంలో జరిగే ఈ వుత్సవాన్ని 'వసంతోత్సవం'

1. దృష్టిముక్కకు సంబంధించిన వివరాలు నందవరం గ్రామస్థులు, దృష్టిముక్కను పెట్టే ప్రస్తుత వ్యక్తి భాస్కరాచారిగారు తెలిపారు.

అని కూడ పిలుస్తుంటారు. అయితే కొన్ని ప్రాంతాల్లో చైత్రంలో గాక వేరు వేరు మాసాల్లో కూడా జ్యోతి వుత్సవం నిర్వహించబడుతుంది. ప్రొద్దుటూరులో కార్తీకమాసంలో, మరికొన్ని ప్రాంతాల్లో ఆశ్వీయుజ మాసంలో జ్యోతి వుత్సవాలు జరుగుతున్నాయి. దానికి కారణం ఆ ప్రాంతంలోని చౌడేశ్వరి (మూర్తి) అక్కడ ప్రతిష్ఠించబడ్డ మాసాన్ని, తిథిని, రోజును బట్టి ఆ వుత్సవం ఆ సమయాన నిర్వహించబడుతుంది.

(సి) జ్యోతిని తయారుచేయటం

సర్వసాధారణంగ తొగట వీరులు జ్యోతిని తయారుచేస్తారు. జ్యోతిని తయారుచేసేవారు శుచిర్భూతులై వుంటారు. ఎక్కడైతే జ్యోతిని తయారుచేస్తారో ఆ చోట వుత్సవానంతరం జ్యోతిని ఆర్పరాదని నియమం. కనుక జ్యోతిని చౌడమ్మ గుడిలో చేయరు. అలా చేస్తే ఆ గుడిలో వుత్సవానంతరం జ్యోతిని ఆర్పకుండ వేరే స్థలంలో వుండే వేపచెట్టు దగ్గరకు జ్యోతిని తీసుకవెళ్ళి అక్కడ ఆర్పవలసి వుంటుంది. అయితే అలాంటప్పుడు గుడి దగ్గర జరిగే వేడుకలకు భంగం కలుగుతుంది. కనుక జ్యోతిని గుడి వెలుపల ఎవరి ఇంట్లోనో లేదా ఇతరత్ర చావడులు, సత్రాలు మొదలైన వాటిలో కూడ జ్యోతిని తయారుచేస్తుంటారు. నందవరంలో కేశవస్వామి ఆలయ (ఇది పూర్వం జనార్ధనస్వామి ఆలయం) సమీపాన వుండే సత్రంలో (నాడు ఇది యాగశాల అని ప్రతీతి) జ్యోతిని తయారుచేస్తారు. మొక్కుబడిని బట్టి అనేకమంది భక్తాదులు ఒకేచోట వేరు వేరుగా జ్యోతులు తయారుచేస్తారు. వేరే ప్రదేశాన తయారుచేసిన జ్యోతులను గుడిలో వుత్సవానంతరం ఆర్పివేసేందుకు అభ్యంతరము లేదు.

"జ్యోతిని తయారుచేయునపుడు రెడ్డి (గ్రామమునసబు), కరణము రావలెను. ఈ కరణము నందవరీక బ్రాహ్మణుడు. బొజ్జాయి పల్లెలో (కడపజిల్లా) నందవరీక బ్రాహ్మణులు లేరు. ప్రక్కనున్న 'బలపనూరు' గ్రామము నుండి ఈ కరణము వచ్చును'[1] కరణం గారిని భక్తి గౌరవాలతో తప్పెట్లు మ్రోగిస్తూ ఆహ్వానిస్తారు. 8 కి.గ్రా. బియ్యము మెత్తగా పిండికొట్టి జల్లించి బెల్లముతో పాకము కట్టి ముద్దగా చేయుదురు. ఆ ముద్దను నాలుగు పలుకలుగ కుదురు కట్టుదురు. ఈ కుదురు అర్ధమీటరు ఎత్తుండును. క్రింద వెడల్పు 30 సెం.మీ. వుండగా పైన వెడల్పు 20 సెం.మీ. మాత్రము వుండును. రంగు రంగుల కాగితములతో టొక్కాములు తయారుచేసి అది కుదురునకు కుచ్చెదరు. కొన్ని ప్రాంతములలో ముఖ్యముగా షోలాపూరులో ఈ

1. తెలుగు వీరగాథా కవిత్వము (రెండవ సంపుటము) - పుట 72 1983 తంగిరాల వేంకటసుబ్బారావు.

టెక్కెములను పూలతో తయారుచేయుదురు. ఊలు, నక్కీ (ముత్య బంగారము) మున్నగు వానితో గూడ నీ కుదురు నలంకరింతురు. 30 సెం.మీ. పొడవు గల ఇనుపకడ్డీకి గుడ్డ చుట్టి వత్తిగా జేసి ఆ కుదురు మధ్య గ్రుచ్చెదరు. కుదురులో నేయి పోయుదురు. ఈ కుదురును 40 సెం.మీ. వ్యాసము గల ఇత్తడి లేక స్టీలు పళ్లెములో నుంచెదరు'[1]

(డి) రతి

"జ్యోతిని చేయు గదిలో చౌడమ్మ యాకృతిలో ముగ్గును వేయుదురు. ఈ (ముగ్గు) బొమ్మకు 'రతి' అని పేరు. ఈ రతిని వేయుటలో బియ్యము పొడి, పసుపు, కుంకుమ వుపయోగింతురు. ఈ రతి దగ్గర నిమ్మకాయలు కోసి పప్పులు వేయుదురు. టెంకాయలు కొట్టెదరు. జ్యోతి నెత్తుకొని వెళ్ళి తర్వాత గది తలుపులు మూసి వేయుదురు. జ్యోతి వూరేగింపు ముగిసి (చౌడమ్మ) గుడిలో దాని నార్పునంతవరకును నా గది తలుపులు తీయరాదు. అందెవ్వరును బ్రవేశింపరాదు. గుడిలో జ్యోతినార్పిన తరువాత తిరిగి వచ్చి యాగది తలుపులు తెరచి రతి చెరిపివేయుదురు".[2]

(ఇ) జ్యోతికి బలి :

"జ్యోతిని తయారు చేయుట పూర్తికాగానే దానిని వెలిగించి గడప యీవలకు దీసికొని వచ్చి దించెదరు. అప్పుడు జ్యోతికి బలినిత్తురు. ఈ బలినిచ్చుటలో గూడ ప్రత్యేక పద్ధతి కలదు. బలిని (మేకపిల్లను) నేలపై నఱుకరు. భుజముపై పెట్టుకుని నఱికెదరు. ముందటి కాళ్ళు ముందఱకు వెనుక కాళ్లు వెనుకకు నుండునట్లుగా బలి నొక వ్యక్తి తన ఎడమ భుజముపై వేసికొని యెడమ చేతిలో మెడను వెనుకకు విఱచి పట్టుకొని కుడిచేతితో దాని కుత్తుక నుత్తరించును. కాఱెడి రక్తము అన్న మునిచిన యొక చేటలోనికి బట్టుదురు. (ఈ రక్తము సుమారు పది గజముల వఱకును జిమ్మును)

ఈ బలినిచ్చునపుడు నందవరీక బ్రాహ్మణడెదురగనే యుండవలెను. ఆ చేటలోని యన్నముతో బలిరక్తము కలియగానే తొగట వీరులు నందవరీక బ్రాహ్మణునుద్దేశించి 'స్వామీ! మీ ప్రసాదం మీరు 'తీసికోండి' అందురు. అప్పుడా కరణము జంకుకొంకులు లేక ముందునకు వచ్చి యా చేటలోని బలికూడను చేతితో కొంచెము వేరుపఱచి వెడలిపోవును. పిమ్మట నా జ్యోతిని గుడి దగ్గరకు వూరేగింపుగా తీసుకొని బయలుదేరెదరు. దారి పొడగునను జ్యోతికి బలి యిచ్చుచునే యుందురు'[3]

---

1. 'జ్యోతి చేయు విధానము' బొమ్మిశెట్టి బి.ఇ. కడప. అఖిల భారత తొగట వీరుల మహాసమ్మేళనము. స్మరణ సంచిక 1986
2. సైది.
3. తెలుగులో వీర గాథా కృత్యము (రెండవ సంపుటము) తంగిరాల వేంకట సుబ్బారావు - పుట 72-73 ప్రథమ ముద్రణ - 1983

(ఎఫ్) జ్యోతి వుత్సవ సమయం

"రాత్రి 12 గంటల ప్రాంతములో జ్యోతినెత్తుకొనుట జరుగును. జ్యోతితో నాట్యము చేయుచు పాటలు పాడుచు ఖడ్గ పద్యములు చదవుచు ఖడ్గ సేవ చేయుచు వూరంతా తిరిగి గుడికి చేరుకొందురు. మార్గ మధ్యమున జ్యోతికెన్నియో బలులనొసంగెదరు. నారికేళములు సమర్పింతురు. జ్యోతి ఆరిపోకుండ అప్పుడప్పుడు నెయ్యి పోయుదురు. ఇట్లు జ్యోతి నిర్ణీత ప్రదేశములందూరేగి గుడి దగ్గరకు వచ్చు సరికి ఉదయం 7 గంటలగును. గుడి దగ్గర జ్యోతి నార్పివేయుదురు.[1]

(జి) జ్యోతి వూరేగింపు

తొగట వీరుడు నూతన వస్త్రమును కుదురుగా చేసుకొని తలపై పెట్టుకొని ఆ కుదురుపై పళ్లెరముతో సహా టెక్కెములతో అలంకరించిన జ్యోతిని దాల్చును. ఈ విధంగా మ్రొక్కుబడి వుండిన వారంతా కూడా జ్యోతులు తలపై ధరించి ఊరేగింపుగా గుడి దగ్గరకు వస్తారు. జ్యోతులను నెత్తిపై వుంచుకున్న వ్యక్తులు నృత్యం చేస్తారు. జ్యోతిని తలపై నుంచి చెంపపైకి, చెంప నుండి భుజం పైకి, భుజం నుండి మరల తలపైకి మారుస్తూ బహుభంగుల నృత్యం చేస్తూ ముందుకు సాగుతుంటాడు. జ్యోతిర్నృత్యము చేయువారు చాలాకాలం మట్టితో చేసిన జ్యోతితో నృత్యం చేసి శిక్షణ పొందివుంటారు.

జ్యోతిర్నృత్యము చేస్తూ ముందుకు సాగువారితో పాటు చౌడమ్మ పాటల పాడేవారు కూడా పాటలు పాడుతూ తాళములు వాయిస్తూ ముందుకు సాగుతారు. జ్యోతిర్నృత్యం చేసేవారు భజన చేసేవారు అందరూ ఒక విధమైన దుస్తులను ధరించి పుష్పమాలాలంకృతులై వుంటారు. ఆ నృత్య భంగిమలు, వారి వేషాలు, చౌడమ్మ పాటలు జానపదుల వేడుకలకు మంచి ఉదాహరణగా వుంటాయి. పాటలు పాడేవారు కేవలం తాళాలను మాత్రమే ఉపయోగిస్తారు. ఇతర వాయిద్యాలు వారికి ముందుగా

1. జ్యోతి తయారుచేయు విధానము బొమ్మిశెట్టి పుల్లయ్య
అఖిల భారత తొగట వీరుల మహాసమ్మేళనము, స్మరణ సంచిక 1986

సాగుతుంటాయి. చౌడమ్మ గాథా సంబంధమైన విచిత్ర వేషధారణ వేసిన వారు కూడా వూరేగింపులో పాల్గొంటారు.

జ్యోతిని దాల్చిన నర్తకులు ముందుకు సాగుతూ వుండగా వారి వెనుక "బండారు తట్ట" (పసుపు, కుంకుమ కలిపి వుంచిన తట్ట) బోనం కడవ వెడలుతుంది. బియ్యం, పెసలు కలిపి ఒక కడవలో పోసి వంట చేస్తారు. ఆ కడవను బోనం కడవ అంటారు. జ్యోతి వెంట వూరేగింపుగా బోనం కడవ కూడా గుడి దగ్గరకు తీసుక వెళ్తారు. జ్యోతి ఆర్పిన తర్వాత గుడి దగ్గర ఈ వంటకాన్ని ప్రసాదంగా భక్తాదులకు పంచుతారు. జ్యోతి వూరేగింపు సమయాన ముందు భాగాన తొగట వీరులు వీరావేశంతో ఖడ్గాలు దాల్చి నర్తిస్తూ సాగుతారు. వారు ఖడ్గ పద్యాలతో చౌడమ్మను స్తుతిస్తుంటారు. తాము దాల్చిన ఖడ్గాలతో తమ శరీరాన్ని రక్తం కారేటట్లుగా చీరుకొంటారు. ఈ సేవను "ఖడ్గసేవ" అని అంటారు. [1]

జ్యోతి ఉత్సవ సందర్భాన "నందికోలసేవలు" కూడా నిర్వహిస్తారు. మరి కొందరు తొగట వారు దవడలకు దబ్బనములను పొడుచుకొని నోటి లోపలి భాగం నుంచి చెంప వెలుపలి భాగం వరకు దబ్బనాన్ని అమర్చుకొని వీరావేశంతో చిందులు వేస్తుంటారు. దీనిని "నాజ్యం" లేక "నారసాల" అని పిలుస్తారు. ఇవన్నీ కూడా శైవ శాక్తేయ వీరాచార జానపద సంస్కృతులు.

ఈ విధమైన వేడుకలతో జ్యోతులు వూరేగింపుగా గుడికి తీసుకవెళ్లి పూజలు నిర్వహించి వాటిని ఆర్పివేస్తారు. ఆ తర్వాత బోనం కడవలోని ప్రసాదం, జ్యోతి పిండిని భక్తులకు ప్రసాదంగా పంచుతారు.

ఈ సందర్భాన ఆలయానికి ఎదురుగా వుండిన హోమ గుండం నిప్పులతో వుంటుంది. ఆ హోమ గుండానికి పూజాదికాలు నిర్వహించి శుచిర్భూతులై తొగటవారు గుండానికి నమస్కరించి గుండంలో అటూ ఇటూ నడుస్తారు.

ఒక జ్యోతిని తయారు చేయాలంటే దాదాపు రెండువేల రూపాయల వరకు వ్యయం అవుతుంది. అటువంటి జ్యోతులు నందవరంలో దాదాపు అర్వై వరకు చేస్తారు. ఊరి జనాన్ని బట్టి, భక్తుల మొక్కుబడిని బట్టి జ్యోతుల సంఖ్య వుంటుంది.

---

1. తొగట వీరులు వీరశైవ మతావలంబకులు, వీరి వీరాచార వ్యవహారాలు అందుకు ప్రబల తార్కాణాలు. నందవరంలోని చౌడమ్మ ఆలయంలోని ఒక శాసనంలో ముక్తి శాంత భిక్షావృత్తిరాయలవారి ప్రస్తావన వుంది. ఆయన వీర శైవ మఠాధిపతి. దీనిని బట్టి పూర్వం నుంచి కూడా తొగట వీరులు వీరశైవ మతాచారాలను పాటిస్తున్నారని తెలుస్తోంది.



ఉగాది సందర్భంగా జ్యోతి వుత్సవంలో ఒక దృశ్యం నందవరం.



జ్యోతి వుత్సవ సందర్భంగా చౌడేశ్వరీ ఆలయం ముందు

భక్త సందోహం కల్లూరు - కర్నూలు జిల్లా.

హెచ్) సాహిత్యంలో జ్యోతి వుత్సవం

అత్యంత పూర్వకాలం నుంచి జరుగుతున్న ఈ జ్యోతి వుత్సవ ప్రస్తావన సాహిత్యంలో కూడా చోటు చేసుకుంది. కావ్య ప్రబంధాలలో శతకాదులలో జ్యోతి వుత్సవాన్ని గురించి చెప్పబడింది. కొందరు జ్యోతిని గురించి "శ్రీ చౌడేశ్వరీ జ్యోతి" మొదలైన పేర్లతో గ్రంథాలే రచించారు. అందలి సారాంశం ఉత్సవ విధానం పైన పేర్కోబడింది. చౌడేశ్వరీ సాహిత్యంలో జ్యోతి వుత్సవానికిసంబంధించిన కొన్ని పద్యాలు మాత్రం ఉదాహరించబడ్డాయి.

సీ. సింగారమున బౌర సీమంతినీ సంఘ
మెలమి మంగళ హారతుల నొసంగ
జే చముడేశ్వరీ జేజే యనెడి వీర
తతి యుద్భటార్భటులతిశయిల్ల
నాశా ప్రఘూర్ణ మానేక మౌభేరికా
ఘన ఘన ధ్వానంబు గడలుకొనగ
భూచక్ర మడరు నానా చిత్రగతులొందు
మందు సామానులక్రందు జెలగ

తే. 'పట్టు పవలట్ల దివిటీల బారు వెలుగ
జార్ఝికా వర్ణనో దీర్ణ తూర్ణరావ
వివిధ కోలామలాకీర్ణ విశ్వమగుచు
నొప్పె చౌడేశ్వరీ దేవి జ్యోతి సేవ'
చౌడేశ్వరీ మహాత్మ్యము [1] 5ఆ - 102 ప

'వ......... శ్రీ చౌడేశ్వరీ జ్యోత్యుత్సవంబు నిర్వర్తింప యత్నించి - 90

తే. ధరణి సకలంబుగల్గు బాంధవ్యములను
అంబికా భక్త గణము నత్యాదరమున
రా నియోగించి రాపురి రాజ మున్న
తంబగు మనో వికాస వంతమున నెసగ - 91

1. గోపాలుని సుబ్బరామకవి కృతం. తాడిపత్రి దేశబంధు ముద్రణాలయము ముద్రితం 1931.

వ. అంతఃపురం బుత్సవాకృతి విలసిల్లుటయు, నెచ్చోటను
దేవికాశ్రవణానంద మాధుర్యమయ్యె, భజనలు, కప్పురంబు
హారతులు పానకంబు వడపప్పు చెప్పరాకుండె, దేవ్యాలయం
బుల కంచు గీచినట్లు ఘంటికా నినాద మారనిదై మ్రోగె.......చూడ
నేత్ర ద్వయంబు జాలదోయన నావైభవం బొప్పె. - 92

ఉ. అంతట చౌడమాంబను సుమార్చన తోడ నలంకరించి సు
స్వాంతము భక్తితో సవన జమ్ములు జ్యోతి నొనర్చి పూజ్య భా
వాంతరుడైన పెద్దకు శిరోగ్రమునన్ నెలకొల్పి వీధి వీ
ధ్యంతర రేఖలన్ సలిపి రద్భుత మై చవుడాంబ వేడుకన్ -- 93

– శ్రీ చౌడేశ్వరీ పురాణము [1] పంచమా శ్వాసం.

'అంబ ! మహారాష్ట్ర కర్ణాటకాంధ్ర జనులు
నిన్ను దర్శించి శుభముల నెన్ను కొనెడి
జ్యోతి యుత్సవ మొక దివ్య జ్యోత్స్న గాదె !
నందవర వాసి! పరమేశి ! నతులు నీకు !! - 25 పుట
భక్తితో జ్యోతి తలనిడి బార్లు దీర్చి
కీర్తనలు బాడి యాడ నీకీర్తి వెలుగు !
ఇట్టి జ్యోతుల యుత్సవ మెందుగనను !
నందవరవాసి ! పరమేశి ! నతులు నీకు !! - 25 పుట
ఏట యేటను నీముందు పాటి తోడ
మ్రొక్కుబడి జ్యోతి వెలిగించ మొరలు వినుచు
వేగమిత్తువు సుఖములు వెలుగుబాట
అమ్మ! చౌడేశ్వరీ దేవి ! యాదు కొమ్మ !! - 26 పుట'

– శ్రీ చౌడేశ్వరీ స్తోత్రము [2]

' సుముహూర్త కాలమున మ్రొక్కులు చెల్లింప, లోక కల్యాణమగు నీ అనుగ్రహమును పొంద, ఓ జ్యోతీ స్వరూపిణీ ! చన్నీటి స్నానాల తడిబట్టలతో, నానిన

1. తిరుపతి కవి కృతం, జ్యోతి ప్రింటింగ్ ప్రెస్, జమ్మల మడుగు. కడపజిల్లా ( ముద్రిత సంవత్సరంలేదు).
2. విద్వాన్ కలువకుంట కృష్ణమాచార్య. 1985 ముద్రణ.
ప్రకాశకులు : శ్రీ హనుమజ్జ్యోతిషాలయం, మెట్పల్లి, కరీంనగర్ జిల్లా.

బియ్యమును రోట పిండి గొట్టి తెల్లని బెల్లము రాతిచే నలుగు గొట్టి జ్యోతులు చేసి వెన్నగాచిన చక్కటి నేయి వాటిలో బోసి, ముంచిన వస్త్రము వత్తిగా వెలిగించి, చిత్ర వర్ణముల రంగుల కాగితముల అలంకరణల దశావతారముల చెక్కి, మనోహరమైన విగ్రహములు గలిగిన అలంకరణములు సంభ్రమము గొల్ప, నూనె బోసి వెలిగించిన దివ్వెటీల వెలుగుల జయభేరులు డప్పులు ఢమరుకలు తప్పెటలు మృదంగములు సన్నాయి మేళముల వాద్య ఘోషలు విజృంభింప అర్ధరాత్రికి గంట ముందు ప్రజాసమూహము క్రిక్కిరియ వరుసలు దీరి కాలి నడకల నేర్పుతో దారి నడువ వేద శాస్త్ర మర్యాదలతో వేద మంత్రాలను విప్రులు పఠింప క్రమశిక్షణతోదేవీ భజనలు, కోలాటముల సందడి మిన్నుముట్ట, అరటి స్తంభాల మామిడి తోరణాల పొన్న పందిళ్ళ మంటపశ్రేణుల ముందు ముగ్గులు దీర్చిన పుర రాచబాటల వెలిగించిన జ్యోతులు తలలపై ధరియించి సువర్ణ కంకణముల వివిధ వస్త్రాభరణ భూషితులై తాళ వాద్యముల నాట్య విన్యాసములు మేళవింప హావ భావముల చిందులు ద్రొక్కుచు పురవీధుల కర్పూర రంగవల్లికలు కళకళలాడ, వీధి ముంగిళ్ళ మంగళ దీపములు వెలుంగ మిద్దెల మేడలపై నుండి చూపరులు పుష్ప వర్షము గురిపింప నృత్య గతుల భక్తి ప్రపత్తులై భక్తిపాటలు జానపదగేయములలో ఆనందము వెల్లి విరియ నిన్నే స్తుతియించుచు మనసార మ్రొక్కులిడుచు దివి నుండి భువికి ఆ స్వర్గమే దిగివచ్చినట్లు తండోపతండములుగా, నీ భక్తులు సాగివత్తురు.

ప్రజాప్రవాహము నీయగ్ని గుండమును సమీపించి కానుకలర్పించి పూజలందించి ఫల సమర్పణములు చేసి మ్రొక్కులిడి నీజ్యోతి వుత్సవములు జయప్రద మొనరింప కర్పూర నీరాజనములిచ్చి హారతుల నిడి జనులు అగ్ని గుండమున ప్రవేశింపగా శీతల భూప్రదేశమున పాదము లిడినట్లు గన్పట్టును. అగ్ని గుండాన ప్రవేశించి బయలు వెడలి స్త్రీ పురుషులు సంతోషముతో ఆలయ శిలా సోపానముల నెక్కి వీధిగోపుర సింహద్వారమును ప్రవేశించి అనేక స్థూప స్తంభముల శిల్ప చిత్రములు గల మంటపద్వారం దాటి ఆలయ ముఖ ద్వారము ప్రవేశింతురు."

– శ్రీ ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర [1] - పుట 46 - 47

1. కగ్గల్లు సుబ్బరత్నం, లేపాక్షి ఆర్ట్ ప్రింటర్స్ - హిందూపురం, 1993

సీ. శ్రీలొలు కంగ చైత్రిక శుద్ధ పాడ్యమి
మొదలు షష్టి దనుక ముచ్చటలర
నందవర పురంబున జరుగు రాయ బా
రాది యుత్సవములు; చీలి నాడు
తొగట వారుండ రౌద్రగతి జ్యోతి వెలయు
మేను గగుర్పొడ మెండుగాను
వారణాసిని వీడి వచ్చిన దాది నీ
పగిది క్రమంబు దప్పకను జరుగు

తే. జ్యోతి తిరునాలయేటేట; జ్యోతివోలె
నయన నిర్వాణ మొనర్చు; అట్టి జ్యోతి
విభవమును దెల్య జేతు నా యెఱిగినంత
సాక్షివై నిల్వుమాయిటన్ చౌడమాంబ - 22

సీ. మంద తిమిరము దెమల్చెడి పూర్ణిమ
చంద్రమశ్చంద్రికా జ్యోతి కన్న
నేలరాలక మింట నిల్చియే కాంతిచ్చు
జ్యోతిర్మయ ప్రసార జ్యోతికన్న
రెండు కన్నులలోన నిండియుండి యనంత
దీప్తి నిచ్చెడి కనుజ్యోతి కన్న
ప్రళయ భీకరమైన బడబాగ్ని కీలక
జ్యోతిర్గత వలని జ్యోతి కన్న

సంసరాంబు రాశి సంతప్తమగు జీవ
రాశికి విమల పథ మరయ జేయు
జ్యోతి మిన్న నీదు జ్యోతి యోచింపగ
సాధు పోషకాంబ ! చౌడమాంబ ![1] - 23'

- శ్రీ చౌడేశ్వరీ జ్యోతీ [2]

---

1. ముద్రిత ప్రతిలోని దోషాలను సవరించక యథాతథంగా ఉదాహరించడమైంది.
2. తూముచెర్ల అనంత శంకరరావు
ప్రకాశకులు : లలితా అండ్ కో. ఏలూరు 1951

పై ఉదాహరణలను, పూర్వోక్త అంశాల్ని పరిశీలిస్తే జానపదుల వేడుకలు, సంస్కృతి, ఆరాధనా చరిత్ర మొదలైనవి సాహిత్యంలో చోటు చేసుకున్నవని స్పష్టమౌతోంది.

### 4.6.4. చైత్రమాసంలో ఇతర వుత్సవాలు

జ్యోతి వుత్సవం జరిగిన మరుసటి రోజు నందవరంలో రథోత్సవం, ఆ మరుసటి రోజు వసంతోత్సవం, పారు వేట జరుగుతాయి.

రథోత్సవం పూర్వం జనార్ధన స్వామి వారికి జరిగేది. అయితే ప్రస్తుతం ఆ రథం శిథిలావశేషంగా మిగిలి వుంది. కొందరు రథోత్సవం చౌడేశ్వరికే జరిగేదని తెలుపుతున్నారు. అయితే గ్రంథస్థమైన ఆధారాలను బట్టి రథోత్సవం జనార్ధన స్వామివారికి జరిగేదని తెలుస్తుంది. [1]

వసంతోత్సవం నాడు పంచాంగ శ్రవణం వుంటుంది. అది చైత్రమాసం ఉగాది సందర్భాన జరిగే వుత్సవం కనుక నూతన సంవత్సరంలో దేశ కాల పరిస్థితులు ఎలావుంటాయనేది పౌరోహితుడు పంచాంగ శ్రవణం చేస్తాడు. ఆరోజు గ్రామ కరణం అయిన నందవరీక బ్రాహ్మణుని ఇంటి నుంచి అద్దం తెప్పించి అమ్మవారికి చూపించటం పరం పరాగతంగా వస్తూన్న ఆచారం.

వసంతోత్సవం నాడుసాయంకాలం పారు వేట జరుగుతుంది.

ఈ ఉత్సవ దినాలలో పౌరాణిక నాటకప్రదర్శనలు, గాత్ర కచేరులు, రాతి దూలాలను ఎడ్లచే లాగించే బల ప్రదర్శన పందేలు, హరికథా శ్రవణాలు, ధార్మికోపన్యాసాలు మొదలైన సాంస్కృతికాది కార్యక్రమాలు కూడ నిర్వహించబడతాయి.

### 4. 6. 5. శరన్నవరాత్రి ఉత్సవాలు

శరన్నవరాత్రి ఉత్సవాలు చౌడేశ్వరీ దేవస్థానంలో ఘనంగా నిర్వహిస్తారు. సప్తశతి/ నవశతి హోమాలు జరుపుతారు. ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయి. ధార్మిక సాసంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. స్థానికులే గాక రాష్ట్రేతరులైన కర్నాటక, మహారాష్ట్రవారు కూడా ఈ ఉత్సవాలలో పాల్గొంటారు.

చౌడేశ్వరీ దేవికి జరిగే విశేషోత్సవాల సందర్భాన నందవరానికి విచ్చేసిన యాత్రీకులకు / భక్తులకు వివిధ సంఘాలవారు అన్నదానం చేస్తారు.

---

1. ఈ వివరాలు ఈ అధ్యాయంలోని 208-12 పుటల్లో ఇవ్వబడ్డాయి.

### 4. 6. 6. జనార్ధన స్వామివారు - ఫాల్గుణోత్సవం

నందవరం గ్రామంలో శిథిలావశేషంగా వున్న కోట సమీపాన కేశవస్వామి ఆలయం వుంది. అత్యంత ప్రాచీనమైన ఈ ఆలయంలోని స్వామి వారిని పూర్వం 'జనార్ధనస్వామి' అని వ్యవహరించేవారు. ఈ విషయం ప్రస్తుతం స్థానికులకు కూడా తెలియనంతగా మరుగున పడిపోయింది.

మద్రాసులోని ప్రాచ్య లిఖిత గ్రంథాలయంలో లభించిన ఒక మోడీ కైఫీయతులో [1] ఉత్తర భారతం నుండి చౌడేశ్వరీ దేవితో పాటు మంగళ గౌరీ గయా క్షేత్రం నుంచి జనార్ధన స్వామి వారు కూడా నందవరం విచ్చేసినట్లు చెప్పబడింది. నందవరీకులు తదాదిగా ఎన్నో శతాబ్దాలుగా చౌడేశ్వరీదేవితోపాటు ఈ జనార్ధన స్వామి వారిని కూడా ఆరాధిస్తున్నట్లు శాసనస్థ మరియు గ్రంథస్థ ఆధారాల వల్ల స్పష్టమౌతోంది.


నేడు కేశవాలయంగా పిలువబడుతోన్న ఆలయ ప్రాకార కుడ్యానికి ఒక శాసనం చెక్కబడింది. ఆ శాసనంలో జనార్ధన స్వామికి నందవరీకులు సేవలు చేయటం పేర్కొనబడింది. ఈ శిలాశాసనం ఇంతవరకు పురావస్తు శాఖ వారి దృష్టికి రాలేదు. శతాబ్దాల కాలగమనంలో జనార్ధనుడు కేశవునిగా వ్యవహరించ బడ్డాడు. అయితే రెండు పేర్లున్నూ వైష్ణవానికి సంబంధించిన పేర్లే కావటం వల్ల వైష్ణవేతరుల ప్రాబల్యం అధికంగా వుండే ఈ గ్రామవాసులు ఈ విషయాన్ని అంతగా పట్టించుకోలేదనిపిస్తోంది. అందువల్ల ఈ ఆలయం జనార్ధన స్వామివారి ఆలయం అనే విషయం శతాబ్దాల కాలగమనంలో మరుగున పడిపోయింది.

విజయనగర రాజులు వైష్ణవ మతావలంబులు, కనుక వారి కాలంలో ఈ ఆలయానికి ఉత్సవాదులు వైభవోపేతంగా జరిగేవి. ఈ విషయాన్ని ఈ శీర్షిక తర్వాతి పుటల్లో ఉదాహరించిన పద్యాలు స్పష్టీకరిస్తాయి.

జనార్ధన స్వామి వారికి ప్రతిఏటా ఫాల్గుణమాసంలో పౌర్ణమినాడు రథోత్సవం జరిగేది. ఆ సందర్భాన స్వామి వారికి కల్యాణోత్సవం కూడ జరిగేది. కాల గమనంలో ఎందువల్లనో ఆ వుత్సవాలకు కొంత అంతరాయం కలిగినట్లు తెలుస్తోంది. ఆ తదుపరి దాదాపు రెండు వందల సంవత్సరాలకు పూర్వం జనార్ధన స్వామి వారికి కల్యాణోత్సవం రథోత్సవం జరగటం పునః ప్రారంభమైంది.

ఔకు విఠలరాజుగారి దగ్గర నందవరీకి అయిన మల్లేపల్లి సుబ్బయ్య గారనే వ్యక్తికి మంచి పలుకుబడి వుండేది. వైష్ణవ మతావలంబి అయిన విఠలరాజు గారికి

1. డి. నెం : 103 ప్రాచ్య లిఖిత భాండాగారం, మద్రాసు.



(నేడు) చెన్నకేశవాలయం (నాడు జనార్దన స్వామి ఆలయం) నందవరం.



(నాడు జనార్దన ప్వామి అని పిలిచేవారు) నందవరం.

చెన్నకేశవప్వామి మూల విగ్రహం

సుబ్బయ్యగారు నందవరం జనార్దన స్వామి వారి కల్యాణోత్సవం జరిగేలా ఏర్పాటు చేయాలని సూచించారు. రాజా గారు జనార్దన స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా జరిపించేవారు. ఈ విషయాన్ని వైద్యం వేంకటేశ్వరాచార్యులు గారు తాళపత్ర గ్రంథాలలోని కొన్ని పద్యాల వల్ల తెలుసుకున్నారు. ఆ పద్యాలు కొన్ని ఇటీవల 'నందవరీక ప్రశంస' అనే పేర పుస్తకంగా ప్రచురితమైయ్యాయి. ఈ కింది పద్యపాదాలు కూడా ఈ విషయాన్ని బలపరుస్తున్నాయి.

సీ. ధరణి మల్లేపల్లి వర సుబ్బయాహ్వాయుం
డౌకు విఠ్ఠల రాజా నాశ్రయించి
శ్రీనందవర పుర స్థితుడైన శ్రీజనా
ర్దనునకు భక్తి సంతతము గడిమి
గల్యాణ విభవంబు ఘనముగా జరిగెడు
రీతిగా నొనరించె నాతతగతి

........ ........ .........

నాంద వరిక విప్ర బృంద మలరో
– చాముండికా విలాసము [1] 5 - 13

దాదాపు 150 సంవత్సరాలకు పూర్వం నందవరీకుల్లో అగస్త్యస గోత్రీయుడైన చిన్నయ మంత్రిగారుండేవారు. ఈయనగారు గొప్ప ధనవంతుడు. జనార్దన స్వామి, చౌడమ్మలను భక్తితో ఆరాధించేవాడు. స్వామి వారికి రత్నస్థగిత అంగదాలు, బంగారు జరీ వస్త్రాలు, ఛత్ర చామరాలు, పల్లకీ, పర్యంకాదులను సమర్పించి ఉత్సవాలు సక్రమంగా జరిగేలాగున కట్టుదిట్టం చేశాడని తెలుస్తోంది. చౌడమ్మకు, జనార్దనస్వామి వారికి ఉత్సవ విగ్రహాలను బంగారు, వెండి నీరాజన పాత్రలను సమర్పించాడు.

**శ్రీ జనార్దన స్వామి వారికి** ఫాల్గుణమాసంలో జరిగే ఉత్సవ సందర్భాన గరుడ, ఆదిశేష, హయ, సింహ, గజ వాహనాలపై ఊరేగింపు జరిగేది. తదుపరి రథోత్సవం జరిగేది. వేదోక్త రీతిలో ఈ బ్రహ్మోత్సవ వేడుకలు జరిగేవి. ఈ కింది పద్యాలు కూడా ఈ వివరాల్ని స్పష్టం చేస్తున్నాయి.

" ఉ చిన్నయ మంత్రి ............. యశోభరుడై బలేయన్ ... 20

1. చంద్రమౌళీశ్వర ప్రెస్సు, కర్నూలు 1914.

సీ. ....... ......... ..........

శ్రీ నందవరపు రాంచిత నివాసు
లగు జనార్దనునకు నా చౌడమాంబకు
నమర రత్నస్థ గితాంగదములు
గాంగేయ కృత వస్త్ర కాండముల నొసంగె
బర్యం కసేవ నేర్పాటొనర్చె
సదమలాందోళన చామర ఛత్రంబు
లొనరించె వేడ్కతో నుత్సవం పు
విగ్రహంబుల జేయించె విమల రజత
కనక నీరాజనపు బాత్రలను రచించె
గరుడ విషధర హయ సింహవర గజాది
వాహనంబుల రథము నవార్య భక్తి - 21

కం. ఒనరించి వేద పాఠక
జనమున కుప చారకులకు సరసార్చక స
జ్జన వాహకులకు గట్టడ
లొనరించెను శాశ్వతముగ నుండెడు రీతిన్ – 22

తే. ఫాల్గునామల పూర్ణిమ భక్తి తోడ (
దగ రథోత్సవ మనయంబునకు తెరంగు
గా నొనర్చె సుధీనిదు ల్దా నుడటంచు
వినుతి యొనరింప ............" – 23

– చాముండికా విలాసము[1] – 5వ ఆశ్వాసం


ప్రాచీనమైన మోడీ కైఫీయతులో మంగళ గౌరీ గయ నుంచి జనార్దన స్వామి వారు చౌడమ్మతోపాటు నందవరానికి విచ్చేసినట్లు వుండటం వల్ల, తాళపత్ర గ్రంథాల్లో నందవరం జనార్దన స్వామి వారికి సంబంధించిన మరికొంత సాహిత్యం ( తద్వార కొంత చరిత్ర ) లభించటం వల్ల, చాముండికా విలాసాది పూర్వ కవికృత గ్రంథాల్లో జనార్దన స్వామి వారికి పాల్గుణ మాస పౌర్ణమికి రథోత్సవాన్ని నందవరీకులు నిర్వహించేవారని తెలుసుకొన్నందువల్ల నందవరంలోని జనార్దనస్వామికి పూర్వం రథోత్సవాదులు వైభవంగా జరిగేవని స్పష్టమౌతోంది.

1. చంద్రమౌళీశ్వర ప్రెస్సు, కర్నూలు 1914.

పూర్వం ఫాల్గుణంలో పౌర్ణమినుంచి జనార్దన స్వామి ఉత్సవాల ప్రారంభంతో చైత్రంలో చౌడమ్మ జ్యోతి వుత్సవాలు ముగిసే వరకు నందవరం కళకళలాడేది. శాక్తేయ వైష్ణవ భేదాలు లేక సర్వమత సామరస్య విధానంలో ఉత్సవాలు నిర్వహించబడేవని అర్థమౌతోంది. అయితే మరి ఏ కారణం వల్లనో కాని జనార్దన స్వామి వారి ఉత్సవం ఫాల్గుణ మాసంనుంచి చైత్ర మాసానికి మారింది. బహుశా ఫాల్గుణ మాసం నుంచి చైత్రం జ్యోతి వుత్సవాల వరకు దాదాపు నెలరోజులు ఉత్సవాలు నిర్వహించటంలో ఆర్థికంగా శ్రామికంగా ఇబ్బందులు రావటం వల్ల రెండు వుత్సవాలు కూడా చైత్ర ప్రారంభంలోనే నిర్వహించటం జరిగిందని భావించవచ్చునేమో !

కాలగమనంలో జనార్దన స్వామి వారి ఉత్సవ సామాగ్రి, రథం మొదలైనవి కూడ చౌడేశ్వరి ఉత్సవ సామగ్రిగానే చలామణీ అవుతూవచ్చాయి. జనార్దన స్వామి వారి ప్రాభవం తగ్గుతూ వచ్చింది. చౌడమ్మ ప్రాభవం హెచ్చుతూ వచ్చింది. జనార్దనస్వామివారికి సంబంధించిన నూనె మాన్యం మొదలైన వాటివల్ల వచ్చే ఆదాయాలు కూడా చౌడమ్మ పూజలకే వినియోగిస్తున్నట్లు కొందరు గ్రామ పెద్దలు తెలియ చేస్తున్నారు. జనార్దన స్వామి వారు ప్రస్తుతం కేశవ స్వామిగా వ్యవహరించబడుతూ సక్రమమైన పూజాదికాల నిర్వహణ లేక గత వైభవ చిహ్నంగా మిగిలిపోయాడు.

స్వామి వారి ఆలయ ప్రాంగణంలో వుండే పన్నిద్దరు ఆళ్వారుల విగ్రహాలు మరో చోటికి తరలించ బడ్డాయి. ఆ ఆళ్వారుల విగ్రహాలను పామరులగు కొందరు జానపదులు సిద్ధుల విగ్రహాలని పేర్కొంటున్నారు.



# 5. చౌడేశ్వరీ దేవి ఆలయ సంస్కృతి

హ్రీం కారీం  హిత శంకరీ మినసుత క్షేమంకరీం శాంకరీం
ఓం కారీ ముదిరస్ఫురత్స్య కబరీం మౌర్ఖ్యాఘ నాశంకరీం
హుం కారీం ద్రవిణాధిగోధిరుధిర వ్యూఢ ప్లుతాశీశ్వరీం
అంబాం వందవరాగ్రహార నిలయాం చాముండికా మంబికాం

- శ్రీ చౌడేశ్వరీ స్తోత్ర కదంబం

ఈ అధ్యాయంలో ఆలయ ప్రశస్తి దేవీ ఆలయాల చౌడేశ్వరీ ఆలయాలు, నందవరం చౌడేశ్వరీ ఆలయం, దాని వాస్తు, శిల్ప విశేషాలు, వాటిపై పడ్డ ప్రభావాలు, సాంఘిక, సాంస్కృతిక విశేషాలు పరిశీలించబడ్డాయి.

## 5.1 ఆలయం - ప్రశస్తి

ఈ ఉప శీర్షికలో దేవాలయ నిర్వచనం, మూర్తుల రకాలు ఆలయ నిర్మాణ పద్ధతులు పేర్కొనబడతాయి.

### 5.1.1 దేవాలయం : నిర్వచనం

"దీవ్యతి ఆనందేన క్రీడతీతి దేవః" అని "దేవ" శబ్దానికి వ్యుత్పత్త్యర్థం.[1] ఆది శంకరాచార్యులవారు "దేవ" శబ్దానికి యతో దీవ్యతి క్రీడతి సర్గాదిభిః, విజిగీషతే సురారీన్, వ్యవహరతి సర్గభూతేషు, ఆత్మతయా ద్యోతతే, స్తూయతే స్తుత్యైః, (కామ్యతే) సర్వత్ర గచ్ఛతి, తస్మాత్ దేవః" అని అర్థం చెప్పారు.[2] "దేవ" అంటే The Deity Since He sports in Creation etc, Wishes to conquer the enemies of gods, etc, Functions in all beings, Shines as the universal self, is Praised by holy men and perqades all, He is named Deva' అని శంకరుల వారి వ్యాఖ్యానానికి ఆంగ్లీకరణ.[3]

"దేవ" శబ్దానికి స్త్రీ లింగ రూపమే "దేవీ" శబ్దం. "దేవనాం దేవస్యా ఆలయః' ' అని దేవాలయానికి వ్యుత్పత్తి. ఆలయానికి గృహం, ఆగారం, ఆయతనం, కులం, మందిరం, భవనం, స్థానం, ఏష్మం, కీర్తనం, హర్మ్యమ్, విహారం మొదలైన పర్యాయ పదాలున్నాయి. ఈ పర్యాయ పదాలను దేవ పదానికి చేర్చి దేవాలయ అర్థంలో వ్యవహరిస్తున్నారు. ఉదా : దేవ గృహం, దేవాగారం, దేవాయతనం, దేవకులం, దైవ మందిరం, దైవ భవనం, దేవస్థానం, దేవ హర్మ్యం మొదలైనవి.

---

1 శబ్ద కల్ప ద్రుమమ్

2.3 Vishnu Sahasranama
With th eBhashya Sri Sankaracharya
Eng Tranaslation : R. Anantha Krishan Sastry
The Adayar Library and Research Centre. 1980.

### 5. 1. 2. మూర్తులు రకాలు

ఆలయంలోని అర్చా మూర్తులు స్థూలంగా స్వయం వ్యక్తాలు, ప్రతిష్ఠితాలు అని రెండు రకాలు. ప్రకృతి సహజ సిద్ధంగా దారు, శిలాది రూపాల్లో - భగవంతుడు భక్తులకు స్వయంగా వ్యక్తమయ్యే మూర్తుల్ని స్వయం వ్యక్తాలని అంటారు.

నందవరంలోని చౌడేశ్వరి జ్యోతి రూపంలో స్వర్ణ విగ్రహంగా కాశీ నుంచి ఇక్కడకు వచ్చి స్వయంగా వ్యక్తమయిందని స్థల పురాణాల్లో చెప్పబడింది. అయితే ప్రస్తుతం ఆ స్వయం వ్యక్తమూర్తి లేదు.

ప్రతిష్ఠితాలలో దైవీయాలు, సైద్ధాలు, మానవీయాలు అని మూడు రకాలు, దేవతల చేత ప్రతిష్ఠించబడ్డ మూర్తులు దైవీయాలు, సిద్ధ పురుషుల చేత ప్రతిష్ఠించబడ్డవి సైద్ధాలు, మానవుల చేత ప్రతిష్ఠత మైన మూర్తుల మానవీయాలు.

ప్రస్తుతం నందవరంలో దర్శనమిచ్చే చౌడేశ్వరీ దేవి ( బచ్చెన ) మూర్తి మానవీయ వర్గానికి చెందింది. మూర్తి 18వ శతాబ్దంలో ప్రతిష్ఠించబడింది.

### 5. 1. 3. ఆలయ నిర్మాణ పద్ధతులు

"దేహో దేవాలయః ప్రోక్త జీవో దేవః సనాతనః
శిఖరం శిరః ఇత్యాహుః గర్భగేహం గళస్తదా
మంటపం కుక్షిరిత్యాహుః ప్రాకారం జాను జంఘుకం
గోపురం పాద ఇత్యాహుః ధ్వజో జీవిత ముచ్యతే"

దేహమే దేవాలయం. అందలి జీవుడే దేవుడు. శిఖరం శిరస్సు, గర్భ గుడి మెడ, మంటపం ఉదరం,ప్రాకార కుడ్యాలు (జాను జంఘులు ) కాళ్లు, (రాజ) గోపురం పాదాలు, ధ్వజ స్తంభం జీవితం, ఈ విధంగా హైందవ దేవాలయంపై దేహ భావన చేయబడింది. కాబట్టి ఆలయానికి శిఖరం, అంతరాళం, ముఖ మంటపం, ధ్వజ స్తంభం, ప్రాకారం, మహాద్వారం మొదలైనవి వుండాలి. కానీ కొన్ని ఆలయాల్లో కేవలం గర్భగుడి మాత్రమే వుండినా మరికొన్ని ఆలయాల్లో గర్భగుడి, ముఖమంటపం, ధ్వజస్తంభం మాత్రమే వున్నాయి. అవి అసంపూర్ణ స్థితిలో ఎదిగీ ఎదుగకుండా వుండే ఆలయాలని చెప్పవచ్చు.

మానవత్వం సంపూర్ణంగా వికసించిన వ్యక్తులు అరుదుగా వున్నట్లే సంపూర్ణ లక్షణాలు వుండే ఆలయాలు కూడా అరుదుగా వుంటాయి. అయితే మానవత్వం సంపూర్ణంగా వికసించనంత మాత్రాన అతడిని మానవుడు కాదని ఏవిధంగా అనలేమో అలాగే సంపూర్ణ లక్షణాలు లేని గుడిని కూడా గుడి కాదని అనలేం.

నందవరంలోని చౌడేశ్వరీ ఆలయం సంపూర్ణ ఆలయ లక్షణాలు కలిగి వుంది.

"భారతదేశంలోని దేవాలయాలు వాటి రచనాశైలికి అనుగుణంగా మూడు

విధాలుగా వర్గీకరించారు. (1) గర్భ గృహం మీద గోపురం ఎత్తుగా వుండి వక్రరేఖాకృతిలో వున్న దాన్ని నాగర శైలి అంటారు. ఇటువంటి దేవాలయాలు క్రింది నుండి శిఖరం దాకా చతురస్రాకారంలో ఉంటాయి. నాగరశైలి ఉత్తర భారతదేశంలోని దేవాలయాల్లో కనిపిస్తుంది. (2) గర్భగృహం మీది గోపురం భిన్నాగ్ర పిరమిడ్‌లా వుండే దాన్ని "ద్రావిడశైలి" అని పేర్కొంటారు. ఈ లక్షణం పల్లవులు చోళులకు చెందిన దక్షిణ భారత దేవాలయాల్లో కన్పిస్తుంది. (3) నాగర, ద్రావిడ శైలి కలిగినది "వేసరశైలి'.

"భారతీయ దేవాలయాలను, వాస్తు శాస్త్ర గ్రంథాలు, నాగర, ద్రావిడ, వేసర రీతులుగా భావించినా, సామాన్యంగా ఉత్తర భారతీయ దేవాలయాల రీతి, దక్షిణ భారత దేవాలయాల రీతి, ఈ రెంటి కలయిక అయిన దక్కన్ లేక చాళుక్య దేవాలయాల రీతిగా పేర్కొనడం పరిపాటి. ఈ వాస్తు రీతులలో భేదాలు ప్రాంతీయతను, చరిత్ర గతిని ప్రతిబింబిస్తున్నవి". [1]

నందవరంలోని ఆలయం వేసర శైలికి చెందింది. ఉత్తర భారత దేవాలయ రీతి గర్భాలయ శిఖరంలో కనిపిస్తుంది. రాజ గోపురాది నిర్మాణాలు ద్రావిడ శైలిలో వున్నాయి. కనుక ఇక్కడి ఆలయంలోని కట్టడాలలో ఔత్తరాహిక దాక్షిణాత్య శైలీ సమ్మేళనం కనిపిస్తోంది. అందుకు కారణం చౌడేశ్వరి ఉత్తరాది నుంచి దక్షిణ ప్రాంతమైన ఇక్కడ నెలకొనటమే కావచ్చు.

## 5. 2. దేవీ ఆలయాలు

ఆలయాలకు మతానికి అవినాభావ సంబంధం వుంది. హైందవం, శాక్తేయం, శైవం, సౌరం, గణాపత్యం, జైనం, బౌద్ధం, వైష్ణవం, మొదలైన మతాలవారు సంబంధిత దేవతలకు ఆలయాలు నిర్మించుకుంటారు. నందవరంలోని ఆలయం శాక్తేయానికి చెందింది.

ఈ ఉప శీర్షికలో దేవీ ఆలయాల ప్రాచీనత, ప్రాశస్త్యం, స్థానిక దేవీ ఆలయాలు అనే అంశాలను గురించి ప్రస్తావించబడుతుంది.

### 5. 2. 1. ప్రాచీనత ప్రాశస్త్యాలు

బ్రహ్మ స్వరూపమైన ఆత్మకు దేహం నిలయం. దేహ నిర్మాణాన్ని అనుసరించి దేవాలయాలు నిర్మించబడ్డాయని ప్రతీతి. ఆత్మ స్వరూపి అయిన దేవతలను విగ్రహ రూపంలో దేహాన్ని పోలిన దేవాలయంలో ప్రతిష్ఠిస్తారు.

వేదాలలో ఇంద్ర, రుద్ర, విష్ణు, సవితృ, వరుణ, సరస్వతీ రూపాలను గురించి చెప్పబడింది. దేవాలయ నిర్మాణ పద్ధతికి వైదికయజ్ఞ వేదికా నిర్మాణ పద్ధతియే మూలము. వైదిక స్తూప చిత్తుల నుండియే బౌద్ధ, జైన, స్తూప చైత్యములును, యజ్ఞ

1. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలు - ప్రధాన దేవాలయాలు
డా॥ జి. ఎస్. మోహన్. శ్రీనివాస పబ్లికేషన్స్ - మలయమారు - 1985.

శాలల నుండియే విహార, సంఘారామములను ఉద్భవించిన వనుటకు తగిన ఆధారములున్నవి.[1]

అలా ఉద్భవించిన ఆలయాలు ఆయా మతాలకు చెందిన దేవాలయాలుగా అభివృద్ధి చెందాయి.

శాక్తేయ ప్రసక్తి అంటే శక్తి ప్రసక్తి ఋగ్వేదంలో కనిపిస్తోంది. ప్రపంచమంతటా ప్రాచీన కాలం నుంచీ స్త్రీ "శక్తి" ఏదో ఒక రూపంలో ఆరాధిస్తూనే వున్నారు.

ఆంధ్రదేశంలో పల్లవులు మొదటి దేవాలయ నిర్మాతలని చెప్పవచ్చు.[2] పల్లవులు కాలం క్రీ.శ. 600-900. ఆంధ్రదేశంలోనూ శక్త్యాలయాలు వివిధ ప్రాంతాలలో ఎన్నో వెలిశాయి.

## 5. 2. 2. స్థానిక దేవీ ఆలయాలు

ఆంధ్రదేశంలో శ్రీశైలంలోని భ్రమరాంబ ఆలయం, అలంపురులోని జోగులాంబ ఆలయం, విజయవాడలోని కనకదుర్గ ఆలయం, నందవరంలోని చౌడేశ్వరీ ఆలయం మొదలైనవి శక్త్యాలయాలకు ఉదాహరణలు.

11వ శతాబ్దం ప్రారంభంలో చౌడమ్మ గుళ్ళ నిర్మాణం రాయలసీమ కర్ణాటకాది ప్రాంతాల్లో జరిగి వుంటుంది. కాలగమనంలో ఆ దేవత ఆలయాలుఎంతో పురోభివృద్ధి చెంది వైభవాన్ని సంతరించుకున్నాయి.

## 5. 3. చౌడేశ్వరీ ఆలయాలు

కర్నూలు జిల్లాకు చెందిన నందవరీక బ్రాహ్మణులు, తొగట వీర క్షత్రియులు కాలగమనంలో వివిధ జిల్లాలలో వివిధ రాష్ట్రాలలో, ఇతర దేశాలలో సైతం స్థిర నివాసమేర్పరచుకున్నారు. వారు వారి నివాసప్రదేశాలలో సైతం తమ కులదేవత అయిన చౌడేశ్వరికి ఆలయాలు నిర్మించుకున్నారు.


ఈ ఉప శీర్షికలో విదేశ, స్వదేశ, రాష్ట్రేతర, ఆంధ్రప్రదేశ్, రాయలసీమ ఆలయాలను గురించి సంక్షిప్తంగా పరిచయం చేయబడుతుంది.

## 5. 3. 1. విదేశంలోని ఆలయం

నందవరీక బ్రాహ్మణులు 11వ శతాబ్దంలో నందవరాన్ని అగ్రహారంగా నందరాజా చేత పొందారు. కాలక్రమేణా ఆ బ్రాహ్మణులు బహు కుటుంబీకులు కావటం వల్ల జీవనం కోసం వివిధ ప్రాంతాలకు వెళ్ళి స్థిర పడ్డారు. అలాంటి వారిలో కొందరు కర్ణాటక ప్రాంతం వెళ్ళారు.

---

1. గడియారం రామకృష్ణ శర్మ గారి వ్యాసం. సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశము, పుట 725 - 728 -
2. ఆంధ్ర సర్వస్వము ( పుట - 53 - 54 )



శ్రీ విశాలాక్షి - కాశి



శ్రీ చౌడేశ్వరీదేవి - బెంగుళూరు.

కర్ణాటకలోని నందవరీకులు కొందరు ఉన్నత విద్యనభ్యసించి అమెరికాలాంటి విదేశాలకు ఉద్యోగ రీత్యా వెళ్ళి స్థిర పడ్డారు. కర్ణాటక నుంచి అమెరికాలోని కాలిఫోర్నియాకు గోవిందరావు మొదలైన నందవరీకులు వెళ్ళారు. వారు తమ కులదేవతకు కాలిఫోర్నియాలో ఆలయాన్ని నిర్మించుకున్నారు.

### 5. 3. 2. రాష్ట్రేతర ఆలయాలు

పూర్వం రాయలసీమకు చెందిన తొగట వీర క్షత్రియులు తమకుల వృత్తి అయిన నేతపని వల్ల జీవన సరళి బాగుంటుందని మహా రాష్ట్రంలోని షోలాపూర్‌కు వెళ్ళి అక్కడ స్థిరపడ్డారు. షోలాపూర్‌లో స్థిరపడిన తొగటలు తమ కులదైవమైన నందవరం చౌడేశ్వరీ దేవికి అక్కడ ఆలయాన్ని నిర్మించుకున్నారు. నందవరీకులు, తొగట వీర క్షత్రియులు రాయలసీమ నుంచి పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో కొన్ని శతాబ్దాలకు పూర్వమే వెళ్లి స్థిరపడ్డారు. వారు కర్ణాటకలోని ఆయా ప్రదేశాలలో తమ కులదేవత అయిన చౌడేశ్వరికి ఆలయాలు నిర్మించుకున్నారు.

కర్ణాటకలో చౌడేశ్వరీ ఆలయాలు చాలా వున్నాయి. [1]

### 5. 3. 3. ఆంధ్రప్రదేశ్‌లోని ఆలయాలు

రాయల సీమ ప్రాంతం నందవరీకులకు, తొగట వారికి జన్మభూమి, కాల గమనంలో వారిలో కొందరు తెలంగాణాలోని మహబూబ్ నగర్ జిల్లాలో కూడా స్థిర పడ్డారు. కనుక చౌడేశ్వరీ ఆలయాలు రాయలసీమలోనూ, తెలంగాణాలోని మహబూబ్ నగర్ జిల్లాలోనూ కనిపిస్తాయి.

చౌడేశ్వరీ దేవి దేవాంగులకు కూడా కులదేవత, దేవాంగులు నేటి ప్రకాశం జిల్లాలో ఎక్కువగా ఉన్నారు. వేటపాలెం ప్రాంతంలో (జాంద్రపల్లె) దేవాంగపురం అని వీరి కులం పేరుతో ఒక వూరే వుంది. ప్రకాశం జిల్లాలో కూడా దేవాంగులు అనేక గ్రామాలలో తమ కులదేవత అయిన చౌడేశ్వరికి ఆలయాలు నిర్మించుకున్నారు.

### 5. 3. 4. రాయలసీమలోని ఆలయాలు

తొగటలు, నందవరీకులు కర్నూలు జిల్లా నందవరంలో పూర్వం ఉండేవారు. తొగట వీరులు నందరాజా సైన్యంలో సైనికులుగా వుండేవారు. నందవరీకులు నందరాజా చేత నందవరాన్ని అగ్రహారంగా పొందారు. కాలక్రమేణా వీరు రాయలసీమలోని వివిధ జిల్లాలలోని అనేక గ్రామాల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. ఆయా గ్రామాలలో వీరు తమ కులదేవత అయిన నందవరం చౌడేశ్వరికి ఆలయాలు నిర్మించుకున్నారు. [2]

---

1. ఈ సిద్ధాంత గ్రంథం చివరన ఇచ్చిన అనుబంధం - 21 పుటలో కర్నాటక ఆలయాల పట్టిక ఇవ్వబడింది.
2. రాయలసీమలోని చౌడేశ్వరీ ఆలయాలు జిల్లాల వారిగ ఈ గ్రంథం అనుబంధం - 8- 19 పుటల్లో ఇవ్వడమైంది.

నందవరం చౌడేశ్వరీ దేవికి పైన చెప్పిన విధంగా రాష్ట్రేతర ప్రాంతాల్లోనే గాక విదేశాలలో సైతం ఆలయాలు నిర్మించబడ్డాయి. వీటన్నింటికీ ప్రధానమైన మూల దేవాలయం నందవరంలోని చౌడేశ్వరీ ఆలయమే.

## 5. 4. నందవరం చౌడేశ్వరీ ఆలయం

నందవరం చౌడేశ్వరీ ఆలయ స్థాపన, ఆలయోద్ధారకులు అనే అంశాలు ఈ ఉప శీర్షికలో పరామర్శించబడతాయి.

### 5. 4. 1. ఆలయస్థాపన

చౌడమ్మ జానపదగేయాల అనుశీలనం వల్ల పూర్వం సవుడుదిన్నెకు నందవరం అనే నామకరణం జరిగినట్లు తెలుస్తోంది. దీనివల్ల నందరాజు ఏలుబడి ప్రారంభ దినాల్లో సవుడుదిన్నె నందవరంగా మారివుంటుందని భావించవచ్చు. నందరాజు 11వ శతాబ్దం వాడని ఈ సిద్ధాంత గ్రంథం తృతీయాధ్యాయంలో నందరాజు కాలం అనే ఉప శీర్షికలో నిర్ధారితమైంది. అదే అధ్యాయంలోని ఆలయ నిర్మాణం అనే శీర్షికలో నందవరంలోని చౌడేశ్వరీ ఆలయాన్ని నందరాజు నిర్మించినట్లు నిరూపించడమైంది.

11వ శతాబ్దంలో నందరాజు చేత నిర్మించబడ్డ చౌడేశ్వరీ ఆలయం కాల గమనంలో అభివృద్ధి దశలోనూ, జీర్ణావస్థ దశలోనూ అనేక మార్పులకూ చేర్పులకూ లోనౌతూ వచ్చిందని నిశిత పరిశీలనం వల్ల స్పష్టమౌతోంది.

### 5. 4. 2. ఆలయోద్ధారకులు

11వ శతాబ్దంలో నందరాజుచే నిర్మించబడ్డ చౌడేశ్వరీ ఆలయాన్ని ఆరాజు వంశీయులైన ఆరవీటి ఔకు రాజులు వైభవంగా తీర్చిదిద్దారు. అమ్మవారిని భక్తితో ఆరాధించేవారు. ఎందరో ఆలయోద్ధరణ కార్యక్రమాల్ని చేపట్టారు. వారిలో సలకరాజు తిమ్మరాజు, దొంగ శరభయ్య, తొగట శంకరయ్య, ధరణి సీతారామయ్య, పామిశెట్టి వేంకటేశం వీరుడు ముఖ్యులు. నందవరీక సంఘం వారు కూడా ఆలయోద్ధరణ బాధ్యతలో నేడు ప్రముఖ పాత్ర వహిస్తున్నారు.

**i) ఔకురాజులు :**

నందరాజు వంశపరంపరలో ఆరవీటి వంశానికి చెందిన ఔకు రాజులు ఒకరు.[1] వీరికి కూడా చౌడమ్మను ఆరాధించే సంప్రదాయం వంశానుగతంగా వచ్చి వుంటుంది.

"ఔకును పాలించిన విఠలరాజా గారి కాలాన" "నల్లగట్ల తిమ్మశౌరి". "మల్లేపల్లి సుబ్బయ్య" అనే నందవరీకులు విఠలరాజాను ఆశ్రయించిన వారిలో మంచి పలుకుబడి కలిగి వుండేవారు. వారు విఠలరాజాతో చెప్పి నందవరంలోని జనార్దనస్వామి, చౌడేశ్వరి ఆలయాలను అభివృద్ధి పరచారు.

1. వివరాలకు చూడా ఈ సిద్ధాంత గ్రంథంలోని తృతీయాధ్యాయంలోని "నందరాజు వంశావళి"

"తరువాతి నిత్యాన్న దాన వినోదియౌ
ధీశాలి నలగట్ల తిమ్మశౌరి
ఔకు విఠ్ఠల నృపాలాగ్రణికిని విన్న
వించి శ్రోత్రియము మాన్పించెనంద
వరము జనార్దనస్వామికి నిత్యక
ల్యాణ వైభముల కనువు పరచె"

- నందవరీక ప్రశంస [1].

"ధరణి మల్లేపల్లి వరసుబ్బయాహ్వాయుం
డౌకు విఠ్ఠల రాజు నాశ్రయించి
శ్రీనందవరపుర స్థితుడైన శ్రీ జనా
ర్దనునకు భక్తి సంతతము గడిమి
కల్యాణ విభవంబు ఘనముగా జరిగెడు
రీతిగా నొనరించె నాతత గతి "

– ( చాముండికా విలాసము [2] 5-13 )

అనే పద్యాలు పైన పేర్కొన్న అంశాన్ని బలపరుస్తాయి. జనార్దన స్వామి వారి కల్యాణ వుత్సవ సందర్భానే చౌడేశ్వరి దేవతకు సంబంధించి "రాయభారం" అనే కార్యక్రమం పూర్వం నుంచీ నేటి దాకా జరుగుతూ వుండటం గమనార్హం. జనార్దన స్వామి వారు కూడా చౌడమ్మ వెంట గయనుంచి నందవరం వచ్చినట్లు కైఫీయతులు చెప్తున్నాయి. వీటన్నింటినీ పరిశీలిస్తే ఔకు రాజులు చౌడేశ్వరితోపాటు జనార్దన స్వామి వారి ఆలయాన్ని కూడా అభివృద్ధి పరిచారని తెలుస్తోంది. పైగా ఆరవీటి వారు కూడా వైష్ణవ మతావలంబులే కాబట్టి జనార్దన స్వామి వారి ఆలయాన్ని విశేషంగా అభివృద్ధి పరచారనడం సత్య సమీపంగా వుంటుంది.

"క్రీ.శ. 1657 సంవత్సరములో ఈ దేవాలయము నిర్మించినట్లు చెప్పబడుతోంది. అంతకు మునుపే అక్కడ ఒక దేవాలయము వెలసి వుండెనట" అని బొమ్మిశెట్టి పుల్లయ్య పేర్కొన్నారు. [3] దీనిని బట్టి 1657లో దేవాలయం జీర్ణోద్దారణ కావించబడిందని అర్థమౌతోంది.

1. (తాళపత్ర ప్రతుల నుండి గ్రంథితము) సంపాదకుడు : వైద్యం వేంకటేశ్వరాచార్యులు. నందవరీక సంఘం - నందవరం 1991.
2. చంద్రమౌళీశ్వర ప్రెస్సు - కర్నూలు - 1914.
3. అఖిల భారత తొగట వీరుల మహా సమ్మేళనము - స్మరణ సంచిక, కె. పి. వి. ప్రెస్ - కడప - 1986.

**(ii) పలక రాజు పెదతిమ్మరాజు :**

ఈయన ఆరవీటి రాజులకు సమీప బంధువు. వారికి ఈయనకు తీవ్రమైన అభిప్రాయ భేదాలున్నట్లు తెలుస్తోంది. అయితే అది విషయాంతరం. సకలరాజా పెద్ద తిమ్మరాజు, గిరియప్ప అనే స్థానాపతి ఇద్దరున్నూ శా.శ. 1458 మన్మథ నామ సంవత్సరం తేది 9-12-1535 నాటికి చౌడేశ్వరీదేవి ఆలయ రాజగోపుర నిర్మాణం చేసినట్లు నందవరం చౌడమ్మ దేవాలయంలోని ఒక శాసనం వల్ల తెలుస్తోంది.

**iii) దొంగ శరభయ్య; తొగట శంకరయ్య**

శరభయ్య నందవరీకి 18వ శతాబ్దంలో నందవరం చౌడమ్మ ఆలయం మ్లేచ్ఛా క్రాంతమైన సందర్భాన ఇతడు మ్లేచ్ఛుల్ని జాతి భ్రష్టుడై ఎదుర్కొనట్లు చెప్తారు. ఆలయ పునరుద్ధారణం చేసేందుకు మ్లేచ్ఛుల్ని కొల్లగొట్టి దొంగతనాలు కూడా చేసేవారట. అందుకని ఈయననూ "దొంగ శరభయ్య" అని వ్యవహరించారు. ఒక తాళపత్ర గ్రంథంలో ఈయనను గురించి "మ్లేచ్ఛా క్రాంతమై అమ్మవారు భిన్నమై పోయి వుండగా అంతట సర్వధారి సంవత్సరాన బ్రాహ్మణ జాతి భ్రష్టు దొంగ శరభయ్య అర్థం తెచ్చి యాదాటి శంకరయ్య అనే తొగట వాని పరిముఖంగా పునరుద్ధారం సేయిస్తూ వుండెను. తర్వాతను నిందాపవాదం చేసి ఆ శరభయ్యను పాణెం వారు వధించిరి. తొగట శంకరయ్యను బనగాని (పల్లె) యేలే హజరతు హుసేనల్లాఖాను సాహెబ్‌ల వారు ప్రహరించి తగు మాత్రం రొక్కం దండుగ తీస్కునిరి"[1] అని వుంది.

పై వాక్యాల్ని బట్టి ఆలయ పునరుద్ధారణకు దొంగ శరభయ్య, తొగట శంకరయ్య విశేష కృషి సల్పి చివరకు ప్రాణాలు సైతం అర్పించినారని తెలుస్తోంది.

**iv) ధరణి సీతారామయ్య :**

"శ్రీ గురుదేవ దత్త ధరణి సీతారామ యోగీంద్ర స్వామి వారి మాహాత్మ్యము"[2] అనే గ్రంథంలోని "శ్రీ చౌడేశ్వరీ దేవి సాన్నిధ్యంలో శ్రీ సీతారామస్వామి వారు"[3] అనే శీర్షికను అనేక విశేషాలు ఆధారాలతో పేర్కొవడమైంది. అందులోని సారాంశం "దేవి ఆజ్ఞ మేరకు శ్రీ సీతారామ స్వామి వారు నందవరంలో శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయాన్ని జీర్ణోద్ధారణ చేసి చక్కగా తీర్చి దిద్దినారు. ఆ సమయాన బ్రాహ్మణులను తదితర

---

1. "నందవరీక ప్రశంప"లోని చౌడేశ్వరీ విగ్రహ పునరుద్ధరణ - పుట 26-29.
   సంపాదకులు : వైద్యం వెంటేశ్వరాచార్యులు. నందవరీక సంఘం - నందవరం - 1991.
2. వైద్యం వేంకటేశ్వరాచార్యులు, ధరణి సీతారామస్వామి భక్త సమాజము. ఎస్. లింగం దిన్నె - 1989.
3. పుటలు 27 నుండి 33 వరకు

అన్ని కులముల వారిని సూప పాయస లేహ్య చోష్య భక్ష్యాది ఆహార పదార్థములలో అన్న సంతర్పణము చేసి వారికి తాంబూల శ్రీ చందన పుష్పాదుల నొసగి తృప్తి పరచినాడు. వేదాధ్యయన సంపన్నులగు విప్రవరులు పలికెడి ఆశీస్సుల నందుకుని శ్రీ స్వామి వారు ఆనందభరితుడయ్యెను." 1

' శ్రీ చౌడేశ్వరీదేవికి సంవత్సరోత్సవ, మాసోత్సవ, పక్షోత్సవ ప్రతిదినోత్సవ అఖండ దీపార్చనాదులు నిత్య నైవేద్య కైంకర్యాదులకు శ్రీ స్వామివారు ఏర్పాటు చేసినారు. అబ్బాయవారు - అప్పరాజువారు - కైపవారు - చోపరాలవారు అనే గృహనామములు కల "వహికర్తలు" మరియు పదమూడు గోత్రముల నందవరీక బ్రాహ్మణ సమూహములు శ్రీ సీతారామస్వామిని పరివేష్టించి యుండగా శ్రీ చౌడేశ్వరీ దేవికి అభిషేక పుష్పార్చనాదులను భక్తి పూర్వకంగా చేసినారు' 2

---

1సీ. ఆ దేవి చెప్పిన యట్టుల నందవ
రాఖ్య పురంబున నంబికా గృ
హంబు జీర్ణోద్ధారణంబు కాంచనమణి
మయముగా నొనరించి మహిసురాది
సర్వ వర్ణాళికి సంతుష్టిగా నన్న
సూప పాయస లేహ్య చోష్య భక్ష్య
వస్తువులను దృప్తి పరచి తాంబూలశ్రీ
చందనముల పుష్ప సమితి దృప్తి
పరచి విప్ర సమితి పల్కునాశీర్వచః
పాళి గొనుచు మోద భరితుడయ్యె - చాముండికా విలాసము 1-23

2 సీ. మహిత వర్షోత్సవ మాసోత్సవంబులు - పక్షోత్సవంబుల ప్రతి దినోత్స
వాఖండ దీపార్చనాదులు నిత్యనై - వేద్యంబులంబకు వేడ్కతోడ
రచియించి నందవరంబున నబ్బయ్య - వారప్ప రాజులవారు కై ప
వార్చోపరాల వార్వరుసగా బదిమూడు - గోత్ర జాతులు దేవి గుడిని దన్ను
చుట్టి యుండంగనభిషేక సుమ సమూహ - పూజలొనరింపు చలి భక్తి పూర్వకముగ
నుండె ధరణీ సువం శోద్భవుండు తార - కావృత హిమాంశు బోలి సద్భావముననను
- చాముండికా విలాసము 1-25

' యమ్మనూరు గ్రామంలో కూడ చక్కగా దేవాలయాన్ని నిర్మించి అందులో శ్రీ చౌడేశ్వరీ దేవిని సీతారామస్వామి ప్రతిష్టింప చేసిరి. [1] 'అక్కడ కూడ శ్రీ స్వామివారు చౌడేశ్వరీదేవికి సకలోపచార పూజాదులను కావిస్తూ అభీష్టసిద్ధి నొందినాడు' [2]

సీతారామ స్వామి చేసిన చౌడేశ్వరీ ఆలయ జీర్ణోద్ధారణ, నిత్య పూజా కైంకర్యాల కట్టుబాట్లు, సేవలు చిరస్మరణీయం. వారి ఈ సేవలను గురించి శాలివాహన శక 1707 విశ్వావసు శ్రావణ శుద్ధ దశమి ( క్రీ.శ. 15-8-1785) నాడు వేయబడిన శిలాశాసనం కూడ తెలుపుతోంది. ఈ శిలాశాసనం నందవరం చౌడేశ్వరీ ఆలయ ప్రవేశమండపాన పరచిన బండలలో కుడిపక్కన వుండే బండపై వుంది. నేడు ఈ శాసనాలపై పాలీష్ బండలు పరచడం వల్ల అవి భూస్థాపితమైనాయి.

సీతారామస్వామివారు నందవరం ఆలయంలో బచ్చెన విగ్రహ ప్రతిష్ఠ కూడా చేయించినట్లు తెలుస్తోంది. మ్లేచ్ఛాక్రాంతమై పూజలు ఆగిపోయిన నందవరం ఆలయాన్ని పునరుద్ధరించి నిత్య పూజాది కార్యక్రమాలు కొనసాగేలా చేసిన సీతారామ స్వామివారి సేవ మరువరానిది.

### v) పామిశెట్టి వేంకటేశం వీరుడు

నందవరం చౌడేశ్వరిని కుల దేవతగా ఆరాధించిన తొగటవీరులలో న్యాయవాది అయిన పామిశెట్టి వెంకటేశం వీరుడుఒకరు. అసంపూర్ణంగా వున్న నందవరం చౌడేశ్వరీ ఆలయ రాజగోపురాన్ని పూర్తిగావించారు. [3]

---

1సీ. యమ్మనూర్నగరి నందముగా చౌడాంబి
కాగార మొనరించి యందు నిలిపె
- చాముండికా విలాసము 1-23

2. ధరణి సీతారామ పరమధార్మిక కృత
సకలోపచార పూజానురక్తి
గలిగి తత్స్వామి తార్థంబు వెలయ జేసి
ధరణి తత్స్వామి తార్థంబు వెలయ జేసి
నందవరపుర వాసిని నళిన నేత్రి
యమ్మమారి చౌడేశ్వరి ! హరసహచరి.
- తాళపత్ర ప్రతి నుండి గ్రంథితము
( ఈ తాళపత్ర ప్రతి వైద్యం వారి అక్షరార్చన గ్రంథాలయంలో వుంది)

3. నందవరం చౌడేశ్వరీ మహాత్మ్యము, ఆలయ నిర్మాణము. బొమ్మిశెట్టి పుల్లయ్య వ్యాసం, అఖిలభారత తొగట వీరుల మహా సమ్మేళనము - స్మరణ సంచిక. కె.వి.ఎస్. ప్రెస్, కడప 1986.

vi) నందవరీక సంఘం

పామిశెట్టి వారిచే సంపూర్ణంగా నిర్మించబడిన నందవరం చౌడేశ్వరీదేవి ఆలయ రాజగోపురం విధివశాత్తు తే 16-7-91 భూపతనమైంది.

నందవరీక సంఘం వారు ప్రస్తుత రాజగోపుర నిర్మాణంలో అవిశ్రాంతంగా కృషి సలిపి సఫలీ కృతులయ్యారు. సంఘాధ్యక్షులు కె.వి. చలపతిరావు, కార్యదర్శి ఎల్. శేషగిరిరావు గారల నిర్విరామ కృషి ఫలితంగా ఆలయ రాజగోపుర నిర్మాణంతోపాటు నిత్య పూజాదికాలు కూడా నిర్విఘ్నంగా జరిగే కట్టుబాటు చేయబడింది.

వివిధ సంఘాలవారు, దాతలు, భక్తులు నందవరం చౌడేశ్వరికి చేసిన సేవలు పేరు పేరునా పేర్కోవటం ఇక్కడ వీలు కాకపోయినా వారి సేవలు వారి నిరూపమాన భక్తికి తార్కాణాలుగా ఆలయంలో కనిపిస్తూనే వుంటాయి.

## 5. 5. ఆలయ వాస్తు

దేవాలయాలు వాస్తు శాస్త్ర ప్రకారం నిర్మించబడతాయి.

వాస్తుకు - వసంత్యస్మి న్నితి వాస్తుః ( = దీని యందుండెదరు కావున వాస్తు) అని వుత్పత్యర్థం. 1. వేశ్మ భూః 2. వాస్తు . ఈ రెండు శబ్దాలు ఇల్లు కట్ట దగిన భూమి అని అమరకోశం ( 2.37) చెప్తోంది. "దీని యందుండెదరు" అనే అర్థాన్నిస్తుంది కనుక వాస్తు అంటే గృహం అనే అర్థం కూడా వస్తుంది. ఈ విషయం నిరుక్తంలో (10-16) - "వాస్తోష్పత్తి ర్వాస్తుర్వసతే ర్నివాస కర్మణ స్తస్య పాత వా పాలయితా వాత స్యైషా భవతి = ' వాస్తు ర్వసతే ర్నివాస కర్మణః– వాస్తు ఇతి గృహముచ్యతే. ఉష్య (ఉత్పద్య) తే హితస్మిన్ తస్య పాతా రక్షితా. తదథి దేవతా భావేన రుద్రాత్మనాచ తత్కృతే నోప కారేణ రక్షితా మధ్యమః ఇతరథా హుత్సేదే యుర్గృహాః తస్యైషా భవతి' ' అని చెప్పబడింది. కనుక 1. నివాస భూమి 2. గృహం వీటి విధి నిషేధాలను (మంచి చెడ్డల్ని ) గురించి చెప్పే శాస్త్రం వాస్తు శాస్త్రం అంటారు. [2]

'ఈ వాస్తు సాంప్రదాయం ఆగమాల మీద ఆధారపడి యున్నది. ఆగమాలలో దేవాలయ నిర్మాణం, ఉత్సవాలు పేర్కొనబడ్డాయి. కామిక, కారణ ఆగమాలలో నియమ నిబంధనలు చెప్పబడ్డాయి ............ దేవాలయం ఎక్కడ నిర్మించాలి ? ఎలా నిర్మించాలి? ఏ దిక్కులో కట్టాలి ? ఏయే విభాగాలు వుండాలి. ఆరాధన కోసం విగ్రహాన్ని ఎక్కడ

---

2. వాస్తు శాస్త్ర వివేకము. కనకదుర్గా ప్రసాద్,
ఆరాధన - మాస పత్రిక 1986 ఫిబ్రవరి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రచురణ, హైదరాబాదు.

ప్రతిష్ఠించాలి? గర్భగుడి ఎలా వుండాలి ? విగ్రహ ప్రతిష్ఠాపన ఎలా చేయాలి? పరివార దేవతలను ఏయే క్రమంలో ఎక్కడ ఉంచాలి ? విగ్రహాలను ఎలా తయారు చేయాలి? ద్వార బంధాలు ఎక్కడ వుండాలి ? ఎలా వుండాలి ? ఏయే సమయాల్లో ఆలయాలు తెరవాలి ? మొదలైన విధి నిషేధాలను తెలిపే శాస్త్రమే వాస్తు విద్య'[1]

సంపూర్ణమైన వివిధ భాగాలతో వాస్తు శాస్త్ర రీత్యా నిర్మితమైన దేవాలయం నందవరం చౌడేశ్వరీ ఆలయం.

నందవరంలోని చౌడేశ్వరీ ఆలయం ఓంకార తత్త్వానికి చిహ్నమని అంటారు. ఈ ఆలయం పాణ్యం - బనగాని పల్లె రోడ్డు ప్రక్కన నందవరం గ్రామంలో రోడ్డుకు దాదాపు 12 1/2 అడుగుల ఎత్తున నిర్మించబడింది.

ఈ ఉప శీర్షికలో ప్రాకారాలు, ద్వారాలు, రాజగోపురం, ఆలయ ప్రాంగణం, ముఖ మంటపం, అంతరాళం, గర్భాలయం ఆలయం ప్లాను మొదలైన వాటిని గురించి తెలియ చేయబడుతుంది.

## 5. 5. 1 ప్రాకారం

చౌడేశ్వరీ దేవి ఆలయం చుట్టూ బలిష్ఠమైనప్రాకార కుడ్యాలు పెద్ద పెద్ద రాళ్ళతో నిర్మించబడ్డాయి. తూర్పు - పడమర ప్రాకార కుడ్యాలు వెలుపలి వైపు 225 1/2 అడుగు పొడవు కలిగి వున్నాయి. వెలుపలి వైపు ఉత్తర - దక్షిణ ప్రాకార కుడ్యాలు 120" అడుగుల వెడల్పు కలిగివున్నాయి. ప్రాకార కుడ్య మూలం దాదాపు 3 1/2 అడుగుల మందం కలిగి వుంటుంది.

## 5. 5. 2. ప్రాకార ద్వారాలు

చౌడేశ్వరీ దేవి ఆలయ ప్రాకారానికి మొత్తం మూడు ద్వారాలున్నాయి. అవి (1) తూర్పు వైపున ప్రధానరాజగోపుర ద్వారం (2) ఉత్తరం వైపున భూగర్భాలయానికి వెళ్ళే ద్వారం (3) దక్షిణ ద్వారం.

### (i) ప్రధాన రాజగోపుర ద్వారం

ప్రాకారానికి ప్రధాన రాజగోపుర ద్వారం తూర్పు వైపున వుంది. ఈ ద్వారం

1. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలు, ప్రధానదేవాలయాలు,
డా॥ జి.ఎస్. మోహన్, శ్రీనివాస పబ్లికేషన్స్ - మలయనూరు 1985.

భూమట్టానికి అంటే ఆలయం ముందుండే రోడ్డు లెవల్‌కు 12 1/2 అడుగుల ఎత్తు వుంది.[1]

(ii) **ఉత్తర ద్వారం**

ఉత్తరం వైపు వుండే ప్రాకార కుడ్యానికి ఒక ద్వారం వుంది. ఈ ద్వారం నేరుగా భూగర్భాలయానికి వెళ్లేందుకు వీలుగా నిర్మించబడింది. అయితే ఈ ప్రాకార ద్వారం ఇనుప ఊచల వాకిలితో మూసివేయబడి చాలా ఏండ్లయింది. ఈ ఉత్తర ద్వారం ప్రాకారపు గోడ మందం 3 1/2 అడుగులు. ఈ ద్వారం తూర్పు - పడమరగా సాగిన ప్రాకార కుడ్యంలో తూర్పు నుండి దాదాపు 74 అడుగుల తర్వాత నిర్మించబడింది.

iii) **దక్షిణ ద్వారం**

ఈ ద్వారం నేడు శిథిలమై పోయింది. ద్వార బంధాలు పడిపోయినవి. ఈ ద్వారం నందవరీకుల అన్న సత్రం దగ్గర వుంది. ఈ ద్వారం వెడల్పు 10.8 అడుగులు. తూర్పు పడమరగా సాగినప్రాకార కుడ్యంలో తూర్పునుండి 129.9 అడుగుల తర్వాత ఈ ద్వారం వుంది. రాజగోపుర ద్వారం నుంచి ప్రవేశించిన భక్తాదులు ఈ ద్వారం నుంచి బయటకు వెళ్లవచ్చు. బయట కోదండ రామస్వామి ఆలయం వుంది.

## 5. 5. 3. రాజగోపురం

రాజగోపుర నిర్మాణం ప్రప్రథమంగా ఔకు రాజులకాలంలో జరిగింది. ఈ గోపురాన్ని గురించి రాయసం విశ్వనాథ రావుగారు "The temple is located right on the road - side on a large elevated mound and the Mahadwaram is reached by steps rising to a height of about 10 feet from the road. There is no vegetation around or any habitat in the wicinity. There is only one Gopuram on the Eastern side over the Mahadwaram of the Gopuram ......... The Gopuram rises to a height of about 60 feet from its base and about 70 feet from the road level. The Gopuram is comparable to the Gopuram. We Commonly see in some of the temples in Karnataka and else where in TamilNadu etc. It appears to be of Dravidian architecture and style. The Gopuram is likely to have been constructed towards the close of the 15th century and the begining of the 16th century as seen from a stone inscription fixed in the temple in saka 1458 Manmatha - Margasira Sudha 15 Corresponding to 1535 A.D. December 9th Thursday that Giriyappa the Stanapathi and Salakaraju pedda Thimmaraju Constructed the Gopuram and also made a gift of a palanQuin to the Goddess. The Gopuram

1. రాజగోపురాన్ని గురించి తర్వాతి శీర్షికలో వివరించబడింది.

is Worn out owing to natural causes of decay and the decorative idols made of granite lime etc. have lost their colour and some of them are party out of position, damaged or broken. It deserves to be re novated, coloured and preserved for posterity, Despite its age and decay. it Stands as a proud monument with all its frandeur." అని చెప్పారు [1]

### 5. 5. 4. మంటపాలు

మహాద్వారం దాటి 38.7 అడుగులు వెళ్ళిన తర్వాత శిలామంటపం వుంది. ఆ మంటపం దాటి నేరుగా 13.8 అడుగులు వెళ్ళిన తర్వాత మరో రెండు శిలామంటపాలున్నాయి. వీటిలోని మొదటి మండపంలో ఉత్తరం వైపున దక్షిణాభిముఖంగా కాలభైరవాలయం వుంది. శిలా మండపంలోని స్తంభాగ్రాలు, నాగశిల్ప శోభితాలు, అంతరాళం ముందుండే మంటపంలో ద్వారానికి యిరువైపులా సిద్ధుల బచ్చెన విగ్రహాలున్నాయి.

### 5. 5. 5. అంతరాళం

గర్భాలయానికి ముందుండే భాగం అంతరాళం. ఇది దాదాపు 7. 76 అడుగులు. ఇక్కడ అంతరాళంలో చౌడేశ్వరీదేవి పాదాల శిల్పం నుంచి ఈ పాదాల శిల్పానికే కుంకుమార్చన అభిషేకాదులు నిర్వహించటం జరుగుతుంది. బచ్చన విగ్రహం అయిన చౌడేశ్వరికి అభిషేకాదులు చేయరు.

### 5. 5. 6. గర్భాలయం

గర్భాలయం 13.3 అడుగుల వెడల్పు ( ఉత్తర - దక్షిణాలు), 8 అడుగుల పొడవు ( తూర్పు - పడమరలు) కలిగి వుంది. ఆ ఆలయం మధ్యన అమ్మవారి విగ్రహం వుంది. అమ్మవారికి కుడివైపు గర్భాలయంలోని "నేలగరిసె"లో ఉత్సవ విగ్రహాలు భద్రపరుస్తారు. గర్భాలయంపై దీర్ఘ చతురస్రాకారంగా వంపులు తిరిగిన గోపురం ఐదు శిఖరాలు కలిగి వుంది. గోపురం మెట్లు వరుసగా నిర్మించటం ఇక్కడ కనిపించదు.

### 5. 5. 7. పత్రాలు, గదులు


దక్షిణం వైపు, పడమరవైపు ప్రాకారం లోపల ప్రాకార కుడ్యం పొడువునా గదులు నిర్మించబడ్డాయి. ఉత్తరం వైపు ప్రాకార కుడ్యానికి ఆనుకొని కూడా లోపలి వైపు కొన్ని గదులు నిర్మించబడ్డాయి. ఈ గదుల్లో నాగ శిల్పాలున్నాయి.

### 5. 5. 8. ఆలయ ప్రాంగణంలో ఇతర కట్టడాలు


మహాద్వారం దాటగానే ఎడమవైపు బృందావనం, ఉత్తర దిక్కున ఉండే ప్రాకార

---


1. A Treatise on Nandavariks ( p 24 - 25),
Nandavariks Sangham 1986.



ఉత్తర ప్రాకార కుడ్యద్వారం
ఈ ద్వారం భూగర్భాలయానికి దారి  నందవరం.



గోడకట్టి మూసివేయబడ్డ భూగర్భాలయ ద్వారం ముందు
పాద చిహ్నాలు వుండే శిల్పం నందవరం.



చౌడేశ్వరీ ఆలయ రాజగోపుర దృశ్యం
ఈ గోపురం 1991లో భూపతనమైంది - నందవరం.



చౌడేశ్వరీ ఆలయ నూతన రాజగోపురం
ఆలయ ఉత్తర ప్రాకారకుడ్య దృశ్యం - నందవరం.

కుడ్యానికి ఆనుకొని "నాగులకట్ట" నిర్మించబడింది. కాశీ నుంచి అమ్మవారు వెంట వచ్చినట్లు చెప్పబడే కలిమి చెట్టు కూడా అక్కడే వుంది.

ఉత్తర ప్రాకార కుడ్యానికి వుండే ద్వారం ఇనుప ఊచలచే నేడు మూసి వేయబడింది. ఆ దారి భూగర్భాలయానికి వెళుతుంది. ఆలయంలోని భూమట్టానికి భూగర్భాలయం ముందుండే మంటపం 6.6. అడుగుల వెడల్పు ( ఉత్తర - దక్షిణాలు), 136 అడుగుల పొడవు కలిగి వుంది.

ఈ భూగర్భాలయం ముందుండే భూగర్భ మండపంలో పాద చిహ్న శిల్పం వుంది. ఈ శిల్పం మంగళ గౌరీ గయలో జనార్ధనస్వామి ఆలయానికి ఎదురుగా విగ్రహం లేని మండపము ముందు వుండే శిల్పాన్ని పోలి వుంటుంది.

ఈ ఉప శీర్షికలో పేర్కొన్న వాటికి అంటే ఆలయ పురాతన రాజగోపురం, నూతనంగా నిర్మించిన రాజగోపురం, ప్రాకారాలు మొదలైన వాటి ఛాయాచిత్రాలు ఈ సిద్ధాంత గ్రంథంలో సందర్భానుసారంగా పొందుపరచడమైంది.

## 5. 5. 9. కోనేరు

శ్రీ చౌడేశ్వరీ ఆలయానికి ఎదురుగ ప్రధాన రహదారికి ఆవలివైపు పురాతనమైన కోనేరు వుంది. పూర్వం ఈ కోనేరు జలాలు అమ్మవారి నిత్య పూజా కైంకర్యాలకు ఉపయోగించేవారని తెలుస్తోంది. నేడు ఈ కోనేరు ముళ్ల చెట్ల పొదలతో మూసివేయబడి, నిరాదరణకు గురై గత వైభవ దర్పాన్ని కోల్పోతూ శిథిలావశేషంగా దర్శనమిస్తోంది.

## 5. 5. 10. ఆలయం ప్లాను

(240 వ పుటలో చూడు )


## 5. 6. శిల్ప విశేషాలు

ఈ ఉప శీర్షికలో నందవరం చౌడేశ్వరి ఆలయంలోని పూర్వమూల విగ్రహం, బచ్చన విగ్రహం, ఉత్సవ మూర్తులు, సిద్ధులు, కాలభైరవుడు, నాగశిల్పాలు, పాదశిల్పం, కోనేరు మొదలైన వాటిని పరామర్శించడమైంది.

## 5. 6. 1. పూర్వ మూల విగ్రహం

నందవరం చౌడేశ్వరి దేవి ఆలయంలోని పూర్వమూల విగ్రహ స్వరూపాన్ని వివరించే ప్రత్యక్షమైన ప్రామాణిక ఆధారాలు మృగ్యం. ఎందుకంటే ప్రస్తుతం పూర్వ మూల విగ్రహం దర్శనమివ్వటం లేదు. పూర్వమూల విగ్రహాన్ని గురించి జనశ్రుతిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి.

కాశీ విప్రుల పక్షాన నందరాజు సాక్ష్యం కోసం చౌడేశ్వరి కాశీ నుంచి నందవరానికి వచ్చినట్లు, కాశీ విప్రులు వెనుదిరిగి చూచినచోట చౌడేశ్వరి నిలిచిపోయినట్లు స్థల పురాణాలు చెప్తున్నాయి. " (చౌడేశ్వరి) ప్రయాణ మొనరించి తాను వారి ( విప్రుల ) వెన్నంటి వచ్చుచుండెను. ఇట్లు బ్రాహ్మణులు నందవరము సమీపించి వెనుక శబ్దము లేకుండుటచే సందేహమున నొకడు వెనుదిరిగి చూచెను. వెంటనే జగదీశ్వరి బ్రహ్మాండ మదురునట్లు ధ్వనింప జేసి




గమనిక: ఆలయం ప్లానులోని సాంకేతిక అంకెలకు వివరాలు 241పుటలో ఇవ్వడమైంది.

## 240 వ పుటలో వున్న ఆలయం ప్లాను[1] లోని సాంకేతిక అంకెల వివరాలు

1. మహాద్వారం ( తూర్పు
2. ఉత్తర ప్రాకార ద్వారం ( భూగర్భాలయద మార్గం )
3. దక్షిణ ప్రాకార ద్వారం
4. రాజ గోపురం
5. చతుర్వింశతి స్తంభ ముఖమంటపం
6. (కాలభైరవ) ముఖ మంటపం
7. కాలభైరవాలయం
8. ముఖ మంటపం
9. అంతరాళం
10. గర్భాలయం
11. నేలగరిసి
12. అమ్మవారి పాదాలు
13. శర్దూల చర్మాసీన సిద్ధ విగ్రహం
14. మృగ చర్మాసీన సిద్ధ విగ్రహం
15. గదులు
16. గదులు
17. దేవాదాయశాఖ వారి కార్యాలయము
18. దేవాదాయశాఖ వారి కార్యాలయము
19. గదులు
20. గదులు
21. బృందావనం
22. గది
23. నాగశిల్పాలు వుంచిన గదులు
24. నాగశిల్పాలు వుంచిన గదులు
25. నాగశిల్పాలు వుంచిన గదులు
26. భూగర్భ మండపం పై సత్రం
27. గదులు
28. నాగులకట్ట, కలిచెట్టు
29. గదులు
30. గదులు
31. పశ్చిమ ప్రాకారపు గోడ, ఉత్తర ప్రాకారపు గోడ
32. పశ్చిమ ప్రాకారపు గోడ, దక్షిణ ప్రాకారపు గోడ
33. తూర్పు ప్రాకారపు గోడ
34. తూర్పు ప్రాకారపు గోడ, ఉత్తర ప్రాకారపు గోడ
35. రాజగోపుర మహాద్వారానికి సోపానాలు
36. రాజ గోపుర మమాద్వారానికి ముందు ఇరువైపుల వుండే సోపానాలు.
37. రాజ గోపుర మమాద్వారానికి ముందు ఇరువైపుల వుండే సోపానాలు.
38. నందవీరకబ్రాహ్మణ అన్న సత్రం
39. మారేడు చెట్టు

---

1. శ్రీమాన్ వైద్యం వేంకటేశ్వరాచార్యులు గారు ఆలయాన్ని సర్వేచేసి ప్లాను గీసి యిచ్చారు.

ప్రతిమయై శిలాకారమున నచట నిలిచెను" 1 అని స్థల పురాణాలు చెప్తున్నాయి. దీనివల్ల చౌడేశ్వరి నందవరం ఆలయంలో పూర్వం శిలా విగ్రహ రూపంలో నెలకొన్నట్లు అర్థమౌతుంది.

జానపదులు చెప్పుకునే "చట్టు చౌడమ్మకథ" ప్రకారం నందవరంలో ఆవూరుకు 'సవుడు దిన్నె ' అనే పేరు వుండే కాలాన శిలా విగ్రహ రూపంలో చౌడమ్మ కోనేటిలో వెలిసినట్లు అర్థమౌతుంది. చౌడమ్మ అక్కడ నెలకొన్న తర్వాతనే ఆవూరికి సవుడుదిన్నెకు బదులుగా నందవరం అనే పేరు ఏర్పడిందని కూడా తెలుస్తోంది. ప్రస్తుతం భూగర్భాలయం ఆనాడు కోనేరుగా వుండేదనీ, ఆ కోనేటి మీదనే ప్రస్తుత భూమి ఉపరితలం పై ఆలయం నిర్మించబడి వుంటుందనీ నిశిత పరిశీలన వల్ల అర్థమౌతోంది. ఆలయం వెనుక భాగాన నీటి జాలు వుండటం వల్ల ప్రస్తుతం ఆలయంక్రింద పూర్వం కోనేరు వుండిందని చెప్పటం నిజమే అని కూడా కొందరు స్థానికులు చెప్తున్నారు. పై జానపద గాథలో విశ్వ బ్రాహ్మణ ప్రస్తావన వుంది. ప్రస్తుత ఆలయంలోని ఒక శిలాశాసనంలో కూడ విశ్వబ్రాహ్మణ ప్రస్తావన వుంది. ప్రతి ఏటా జరిగే జ్యోతి ఉత్సవ సందర్భాన వర్తమాన కాలంలోనూ ఒక విశ్వబ్రాహ్మణుడు పాణ్యం నుంచే ఇక్కడికి వచ్చి అమ్మవారికి "దృష్టిబొట్టు" పెట్టడం సంప్రదాయంగా వుండటం గమనార్హం.

మరి కొందరి అభిప్రాయం ప్రకారం చౌడేశ్వరి నందవరంలోని భూగర్భాలయాన స్వర్ణ విగ్రహ రూపంలో వెలసిందని తెలుస్తోంది. "It is believed that the Deity from Benaras is golden spelndor is in the Subterrain of the "Sanctum - Sanctum" of the temple. The devotees, on the disappearance of the Deity with the Original golden Splendor after her arrival from benares, were perhaps - Confounded and could not bear Her Disappearance. They had to make Quickly in idol of Hers from Worship. There was perhaps no sculpture then readily available, who could have seen the form of the deity to make one for them in stone" అని సుప్రసిద్ధ పరిశోధకులూ, చౌడేశ్వరీ ఆరాధకులు అయిన రాయసం విశ్వనాథరావుగారు చెప్తున్నారు. 2

పూర్వ మూల విగ్రహాన్ని మ్లేచ్ఛులు భిన్నం చేశారని తాళపత్ర గ్రంథాలవల్ల తెలుస్తోంది. అందువల్ల పూర్వ మూల విగ్రహం స్వర్ణ విగ్రహమైతే అపహరించబడి వుంటుందనీ శిలా విగ్రహమైతే ధ్వంసం చేయబడి వుంటుందనీ భావించవచ్చు. ఒకవేళ

---

1. నందవరం చౌడేశ్వరీ మహాత్మ్యము, బొమ్మిశెట్టి పుల్లయ్య,
అఖిల భారత తొగట వీరుల మహాసమ్మేళనము - స్మరణ సంచిక.
క. పి. వి. ప్రెస్, కడప - 1986.
2. A Treatise on Nandavariks (P - 28, 29 )
Published by nandaVariks Sangham - 1986.

శిలా విగ్రహం స్వర్ణ విగ్రహం రెండున్నూ ఉండినట్లయితే కూడా పైన చెప్పినట్లే ఒకటి ధ్వంసం చేయబడి మరొకటి అపహరించబడి వుంటుందని భావించవచ్చు.

కొందరు నేడుకూడా స్వర్ణ విగ్రహం భూగర్భాలయంలో వున్నట్లు చెప్తారు. అయితే ఈ జనశ్రుతిలో యదార్థం లేదనిపిస్తుంది. కారణం మ్లేచ్ఛాక్రాంతమైన చౌడేశ్వరీ ఆలయంలోని స్వర్ణ విగ్రహం ఆనాడు అపహరించబడి వుండొచ్చు. భూగృహంలో ఈ స్వర్ణ విగ్రహం వున్నప్పుడు మహిమాన్వితమైనదిగా చెప్పబడే ఆ విగ్రహానికి పూజలు జరగకుండా ఆ ఆలయ ముఖ ద్వారాన్ని మూసి వేయట మన్నది ఆస్తికులు చేసే పనికాదు.

పూర్వోక్త జానపద గేయ గాథను బట్టి స్థల పురాణాన్ని బట్టి పూర్వ మూల విగ్రహం శిలావిగ్రహమని అర్థమవుతోంది. ఆమూల విగ్రహ స్వరూపాదికాన్ని తెలిపే ప్రామాణికమైన ప్రత్యక్ష ఆధారాలు మృగ్యం. అయితే ఆలయంలోని కాల భైరవ మందిరంలోవుండే చౌడేశ్వరీ శిలా విగ్రహ స్వరూపాన్ని బట్టి నందవరంలోని శిథిలమైన కోట సమీపాన వుండే యాగశాలలో వుండే చౌడేశ్వరీ శిలా విగ్రహాన్ని బట్టి, పూర్వం నుంచి ఆలయంలో వున్న ఉత్సవ విగ్రహాలను బట్టి, ప్రస్తుతం దర్శనమిస్తున్న బచ్చన విగ్రహాన్ని బట్టీ, పూర్వ మూల విగ్రహ అంగ విన్యాస స్వరూపాదికాలు కూడా వాటి వలెనే ఉండేదనటం స్పష్టం. పూర్వ విగ్రహాలు ఏ కారణం వల్లనైనా తొలగించబడినప్పుడు వాటి ఆకారంలోనే నూతన విగ్రహాలను ప్రతిష్ఠించడం సంప్రదాయం.

## 5. 6. 2. బచ్చెన విగ్రహం

నందవరం చౌడేశ్వరీదేవి ఆలయంలో ప్రస్తుతం దర్శనమిస్తున్నది బచ్చెన విగ్రహం. ఆ విగ్రహం శా.శ. 1603 ( క్రీ.శ. 1781) లో ప్రతిష్ఠించబడ్డట్లు ఒక తాళపత్ర ప్రతిలో వుంది. ఆ వివరాలు "నందవరీక ప్రశంస" అనే పేరుతో ప్రచురితమైన పుస్తకంలో యథాతథంగా ఉటంకించబడ్డాయి. – "స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శక వర్షంబులు ౧౭౦౩ అగునేటి ప్లవనామ సంవత్సర శ్రావణ శుద్ధ షష్ఠి వరకు శ్రీ నందవరం చాముండి ............ మ్లేచ్ఛా క్రాంతమై అమ్మవారు భిన్నమైపోయి వుండగా ............ మహాజనాలున్నూ రెడ్లున్నూ అభిమానించి ప్లవ సంవత్సరాన శ్రావణ శుద్ధ షష్ఠిగు ౧ ఆరభ్యం అమ్మవారికి బచ్చన ప్రయత్నం చేసి .........." [1] పై వాక్యాల్ని బట్టి అమ్మవారి బచ్చన విగ్రహ ప్రతిష్ఠకు ప్రయత్నం 1781లో జరిగిందని తెలుస్తుంది. బచ్చన విగ్రహాప్రతిష్ఠా కార్యక్రమాలు ఆరు రోజులు జరిగినట్లు ఆ వివరాలు కూడా తాళ పత్ర గ్రంథం నుండి "నందవరీక ప్రశంస" [2] లో యథాతథంగా ఉటంకించబడ్డాయి.

---

1. "నందవరీక ప్రశంస" ( తాళపత్ర గ్రంథముల నుంచి గ్రంథితము )
   సంపాదకుడు : వైద్యం వేంకటేశ్వరాచార్యులు, ప్రచురణ : నందవరీక సంఘం, నందవరం 1991.
2. పైది.

క్రీ.శ. 1781లో ప్రతిష్ఠించబడి ప్రస్తుతం దర్శనమిస్తున్న చౌడేశ్వరి బచ్చెన విగ్రహ ఆలయంలో నెలకొల్పడానికీ, ఆలయపునరుద్ధరణ చేసేందుకు పూనుకున్న మనీషి ధరణి సీతారామ యోగేంద్ర స్వామివారు.[1] బచ్చెన విగ్రహ ప్రతిష్ఠ ఆలయ పునరుద్ధారణ జరిగిన తర్వాత చౌడేశ్వరికి నిత్య పూజాదికాలు సక్రమంగా జరిగేందుకు సీతారామస్వామివారు కొన్ని కట్టుబాట్లు కూడా చేశారు. ఆ వివరాలు ఆలయంలోని బండ పరుపునందు కుడివైపునుండే ఒక బండమై శాసనంగా వేయబడింది. వీటన్నింటినీ పరిశీలిస్తే క్రీ.శ. 1781 లో ప్రతిష్ఠించబడి ప్రస్తుతం దర్శనమిస్తున్న బచ్చెన విగ్రహ నిర్మాణాది కార్యక్రమాల్లో సీతారామ స్వామివారి పాత్ర ఎంతో ప్రముఖమైందని అర్థమౌతోంది.

**(a) బచ్చెన విగ్రహం తయారీని గురించి :**


అత్తి కర్రతో విగ్రహాన్ని రూపొందించి; దాని మీద చింత గింజల జిగురు, కర్ర పొడి, బంకమట్టి, సున్నం మొదలైనవి పట్టించి, లక్కపూత చేసి ఆ తర్వాత రంగులు వేసి ఈ విగ్రహాన్ని తయారు చేయడమైంది.[2] ఈ విధంగా తయారు చేసిన విగ్రహాలు దాదాపు 4, 5 శతాబ్దాల వరకూ చెక్కుచెదర కుండా వుంటాయి. ప్రస్తుత చౌడేశ్వరీ విగ్రహం 1781లో తయారు చేయబడింది. కాగా దాదాపు 40, 50 సంవత్సరాల క్రితం ఈ విగ్రహానికి మళ్లీ బచ్చెన వేశారని తెలుస్తోంది.[3]

**(b) బచ్చెన విగ్రహ అంగ విన్యాసం :**

ప్రస్తుతం దర్శనమిస్తున్న నందవరం చౌడేశ్వరీ విగ్రహం ఆసీన భంగిమలో వుంది. శిరోగ్ర భాగాన పాము పడగలు ఐదు ఉన్నాయి. విగ్రహం ఎత్తు దాదాపు 7 అడుగులకు కొంచెం ఎక్కువగా వుంటుంది. విగ్రహానికి కుడివైపు రెండు, ఎడమవైపు రెండు వెరసి నాలుగు చేతులున్నాయి. కుడివైపు వున్న ఒక హస్తంలో త్రిశూలం, మరో హస్తంలో ఖడ్గం వున్నాయి. ఎడమ వైపు హస్తంలో ఢమరుకం, మరో హస్తంలో "పానపాత్ర"

---

1. శ్రీ గురుదేవ దత్త ధరణి సీతారామ యోగీంద్ర మాహాత్మ్యము ( పుట 27.33), వైద్యం వేంకటేశ్వరాచార్యులు, శ్రీ గురుదేవదత్త ధరణి సీతారామస్వామి భక్త సమాజం ఎస్. లింగం దిన్నె - ఆళ్లగడ్డ మండలం 1989.
2. A Treatise on Nandavariks ( P628 ) R. Viswanatha Rao, Nandavarika Sangham Nandavaram 1986.
3. ఈ వివరాలు అమ్మవారికి వర్తమాన కాలంలో జ్యోతి వుత్సవ సందర్భాన దృష్టిబొట్టు పెట్టే విశ్వబ్రాహ్మణుడు తెలిపాడు. అతడు పాణ్యం నివాసి. అమ్మవారికి బచ్చెన వేసిన వారు ఆరోజే చనిపోతారట. అందువల్ల వయోవృద్ధుల చేత బచ్చెన వేయిస్తారట. ఈ వివరాలు కూడా స్థానికులు మరియు విశ్వ బ్రాహ్మణుడు తెలిపారు.



రాజగోపుర ద్వారం దాటిన తర్వాత
ఆలయ ముఖమంటప దృశ్యం - నందవరం.



అంతరాళానికి ముందున్న రెండవ మండపంలోని
శిలాస్తంభాలు నందవరం.

' వుంది. ఈ విగ్రహానికి తొగట వీరులు వీర చిహ్నంగా వెండితో చేసిన మీసాలు కూడ అలంకరించటం సంప్రదాయం.

యాగశాలలోను, కాలభైరవ మందిరంలోను వుండే చౌడమ్మ శిలా విగ్రహాల అంగ విన్యాస భంగిమలుకూడ ఇలానే ఉన్నాయి. కనుక ఈ బచ్చెన విగ్రహం పూర్వ మూల విగ్రహం స్వరూపాదికాన్ని పోలి వుంటుందనటంలో సందేహం లేదు.

## 5. 6. 3. ఉత్సవమూర్తులు

చౌడేశ్వరీ దేవి ఉత్సవమూర్తి విగ్రహాలు రెండున్నాయి. 1 1/2 అడుగుల ఎత్తు కలిగిన విగ్రహాల్లో ఒక విగ్రహం ఆసీన భంగిమలో వుండగా మరో విగ్రహం నిలుచున్న భంగిమలో వుంది. ఆసీన భంగిమలో వుండే విగ్రహం తయారీలో లోహాన్ని ఎక్కువగ ఉపయోగించారు కనుక (నిలుచున్న విగ్రహం కంటె) ఎక్కువ బరువుగా వుంటుంది. ఆసీన విగ్రహం దీర్ఘ చతురస్ర పీఠంపైనే వుంది. ఈ రెండు విగ్రహాలు కూడ చతుర్భుజ విగ్రహాలే, బచ్చెన విగ్రహం వలె చేతుల్లో త్రిశూలం ఖడ్గం, ఢమరుకం, పాన పాత్ర కలిగి వున్నాయి. ఆసీన విగ్రహ కిరీటం చుట్టూ సర్పాలు శిల్పించబడ్డాయి.

ఈ ఉత్సవ విగ్రహాలపై తయారు చేయబడ్డ తేదీలు లేకపోయినా కొన్ని పరోక్ష ప్రమాణాల వల్ల ఈ విగ్రహాలు 18వ శతాబ్దంలో లేదా అంతకు పూర్వమో తయారు చేయబడి వుంటాయని ఊహించవచ్చు. లోహ శిల్ప పరిశీలకులు ఈ విగ్రహాలు ఈ శతాబ్దానికి చెందినవి మాత్రం కాదనీ, పూర్వకాల (?) నిర్మితాలనీ చెప్తారు. ధరణి సీతారామ యోగీంద్రుల వారు ఈ ఆలయానికి ఎంతో సేవ చేశారు. వారి శిష్యుడైన రంగయామాత్యుని రామకృష్ణకవి చాముండికా విలాసాన్ని 18వ శతాబ్దం ఉత్తరార్థంలో రచించాడు.[1] ఆ గ్రంథంలో "చిన్నయమంత్రి" ( 5ఆ-20ప). "ఉత్సవంపు విగ్రహంబుల జేయించె" ( 5ఆ-21ప) అనే పద్యపాదాల వల్ల ఈ ఉత్సవ విగ్రహాలు చిన్నయమంత్రి[2] చేయించినట్లు తెలుస్తోంది. ఆ విగ్రహాలు విశ్వావసు నామ సంవత్సరంలో చేయించినట్లు కూడా చాముండికా విలాసము ( 5ఆ - 21 ప ) పేర్కొంది.

---

1. "శ్రీ గురుదేవదత్త సీతారామస్వామి వారి మాహాత్మ్యము - "శ్రీ వైద్యం వేంకటేశ్వరాచార్యులు. శ్రీ గురుదేవ దత్త ధరణి సీతారామ స్వామి భక్త సమాసం, ఎస్. లింగందిన్నె - ఆళ్లగడ్డ మండలం - కర్నూలు జిల్లా - 1988.
2. " చిన్న మంత్రి నందవరీకుల్లో అగస్త్య గోత్రజాడు. ఈతని తల్లిదండ్రులు మల్లమ్మ- అప్పయ్య" అని కూడా చాముండికా విలాసం తెలుపుతుంది.

ఈ ఉత్సవ విగ్రహాలు నందవరం చౌడమ్మ "గర్భగుడి" లో ఆ దేవత కుడివైపున దాదాపు 4, 5 అడుగుల లోతు 3, 4 అడుగుల వెడల్పు కలిగిన ఒక చిన్ని నేల గదిలో ( గరిసెలాంటిది) భద్ర పరచబడి వున్నాయి. ఉత్సవ సమయాన ఈ విగ్రహాలను ఊరేగింపు చేస్తారు.


## 5. 6. 4. సిద్ధులు

ఆలయ ముఖ మంటపంలో అంతరాళ ద్వారానికి ఇరువైపులా ఒక్కొక వైపు ఒక్కొక సిద్ధుడి విగ్రహం వుంది. ఇవి కూడా బచ్చెన విగ్రహాలే. విగ్రహాలను స్థానికులు సిద్ధుల విగ్రహాలని చెప్తారు. మరికొందరు ఈ విగ్రహాలు తొగట వీరులకు మూల పురుషుడైన పుష్పాండజ మహర్షి, దేవాంగులకు మూల పురుషుడైన దేవల మహర్షి అని చెప్తారు. తొగటులకు దేవాంగులకు చౌడేశ్వరీ కులదేవత కావటం ఇక్కడ గమనార్హం. కుడి వైపున వుండే విగ్రహం పులితోలు[1] మీద కూర్చొన్నట్లు ఉండగా ఎడమవైపు విగ్రహం జింక చర్మంపై కూర్చొని వున్నట్లు వుంది. రెండు విగ్రహాలుకూడ కొద్దిగా తలపైకెత్తి దృష్టిని ఊర్ధ్వ భాగానికి సారించినట్లున్నాయి. శార్దూల చర్మాసీనుడైన సిద్ధుడు ఉగ్రోపాసకుడని, మృగాజినాసీనుడైన సిద్ధుడు సాత్త్వికోపాసకుడని భావించవచ్చు. శార్దూలం మాంసాహారి. కనుక శార్దూల చర్మాసీనుడైన సిద్ధుడు బలి మొదలైన వాటిచే చాముండను ఆరాధించేవాడని సూచన కాబోలు ! మృగం (జింక) శాకాహారి. కనుక మృగాజినాసీనుడైన సిద్ధుడు శాకాహార నైవేద్యంతో దేవిని ఆరాధించే వాడని సూచన కాబోలు. చాముండేశ్వరిని వైదిక, అవైదిక పద్ధతుల్లో ఆరాధించే భక్తులుండటం ఈ సందర్భాన గమనార్హం.

కాశీ నుంచి చౌడేశ్వరి నందవరానికి వచ్చేటప్పుడు సిద్ధులు కూడా ఆడుతూ పాడుతూ వచ్చారని కొన్ని జానపదగేయాల వల్ల తెలుస్తుంది. కాగా ఈ సిద్ధ పురుషులు నందరాజుకు పాదుకలు ఇచ్చిన వారని కూడా అంటుంటారు. అయితే ఈవాదనలో బలం లేదనిపిస్తోంది. నందరాజుకు పాదుకలు ఇచ్చినది ఒక సిద్ధుడే కాగా ఇక్కడ ఇద్దరు సిద్ధుల విగ్రహాలుండటం వల్ల ఆ వాదన సరైనది కాదనిపిస్తోంది.

---

1. ఇటీవల "పులితోలు" భాగంలో పులి తల ఎగిరి పోయింది. అందువల్ల ఆ భాగానసిమెంటు చేయబడింది. అక్కడ పులి తలనే చేయించాలి. అలా కానప్పుడు భావి పరిశోధకులు సిద్ధుడి వెనుక వుండే పులి వాలాన్ని సిద్ధుడి వాలంలాగా భావించే ప్రమాదం వుంది.



చౌడేశ్వరీదేవి గర్భాలయ గోపుర దృశ్యం నందవరం.



శ్రీ చౌడేశ్వరీదేవి (గర్భాలయం లోని బచ్చెన విగ్రహం) నందవరం.

గర్భాలయంలో ప్రస్తుతం దర్శనమిస్తున్న చౌడమ్మ బచ్చెన విగ్రహం. ఈ సిద్ధుల బచ్చెన విగ్రహాలు అన్నీ కూడా ఒకే కాలాన తయారు చేసి ఉంటారని విగ్రహాల పరిశీలన వల్ల తెలుస్తోంది. దీనిని బట్టి ఆలయంలో పూర్వ మూల విగ్రహం భిన్నమైనపుడే ఇక్కడి పూర్వ సిద్ధుల విగ్రహాలు కూడా భిన్నమై వుంటాయేమో అన్న భావనకలుగుతోంది. కొందరు ఈ సిద్ధుల విగ్రహాలు జైన మతానికి సంబంధించినవై వుంటాయని కూడ చెప్తున్నారు. ఏది ఏమైనా ఈ విగ్రహాలకు సంబంధించి ప్రామాణికమైన చరిత్ర మృగ్యం.

## 5. 6. 5. కాలభైరవమూర్తి

శక్త్యాలయాలలో కొన్నిచోట్ల సాధారణంగా భైరవ మూర్తులు కూడా వుంటాయి. అష్ట శక్తులతో పాటు అష్ట భైరవులను ఆరాధించటం కూడా వుంది. అష్ట శక్తుల, అష్ట భైరవుల పేర్లు వివిధ గ్రంథాలలో వివిధ రకాలుగా కనిపిస్తాయి. [1]

"శక్తి దేవతలేని దేవుని (ఇక్కడ భైరవుని) పూజింపరాదు. అట్లు పూజించిన ఇష్ట సిద్ధిని పొందజాలము" అని భైరవుని గురించి పరిశ్రమించినవారు చెప్తున్నారు. [2] అందువలననే ఇక్కడి భైరవ మందిరంలో భైరవుని ప్రక్కనే చౌడేశ్వరీ శక్తి కూడా ప్రతిష్ఠితమై వుంది.

భైరవ శబ్దానికి (1) భైరవః - భయంకరః - సర్వనియంతా ( 2) భియాసర్వాన్ రవ యతీతి భైరవ (3) ఉద్యమోంతం పరిస్పందః పూర్ణాహం భావనామక : స ఏవ సర్వ శక్తీనాం సామరస్యా దశేషతః, విశ్వతో భరిత త్వేన వికల్పానాం విభేదినాం, అలం కవలనేనా పీత్ర్యస్వర్థా దేవ భైరవః (4) భీరూణాం సముహో వాభైరవం (5) పరమశివస్య స్త్రీ భైరవీ అనే వ్యుత్పత్త్యర్థాలు కనిపిస్తున్నాయి. (ఇందులో చివరిది భైరవి శబ్దానికి వర్తిస్తుంది. )

నందవరం చౌడేశ్వరీ ఆలయం ముఖ మంటపంలో దేవికిఎడమవైపున ఉండే చిన్ని మందిరంలో కాలభైరవ విగ్రహం వుంది. ఈ విగ్రహం నిలుచున్న భంగిమలో వుంది. కాలభైరవునికి ఎడమవైపున చౌడమ్మ శిలావిగ్రహం కూడా వుంది. నందవరం మరియు పరిసర గ్రామ ప్రజలు ఈ భైరవుని "తేళ్ల భైరవుడు" అని కూడ పిలుస్తారు. ఎవరి ఇంట్లోనైనా తేళ్ళు కనిపించినా, తేళ్లు కరచినా వారు ఈ భైరవుని మ్రొక్కుకుంటే

1. ప్రబోధ చంద్రోదయం, రాజతరంగిణి, తంత్ర గ్రంథాలు మొదలైన వాటిలో భైరవుల పేర్లు విభిన్నంగా వున్నాయి. విస్తర భీతి వల్ల, విషయాంతర మౌతుందనే కారణం వల్ల ఆ వివరాలు ఇక్కడ ఇవ్వలేదు.
2. "భైరవారాధన" విద్వాన్ కాశీభట్ల సుబ్బరామశర్మ.
ఆరాధన - మాసపత్రికలు. 1984 సెప్టెంబరు, అక్టోబరు.

వారికి బాధోపశమనం అవుతుందని భక్తుల విశ్వాసం. భైరవుని విగ్రహం ఎడమ చేతిలో తేలుకొండి శిల్పించబడింది.

చౌడేశ్వరీ దేవత ఎడమ చేతిలో పాము, భైరవుని ఎడమ చేతిలో తేలు వుండటం ఈ ఆలయ శిల్పాల్లో ప్రధానంగా గమనించదగ్గ అంశాలు. ఇవన్నీ ఉపాసకుల ఇష్ట కామ్యాల్ని సిద్ధింప చేస్తాయని తాంత్రికుల నమ్మకం. అలాంటి సిద్ధులను పొందినవారే సిద్ధులు. ఆ సిద్ధుల విగ్రహాలు కూడా ఇక్కడ వుండటం గమనార్హం.


### 5. 6. 6. నాగ శిల్పాలు

నందవరం చౌడేశ్వరీ దేవి ఆలయంలోనూ నందవరంలోని ఇతర ఆలయాలలోనూ నాగ శిల్పాలు ఎక్కువగా వున్నాయి. నందవరం చౌడేశ్వరీదేవి విగ్రహానికి చూడాగ్ర భాగాన పంచనాగ ఫణాలున్నాయి. ఆ విగ్రహం ఎడమచేతిలో నాగ సర్పం ధరించబడింది. ఆలయ ప్రాకార కుడ్యాలపై నాగశిల్పాలు శిల్పించబడ్డాయి. ఆలయ ప్రాంగణంలోను బయట నాగదేవతల విగ్రహాలున్నాయి. ఆలయ శిలాస్తంభాగ్ర భాగాలలో నాగఫణాలు శిల్పించబడ్డాయి. కోట సమీపాన వుండే యాగశాలలోని చౌడమ్మ శిలా విగ్రహ పీఠానికి చుట్టున్నూ నాగ శిల్పం వుంది. అక్కడ వున్న ఆంజనేయస్వామి వారి శిలా విగ్రహంలో సైతం చేతిలో నాగసర్పం ఉన్నట్లు శిల్పించ బడింది. గ్రామంలోని బావులు ఇతర స్థలాలలో సైతం నాగ సర్ప శిల్పాలు అనేకం. ఇక్కడ నాగ సంస్కృతి అధికంగా కనిపిస్తోంది. కోట బురుజుపై కుమారస్వామి విగ్రహం, దాని ప్రక్కన ఆ స్వామి నెమలి వాహనం నాగసర్పాన్ని కాలితో త్రొక్కిన శిల్పం వుంది. వీటన్నింటినీ నిశితంగా పరిశీలిస్తే ఇక్కడి నాగ సంస్కృతి కాల గమనంలో అనేక మార్పులకు గురి అవుతూ అణగారి పోయినట్లు భావించవచ్చు. అయితే ఈ నాగ శిల్పాలను గురించి ప్రత్యేక పరిశోధన జరుగవలసి వుంది. [1]

### 5. 6. 7. పాద శిల్పం

నందవరం చౌడేశ్వరీ ఆలయానికి ఎదురుగా రహదారి సమీపాన పాద చిహ్నా శిల్పాలు ఉన్నాయి. కోట సమీపంలోని యాగశాలలో చౌడమ్మ విగ్రహం ఎదురుగా పాద చిహ్నాం శిల్పం వుంది. మూసివేయబడిన భూగర్భాలయ ద్వారం ముందు

1. ప్రస్తుత పరిశోధనా పరిధికి అవసరమైనంత మాత్రమే వివరాలు ఈ ఉప శీర్షికలో ఇవ్వబడ్డాయి. శాఖా చంక్రమణ భీతి వల్ల ఈ విషయాలను వివరించలేదు.




అంతరాళ ద్వారం కుడివైపున
శార్దూల చర్మాసీన సిద్ధా (బచ్చెన) విగ్రహం నందవరం.



అంతరాళద్వారం ఎడమవైపున
మృగచర్మాసీన సిద్ధా (బచ్చెన) విగ్రహం నందవరం.




'కాశి నుంచి దేవి వెంట విచ్చేసిన కలిచెట్టు' - నందవరం. అని జనశ్రుతి.



చెన్నకేశవస్వామి ఆలయానికి ముందు భాగాన
కుడివైపున వుండే యజ్ఞశాలలోని
చౌడేశ్వరీ శిలా విగ్రహం - పాదచిహ్నాత శిల్పపీఠం నందవరం.




విగ్రహంలేని ఆలయంముందు ఉండే పాదచిహ్న శిల్పం
మంగళగౌరీ - గయ - బీహార్



విగ్రహం లేని దేవీ ఆలయం ఆలయంముందు పాద చిహ్నలు
మంగళ గౌరీగయ - బీహార్.



జనార్ధనస్వామి ఆలయం - గయ (బీహార్)



మంగళగౌరీ ఆలయం - గయ (బీహార్)

కూడా పాద చిహ్న శిల్పం వుంది.[1] మంగళ గౌరీ గయలోని జనార్దనస్వామి గుడి ఎదురుగ ఉన్న విగ్రహం లేని ఒక చిన్న మంటపం ముందు కూడా ఇలాంటి పాద చిహ్న శిల్పమే వుంది. చౌడేశ్వరి దేవి గయనుంచి నందవరం వచ్చినట్లు ఒక మోడీ కైఫీయతు తెలుపుతోంది.[2] నందవరం చౌడేశ్వరీ ఆలయ భూగృహం ముందుండే పాద చిహ్న శిల్పంలోనూ, మంగళగౌరీ గయలో ఉండే పాది చిహ్నశిల్పంలోను శంఖ చక్రాది గుర్తులు శిల్పించ బడ్డాయి. కనుక గయకు, నందవరానికి (కైఫీయతు దృష్ట్యా కూడా) సంబంధం వుందని అర్థమౌతోంది. ఔత్తరాహ శిల్ప ప్రభావం వుండే ఈ పాద చిహ్న శిల్పాల్లాంటివి కాలవాహినీ గమనంలో మరుగై పోయిన శిల్పాలు మరి కొన్నయినా వుంటాయని భావించవచ్చు.

## 5. 7. కాశీదేశ ప్రభావాలు

కాశీ దేశంలోని కాశీ, గయాది క్షేత్రాల ప్రభావం ఈ దేవాలయం మీద వుంది.

### 5. 7. 1. కాశీ ప్రభావం

కాశీ నుంచి చౌడమ్మ నందవరానికి వచ్చిందని స్థల పురాణాలు చెప్తున్నాయి. దానిని బట్టి కాశీలోని అనేక దేవాలయాలలో వెలసిన దేవతలకు నందవరంలోనూ ఆయా దేవతల ఆలయాలు కొన్ని నిర్మించబడ్డాయి. పూర్వ నందవరంలో 108 గుళ్ళు వుండేవని తెలుస్తోంది. కాలగమనంలో కొన్ని మరుగైనవి మరికొన్ని శిథిలావశేషంగా మిగిలినవి.

### 5. 7. 2. గయా ప్రభావం

మంగళ గౌరీ గయలోని పాద చిహ్న శిల్పం, నందవరం చౌడమ్మ భూగర్భాలయ ద్వారం ముందుండే పాద చిహ్న శిల్పం ఒకే పోలికను కలిగి ఉన్నాయి. మోడీ కైఫీయతులో చౌడమ్మ గయ నుంచి నందవరానికి వచ్చిందని వుండటం ఈ సందర్భాన గమనార్హం. ఆగాథ ననుసరించి ఈ శిల్ప నిర్మాణం జరిగి వుంటుంది. గయా శిల్ప ప్రభావం కూడా నందవరం శిల్పాలపై వుందని తెలుస్తోంది.

మంగళ గౌరి గయలో జనార్దన స్వామి వారి ఆలయం వుంది. నందవరంలో నేడు కేశవ స్వామి ఆలయంగా పిలువబడేది ఆనాడు జనార్దనస్వామి వారి ఆలయమే.

---

1. 252 పుటలో ఛాయాచిత్రం పొందుపరచడమైంది.
2. ప్రాచ్య లిఖిత గ్రంథాలయం, మద్రాసు డి. నెం. 103

నందవరం జనార్ధన స్వామి వారిని గురించి వెనుకటి అధ్యాయంలో వివరించబడింది. కనుక ఇక్కడ గ్రంథ విస్తర భీతివల్ల మళ్లీ వివరించలేదు.

## 5. 8. దాక్షిణాత్య ఔత్తరాహిక సంస్కృతుల సమ్మేళనం

నందవరంలోని ఆలయాలు, ఆలయాలలోని శిల్పాలు దాక్షిణాత్య సంస్కృతికి దర్పణం పడుతున్నాయి. అయితే కాశీ ప్రదేశంలోని కాశీ, మంగళగౌరీ గయ ప్రాంతాల నుంచి చౌడేశ్వరి, జనార్ధన స్వామినందవరానికి విచ్చేసినట్లు స్థలపురాణాలు, కైఫీయతు మొదలైనవి తెలుపుతున్నాయి. కనుక ఔత్తరాహుల సంస్కృతీ ప్రభావం కూడా ఈ ఆలయాల, ఆలయస్థ దేవతా మూర్తుల ప్రతిష్ఠలపై ఎంతో వుందని చెప్పవచ్చు.

ఇక్కడి భూగర్భాలయం ముందున్న పాద చిహ్న శిల్పం మంగళగౌరీ గయలో జనార్ధన స్వామి ఆలయం ముందున్న పాదచిహ్న శిల్పాన్ని పోలి వుండటం గమనార్హం.

చౌడేశ్వరి కాశీ నుంచి వచ్చిందని స్థల పురాణాలు చెప్పటం వల్ల ఆ దేవతను కొందరు కాశీ విశాలక్షి, అన్న పూర్ణలతో అభేదంగా కూడ కీర్తిస్తారు.

కాశీ ప్రదేశం నుంచి నందవరానికి విచ్చేసిన 500 విప్రకుటుంబాలను ద్రావిడ బ్రాహ్మణులు అని చాముండికాక విలాసము (3ఆ - 112వ) పేర్కొనింది. అయితే వీరు ఉత్తరా పథంలో అనేక సంవత్సరాలు వుండి తిరిగి దక్షిణా పథానికి రావటం వల్ల ఈ బ్రాహ్మణులకు ఔత్తరాహిక సంస్కృతి కొంత అలవడి వుంటుందనటంలో విప్రతిపత్తి వుండదు.

దాక్షిణాత్య జానపదులు నందవరంలోని దేవతను చౌడమ్మగా ఆరాధించారు. కాగా ఆర్య సంస్కృతీ, సంస్కృతీకరణ, పౌరాణీకరణ మొదలైన వాటివల్ల చౌడమ్మను చాముండేశ్వరిగా ఆరాధించటం జరిగింది.

"ఉత్తరాదికి వెళ్తే ఉజ్జయిని వంటి చోట్ల క్రింద ఒక శివాలయం, పైన ఒక శివాలయం ఉంటుంది." అని పరిశోధకులు చెప్తున్నారు. ఔత్తరాహిక సంస్కృతి ప్రభావం వల్ల కూడా నందవరంలో భూగర్భంలో ఒక ఆలయం దానిపై భూమి ఉపరితలాన ఒక ఆలయం ఉందనిపిస్తుంది. అయితే నందవరంలో భూగర్భాలయ ద్వారం మూసివేయబడింది.

ఉత్తర భారతంలోని దేవాలయ నిర్మాణశైలిని "నాగరశైలి" అంటారు. దక్షిణ భారతంలోని దేవాలయ నిర్మాణశైలిని "ద్రావిడశైలి" అంటారు. ఈ రెంటి లక్షణాలు కలిగిన దాన్ని "వేసరశైలి" అంటారు. " గర్భ గృహం (గర్భగుడి) చుట్టూ భక్తులు గుడి

తిరగడానికి" ప్రదక్షిణ పథం [1] వుంటుంది. వేసర పద్ధతిలో నిర్మించబడ్డ ఆలయాల్లో ఇది సాధారణంగా ఉండదని అంటారు." [2] నందవరం చౌడేశ్వరీ ఆలయంలో గర్భగుడి చుట్టూ ప్రదక్షిణ పథం లేదు. కనుక ఇది ఉత్తర దక్షిణ భారత దేవాలయాల నిర్మాణ శైలి కలయిక అయిన "వేసరవల్లి" అని చెప్పవచ్చు.

వీటన్నింటినీ నిశితంగా పరిశీలించటం వల్ల నందవరంలోని ఆలయ సంస్కృతి ఔత్తరాహిక దాక్షిణాత్య సంస్కృతుల సమ్మేళన రూపమని భావించవచ్చు.

## 5. 9. సాంఘిక విశేషాలు

ఈ ఉప శీర్షికలో నందవరం చౌడేశ్వరీ ఆలయం, అస్పృశ్యత, స్త్రీ ప్రాధాన్యత, తాత్త్విక చింతన, జాతీయ సమైక్యత అనే విషయాలు పరామర్శించబడతాయి.

### 5. 9. 1. అస్పృశ్యత

చౌడేశ్వరీ దేవి తొగటులకు, జాంద్రవారికి కులదేవత, వెనుకబడిన తరగతులకు చెందిన వీరికే గాక ఈ దేవత నందవరీకులు అనబడే అగ్రవర్ణానికి చెందిన బ్రాహ్మణులకు కూడ కులదేవత.

కేవలం అగ్రవర్ణాల వారు, వెనుకబడిన కులాలవారు మాత్రమే గాక చౌడేశ్వరిని దళిత వర్గానికి చెందిన కులాలు వారు కూడా భక్తి శ్రద్ధలతో కొలుస్తున్నారు.

జ్యోతి వుత్సవ సందర్భంలో ఈ దేవతను అన్ని కులాలవారు యధాశక్తిగా పూజించి తమ మొక్కుబడుల్ని చెల్లిస్తుంటారు. ఈ సందర్భాన పరిశీలిస్తే అస్పృశ్యత అనేది ఇక్కడ కానరాదు.

### 5. 9. 2. స్త్రీ ప్రాధాన్యత

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వుండే చౌడమ్మ దేవాలయాలను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు గ్రామ దేవతగా గుర్తించారు. గ్రామ దేవతలు అధిక శాతం స్త్రీ దేవతలే. ఒక విధంగా వీరు శక్తి దేవతలు. కొన్ని ప్రాంతాలలో ఈ గ్రామ దేవతల ఆలయాలు శిష్ట దేవతాలయాలవలె నిర్మించబడ్డాయి. అందుకు కారణం ఆ దేవతను ఆరాధించే వారి సంస్కృతి ప్రభావమనే చెప్పాలి.

---

1. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలు - ప్రధాన దేవాలయాలు (P - 12 & 17)
   డా॥ జి. ఎస్. మోహన్
2. శ్రీనివాస పబ్లికేషన్స్ - మలయనూరు - అనంతపురం జిల్లా - 1985.

నందవరంలోని చాముండేశ్వరి ఋక్ శాఖీయులయిన బ్రాహ్మణులచే ఆరాధించబడుతోంది. ఋగ్వేదంలో అభివర్ణితమైన శక్తి స్త్రీ దేవతే. శక్తిని ఎవ్వరు ఏ విధంగా ఆరాధించినా కూడా స్త్రీ మూర్తిగనే భావించి ఆరాధిస్తుంటారు.

నందవరం చౌడేశ్వరిని ఉత్సవ సమయాల్లో ఆరాధించుకునేందుకు అసూర్యం పశ్యలుగా వుండే ఆడవారు కూడా భక్తి ప్రపత్తులతో వస్తుంటారు, జ్యోతి వుత్సవ సమయాన "రాయభారం" అనే ఉత్సవం నందవరంలో జరుగుతుంది. ఆ సందర్భాన నందవరం చుట్టుపక్కల వుండే గ్రామాల్లోని ముత్తైదువులు అమ్మవారికి ఒడి బియ్యం పోసి ఆమె అలుక తీర్చి, కేశవ స్వామి కల్యాణోత్సవానికి పిలుచుకొని వస్తారు.

వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్త జనాలు అమ్మవారికి ఒడి బియ్యం పోయటం అనవాయితిగా వస్తోంది. ఆ సందర్భాన భక్తులు తప్పనిసరిగ తమ ఇంట వుండే స్త్రీలను కూడా అమ్మవారి ఆరాధనలో పాలుపంచుకోవటానికి తీసుకరావలసిందే.

సమాజంలో స్త్రీల పట్ల గౌరవ భావం కలిగి వుండాలనే ఒక మంచి సందేశాన్ని "చౌడేశ్వరీ ఆరాధన సంస్కృతి" అందిస్తోంది. స్త్రీ మూర్తి సకల కార్యాల విజయానికి "శక్తి" వంటిదని స్త్రీ ప్రాధాన్యతను గుర్తు చేస్తుంది శక్తి స్వరూపి అయిన చౌడేశ్వరీదేవి.

### 5. 9. 3. తాత్త్విక చింతన

వివిధ స్వరూపాలలో 'శక్తి' ఆరాధించబడుతోంది. భయంకర స్వరూపిణి కాళీమూర్తిగా, పర్వతాధి దేవత దుర్గగా, సౌందర్యమైన లలితగా, అఖిలాండేశ్వరి చాముండేశ్వరిగా చౌడేశ్వరిగా శక్తి ఆరాధించబుతోంది.

"శక్తికి స్థూల, సూక్ష్మ స్వరూపములు రెండు గలవు. అభాస రక్తి, విమర్శన, బీజావ స్థానము, విలాసనత అను అయిదు ధర్మములు శక్తికి గలవు. శాక్తేయులు 36 తత్త్వములను అంగీకరించిరి. వాటిని శివ తత్త్వములు, విద్యా తత్త్వములు, ఆత్మ తత్త్వములు అని మూడు విధములుగా విభజించిరి. పర తత్త్వమునకు సంబంధించినవి శివతత్త్వములు. శక్తి యొక్క సూక్ష్మాకృతి విలాసితములు విద్యాతత్త్వములు, భౌతిక జగత్తునకు సంబంధించినవి. ఆత్మ తత్త్వములు. 'మాయ' విద్యా తత్త్వములలో ఒకటి. విషమ విషయ బోధలో వ్యత్యాసమును కల్పించునది ఈ మాయయే! మాయ వృతుడైన జీవుడు తానే కీర్తనని, తానే భోక్తనని భావించును. శాక్తేయులు జీవన్ముక్తిని అంగీకరించిరి. ఆత్మ జ్ఞానమును పొందిన వాడే జీవన్ముక్తుడగును. శాక్తేయములో భక్తి కూడ మోక్షమునకు ఒక ప్రధాన సాధనముగనే గృహీతమైనది." [1]

---

1. శాక్తేయము : సరస్వతీ విజ్ఞాన సర్వస్వము 7వ సంపుటం - పుట 725, తెలుగు భాషా సమితి - 1962.

కుండలినీ శక్తిని సాధించి కొందరు భక్తి ద్వారా మరికొందరు చౌడేశ్వరీ తత్త్వ చింతన చేశారు. తామెరిగిన తత్త్వాన్ని ప్రచారం చేశారు. 18వ శతాబ్దంలో ధరణి సీతారామ యోగీంద్రులవారు చౌడేశ్వరీ తాత్త్విక చింతనతో తరించారని తెలుస్తోంది. ఈ శతాబ్దంలో శ్రీ అవధూతానందనాథ స్వామి వారు ( పదవ పీఠాధిపతి, పూదోట లింగా వధూతగారి మఠం - బేతంచెర్ల), వర్తమాన కాలంలో శ్రీ గోపానందనాథుల వారు మొదలైన వారు చౌడేశ్వరీ దేవి తాత్త్విక చింతనలో జీవితాన్ని ధన్యం చేసుకున్న వారిలో ప్రముఖులు.

చౌడేశ్వరీదేవి ఆరాధకులలో నిజమైన భక్తి ప్రపత్తులు చోటు చేసుకుంటే వారిలో తాత్త్విక చింతన అలవడుతుందనటానికి ఎందరో భక్తులు ఉదాహరణగా ఉన్నారు.

అఖిలాండేశ్వరి అయిన చౌడేశ్వరి ఆమె భక్తుల్లో తాత్త్విక చింతనకు దోహదకారి అవుతోందనటం యథార్థం.

## 5. 9. 4. జాతీయ సమైక్యత

నందవరం చౌడేశ్వరీ దేవికి జరిగే విశేషోత్సవాలు చైత్రమాసంలో జ్యోతి వుత్సవం, ఆశ్వీయుజ మాసంలో శరన్నవరాత్రి వుత్సవాలు ముఖ్యంగా పేర్కోదగ్గవి.

విశేషోత్సవాల సందర్భాన స్థానిక భక్తులతో పాటు జిల్లాలోనివారు, రాయలసీమ వారు, మాత్రమే గాక మహారాష్ట్ర కర్నాటక మొదలైన రాష్ట్రేతర భక్తాదులు కూడా నందవరానికి విచ్చేస్తారు. వారు జానపదులు - శిష్టులు - పామరులు - పండితులు - దళితులు, అగ్రవర్ణాల వారు, స్త్రీలు, పురుషులుఅనే భేదభావం లేకుండా కులాతీత, మతాతీత భావాలతో యథాశక్తిగా సమైక్యతతో అమ్మవారి సేవలో పాలు పంచుకుంటారు. ఇది ప్రధానంగా హర్షించ దగ్గ అంశం. జాతీయ సమైక్యతకి ఈ ఆలయంలో జరిగే వేడుకలు అద్దం పడతాయి.

## 5. 10. సూచనలు

ఈ సిద్ధాంత గ్రంథ రచన చేసేందుకు జరిగిన పరిశోధనలోని భాగంగా పరిశోధకుడు భక్తుల్ని, అర్చకుల్ని, ఆలయ నిర్వాహకుల్ని, సంఘాల వారిని, పురావస్తు శాఖ వారిని దేవాదాయశాఖ వారిని పరిశోధకుల్ని సంప్రదించటం జరిగింది. చౌడేశ్వరీదేవి సాహిత్యాన్ని పరామర్శించిన నేపథ్యంలో, నందవరం ఆలయాన్ని పరిశీలించిన నేపథ్యంలో, ఈ పరిశోధనలో కొందరకు సూచనలివ్వాలనిపించింది. వాటిలో కొన్ని ఈ ఉపశీర్షికలో పొందు పరచడమైంది.

### 5. 10. 1. భక్తులకు

ఆలయాలు శుచీ శుభ్రతలకూ పవిత్రతలకూ నిలయాలు చౌడేశ్వరీ దేవిని సందర్శించు కొనేందుకు స్థానికులు, వివిధ ప్రాంతాలవారు అయిన భక్తులు ఎందరో వస్తుంటారు. వారందరూ కూడా దేవి దర్శనాన్ని చేసుకునేటప్పుడు ఎంతో పవిత్ర హృదయంతో శుచి శుభ్రతల్ని పాటించవలసి వుంది. అశుభ్రత, అశుచి, అపవిత్రతలకు తావివ్వటం వల్ల ఇతర భక్త జనాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం వుంది. కనుక ఈ నియమాలను ప్రతి భక్తుడూ విధిగా పాటించటం చాలా అవసరం.

కొందరు భక్తులు అమ్మవారికి "జంతుబలి"ని సమర్పిస్తున్నారు. ప్రతి ప్రాణినీ, అమ్మవారే సృష్టించిందనటం భక్తులందరూ ఒప్పుకునే మాటనే. అమ్మవారు సృష్టించిన ప్రాణిని "జంతుబలి" రూపంలో హింసించి ప్రాణాలు తీసి ఆరాధన జరపటం అమానుష చర్య. కనుక జంతు బలుల సంప్రదాయాన్ని భక్తులు వదిలివేసి అహింసా మార్గంలో అమ్మవారి కరుణకు పాత్రులయ్యేందుకు ఆరాధనలు జరపటం ఎంతైనా అవసరం.

### 5. 10. 2. అర్చకులకు

అర్చకులు ఎంత నియమ నిష్ఠలతో వుంటే ఆలయం అంత పవిత్రంగా,ప్రాశస్త్యంగా వుంటుందనటం యథార్థం. భక్తులకు మానసికమైన తృప్తి కలిగే విధంగా అర్చన చేయవలసిన బాధ్యత అర్చకులపై వుంటుంది.

తాను శుచిర్భూతంగా పవిత్రంగా వుండటమే గాక భక్తులకు కూడా అలా వుండేందుకు సందర్భోచితమైన సూచనల్ని యివ్వటం అర్చకుడు తన విధిగా భావించవలసి వుంది. అర్చకులు అర్చనా విధానాన్ని ఆగమోక్తంగా అభ్యసించవలసిన అవసరం ఎంతైనా వుంది. స్థల పురాణాన్ని, ఆలయ సంప్రదాయాలను అర్చకుడు క్షుణ్ణంగా తెలుసుకోవలసిన అవసరం కూడా వుంది.

### 5. 10. 3. ఆలయ కార్య నిర్వాహకులకు

ఆలయానికి ధర్మకర్తల మండలి వుంది. ఆలయ ఆస్తులు కేవలం మాన్యాలు అంటే ఇనాము భూములు, హుండీ ఆదాయం, అమ్మవారికి వస్తు రూపేణా వచ్చే కానుకలు మాత్రమే కాదు. ఆలయానికి సంబంధించిన ప్రాచీన శిల్ప సంపద కూడ ఆలయానికి చెందిన ఆస్తే, అలాంటి ఆలయ శిల్పాలు ఆలయం చుట్టూ, ముందూ మాత్రమే గాక రాయబారం వెళ్ళే ప్రాంతాన, యాగ శాలలోనూ ఎన్నో ఉన్నాయి. అవి

నిరాదరణకు గురి అవుతున్నాయి. వాటిని కూడా పరిరక్షించే బాధ్యత ఆలయ కార్య నిర్వాహకులపై వుంది. కొందరు భక్తులు ఆలయ స్తంభాలకు రంగులు వేసి తమ భక్తిని ప్రకటించుకున్నారు. మంచిదేకాని ప్రాచీన శాసనాలు వుండే శిలాస్తంభాలపై కూడా రంగులు వేశారు. అలాంటి పనిని కార్య నిర్వాహకులు నిరోధించాల్సి వుంది. శాసనాలకురంగులు వేయడం వల్ల ప్రాచీన చరిత్రను తెలిపే ప్రామాణికమైన ఆధారాలు దెబ్బతినే అవకాశం వుంది. శాసనాలు శిల్పించబడిన స్తంభాలను రసాయనికి పదార్థాలతో శాస్త్రీయంగా శుభ్రం చేయించి వాటికి రంగులు వేయకుండా జాగ్రత్త పడాలి. ఇక్కడ అందం ఆకర్షణ కంటే పురాతన చారిత్రక సంపదను సంరక్షించటం ముఖ్యం. ఇలాంటి విషయాలు కార్య నిర్వాహకులు సర్వదా గుర్తించుకోవలసి వుంది. ఆలయంలో ప్రాచీన శిలా శాసనాలపై నూతనంగా పాలిష్ బండలు పరిపించబడ్డాయి. దాంతో శిలా శాసనాలు భూస్థాపితం చేసినట్లయింది. అందువల్ల ఆలయ చరిత్రను తెలిపే ప్రామాణికమైన శిలా శాసనాలు కనుమరుగై పోయాయి. ఆ శాసనాలను వెలికి తీయించి వాటి పూర్వపు ఉనికిని తెలుపుతూ మరోచోట వాటిని భద్ర పరచవలసి వుంది.

జంతు బలిని నిరోధించేందుకు కార్య నిర్వాహకులు తగు నిఘా వేసి శ్రద్ధ తీసుకోవసి వుంది.

భక్తులందరూ పాద ప్రక్షాళనాదులు విధిగా ఆచరించి ఆలయంలో ప్రవేశించే ఏర్పాటు వుండాలి. ఆలయం చుట్టూ, ఆలయానికి సంబంధించిన శిల్పాలు మొదలైనవి వుండే చోట్ల ముండ్ల కంప మొదలైనవి తొలగించి అక్కడ పరిశుభ్రంగా వుండే ఏర్పాటు చేయవలసి వుంది.

గ్రామం వెలుపల, గ్రామంలోనూ కొన్ని శిల్పాలు తొలగించి దుండగులు కొందరు గుప్త నిధుల కోసం ప్రయత్నించినట్లు గ్రామస్థులు చెప్తున్నారు. అలా జరుగకుండా ఆ ప్రాంతాలలో ఉండే శిల్పాలకు భద్రత కల్పించవలసి వుంది. గుప్త నిధుల కోసం ప్రయత్నం జరిపే వారి ఆచూకీని ప్రభుత్వం వారికి తెలిపి వారిని కఠినంగా శిక్షించే ఏర్పాటు చేయాలి.

### 5. 10. 4. వివిధ సంఘాల వారికి

నందవరీక సంఘం, తొగట వీర క్షత్రియ సంఘం, యాదవ సంఘం మొదలైన కుల సంఘాలు, ఇతరత్ర భక్త సమాజం వారు చౌడమ్మ ఆలయ వైభవోన్నతులకు చేస్తున్న సేవ నిరుపమానమైంది, అమూల్యమైంది.

దేవాదాయ శాఖవారు ఆలయం ఎదురుగా రోడ్డుకు ఆవలివైపు వుండే చౌడేశ్వరీ దేవ స్థానానికి సంబంధించిన పురాతనమైన కోనేరును పునరుద్ధరించవలసి వుంది. ఆ శాఖవారి అనుమతితో ముఖ్యంగా నందవరీక, తొగట సంఘాల వారు స్థానిక యువక సంఘాల వారు ఈ కోనేరుకు గత వైభవ ప్రాభవాలను చేకూర్చవలసి వుంది.

విశేషోత్సవాల సందర్భాన ఈ సంఘాలవారు కొందరు అన్న సత్రాలు నిర్వహిస్తుంటారు. ఆ సందర్భాన ఆలయ పరిసర ప్రాంతాల్లోనూ, ఆలయం చుట్టున్నూ మిగిలిన ఆహార పదార్థాలు, ఎంగిలి విస్తర్లు మొదలైనవి వేయకుండా పరిశుభ్రతను పాటించవలసి వుంది.

దేవాదాయ శాఖ సహకారంతో ఆలయంలో వివిధ సంఘాల వారు చౌడేశ్వరికి సంబంధించిన జానపద శిష్ట సాహిత్యాన్ని గ్రంథాలయంగా ఏర్పాటు చేయాలి. భావి పరిశోధకులకు ఆ గ్రంథాలయం ఉపయుక్తంగా వుంటుంది.

## 5. 10. 5. పురావస్తు శాఖ వారికి

చౌడేశ్వరికి సంబంధించిన శిలాశాసనాలు ఆలయంలో పాలిష్ బండల కింద భూ స్థాపితం చేయబడ్డాయి. వాటిని వెలికి తీసి ఆలయంలో ఒక చోట భద్రపరచాలి. వాటిని ఏ స్థలం నుంచి అక్కడ భద్రపరచారో వివరంగా తెలిపే "బోర్డులు" వాటి దగ్గర వ్రాసి వుంచాలి. శాసనాలతో పాటు చెల్లా చెదురుగా పడిన శిలా విగ్రహాల్ని కూడా ఆలయ ప్రాంగణంలో భద్రపరచాలి. వీటినన్నింటిని ఒక పురావస్తు ప్రదర్శన శాలలో భద్రపరచి వాటికి సంబంధిచిన చరిత్రను తెలిపే వివరాలు పరిశోధక నిపుణులచే రాయించి సందర్శకులకు చదివేలా బోర్డులు అమర్చాలి.

ఒకటి రెండు శిలా శాసనాలు ఊర్లో వున్నాయి. అవి కూడ చౌడేశ్వరీ ఆలయానికి సంబంధించినవే. వాటిని కూడా ఆలయంలోని భావి పురావస్తు ప్రదర్శనశాలలోకి తరలించాల్సి వుంది.

## 5. 10. 6. దేవాదాయశాఖ వారికి

ఆలయాభివృద్ధి కావించే కార్యక్రమాల్లో ఈ శాఖాదికారులు సంపూర్ణంగా సహకరించాలి. పురావస్తు ప్రదర్శనశాల, చౌడేశ్వరీ గ్రంథాలయం ఏర్పాటు చేయటంలో సంబంధిత వ్యక్తులకు వీరి సహకారం వుండాలి. కేవలం పూజా కార్యక్రమాలు ఉత్సవ నిర్వహణ కార్యక్రమాలే గాక ప్రాచీన శిల్ప, సాహిత్య పరిరక్షణ బాధ్యత కూడ వహిస్తే ఆలయ ప్రాచీన సంస్కృతి పరిరక్షితమౌతుంది. అందుకు పరస్పర సహకారం అవసరం.

### 5. 10. 7. భావి పరిశోధకులకు

పరిశోధన అనేది ఎప్పటికీ సమగ్రం కాజాలదు. అది నిరంతరం సాగుతూనే వుండాలి. మరుగున పడిన సంస్కృతి చరిత్ర వెలుగులోనికి వస్తూ వుంటుంది. ఈ పరిశోధన సమగ్రమని చెప్పేందుకు వీలు లేదు. కొన్ని దృక్కోణాలతో మాత్రమే చౌడేశ్వరీ సాహిత్యాన్ని ఈ గ్రంథంలో పరిశీలించడమైంది. ఇంకా అనేక దృక్కోణాలతో సాహిత్యాన్ని పరిశీలించవలసి వుంది. ఆలయ శిల్ప విశేషాలను గురించి విపులమైన పరిశోధన జరుగవలసి వుంది.

ముఖ్యంగా నాగ శిల్పాలను గురించిన పరిశోధన జరగాగలి. ఆ శిల్పాలకు చౌడేశ్వరికి ఎంతో సంబంధం ఉందనిపిస్తుంది. అయితే మరుగున పడిన ఆ సంబంధాన్ని భావి పరిశోధకులు వెలుగులోకి తెస్తే మరికొన్ని నూతన సిద్ధాంతాలు కూడా అవతరించే అవకాశం వుంది. చౌడమ్మ చూడం పై నాగశిల్పం వుంది. అమ్మవారి చేతిలో నాగశిల్పం వుంది. యాగశాలలోని చౌడమ్మ పీఠంపై నాగశిల్పం వుంది. ఊరంతా అనేకచోట్ల నాగశిల్పాలున్నాయి. యాగశాలలో ఆంజనేయస్వామి చేతిలో కూడా నాగశిల్పం వుంది. ఈ శిల్పాలన్ని శిల్ప శాస్త్ర విశారదులు పరిశీలిస్తే ఎన్నో విశేషాలు వెలుగులోకి వస్తాయి. ప్రస్తుత సిద్ధాంత గ్రంథ రచన కేవలం సాహిత్యంలోని చరిత్రను మాత్రమే పరామర్శించడం పరిధిగా సాగింది. కనుక శిల్ప పరిశీలన భావి పరిశోధకులు చేయవలసి వుంది.

చౌడమ్మ సాహిత్యాన్ని బాగా అధ్యయనం చేస్తే భాషా పరంగా, సాహిత్యపరంగా ఎన్నో సిద్ధాంత గ్రంథాలు అవతరిస్తాయి. అలాంటి కృషి కూడా జరుగవలసి వుంది.

మార్గదేశి సాహిత్యాలు వేరు వేరుగా వర్గీకరించి చౌడేశ్వరీ సాహిత్యాన్ని విశ్లేషించ వలసి వుంది.

చౌడమ్మ జానపద సాహిత్యాన్నంతా సేకరించి అనుశీలించాల్సి వుంది. చౌడమ్మకు సంబంధించి ఈ గ్రంథంలో పేర్కొనని సాహిత్యం కూడా కొంత వుంది. మరుగున పడిన ఆ సాహిత్యాన్నంతటినీ సేకరించవలసి వుంది.

ఎవరికి వారు స్వచ్ఛందంగా, చిత్తశుద్ధితో పరిశోధన సాగించిననాడు అమ్మవారి చరిత్ర, సాహిత్యం, సంస్కృతి వెలుగులోకి వస్తాయి.

# ఉపయుక్త రచనలు

# (ఎ) గ్రంథాలు

## I. తెలుగు

1. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ప్రధాన దేవాలయాలు
   డా॥ జి. ఎస్. మోహన్. ప్రచురణ : శ్రీనివాస పబ్లికేషన్స్, మలయనూరు, వయా, కల్యాణ దుర్గం, అనంతపురం జిల్లా. ముద్రణ 1985
2. ఆంధ్ర వాఙ్మయ సూచిక
   కాశీనాథుని నాగేశ్వరరావు; ప్రచురణ; ఆంధ్రపత్రిక కార్యాలయము ముద్రణ : 1929
3. ఆంధ్ర శబ్ద రత్నాకరము (ప్రథమ సంపుటము)
   చెలమచర్ల రంగాచార్యులు; ప్రకాశకులు : వెంకట్రామ అండ్ కో విజయవాడ ముద్రణ : 1966
4. ఆంధ్రుల చరిత్ర (ప్రాచీన మధ్యయుగాలు)
   డా॥ బి.ఎస్.ఎల్. హనుమంతరావు; ప్రచురణ; త్రిపుర సుందరి 3/17 బ్రాడీపేట - గుంటూరు, ముద్రణ : 1983
5. కడప జిల్లా శాసనములు వగయిరా
   Tamilnadu Govt. Oriental Series No: CLIX:
   Published by
   Govt of Tamil Nadu - 1972
6. కర్నూలు మండల చరిత్రము
   ధరణి రామచంద్రరావు; సరస్వతీ ముద్రణాలయము, పత్తికొండ ముద్రణ : 1936
7. కర్నూలు మండల జానపద గేయగాథల అనుశీలన (సిద్ధాంతగ్రంథం)
   డా॥ తాటిచెర్ల రామప్రసాద్ ( S.V.U. కి 1982లో సమర్పించిన ఈగ్రంథం అముద్రిం)
8. కలియుగ రాజవంశములు
   కోట వెంకటాచలం - విజయవాడ
9. కలిశక విజ్ఞానము
   కోట వెంటాచలం - ప్రథమ ముద్రణ 1950. విజయవాడ

10. కవుల చరిత్ర (ప్రథమ భాగము)
కందుకూరి వీరేశలింగం

11. క్రీడాభిరామము
వినుకొండ వల్లభరాయుడు; వావిళ్ళ ప్రెస్ - మద్రాసు 1960

12. చాముండికా విలాసము (పద్య కావ్యము) నన్నయ భట్టు
లిఖితప్రతి (కాగితం) వైద్యంవారి అక్షరార్చన గ్రంథాలయం, కర్నూలు.

13. చాముండికా విలాసము ( పద్యకావ్యము)
రంగయామాత్యుని రామకృష్ణకవి; చంద్రమౌళీశ్వర ప్రెస్ - కర్నూలు
ముద్రణ : 1914

14. చౌడేశ్వరి కథ (ద్విపద)
కర్త పేరు తెలియదు. తాళపత్ర ప్రతి. ఆర్. నెం. : 994
శ్రీ వేంకటేశ్వరప్రాచ్య పరిశోధనా సంస్థ - తిరుపతి.

15. చౌడేశ్వరీ పురాణము (ఆంధ్ర తొగటవీరుల చరిత్రము) వచనం.
ధర్మవరం పామిశెట్టి వెంకటేశం వీరుడు; ఆనంద ప్రెస్ - మద్రాసు.
ముద్రణ : 1937

16. తెలుగు వీర గాథా కవిత్వము (రెండవ సంపుటము)
డా॥ తంగిరాల వేంకట సుబ్బారావు :
శ్రీపతి ఆర్ట్ ప్రింటర్స్ - గుంటూరు. 1983

17. తెలుగు సాహిత్య కోశము
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు

18. దీబగుంట వీరభద్ర చరిత్ర
క్రిష్టిపాటి వేంకట సుబ్బకవి, చంద్రికాప్రెస్ - మద్రాసు, 1946

19. దేవల మనుబ్రహ్మ
పింజల సోమశేఖరరావు; లిబర్టి ప్రింటర్స్ - చీరాల, 1986

20. దేవల మహర్షి (నాటకము)
పింజల సోమశేఖరరావు, మాతృశ్రీ ప్రింటర్స్ - బాపట్ల 1983

21.. దేవాంగ పురాణము (పద్య కావ్యము)
పింజల సోమ శేఖరరావు; మాతృశ్రీ ప్రింటర్స్ - బాపట్ల - 1983

22. దేవాంగ పురాణము ( ద్విపద)
భద్రకవి లింగకవి; తాళపత్ర ప్రతి. డి. నెం. 948
శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య పరిశోధనా సంస్థ - తిరుపతి
23. దేవీ భాగవతము (పద్య కావ్యం)
తిరుపతి వెంకట కవులు-ప్రచురణ : వెంకటేశ్వర పబ్లికేషన్స్ : కడియం, తూర్పు గోదావరి జిల్లా.
24. నందవర చరిత్ర (పద్యకావ్యము)
నందరాజు (అముద్రిత వ్యాసం) వైద్యం వేంకటేశ్వరాచార్యులు
(i) తాళపత్ర ప్రతి; ACC No: 5608-CALL NO: T-3-172
ఆంధ్రప్రదేశ్ ప్రాచ్య లిఖిత గ్రంథాలయము - హైదరాబాదు
(ii) కాగిత లిఖిత ప్రతి, డి.నెం. 538; ప్రాచ్య లిఖిత గ్రంథాలయము - మద్రాసు.
25. నందవరీక ప్రశంస ( తాళపత్ర గ్రంథముల నుండి గ్రంథితము)
పరిష్కర్త సంపాదకుడు : వైద్యం వెంకటేశ్వరాచార్యులు
ప్రచురణ : నందవరీక సంఘం, నందవరం - 1991
26. నందవరీకుల ఇలు వరుస జాబితా
సేకరణ : దంతము రాజు సుబ్రహ్మణ్య శర్మ
ప్రచురణ : నందవరీక సంఘం, నందవరం - 1985
27. నందోరాజా భవిష్యతి (నవల)
విశ్వనాథ సత్యనారాయణ ; ప్రచురణ : విశ్వనాథపావని శాస్త్రి.
వి. ఎస్. ఎన్. అండ్ కో. విజయవాడ - 1980
28. పండితారాధ్య చరిత్రము (ద్విపద)
పాల్కురికి సోమనాథుడు; ప్రచురణ :
ఆంధ్ర పత్రిక కార్యాలయము - 1939
29. పూర్వ గాథాలహరి
వేమూరి శ్రీనివాసరావు; ప్రచురణ : వేంకట్రామ అండ్ కో
విజయవాడ - 1986
30. ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర (పద్యకావ్యం)
కగ్గల్లు సుబ్బరత్నం; లేపాక్షి ఆర్ట్ ప్రింటర్స్ హిందూపురము - 1993

31. బసవపురాణము (ద్విపద)

పాల్కురికి సోమనాథుడు ; ప్రచురణ :

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి.

హైదరాబాదు - 1969

32. మరుగున పడ్డ వారసత్వం

ఎస్.కె. పాండ్యన్, ఆంగ్ల మూలానికితెనుగు సేత :

అన్నపరెడ్డి వేంకటేశ్వరరెడ్డి

ప్రచురణ : తెలుగు అకాడమి, హైదరాబాదు 1989

33. రామ రాజీయము (నరపతి విజయము) పద్య కావ్యం అందుగుల వెంకయ్య

i) వావిళ్ళ ప్రెస్ - మద్రాసు - 1929

ii) మానస పబ్లికేషన్స్ - నెల్లూరు - 1995

34. విజ్ఞాన సర్వస్వము ( 4వ సంపుటము ) (చరిత్ర - సంస్కృతి)

తెలుగు భాషా సమితి - 1961

35. విజ్ఞాన సర్వస్వము ( 7వ సంపుటము )

( దర్శనములు : మతములు ) తెలుగు భాషా సమితి - 1962

36. వేదోక్త మూల స్తంభనము

లిబర్టి ప్రింటర్స్ - చీరాల - 1987

37. వ్యాసత్రయి

వైద్యం వేంకటేశ్వరాచార్యులు; నందవరీక సంఘము, నందవరం. 1988

38. శ్రీ చౌడేశ్వరీ ఆనంద పాటలు

గుజ్జము సరువయ్య; ప్రకాశకులు : తొగట వీరుల భక్త మండలి.

ముదిరెడ్డి పల్లి, హిందూపురం తాలూకా, అనంతపురం జిల్లా.

ప్రథమ ముద్రణ 1984.

39. శ్రీ చౌడేశ్వరీ దేవి చరిత్ర ( ప్రథమ భాగము )

పుల్లగుమ్మి గోపాలయ్య గారి సత్యనారాయణరావు ప్రచురణ :

నందవరీక సంఘము, నందవరము, ప్రథమ ముద్రణ : 1984

40. శ్రీ చౌడేశ్వరీ పురాణము ( పద్య కావ్యము )
తిరుపతి కవి; జ్యోతి ప్రింటింగ్ ప్రెస్. జమ్మల మడుగు, కడప జిల్లా
( ముద్రిత సంవత్సరం పేర్కొనలేదు )

41. శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము (జ్యోతి ఆరాధన పదములు )
ద్వితీయ ముద్రణ : బాలాజీ ప్రింటర్స్ ప్రొద్దుటూరు
( ముద్రిత సంవత్సరం పేర్కొనలేదు )

42. శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము (పద్య కావ్యము)
గోపాలుని సుబ్బరామకవి ; తాడిపత్రి దేశబంధు ముద్రణాలయము-1937

43. శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము (పద్యకావ్యము )
గుమ్మరాజు రామకవి ;
బ్రిటానియా ముద్రాక్షరశాల మదనపల్లె, 1935

44. శ్రీ చౌడేశ్వరీ విలాసము (పద్య కావ్యము)
పింజల సోమ శేఖరరావు ; మాతృశ్రీ ప్రింటర్స్ - బాపట్ల 1984

45. శ్రీ చౌడేశ్వరీ సహస్రనామములు
పింజల సోమ శేఖరరావు; మాతృశ్రీ ప్రింటర్స్ - బాపట్ల 1984

46. శ్రీ చౌడేశ్వరీ స్తోత్ర కదంబము
(తాళపత్ర గ్రంథముల నుండి గ్రంథితము)
పరిష్కర్త, సంపాదకుడు :
వైద్యం వేంకటేశ్వరాచార్యులు, ప్రచురణ : నందవరీక సంఘము,
నందవరం - 1991

47. శ్రీ దత్త జయంతి చరితము (యక్షగానం)
(రంగయామాత్యుని రామకృష్ణకవి కృతి,) పీఠికా కర్త, పరిష్కర్త :
వైద్యం వేంకటేశ్వరాచార్యులు, ప్రచురణ : శ్రీ గురుదేవ దత్త ధరణి సీతారామస్వామి
భక్త సమాజము' ఎస్. లింగం దిన్నె, ఆళ్ళగడ్డ మండలం. 1988

48. శ్రీ దత్తావధూత శతకము (రంగయామాత్యుని రామకృష్ణ కవి కృతి )
పీఠికా కర్త, పరిష్కర్త : వైద్యం వేంకటేశ్వరాచార్యులు
ప్రచురణ : "శ్రీ గురుదేవ దత్త ధరణి సీతారామ స్వామి భక్త సమాజం'
ఎస్. లింగం దిన్నె. ఆళ్ళగడ్డ మండలం. కర్నూలు జిల్లా ॥ 1988

49. శ్రీ ధరణి సీతారామ యోగీంద్ర స్వామి వారి మాహాత్మ్యము
వైద్యం వేంకటేశ్వరాచార్యులు ;
ప్రచురణ : శ్రీ గురుదేవ దత్త ధరణి సీతారామ స్వామి వారి భక్త సమాజము. ఎస్ లింగందిన్నె. ఆళ్ళగడ్డ మండలం, కర్నూలు జిల్లా॥ 1989

50. శ్రీ లలితా సహస్ర నామ స్తోత్రము (రహస్య నామ సాహస్రము)
వ్యాఖ్యాత : శుద్ధ చైతన్య స్వామి,
ప్రచురణ : అధ్యాత్మ యోగాలయ బ్రహ్మ విద్యా ప్రచార ట్రస్ట్ - గుంటూరు - 1983

51. శ్రీశైల ఖండం. తాళపత్ర ప్రతి.
వైద్యం వారి అక్షరార్చన గ్రంథాలయం - కర్నూలు.

52. శ్రీశైల స్థల పురాణము
పోతుకుచ్చి సుబ్రహ్మణ్య శాస్త్రి;
ప్రచురణ : శ్రీశైల దేవస్థానం - శ్రీశైలం. 1987

53. సమగ్రాంధ్ర సాహిత్యం ( సంపుటాలు )
ఆరుద్ర, పునర్ముద్రణ ప్రతులు. ప్రజాశక్తి బుక్ హౌస్ - విజయవాడ

54. సూర్య రాయాంధ్ర నిఘంటువు ( 3, 4 సంపుటాలు )
ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి హైదరాబాదు 1979.

# II. ఆంగ్లం

1. All about Hindu Temples (Second Edition)
Swamy Harishananda, Sri Rama Krishna Ashrama, Mysore

2. A Manual of the Kurnool District in the presidency of Madras
Narahari GopalaKrishnamah Chetty Published by : The State Editor, District Gazetteers Hyderabad. reprint - 1992.

3. Andhra Pradesh District Gazetteers - Kurnool (revised edition)
Printed by the Govt of Andhra Pradesh 1974
4. A Treatise on Nandavariks
Rayasam Viswanatha Rao; Published by :
Nandavarika Sangham, Nandavaram - 1986
5. Cannada - English Dictionary
Buches - 1983
6. Census of India 1981 Series - 2
Andhra Pradesh District Census Hand book Kurnool
District published by Govt of Andhra Pradesh - 1986.
7. District Census Hand book
Kurnool District - 1961 published by A.P.Govt. 1964
8. Dravidian Etymological dictionary
T Burrow and M.B. Emeneau
IInd Edition : Oxford University press 1984
9. Castes and Tribes of Southern India
E : Thorston
COSMO Publications - Delhi - 1974, 75
10. Inscriptional Glossary of Andhra Pradesh
Kunduri Eswara Datt; Published by;
Andhra Pradesh Sahitya Acadeny, Hyderabad - 1967
11. History of Ancient India
Arun bhattachar Jee; Published by; Sterling publications
Private Limited - New Delhi First reprint - 1982
12. Mahishamardhini
Dr. V.K. Misra, Rajesh Publications, New Delhi - 1984
13. South Indian Images of Gods and Goddess
H. Krishna Sastri, Bharatiya publishing House 1974.
14. The Makenze's Collections (Manscripts)
Vol : 149 (page 3 to 9)
State Archives and research Institution, Taranaka - Hyderabad.

## III. హిందీ

1. नलंदा हिन्दी शब्द कोश

New imperial Book depat, Delhi - 1948

## IV. మరాఠీ

1. నందవరం కైఫీయతు

మరాఠి మోడీ లిపి. కాగిత ప్రతి. డి.నెం. 103

ప్రాచ్య లిఖిత గ్రంథాలయం - మద్రాసు

## V. కన్నడం

1. అఖిల కర్ణాటక తొగట వీరర మహా సమ్మేళన స్మరణ సంచిక.

ప్రచురణ : తొగట వీరర సంఘ. 22 సంపంగి ట్యాంక్

రస్త. బెంగళూరు. 27 ముద్రణ : 1973.

## (బి) తెలుగు పత్రికలు

1. "ఆంధ్రప్రభ" (దినపత్రిక) ఆదివారం అనుబంధంలోని వ్యాసాలు
   (i) "అదిగో ద్వారక"
   (ii) "శ్రీ కృష్ణుడు నివసించిన నగరం ఇదే ఇదే"
2. "ఆరాధన" మాసపత్రికలు అక్టోబర్ 87, సెప్టెంబర్ 87
   ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ
3. "ఈనాడు"
   i) 186 వ వసంతాల కర్నూలు ప్రత్యేక అనుబంధం ( పుస్తకం)
   తే 15-9-1993
   ii) దిన పత్రిక 11-2-89 లోని "చౌడేశ్వరీ మాన్యాలకు రక్షణ ఏది" (కర్నూలు స్పెషల్ )

4. "ఉజ్వల" దినపత్రిక, తేది 29-1-1986
(వ్యాసం) "కర్నూలు జిల్లా ప్రాచీన పాలనా విభాగాలు" వైద్యం వేంకటేశ్వరాచార్యులు
5. కర్నూలు జిల్లా గెజెటు ఎక్స్ట్రార్డినరి
ప్రభుత్వ అధికారము వల్ల ప్రచురణము చేయబడినది
కర్నూలు 1984 జులై. Regd No : M 1977
6. "ప్రబంధ కల్పవల్లి" (పత్రిక)
"రాయనమంత్రి భాస్కర చరిత్రము" (వ్యాసం)
సంపాదకుడు : గుంటుపల్లి సోమయ్య

## (సి) తెలుగు సంచికలు

1. "అఖిల భారత తొగట వీరుల మహా సమ్మేళనము స్మరణ సంచిక"
సంపాదకుడు, ప్రచురణ కర్త : జి. రామమూర్తి, కడప
ముద్రణ : కె.సి.వి. ప్రెస్. కడప. 1986
2. "అరుణ కిరణాలు" ( ప్రత్యేక సంచిక )
ప్రచురణ : అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, బనగానపల్లె
ముద్రణ : 1983
3. "కాకతీయ సంచిక"
ప్రచురణ : ఆంధ్రేతిహాస పరిశోధక మండలి
రాజమహేంద్రవరము, 1935

# అనుబంధం

## 3. చిత్ర పటాలు

3. 1. ప్రపంచ చిత్రపటం - చౌడేశ్వరీ ఆలయాలు

3. 2. భారతదేశ చిత్రపటం - చౌడేశ్వరీ స్థల పురాణంతో సంబంధం వుండే స్థలాలు

3. 3. కర్ణాటక రాష్ట్ర చిత్ర పటం - చౌడేశ్వరీ ఆలయాలు వుండే జిల్లాలు

3. 4. ఆంధ్రప్రదేశ్ చిత్రపటం - చౌడేశ్వరీ ఆలయాలు వుండే జిల్లాలు

3. 5. చౌడేశ్వరీ ఆలయాలు ఎక్కువగా వుండే రాయలసీమ చిత్రపటం

3. 6. అనంతపురం జిల్లా చిత్రపటం - చౌడేశ్వరీ ఆలయాలు

3. 7. కడప జిల్లా చిత్రపటం - చౌడేశ్వరీ ఆలయాలు

3. 8. కర్నూలు జిల్లా చిత్రపటం - చౌడేశ్వరీ ఆలయాలు

3. 9. చిత్తూరు జిల్లా చిత్రపటం - చౌడేశ్వరీ ఆలయాలు

3.10. బనగానెపల్లె తాలూక చిత్రపటం - చౌడేశ్వరీస్థల - పురాణ సంబంధంగా
చారిత్రకంగా నందవరంతో - సంబంధం వుండే గ్రామాలు

## 4. ప్రాచ్య లిఖిత ప్రతులు

**4. 1. తాళ పత్ర గ్రంథాలు**

**4. 2. కాగిత ప్రతి గ్రంథం**

**4. 3. కైఫీయతులు**

4. 3. 1. మోడీ లిపి

4. 3. 2. తెలుగు లిపి

## 5. ముఖాముఖి

5. 1. శ్రీ గోపానందులవారితో పరిశోధకుడు

5. 2. డా॥ కె. కె. రామన్‌తో పరిశోధకుడు

## 6. పరిశోధకునితో డా॥ టి. జి.ఆర్. ప్రసాద్ గారి ఇంటర్వ్యూ

# I. చౌడేశ్వరీ ఆలయాల పట్టికలు

## 1. 1. రాయలసీమలో చౌడేశ్వరి ఆలయాలు వెలసిన గ్రామాలు
## ( జిల్లాల వారిగా గ్రామాల అకారాను క్రమణిక ) ☆

### 1. 1. 1. అనంతపురం జిల్లా

| | | |
|---|---|---|
| అమడగూరు | - | కదిరి తాలూకా |
| ఊటుకూరు | - | హిందూపురం తాలూకా |
| ఒనగలూరు | - | హిందూపురం తాలూకా |
| కగ్గల్లు | - | హిందూపురం తాలూకా |
| కల్లుమరి | - | హిందూపురం తాలూకా |
| కల్లూరు | - | తాడిపత్రి తాలూకా |
| కురుకుంట | - | అనంతపురం తాలూకా |
| కుల్లగిరి | - | హిందూపురం తాలూకా |
| కేశాపురం | - | అనంతపురం తాలూకా |
| కొటిపి | - | హిందూపురం తాలూకా |
| కొట్నూరు | - | హిందూపురం తాలూకా |
| కొడిగినహల్లి | - | హిందూపురం తాలూకా |
| కొత్తవాండ్లపల్లి | - | కదిరి తాలూకా |
| కోడుపల్లె | - | కల్యాణదుర్గం తాలూకా |
| కోడూరు | - | హిందూపురం తాలూకా |
| క్రిష్టిపాడు | - | గుత్తి తాలూకా |
| గరుడాపురం | - | కల్యాణదుర్గం తాలూకా |
| గుడేకల్లు | - | మడకశిర తాలూకా |
| గోరంట్ల | - | హిందూపురం తాలూకా |
| చలివెందుల | - | హిందూపురం తాలూకా |

☆ ఆం. ప్ర. ప్ర. దేవాదాయ ధర్మాదాయ శాఖ వారిచే గుర్తింపు పొందిన ఆలయాలు మాత్రమే ఈ పట్టికలో పేర్కొనబడ్డాయి. దేవాదాయ శాఖ వారి సౌజన్యంతో

| | |
|---|---|
| చాలివేముల | తాడిపత్రి తాలూకా |
| చిలమత్తూరు | హిందూపురం తాలూకా |
| చోళ సముద్రం | హిందూపురం తాలూకా |
| చందన | తాడిపత్రి తాలూకా |
| తనకల్లు | కదిరి తాలూకా |
| తూట్రాళ్ళపల్లె | తాడిపత్రి తాలూకా |
| దేమ కేతేపల్లె | హిందూపురం తాలూకా |
| ధర్మవరం | ధర్మవరం తాలూకా |
| నార్పల | అనంతపురం తాలూకా |
| నూతిమడుగు | అనంతపురం తాలూకా |
| పెడబల్లి | కదిరి తాలూకా |
| పెదకొట్ల | ధర్మవరం తాలూకా |
| పెద్దన్న వారి పల్లె | కదిరి తాలూకా |
| పెద్ద పప్పూరు | తాడిపత్రి తాలూకా |
| పెద్దవడుగూరు | గుత్తి తాలూకా |
| పైడేటి | గుర్తి తాలూకా |
| బుక్కపట్నం | పెనుగొండ తాలూకా |
| బూదిలి | హిందూపురం తాలూకా |
| బోగాలకట్ట | తాడిపత్రి తాలూకా |
| మరూరు | అనంతపురం తాలూకా |
| మల్లాపల్లె | హిందూపురం తాలూకా |
| మల్లాపురం | రాయదుర్గం తాలూకా |
| మానెంపల్లి | హిందూపురం తాలూకా |
| మామిడూరు | గుత్తి తాలూకా |
| మునిమడుగు | పెనుకొండ తాలూకా |
| మునిమడుగు | హిందూపురం తాలూకా |
| ముల్లాపల్లె | కల్యాణదుర్గం తాలూకా |
| మూతుపల్లె | కల్యాణదుర్గం తాలూకా |

| | | |
|---|---|---|
| మేడిమేకల పల్లె | - | గుత్తి తాలూకా |
| మోద | - | హిందూపురం తాలూకా |
| రాయదుర్గం | - | రాయదుర్గం తాలూకా |
| రొళ్ళ | - | మడకశిర తాలూకా |
| వేపమానిపేట | - | కదిరి తాలూకా |
| సెట్టిపల్లె | - | హిందూపురం తాలూకా |
| సోమందెపల్లె | - | పెనుగొండ తాలూకా |
| హిందూపురం | - | హిందూపురం తాలూకా |

## 1. 1. 2. కడప జిల్లా

| | | |
|---|---|---|
| అక్కాయపల్లె | - | కడప మండలం |
| అప్పరాజుపల్లె | - | చింతకొమ్మ దిన్నె మండలం |
| ఉప్పలూరు | - | ముద్దనూరు మడలం |
| కట్టవారి యర్ర గుడి | - | చీకాయ పేట మడలం |
| కమలకూరు | - | అల్లూరు మడలం |
| కమ్మవారి పల్లె | - | చింత కొమ్మ దిన్నె మడలం |
| కలమళ్ల | - | యర్ర గుంట్ల మడలం |
| కుమ్మరపల్లె | - | వల్లూరు మడలం |
| గరుగుపల్లె | - | గాలివీడు మడలం |
| చిన్న మండెం | - | చిన్న మండెం మడలం |
| చెమ్మిమియ్యపేట | - | కడప మండలం |
| చింతకొమ్మ దిన్నె | - | చింతకొమ్మ దిన్నె మడలం |
| జమ్మలమడుగు | - | జమ్మల మడుగు మండలం |
| టి. సాకిబండ | - | చిన్నమండెం మడలం |
| దేవగుడిపల్లె | - | చిన్నమండెం మడలం |
| దొమ్మర నంద్యాల | - | జమ్మలమడుగు మడలం |
| నంది మడలం | - | పెండ్లి మర్రి మడలం |
| నిడిజివ్వి | - | యర్ర గుంట్ల మడలం |

| | |
|---|---|
| పాటూరు | తొండూరు మడలం |
| పులికుంట | గాలివీడు మడలం |
| పుల్లూరు | చిన్నమండెం మడలం |
| పెద్దవీడు | వీరబల్లి మడలం |
| పోపుల బజార్ | ప్రొద్దుటూరు మడలం |
| పెండ్లి మర్రి | పెండ్లి మర్రి మడలం |
| ప్రొద్దుటూరు | ప్రొద్దుటూరు మండలం |
| బుగ్గల పల్లె | చింత కొమ్మ దిన్నె మండలం |
| బొందుల దిన్నె | రాజుపాలలెం మడలం |
| బొందు పల్లె | పెండిమర్రి మడలం |
| మట్లి | వీరబల్లి మండలం |
| మహాదేవ పల్లి | చక్రాయపేట మడలం |
| మాధవరం | రాయచోటి మడలం |
| ముసలిరెడ్డి పల్లె | పోరు మామిళ్ల మండలం |
| మోరగుడి | జమ్మలమడుగు మడలం |
| యర్రగుంట్ల | యర్రగుంట్ల మడలం |
| రామరాజుపల్లె | కడప మడలం |
| రుద్రయగారి పల్లె | చింతకొమ్మదిన్నె మడలం |
| తొండూరు | పెండ్లిమర్రి మడలం |
| వసంతపేట | ప్రొద్దుటూరు మడలం |
| వినాయక్ నగరం | ప్రొద్దుటూరు మడలం |
| వీరబల్లి | వీరబల్లి మడలం |
| వేపరాల | జమ్మల మడుగు మడలం |
| వందాదె | చిన్నమండెం మడలం |
| సవిశెట్టిపల్లె | బి. కోడూరు మడలం |
| సిబ్యాల | రాయచోటి మడలం |
| హస్నాపురం | రామాపురం మడలం |
| హోమస్ పేట | ప్రొద్దుటూరు మడలం |

### 1. 1. 3. కర్నూలు జిల్లా

| | | |
|---|---|---|
| అక్కెంపల్లి | - | సంజామల మండలం |
| అనుగనూరు | - | కోడుమూరు మడలం |
| అల్వకొండ | - | సంజామల మడలం |
| ఆకుమళ్ళ | - | సంజామల మడలం |
| ఇల్లూరు కొత్తపేట | - | బనగానిపల్లె మడలం |
| ఎ. కోడూరు | - | బంది ఆత్మకూరు మడలం |
| ఎన్. కొత్తూరు | - | సంజామల మడలం |
| ఎన్. కొంతలపాడు | - | ఓర్వకల్ మడలం |
| ఓర్వకల్లు | - | ఓర్వకల్ మడలం |
| కల్లూరు | - | కల్లూరు మడలం |
| కె. ఉప్పలపాడు | - | ఓర్వకల్లు మడలం |
| కొమరవోలు | - | ఓర్వకల్లు మడలం |
| కోటపాడు | - | శిరువెళ్ల మడలం |
| కోడుమూరు | - | కోడుమూరు మడలం |
| గిద్దలూరు | - | సంజామల మడలం |
| గుడిపాడు | - | గూడురు మడలం |
| గుంపరమాను దిన్నె | - | శిరువెళ్ళ మడలం |
| కంబాలపాడు | - | క్రిష్ణగిరి మడలం |
| ఛిన్నతుంబళం | - | పెద్ద కడబూరు మడలం |
| చిన్న హుల్తి | - | హొలగొంద మడలం |
| జిలకనూరు | - | మంత్రాలయం మడలం |
| తిమ్మాపురం | - | బనగానిపల్లె మడలం |
| నర్నూరు | - | ఓర్వకల్లు మడలం |
| నందవరం | - | బనగానిపల్లె మడలం |
| నంది కొట్కూరు | - | నందికొట్కూరు మడలం |
| నాట్ల కొత్తూరు | - | సంజామల మడలం |
| నొస్సం | - | సంజామల మడలం |

| | | |
|---|---|---|
| పాణ్యాం | - | పాణ్యాం మడలం |
| పుసులూరు | - | కల్లూరు మడలం |
| పెద్ద మర్రివీడు | - | గోనెగండ్ల మడలం |
| పండ్లాపురం | - | బనగానిపల్లె మడలం |
| బేతంచెర్ల | - | బేతంచెర్ల మడలం |
| బండి ఆత్మకూరు | - | బండి ఆత్మకూరు మడలం |
| బొందలదిన్నె | - | సంజామల మడలం |
| మిడ్తూరు | - | మిడ్తూరు మడలం |
| రామభద్రునిపల్లె | - | సంజామల మడలం |
| లక్ష్మీ పురం | - | కల్లూరు మడలం |
| వల్లూరు | - | కౌతాళం మడలం |
| వానాల | - | పాములపాడు మడలం |
| విట్టలాపురం | - | బనగానిపల్లె మడలం |
| వెంకటాపురం | - | బనగానిపల్లె మడలం |
| హెచ్. మురవణి | - | పెద్ద కడుబూరు మడలం |

### 1. 1. 4. చిత్తూరు జిల్లా

| | | |
|---|---|---|
| అకండివారి పల్లి | - | రామకుప్పం మడలం |
| అనికెర | - | శాంతిపురం మడలం |
| కటిపెరి | - | చౌడిపల్లి మడలం |
| కనోనపల్లి | - | శాంతిపురం మడలం |
| కర్లగట్ట | - | శాంతిపురం మడలం |
| కలిచెర్ల | - | పెద్దతిప్ప సముద్రం మడలం |
| కాల్వపల్లి | - | ములుకల చెరువు మడలం |
| కుప్పం | - | కుప్పం మడలం |
| కొండ తిమ్మన పల్లి | - | కుప్పం మడలం |
| క్రిముతన పల్లి | - | గుడుపల్లి మడలం |
| గుడుపల్లి | - | ములుకల చెరువు |

గుంజర్ల పల్లి - కుప్పం మడలం

గుండ్ల పల్లి - ములుకల చెరువు మడలం

గుంత్యం బాది - పుంగనూరు మడలం

చెదల్ల - పుంగనూరు మడలం

చంగనపల్లి - గుడుపల్లి మడలం

చింతమాకుల పల్లి - వి. కోట మండలం

టి. సడం - పెద్ద తిప్ప సముద్రం మండలం

తంబళ్ళపల్లి - తంబళ్ళపల్లి మడలం

దండపల్లి - గంగవరం మడలం

దండుకుప్పం - శాంతిపురం మడలం

దుర్సపల్లి - గుడుపల్లి మడలం

నడింపల్లి - కుప్పం మడలం

నల్లరాళ్ళపల్లి - శాంతిపురం మడలం

నాయనిపల్లి - గుడుపల్లి మడలం

నెర్నిపల్లి - వి. కోట మడలం

పడికల కుప్పం - రామకుప్పం మడలం

పల్లవోలు - కలికిరి మడలం

పెద్దుల - రామకుప్పం మడలం

పెద్దూరు - శాంతిపురం మడలం

పోగరకుంట - పలమనేరు మడలం

పొన్నరసనపల్లి - గుడుపల్లి మడలం

బట్టంవారి పల్లి - గుర్రం కొండ మడలం

బడుగుమానిపల్లి - గుడుపల్లి మడలం

బి. కొత్తకోట - బి. కొత్తకోట మడలం

బి. సనాధం - గుడుపల్లి మండలం

బెల్ల కోగిల - శాంతిపురం మడలం

బోడి గుట్ట పల్ల - వి. కోట మడలం

బండర్ల పల్లి - రామకుప్పం మడలం

| | | |
|---|---|---|
| బండారు కుప్పం | - | శాంతిపురం మడలం |
| మనోంద్రం | - | రామకుప్పం మడలం |
| మనోంద్రం | - | రామకుప్పం మడలం |
| మనోంద్రం | - | రామకుప్పం మడలం |
| మర్రిపెడు | - | వాయల్పాడు మడలం |
| మల్లోల | - | పెద్ద తిప్ప సముద్రం మడలం |
| ముడిపుల వేముల | - | పీలేరు మడలం |
| ముదర బొడ్డి | - | వి.కోట మడలం |
| ముదివీడు | - | కురబల కోట మడలం |
| ములుకల చెరువు | - | ములుకల చెరువు మడలం |
| మేలుపట్ల | - | పుంగనూరు మడలం |
| రాజపేట | - | రామకుప్పం మడలం |
| రాయలపేట | - | పెద్ద పంజని మడలం |
| రాళ్ళ బుడుగూర్ | - | శాంతిపురం మండలం |
| సెడిగనిపల్లి | - | గుడుపల్లి మడలం |
| సొగడబల్ల | - | కుప్పం మడలం |
| సోలిశెట్టి పల్లి | - | శాంతిపురం మడలం |
| సోలిశెట్టి పల్లి | - | గుడుపల్లి మడలం |
| సోమర సంగ్రామం | - | రామకుప్పం మడలం |
| సంపత్ కోట | - | పెద్ద తిప్ప సముద్రం మడలం |

# 1. 2. రాయలసీమ తాలుకా / మండలాలలో చౌడేశ్వరీ ఆలయాలు

| 1.1.1. అనంతపురం జిల్లా | | 1.1.2. కడప జిల్లా | | 1.1.3. కర్నూలు జిల్లా | | 1.1.4 చిత్తూరు జిల్లా | |
|---|---|---|---|---|---|---|---|
| తాలుకా పేరు | ఆలయాల సంఖ్య | మండలం పేరు | ఆలయాల సంఖ్య | మండలం పేరు | ఆ లయాల సంఖ్య | మండలం పేరు | ఆలయాల సంఖ్య |
| అనంతపురం | 5 | అట్లూరు | 1 | ఓర్వకల్లు | 5 | కలికిరి | 1 |
| ఉరవకొండ | - | కడప | 3 | కల్లూరు | 3 | కుప్పం | 5 |
| కదిరి | 6 | గాలివీడు | 2 | కొత్తపాడు | 1 | కురుబల కోట | 1 |
| కల్యాణ దుర్గం | 4 | చక్రాయపేట | 2 | కోడుమూరు | 2 | గుడుపల్లి | 9 |
| గుత్తి | 4 | చిన్నమండెం | 5 | క్రిష్ణగిరి | 1 | గుర్రం కొండ | 1 |
| తాడిపత్రి | 6 | చింత కొమ్మదిన్నె | 5 | గూడూరు | 1 | గంగవరం | 1 |
| ధర్మవరం | 2 | జమ్మలమడుగు | 4 | గోనెగండ్ల | 1 | చౌడిపల్లి | 1 |
| పెనుగొండ | 2 | తొండూరు | 1 | నంది కొట్కూరు | 1 | తంబళ్ళపల్లి | 1 |
| మడకశిర | 1 | పోరుమామిళ్ళ | 1 | పాణ్యం | 1 | పలమనేరు | 1 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| రాయదుర్గం | 2 | పెండ్లిమర్రి | 3 | పాములపాడు | 1 | పీలేరు | 1 |
| హిందూపురం | 23 | ప్రొద్దుటూరు | 6 | పెద్దకడుబూరు | 2 | పెద్దతిప్ప సముద్రం | 4 |
| | | బి. కోడూరు | 1 | బనగానిపల్లి | 6 | పెద్దపంజని | 1 |
| | | ముద్దనూరు | 1 | బేతంచెర్ల | 1 | పుంగనూరు | 3 |
| | | యర్రగుంట్ల | 3 | మిడ్తూరు | 1 | బి. కొత్తకోట | 1 |
| | | రాజుపాలెం | 1 | సిరివెళ్ల | 2 | ములుకల చెరువు | 4 |
| | | రామాపురం | 1 | సంజామల | 7 | రామకుప్పం | 9 |
| | | రాయచోటి | 2 | హోలగొంద | 1 | వాయల్పాడు | 1 |
| | | వల్లూరు | 1 | బండి ఆత్మకూరు | 2 | వి. కోట | 4 |
| | | వీరబల్ల | 3 | మంత్రాలయం | 1 | శాంతిపురం | 9 |
| 11 తాలుకాలలో మొత్తం | 55 | 19 మండలాలలో మొత్తం | 46 | 19 మండలాలలో మొత్తం | 40 | 19 మండలాలలో మొత్తం | 58 |

## 1. 3. కర్నాటకలో చౌడేశ్వరీ ఆలయాలు వెలసిన గ్రామనామాల అకారాను క్రమణిక ☆

| | | |
|---|---|---|
| అక్కిపేటె | - | బెంగుళూరు |
| అరళపేటె | - | గెంగుళూరు |
| అనేకల్ | | |
| ఇలకల్లు | | |
| కబ్బన్ పేటె | - | బెంగుళూరు |
| గదగ్ | - | బెటగిరి |
| దావణ గేరె | | |
| నాగ మంగళ | | |
| బెంగుళూరు | | |
| వత్తూర్ | - | హోసకోటె తాలూకా |
| వెంకటాపురం | | |
| శీకల్ సీమ | - | మాన్విదగ్గెరె, రాయచూరు జిల్లా |
| శ్రీరామచంద్రాపురం | - | బెంగుళూరు |
| సంతెసెరగూరు | - | హెగ్గడ దేవనకోట తాకూకా |
| సంపెగె | - | గుబ్బి తాలుకా, తుముకూరు జిల్లా |

☆ అఖిల కర్ణాటక తొగట వీరర మహా సమ్మేళన స్మరణ సంచిక (1973) ను కన్నడ లిపిలో "తొగట వీరర సంఘ - 22, సంపంగి ట్యాంక్ రస్తె. బెంగుళూరు. 27" వారు ప్రచురించారు. ఆ సంచికలో ప్రస్తావనగా అక్కడక్కడ చౌడేశ్వరీ ఆలయాలు వెలసివ స్థలాలను పేర్కొన్నారు. కొన్ని చౌడేశ్వరీ ఆలయాల చిత్ర పటాలు కూడ ఇవ్వ బడ్డాయి. వాటి ఆధారంగా ఈ పట్టిక తయారు చేయబడింది.

## 1. 4. చౌడేశ్వరీ ఆలయాల సంకీర్ణ సూచిక

(a) కాలిఫోర్నియా - అమెరికా

(b) షోలాపూర్ - మహారాష్ట్ర

(c) i) భద్రహళ్ళి -

ii) చౌడాపూర్ (గుల్బర్గాజిల్లా) కర్నాటక

(d) i) పెబ్బేర్ (పెబ్బేరు మండలం)

ii) కల్వరాల (పానుగల్లు మండలం) మహబూబ్‌నగర్

iii) తిప్పడం పల్లి (ఆత్మకూరు మండలం)

## 1. 5. జానపద గేయాల వల్ల తెలుస్తున్న చౌడేశ్వర ఆలయాల్లు ☆

| | | |
|---|---|---|
| ఇటికేల | - | 6,131 |
| కన్నెలూరు | - | 147, 158 |
| కల్లూరు | - | 137 |
| కొట్టాల | - | 156, 157, 160, 162, 163, 167, 168, 176, 171, 171, 174, 175, 180 |
| కొలిపాక | - | 31 |
| కోటిపల్లె | - | 11 |
| కందనూలు | - | 24, 46, 65, 89 |

☆ చౌడేశ్వరికి సంబంధించిన కొన్ని జానపదగేయాలు "శ్రీ చౌడేశ్వరీ పూజావిధానము" (జ్యోతి ఆరాధన పదములు) అనే పుస్తకంలో ప్రచురించబడ్డాయి. (బాలాజీ ప్రింటర్స్ ప్రొద్దుటూరు) ఈ ప్రచురణలోని జానపద గేయాలు ఆయా గ్రామాలలో వెలసిన చౌడమ్మను సంబోధిస్తూ చెప్పబడ్డాయి. దానిని బట్టి ఆయా గ్రామాల్లో చౌడేశ్వరీ ఆలయాలు వున్నట్లు తెలుస్తోంది. అయితే నేడు అట్టి ఆలయాలు కొన్ని కనిపించటం లేదు. ఉదాహరణకు కందనూలు చౌడమ్మ. నేడు కర్నూలులో చౌడమ్మ ఆలయం లేదు. పూర్వం వున్నట్లు వినికిడి, సంబంధిత కథలు జనశ్రుతులలో వున్నాయి. కాగా పై పట్టికలోని ఆలయాలలో కొన్ని నేడు కూడా వున్నాయి. పై పట్టికలో వనపర్తి, కొలిపాక ఈ రెండు తెలంగాణాకు చెందినవి. కాగా మిగిలినవి రాయల సీమకు చెందినవి. పట్టికలోని గ్రామ నామాల ఎదురుగా వేయబడిన అంకెలు "శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము"లో ఆ గ్రామానికి సంబంధించిన జానపద గేయం ముద్రితమైన పుట సంఖ్యను సూచిస్తాయి.

గురుగుంట్ల - 80, 82, 84. 85, 86, 96, 137
గూడెపు చెరువు - 151
గంగాపురం - 22
దత్తాపురం - 150
పగిడేల - 87.134
పులిమద్ది - 5
పోరుమామిళ్ల - 15
పోలూరు - 12.145
ప్రొద్దుటూరు - 154, 177, 181, 182
మోతుకూరు - 39
మోరగుడి - 171
వనపర్తి - 14
వీరమ్మపేట - 133
వేపరాల - 152
సంతజూటూరు - 16

★ ★ ★

# 2. చౌడేశ్వరీ వాఙ్మయకారుల పట్టిక

## 2. 1. సంస్కృతం

### 2. 1. 1. అజ్ఞాత కర్తృక వాజ్మయం

1. **దేవాంగ పురాణం**

   ( ముద్రితమైనట్లు 1929 ముద్రితమైన ఆంధ్ర వాజ్మయ సూచికలో పేర్కొనబడింది. దీనికి తెలుగులో గోమేధికం శంకరస్వామి టీకా తాత్పర్యాలు వ్రాశాడు )

2. **నందవరీక ప్రశంస (తాళపత్ర గ్రంథముల నుండి గ్రంథితము )**

   ఇందులో కొన్ని సంస్కృత శ్లోకాలు కూడా ఉన్నాయి. పరిష్కర్త సంపాదకుడు : వైద్యం వేంకటేశ్వరాచార్యులు

   పచురణ : నందవరీక సంఘము, నందవరము 1991

3. **నంద మహారాజు వంశావళి నందవరీక గోత్రాదికం**

   i) తాళపత్ర ప్రతి, వైద్యం వారి అక్షరార్చన గ్రంథాలయం, కర్నూలు.

   ii) ముద్రితం : "రాయన మంత్రి భాస్కర చరిత్రము" లో చేర్చబడి "ప్రబంధకల్పవల్లి" పత్రికలో ముద్రితం. సంపాదకుడు గుంటుపల్లి సోమయ్య

   ( ఈ సంస్కృత శ్లోకాలు అన్నీ కలసి దాదాపు 30-40 వుంటాయి. ఇవి కేవలం నందరాజు నందవరీకులను గురించి తెలియ చేస్తాయి.)

4. **శ్రీశైల ఖండం**

   తాళపత్ర ప్రతి : వైద్యం వారి అక్షరార్చన గ్రంథాలయం, కర్నూలు.

5. **మూలస్తంభనము**

   ముద్రితం :

6. **శ్రీ చౌడేశ్వరీ అష్టోత్తర శత నామావళి**

   ముద్రితం : నందవరీక సంఘం, నందవరం

   సేకరణ : లోమడరామచంద్రరావు

7. **శ్రీ చౌడేశ్వరీ చూర్ణిక (తాళపత్ర ప్రతుల నుండి గ్రంథితము)**

   " చౌడేశ్వరీ స్తోత్ర కదంబము" లో ముద్రితం

   పరిష్కర్త, సంపాదకుడు : వైద్యం వేంకటేశ్వరాచార్యులు

   ప్రచురణ : నందవరీక సంఘము, నందవరము 1991

8. **శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము ( స్తోత్ర, అష్టోత్తర, కవచములు )**
ప్రచురితము - కర్తలు : శ్రీమతి ప్రేమాంబ, శ్రీ బి. గోవిందరావు.
లేపాక్షి ఆర్ట్ ప్రింటర్స్ హిందూపురం - 1987

9. **శ్రీ చౌడేశ్వరీ స్తోత్ర కదంబం ( తాళపత్ర ప్రతుల నుండి గ్రంథితము )**
పరిష్కర్త, సంపాదకుడు : వైద్యం వేంకటేశ్వరాచార్యులు
ఇందులో సంస్కృతంతో పాటు తెలుగు రచనలు కూడా కొన్ని వున్నాయి)
ప్రచురణ : నందవరీక సంఘము, నందవరము 1991

10. **సంకీర్తన ( సంస్కృత పద సాహిత్యం )**
తాళపత్ర ప్రతి : వైద్యం వారి అక్షరార్చన గ్రంథాలయం. కర్నూలు
( రెండు కీర్తనలు సంస్కృతంలో వున్నాయి. )

## 2. 1. 2. కర్తృత్వం తెలిసిన వాఙ్మయం

1. **అవధూత ఆనందనాథ స్వామి**
శ్రీ చౌడమాంబా సహస్ర నామావళి
ముద్రితం : కాళయుక్తి
ప్రచురణ : శ్రీ పూదోట గురుపుత్ర భక్త మండలి (బేతంచెర్ల)

2. **కగ్గల్లు సుబ్బరత్నం**
శ్రీ చౌడేశ్వరీ పూజావిధానం (స్తోత్ర, అష్టోత్తర, కవచములు)
ఇవి "ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర"లో ముద్రితం.
లేపాక్షి ఆర్ట్ ప్రింటర్స్ - హిందూపురం 1993

3. **కూరపాడు నాగదాసులు**
శ్రీ చౌడమాంబ సహస్ర నామములు
ముద్రితం (పుస్తకంలో ముద్రిత సంవత్సరం పేర్కొనలేదు)
శ్రీ సాధన - అనంతపురం
( కవరు పేజీపై "గ్రంథకర్త : అప్పరాజా సీతారామప్ప కరణం,
ఎ. కొత్తకోట" అని వుంది. అయితే గ్రంథాంత గద్యలో మాత్రం
కూరపాడు నాగదాసులు గ్రంథకర్తగా పేర్కొనబడింది)

4. గోటూరు వేంకటాచల శర్మ

శ్రీ చౌడేశ్వరీ స్తోత్ర కదంబం

(చౌడేశ్వరీ స్తుత్యాత్మక వివిధ స్తోత్రాల సంపుటి)

కన్నడ లిపిలో ముద్రితం 1974

నవభారత ప్రెస్ - శేషాద్రిపురం - బెంగుళూరు.

5. తెలకపల్లి వెంకటరమణ శర్మ

శ్రీ చౌడేశ్వరీ పంచదశీ స్తోత్ర ప్రమదావని

ముద్రితం (ముద్రిత ప్రతిలో ముద్రిత స్థానం, సంవత్సరం పేర్కొనలేదు )

6. పింజల సోమశేఖరరావు

శ్రీ చౌడేశ్వరీ సహస్రనామం

మాతృశ్రీ ప్రింటర్స్ - బాపట్ల - 1984

7. లంకా కృష్ణమూర్తి

శ్రీ చౌడేశ్వరీ చరిత నవరత్న మాలా స్తోత్రమ్

ముద్రితం 1984

( లంకా వెంకప్ప శాస్త్రి గారి "శ్రీ నందవర చౌడేశ్వరీ మహాత్మ్యము" పుస్తకంలో ముద్రితం.

ప్రచురణ : నందవరీక సంఘము; నందవరము )

## 2. 2. తెలుగు

### 2. 2. 1. అజ్ఞాత కర్తృక వాఙ్మయం

1. చౌడేశ్వరి కథ (ద్విపద) అముద్రితం. తాళపత్రప్రతి ఆర్.నెం. : 994
   శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనా సంస్థ. తిరుపతి
2. చౌడేశ్వరి దండకము. తాళపత్ర ప్రతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనా సంస్థ. తిరుపతి
3. చౌడేశ్వరీ సంకీర్తనలు. అముద్రితం. తాళపత్ర ప్రతి. వైద్యం వారి అక్షరార్చన గ్రంథాలయం. కర్నూలు.
4. చౌడేశ్వరీ స్తోత్ర కదంబము. ముద్రితం. సంపాదకుడు : వైద్యం వేంకటేశ్వరాచార్యులు.
   ప్రచురణ : నందవరీక సంఘం. నందవరం 1992

5. జానపద గేయాలు (బృంద గేయం - గ్రామ దేవతల పాటలు - భక్తి ప్రధానం -

నాద నామక్రియ స్వరాలు - ఆదితళం). ఈ గేయం "రాయలసీమ రాగాలు' ' తెలుగు మోనోగ్రాఫ్‌లో 1992 ముద్రితం

సేకరణ, సంకలనం, వ్యాఖ్యానం : కె. మునెయ్య. ప్రచురణ : తెలుగు అకాడమి - హైదరాబాదు.

6. తొగటుల గోత్ర ప్రవర కాండము. ముద్రితమైనట్లు ఆంధ్ర వాఙ్మయ సూచి (1929) లో పేర్కొబడింది. (వచనం)

7. తొగట వీరుల వంశావళి ( చరిత్ర - బిరుదములు ) అముద్రితం.

తాళపత్రప్రతి. ఆచార్య బిరుదు రాజు రామరాజు గారి దగ్గర వుంది.

8. దేవాంగ చరిత్ర (పద్యరకావ్యం) దీని లిఖిత ప్రతి ఆంధ్ర సాహిత్య పరిషత్ పుస్తక భాండాగారంలో వున్నట్లు ఆంధ్ర వాఙ్మయ సూచికలో పేర్కొన బడింది ( 1929)

9. దేవాంగ పురాణము ( వచనం ) లిఖిత ప్రతి - శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనా సంస్థ; తిరుపతి

10. నందన చక్రవర్తి చరిత్ర లిఖిత ప్రతి. వివరాలకు : A Treatise on Nandavariks (Page No: 21) by R. Viswanatha Rao, published by : Nandavarika Sangham. Nandavaram - 1986.

11. నందవర గ్రామ ప్రశంస ( వచనం ) : తాళపత్ర ప్రతి. ఆంధ్ర సాహిత్య పరిషత్ పుస్తక భాండాగారము - కాకినాడ.

12. నందవర బ్రాహ్మణుల వృత్తాంతము. లిఖిత ప్రతి. వివరాలకు :

A Treatise on Nandavariks (Page-21) by R. Viswanantha Rao. Published by : Nandavarika Sangham Nandavaram 1986.

13. నందవర వృత్తాంతము. లిఖిత ప్రతి. వివరాలకు చూడు:'వ్యాసత్రయి' వైద్యం వేంకటేశ్వరాచార్యులు; ప్రచురణ : నందవరీక సంఘం, నందవరం 1988.

14. "నందవరీక ప్రశంస". (తాళపత్ర ప్రతుల నుండి సేకరించి ప్రచురించబడింది).

సంపాదకుడు : వైద్యం వేంకటేశ్వరాచార్యులు. ప్రచురణ : నందవరీక సంఘం, నందవరం 1992

15. నందవరీక గోత్రాదికము. వివిధ విషయాత్మక సంకలన తాళపత్ర ప్రతి. వైద్యం వారి అక్షరార్చన గ్రంథాలయం. కర్నూలు.

16. నందవరీక వృత్తాంతము, నందమహారాజు వంశావళి, రాయన మంత్రి భాస్కర చరిత్రములో ముద్రితం.
సంపాదకులు : కుంటుపల్లి సోమయ్య,

17. మూల స్తంభనము ( తెలుగు తాత్పర్యం కలదు )

18. యమ్మనూరి చౌడేశ్వరీ త్రింశన్నామలిక. తాళపత్ర ప్రతి. వైద్యం వారి అక్షరార్చన గ్రంథాలయం. కర్నూలు.

19. శ్రీ చౌడేశ్వరి పాటలు, దండకము, ఖడ్గ పదాలు.

20. శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము (జ్యోతి ఆరాధన పదములు) అనే పుస్తకంలో ముద్రితం.
బాలాజీ ప్రింటర్స్ ప్రొద్దుటూరు. (ముద్రిత సంవత్సరం పేర్కొలేదు)

## 2. 2. 2. కర్తృత్వం తెలిసిన వాఙ్మయం

1. అత్తలూరి పాపకవి : చౌడేశ్వరీ విలాసము ( ఈ గ్రంథాన్ని గురించి గుమ్మరాజు రామకవి తాను రచించిన శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము. పీఠిక పుట ii లోను. రాయసం విశ్వనాథరావు తాను రచించిన A Treatatise on Nandavariks (P.20) లోను తెలిపారు.

2. అప్పరాజు నరసకవి : చౌడేశ్వరీ విలాసము ( ఈ గ్రంధాన్ని గురించి గుమ్మరాజు రామకవి తాను రచించిన శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము. పీఠిక పుటు ii లోను. రాయసం విశ్వనాథరావు తాను రచించిన A Treataise on Nandavariks (P.20) లోను తెలిపారు.

3. కగ్గల్లు సుబ్బరత్నం : ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర ( ఇందులో శ్రీ చౌడేశ్వరీ అష్టోత్తర శత నామావళి, ఆది పరాశక్తి శ్రీ చౌడేశ్వరీ దండకము శ్రీ చౌడేశ్వరీ దేవి స్తోత్రము, శ్రీ చౌడేశ్వరీ దేవి సూక్తులు శ్రీ నందవరీకుల పదమూడు గోత్రముల ప్రవర కాండ అనేవి కూడా అదనంగా ఉన్నాయి).
ముద్రితం. 1994. లేపాక్షి ఆర్ట్ ప్రింటర్స్, హిందూపురం.

4. కట్టా అచ్చయ్య : శ్రీ చౌడేశ్వరీ శతకము. 1920 ముద్రితం.

5. కడెం వెంకట సుబ్బారావు : దేవల మహర్షి చరిత్ర ( దీనికే వచన దేవాంగ పురాణము అని కూడా నామాంతరం. ముద్రితం. ప్రప్తిస్థానం: పందిళ్ళ పల్లి, చీరాల, ప్రకాశం జిల్లా

6. కలువకుంట కృష్ణమాచార్య : శ్రీ చౌడేశ్వరీ స్తోత్రము. ముద్రితం 1985. ప్రచురణ : శ్రీ హనుమజ్జ్యోతిషాలయం, మెట్‌పల్లి; కరీంనగర్ జిల్లా.

7. కోటి రామస్వామి : చౌడేశ్వరీదేవి మహాత్మ్యము (ద్విపద) ( వివరాలకు చూడు "వ్యాసత్రయి" పుట 7 కర్త : వైద్యం వేంకటేశ్వరాచార్యులు. ప్రరణ: నందవరీక సంఘము, నందవరం 1988 )

8. గుమ్మరాజు రామకవి : శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము ( పద్య కావ్యం) ముద్రితం. బ్రిటానియా ముద్రాక్షరశాల. మదనపల్లె 1935. (ఇది ద్వితీయ ముద్రణం కూడ అయినది )

9. గుర్రం సరవయ్య : " శ్రీ చౌడేశ్వరీ ఆనందపాటలు" ప్రకాశకులు : తొగట వీరుల భక్త మండలి. ముదిరెడ్డి పల్లి P.o. హిందూపురం తాలూకా. అనంతపురం జిల్లా. 1984 ముద్రితం. ( ఈ పాటలు 1984కు పూర్వ శ్రీ చౌడేశ్వరీ పూజా విధానము (జ్యోతి ఆరాధన పదములు ) అనే పుస్తకంలో కూడ ముద్రితమైనవి. అఖిల భారత తొగట వీరుల సంస్మరణ సంచికలో కూడ ఈ పాటలు కొన్ని ముద్రితం "శ్రీ చౌడేశ్వరీ కీర్తనలు" అనే పేరుతో ఈ పాటలు 1929కి పూర్వం ముద్రితం వివరాలకు చూడు. వ్యాసత్త్రయి (పుట 8) : వైద్యం వేంకటేశ్వరాచార్యులు.

10. గోటూరి వేంకటాచల శర్మ : శ్రీ చౌడేశ్వరీ గీత మాలిక (సీస పద్య శతకము) 1972 ముద్రితం. శేషాద్రిపురం - బెంగుళూరు- 20. వివరాలకు చూడు: వ్యాసత్రయి : వైద్యం వేంకటేశ్వరాచార్యులు.

11. గోపానంద నాథులు : శ్రీ నందవరము చౌడేశ్వరీ చరిత్ర ( వచనం ) ముద్రితం. కీర్తి ఆఫ్‌సెట్ ప్రింటర్స్. తిరుపతి . 1996

12. గోపాలుని సుబ్బరామకవి : చౌడేశ్వరీ మహాత్మ్యము ( పద్యకావ్యం ). ముద్రితం. తాడిపత్రి దేశబంధు ముద్రణాలయం 1931.

13. గోమేధికం శంకర స్వామి : దేవాంగ పురాణము ( సంస్కృత గ్రంథానికి టీకా తాత్పర్యాలు)

ముద్రితం. ( వివరాలకు చూడు "వ్యాసత్రయి" - పుట 9 ), వైద్యం వేంకటేశ్వరాచార్యులు.

ప్రచురణ : నందవరీక సంఘం నందవరం. 1988)

14. చెన్నే కొత్తపల్లి వేంకటకృష్ణకవి : శ్రీ చౌడేశ్వరులు ( పద్య కావ్యం)

ప్రథమ ముద్రణ : 1916 ద్వితీయ ముద్రణ : 1987 by నందవరీక సంఘం, నందవరం.

15. తిరుపతి కవి : శ్రీ చౌడేశ్వరీ దేవీ పురాణము ( పద్య కావ్యం )

ముద్రితం. జ్యోతి ప్రింటింగ్ ప్రెస్; జమ్మల మడుగు, కడప జిల్లా

( ముద్రిత సంవత్సరం పేర్కొనలేదు )

16. తూము చెర్ల అనంతశంకరరావు : శ్రీ చౌడేశ్వరీ జ్యోతి ( ముద్రితం )

ప్రకాశకులు : లలితా & కో ఏలూరు. 1951 శ్రీ చౌడేశ్వరీ నక్షత్రమాల

( ముద్రితం) ప్రచారకులు : అఖిల నందవరీక మహాజన సమితి : కర్నూలు. 1951

17. తొగటవీర లక్ష్మణ కుమార్ : శ్రీ వీర చౌడేశ్వరి. గుంతకల్లు.

18. దంతము రాజు సుబ్రహ్మణ్య శర్మ : నందవరీకుల ఇలువరుస జాబితా

ప్రచురణ : నందవరీక సంఘము, నందవరము 1985

19. ధరణి రామచంద్రరావు :

కర్నూలు మండల చరిత్ర సరస్వతి ముద్రణాలయం, పత్తికొండ 1936.

20. నన్నయ భట్టు : చాముండికా విలాసము ( పద్యకావ్యం ). ముద్రితం 1916. చంద్రమౌళీశ్వర ముద్రణాలయం. కర్నూలు. ఈ గ్రంథమే "చౌడేశ్వరీ విలాసము" అనే పేర లికిత ప్రతులు లభిస్తున్నాయి. పేరు భేదమే కానీ చాముండికా విలాసము - చౌడేశ్వరీ విలాసమునకు యథాతథమైన నకలు. ( వివరాలకు చూడు వకుల చరిత్ర మొదటి భాగం "నన్నయ భట్టు" కందుకూరి వీరేశ లింగం పంతులు )

21. నందవరం పెద్దామాత్యుడు : విప్రవంశము 1898 ముద్రితం.

( వివరాలకు చూడు "వ్యాసత్రయి" (పుట-9)

కర్త : వైద్యం వేంకటేశ్వరాచార్యులు.

ప్రచురణ : నందవరీక సంఘం, నందవరం 1988)

22. నాగెండ్ల రామయ్య : నందవరము చౌడేశ్వరీదేవి శతకము

ప్రథమ ముద్రణ : 1969,

ద్వితీయ ముద్రణ 1986 "తొగట వీర క్షత్రియ" ( పత్రికల సంచికలు)

23. పామిశెట్టి వేంకటేశం వీరుడు : శ్రీ చౌడేశ్వరీ పురాణము ( వచనం )

ఆనంద ప్రెస్. మద్రాసు 1937

24. పింజల సోమశేఖరరావు : దేవాంగ పురాణము ( పద్యకావ్యము ) దేవల మను బ్రహ్మ దేవల మహర్షి ( నాటకము శ్రీ చౌడేవ్వరీ విలాసము శ్రీ చౌడమాంబ తారావళి. సారస్వత నికేతన ప్రింటింగ్ ప్రెస్, వేటపాలెం 1961

25. పి. సి. చిన్నస్వామి : శ్రీ చౌడేశ్వరీ స్తోత్రము - ముద్రితం ( వివరాలకు చూడు "వ్యాసత్రయి" పుట

26. పురాణం సూర్య నారాయణ తీర్థులు : దేవాంగ పురాణము ( వచనం ) ముద్రితం 1913 ( వివరాలకు చూడు : వ్యాసత్రయి వైద్యం వేంకటేశ్వరాచార్యులు ప్రచురణ : నందవరీక సంఘం, నందవరం.

27. బొమ్మి శెట్టి పుల్లయ్య : జ్యోతి చేయు విధానం ( వ్యాసం ) తొగట వీర క్షత్రియుల చరిత్ర ( వ్యాసం ) నందవరం చౌడేశ్వరి మహాత్మ్యము ( వ్యాసం) ( పై మూడు ( సుదీర్ఘ ) వ్యాసాలు అఖిల భారత తొగట వీరుల సంస్మరణ సమ్మేళన సంచిక )

28. భద్రకవి లింగకవి : దేవాంగ పురాణము ( ద్విపద )

29. మల్లంపల్లి సోమశేఖర శర్మ : నందన చక్రవర్తి ( వ్యాసం ) విజ్ఞాన సర్వస్వము - 4 వ సంపుటము ప్రచురణ తెలుగు భాషా సమితి 1961.

30. మాచవరం పాపనామాత్యుడు : నందవర చరిత్ర ( పద్య కావ్యం )

లిఖిత ప్రతులు కాగితం : తాళపత్ర ప్రతి :

31. మేడవరం చెన్నకేశవ శాస్త్రి : శ్రీ చౌడేశ్వరీ మమాత్మ్యము

ఈ కావ్యము ముద్రితమైనట్లు " ప్రకాశం జిల్లా రాయల సీమ కవులు'

' రచనలో పేర్కొనబడింది.

32. రంగయామాత్యుని రామకృష్ణకవి : చాముండికా విలాసం ( పద్యకావ్యం )
చంద్రమౌళీశ్వర ప్రెస్ - కర్నూలు - 1914

33. లంకా వెంకప్ప శాస్త్రి : శ్రీ నందవర చౌడేశ్వరీ మహాత్మ్యము
ప్రచురణ . నందవరీక సంఘము, నందవరము. 1984

34. వైద్యం వేంకటేశ్వరాచార్యులు : వ్యాసత్రయి
ప్రచురణ : నందవరీక సంఘము, నందవరము 1988.
నందరాజు (వ్యాసం) అముద్రితం.

## 2. 3. ఆంగ్లం

1. Thirston Edgar : Csastes and Tribes of Southren India vol I, and Vol II and Vol III ( Nandavarika, Deveanga Thogata )
Reprint . Cosmo publishers, Delhi.
2. Rayasam Viswanatha Rao : A Treatise on Nandavariks
Published by : Nandavarika Sangham Nandavaram 1986.

## 2. 4. మరాఠీ

నందవరం కైఫీయతు

మోడీ లిపి

కాగిత ప్రతి డి. నెం : 103


ప్రాచ్య లిఖిత గ్రంథాలయం. మద్రాసు.

## 2. 5. కన్నడ


అఖిల కర్ణాటకతొగట వీరర మమా సమ్మేలన స్మరణ సంచిక - 1973

# ౩. చిత్రపటాలు


3.1 ప్రపంచ చిత్రపటం – చౌడేశ్వరి ఆలయాలు



3.2. భారతదేశ చిత్రపటం - చౌడేశ్వరి స్థలపురాణంతో సంబంధం ఉన్న స్థలాలు.




3.3 కర్ణాటక రాష్ట్ర చిత్రపటం - చౌడేశ్వరి ఆలయాలు వుండే జిల్లాలు





ఈ గుర్తులు వుండే జిల్లాలలో చౌడేశ్వరి ఆలయాలు వున్నాయి

3.4 ఆంధ్ర ప్రదేశ్ చిత్రపటం - చౌడేశ్వరీ ఆలయాలు వుండే జిల్లాలు





ఈ గుర్తులు వుండే జిల్లాలలో చౌడేశ్వరీ ఆలయాలు వున్నాయి.

3.5 చౌడేశ్వరీ ఆలయాలు ఎక్కువగా వుండే రాయలసీమ చిత్రపటం



3.6 అనంతపురం జిల్లా చిత్రపటం – చౌడేశ్వరి ఆలయాలు




ఈ గుర్తువుండే తాలూకాల్ చౌడేశ్వరి ఆలయాలు లేవు


3.7. కడపజిల్లాచిత్రపటం_చౌడేశ్వరీ ఆలయాలు




3. 8. కర్నూలుజిల్లా చిత్రపటం - చౌడేశ్వరీ ఆలయాలు



3.9 చిత్తూరు జిల్లా పటం - చౌడేశ్వరి ఆలయాలు.




3.10 బనగానిపల్లె తాలూక చిత్రపటం - చౌడేశ్వరిస్థలపురాణసంబంధంగా చారిత్రకంగా నందవరంతోసంబంధంవుండేగ్రామా



# 4. ప్రాచ్య లిఖిత ప్రతులు


4.1 తాళపత్ర గ్రంథాలు:

మాచవరం పాపనామాత్య విరచిత
'నందవర చరిత్ర' తాళపత్ర ప్రతిలోని కొన్ని తాటాకుల నకళ్ళు




ACC NO. 5608 - Call No T-3-172. ఆంధ్రప్రదేశ్ ప్రాచ్య లిఖిత గ్రంథాలయం-హైదరాబాదు

మొదటి ఆకు మొదటివైపు




రెండో ఆకు మొదటివైపు




చౌడేశ్వరి కథ (తాళపత్రప్రతి-ద్విపద)

ఆర్.నెం:994

శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనా సంస్థ- తిరుపతి



తాటాకు మొదటి వైపు




తాటాకు రెండవ వైపు

శ్రీ చౌడేశ్వరి దండకము - తాళపత్ర ప్రతి; ఆర్.నం: బి.1056

శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనా సంస్థ - తిరుపతి ; చిత్తూరు జిల్లా.

4.2 కాగిత ప్రతి గ్రంథం:




మాచవరం పాపనామాత్య విరచిత 'నందవరచరిత్ర' (1వపుట)
కాగిత ప్రతి - డి.నెం: 538
ప్రాచ్యలిఖిత గ్రంథాలయం - మద్రాసు

## 4.3.2. కైఫీయతులు - తెలుగులిపి

[illegible]

నందవరం కైఫీయతు (పుట-13) Vol No: 149
A.P. STATE ARCHIVES - TARANAKA, HYDBRABAD

# 5. ముఖాముఖి



శ్రీ శ్రీ శ్రీ గోపానందనాథులు నందవరీకి, జ్ఞాన వయో వృద్ధులు, శ్రీ చండీనవశతి మంత్ర మాలా ప్రచారకులు, సంప్రదాయాభిజ్ఞులు, శ్రీదేవి తత్త్వాన్ని ఎరిగినవారు. నందవరీకుల పూర్వచరిత్రను బాగా పరిశోధించిన వారు 'శ్రీ నందవర చౌడేశ్వరీ చరిత్రను' రచించారు. నా సిద్ధాంత రచన ప్రారంభపు రోజులలో వీరితో ముఖాముఖి చర్చలు జరుపడమైంది. వీరి సమాధానాలు అనేక సందేహాలను తీర్చాయి - వీరిని తేది 14.11.1995 నాడు ఇంటి నెంబరు : 18.1.33, కపిలతీర్థం రోడ్ - తిరుపతిలో సందర్శించడమైంది. వీరి సమాధానాలు తరువాతి పుటలో ఇవ్వడమైంది.

**- పరిశోధకుడు**

## 1. "చౌడేశ్వరి" అనే పేరుకు మీరు చెప్పే భాష్యం ఏమిటి ? ఆమె తత్త్వ మేమిటి ? ఆమె ఆరాధనా విశేషాలేమిటి ?

- సృష్టిలోని సకల, అండజ, పిండజ, స్వేదజ, ఉద్భిజ్జములైన స్త్రీ మూర్తులందరూ దేవీ స్వరూపములే, శ్రీ లలిత, త్రిపుర సుందరి. చండి, కాళి, గౌరీ, మహాలక్ష్మి, మహా సరస్వతీ ఇత్యాది పేర్లతో ఆ జగన్మాత వ్యవహరింప బడుతుంటుంది. ఆమెకు గల వివిధ రూపాలు, నామములు చూచి అవి విభిన్న తత్త్వము లైనవిగా భావించుట అజ్ఞానము. ఈ విధంగా లలిత వేరు, చండి వేరు, కాళి వేరు, గౌరి వేరు అనే దురాచారమును ఖండిస్తూ శ్రీదేవి పూర్ణతత్త్వమును సమయాచార పరంగా బోధించే "శ్రీదేవీ మహాత్మ్యము - చండీ నవశతి మంత్రమాల" ప్రచారము చేయుటం జరుగుతున్నది. దేవీ మూల తత్త్వము తెలిసి కొనేందుకు జిజ్ఞాసువులకు ఆ గ్రంథము అజ్ఞాన ధ్వాంత దీపిక. అఖండ అద్వితీయ అయిన ఆ దేవి చ + అముండ = చాముండ - వేద వేద్య. ఆమెయే కానీ విప్రుల చేత ఆరాధింప బడినది. వారి ననుసరించి జ్యోతిగా తరలి వచ్చి శ్రీ చౌడేశ్వరిగా అవతరించినది.

మన శరీరంలో గల నవ రంధ్రములలోని దైన బ్రహ్మరంధ్ర స్థానము శిరస్సు. దానినే సహస్రారమని బిందుస్థానమని వ్యవహరిస్తారు. ఆ స్థానములో శివ + శక్తి సామరస్యంగా, లింగ భేద రహితంగా వెలుగొందునది, స్వయం ప్రకాశమైనది, ఆదిపరాశక్తి. ప్రథమతః శరీరంలోకిక బ్రహ్మ రంధ్రం నుండి ప్రాణ శక్తిగా ఆ జగన్మాత ప్రవేశిస్తుంది. కాబట్టి ఆ స్థానమునకు బలము చేకూర్చే క్రియలు ప్రసవానంతరము పాటిస్తారు. ఆ బ్రహ్మ రంధ్ర స్థానములోనే ఉపనయన వివాహాది శుభ కార్యాలలో జీలకర్ర బెల్లం శుభముహూర్త సమయంలో ఉంచుతారు. అటువంటి ప్రధానమైన బ్రహ్మ రంధ్రమును "చూడ" అని వ్యవహరిస్తారు. ఆ చూడా స్థాన గతమైన ఆది

పరాశక్తికే " చూడాంబ ", "చూడేశ్వరి" అని నామములు. చూడ = బ్రహ్మరంధ్ర స్థానము ( పాపటి), ఈశ్వరీ = దేవి = చూడేశ్వరీ శబ్ద వాచకము. చూడస్య సంబంధేతి చౌడః - చూడ + ఈశ్వరి సామరస్యం వా చౌడేశ్వరీ = అలాగే రుద్ర - రౌద్ర, శ్రుతి - శ్రౌతి, ముని - మౌని, బుద్ధ - బౌద్ధ. ఉప - ఔప, శుక్తి - శౌక్తి, శూర - శౌర ఇత్యాదులెన్నో ప్రయోగాలున్నవి. శ్రీ చౌడేశ్వరీ శబ్దోత్పత్తిని గురించి అనగా ఆది పరాశక్తికన్నా భిన్నమైనది. కేవలము ఒక గ్రామము దేవత, కుల దేవత, క్రూర శక్తి అన్న భావ సంకరము ప్రబలిపోయింది. లలితా సహస్ర నామములోని "కౌళమార్గ తత్పర సేవితా', ' సవ్యాప సవ్యమార్గస్థా' 'దక్షిణా దక్షిణారాధ్యా' ఇత్యాదులకు వామాచార పరమైన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ పండితులు కూడ దేవి అనగా వామాచార పంగా పూజింప బడేది అని భావిస్తున్నారు.

శ్రీదేవి ఆరాధనలో పరుమండలార్చనలోని శ్రీ చండి కేశానంద నాథనామము - శ్రీ చౌడేశ్వరీ నామము జగన్మాత పరమైనదేగాని మరొకటి కాదు.

'చూడ' శబ్దమునకు నెమలి-జుట్టు అని కూడ అర్థము. భగవానుడైన శ్రీ కృష్ణునికి సహజముగా శిరస్సున నెమలి జుట్టు ఉద్భవించినది. అందుకే ఆయన 'శిఖిపింఛ మౌళి'

శ్రీదేవి అర్చనా విధిలో చూడామణినిన అలంకరించట సంప్రదాయములోని భావనా విశేషము. అందుచేత ఆ చూడాస్థాన గతమైన ఆది పరాశక్తియే చౌడేశ్వరి అని ఆ బ్రహ్మ తేజాన్ని ధ్యానించి దర్శించి ఆరాధించి తరించిన వారే మహనీయులైన నందవరీకులు. మహా పండితులైన వారు ఆనాడు దర్శించి స్వీకరించిన ఆనామమును గురించిన తర్జన భర్జనలు అప్రస్తుతము లనక తప్పదు. (ఆరణము ఆ వంశ పురుషుల కన్నా పాండిత్యము ప్రదర్శింపగలవారు ఈనాడు, ఏనాడు ఉండరు. ఉండబోరు. )

## 2. నందరాజు నందవరాన్ని కాశీ విప్రులకు అగ్రహారంగా దానం చేసిన కాలం ఏది ?

- యుధిష్ఠిరశకము 980కి సమమైన విళంబి నామ సంవత్సర చైత్రబహుళ అమావాస్య సూర్యోపరాగ మహాపుణ్య కాలంలో కాశీక్షేత్రములోని మణి కర్ణికా ఘట్టములో నందవర్గ్రారహారాన్ని శ్రీ మద్విశ్వేశ్వర మహాదేవస్వామికి అర్పితముగా శ్రీ చాముండా మహాశక్తి సాక్షిగా ఆ విప్రులకు ధారపోసినట్లు చరిత్ర తెలుపుతున్నది.

శ్లో॥ వ్యోమేబనవ ( 980 ) సంఖ్యాబ్దౌ వ్యతేతేస్మిన్కతాయుగే
కాశికా వాస విప్రేభ్యో నందోనందపురం దదా ॥
శ్లో॥ యుధిష్ఠిక శకే భూమౌ వ్యోమేభ నవ వత్సరే
వర్తమానేతు విప్రేభ్యో నందో నందపురం దదౌ ॥

పాశ్చాత్య సంస్కృతీ వైభవపు మత్తులో జోగుతున్న ఈ నాటి చరిత్ర కారులకు పై శక నిర్ధారణ అంతు పట్టని సత్యం. ఇప్పుడు క్రీ.శ. 1995-96 సరియగు శాలివాహన శకము 1917, కలియుగ వత్సరము 5096 - కాబట్టి నందవరాగ్రహారం దానమిచ్చి ఇప్పటికి 4116 వత్సరాలు గడిచినవి. ప్రతిదానికీ ఋజువుంటే గానీ నమ్మము అనే పాశ్చాత్య నాగరికతా వ్యామోహంలోవున్న నేటి వారికి తమ స్వంత తండ్రిని తండ్రి అని ఆయన నిరూపించు కోనిదే నమ్మరు. కాని నేటి ప్రసిద్ధ బాబాలు చేసే, చెప్పే గారడీ మాటలు నమ్ముతారు. కనుక పై విషయాలు ఋజువు పరచేందుకు మరల శ్రీ చౌడేశ్వరీయే రావలసి వున్నదేమో !

## 3. నందవరం చౌడేశ్వరీ దేవ స్థానం వారికి తదితర దేవీ ఆరాధకులకు మీరిచ్చే సూచనలు, సలహాలు ఏమిటి ?

- శ్రీ చౌడేశ్వరిని క్రూర శక్తిగా కాకుండ ఆది పరాశక్తి అయిన జగన్మాతగా భావించాలి. శ్రీ చౌడేశ్వరి అవతరణకు ప్రధాన కారకులు నందవరీకులు. దేవి స్వర్ణ విగ్రహంగా అవతరించిన మంటపము తెరిపించి అందులో మంగళకరమైన శ్రీ చౌడేశ్వరీ మూర్తిని శ్రీ చక్ర సహితంగా ప్రతిష్టింప జేసి వేదోక్త విధానంగా పూజలు నిర్వహించే ఏర్పాటు చెయ్యాలి. అక్కడే శివ ప్రతిష్ఠ జరిపి తాంత్రిక పూజల వల్లకాలుష్యమైన ఆలయమునకు సంప్రోక్షణలు జరిపి వృద్ధి చెయ్యాలి. శ్రీ చౌడేశ్వరి ఏ ఒక్కరి కుల దేవతగా భావించరాదు. ఆమె శ్రీ విశాలక్షి. జగన్మాత వేదోక్త పూజల నుద్ధరింప జేసి సమయ మతాను సారంగా చండి నవ శతి పారాయణ హోమాదులు, శ్రీ చక్రార్చనలు నందవరంఓ నిర్వహింప జేయాలి. ఒకనాడు తమ పాండితీ ప్రతిభలతో నందవరమును శోభాయమానంగా చేసారు నందవరీకులు. తిరిగి ఈనాడు సత్సంప్రదాయపు పూజలతో శ్రీ చౌడేశ్వరీ అనుగ్రహం వల్ల దేశమంతా సస్య శ్యామలంగా మారి ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్ల గలరు.

సర్వేజనాః సుఖినోభవంతు.



డాక్టర్ కె. కె. రామన్ D.A.SC, M.I.C.A: F.I.C.A గారు "శ్రీపతి దర్పణ" కర్త. మాల్దీవుల విశ్వవిద్యాలయం వారు జ్యోతిర్గణిత శాస్త్ర రంగంలో వీరు చేసిన సగణ్యమైన సేవలకు ఆనవాలుగా గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసి సత్కరించారు. వీరిని 11. 6. 96 తేదీన నంద్యాలలోని వారి నివాసం "శారదా నిలయం" ( 3125) లో నందరాజు కాల నిర్ణయాన్ని గురించి సంప్రదించడమైంది.

**పరిశోధకుడు.**

శ్లో॥ వ్యోమేభరంధ్ర సంఖ్యాబ్దే వ్యతీతేస్మిన్ కలౌయుగే ।
కాశికావాస విప్రేభ్యో నందోనందపురం దదౌ ॥

శ్లో॥ యుధిష్ఠిరశకే భూమౌ వ్యోమేభ నవ వత్సరే ।
వర్తమానేతు విప్రేభ్యోనందో నందపురం దదౌ ॥

శ్లో॥ విళంబినామాంకిత వత్సరేమధె
సూర్యోపరాగే మణికర్ణికాయాం ।
మహీసురేభ్య శ్శుభమగ్రహారం
నందో నందపురం మహీశః ॥

రామన్‌గారూ ! పై శ్లోకాల ఆధారంగా నందరాజు కాలాన్ని జ్యోతిర్గణితరీత్యా నిర్ణయించండి -

I కలియుగాది 980 సంవత్సరము సూర్య గ్రహణము నాడు నందరాజులు మణికర్ణికా కాశికా విప్రులకు నందవరమును అగ్రహారముగా దానమిచ్చిరి.

II యుధిష్ఠర శకాది 980 సంవత్సరము సూర్య గ్రహణము నాడు నందరాజులు కాశికా విప్రులకు నందవరమును అగ్రహారముగా దానమిచ్చిరి.

పై శ్లోకముల ఆధారముగా సంప్రదాయకులు నేటికి ( 1996) 4116వ సంవత్సరముగా నిర్ణయించిరి.

చారిత్రకులు నందరాజుల వంశ వృక్షము రీత్యా క్రీ.శ. 1059 ( శాలివాహన శకము 980 శ్లోకో పదిష్ట సంఖ్యగా నిర్ణయించిది. క్రీ.శ 1059 ఫిబ్రవరి 15వ ఏతదీ శతభిషా నక్షత్రము శ్రీ విళంబి నామ సంవత్సర మాఘ బహుళ అమావాస్య సోమవారము సూర్య గ్రహణముగా చారిత్రకులు నిర్ణయించిరి.

1. జ్యోతిర్గణిత రీత్యా 1059వ సంవత్సరము 1058-59వ సంవత్సరము విళంబి నామ సంవత్సరమగును. 1958 విళంబి నుండి 60 సం॥ కొకసారి వచ్చు గనిత రీత్యా 1059 సంవత్సరము విళంబి యగును.
2. మాఘ బహుళ 30 నాడు సూర్య గ్రహణము జరిగినదనగా కుంభములో రాహుస్థితి రవిచంద్ర స్థితి ఉండవలెను - రాహువు 18 సంవత్సరాలకు భగణము ( ప్రకారములు గుణించగా రాహు కుంభ స్థితి కల్గును. సూర్యగ్రహణము కావున చంద్ర స్థితి కుంభములో శతభిషా నక్షత్రమున నుండును.
3. 13.6.96 గురువారమగుటచే 14.2.1059 గణిత రీత్యా సోమవారమైనది. స్థూల మార్గమున పరిశీలించగా 1059-2-15వ తేది విళంబి మాఘ బహుళ 30 సోమవారము శతభిషా నక్షత్రముగా నిశ్చితము.

II. సంప్రదాయ కాల నిర్ణయము విళంబి సూర్య గ్రహణము.

1. కల్యాది 980వ సంవత్సరము విళంబి యగును. కల్యాది ప్రారంభం ప్రమాది కావున 961వ సంవత్సరము ప్రమాదియగును. ఈ ప్రమాది నుండి 20వ సంవత్సరము విళంబి యగును.
2. సూర్య గ్రహణ విషమున రాహు స్థితి తులాంత్యమున నుండుటచే కార్తీక బహుళ అమావాస్య సోమవారము అగును కానీ మాఘ - బహుళ 30 సోమవారము శతభిషా నక్షత్రము కాదు.

3. పరిశోధకులు మాఘ మాసము కార్తీక మాసములను వైవిధ్యముగా చెప్పుటే కాక చైత్రమాసమును కూడా వ్యక్తపరచిరి.

4. చైత్ర మాసము సందేహాస్పదము -

## గణితము

వివరణ . రాహుకేతులు. 18 సం॥ ఒకసారి భగణమును చుట్టుదురు. ఆ వృత్తి, వారము 7 రోజులు, ఆ వృత్తి సంవత్సరములు 60 ఆ వృత్తి తిథి 30 ఆ వృత్తి చాంద్ర నెల 27 1/4 దినం

సంవత్సరం - 365 1/4

నక్షత్రము - 27 ఆవృత్తి

మాఘ బహుళ అమావాస్య గ్రహణము

కుంభస్థ రా - సూ - చం -

కార్తీక బహుళ అమావాస్య - గ్రహణం

వృశ్చికారంభ తులాంత్య

రా - ర - చం.

# ౬. పరిశోధకునితో

## డా॥ టి.జి.ఆర్ ప్రసాద్ గారి

ఇంటర్వ్యూ



లబ్ధ ప్రతిష్ఠుడైన బాల కథా రచయిత. సాహిత్యాభిమాని. నిరంతర పరిశోధనా పారిశ్రామికుడు మిత్రులు డా॥ టి.జి.. ఆర్. ప్రసాద్, ఉత్తమ అధ్యాపకుడైన వారిని ఈ పరిశోధన సంశ్లేషణ, విశ్లేషణల్లో సహకారం కోసం అప్పుడప్పుడు సంప్రదించడమైంది.

ఈ అనుబంధాన్ని పురస్కరించుకొని వారు ఈ సిద్ధాంత రచన పూర్తి కావస్తున్న తరుణంలో కేవలం సాధారణమైన ఆసక్తితో కొన్ని ప్రశ్నలు వేశారు.

ఈ సిద్ధాంత గ్రంథాన్ని చదివే సహృదయునిలో ఈ పరిశోధన మౌలిక తత్త్వం, అస్తిత్వం, ప్రయోజనం. సామాజిక జన జీవనంలో దీనికి వుండే స్థానం గురించి కలిగే అనేక సందేహాలకు సమాధానంగా కూడా వుంటుందనే ఉద్దేశ్యంతో వారికినేనిచ్చిన సమాధానాలను ఇక్కడ పొందు పరచడమైంది.

**- పరిశోధకుడు**

1.. **మీరు ఎన్నుకొన్న పరిశోధనాంశం ఏమిటి ?**

- " తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరీ దేవి చరిత్ర".

2. **సాధారణంగా ఇలాంటి పరిశోధనల్ని చేపట్టేటప్పుడు "తెలుగులో చౌడేశ్వరీదేవి సాహిత్యం" అని ఎన్నుకొంటారు కదా! మీరు అందుకు భిన్నంగా "తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరీ దేవి చరిత్ర" అని చారిత్రక అంశానికి ప్రాధాన్యత యిస్తూ ఎందుకు ఎన్నుకోవడం జరిగింది ?**

- మీరన్నట్టు మొదట "తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరి" అనే అంశం మీదే పరిశోధన చేయాలనుకున్నాను. కాని కాకతాళీయంగా దరఖాస్తులో అంశం " తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరీ దేవి చరిత్ర" అని రాయటం జరిగింది. పరిశోధన తొలిదశలో ఈ శీర్షికను సవరించాలని కూడా నేను, మా పర్యవేక్షకులు డా॥ చిట్రాజు గోవిందరాజు గారు అనుకున్నాము. కాని పరిశోధనలో ముందుకు పోయే కొద్దీ, సిద్ధాంత వ్యాసం ఒక రూపం దిద్దుకునే దశలో యాదృచ్ఛికంగా జరిగిన ఈ పొరపాటే ఒక వరంగా పరిణమించింది.

3. **ఈ విషయం మీద పరిశోధన చేయాలన్న ఆసక్తి మీకు ఎప్పుడు, ఎలా కలిగింది? ప్రేరణలు ఏవి ?**

– జానపదుల మౌఖిక ప్రసారంలో ఉండే చౌడమ్మ పాటలు, భజనలు, జానపద నృత్యాలు మొదలైన వాటిఓ పాల్గొన్న ప్రత్యక్ష అనుభవం, చౌడేశ్వరీ దేవి మీద వెలసిన సాహిత్యంపై ఉండే అభిరుచి, అభినివేశం; చౌడేశ్వరీ దేవి భక్త సంఘాలతో నాకుండే సాన్నిహిత్యం, నందవర గ్రామంతో, గ్రామ పెద్దలతో వుండే పరిచయాలు - పరిశోధనా విషయంలో లభించే సంబంధిత విషయ పరిజ్ఞానం వుండే మీ వంటి మిత్రుల ప్రోత్సాహం - నన్ను ఈ పరిశోధనకు ప్రేరేపించాయి.

4. **ప్రపంచం శాస్త్ర సాంకేతికరంగాల్లో శరవేగంతో బహు ముఖంగా విస్తరిస్తోంది కదా ! అలాంటప్పుడు ఇలాంటి కాలం చెల్లిన అంశాల మీద పరిశోధన చేయడం వల్ల ఈ సమాజానికి ప్రత్యేకించి వొరిగేదేమిటి ?**

- ఈ ప్రశ్న కేవలం ఈ ఒక్క పరిశోధనకు మాత్రమే సంబంధించినదని నేను అనుకోవడం లేదు. ఇది యావత్కళలు, సాహిత్యం, తత్వం లాంటి

అన్ని రకాల మానవీయ శాస్త్రాల వునికినే ప్ర . కేవలం Empirical Values లో కొలిస్తే జీవితాన్ని తూచలేము.

5. **ఈ పరిశోధన జరుగక పోతే తెలుగు పరిశోధనా రంగానికి వచ్చి వుండే లోటు ఎలాంటిదంటారు ?**

– విశ్వ సాహిత్యానికి మతం, భక్తి భావనలు అనాదిగా చోదక శక్తులుగా వుంటూ వస్తున్నాయి. మత భావనలో దేవీ ఆరాధన అవిభాజ్యమైన అంశం. శక్తి కథా చక్రంలో చౌడేశ్వరీ దేవి చరిత్రకు ఓ విశిష్ట స్థానముంది. ఎంతోమందికిక స్ఫూర్తిని కలిగిస్తూ కళారూపాలు, సాహిత్యం, తదితర సాంస్కృతిక విశేషాలకు కేంద్రమైన చౌడేశ్వరీ దేవికి సంబంధించిన చరిత్ర చెల్లా చెదురుగా, అసమగ్రంగా, పరస్పర విర్ధంగా వుండటం చూసి నా హృదయం ఎంతో కలత పడింది. నాశక్తికి మించిన పని అయినా ఒక సమగ్రమైన పరిశోధన చేయాలన్న సంకల్పం కలిగింది.

6. **మీ పరిశోధనలో వస్తు సేకరణలో గానీ, విషయ విశ్లేషణలో గానీ ఎలాంటి సమస్యల్ని ఎదుర్కోవలసి వచ్చింది ? ఎందుకు ? వాటిని మీరు ఎలా అధిగమించ గలిగారు ?**

- మాచవరం పాపానామాత్య కృత 'నందవర చరిత్ర' లాంటి కొన్ని కావ్యాలు అసలు ముద్రణకే నోచుకోలేదు. రంగయామాత్యుని రామకృష్ణకవి కృత 'చాముండికా విలాసం' లాంటివి కొన్ని ప్రచురించ బడ్డా అవి అందరికి అందుబాటులో లేవు. ద్విపదలో వుండే 'చౌడేశ్వరీ కథ' లాంటి కొన్ని తాళపత్ర గ్రంథాలు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారాల్లో మరుగున పడి వున్నాయి. కొన్ని శిలా శాసనాలు భూ స్థాపితమయ్యాయి. దేవి కాశీ / గయ నుంచి వచ్చిందని స్థల పురాణాలు, కైఫీయతులు చెప్తున్నాయి. నిజ నిర్ధారణకు తగిన ఆధారాలను సేకరించడం కోసం ఆ సుదూర ప్రాంతాలకు వెళ్ళి వచ్చాను. మోడీ కైఫీయతును అధ్యయనం చేయడానికి శ్రీ బోర్గాంకర్, తాళపత్ర గ్రంథాలను చదవడంలో శ్రీ వైద్యం వేంకటేశ్వరాచార్యుల వంటి పెద్దల సహకారాన్ని ఆపేక్షించాను. నందవరంలో అమ్మవారి భూగర్భాలయ పరిశోధన నాలాంటి వాడికి శక్తికి మించిన పని.

**7. తెలుగు సాహిత్యానికి ప్రాచీన కాలంలో భక్తి, మధ్య యుగాల్లో రక్తి, ఆధునిక కాలంలో ప్రజాస్వామ్యం, సామ్యవాదం భావనలు driving forces గా ఉన్నాయి కదా! మరి ఇలాంటప్పుడు ఆధునిక ప్రాపంచిక దృక్పథాన్ని కలిగించడంలో ఇలాంటి రచనలు, వాటి మీద వచ్చే పరిశోధనలు ఎలా ఉపకరిస్తాయను కుంటున్నారు ?**

– ఈ ప్రశ్నను మనం తర్కిస్తూ పోతే అసలు చరిత్రే అవసరం లేదు అనే ప్రమాదకరమైన నిర్ణయానికి రావలసి వస్తుంది. ప్రాచీన సాహిత్యం, కళలు వీటివల్ల కలిగే ప్రయోజనం చాలా మటుకు చారిత్రక విలువలతో కూడుకొన్నది. స మకాలీన సమస్యలకు పరిష్కారాలను వాటిలో వెతక్కోవడం, వాటిని నిందించడం అర్థం లేని పని.

**8. తెలుగులో మాండలిక భాషా పరిశోధన చేసే వారికి శ్రీ చౌడేశ్వరీ సంబంధిత సాహిత్యం ప్రత్యేకించి ఒక విశిష్ట ఆకారంగా (Unique Source) నిలుస్తుందా ?**

- ఈ పరిశోధన మీరు చెప్పిన దృష్టితో చేసింది కాదు. కానీ రేఖా మాత్రంగా అక్కడక్కడ చర్చించిన విషయాలను మాండలిక దృష్టితో అధ్యయనం చేస్తే ఈ రచనలో కొన్నైనా తప్పక ఉపకరిస్తాయని అనుకుంటున్నాను. 'చౌడేశ్వరీర నామభాష్యమే' దీనికి చక్కని తార్కాణం. తొగటుల, దేవాంగుల నేతకళ, పనిముట్లు వగైరా అంశాలను పరిశీలిస్తే ఈ విషయం మరింత ధ్రువ పడుతుంది. నందవరీకుల ఇండ్ల పేర్లను నిశితంగా అనుశీలిస్తే ఆనాటి సామాజిక స్థితిగతులు స్పష్టమౌతాయి.

**9. దేవీ సాహిత్యం, ఆరాధనల్లో దళితులకు ఉండే ప్రమేయం ఎలాంటిదంటారు?**

– ప్రమేయం వుంది కాని గుర్తింపుకు నోచుకోలేదు.

**10. స్త్రీ శక్తి ఆరాధన కేంద్రంగా వుండే ఇలాంటి రచనలూ, వాటి మీద వచ్చే పరిశోధనలూ నేటి స్త్రీ వాద ఉద్యమాలకు స్ఫూర్తిని ఏమన్నా కలిగించ గలవా ? కలిగిస్తే ఏమేరకు ? వాటి పరిమితులేమిటి ?**

– ప్రకృతిలో స్త్రీ పురుషులిద్దరూ సమానమే. కాని పితృస్వామిక వ్యవస్థ

సమాజంలో వేళ్ళూనడంలో పురుషాధిక్య భావజాలం ప్రబలమైంది. మన సనాతన సంప్రదాయం వారిద్దరూ సమానమని ప్రబోధించడానికేక అర్థ నారీశ్వర తత్వాన్ని ప్రబోధించింది. ఈనాటి పురుషాహంకార ధోరణులకు, స్త్రీని కేవలం విలాస వస్తువుగా చూస్తున్న వారి వ్యాపార ధోరణికి, కుహనా సంస్కృతికి అడ్డుకట్ట వేయటానికి, స్త్రీ శక్తి నిరూపణకు అనాదిగ వస్తున్న స్త్రీ శక్తి ఆరాధనను గురించి తెలియ జెప్పే రచనలు, వాటి మీద జరిగే యిలాంటి పరిశోధనలు అవసరం కాదని ఎవరనగలరు ?

**11. మధ్య యుగాలకు చెందిన ఇలాంటి మత సాహిత్య, సాంస్కృతిక అవశేషాలను పని గట్టుకొని త్రవ్వడం దేనికి ? ఇవి మత కలహాలను రెచ్చ గొట్టవా ?**

- నిజమే. మీరు చెప్పినట్టు యిది చాలా సున్నితమైన విషయం. మత సామరస్యాన్ని పెంచే దిశలో యివి సాగాలి. మత వైషమ్యాలను ప్రోది చేసే మార్గంలో ఈ త్రవ్వకాలు సాగరాదు.

**12. జంతుబలి లాంటి సామాజిక మాఢ్యం ఈ దేవీ ఆరాధనలో ఒక ముఖ్య భాగంగా వుంది కదా ! ఈ విషయంలో మీ స్పందన ఏమిటి ? పరిశోధకునిగా మీ ప్రతిక్రియ ఏమిటి ?**

– మూగ జీవాలను భక్తి పేరిట బలి యివ్వడం ఒక దురాచారం. అమాయకులు, అజ్ఞానులైన భక్తులు ఈ మాఢాచారాన్ని యింకా కొనసాగించడం గర్హనీయం. జీవ కారుణ్య భావన వుండే యెవరైనా దీన్ని ఖండించవలసిందే. ఇందులో వాద వివాదాలకు ఎలాంటి తావులేదు.


**13. ఈ రంగంలో పరిశోధన చేయదల్చుకునే భావి పరిశోధకులకు మీరిచ్చే సూచనలు, సలహాలు ఏమిటి ?**

– చౌడమ్మ జానపద సాహిత్యాన్ని సేకరించి విశ్లేషించవలసి వుంది. మార్గ, దేశి సాహిత్యాల్లో చౌడేశ్వరి సాహిత్య శిల్పాన్ని పరామర్శించాలి. దేవీ సాహిత్యంలోని మాండలిక పదాల్ని కోశస్థం చేసి విశ్లేషిస్తే మరుగున పడిన సాంస్కృతిక చరిత్ర పునర్నిర్మిత మౌతుంది. ఆలయ శిల్పాన్ని గురించి విపులమైన పరిశోధన సాగాలి. ఒక్క మాటలో చెప్పాలంటే అమ్మవారి చరిత్ర, సాహిత్యం, సంస్కృతి వెలుగులోనికి తెచ్చే యే పరిశోధనైనా ఆహ్వానించదగ్గదే!

**14. చౌడేశ్వరీ దేవి భక్త సంఘాలకు; దేవాదాయ ధర్మాదాయ శాఖ వారికి, పురావస్తు పరిశోధన శాఖ వారికి ఈ రంగంలో ఓ పరిశోధకునిగా మీరు చెప్పదల్చుకున్నది ఏమిటి ?**

- కడపలో బ్రౌన్ స్మారక భవనంలో బ్రౌన్ సాహిత్యాన్ని ఎలా భద్రపరచారో అలాగే నందవరానికి సంబంధించిన శిధిలమై ఆలన పాలన లేకుండా పడివున్న శిల్పాలు; భూస్థాపితమైన శాసనాలు, మరుగున పడ్డ స్థానిక చరిత్రలు, సంబంధిత తాళపత్ర గ్రంథాలు అందుబాటులో లేని అముద్రిత. ముద్రిత రచనలు; నందవరీకులు, తొగటులు, దేవాంగుల కుల చరిత్రలు మొదలైన అన్ని రకాలైన సాహిత్య, చారిత్రక, సాంస్కృతిక కళారూపాల్ని సేకరించి నందవరం గ్రామంలో నడిబొడ్డున 'చౌడేశ్వరీ దేవి మ్యూజియం'ను యేర్పాటు చేయాలని నా మనవి ! 11వ శతాబ్దం నుంచి చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకొన్ని నందవరం గ్రామాన్ని, మానవీయ తత్త్వ సంస్పర్శను పంచే చౌడేశ్వరీ విజ్ఞాన వికాస అధ్యయన కేంద్రంగా, విశాలమైన సాంస్కృతిక వేదికగా రూపొందించమని ప్రతి ఒక్కరికీ నా విన్నపం !!

శ్రీ నందవరం చౌడేశ్వరీదేవి చరిత్ర, సాహిత్యం, సంస్కృతుల ప్రాభవాన్ని చాటిచెప్పే ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని రూపొందించవలసి వుంది !!



శ్రీ క్షేత్ర నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి.

# నందవరీకుల గోత్రప్రవరాదికం

౧ శ్రీవత్సగోత్రము :-

శ్లో. శ్రీవత్సో బ్రాహ్మణశ్రేష్ఠో అవధానం పెద్దిభట్టః।
విద్యాధరాఖ్యో భట్టోస్మిన్ యేకవృత్తి పతిస్స్వయమ్॥

గోత్రప్రవర : భార్గవ, చ్యవన, ఆప్నువ, ఔర్వ, జామదగ్న్య పంచార్షేయ ప్రవరాన్వితం శ్రీవత్ససగోత్రః.

గోత్రదేవత : దుస్సేరు.

౨ శ్రీ వసిష్ఠగోత్రము :

శ్లో : వాసిష్ఠో వేదవిఖ్యాత స్తర్క శాస్త్ర విశారదః।
మాధవార్యో మహావిద్వానేకవృత్తి పతిస్స్వయమ్ ॥

గోత్రప్రవర : వాసిష్ఠ, మైత్రావరుణ, కౌండిన్య, త్ర్యార్షేయ ప్రవరాన్వితం వసిష్ఠసగోత్రః.

గోత్ర దేవత : వావిలి, జిల్లెడు

౩ శ్రీ విశ్వామిత్ర సగోత్రము :

శ్లో : విశ్వామిత్రేగోత్రేయ గోత్రస్యప్రవర్తకోజాతః।
వైశాషికశ్చ విష్ణ్వార్యోవృత్తేర్నాధోపి భూసురః ॥

కౌశికవిశ్వామిత్రసగోత్రప్రవర : వైశ్వానర, సూత్రమిత్ర, అఘమర్షణ, త్ర్యార్షేయ ప్రవరాన్వితం కౌశికవిశ్వామిత్రసగోత్రః

కాముకాయన విశ్వామిత్రసగోత్రప్రవర : వైశ్యామిత్ర, దేవశ్రథ, దైవత రుష త్ర్యార్షేయ ప్రవరానితః కాముకాయన విశ్వామిత్రసగోత్రః

గోత్ర దేవత : కానుగ, మొగలి. ఈ రెండున్నూ వారివారి అనూచానసంతతి నడుచుకొనేది.

౪ శ్రీ ఆత్రేయసగోత్రము :

శ్లో : ఆత్రేయగోత్ర విఖ్యాతా ఆశ్వలాయనసూత్రవాన్।
మహాభాష్యం మహాదేవభట్టో వృత్తి పతిః స్వయమ్ ॥

గోత్రప్రవర : ఆత్రేయ, ఆర్చనానస, శావాస్య త్ర్యార్షేయ ప్రవరాన్వితం ఆత్రేయ సగోత్రః

గోత్రదేవత : జిల్లెడు

౫ శ్రీహరితసగోత్రము :

శ్లో : తంత్రవార్తిక గృహాభిధాయతో మంత్ర శాస్త్రపరినిష్ఠితస్సుధీః ।
హారితః కమలనాభపండిత శ్లైకవృత్తి పతిరత్ర విశ్రుతః ॥

గోత్రప్రవర : హరిత, అంబరీష, యవనాశ్వ, త్ర్యార్షేయ ప్రవరాన్వితం హరితసగోత్రః

గోత్రదేవత : బహుపాత్ (అనగా మర్రివృక్షం)

౬ శ్రీ భారద్వాజసగోత్రము :

శ్లో : ఆశ్వలాయన సూత్రశ్చ భారద్వాజోథ బ్రహ్మవిత్ ।
పురాణం శ్రీ ధరాఖ్యోసౌ భాగమేకమిహాగ్రహీత్ ॥

గోత్రప్రవర : ఆంగీరస, బార్హస్పత్య, భారద్వాజ, త్ర్యార్షేయప్రవరాన్వితం భారద్వాజసగోత్రః

గోత్రదేవత : (వ్రాయలేదు)

౭ శ్రీ అగస్త్యసగోత్రము :

శ్లో : అగస్త్యగోత్రోద్భవ ఆహితాగ్నిష్షడంగనారాయణదీక్షితార్యః ।
నందాగ్రహారాంశపతిః ప్రసిద్ధః సర్వేషు శాస్త్రేషు సమర్థవాణి : ।

గోత్రప్రవర : అగస్త్య, దార్ఢ్య, చ్యుతఇద్మవాహ త్ర్యార్షేయప్రవరాన్వితం అగస్త్యసగోత్ర :

గోత్రదేవత : జువ్వి.

౮ శ్రీ కాశ్యపసగోత్రము :

శ్లో : ప్రాభాకరరమానాథ పుత్రోనాగాధ్వరిస్స్వయమ్ ।
కాశ్యపో బ్రాహ్మణశ్రేష్ఠో ఏకభాగాధిపః స్వయమ్ ॥

గోత్రప్రవర : కాశ్యప, వత్సార, నైధ్రువ, రేభ, రైభ, శండిల, శాండిల్య సప్తార్షేయ ప్రవరాన్వితం కాశ్యప సగోత్రః.

గోత్రదేవత : కానుగ, ఇప్ప

౯ శ్రీకుత్ససగోత్రము :

శ్లో : క్రమధాటిజనార్దనాభిదః ప్రథితః కుత్సకులాబ్ధి చంద్రమాః ।
కృతనందవరైక వృత్తిభాక్ శ్రుతిరూఢః స్మృతిమప్రశస్తధీః ॥

గోత్రప్రవర : ఆంగీరస, విష్ణువృద్ధ, పౌరుకుత్సత్ర్యార్షేయ ప్రవరాన్వితం కుత్ససగోత్రః

గోత్రదేవత : జిల్లెడు.

౧౦ శ్రీ గౌతమసగోత్రము :

శ్లో : దశగ్రంథాహ్వాయనిధిర్గౌతిమాన్వయసంభవః
విశ్వనాథాధ్వరీనందవరే వృత్తిపతిః స్వయమ్ ॥

గోత్రప్రవర : ఆంగీరస, ఆయాశ్చ, గౌతమ త్ర్యార్షేయ ప్రవరాన్వితం గౌతమసగోత్రః.
గోత్రదేవత : ఉత్తరేణి, మోదుగ.

౧౧ శ్రీ మౌనభార్గవసగోత్రము :

శ్లో : సర్వతంత్రవిజయోజ్వలబుద్ధిః మౌనభార్గవసురేశ్వరమిత్రః ।
నందదత్తపుర వృత్తి పతిర్యస్సాంఖ్యశాస్త్రగృహనామధురీణమ్ ॥

గోత్రప్రవర : ఆంగీరస, భార్గవ, మౌనభార్గవ త్ర్యార్షేయప్రవరాన్వితం మౌనభార్గవసగోత్రః
గోత్రదేవత : కానుగ

౧౨ శ్రీ మౌద్గల్య సగోత్రము :

శ్లో : ప్రద్యోతనమతే విప్ర శ్రేష్ఠోనారసింహస్సుధీః ।
లభతే వృత్తి మహీకాం మౌద్గల్యోనందదత్తపురే ॥

గోత్రప్రవర : ఆంగీరస, భార్మ్యాశ్వ, మౌద్గల్య త్ర్యార్షేయ ప్రవరాన్వితం మౌద్గల్య సగోత్రః.
గోత్రదేవ : వేపచెట్టు.

౧౩ శ్రీ వీతహవ్య సగోత్రము :

శ్లో : వేదాంత కాణాదగదాధరాధ్వరీ నందాగ్రహారాంశపతిః ప్రసిద్ధః ।
సర్వేషు శాస్త్రేష్వపివీతహవ్య గోత్రోద్భవో విష్ణుమతే ప్రతిష్ఠితః ॥

గోత్రప్రవర : వీతహవ్య, ఆయస్య, వాధూళస, మవన, మవనం పంచార్షేయ ప్రవరాన్వితం వీతహవ్యసగోత్రః
గోత్రదేవత : మేడిచెట్టు

నందవరీకప్రశంస (తాళపత్రగ్రంథముల నుండి గ్రథితము)

పరిష్కరణ, సంపాదకులు : **వైద్యం వేంకటేశ్వరాచార్యులు, కర్నూలు.**

# LIST OF NANDAVARIKA FAMILY NAMES

## I. AGASTHYASA GOTHRAM - 20 Houses

1. Anantapuram
2. Bukkapatnam
3. Bukkaraju
4. Dachepalle
5. Desaye
6. Induparthi
7. Korrapaati
8. Pallavali
9. Pattabhiraya
10. Ravanuru
11. Vaddamaanu

## II. ATREYASA GOTHRAM - 60 Houses

1. Appaji
2. Avulamanda
3. Bhanumukkala
4. Bagepalle
5. Canadam
6. Cheenapalle
7. Chennamaraju
8. Cheelakampalle
9. Cirium
10. Enamachintala
11. Garnimitta
12. Gopalayya
13. Hari haranadam
14. kalamalla
15. Kalugotla
16. Kakanavaram
17. kamanuru
18. Kanajam
19. kanala
20. Kallamadi
21. Kallubavi
22. Kimparju
23. Kishnappati
24. Komari
25. Komaragiri
26. Lingaraju
27. Madlakoti
28. Mahavbhashyam
29. Mahimaluru
30. Maripati
31. Marripati
32. Muddhiraju
33. Mushturu
34. Nagaraju
35. Nothalapati
36. Noothanapaati
37. Paaluru
38. Poonamarpula
39. Rayakoti
40. Sanampudi
41. Thalluchelumala
42. Thurumalla

## III. BHARADWAJASA GOTHRAM - 40 Houses

1. Aarimakulapalle
2. Abbaraju
3. Adhyeksham
4. Bhoopathi
5. Bidipalli chempalli
6. Bisaati
7. Chukkaraju
8. Chunduru
9. Devanuru
10. Elkuru
11. Goturu
12. Jarripaadu
13. Kalvapalle
14. Kamalapuri

15. Kandukuru
16. Kattaa
17. kavi
18. Kesapuram
19. Kulluru
20. Machavaram
21. Mahimaluru
22. Mallepalle
23. Mallighandi
24. Nandavaram
25. Nandigam
26. Nudurupati
27. Obulam
28. Pasuparthi
29. Pondaluru
30. Puranam
31. Raacharala
32. Rajasampalle
33. Ranataapi
34. Rentala
35. Sangaraju
36. Sunkesula
37. Tallapaaka
38. Thamidapaadu
39. Veeramraju or Dornipadu
40. Zampalle

## IV. GOWTHAMASA GOTHARAM - 20 Houses

1. Chintakunta
2. Chintapalle
3. Dasagranthala
4. Duggaraju
5. Gelavaraju
6. Gowriraju
7. Gudimitta
8. karanam
9. Maadirala
10. Manchiraju
11. Neerarambham
12. Pasuuleti
13. Netturu
14. Nichchenametla
15. Pasupula
16. Pansganuru
17. Potladurthi
18. Rayasam
19. Salapakam
20. Settipeta
21. Turumalla

## V. HARITHASA GOTHARAM - 40 Houses

1. Aguduru
2. Anantapuram
3. Dangaraju
4. Dhanayani
5. Gorantla
6. Kandukuru
7. Manthriraju
8. Mungara
9. Musalaraju
10. Pallavaram
11. Pallavolu

## VI. KASYAPASA GOTHRAM - 20Houses

1. Alavakonda
2. Govaada
3. Kaasiraju
4. Kollam
5. Kuchipudi
6. Moolpuru
7. Mundlapadu
8. Nemalipuri
9. Palasagaram
10. Palasaneekam
11. Paparaju
12. Patnam
13. pendlimarri
14. Pratapagiri
15. Pullalacheruvu
16. Rayasam

17. Redddicherla
18. Sakunaala
19. Sampaturu
20. Samprathi
21. Sunkesula
22. Tallapaaka
23. Vaasiraju
24. Velpuru
25. Vempalle
26. Yedavalle
26. Yadupuru

**VII. KAUSIKA VISWAMITRASA GOTHRAM & KAMUKAYANASA VISWAMITRASA - 60 Houses**

1. Allamaraju
2. Annamaraju
3. Balapanuru
4. Battuluru
5. Bodicherla
6. Chowdraju
7. Desayi
8. Desikaranam
9. Eetimarpuram
10. Eggonu
11. Gumpudu Manidinne or Singaraju
12. Jogiraju
13. Kaanagaduru
14. Kanyaluru
15. Koti
16. Kupparaju
17. Loti
18. Maadiraju
19. Manchiraju
20. Miyyapuram
21. Muddanurukalava
22. Muthyala
23. Nagaraju
24. Nennuru
25. Paalapati
26. pegadraju
27. Putaparthi
28. Sangaraju
29. Siddaraju
30. Thumucherla
31. Tsundupalle
32. Vaasiraju
33. Vadiyapu
34. Vankaraju
35. Varthaluru
36. Vellalacheruvu

**VIII. KUTSASA GOTHRAM - 20 Houses**

1. Adda
2. Addaganti
3. Bodicherla
4. Chintakunta
5. Juturu

**IX. MOUDGALYASA GOTHARAM- 20 Houses**

1. Ambaa
2. Ambaalam
3. Chintakunta
4. Chokkaraju
5. Ganjikunta
6. Gonavaram Or Chennamaraju
8. Juturu
9. Kappunuru
10. Mukundapuram
11. Numarasu
12. Palkuru
13. Peruru
14. Somapalayam
15. Sompalle
16 Tumukuntla
17. Varthakavi

**X. MOUNA BHAREAVASA GOTRAM 20 Houses**

1. Kaakaluru

## XI. SRIVATSA GOTHRAM - 100 Houses

1. Aaadiraju
2. Abbayi
3. Akkiraju
4. Alluru
5. Apparaju
6. Bhavanem
7. Bheemavaram
8. Bhairavaraju
9. Bodamaraju
10. Bodicherla (Bowringpeta Kamasamudram)
11. Brahmeswaram
12. Bukkaraju
13. Cheelakampalle
14. Chelamakuru
15. Chinnamaraju
16. Choparala
17. Dammalla
18. Dammavalam
19. Dandamoodi
20. Dantanaraju
21. Dayitharaju
22. Degaramudi
23. Desaikunchala
24. Duggaraju
25. Durgaraju
26. Enjeti
27. Ganganapalle
28. Gandikota
29. Garapaati
30. Gattupalle
31. Gavuri
32. Gottipaati
33. Gudilotta
34. Gummaraju
35. Gundamaraju
36. Hasaravani
37. Iragaraju
38. Jakkaraju
39. Jammanapalle
40. Kadapa
41. Kakanuru
42. Kaakarla
43. Kamaraju
44. Kasba
45. Kavali
46. Kayipa
47. Kesavaraju
48. Kondramutla
49. Koratapaati
50. Kottapati
51. Kotike
52. Kunchala
53. Kurapati
54. Kuppam
55. Lowada
56. Macharla
57. Madhvaraju
58. Mandem
59. Maruru
60. Muktapuram
61. Mudiyam
62. Mutukuru
63. Nagaraju
64. Nakarikanti
65. Nakka
66. Nakkalapaati
67. Nallagattu
68. Nidanapati
69. Obulampalle
70. Padiraju
71. Palampalle
72. Palem
73. Pallekunchala
74. Pappuru
75. Patla
76. Payidala
77. Peddnapaati
78. Pillutla
79. Pullalacheruvu
80. Pulipati
81. Rajanampalle
82. Rajupalle
83. Rangasamudram
84. Rooparaju
85. Sandepudi

# తెలుగు సాహిత్యంలో

# సర్వేశ్వరీ దేవి చరిత్ర



డా॥ అల్లమరాజు విజయేంద్రనాధరావు
M.A., M.Ed., Ph.D.

THIS BOOK IS PUBLISHED
WITH THE FINANCIAL ASSISTANCE OF
TIRUMALA TIRUPATI DEVASTHANAMS
UNDER THEIR SCHEME
"AID TO PUBLISH RELIGIOUS BOOKS"

# తెలుగు సాహిత్యంలో చౌడేశ్వరీ దేవి చరిత్ర

(శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం నుండి
Ph.D., పట్టా పొందిన సిద్ధాంత వ్యాసం)

*గ్రంథకర్త*

**డా॥ అల్లమరాజు విజయేంద్రనాధరావు**
M.A., M.Ed., Ph.D.,

**తిరుమల తిరుపతి దేవస్థానం వారి
ఆర్థిక సహాయంతో ముద్రితం**

**TELUGU SAHITYAMLO CHOWDESWARI DEVI CHARITRA**

A Doctoral Thesis from SRI KRISHNADEVARAYA UNIVERSITY
By Dr. **A. VIJAYENDRANATHA RAO** - Kurnool - 518002

© All rights owned by **SRI CHOWDESWARI PUBLICATIONS, KURNOOL**

Published : Ist Edition November, 1999

Copies : **1000**

Published by : **SRI CHOWDESWARI PUBLICATIONS, KURNOOL**

Price : Rs. **100/-**

Copies For : Smt. **A. VENKATA SUBBAMMA**, Publisher
Sri Chowdeswari Publications
House No. : 18/61-A4,
Sri Chowdeswari Nilayam,
Madhavi Nagar,
B' Camp - Extension
KURNOOL - 518 002 A.P.
Ph : 32823

D.T.P. at : **VIJAYA GRAPHICS**
Arundelpet, VIJAYAWADA- 520 002
Ph : 431337

Printed at : **YUGANDHAR OFFSET PRINTERS**
Sundaramma Street,
Gandhi Nagar, VIJAYAWADA-3

SRI VENKATESWARA CENTRAL LIBRARY RESEARCH CENTRE
Acc. No. 43334
Date.....
TIRUPATI


# అంకితం

కం॥ పలికెడునది సిద్ధాంతము
పలికించెడి తల్లి నందవర వాసిని, నే
పలికిన మౌఢ్యము హారమగు
పలికెద వేరొండు చరిత పలుకగ నేలా!

నందవరం

**శ్రీ చౌడేశ్వరిదేవి పాద పద్మములకు**

- పరిశోధకుడు



చౌడేశ్వరిదేవి

గ్రంథకర్త తల్లిదండ్రులు




శ్రీ ఎ. సత్యనారాయణరావు గారు,
శ్రీమతి ఎ. సరస్వతమ్మ గార్లు



## శ్రీ బి. ఆర్. గోవిందరావు

కాలిఫోర్నియా U.S.A.

వీరు అమెరికాలో ఇంజినీరుగా పనిచేస్తున్నారు. నందవరీకి అయిన వీరు కులదేవత శ్రీ చౌడేశ్వరీదేవికి సంబంధించిన నా పరిశోధనకు హార్దికంగా ఆర్థికంగా సహకరించిన వితరణశీలి. వీరి సౌజన్య వదాన్యతకు కృతజ్ఞతాభివందనాలు.

**- డా॥ ఎ. విజయేంద్రనాధరావు**

# విషయ సూచిక

కృతజ్ఞతలు
ప్రశంస
నివేదిక
అభిప్రాయము
అభిప్రాయము
చౌడాంబా పద పీఠిక

| | | | |
|---|---|---|---|
| ౦. | ప్రవేశిక | | 1 - 5 |
| I. | చౌడేశ్వరీ దేవి ఆవిర్భావం | | 7 - 55 |
| | 1.1 | వర్గీకరణ | 9 |
| | 1.2 | పట్టికలు | 11 |
| | 1.2.1 | చౌడేశ్వరీదేవి ఆవిర్భావ గాథ .... మూలగాథ | 11 |
| | 1.2.2 | పూర్వగాథ | 11 |
| | 1.2.3 | ఏకాంగ సంబంధి | 12 |
| | 1.2.4 | దేవాంగ సంబంధి | 13 |
| | 1.2.5 | ఉత్తర గాథ | 14 |
| | 1.3 | గాథా పరిచయం | 15 |
| | 1.3.1 | మూల గాథ | 15 |
| | 1.3.2 | పూర్వగాథ | 18 |
| | 1.3.3 | ఉత్తరగాథ | 20 |
| | 1.4 | దేవీ ఆవిర్భావ సాహిత్యం | 20 |
| | 1.4.1 | శ్రీశైల ఖండం | 21 |
| | 1.4.2 | సాధారణ ఆవిర్భావం - అజ్ఞాత కర్తృక జానపద సాహిత్యం | 21 |
| | 1.4.3 | సాధారణ ఆవిర్భావం - జ్ఞాత కర్తృక జానపద గేయాలు | 24 |
| | 1.4.4 | తొగట వీర క్షత్రియ చరిత్ర | 24 |
| | 1.4.5 | చౌడేశ్వరీ కథ | 25 |
| | 1.4.6 | ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర | 26 |
| | 1.4.7 | చాముండికా విలాసము | 27 |

| | | |
|---|---|---|
| 1.4.8 | చౌడేశ్వరీ మహాత్మ్యము | 28 |
| 1.4.9 | చౌడేశ్వరీ మహాత్మ్యము | 29 |
| 1.4.10 | స్వేద జనిత ఆవిర్భావం - అజ్ఞాత కర్తృక జానపద సాహిత్యం | 30 |
| 1.4.11 | స్వేద జనిత ఆవిర్భావం జ్ఞాతకర్తృక జానపద సాహిత్యం | 31 |
| 1.4.12 | చౌడేశ్వరీ పురాణము | 33 |
| 1.4.13 | చాముండికా విలాసము | 34 |
| 1.4.14 | చౌడేశ్వరీ దేవి పురాణము | 34 |
| 1.4.15 | దేవాంగ పురాణము | 36 |
| 1.4.16 | మూల స్తంభనం | 37 |
| 1.4.17 | దేవల మహర్షి | 39 |
| 1.4.18 | దేవాంగ పురాణము | 39 |
| 1.4.19 | దేవాంగ పురాణము | 40 |
| 1.4.20 | దేవల మహర్షి చరిత్ర | 40 |
| 1.4.21 | దేవల మనుబ్రహ్మ | 40 |
| 1.4.22 | దేవాంగ పురాణము | 40 |
| 1.4.23 | శ్రీ చౌడేశ్వరీ విలాసము | 40 |
| 1.4.24 | దేవాంగ పురాణము | 40 |
| 1.4.25 | దేవాంగ పురాణము | 41 |
| 1.4.26 | సంస్కృత శ్లోకాలు | 41 |
| 1.4.27 | మోడీ కైఫియతు | 42 |
| 1.4.28 | తెలుగు కైఫీయతులు | 43 |
| 1.4.29 | దేవీ ఆవిర్భావ పూర్వగాథ. అజ్ఞాత కర్తృక జానపద సాహిత్యం | 44 |
| 1.4.30 | దేవీ ఆవిర్భావ ఉత్తరగాథ - జ్ఞాత కర్తృక జానపద సాహిత్యం | 47 |
| 1.4.31 | చౌడేశ్వరీ విలాసము | 47 |
| 1.4.32 | చౌడేశ్వరీ మహాత్మ్యము | 48 |
| 1.4.33 | నందవర చరిత్ర | 48 |
| 1.4.34 | శ్రీ చౌడేశ్వరీ దేవి చరిత్ర | 48 |
| 1.4.35 | శ్రీ చౌడేశ్వరీ దేవి చరిత్ర | 49 |
| 1.4.36 | తొగట వీర క్షత్రియ చరిత్ర | 49 |
| 1.4.37 | చౌడేశ్వరీ పురాణము | 49 |
| 1.4.38 | శ్రీ నందవర చౌడేశ్వరీ మహాత్మ్యం | 50 |

1.4.39 ప్రసన్న చౌడేశ్వరీ చరిత్ర 50
1.4.40 శ్రీ చౌడేశ్వరులు 50
1.4.41 చాముండికా విలాసము 51
1.4.42 శ్రీ చౌడేశ్వరీ మహాత్మ్యము 53
1.4.43 చౌడేశ్వరీ మహాత్మ్యము 53
1.4.44 శ్రీ చౌడేశ్వరీ దేవి పురాణము 54
1.5 ఫలితాంశం 54 - 55
2. చౌడేశ్వరీ నామ భాష్యం 56 - 100
2.1 పౌరాణికాలు 60
2.1.1 ప్రసిద్ధ పురాణ సంబంధితాలు 60
2.1.2 ఉప పురాణ సంబంధితాలు 69
2.1.3 సంకీర్ణాలు 73
2.2 చారిత్రకాలు 78
2.2.1 స్థల నామ వాచకాలు 78
2.2.2 వ్యక్తి నామ వాచకాలు 83
2.3 చౌడేశ్వరీ నామభాష్య సారాంశం 89
2.4 విశేషణ పూర్వ పద చౌడేశ్వరి/చౌడమ్మ నామ నిర్వచనాలు 98
2.5 ఫలితాంశం 100
3. నందన చక్రవర్తి 101 - 181
3.1 నందరాజు స్థూల కథా చిత్రం 104
3.2 చారిత్రక అస్పష్టత కారణాలు 106
3.2.1 భక్త్యావేశం 106
3.2.2 సంప్రదాయం పై మోజు 107
3.2.3 వేరు వేరు నందరాజుల కథతో ముడివేయటం 107
3.3 నందవరం 107
3.3.1 సాహిత్యంలో నందవరం 108
3.3.2 చరిత్రలో నందవరం 113
3.3.3 ఫలితాంశం 120
3.4 నందరాజు వంశావళి 121
3.4.1 చౌడేశ్వరీ సాహిత్యంలో నందరాజు వంశావళి 121

| | | | |
|---|---|---|---|
| | | 3.4.2 శాసనాధారంగా నందరాజు వంశావళి | 129 |
| | | 3.4.3 కైఫీయత్తులలో నందరాజు వంశావళి | 133 |
| | | 3.4.4 ఇతరత్రా చారిత్రక గ్రంథాలలో నందరాజు వంశావళి | 33 |
| | | 3.4.5 నందరాజు కుటుంబం | 146 |
| | 3.5 | **నందరాజు కాలం** | 151 |
| | | 3.5.2 11వ శతాబ్దము వాడు | 154 |
| | | 3.5.3 కాల నిర్ణయ చర్చ | 155 |
| | 3.6 | **నందరాజు చక్రవర్తిత్వం** | 162 |
| | 3.7 | **నందరాజు ఉత్తర భారత యాత్ర** | 164 |
| | | 3.7.1 ఉత్తర భారత యాత్రకు ఉపకరణం | 164 |
| | | 3.7.2 యాత్రా ప్రదేశం | 167 |
| | | 3.7.3 విప్రులకు నందరాజు వాగ్దానం | 168 |
| | 3.8 | **కాశీలో కరువు** | 168 |
| | 3.9 | **కాశీ విప్రులు దక్షిణాపథానికి రావటం** | 171 |
| | 3.10 | **చౌడేశ్వరీ సాక్ష్యం** | 172 |
| | 3.11 | **నందవరం అగ్రహార దానం** | 172 |
| | 3.12 | **ఆలయ నిర్మాణం** | 174 |
| | 3.13 | **నంద్యాల పట్టణ నిర్మాణం** | 174 |
| | 3.14 | **ఫలితాంశం** | 180 |
| **4.** | **చౌడేశ్వరీదేవి ఆరాధన** | | 182 - 218 |
| | 4.1 | **ఆరాధన** | 184 |
| | | 4.1.1 నిర్వచనం | 184 |
| | | 4.1.2 ప్రాచుర్య ప్రాశస్త్యాలు | 184 |
| | | 4.1.4 ఆగమ విధానాలు | 185 |
| | 4.2 | **శాక్తేయం** | 187 |
| | | 4.2.1 ప్రాచీనత | 187 |
| | | 4.2.2 ప్రాశస్త్యం | 187 |
| | | 4.2.3 వైదికం, తాంత్రికం | 187 |
| | 4.3 | **చౌడేశ్వరీ ఆరాధకులు** | 188 |
| | | 4.3.1 తొగటులు | 189 |
| | | 4.3.2 దేవాంగులు | 193 |

| | | | |
|---|---|---|---|
| | 4.3.3 | నందవరీకులు | 195 |
| | 4.3.4 | విశ్వ బ్రాహ్మణులు | 196 |
| | 4.3.5 | యాదవులు | 196 |
| | 4.3.6 | ఇతరులు | 197 |
| 4.4 | **ఆరాధన పద్ధతులు** | | 197 |
| | 4.4.1 | వైదికాచారం | 198 |
| | 4.4.2 | వామాచారం | 198 |
| | 4.4.3 | ఆరాధనా పరిణామం | 199 |
| 4.5 | **నిత్యారాధన** | | 200 |
| 4.6 | **విశేషోత్సవాలు** | | 201 |
| | 4.6.1 | రాయబారం | 201 |
| | 4.6.2 | "దృష్టి" చుక్క | 202 |
| | 4.6.3 | జ్యోతి ఉత్సవం | 203 |
| | 4.6.4 | చైత్రమాసంలో ఇతర ఉత్సవాలు | 213 |
| **5.** | **చౌడేశ్వరీదేవి ఆలయ సంస్కృతి** | | 219 - 221 |
| 5.1 | **ఆలయం - ప్రశస్తి** | | 221 |
| | 5.1.1 | దేవాలయం : నిర్వచనం | 221 |
| | 5.1.2 | మూర్తులు : రకాలు | 222 |
| | 5.1.3 | ఆలయ నిర్మాణ పద్ధతులు | 222 |
| 5.2 | **దేవీ ఆలయాలు** | | 223 |
| | 5.2.1 | ప్రాచీనత - ప్రాశస్త్యాలు | 223 |
| | 5.2.2 | స్థానిక దేవీ ఆలయాలు | 224 |
| 5.3 | **చౌడేశ్వరీ ఆలయాలు** | | 224 |
| | 5.3.1 | విదేశంలోని ఆలయం | 224 |
| | 5.3.2 | రాష్ట్రేతర ఆలయాలు | 226 |
| | 5.3.3 | ఆంధ్రప్రదేశ్‌లోని ఆలయాలు | 226 |
| | 5.3.4 | రాయలసీమలోని ఆలయాలు | 226 |
| 5.4 | **నందవరం చౌడేశ్వరీ ఆలయం** | | 227 |
| | 5.4.1 | ఆలయ స్థాపన | 227 |
| | 5.4.2 | ఆలయోద్ధారకులు | 227 |
| 5.5 | **ఆలయ వాస్తు** | | 232 |

5.5.1 ప్రాకారం 233
5.5.2 ప్రాకార ద్వారాలు 233
5.5.3 రాజ గోపురం 234
5.5.4 మంటపాలు 235
5.5.5 అంతరాళం 235
5.5.6 గర్భాలయం 235
5.5.7 సత్రాలు, గదులు 235
5.5.8 ఆలయ ప్రాంగణంలో ఇతర కట్టడాలు 235
5.5.9 కోనేరు 239
5.5.10 ఆలయం ప్లాను 241

**5.6 శిల్ప విశేషాలు** 239

5.6.1 పూర్వ మూల విగ్రహం 239
5.62 బచ్చెన విగ్రహం 243
5.6.3 ఉత్సవ మూర్తులు 246
5.6.4 సిద్ధులు 247
5.6.5 కాల భైరవ 249
5.6.6 నాగ శిల్పాలు 250
5.6.7 పాద శిల్పం 250

**5.7 కాశీ దేశ ప్రభావాలు** 254

5.7.1 కాశీ ప్రభావం 254
5.7.2 గయ ప్రభావం 254

**5.8 దాక్షిణాత్య ఔత్తరాహికుల సంస్కృతుల సమ్మేళనం** 255

**5.9 సాంఘిక విశేషాలు** 256

5.9.1 అస్పృశ్యత 256
5.9.2 స్త్రీ ప్రాధాన్యత 256
5.9.3 తాత్త్వక చింతన 257
5.9.4 జాతీయ సమైక్యత 258

**5.10 సూచనలు** 258

5.10.1 భక్తులకు 259
5.10.2 అర్చకులకు 259
5.10.3 ఆలయ కార్య నిర్వాహకులు 259

| | | |
|---|---|---|
| 5.10.4 | వివిధ సంఘాల వారికి | 260 |
| 5.10.5 | పురావస్తుశాఖ వారికి | 261 |
| 5.10.6 | దేవాదాయశాఖ వారికి | 261 |
| 5.10.7 | భావి పరిశోధకులకు | 262 |
| **ఉపయుక్త రచనలు** | | 263 – 272 |
| ఎ. | గ్రంథాలు | 264 – 271 |
| బి. | పత్రికలు | 271 - 272 |
| సి. | సంచికలు | 272 |
| **అనుబంధం** | | 273 |
| 1. | చౌడేశ్వరీ ఆలయాల పట్టికలు | 276 |
| 2. | చౌడేశ్వరీ వాఙ్మయకారుల పట్టిక | 290 - 299 |
| 3. | చిత్ర పటాలు | |
| 4. | ప్రాచ్య లికిత ప్రతులు | |
| 5. | ముఖాముఖీ | 337–344 |
| **పరిశోధకునితో డా॥ టి.జి.ఆర్. ప్రసాద్ గారి ఇంటర్వ్యూ** | | 345 - 351 |
| **నందవరీకుల గోత్ర ప్రవరాదికం** | | 353 - 360 |
| **తొగట వీరుల క్షేత్రుల ఇంటి పేర్లు, గోత్రాలు** | | 361 - 377 |